గురువులు

# వివేకానంద లేఖావళి-1,2



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org

## సదాశివ సమారంభాం

గురు దక్షిణామూర్తి

గురు వేదవ్యాస మహర్షి

గురు శుక మహర్షి

గురు నారద మహర్షి

గురు వాల్మీకి మహర్షి

గురు శ్రీకృష్ణ

## శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ

గురు బాబాజి

గురు గౌతమ బుద్ధ

గురు ఆదిశంకరాచార్య

గురు రామానుజాచార్యులు

గురు జ్ఞానేశ్వర్

గురు రవిదాస్

గురు కబీర్ దాస్

గురు చైతన్య మహా ప్రభువు

గురు నానక్

గురు రాఘవేంద్ర స్వామి

గురు వీరబ్రహ్మేంద్ర స్వామి

యోగి వేమన

## అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి

గురు లాహిరి మహాశయ

గురు రామకృష్ణ పరమహంస

అమ్మ శారదా దేవి

గురు వివేకానంద

గురు సాయిబాబా

గురు అరబిందో

గురు రమణ మహర్షి

గురు యోగానంద

గురు భక్తివేదాంత ప్రభుపాద

గురు మళయాళ స్వామి

గురు విద్యాప్రకాశానందగిరి

గురు చంద్రశేఖర పరమాచార్య

## వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

# భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజూ పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# శ్రీ వివేకానంద లేఖావళి

## మొదటి భాగము

అనువాదకుడు :

శ్రీ చిరంతనానంద స్వామి

శ్రీ రామకృష్ణ మఠము

మైలాపూరు :: మద్రాసు

శ్రీ కృష్ణ దేవరాయ ఆంధ్ర భాషానిలయము,

విభాగము .....

విభాగ సంఖ్య .....

# విజ్ఞప్తి

వివేకానంద లేఖావళి వివేకానంద హృదయదర్పణము; భారతదేశ భక్తులకేకాక, భారతవస్త్ర పునర్నిర్మాణకర్తల కెల్లరకును మార్గదర్శని; భారతీయులు దేశభక్తిరహితులై, స్వధర్మచ్యుతులై, పాశ్చాత్య నాగరికతావ్యామోహితులై యుండ, భారతీయ వైజ్ఞానిక విషయస్థలమున మొలిసిన విద్యోన్మేషావళి.

Letters of Swami Vivekananda అను గ్రంథమునకు మా యనువాదమగు దీనిని రెండుభాగములుగా ప్రకటించుచున్నాము. సాధ్యమైనంతవఱకు వెల తగ్గించి జనుల కందుబాటులో నుండునట్లు చేయు తలంపున, మూల మునఁ బదువరుల కంతగాఁ బ్రయోజనకరము కాని కొలఁది లేఖలను, అట్టిభాగములను విడిచినను ముఖ్యమగు వాని నన్నిటిని * వెలువరించి యున్నాము.

ఎంతటి కార్యనిమగ్నులై యున్నను, ఎట్లో తీఱిక చేసికొని యీ లేఖావళికిఁ బీఠిక వ్రాసిన డాక్టర్, సర్ కట్ట మంచి రామలింగా రెడ్డిగారికి (శ్రీ రామకృష్ణభగవానుఁడు చిరాయురారోగ్యాదులను బ్రసాదించి వారిచే నిత్తోధిక దేశ భాషాసేవలను జేయించుఁగాక!

---

* ఇందలి లేఖాసంఖ్యలను దాని కెదురుగా (ఆంగ్ల) మూలము (మూఁడవపంక్తి) నందలి లేఖాసంఖ్యలను నిడిగుఱఁ బొందుపఱుచు చున్నాము :

ఈ గ్రంథ ప్రథమ ముద్రణార్థము గుంటూరు జిల్లా, చినపాలెము కాపురస్థులు శ్రీ వాళికెడ్డి వెంకయ్యగారి కుమారుడు (శ్రీ) వేంకటసుబ్బయ్యగారును, (శ్రీ) వా. రామస్వామిగారి కుమారుడు (శ్రీ) వెంకయ్యగారును ఒకింత ధన సాహాయ్యము చేసియున్నారు. (శ్రీ) రామకృష్ణదేవుడు వారి ననుగ్రహించుఁగాక !

అనువాదకుడు

| | | | |
|---|---|---|---|
| 1 : 1 | 20 : 38 | 39 : 59 | 58 : 85 |
| 2 : 2 | 21 : 35 | 40 : 60 | 59 : 86 |
| 3 : 4 | 22 : 39 | 41 : 61 | 60 : 87 |
| 4 : 5 | 23 : 40 | 42 : 62 | 61 : 88 |
| 5 : 7 | 24 : 41 | 43 : 63 | 62 : 89 |
| 6 : 8 | 25 : 42 | 44 : 64 | 63 : 90 |
| 7 : 9 | 26 : 44 | 45 : 67 | 64 : 91 |
| 8 : 10 | 27 : 47 | 46 : 68 | 65 : 92 |
| 9 : 14 | 28 : 48 | 47 : 69 | 66 : 94 |
| 10 : 17 | 29 : 49 | 48 : 70 | 67 : 95 |
| 11 : 18 | 30 : 50 | 49 : 71 | 68 : 96 |
| 12 : 21 | 31 : 51 | 50 : 73 | 69 : 97 |
| 13 : 22 | 32 : 52 | 51 : 74 | 70 : 98 |
| 14 : 23 | 33 : 53 | 52 : 75 | 71 : 99 |
| 15 : 26 | 34 : 54 | 53 : 77 | 72 : 100 |
| 16 : 27 | 35 : 55 | 54 : 78 | 73 : 101 |
| 17 : 29 | 36 : 56 | 55 : 79 | 74 : 102 |
| 18 : 31 | 37 : 57 | 56 : 81 | 75 : 103 |
| 19 : 32 | 38 : 58 | 57 : 84 | |

# ప్రతిక

చిరంతనానందస్వాములవా రాంధ్రవాఙ్మయమున నిది వఱలోనే మంచిపేరును బ్రసిద్ధినిఁ గన్న మహానీయులు. గద్యరచనయం దాధునికులలోఁ నద్వితీయులు. నన్నయ్యను చిన్నయ్యను ఛ్ఞ్ఞ్ఞికిఁ దెచ్చువారు. వీరి శైలి మనోహరము; అద్భుతము. శైలికంటెను ముఖ్యమైనది వీరు నివేదించు విషయములు. వీరు బ్రాయునది వినోదార్థముకాదు, క్రీడగాఁ గాదు; గొప్ప మనస్సులో, నిండుహృదయముతో జనుల యొక్క ఐహికాముష్మిక వినియోగార్థము. ఇట్టి గొప్ప విషయములను ఇంత రసవంతముగా బ్రాయుట చాలా దుస్తరమైనపని. దానిని నెఱవేర్చఁజాలిన కొలఁది సంఖ్య గొప్పవారిలోఁ బూర్వాశ్రమమున (బ్రహ్మచర్యాశ్రమమున) మాధవచైతన్యులనియు, సన్న్యాసానంతరము చిరంతనానందస్వామి యనియుఁ బేరువడసిన యీ గ్రంథకర్తగారొకఁడు.

కొన్నిసంవత్సరముల క్రిందట వీరితో సల్లాప సౌఖ్యము ననుభవించుచు వివేకానందస్వాములవారి లేఖలను తెనిఁగించి యాంధ్రలోకమునకు వికాసము కల్పింపుఁడని సూచించితిని. నా సూచన యధిక ప్రసంగమని నాకుఁ దెలియకపోలేదు. నా యాతురత ఆ జిహ్వాచాపల్యమునకుఁ బాల్పడఁజేసినది. తమ మనోరథమును గర్తవ్యమును ఆదిక్కునసే ప్రసరించియుండుటచేత అనాయాసముగ సంగీత

రించిరి. ఆ సంభాషణ నిమిత్తమాత్రము; హేతువు వారి మనోరథము.

వేయిన్ని తొంబన్నూట యెనిమిదవ సంవత్సరమున ననఁగా ముప్పదియేడేండ్ల క్రిందట వివేకానందుల లేఖలను గుఱించి మైసూరు పట్టణములోఁ బ్రసంగించితిని. ఆ సభకు వచ్చినవారి మాటలనుబట్టి యీ కాలమునకు వానికిఁ దగినంత ప్రాచుర్యము వచ్చియుండలేదని తోఁచినది. ఇప్పటికిని వచ్చియున్నదో లేదో విచార్యము. వివేకానందుల రాజయోగాది తత్త్వగ్రంథములకును, ప్రసంగములకఁను లభించినంత వ్యాప్తి వారి లేఖలకు రాలేదు కాఁబోలు.

ఇది యెంతయు శోచనీయము. భారతదేశములోఁ బ్రతియింటను ఉండవలసిన పుస్తకములలో నిదియొకటి. బాలికా బాలకులెల్లరును శ్రద్ధతోఁ బదేపదే చదువవలసిన పుస్తకములలో నిది యొకటి. నేను చిన్ననాఁడే దీనిని బదివితిని. నా యల్పజీవితమును గొంతకుం గొంత బహుశః తాత్కాలికముగా మేలునకుఁ దెచ్చుటకై పనికివచ్చిన గ్రంథములలో నిదియు, శ్రీరామకృష్ణ పరమహంసగారి దివ్యచరిత్రమును, ఉపదేశములును ముఖ్యములు.

ఈ లేఖలలోని విశేషము లెవ్వి? ఇవి అప్పుడప్పుడు అనేక ప్రదేశములనుండి వ్రాయఁబడినవి. వివేకానందులు హిందూతత్త్వ ప్రచారార్థము 'అమెరికా' ఖండమునకు యాత్రసలుపునపుడు 'జపాను' మొదలైన మధ్యదేశములను దర్శించిరి. అచ్చటి స్థితిగతులను గమనించిరి. 'అమెరికా'

లోఁ జేరినపిదప ఆ దేశముయొక్క ఔన్నత్యమును, అచ్చటి స్త్రీపురుషుల విద్యాదిగుణసంపత్తిని జూచి యద్భుతములో సహా ఆమోదమును జెందిరి. అట్టి తరుణములలో హిందూ జనుల స్థితిగతులకును, ఆ యభివృద్ధిఁజెందిన దేశముల స్థితి గతులకును ఉండు వ్యత్యాసములు గ్రుడ్డివానికైనఁ గన్నులఁ గట్టినట్లు స్ఫురింపకపోవు ఇఁక దివ్యదృష్టిఁ గలిగిన వివేకానందుల సంగతిఁ జెప్పనలయునా! చూచినది చూచినట్లు వ్రాసిరి; తట్టినవి తట్టినట్లు తెలిపిరి; ఎప్పుడెప్పు డేయే విషయములు గోచరించునో, యేయే యోజనలు ప్రభవిల్లునో వానిని వేఁడివేఁడిగా నివేదించిరి. అట్లనుటచే నిది కాశ్వ తస్వాములేని తాత్కాలికములైన సంచలన గుంజనిత బుద్బు దములనుట యేమాత్రము కాదు. వివేకానందునినంటి దివ్య దృష్టి, దీర్ఘదర్శిత్వముఁ గల యఖండ జ్ఞానులయందు భూత భవిష్యములకు, సనాతనములకు భేదము అక్కట్టి యుండదు. అవకాశ మప్పటిద కావచ్చును; సిద్ధాంతమెప్పటిదియు.

ఈ లేఖలకు నుత్తేజకమైన కారణము వివేకానందుల దేశభక్తియు, దైవభక్తియు. 'దైవం పురుషకారేణ', దేవునియందు నిజమైన భక్తిఁగలిగినవాఁడు మానవకోటి యందుఁ బ్రేమఁ జూపకపోఁడు. మఱియు, భగవంతుని కృపావిశేషముచేఁ దాను ఉద్దేశించిన ప్రయోజనము లన్నియుఁ దప్పక నెఱవేఱునను విశ్వాసమును వహించినవాఁ డగును. జయము సిద్ధమని నమ్మినవాఁడు కార్యములయం దుత్సాహమును జూపును. ఈ లేఖలయందు దైవభక్తి,

మానవశక్తి, కార్యాసక్తి—ఇవి నిరంతర సంయోగమును దాల్చి జీవితాంధకారమును దొలగింపఁజేయు జ్యోతిగ నుండుట స్పష్టము.

మానవులయందలి ప్రేమ ముఖ్యముగాను సహజముగాను ప్రభవించి, ప్రవహించు రంగము తన దేశము, తన జాతి. భారతీయులపై స్వాములవారికుండు ప్రేమావేశము ఇంతింతనరానిది ; కులభేదములు, మతభేదములు మొదలగు వైషమ్యములచే నేమాత్రము దూషితము, పరిమితము కానిది; ఐనను జాలితోఁగూడికొన్నది. ఈ జాలి, శోకము, ఎందులకు ? మన హీనస్థితినిగూర్చి. హిందువుల తత్త్వశాస్త్రములు, ధర్మోపదేశములు భావాంబరమున ఉచ్చస్థానము నధిష్ఠించియుండు నఖండతేజస్సులు. మతి, వాక్కు, శీలము, దినదినవర్తనము, జీవితము వ్యక్తులనుబట్టి గణించినను సరే; సమష్టి సాంఘికముగా లెక్కించినను సరే ; చాలహీనము, దౌర్భాగ్యపూరితము ; ఐకమత్యము లేదు, పరస్పర విశ్వాసము తక్కువ. సత్యము విశ్వాసమున కాలవాలము. ఒకరియం దొకరికి నమ్మకము లేదన్న వీనిమాటయందు వానికి వానిమాటయందు వీనికి నమ్మకము లేదనుట. అనఁగా, వీఁడసత్యపరుఁడని వాఁడు, వాఁడసత్యపరుఁడని వీఁడు శంకించుట. సత్యము సామాన్యముగఁ బ్రబలియున్నదని సంఘమున నిట్టి సంశయము లుండవు. దాని సంఘటనము విఘటనము కానేరదు. హిందువులలో విద్య తక్కువ ; చాదస్తము లెక్కువ. ఔత్రము లేదు ; బానిసల భావములు

తఱచు. కావున నిక్కమైన సాత్త్వికమును అరిది. ఆర్ద్రిక ముగ తయము, కౌశామము పట్టినవారలు. కోటానఁగోట్ల జనులకు ఆనాఁడు ఒక్కపూఁటయైనఁ గడుపునిండ కూడు దొరకుట కష్టము.

ఏమీ! ఐహికమునుగుఱించి యింత తెలిసినవారు వర్తనమున నింత నీచస్థితికి రానేల? పరలోకమునకు సమీపస్థులగుటవలననా, ఈ లోకమునకు దూరులైరి? ఐహికాముష్మికములు పరస్పర విధ్వంసకములా? యన్యోన్యాశ్రయములు కావా? ఒక్క భగవంతుఁడే కదా యీ కెంటికిని గారణభూతుఁడు. ఒక్క బుగ్గనుండియు రెండుగవంక పాలు, నొకవంక విషముఁ బ్రవహించునా? హిందుధులలోఁ విచ్ఛిన్నమైన జీవితమును బునస్సంధాన మొనరించి యీ కాగ్రముగఁ బరిణమింపఁజేయుట సాధ్యముకాదా? ఆట్టి పురోవ్యష్టివ్యూహము లెవ్వి? ఇత్యాది గంభీరములైన భావములతోఁ నిండి భారతీయులకును—ముందుఁ బ్రధానముగా హిందువులకును—అమూల్యములైన వితర్కములతోను ఉపదేశములతోను నిండియున్న దీ లేఖాకృతి.

వ్యష్టికి సంఘమునకు, మతమునకుఁ బ్రత్యాది శాస్త్రములకు, ఇహమునకుఁ బరమునకు, ద్యాగమునకు నాత్మకాభ్యుదయమునకు, శాంతమునకు కౌత్రమునకు, వివర్ణనదృష్టితోఁ జూచినయెడలఁ బరస్పర వైరుధ్యము లేదనియు, నవినిత్యమును నింగరమునైన సంయోగమును మనయందుఁ దాల్చినచే కాని, మన జీవితము పరిష్కృతము.

పరిపక్వము, పరిపూర్ణము కానేరదనుట యీ లేఖల యమోఘమైన సిద్ధాంతము.

కావునకే కదా మన భారతీయులలో నాభాల గోపాలమెల్లరును జదివి యనుష్ఠానమునకుఁ దెచ్చుకొన వలసిన మహత్తర గ్రంథములలో నిదియొక్కటి యని మొట్టమొదటనే నేను సాహసించి నివేదించియుండుట. ఈ కర్తవ్య మాంధ్రులలో సులభముగ నెఱవేఱఁబడుటకొఱకై చిరంతనానందస్వాములు తెనుఁగున నాకర్షణీయశైలియందు దీనిని రచించి మనకెల్లరకు వందనీయులైరి. వారి కృషికి వారు కోరు ఫలమొక్కటియ. మనయొక్క శీలాభివృద్ధి, మనదేశముయొక్క పురోవృద్ధి. వీనికై నలసిన ప్రయత్నము లను ద్రికరణశుద్ధిగఁజేసి, వారి ఋణమును దీర్చి, వారికి మనకృతజ్ఞతను దెలిపి ధన్యులమగుదుముగాక యని నా ప్రార్థన.

పద్మప్రభాస,
చిత్తూరు,
9-2-'46.

కట్టమంచి రామలింగారెడ్డి

శ్రీ వివేకానందస్వామి

ఓమ్

నమో భగవతే శ్రీరామకృష్ణాయ !

# శ్రీ వివేకానంద లేఖావళి

(1)

ఆంటో పురము, ఫిబ్రవరి, 1888.

'మాస్టర్' మహాశయా—మీకు కోటినమస్కారములు! రామకృష్ణహృదయమును సరిగా ప్రకటించి మించితిరి. ఏకొందటోగో, ఆహా! కొందఱుమాత్రమే ఆతని తత్త్వము సవగాహనము చేసికొందురు!— భవదీయుడు, —వివేకానందుడు.

మఱియొకమాట, నాహృదయము ఆనందసాగరమున ఓలలాడుచున్నది— ఇలలో నిక శాంతిసామ్రాజ్యమును స్థాపింపజేయు నాతని తత్త్వామృతమున గ్రుంకులిడువానిని— దానిని లోకమునకు అందజేయు వానిని— జూచినంతనే ఉన్మత్తుడను గానేలయని నాకు అశ్చర్యము!

(2)

బృందావనము, 12-8-1888.

మహాశయా—...పట్టణవాసమున మనస్సు సంకుచిత మైపోవును... —మీ వివేకానందుడు.

(3)

ఓం నమో భగవతే శ్రీరామకృష్ణాయ !

వరాహనగరమఠము, 19-11-1888.

ప్రాజనీయా—మీరంపిన రెండుపుస్తకములును అందినవి. ఉదారహృదయమును అద్భుతప్రేమానురాగములను బ్రకటించు మీలేఖను జదివి బ్రహ్మానందభరితుడనైతిని. అయ్యా, తిరిపె మెత్తుకొని జీవించు నావంటివానిపై మీ రింతటి దయ చూపుట నాపూర్వజన్మ పుణ్యఫలమనుటకు సందియము లేదు. వేదాంతగ్రంథముల నొసగి, మీరు నన్నేగాక శ్రీరామకృష్ణసన్యాసి బృందమునంతను యావ జ్జీవము మీరొడ కృతజ్ఞతాబద్ధుల నొనర్చినారు. వారం దఱును మీకు ప్రణతు లొనర్తురు. పాణినీయవ్యాకరణ ప్రతికిగాను మిమ్ము నే నడిగినది నాకొఱకునికోసమే కాదు; ఈ మఠమున నిజముగా విశేషమైన శాస్త్రవ్యాసంగము జరుగుచున్నది. వంగదేశమున వేదములు వెనుక బడినవని చెప్పవచ్చును. ఈమఠమున అనేకులు సంస్కృతపరిచయము గలవారై వేదసంహితలను బఠింప నుద్యుక్తులై యున్నారు. చేయవలసిన కార్య మేదియైనను తుదముట్టువఱకును చేయ వలయునని వారియభిప్రాయము. కావున పాణినిని తొట్టి ముగా జదివిననేకాని వైదికవాఙ్మయమున సమగ్రమైన పాండితి సంపాదించుట అసాధ్యమని నావమ్మకము, అందు వలననే ఈ పుస్తకముయొక్క ఆవశ్యకత. చిన్ననాట మేము చదివిన ముగ్ధబోధవ్యాకరణము లఘుకౌముదికంటె

పెక్కు విషయములలో శ్రేష్ఠము. ఐనను స్వయముగా మీరు మహాపండితులు కావున ఈవిషయమున మీకు మీరే చెప్పదగినవారు. అష్టాధ్యాయి (పాణినీయము) పఠింపదగిన దని మీరు భావించిన, (మీకు సంస్కృతాంధ్ర లేనియెడల) ప్రతిపత్తిని బంపి మమ్మును యావజ్జనము కృతజ్ఞతాబద్ధుల నొనర్తురుగాక. శాస్త్రదీక్షాపరులకును బుద్ధికుశలులకును ఈ మతమున లోపము లేదు. గురుదేవుని యనుగ్రహమున అచిరకాలమునకే వారు పాణినిని వశమొనర్చుకొని వంగదేశమున వేదములను పునరుజ్జీవింప జేయగలరని నాయాశయము.

నాగురుదేవుని యుపదేశములను గొన్నిటిని ఆతని సుబోధసరళభాషయం దొకమహానీయుడు రచించుగ్రంథము లుగా ప్రకటించియున్నాడు, ప్రతిపత్తులను రెంటిని నాగురు దేవుని రెండు ఛాయాపటములను మీకు బంప ననుజ్ఞ యిండు : వానిని స్వీకరించి మమ్మానందింపజేయుదురని నమ్మచున్నాను. ఇప్పుడు నా ఆరోగ్యము తేటుకొనినది ; రెండుమూడునెలలలో మిమ్ము కలిసికొను మహాభాగ్యము నాశించుచున్నాను. ——— దాసుడు, విజ్ఞానందుడు.



శర్వరో జయతి !

కరాచినగరము, 4-2-1889.

పూజనీయా——కొన్ని కారణములచే మనస్సు నేడు ఆం దోళనము నొందియున్నది, ఏమియు తోచకున్నది. ఈస్థితిలో దివ్యకాశీనగరమునకు నన్నాహ్వానించుచు మీరు

వ్రాసిన లేఖ అందినది. మీపిలుపును విశ్వేశ్వరాజ్ఞగా గ్రహింతును. నా గురుదేవుని జన్మభూమికి ఇపుడు యాత్ర చేయబోవుచున్నాను; అచట కొన్నిదినము లుండి, మీ సమక్షమునకు వత్తును. కాశీక్షేత్రదర్శనమున—కాశీ విశ్వేశ్వరదర్శనమున—భక్తిమయుడు కానివాడు పాషాణహృదయుడు...అంతయు విశ్వేశ్వరసంకల్పము ... దాసుడు,

—నివేకానందుడు.

(5)

ఈశ్వరో జయతి !

కలకత్తా, 4-7-1889.

పూజనీయా—...కాని యిపుడు నాబాధ వేఱు. కరుణానిధియగు పరమేశ్వరునియందు నేను నమ్మకము కోల్పోలేదు—కోల్పోనుండను లేదు; వేదశాస్త్రములందు నావిశ్వాసము అచంచలము. కాని ఆకొండ్లుగా నాజీవితము సర్వవిధములైన యిడుమలతోడను ఆటంకములతోడను నిండియున్నది—అది యీశ్వరేచ్ఛ. 'ఆదర్శశాస్త్రము' నుగనుగొంటిని; ఆదర్శపురుషుని కనులార గాంచితిని; కాని తుదమొట్టువఱకును దేనిని సాధింపజాలకున్నాను. ఇదియే నా మహావేదన...—దాసుడు,

—వివేకానందుడు.

(6)

ఈశ్వరో జయతి !

వరాహనగరము, కలకత్తా, 7-8-1889.

పూజనీయా—నాకు కొన్ని శంకలు గలవు. సంస్కృతమున సమధికజ్ఞాన సంపన్నులగు మిమ్ము ఈ క్రింది

ప్రశ్నలకు సమాధానము ననుగ్రహింప వేడెదను.

1. జానశ్రుతినిగూర్చియు జాబాలతనయుడగు సత్య కామునిగూర్చియు వేదములం దుపనిషత్తులలో దక్క మఱి చ్చటనైనను జెప్పబడియున్నదా? *

2. సూత్రభాష్యమున శంకరాచార్యుఁడు స్మృతి నుదా హరించునప్పుడు సర్వసాధారణముగా మహాభారత ప్రమా ణములను జూపుచుండును. కాని గుణకర్మములపై —ఆనగా అర్హతపై —వర్ణాశ్రమములు ఆధారపడియున్నదనుటకు మహా భారతమందలి భీష్మపర్వమునను, అజగర —ఋమూమహే శ్వర —ఉపాఖ్యానములందును మనకు విస్పష్టమైన నిదర్శన ములు కనబడుచుండ, వీనిని ఆతఁడు తనరచనములందు ఉదాహరించి యున్నాఁడా?

3. పురుషసూక్తమున నర్ణవ్యవస్థను గూర్చిన వర్ణన అయ్యది పరంపరానుగతమని తెలుపుట లేదు.— పరంపరానుగతమనుటకు వేదములందున్న నిదర్శనము లేవి?

4. శూద్రుడు వేదాధ్యయనము చేయరాదని చెప్పుటకు శంకరాచార్యుడు వేదములనుండి ప్రమాణమును దేనిని నిరూ

---

* ఈ ప్రశ్న సాగాంశ మిది: సూత్రభాష్యమున శంకరా చార్యుడు I. iii. 34-37 సూత్రములను వివరించుచు ప్రస్తుతం• నుపబడినరీతిని కేవలము వారు సూత్రులు కాదు కాబట్టిని జానశ్రుతి సత్యకాములకు బ్రహ్మబోధ చేయబడినదని నిరూపింపఁబూనెను. శంక రాచార్య వ్యాఖ్యానానంతరము సైతము ఈపుట్టును సందేహాస్పదముగ నే యుండుటచే ఈవ్యక్తులనుగూర్చి వేదములలో మఱెచ్చటనైనను సూచిం పబడినదాయని స్వామిప్రశ్న.

జాలకపోయెను. యజ్ఞమునకు (శూద్రుడు) అనధికారి కావున ఉపనిషదాదులను పఠించుటకును అనధికారియనుటకు, "యజ్ఞేఽనవక్లృప్తిః" * అని మాత్రమే ఆతడు ఉదాహరించును. కాని "అథాతోబ్రహ్మజిజ్ఞాసా" † యను సూత్రమునకు వ్యాఖ్యానమున వైదిక మంత్రబ్రాహ్మణాధ్యయనమునకు పూర్వము ఉపనిషదధ్యయనము అనంగీకృతమనుట కిది విరుద్ధము కావునను, వైదికకర్మకాండకును జ్ఞానకాండకును నడుమ నెట్టి పౌర్వాపర్యము లేకుండుటచేతను (ఈ సూత్రమున) 'అథ' యనగా 'వేదాధ్యయనానంతరము' అని యర్థముకాదని యీ యాచార్యుడే నక్కాణించును. కాబట్టి వైదికకర్మకాండను అధ్యయనముచేయకయే బ్రహ్మజ్ఞానమునందవచ్చునని దీనిచే స్పష్టము. యజ్ఞయాగాచరణమునకును జ్ఞానమునకును పరస్పరసంబంధము లేనిచో "ఈహేతుబలముచేతనే" యని యొక ఉపపాదనమును చేర్చి యీ యాచార్యుడు స్వవచనవ్యాఘాతము చేసికొనునేల? శూద్రు డెటులచే ఉపనిషదధ్యయనము చేయరాదు?

ఒక క్రైస్తవసన్న్యాసి రచించిన Imitation of Christ (క్రీస్తుధర్మావలంబనము) అను గ్రంథమును తమకు బంపుచున్నాను. ఇది యొక అద్భుతమైన గ్రంథము. క్రైస్తవులలో నైతము అట్టి యఖండత్యాగ వైరాగ్యములును దాస్య

---

* "శూద్రుడు (వైదిక) యజ్ఞాధికారిగా భావింపబడడు" — తైత్తిరీయ సంహిత, vii. i. l. 6.

† వ్యాసుని వేదాంతసూత్రములందిది మొదటిది. "కావున ఇపుడు బ్రహ్మజిజ్ఞాస ప్రారంభమగుచున్నది" అని యర్థము.

భక్తియు నెలకొనియుండెనా యని యబ్బురపడుదుము. బహుశః తామిది పూర్వమే చదివియుండవచ్చును, లేని యెడల దయతో దీనిని జదివిన నాకు అఖండానందదాయకము.—దాసుడు, —నిశ్చలానందుడు.

(7)

మరాఘనగరము, 17-8-1889.

మహాశయులారా—ఇటీవల మీరు దనుగ్రహించిన లేఖనుబట్టి చనూడ, భక్తిపూర్వకముగా మిమ్ములను సంబోధించి నందులకు మీరు కలవరపొందినట్లు కనిపించుచున్నది. మీ దివ్యగుణగణములను జూచి నే నట్లు సంబోధింపవలసి వచ్చి నది కావున అది నాదోషము కాదు. మీ యుదారగుణములచే నే నాకృష్టుడనైన తెఱగునుబట్టి పూర్వజన్మముల నుండియు మనకేదియో సంబంధముండియుండవలయునని పూర్వ మొక లేఖలో వ్రాసియున్నాను. మనోనీయతి, ఉదారత, పవిత్రత.—ఇవి యెచ్చటనున్నను పూజ్యభావమున వినమితశిరస్కుడను గావలసినదే—ఈ విషయమున గృహస్థుడనియు సన్న్యాసియనియు నేను భేదమును పాటింపజాలను—శాంతి శ్శాంతి శ్శాంతిః! ప్రతిష్ఠయందలి పేరాసచే—"ఉదరనిమిత్తం బహుకృత వేషః" అనునట్లు జీవనోపాధికై సన్న్యాసము నటించుచు, ఉభయభ్రష్టుడై తిరుగాడు నేటిసన్న్యాసి బ్రువులలో లత్తుకొకడైనను మీవంటి ఉదారహృదయులగుమహాత్ముల యని నాప్రార్థన! మీ సద్గుణపుంజములనుగూర్చి వినిన నా బ్రాహ్మణసోదరశిష్యులు మీకు తమ సాష్టాంగవందనములను సమర్పించుచున్నారు.

నే నడిగిన ప్రశ్నలకు మీరొసగిన సమాధానములచే ఒక దానివిషయమున నాభ్రమ తొలగినది. ఇందులకై శాశ్వతముగా మీరెడ కృతజ్ఞతాబద్ధుడను. మహాభారతాది పురాణములలో చెల్లుపబడిన రీతిని వర్ణవ్యవస్థ గుణములపై నాధారపడియున్నదమటకు శంకరాచార్యుడు ఖండితముగా నేయభిప్రాయము నైనను ప్రకటించెనా యనునది నాప్రశ్నలలో మఱియొకటి. ప్రకటించిన అది యెచ్చట నున్నది? సనాతనాభిప్రాయమునననుసరించి ఈ దేశమున వర్ణవ్యవస్థ పరంపరానుగతమనుటకు నాకు సందియము లేదు; మఱియు స్వార్థములలో బానిసలకంటెను అమెరికనులలో నీగ్రోలకంటెనుగూడ శూద్రులు ఒక్కొక్కప్పుడు విశేషముగా హింసింపబడిరనుటకును సందియము లేదు! నన్నడిగితిరా, ఈవర్ణవిషయమున ఏపక్షమునను నాకు అభిమానము లేదు; ఏమందురా, ఇది సాంఘికవ్యవస్థయనియు గుణకర్మవిభేదముపై నాధారపడియున్నదనియు నాకు తెలియును. అదియునుగాక గుణకర్మములకు అతీతుడు కాదలచినవాడు హృదయమున జాతిభేదములకు ఎడమిచ్చుట మహాహాని కరము. మదీయ గురూనుగ్రహమున ఈవిషయములలో నాకు గొన్ని స్థిరభావములు కలవు; కాని మీయభిప్రాయములను అరయుటచే కొన్నిభావములు మఱింత బలపడుటకును మఱి కొన్ని పరిష్కృతమగుటకును అవకాశము చిక్కును. వేలు వంగనిదే వెన్నైనను దొరకదు—కావున మిమ్ము మఱికొన్ని ప్రశ్నలడిగెదను. వేఱువిధముగా దలపక, నన్ను అజ్ఞానిగను బాలునిగను గణించి,దయతో తగుసమాధానముల నొసగుడు.

1. వేదాంతసూత్రములు దేలుపు ముక్తియు అన భూతగీతాదులలో జెప్పబడిన నిర్వాణమును ఒక్కటిదేనా?

2. "జగద్వ్యాపారవర్జం ప్రకరణా దసన్నిహిత త్వాచ్చ" * అను సూత్రము ననుసరించి పరిపూర్ణమగు ఈశ్వరత్వమును ఎన్నరును పొందజాలనిన్ ఇక నిర్వాణ మనగా నేమి?

3. "వ్యాససూత్రములు నాకు అర్థమైనవి, అని వ్రాతపనము, కాని భాష్యకారుడు వాగిని అద్వైతపర

* వేదాంతసూత్రము, 4-4-17.—కనుకబ్రహ్మోపాసకులు ఈశ్వరసాయుజ్యము నొందుదురు. ఆ స్థితిలో వారి దైశ్వర్యమునకు—శక్తిసామర్థ్యములకు—అవధి కలదా, లేదా యని శంకించిన, "ఆప్తోనితి స్వారాజ్యం" (వారు స్వారాజ్యము నొందుదురు); "కర్మఫల వదా బలిమావహన్తి" (జీవతలందరును వానిని బూజింతురు); "తేషాం సర్వేషు లోకేషు కామచారో భవతి" (వని స్థలోకములందును వారి లోకిక లీలలందును)—ఇట్టి శ్రుతివాక్యముల ననుసరించి వారల దైశ్వర్యము నిరవధికమని చెప్పవలసియుండునను పూర్వపక్షము. ఈ సూత్రము సిద్ధాంతమును దెలుపును, వారల దైశ్వర్యము సావధికము—జగద్వ్యాపారవర్జము (అనగా జగత్సృజనాదిక్రియారహితము) అని చెప్పను. జగన్నియమనాది క్రియా ముక్తులకు అణిమాదిసిద్ధులన్నియు గలుగును, జగన్నియమనాది క్రియాయుతుడు, ఆ నిత్యపరిపూర్ణుడగు ఈశ్వరుడే. ముక్తుల తనుతిమహాసముద్రములో గూడియుండుటచే వారికారి సంకల్పములు భేదింపవచ్చును—ఒకడు సృష్టింతమనుకొన్న మరియొకడు సంహారమొనర్ప నిచ్చగింపవచ్చును. కానన జగన్నియమనాదియుత ఒక్కఈశ్వరునికేగాని యితరులకు అధికారములేదు: ప్రకరణాదులన అనగా పూర్వోత్తర సందర్భములవలనను, ఏతద్విరుద్ధవచనములు ఇతరము లేవియు లేకుండుటవలనను ఇట్లు తేలుచున్నదని భావము. (చూ. బ్రహ్మసూత్రశంకరభాష్యము, 4-4-17.) కాబట్టి ఈ జగద్వ్యాపారము ఇట్లు

మొనర్చుట నాకు అర్థముకాకున్నది'' అని చైతన్యదేవుడు పూరీలో సార్వభౌమపండితునితో బలికినట. నిజమా? ఈ విషయమున చైతన్యదేవుడు ప్రకాశానంద సరస్వతితో వాదించి గెలిచిననుట ఇతిహాసప్రసిద్ధము. వ్యాససూత్ర ములపై చైతన్యదేవకృత భాష్యమొకటి ప్రకాశానందుని మతమున నున్నట్లు వదంతికలదు.

4. తంత్రశాస్త్రములలో శంకరాచార్యుడు ప్రచ్ఛన్న బౌద్ధుడని చెప్పబడియున్నది; బౌద్ధమహాయాన గ్రంథమగు 'ప్రజ్ఞాపారమిత' ము' న దెలుపబడిన భావములకును ఆచార్యుడు బోధించే ప్రతిపాదింపబడిన సిద్ధాంతములకును లేశమును భేదముకానరాదు. మనము దేనిని 'బ్రహ్మము' అందుమో అదియే బౌద్ధుల 'శూన్యము' అని పంచదశికారుడును వచిం చును. వీని యన్నిటియొక్కయు తాత్పర్యమేమి?

5. వేదప్రమాణమునుగూర్చి వేదాంతసూత్రములలో హేతువులు తెలుపబడకుండుటకు కారణమేమి? దేవుడు కల డనుటకు వేదములే ప్రమాణమని మొదట చెప్పబడినది; మిమ్మట "యస్య నిశ్వసితం వేదాః" (ఈశ్వర నిశ్వాసమే భగవానునవమాత్రమే చెందినదై యున్నప్పటికిని "నిర్వాణమున జీవుడు పూర్తిగా ఈశ్వరునియందు లీనమగును" అనుటలో అర్థమేమని స్వామిశంక.

వేదాంతవిజ్ఞానపరిపూర్ణతను బడయుటకుముందు స్వామి ప్రజ్ఞా నికపరిణామమును ఈ ప్రశ్నలు సూచించుచున్నవని మనము గుర్తింప వలసియున్నది. విజ్ఞానవికాసమున వేదశాస్త్రములను ఆచారములను స్వామి యెట్లు క్రమముగా అవగతమొనర్చుకొనెనో మన కిందు ద్యోత కమగుకాగలదు.

వేదములు) అనువచనము వేదమునకు ప్రమాణమని చెప్ప బడినది, ఇందు అన్యోన్యాశ్రయదోషము లేదా?

6. కేవలతర్కముచే తత్త్వనిర్ణయము చేయజాలము కావున శ్రద్ధకావలయునని వేదాంతము పలుపును. అగుచో న్యాయ సాంఖ్యాదుల్చిన సిద్ధాంతములందు లవలేశము దోషము లోపించిన వానిపై తార్కికశిరోమణులు కుదియింపబడుటకు హేతువేమి? అదిగాక, ఎవరిని నమ్ముటో? ప్రతి వ్యక్తియు తన యభిప్రాయమే సిద్ధాంతమనుటకు సివమూడు చున్నట్లు కాన్పించును; వ్యాసు ననుసరించి చూచిన, "సిద్ధా నాం కపిలోముని:" * అని చెప్పబడిన కపిలమహాముని గూడ భ్రమపతితుడైయున్నాడే కాని వ్యాసుడే విశేషమైన భ్రమ పతితుడేమో యెవరు చెప్పగలరు? కపిలుని వేదముల నర్థము చేసికొనజాలక పోయెనా?

7. న్యాయదర్శనము ననుసరించిచూచిన, "బ్రహ్మాదు భూతి నందినవారివాక్యమే శబ్దము లేక వేదము"; కాబట్టి ఋషులు సర్వజ్ఞులు. అగుచో, సూర్యసిద్ధాంతమునుబట్టి చూచినపుడు అతిసామాన్యమైన జ్యోతిష విషయములను వారు ఎఱుగకుండిరని తేలుచున్నదే— ఎట్లు? భూమి త్రికో ణాకారముగా నున్నదనియు, వాసుకీయను పాము భూమిని భరించుచున్నదనియు— ఇత్యాదివిషయములనుగూర్చి బ్రహ్మా

---

* భగవద్గీత, 10-26. తన వేదాంతసూత్రభాష్యమున 2-1-1-వ సూత్రమును వివరించుచు శంకరాచార్యుడు వైదిక కపిలుడును సాంఖ్య కపిలుడును ఒక్కరే నాయను విషయమున సంశయమును కలిగిచ్చును.

వించు వీరిమాటలను తెలివితేటలను నమ్మికొని మనము సంసారసాగరమును తరించుకొట్లు ?

8. సృష్టివ్యాపారమున భగవంతుడు మన సుకృత దుష్కృత కర్మములపై నాధారపడియున్నపట్టమున మనము వానిని భజించుటవలని ప్రయోజనమేమి ? "లలాట లిఖితా రేఖా పరిమార్ష్టుం నశక్యతే" యనునట్లు "లలాటలిఖితము ఎట్లైనను జరుగనున్నపట్టమున, ఓ తల్లీ! ఈ దుర్గానామ స్తోత్రాదులవలని ఫలమేమి?" అను నరేశచంద్రుని చక్కని కీర్తన మొకటి కలదు.

9. 'ఒకేవిషయము నుద్ఘాటించు బహు ప్రమాణ వచనములను ఏ యొకటి రెండు తద్విరుద్ధవచనములచేతనో అప్రమాణములని తలచుట సమంజసము కానేరదు. కాని చిరకాలానుగతములగు మధుపర్కాది ఆచారములు, "'అశ్వాలంబంగవాలంబం సన్న్యాసం పలపైతృకం, దేవరాచ్చ సుతోత్పత్తిం కలౌ పఞ్చవివర్జయేత్"*—ఇట్టియే ఒకటి రెండువచనములచేతనో ఎట్లు ఖండితమగును? వేద

* అశ్వమేధయాగము, గోమేధయాగము, సన్న్యాసము, శ్రాద్ధమున మాంససమర్పణము. భర్తృబలన సంతానముకొండనిచో వంశము నిలువబెట్టుటకుగాను మఱదివలన సంతానముగనుట—ఇవి యీయుగమునకు నిషేధింపబడినవనుట. ఇందు సన్న్యాసమును శంకరాచార్యులు పునరుద్ధరించెనని కొండఱు.

అతిథిపూజయందు సాధారణముగా తేనె, పెరుగు మొదలగు వానితో గోమాంసముగూడ—ఇదియే మధుపర్కము—అతిథికి సమర్పింపబడుచుండెడిది.

ములు సార్వకాలికములైనచో, "ఈ ధర్మము ద్వాపర యుగమునకు" "ఈ ధర్మము కలియుగమునకు"—అని యీ విధముగా ప్రత్యేకించుటెటి న్యాయము?

10. వేదములను వెలువరిచిన భగవానుడే వానిని త్రోసిరాజనుటకు మఱల బుద్ధభగవాను డయ్యెను; దీనిలో దేనిని అనువర్తించుట?—ముందటిదా, వెనుకటిదా, ఏది ప్రామాణికము?

11. కలియుగమున వేదమంత్రములు నిష్ఫలమని తంత్రములు వచించును. ఏ శివునియాజ్ఞను—ఏ పరమేశ్వరునియాజ్ఞను—పరిపాలింపవలయును?

12. వాసుదేవ సంకర్షణాదికమగు చతుర్వ్యూహమును ఆరాధించుట తగదని వేదాంతసూత్రములలో వ్యాసుడు తెలుపును; తిరిగి ఆ వ్యాసుడే ఈ యారాధనవలని మహాపుణ్యఫలములనుగూర్చి భాగవతమున ఉపన్యసించును! ఈ వ్యాసుడేమి పిచ్చివాడా?

ఇవిగాక, ఇట్టి సంశయములనేకములు నాకుగలవు; మీ యనుగ్రహమున వానిని నివర్తించుకొనగలనని ఆశించుచున్నాను. ఇటువైన వానిని మీకు విన్నవించుకొందును. సముఖమునసేకాని యిట్టి ప్రశ్నలన్నిటిని వెలువరచుట సాధ్యపడదు; అనుకొనినంత తృప్తియు గలుగదు. కావున ఈసంగతుల నన్నిటిని మిమ్ము సందర్శించునపుడు నివేదించుకొన గోరెదను. గుర్వనుగ్రహమున మిమ్ము అచిరకాలమునసే కలిసికొన నాశించుచున్నాను.

ధర్మానుష్ఠానమున ఆత్మవికాసము నందినచోకాని, కేవల హేతువాదముచే ఈ విషయములనుగూర్చి యిదమిత్థమని నిర్ణయింపజాలమని వినియున్నాను. కాని ప్రారంభమున కొంతనయినను సంతృప్తి ఆవశ్యకమైనట్లు కాన్పించును. —దాసుడు, —వివేకానందుడు.

(8)

అలహాబాద్, 2-9-1890.

మహాశయా—కొన్నిదినముల క్రితము దయతో మీరు వ్రాసిన రెండు లేఖలను అందుకొంటిని. మీరాయుంచు అద్భుతమగు జ్ఞానభక్తి సమన్వయమును గాంచి యుమితానందము నందుచున్నాను. తర్కమును—వాదమును—విడిచిపెట్టుమని మీరు నాకుచేసిన హితోపదేశము నిజమే—నిజముగా పరమావధియు అదియే. "భిద్యతే హృదయగ్రన్థిః, ఛిద్యన్తే సర్వసంశయాః, క్షీయన్తే చాస్యకర్మాణి, తస్మిన్ దృష్టే పరావరే."* కాని నా గురుదేవుడు నచించెడి రీతిని కూజాను నీటిలో ముంచునపుడు బుడబుడమని ధ్వని చేయును. కాని నిండినంతనే నిశ్శబ్దముగా నుండును; నా స్థితియు నిట్టిదేయని గ్రహింపుడు. బహుశః రెండు మూడు వారములలో మిమ్ము కలిసికొనగలను—భగవాను ఠీకోర్కి నీడేర్చుగాక!—దాసుడు, —వివేకానందుడు.

---

* ముండకోపనిషత్తు, 2-2-8. పరమాత్మ దర్శనమున హృదయగ్రంథులు(అనగా అజ్ఞానము) భేదితమగును, సర్వసంశయములును విచ్ఛిన్నమగును, (అట్టివాని) సమస్తకర్మములును క్షయించును అని భావము.

(9)

వైద్యనాథము, 26-12-1889.

మహాశయా——...కాని నా హృదయము కాశీయాత్రకై ఆత్రపడుచున్నది. కొంతకాలము అచటనుండి, విశ్వనాథుడును అన్నపూర్ణయు నా భాగ్యచక్రము నిట్లా త్రిప్పి దురో చూడవలయునని నా ఆశయము. నా మనోనిశ్చయము కొంచెము మించుగా ఇట్టిది—— "జీవితసమర్పణమో, ఆదర్శసిద్ధియో"*—కావున ఓ కాశీవిశ్వేశ్వరా! నాకు తోడ్పడుము!——దాసుడు,

——వివేకానందుడు.

(10)

నాసిక్‌రోడ్, 21-1-1890.

మహాశయా——...ఇచట అంతయు భాగుగనే యున్నట్లు కాన్పించుచున్నది. జనులందటిను పెద్దమనుష్యలేకాని వేష భాషాదులలో పాశ్చాత్య వ్యామోహితులై యున్నారు. శోచనీయము——పాశ్చాత్యభావానుకరణమనిన నాకు ఎంత మాత్రము కిట్టదు; నే నిందులకు ప్రబల విరోధిని...ఏమి పనికిమాలిన నాగరికతను ఈ విదేశీయులు మన దేశము లోనికి దిగుమతి చేసినారు! ఏమి లౌకిక మహా మోహా మును సృజించినారు! విశ్వనాథుడు ఈ దుష్ట్ల మనస్సులను కాపాడుగాక!...

మఱియొక మాట, శుకదేవుని జన్మస్థానమగు ఈ భారతదేశమున వైరాగ్యము పిచ్చితనమనియు శాపమనియు భావింపబడినాట, అహాహా! మన దురదృష్టము గదా!

* "శరీరం వా పాతయామి, మన్త్రం వా సాధయామి;"

(11)

ప్రియుష్మంతుడగు—, నీవు క్షేమముగా ఉన్నావని తలచెదను. నీ సాధనలను సాగింపుము. వినమ్రతతో సర్వజనులకును సేవకభావమున సేవచేయుము. నీ వెవ్వరి సన్నిధినున్నావో వారి దాసుడనని చెప్పుకొనుటకుగూడ—వారి పాదధూళిని తలదాల్చుటకుగూడ—నే నసహ్యపడను—వారంతటి మహనీయులని గ్రహించి, శ్రద్ధాభక్తులతో వారిని సేవింపుము. వారు నిన్ను తిట్టినను, ఒకవేళ బాధించిననుగూడ కోపము చెందకు. స్త్రీలతో ఎన్నడును సహవాసముచేయకు. మెల్లమెల్లగా కష్టసహిష్ణుత నలవరుచుకొనుము; క్రమముగా భిక్షాటనముచే శరీరపోషణ చేసికొనునలవాటు చేసికొనవలయును. రామకృష్ణభగవానుని నామస్మరణ చేయువా రెవ్వరైనను వారు నీ గురువులని గ్రహింపుము. ప్రతి వ్యక్తియు యజమానుడై చరింపవచ్చును. కాని సేవకుడై చరించుట బహు కష్టసాధ్యము. స్థిరమైన గురుభక్తియు, అచంచలమైన ఓరిమియు, పట్టుదలయు, లేనిదే ఏమియు సాధింపజాలమని—ఇది ముమ్మాటికిని నిశ్చయమని—గ్రహింపుము. ధర్మనిష్ఠాపరుడవై యుండవలయును. ధర్మమార్గమునుండి ఏమాత్రము చ్యుతినొందినను శాశ్వతముగా అధోగతియే—ఆప్తుడు, —వివేకానందుడు.

(12)

ఓం నమో భగవతే రామకృష్ణాయ !

గాజీపురము, 1890.

మహాశయా—అనుతాపపూర్వకమగు మీ లేఖ నందుకొంటినీ...సాధుసేవవలన గణుతింపదగిన ఫలమేమియు

లభింపలేదని మీరు విచారించుచున్నట్లున్నది—యథార్థమనియు, యథార్థముకాదనియుగూడ చెప్పవలసియున్నది; పరమపురుషార్థసిద్ధిని—పరమానందప్రాప్తిని—మీరు లక్ష్యించినచో ఇది యథార్థము. కాని యేస్థితినుండి మీరు (పారమార్థికసాధనను) ప్రారంభించితిరో గమనించినచో, పూర్వము పశుస్థితిలోనుండి ప్రస్తుతము మానవస్థితిసంప్రాప్తియున్నారనియు ఇకముందు దేవత్వము నొందగలరనియు, లేదా, సాక్షాత్ దేవుడే కాగలరనియు మీకు చెల్లుబడి కాగలదు. అదిగాక, ఈ విధమైన విచారము—అసంతృప్తి—కలుగుట చాల మంచిది, వికాసమున కిదిసూచన. ఇది కలుగనిచో ఎవ్వరును ఉన్నతి నందజాలరు. పాగచుట్టి పెంటనే పరమేశ్వరుని దర్శించువాని వికాసము ఇక నంతటితో సరి. హృదయపరితాపకరమగు నిరంతరమైన యీ అసంతృప్తి కలిగినందులకు నిజముగా మీరు ధన్యులు—ఇక నేవిధమైన భయమును ప్రమాదమును లేదని నిశ్చయముగా నమ్ముడు... ఓరిమియే విజయమునకు పరమసాధనమని ప్రాజ్ఞులగు మీకు చెప్పనక్కఱలేదు. కుట్టులమగు మేమే ఈ విషయమున మీవద్ద విశేషముగా నేర్చుకోవలసియున్నదనుటకు నాకు సందియములేదు. సమాలోచనాపరులగు మీరు కించకంచె చెప్పవలసినది లేదు. మానవునకు రెండు చెవులు, కాని ఒకే నోరు. నిష్కపటవాక్కు, పెద్ద వాగ్దానములుచేయు కొనుదీయుట—మీరు కివి జన్మసిద్ధములు. వీనిని జూచి మీపై నాకొక్కక్కప్పుడు కోపము వచ్చుచుండును; కాని ఆలోచించి చూచినమీదట్ వివేకముతో వర్తించినవారు మీరే యని

లోచును. "Slow but sure" (మందగతియే కాని గమనము నిశ్చయము)...ఏమైనను లోకమున సర్వము మానవుని వచనములపై నాధారపడియున్నది. ఒకని వాక్కుల అంతరార్థమును గ్రహింప నందఱును సమర్థులుకారు. మఱియు ఎవ్వరిహృదయమునైనను చిరసహవాసమునకే కాని గ్రహింపజాలము...ధర్మమనునది శాఖాసంప్రదాయములలో లేదు, ఆర్భాటమునను లేదు—మన గురుదేవుని యీ యుపదేశములను మీరేల మఱతురు?...ఇది గమనించి, చపలులము, కుట్రలము అగు మా లోపములను అన్నిటిని మీ పిల్లవానివిగా భావించి, దయతో సహించి, క్షమింపుడు...—మీ స్నేహాస్పదుడు, —వివేకానందుడు.

మఱియొక మాట. అమ్మ (శారదామాతృదేవి) వచ్చియున్నయెడల నా ప్రణామసహస్రములని తెలిపి, అచంచలదీక్షగలిగియుండునట్లు నన్నాశీర్వదింప వేడుము. అది యీశరీరమున సాధ్యముకాదో, శీఘ్రముగా ఈశరీరము పతనము నొందుగాక! —వివేకానందుడు.

*(13)*

గాజీపురము, 4-2-1890.

మహాశయా—దయతో మీరు వ్రాసిన లేఖ అందినది; మహాదృష్టవశమున పవ(నా)హారి బాబా దర్శనమంది, ఆతనితో ప్రసంగించినాను. ఏమి మహాయోగి! ఆతని చరిత్ర అంతయు మహాద్భుతము, ఈ కలియుగమున భక్తి యోగ రాజయోగ సంజనితమైన అఖండశక్తియే ఆతడై

ప్రకాశించుచున్నది!...ఇట్టి మహనీయుల జీవితచరిత్రలను ప్రత్యక్షముగా గాంచిన నేకాని వేదకాస్త్రములందు శ్రద్ధ వృద్ధి కానేరదు. భవదీయుడు, —నివేకానందుడు.

*(14)*

గాజీపురము, 7-2-1890.

మహాశయా—...పవ(నా)హారి బాబా సహవాసభాగ్యము లభింపకున్నను అట్టి మహనీయుని సందర్శనము నిమిత్తము పడినశ్రమ నిష్ఫలము కానేరదు.

*(15)*

విశ్వేశ్వరో జయతి!

గాజీపురము, డిశంబరి, 1890.

మహాశయా—...సోదరుడు కా— హృషీకేశమున జ్వర పీడితుడైయున్నాడు, జ్వరము తిరుగబెట్టుచున్నది. ఇక్కడ నుండి అతనికి తంతి నంపినాను, నా సాయము కావలసి యున్నట్లు సమాధానము వచ్చిన పిమ్మట నేను వెంటనే హృషీకేశము వెళ్లవలసియుండును; లేనియెడల ఒకటి రెండు దినములలో మిమ్ము కలిసికొనవచ్చుచున్నాను. ఈ మాయా జాలమునంతను నిర్మించుకొనుచున్నందులకు, అయ్యా, మీరు నన్నుజూచి నవ్వవచ్చును—నిజమే, ఇది మాయాజాలమను టకు సందియములేదు. ఐనను ఇనుప సంకెల వేసి, బంగారు సంకెల వేసి. రెండున దానివలన చాల మేలు కలుగును, మేలునంతను పొందినపిమ్మట దానియంతట అదియే ఊడి పోవును. నా గురుదేవుని పుత్రులు (శిష్యులు) నాకు సంకే

వ్యాలు—ఇది యొక్కటే నాకు మిగిలియున్న విధ్యుక్త కర్మము...నా దోషపరిశ్నతమును మీ చరణోపాంతమున సమర్పించుచున్నాను—"పుత్ర స్తేఽహంధీధి మాం త్వాం ప్రపన్నమ్"*—భవదీయుడు, —వివేకానందుడు.

(16)

ఓం నమో భగవతే రామకృష్ణాయ!

గాజీపురము, ఫిబ్రవరి, 1890

ఆయుష్మంతుడగు అఖండానందునకు—నీ లేఖ అందినది, చాల సంతోషము. టిబెట్‌ను గురించి నీవు వ్రాసిన దంతయు నాకు ఎంతో ఆశ్చాజనకముగా నున్నది. అచటికి నే నొకసారి రావలయుననియున్నది. సంస్కృతమున టిబెట్ ఉత్తరకురువర్షమని చెప్పబడుచున్నది—అంతేకాని అది మ్లేచ్ఛదేశముకాదు...నీవు రాజాలకుండుట నాకు విచారకరము—నిన్ను చూడవలయునని నా ఆతురత. అందఱి కంటెను నీయందు నా కెక్కువ ప్రేమయని తోచుచున్నది. ఏమైనను ఈ మాయనుగూడ తొలగించుకోవలయును.

టిబెట్ దేశీయులందు గలవని నీవు తెలిపిన తాంత్రికాచారములు బౌద్ధమతపతనకాలమున భారతదేశమునందే బయలుదేఱినవి. మనదేశమున వాడుకలోనున్న తంత్రములు బౌద్ధులు నిర్మించినవేయని నా నమ్మకము. ఆ తాంత్రికాచారములు మన వామాచారములకంటెను ఘోరతరమైనవి;

---

* భగవద్గీత (2-7) ను అనుసరించి కూర్పబడినది. "మీ పుత్రుని గా భావించి నాకు సక్రమమార్గమును జూపుడు" అని భావము.

పలన వానియందు వ్యభిచారము చెలరేగినది; బౌద్ధులు అవినీతిపరులై పతనమునొందినప్పుడే కుమారిలభట్టు చే దేశమునుండి వెడలగొట్టబడిరి. శంకరునిగుఱించి యాతడు ప్రచ్ఛన్నచార్వాకుడనియు, దుర్వ్యసనలోలుడనియు—శ్రీ శ్రీ శ్రీచైతన్యునిగూర్చియు—కొందఱు బైరాగులు ప్రలాపించు రీతిని నవీనతాంత్రిక బౌద్ధులు బుద్ధదేవునిగూర్చి యాతడు కేవల వామాచారపరుడని ప్రజ్ఞాపారమితమునందలి తత్త్వ గాథవంటి మనోహరబోధలను అశ్లీల, అసభ్యవ్యాఖ్యానము లను జేయుచుందురు...అనుపమానమైన బుద్ధుని సాను భూతియే యాతని మహత్త్వమునకు హేతువు. బౌద్ధమత మునకు ప్రాముఖ్యమును గల్పించు ఉత్తమసమాధి స్థితు లన్నియు ఇంచుమించుగా వేదములందును గలవు. కాని లోకమున "న భూతో న భవిష్యతి" యనదగిన ఆతని ధీవైభవమును ఔదార్యమును—ఇవియే అందు గొఱవడి యున్నవి.

...ఏమైనను ఆ కాలమునకు అత్యావశ్యకమగుటచే బుద్ధభగవానుడవతరించెను, ఆతని సిద్ధాంతము కపిలుని సిద్ధాంతమును బోలును..."సంసారము దుఃఖభూయిష్ఠము, దానిని పరిత్యజింపుము—ఓ నరుడా! సంశయింపుము—నీ కిదియే తరణోపాయము"—బుద్ధుడును కపిలుడును సదా చేయు నుపదేశమిదియే...బుద్ధుని మతము ఉపనిషత్తుల మీదనే నెలకొనియున్నది—శంకరుని వేదాంతమును ఉపనిష దాధారమునసే స్థాపింపబడియున్నది. కాని అద్భుతమగు బుద్ధుని యౌదార్యము సహస్రాంశమైనను శంకరునకు

లేదయ్యెను—ఆతని కుండినది శుష్క-ధీశక్తిమాత్రమే. తంత్ర ములను జనసామాన్యస్థితిని జూచి భయపడి, వ్రణచికిత్స చేయు యత్నమున చేతినే అతడు ఛేదించి వైచినాడు! * వానినిగూర్చి వ్రాయవలసివచ్చిన ఒక ఉద్గ్రంథమగును కాని నా కందులకుదగు తీటికగాని పాండిత్యగాని లేదు.

బుద్ధభగవానుడు నా యిష్టదైవము. భగవత్తత్త్వ మునుగూర్చి యాత డే సిద్ధాంతమును బోధింపలేదు—ఆతడే స్వయముగా భగవంతుడు—ఇది నా సంపూర్ణ విశ్వాసము. కాని భగవానుని యఖండనైభవమును పరిమితమని చెప్పగలవా రెవ్వరు? తాను పరిచ్ఛిన్నుడగుటకు భగవంతునకైనను శక్తిలేదని చెప్పనలసియున్నది...జ్ఞాన విజ్ఞానములచే సంతృప్తుడై, సర్వావస్థలయందును సముడై, జితేంద్రియుడై వెలయునప్పుడే మానవుడు పరమానంద మొందుచున్నాడు—

"జ్ఞాన విజ్ఞాన తృప్తాత్మా కూటస్థో విజితేన్ద్రియః." †

శరీరలక్ష్యము లేనివాడే మత్తగజేంద్రములీల నిర్విచారుడై యథేచ్ఛగా విహరింపవచ్చును. నావంటి క్షుద్రుడో—ఒక చోట గూర్చుండి సాక్షాత్కారమునొందు పర్యంతము

---

* స్వదేశీయులను వలగొనుచున్న తాంత్రికమత సంబంధమగు అత్యాచారములనుండి వైదికమతవిశుద్ధతను గాపాడు నాత్రమున శంకరుడు వైదికులచే శూద్రులని నిందింపబడుచుండిన సామాన్యజనుల సమస్యలను ఆంతగా పరిగణింపడయ్యెను. ఇదియే స్వామి యభిప్రాయమని తోచును.

† భగవద్గీత, 6-8.

సాధనచేయవలయును ; సాక్షాత్కారానంతరము మాత్రమే యట్లు విహరింప గలుగుట—కాని యది యెప్పటిమాట !

చింతాశూన్యమదైన్యభైక్ష్యమశనం పానం సరిద్వారిషు
స్వాతన్త్ర్యేణ నిరఙ్కుశా స్థితిరధీర్నిద్రా క్వచిత్కాననే,
వస్త్రం క్షాళన శోషణాదిరహితం దిగ్వస్తు శయ్యామహీ
సఙ్గీతాదినిగమాన్తవిథిషు విదాం క్రీడా పరే బ్రహ్మణి.
విమానమాలమ్బ్య శరీరమేతద్
భునక్త్యశేషాన్ విషయానుపస్థితాన్,
పరేచ్ఛయా బాలవదాత్మవేత్తా
యోఽవ్యక్తలిఙ్గోఽనసుప్తబాహ్యః.
దివమ్బరో వాపిచ సామ్బరో వా
త్వగమ్బరో వాపి చిదమ్బరస్థః.
ఉన్మత్తవద్వాపి చ బాలవద్వా
పిశాచవద్వాపి చరత్యవన్యామ్. *

—బ్రహ్మజ్ఞానికి ఆహారము స్వయముగా, అప్రయత్నముగా లభించును—(నదీతటాకాదులందు) ఎచట దొరకినను ఆతడు నీరు త్రాగును. ఒకప్పు డరణ్యమునను మఱియొకప్పుడు శ్మశానమునను నిద్రించుచు నిర్భయుడై ఆతడు స్వచ్ఛందవిహారము చేయును ; వేదచోదితము, వేదములకు సైతము అప్రాప్యము అగు బ్రహ్మమార్గమున ఆతడు చరించును. వాని శరీరము ఆకసమువంటిది ; పనిబడ్డపుడు ఆతడు పరులయిచ్ఛచే నడుపబడుచుండును ; ఒకప్పు డాతడు దిగంబరుడై, లేదా, జ్ఞానాంబరుడై, మఱియొకప్పుడు దివ్యాంబర

* వివేక చూడామణి.

ధారిష్టై వెలయుచుండును; శౌచాశౌచములను పాటింపక, ఒకప్పుడు పసిబాలునివలెను, మఱియొకప్పుడు పిచ్చివాని చందమునను, వేఱొకప్పుడు పిశాచము రీతిని ఆతడు వర్తించును.

ఇట్టి మహోత్తమస్థితినొంది, ఖడ్గమృగము లీల స్వచ్ఛందవిహారము చేయగలుగుదువుగాక యని గురుదేవుని చరణోపాంతమున ప్రణతు లర్పించు—నీ ప్రియసోదరుడు,

—వివేకానందుడు.

*(17)*

ఈశ్వరో జయతి!

గాజీపురము, 8-8-1890.

మహాశయా—దయతో మీరు వ్రాసిన లేఖ ఇప్పుడే అందినది. నే నవలంబించినవి కర్కశవేదాంత భావము లేవైనను, అయ్యా, నా స్వభావము చాల మొత్తనిదని మీకు తెలియకపోవచ్చును. ఈ స్వభావమే ననున్న ముప్పు దిప్పల బెట్టుచున్నది. ఒరుల కష్టమును జూచిన నా గుండె జల్లుమనును; ఆత్మశ్రేయమునే లక్ష్యింతమని యెంత ప్రయత్నింతునుగాక, నా కెటుక లేకయే పరులకీడు మేళ్లనుగూర్చి చింతింప నా మనస్సు నన్ను లాగివేయుచుండును. ఆత్మశ్రేయమును సాధింపవలయునను దృఢసంకల్పమును బూని యీసారి బయలుదేఱితిని గదా, అలహాబాదులో ఒక సోదరుని వ్యాధినిగూర్చి విని వెనుకకు పరుగెత్తవలసి వచ్చెను

హృషీకేశమునుండి ఇప్పుడీ వార్త వచ్చినది. ఇక మనస్సు ఒకనిమిషమైనను నన్నిచ్చట నిలువనీయదు. . . .నడుమునొప్పి చెడ్డబాధపెట్టుచున్నది; ఇది నన్ను వదలునట్లు కనిపించుట లేదు. . . .—దాసుడు,

—వివేకానందుడు.

మరియొక సంగతి. ఏ మహాత్మునివద్దకును నేనిక వెళ్లదలచుకోలేదు,—

"ఓ మనసా! నీయందే నెలకొనియుండుము, పరుల ద్వారములకడకు పోయి ప్రార్థేయపడకుము; ఏకాంతమగు నీ అంతరంగమున వెదకితివా, స్వేచ్ఛగా గూర్చుండియే నీ యభీష్టమును పొందగలవు. చింతామణి అచటనే కలదు—భగవానుడు నీ వేమి కోరినను ఒసగగలడు; వాని మందిర ద్వారమున, మనసా? అసంఖ్యాకమగు రత్నములు విరజిమ్మి బడి యున్నవి సుమీ. సంకల్పమాత్రమునసే వరము లొసగు భక్తచింతామణి యాతడు." కమలాకాంతకవి యీవిధముగా గాన మొనరించును.

కావున రామకృష్ణుని కివ్వరును సాటిరారనునది మహా సిద్ధాంతము; అపూర్వమైన యాతని పరిపూర్ణత, అద్భుతము, అవ్యాజమునగు నాతని సర్వజీవ కారుణ్యము, సంసారబద్ధులయం దాతని యఖండ సానుభూతి—ప్రపంచమున మఱియెచ్చటను కానరావు. తానే వచించెడిరీతిని ఆతడు అవతారమూర్తియు యుండవలయును, లేదా, లోక కల్యాణార్థము శరీరము దాల్చునని వేదాంతము తెలుపు నిత్యముక్తుడై యుండవలయును. ఇది నానిశ్చయము. ఇట్టి

దివ్యపురుషుని గూర్చియే పతంజలి, ''వీతరాగ విషయంవా చిత్తమ్'' * అని తెలిపియున్నాడు.

కలనైనను ఆతడు నా ప్రార్థనను నిరాకరించి యెఱుగడు. నాయపరాధ సహస్రములను ఆతడు క్షమించెను. అట్టియఖండ ప్రేమ నా తల్లిదండ్రులైనను నాయెడ చూపి యెఱుగరు. ఇది యెంతమాత్రము కల్పితముకాదు, అతిశయోక్తికాదు, శుద్ధ సత్యము. ఆతని శిష్యులలోప్రతివ్యక్తికిని ఈసంగతి తెలియును. మహాప్రమాద సమయములలో, వ్యామోహసమయములలో ''ఓ పరమేశ్వరా! నన్ను రక్షింపుము'' అని దుర్భరవేదనతో విలపించితిని, కాని యెవ్వరివలనను సాయము కలుగలేదు. కాని యీ అద్భుత బుషీశ్వరుడనుడు, అవతారమూర్తియనుడు, మఱియెవ్వరనుడు—నానన హృదయాంతర్వాహియగు ఈమహాసీయుడు తన యమోఘశక్తిచే నా పరితాపమునంతను గ్రహించి, నేను వలదన్నను, నన్ను తన సమక్షమునకు బిలిపించుకొని పరితాపవిముక్తుని జేసెను.

ఆత్మ మృత్యురహితమగుచో, తత్కారణమున ఆడింకను సజీవుడైయున్నచో, ''ఓ రామకృష్ణదేవా! అనంత కృపాసింధూ! మదేకశరణ్యా! సర్వథా మహనీయుడగు నా యీ మిత్రుని కోర్కెలను సఫల మొనర్పుము'' అని పలు మాఱులు ప్రార్థింతును. లోకమున ఎవ్వడు అద్వితీయ అనంత

---

* పాతంజలయోగసూత్రము, 1-37. విషయవాసనలను పరిత్యజించిన చిత్తమును ధ్యానించుటవలన(గాని) చిత్తస్థైర్యము గలుగునని భావము.

వయాసముద్రుడని కనుగొంటినో ఆతడు మీకు సకల శుభము లొనగూర్చుగాక! శాంతి శ్శాంతి శ్శాంతిః.

దయయుంచి సాధ్యమైనంత శీఘ్రముగా సమాధానము వ్రాయుడు.—దాసుడు, —నివేకానందుడు.

*(18)*

జయ! రామకృష్ణ!

గాజీపురము, 15-8-1890.

పూజనీయా—దయతో మీరు వ్రాసిన లేఖ నిన్న అందినది. నుకేశబాబునకు ప్రాణముమీదికి వచ్చినందులకు చాల విచారించుచున్నాను. కానున్నది కాకమానదు. మీరును వ్యాధిగ్రస్తులగుట ఎంతయో విచారకరము. మనస్సులో "అహం" అనునది ఉన్నంతవఱకు నివారణోపాయము నవలంబింప వెనుదీయుట కేవలము పాలుమాలిక, తప్పిదము. అహంకారవిరహితునకో అందురా, సమానమే ఉత్తమము. జీవాత్మ నివాసమగు ఈ శరీరము కర్మసాధనము, (ఆధివ్యాధులచే) దీనిని నరకకూపముగా మార్చువాడు మహాపరాధి, అశ్రద్ధచేయువాడును అపరాధియే. ఏమాత్రము సంకోచింపక, పరిస్థితుల ననుసరించి వ్యవహరింపుడు.

నా భినద్మేతి మరణం నాభి నన్దేత జీవనమ్,
కాలమేవ ప్రతీక్షేత నియమం భృతకో యథా.

—జీవనముగాని మరణముగాని అభిలషింపక, (యజమానుని) ఆజ్ఞలను పరిపాలింప సంసిద్ధుడై యుండు భృత్యునివలె శక్తి

కొలదియు ప్రాప్తకర్మముల నొనర్చుచు, కాలమును ప్రతీ
క్షించుటయే మహోత్తమధర్మము.

...అమ్మకు (శ్రీ శారదా మాతృదేవికి) నా అనంత
కోటి ప్రణామములు. జన్మసిద్ధమగు సంబంధములనన్నిటిని
తొలగించుకొని, స్వకల్పితబంధములలో చిక్కుకొనకుండు
టకుగాను, సమదృష్టికలిగి వర్తించుటకుగాను—మీరందఱును
నన్ను ఆశీర్వదింపుడు. శ్రేయస్కరుడగు వాడొకడున్నచో
వానికి శక్తియు అవకాశమును ఉన్నచో, మీ కందఱికిని
ఆతడు అఖండశ్రేయము నొనగూర్చుగాక—ఇదియే నా
నిరంతర ప్రార్థన. మీ స్నేహాస్పదుడు, —వివేకానందుడు.



గాజీపురము, 15-8-1890.

ఆయుష్మంతుడగు—, నీవు మనోవ్యధల పాల్పడుచున్నందు
లకు చాల విచారించుచున్నాను. నాయనా! నీ యభీష్ట
మేదియో దానినే చేయుము.

యావజ్జననం తావన్మరణం, తావజ్జనని జఠరే శయనమ్,
ఇహ సంసారే స్ఫుటతరదోషః, కథమిహ మానవ తవ సన్తోషః.

—"జననమున్నంతవఱకు మరణమును నున్నది, మఱల మాతృ
గర్భప్రవేశము నున్నది. ఈ సంసారమున స్ఫుటతరమగు
దోషమిదియే. ఓ నరుడా! ఇట్టి యీ సంసారమున సంతో
షము నెట్లు అభిలషించెదవు?"—అప్పుడు, వివేకానందుడు
మఱియొక మాట. కేపిచటినుండి బయలుదేఱెదను.
విధి యెట్లు నన్ను నడుపునో చూతునుగాక!

(20)

ఓం నమో భగవతే రామకృష్ణాయ!

గాజీపురము, మార్చి, 1890.

ఆయుష్మంతుడగు అఖండానందునకు—...మంచివిషయము లెచట గోచరించినను నేర్చుకొనవలయునని నా నియమము. నా గురుభక్తి కిది హానికరమని మిత్రులసేకులు తలచుచుందురు. పిచ్చివాండ్రును స్వమతదురభిమానులును ఇట్లు భావింతురని నే ననుకొందును. గురువులెల్లరును జగద్గురువగు భగవానుని అంశములే, తేజఃప్రసారములే, కాని భిన్నులుకారని నే ననుకొందును...—ఆశీస్సులు, శుభాకాంక్షలు. సదా —మీ వివేకానందుడు.

(21)

ఓం నమో భగవతే రామకృష్ణాయ!

గాజీపురము, 81-8-1890.

మహాశయ—...మఱియొక సోదరుని శరీరస్థితి బాగుగా లేదు; అందుచే ఆతని విషయమై శ్రద్ధవహించియున్నాను. ఆతని విషయమున అతి కఠినాత్ముడనై వర్తించినాను—అనగా నన్ను విడిచిపోవ్మని ఎంతో తొందరపెట్టినాను. ఏమి చేయుదును! నేను అమితదుర్బలహృదయుడను, ప్రేమపాశబద్ధుడను! హృదయకాఠిన్యము కలిగియుండునట్లు నన్నాశీర్వదింపుము. నా మనఃస్థితినిగూర్చి మీ కేమని చెప్పుదును! అహర్నిశలు హృదయమున కార్చిచ్చు—నరకాగ్ని—భగభగ మండుచున్నట్లున్నది! ఇంతవఱకేమియు—అణుమాత్రమైనను—సాధింపజాలనైతిని! ఈ జీవితము వట్టి

గందరగోళమై, తుదకు వ్యర్థమైపోవుచున్నట్లు కనిపించుచున్నది; ఏమి చేయను తోచుటలేదు! దారితెన్ను కానరాకున్నది! ఆ బాబాజీ (పవ(నా)హారి బాబా యను యోగి) తియ్యనిమాటలు చెప్పుచు నన్ను వెడలనీయకున్నాడు. ఆహా! ఏమి చెప్పుదును? మీ విషయమున నా అపరాధములు వందలు. వాని నన్నిటిని మనోవ్యధలచే మతిమాలినవానివిగా భావించి నన్ను క్షమింతురుగాక! అ—గ్రహణిచే బాధపడుచున్నాడు. దయతో మీ రాతని స్థితిగతులనుగూర్చి విచారింపుడు. ఇచటినుండి బయలుదేరి ఆ తావును జేరిన మా సోదరునితో ఆతడు మా మఠమునకు వెళ్లగోరినయెడల మీరు ఆతని నచటికి పంపుదురేని మహోపకారముచేసిన వారగుదురు. అతికఠినుడను అనియు స్వార్థపరుడనని యు నన్నుగూర్చి నా గురుభాయులు (అనగా సోదరశిష్యులు) తలతురు కాబోలును. ఆహా! నేనేమి చేయుదును? నా అంతరంగమును అవలోకించు వారెవ్వరు? అహర్నిశలు నేబడుచున్న పరితాపమెట్టిదో గ్రహించువా రెవ్వరు? సన్యానమును అచంచలదీక్షను గలిగియుండునట్లు నన్ను ఆశీర్వదింపుము. మీకు శతకోటి నమస్కారములు....—దాసుడు,

—నివేకానందుడు.

(22)

ఈశ్వరో జయతి!

కలకత్తా, 26-5-1890.

మహాశయా—అనేక విషమపరిస్థితులలో జిక్కుకొని పరితప్తుడనై యీ లేఖ వ్రాయుచున్నాను. ఈదిగువ వెల్ల

డించునదంతయు ఎంతవఱకును యోగ్యమో, సాధ్యమో, తద్వ్యతిరిక్తమో, విశ్వనాథప్రార్థన పూర్వకముగా ఆలో చింపుడు, దయతో స్వమూధానము వ్రాయుడు.

1. "తులాతులసీదళములతో" నాతనువును శ్రీరామ కృష్ణ పాదకమలములప్రాల సమర్పించుకొని యాతని దాసుడనై యున్నానను సంగతి మీకింతకు ముందే తెలిపి యున్నాను. ఆతని యాజ్ఞను నేనవశ్యచేయజాలను. ఆ మహా నీయుడు నలువది సంవత్సరములు అఖండత్యాగ వైరాగ్యా దులను బూని మహోతపమొనర్చి, జ్ఞానభక్తిపరమావధిని ప్రాపించి, అమానుషశక్తులగంది, లోకకల్యాణార్థము జీవి తము ధారపోయుటంతయు నిరర్థకమైనచో మనమిక చేసిని నమ్మకొనియుండనలయునో నాకు తెలియకున్నది. ఆతని వాక్కులు సత్యస్వరూపుని వాక్కులని నేను నమ్మక తప్పదు.

2. తాను నెలకొల్పిన సర్వసంగత్యాగభక్త సంఘమును ఆత్మార్పణమొనర్చి సేవింపవలయునని నా కాతని యాజ్ఞ; ఇందు స్వర్గమో, నరకమో, ముక్తియో—ఏమి సంభవించి నను సరియే, నేను దీనితో కృషిచేయవలసియున్నది.

3. సర్వసంగత్యాగులగు నాతని భక్తులు ఒక సంఘ ముగా గూడవలయుననియు, కూడుగుట్లు నేను చూడకలయు ననియు ఆతని ధ్యానము. కాని మాలో ఎవరైనను ఏదీని తావునకు యాత్రార్థము పోవచ్చుననుటకు సందియములేదు. కాని ఇని యాత్రలుగనే లేదా, పర్యటనములుగనే యుండ వలయును; పూర్ణసిద్ధునకుమాత్రమే శుద్ధపరివ్రాజకజీవనము

తగునని గురుదేవుని యభిప్రాయము. ఎవ్వరైనను ఆ స్థితి ప్రాపించువఱకును ఎచటనో ఒకచోట నిలుకడ కలిగియుండి సాధనలందు నిమగ్నులగుట సముచితము. దేహాభిమానాదులు సమసిపోయిన పిమ్మట ప్రాప్తమార్గమును దేనినైనను అవలంబింపవచ్చును. సదా పరిభ్రమించుచుండుట సాధకునకు హానికరము.

* * * *

4. అనేక కారణములచే రామకృష్ణభగవానుని శరీరమును దహనము చేయవలసివచ్చినది. ఇది బహునింద్యమనుటకు సందియములేదు. ఆతని యస్థులు భద్రపఱుపబడినవి; గంగాతీరమున ఏదేని యొక తావున తగిన యాలయమున వానిని స్థాపించిన గొంతవఱకు పాపపరిహారము చేసికొనినవారమగుదుమని నా యభిప్రాయము. ఆతని యస్థులను ఆసనమును రూపపటమును ఉచితరీతిని మా మఠమున నిత్యము పూజింపబడుచున్నవి; నా బ్రాహ్మణ సోదరశిష్యులొకడు అహర్నిశలు ఈ కార్యమును నిర్వహించుచున్న సంగతి మీకు తెలిసినదే...

* * * *

5. ...యువకులు, సద్వంశసంజాతులు, విద్వాంసులు, వినిర్మలహృదయులునగు ఈ సన్న్యాసులు అందఱును తోడ్పాటును నిలువ నీడయు లేమి శ్రీరామకృష్ణుని దివ్యాదర్శముల నవలంబింపజాలకుందురేని, అహా! అది మన దేశ దౌర్భాగ్యముకాక మఱేమి?

6. "నీవు సన్న్యాసివి కదా, నీకీ తాపత్రయ

మొందుకు?'' అని మీరు నన్నడిగితిరా, ''నేను రామకృష్ణుని దాసుడను, ఆతడు జన్మించి, సాధనయొనర్చిన దేశమున ఆతని నామమును నిలుపగలుగుదునేని, ఆతని పవిత్రాదర్శ ములు నవలంబింప శిష్యులకు లేశమైనను తోడ్పడగలుగుదునేని, దోపిడిచేయుటకైనను సంసిద్ధుడను'' అని నా సమాధానము. మీరు నా కర్తవ్యంతాపులని నే నెఱుగుదును. కావున నా మనస్సును విప్పి చెప్పుచున్నాను...—దాసుడు, —వివేకానందుడు.

(23)

కలకత్తా. 6-7-1890.

ప్రియుష్మంతుడగు—...నీవు కలకత్తాకు వచ్చుటకై అందో ళనపడవలయునని నే ననుకొనను. తిరిగినంత తిరిగితివి, మంచిది, అది చాలును. కాని నీవు చేయవలసిన కార్యము నకు, అనగా ఒకతావున గూర్చుండి ధ్యానదీక్ష బూనుటకు ఇంకను నీవు ప్రయత్నింపవైతివి. సామ్యము చెప్పినట్లు, ''పిల్లా! తెమ్ము! నీ పెండ్లి నీకోసము కనిపెట్టుకొని యున్నది!'' అని అకస్మాత్తుగా వధువును నిద్రనుండి లేపుటవంటిదికాదు జ్ఞానసాధన. ఏ యుగమునైనను ఏ కొలదిమందికో జ్ఞానము లభ్ధ నందగలరు; కావున ''హతోవా జిత్వావా'' అను రీతిని అఖండదీక్షతో సాధనచేయవలయును—ఇది నా పురాతన పద్ధతి—నీకు తెలిసినదే కదా. నవీన సన్న్యాసినామకుల జ్ఞానాడంబరమునుగూర్చి నాకు బాగుగా తెలియును... బృందావనమున—తోనున్నవాడు బంగారము చేయుట నేర్చు

కొని "పక్కా-జ్ఞాని" యైనాడట!...శ్రీరామదాస! నీవును "తథాస్తు!" అనవచ్చును!

...నేనిక పవ(నా)హారి బాబావద్దకుగాని, మఱి యే మహానీయునివద్దకుగాని వెళ్లదలచుకోలేదు—వారు పరమ సంకల్పమునుండి దృష్టిని మఱల్తురు. ఇక తిన్నగా గమ్యస్థాన మునకే!

...మీరా రెవ్వరును ఇచటికి రానక్కఱలేదు. ఆత్మ శ్రేయము నరయక అనేకులు ఒకచో గుమిగూడుటవలన ఏమి లాభము? మతిమాలినవారై సదా ఒకచోటినుండి మఱియొక చోటికి తిరుగుచుండకుడు—అదియంతయు చాల మంచిదే—కాని మీరు వీరులు కావలయును.

నిర్మానమోహా జిత సఙ్గ దోషా
అధ్యాత్మనిత్యా వినివృత్తకామాః,
ద్వంద్వైర్విముక్తాః సుఖదుఃఖ సంజ్ఞై
ర్గచ్ఛన్త్యమూఢాః పదమవ్యయం తత్.

(గీత. 15-5.)

"మానమోహాములు త్యజించి, సంగదోషమును జయించి, ఆత్మనిరతులై, నివృత్తకాములై, శీతోష్ణాది ద్వంద్వములందు సములై జ్ఞానులు నాశరహితమైన పదమును — మోక్షమును — ప్రాపింతురు.— ఆప్తుడు,

—వివేకానందుడు.

(24)

అల్మోరా, 14-4-1891.

నేహాస్పద—, ...స్వార్థరహితుడవు అగుటకు ప్రయత్నింపుము, అకలంకుడవగుటకు ప్రయత్నింపుము—సమస్త ధర్మతత్త్వము ఇదియే...—ఆప్యుడు,

—వివేకానందుడు.

(25)

అబు, 30-4-1891.

నేహాస్పద—, ఆ బ్రాహ్మణబాలునికి ఉపనయనము చేసితివా? సంస్కృతము చదువుచున్నావా? ఎంతవఱకు వచ్చినది?...మొదటిభాగము ముగించినానుకొందును. నీ శివపూజను శ్రద్ధగా చేయుచున్నావా? లేనియెడల శ్రద్ధ వహింప ప్రయత్నింపుము. "Seek ye first the kingdom of God and all good things will be added unto you." (భగవంతు నన్వేషించువానికి సకల శుభములును చేకూరును—బైబిల్.) * ...వత్సలారా! ధర్మరహస్యము వాదములందును సిద్ధాంతములందును లేదు, ఆచరణలో నున్నది. మానవుడు సజ్జనుడై సత్కార్యములు చేయువల

---

* అనన్యాశ్చింతయన్తోమాం యే జనాః పర్యుపాసతే,
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్.
(గీత. 9-22).

"ఎవరు ఇతరచింతలనువిడి నన్ను ఉపాసించుచుందురో వారి యోగక్షేమములను నేను వహింతును."

యును—ఇదియే పరమార్థము. "Not he that crieth 'Lord', 'Lord', but he that doeth the will of the Father." 'ఈశ్వరా!' 'ఈశ్వరా!' యని యఱచునట్టి వాడుకాడు, ఈశ్వరాజ్ఞను పరిపాలించువాడే ఈశ్వరభక్తుడు ...ఆశీస్సులు. —మీ వివేకానందుడు.

మఱియొకమాట. లోకమువలన అప్పుడప్పుడు ఒడు దొడుకులు కలుగుచుండినయెడల 'కంగారుపడకు'; శీఘ్ర కాలమునే అంతయు చక్కబడును.

*(26)*

బొంబాయి, 20-9-1892.

పండితమహాశయా—మీరు వ్రాసిన లేఖ సకాలమున అంది నది. అనర్హుడనగు నన్ను మీరు అంతగా శ్లాఘించు టెందులకు? "None is good, save One, that is, God" అని ఏసుప్రభువు చెప్పినట్లు, "ఒక్కరుతప్ప మఱెవ్వరును యోగ్యులుకారు, ఆ ఒక్క రెవ్వరనిన, భగవంతుడు." మిగిలినవారందఱును వానికి నిమిత్తమాత్రులు. భగవానునకును అన్యులగు మహానీయులకును జయమున జెల్లునుగాని నావంటి అనర్హునకు జెల్లునా? "ఈ భృత్యుడు ఈ బ్రహ్మమునకు తగడు." అదిగాక నావంటి రొయ్యిక పక్షీయునకు ఏవిధమైన స్తోత్రమునకును అధికారము లేదు. తనవిధిని నిర్వర్తించినండులకు మీ సేవకుని మీరు శ్లాఘింతురా?

...ఇక మఱియొక విషయము...మనదర్శనము లన్నిటియందును ఏదియో రొయ్యిక సామాన్య ప్రతిపాదనమును పురస్కరించుకొని మహాసూక్ష్మమైన యుక్తులు బయల్వెడలు

చుండును. కాని యీ ప్రతిపాదనము లేక ప్రతిజ్ఞ యెంత ఆభాసముగా నుండవలయునో అంత ఆభాసముగా నుండ వచ్చును. ఈ సామాన్య ప్రతిపాదనము లెంతవఱకు సత్య ములో అడిగినవారును, అరసినవారును ఎవ్వరును లేరైరి. స్వతంత్రవిజ్ఞానమని చెప్పుకొనదగినది మనకు ఇంచుమించుగా ఏమియు లేదయ్యెను; అందువలననే పరిశీలన ఫలితములును, సామాన్యీకరణముపై నాధారపడియుండునవియునగు శాస్త్ర ములు మనకు కొఱవడినవి. ఎందుచేత?—రెండు కారణ ములు కనిపించుచున్నవి;—ఒకటి కార్యపరత్వముకంటె విశ్రాంతిని ధ్యానమును విశేషముగా అభిలషింప మనలను నిర్బంధించు ఘోరమైన ఉష్ణము; రెండవది ఆచార్యులు, పురోహితులునగు బ్రాహ్మణులు దూరదేశములకు ఎన్నడును పయనింపకుండుట. దూరదేశములకు ప్రయాణమొనర్చిన వారు లేకపోలేదు. కాని వారు సర్వసాధారణముగా వ్యర్థ కులు—అనగా స్వభావాపాదకమైనవి, మతాచార్యకైంకర్య ముచేసినవి, ధీవికాసమునొందు సామర్థ్యమునంతను కోల్పో యినవారు. కావున వారు తెల్పిన విషయములు మానవ విజ్ఞానమును పెంపొందించుటకుబదులు దానిని క్షీణింపజేసి నవి. వారి పరిశీలన సరియైనదికాదు; వారు తెల్పిన వృత్తాం తములు అతిశయోక్తులు; అవి సత్యమును పూర్తిగా మఱుగు చేసినవి.

కావున మనము ప్రయాణము చేయవలయును, విదేశ యానము చేయవలయును. సాంఘికయంత్రము ఇతరదేశ ములలో ఎట్లు నడచుచున్నదో కనుగొనవలయును, మన

జాతీయతను మఱల సజీవమొనర్చుకొనవలయునన్నచో ప్రపంచమందలి యితరజాతుల మానసములెట్లు ప్రవర్తించుచున్నవో బాహాటముగా అరయవలయును, వారితో కాక పోకలు గలిగియుండవలయును. అన్నిటికంటెను జనసామాన్యమును హింసించుట మానవలయును. ఆహా! దేశమెంత దౌర్భాగ్యస్థితిలోనికి దిగినది! మూలడు మూలడుగనే ఎవ్వరి యొద్దకైనను వచ్చినపట్టుమున వానిని మహోమూరివలె తఱుమగొట్టుదురు. కాని యే 'పాదిరి' వలననో తలపై గిన్నెడు నీటిని పోయించుకొని, యెంత శిథిలమైనదికానిండు, ఒక కోటును వెన్నునకు తగిలించుకొని శుద్ధసనాతన హిందువుని గదిలోనికి వచ్చినంతనే, వానికి మనఃపూర్వకమగు ప్రత్యుత్థానములును గంభీరమగు కరచాలనములును! వీనిని (ఈ మర్యాదలను) నిరాకరింప సాహసించువాడెవ్వడును కానరాడు!! ఇంతకంటె దౌర్భాగ్యము వేఱుండునా? ఆ పాదిరీలు ఈదఱిణ హిందూదేశమున ఏమిచేయుచున్నారో వచ్చిచూడుడు. 'హీనజాతు' లనబడువారిని లక్షలకొలది మందిని వారు తమ క్రైస్తవమతములోనికి లాగుకొనుచున్నారు; ఇక అగ్రజాతులు ప్రజాపీడనమున సివమాడుచున్న తిరువాన్కూరులో—ఎచ్చట ప్రత్యంగుళము నేలకును బ్రాహ్మణులే భూస్వాములై యున్నారో అట్టి తిరువాన్కూరులో—ఎచ్చట రాజకుటుంబస్త్రీలుకూడ బ్రాహ్మణులకు ఉంపుడుకత్తెలై జీవించుట మహాగౌరవప్రదమని తలతురో అట్టి తిరువాన్కూరులో—ఇంచుమించు నాల్గవపంతు జనాభా క్రైస్తవమతములోనికి దిగినది! నేను వారిని నిందింపజాలను...

ఓ పరమేశ్వరా! లోకమున ఎప్పుడు, ఎప్పుడు, సౌభ్రాత్రము వెలయునో కదా!—భవదీయుడు, —వివేకానందుడు.

(27)

బొంబాయి, 22-5-1898.

దివానీ మహాశయా—...లోకమున ఉత్తమోత్తములు స్నేహితము మహాపదలపాలగుచుందురు. దీనికి హేతువు కాన్పింపకుండుగాక, కాని సమస్తము సారమునుబట్టి చూచినచో యోగ్యముగనే యుండుటయు, బాహ్యమున అల్ల కల్లోలము తోచినను అంతరంగమున అనంతప్రేమ సౌజన్యములు వెలయుచుండుటయు నా జీవితానుభవము. ఈయంతరంగమును ప్రాపింపకుందునంతవఱకు బాధపడుచుందుము, కాని యీ యనంతశాంతి మండలమును ప్రాపించినంతనే యిక సుడిగాడ్పులు చెలరేగుగాక, తుపానులు వీచుగాక, యుగాచల నిర్మితసౌధము చలింపజాలదు...—మీ స్నేహాస్పదుడు, —వివేకానందుడు.

(28)

అమెరికాకు వెడలుటకు ముందు వంగదేశమునందలి యొక శిష్యురాలికి స్వామి ప్రాసిన లేఖ

బొంబాయి, 24-5-1898.

అమ్మా—... సదా శ్రీకృష్ణభగవానునకు ఆత్మార్పణము గావించుకొనుము. మనము భగవంతుని చేతిలో కేవలము కీలుబొమ్మలమని సదా జ్ఞప్తిలో నుంచుకొనుము. సదా నిర్మలహృదయవై యుందుము. తల్లీ! వాక్కర్మములందేగాక భావ

మున్నైతము కాలుష్యము నొందకుండుటకుగాను శ్రద్ధవహిం పుము; శక్తికొలదియు ఒరులకు మేలుచేయ ప్రయత్నింపుము. త్రికరణశుద్ధిగా భర్తను సేవించుటయే నారీమతల్లుల పరమ ధర్మమని జ్ఞప్తిలో నుంచుకొనుము. అవకాశము లభించి నంతవఱకు భగవద్గీతను పఠింపుము. తల్లీ!...'దాసి' యని సంతకము చేసితివేల? శూద్రులును వైశ్యులును—'దానుడు', 'దాసి' యని యిట్లు వ్రాలుచేయవచ్చును కాని బ్రాహ్మణు లును క్షత్రియులును—'దేవుడు', 'దేవి' యని యిట్లు వ్రాలుచేయవలయును. అదిగాక యీ జాతిభేదాదులు మన నవీన బ్రాహ్మణపండితంమన్యుల కల్పనలు. ఎవరు ఎవరికి దానుడు, లేక దానురాలు? ఎల్లవారును పరాత్పరుడగు హరికి దాసులు...తల్లీ! ఇంతకంటె వ్రాయుట అనావశ్య కము; నీ క్షేమార్థము సదా భగవంతుని ప్రార్థించుచున్నా నని గ్రహింపుము...—ఆశీస్సులతో విశ్వసనీయుడు.

—వివేకానందుడు.

(29)

శ్రీయుష్మంతుడగు—, ...ఒక్కమాట. మఱల నిన్ను నేను చూడజాలకపోవచ్చును—ఈ సంగతి మఱవకుము. నీతి నియమములను పాలింపుము. ధీరుడవై యుండుము. ఏ విషయమునైనను హృదయపూర్వకముగా వర్తించు వ్యక్తివికమ్ము. నైతికనియమములను వీసమైనను దాటరాదు సుమీ. ప్రాణాంతకమగు పరిస్థితులలోనైనను ధైర్యమును విడనాడకుము. వివిధమతసిద్ధాంతములనుగూర్చి మనస్సును

కలవరపెట్టుకొనకుము. పిటికికిపందలు మాత్రమే పాపము చేయువారు, ధీరులు ఎన్నటికిని—భావమందైనను—పాపము చేయరు. స్వాయముగా ధీరుడవై ప్రస్తుతము నీసంరక్షణ మందున్న...ను ధీరులుగను ధర్మపరులుగను దీనులయెడ సానుభూతిపరులుగను ఒనర్పుము. వత్సలారా! ధైర్యము, ధార్మికనిష్ఠ—ఇంతకంటె మీకు వేఱొకటి పరమార్థము లేదు. పిటికితనము, పాపాచరణము, దౌర్జన్యము, దౌర్బల్యము—అనునవి లేనిచో మిగిలినదంతయు స్వాయముగనే లభించును... మఱియు నీతో ఎన్నడును...ఏ నాటకశాలకును దీసికొని వెళ్లకు, దౌర్బల్యహేతువగు ఏ ప్రదర్శనమును వినోదమునకు ఎన్నడును జూడనీయకు.—ఆప్యుడు. —నీ వివేకానందుడు.

(30)

నాయనలారా! పిటికిపందలును దుర్బలులును మాత్రమే పాపమునకు ఒడిగట్టుదురు, అసత్యములాడుదురు. ధీరులెప్పుడును ధర్మనిష్ఠులైయుందురు. ధార్మికులైయుండ ప్రయత్నింపుడు, ధీరులైయుండ ప్రయత్నింపుడు, ఆర్ద్రహృదయులైయుండ ప్రయత్నింపుడు. —మీ వివేకానందుడు.

(31)

టూకోమా, 10-7-1898.

నేనిప్పుడు—, ...కొలంబో, పినాంగ్, సింగపూరులకు పిమ్మట హాంగ్‌కాంగులో ఆగితిమి. ఇచటికి వచ్చినచో మీకు చైనాను జేరినట్లు తోచును, చైనా దేశస్వభావము అంత విశేషముగా ఇచట గోచరించును. కృషియంతయు,

వ్యాపారమంతయు చైనావారి చేతులలోనే ఉన్నట్లు కాన్పించును. ఇక హాంగ్‌కాంగే నిజమైన చైనా. ఓడకు లంగరు వేసినంతనే మిమ్ము నేలమీదికి గొనిపోవుటకు వందలకొలది చైనాదేశపు పడవలువచ్చి చుట్టుముట్టును. వీండు చుక్కాని నులతోగూడిన యీ పడవలు చాల విచిత్రముగా నుండును. సరంగు కుటుంబసహితముగా పడవలోనే కాపురముండును. ఒక చుక్కానిని తన చేతులతోను మఱియొకదానిని పాదములతోను నడపుచు వానిభార్య సర్వసాధారణముగా చుక్కానివద్ద నుండును. నూటికి తొంబదింట ఒక పసిబిడ్డ ఆమె నడుమునకు గట్టబడియుండుట కాననగును. ఆ బిడ్డ కాలుసేతులుమాత్రము స్వేచ్ఛగా విడువబడియుండును. ఇపుడు బరువుల నీడ్చుచు, ఇపుడు మహాచాకచక్యమున పడవనుండి పడవమీదికి లంఘించుచు, ఆమె కోలాహలముగా పనిచేయుచుండ మన చిన్నిబుడుతడు—John Chinaman—కిక్కు—అమనకుండ ఆమె నడుమునుండి వ్రేలాడుచుండుట అతి విచిత్రముగా నుండును. ఇక పడవలును పొగయోడ వెనుకనుండు చిన్నచిన్న నావలును, ఓ! గుంపులు గుంపులుగా లోనికి చొఱుచుకొనివచ్చుచుండును, బయటికి వెడలుచుండును. ఈ కోలాహలమున పిలకతో సహా మన బుడుతని తల ఎపుడు పొడిపైపోవునో అనిపించును—కాని యా కుఱ్ఱనికి కేవలము నిశ్చింత. ఈ వ్యాపారజీవనపు టట్టహాసము వీనులైనను వాని నాకర్షించునట్లు అగపడదు; వ్యాపారాందోళనమున మునిగి తేలుచున్న తల్లి పదేపదే తనకిచ్చు చిన్నబియ్యపు రొట్టెముక్కయొక్క

తత్త్వాను సరయుచు ఆతడు సంతృప్తుడై యుండును. ఇచ్చినా బిడ్డడు మహావేదాంతి. మీ హిందూ దేశపు కుర్రాడు ఇంకను ప్రాకుచును, డోకుచుండునట్టి స్థితిలో ఆతడు పరమశాంతముగా పనిచేయ వెడలును. ఆవశ్యకతయొక్క తత్త్వము అట్టిది. చైనా దేశీయులును హిందూ దేశీయులు నిర్జీవనాగరికతయందు చదికిలబడియుండుటకు వారి పరమదారిద్ర్యమే ఒక కారణము. సామాన్య బ్రిందవునికిగాని చైనా దేశీయునికిగాని దినందిన జీవనసమస్యయే మహా ఘోరమైయుండ, మతి దేనినిగూర్చి కాని ఆతడు చింతింపజాలకున్నాడు.

...హాంగ్‌కాంగులో మేము మూడునాళ్లు ఉండి, ఒక నదియొక్క ఉపరిభాగమున ఎనుబది మైళ్లు దూరమున నున్న కాంటనీ అను పట్టణమును జూడబోయితిమి. ఏమి జీవనాందోళనము! ఇంచుమించుగా నీటిని కప్పివేసిన ఏమి అసంఖ్యాకమైన పడవలు! వాణిజ్యమును సాగించుపడవలే గాక, నివసించుట కుపయోగపడునవి వందలు. వానిలో అనేకము చాల చక్కనివి, బహుని శీర్ణమైనవి. చుట్టును గల వసారాలతో, నడుమ వీధులతో, రెండు మూడు అంతస్తుల యెత్తైన నిజముగా అవి పెద్ద భవనములు—ఇక నివియన్నియు నీటిపై తేలియాడుచుండును!

చైనాప్రభుత్వము చే విదేశీయులుండుట కొసగబడిన చిన్నప్రదేశమున మేము దిగితిమి. మా చుట్టును నదికిరు వంకల మైళ్లపర్యంతము చొచ్చుకొనివచ్చుచు, పొంగుచు, పొరాడుచు, ఘోషించునట్టి మహాజనసముద్రము—మహా

నగరము—వ్యాపించియున్నది. కాని యింత జనాభాతో, ఇంత వ్యాపారసంకులముతో గూడియున్నను ఈ పట్టణ మంతటి పరమాసహ్యమైన పట్టణమును నేనెన్నడును చూడ లేదు,—ఆ యసహ్యత పుర పారిశుద్ధ్యనిహీనతచే గలుగు నన హిందూదేశపు పట్టణముల అసహ్యతనంటిదికాదు సుమీ—ఆ మాటకువచ్చిన, చైనాదేశీయులు చీ ట్టిను అణుమాత్రమైనను ఊరక పోనీయరు; ఇక నేమన చైనా మానవుడు జన్మమున నెన్నడును స్నానము చేయనని శపథము పట్టినట్లు కనిపించును! ప్రతి గృహమును ఒక అంగడియే, జనులు పై యంతస్తులో మాత్రమే నివసింతురు. వీధివెంట వెడలుచుండ, ఇరువైపులను ఉన్న అంగడులు మనకు తగులు నేమో యనునంతటి ఇఱుకుగా నుండును. ప్రతి పది బారల కును ఒక మాంసపు దుకాణము, ఇక వానిలో కుక్క మాంసమును పిల్లిమాంసమును మ్మ్మ్మ దుకాణములుగూడ కలవు. కాని చైనావారిలో పరమదరిద్రులు మాత్రమే కుక్కలను పిల్లులను తిందురు.

చైనాలో కులీనస్త్రీలు పదులకు కనిపించరు. ఉత్తర హిందూదేశమున మన స్త్రీలకు ఎంత రాణివాసమో, వారల కంతటి రాణివాసము. కార్మికజాతులలోని స్త్రీలుమాత్రమే పదులకు కనబడుదురు. వీరిలోకూడ మీ చిన్నిబిడ్డ పాదముల కంటెను చిన్నపాదములుగల స్త్రీ అప్పుడప్పుడు కనిపించు చుండును, కాని యీ స్త్రీలు కుంటుదురనియు దూకుడు లేనియునే కాని నడతురని చెప్ప వలనుపడదు.

నేనునీక చైనాదేవాలయములను జూడ వెడలినాను.

కాన్‌టన్‌లో అత్యున్నతమైన దేవాలయము ప్రథమ బౌద్ధ చక్రవర్తియొక్కయు మొదటి ఐదువందల బౌద్ధశిష్యుల యొక్కయు జ్ఞాపకార్థము నిర్మితమైయున్నది. ఐనను అందు ప్రధాన విగ్రహము బుద్ధునిదే. ఆతనికి పిమ్మట దిగువను చక్రవర్తియు ఇరువైపులను శిష్యులును ఆసీనులై యున్నట్లు అన్నియు కళ్ళలో అతిరమణీయముగా చెక్కబడి యుండును.

కాన్‌టన్‌నుండి తిరిగి హాంగ్‌కాంగునకును అటనుండి జపాన్‌నకును పయనించినాము. మేము చేరిన మొదటి ఓడ రేవు 'నాగసకి'. రొన్నిగంటలగుసరికి దిగి పట్టణవీథులగుండ బండిపై పయనించినాము. ఏమి వ్యత్యాసము! జపాన్ దేశీయులు ప్రపంచమందలి పరిశుభ్రమైన జనులలో ఒకరు. ప్రతివస్తువును చక్కగా, పొందికగా నుంచును. ఇంచు మించుగా వారి వీథులన్నియు విశాలములై, తిన్ననివై, క్రమగతిని నిర్మితమై యలరారుచుండును. వారి చిన్న యిండ్లు పంజరములవలెనుండి, (Pine) దేవదారువృక్షము లతో సదా పచ్చనివై రొప్పు చిన్నచిన్న కొండలు ఇంచు మించుగా ప్రతిపట్టణమునకును గ్రామమునకును వెనుకత్తున పెలయుచుండును. కుంచకాయములతో, చక్కని శరీర చ్ఛాయతో, విచిత్రమగు దుస్తులతో నొప్పు జపాన్ దేశీయులు,—వారి నడత, ధోరణులు, హావభావములు, అన్నియు చిత్రోపమములు. జపాన్ దేశము సొగసునకు కావలము! చిన్నచిన్న పొదరిండ్లతో, పచ్చికబయళ్లతో, చిన్నకొలను తీరములతో, కృత్రిమతోయములతో, దేశీయ

వైఖరిని నిర్మితమై యెప్పు నొక యుద్యానము ఇంచుమించు ప్రతి గృహమునకును వెనుకతట్టున వెలయుచుండును.

* * * *

ప్రస్తుత కాలానశ్యకతను గుర్తింప జపాన్ దేశీయులు పరిపూర్ణ ప్రబోధము నొందినట్లు కాన్పించును. వారి సైనిక్కో ద్యోగులలో నొకడు కనుగొనినదియు, అనుపమానమని చెప్పబడునదియు నగు తుపాకులతో సర్వాంగీణమై వెలయు సైన్యము వారి కిపుడు కలదు. ఇదిగాక వారు తమ యుద్ధ నౌకాదళమును అనవరతము అభివృద్ధి నొందించుకొనుచున్నారు.

ఇక వారి నిప్పుపెట్టి కర్మాగారములో! మూడ సొంపైనవి; తమకు కావలసిన సమస్తము వారు తమ దేశము లోనే నిర్మించుకొన దీక్ష వహించియున్నారు. చైనా జపాన్ దేశములకు నడుమ పయనించు జపాన్ దేశపు వాణిజ్యనౌకా దళము ఒకటి కలదు; అది అచిరకాలమునసే బొంబాయి యోకొహామాలమధ్య చరింప నుద్యమించుచున్నది.

నేను దేవాలయములను కావలసినన్ని చూచినాను, పురాతన వంగలిపిలో వ్రాయబడిన కొన్ని సంస్కృతమంత్ర ములు ప్రతి దేవాలయమందును గలవు. అర్చకులలో ఏకొలదిమందికి మాత్రమో సంస్కృతము తెలియును, కాని వారు ధీమంతులు. అభివృద్ధి నిమిత్తము నవయుగాభి నివేశము అర్చకులనుగూడ ఆవహించినది. జపాన్ దేశమును గూర్చి నామనసులో నున్నదంతయు ఒక చిన్న లేఖలో

వ్రాయఁజాలను. మన యునకులు పదులకొలది, పండలకొలది, ప్రతి సంవత్సరము జపాన్ దేశమును దర్శింపవలెనని మాత్రమే నేను కోరెదను. జపాన్ దేశీయులకు భారత దేశ మింకను సద్విషయముల కన్నిటికిని, ఉన్నత స్థానముల కన్నిటికిని పీఠస్థలి. ఇక...జీవితమంతయు అగ్నిహోత్రప్రజ్వలనములుచేయు నట్టి 'కబుర్లు రాయుళ్లు' అగు మీరుగో,...వచ్చి జపాన్ దేశీయులను చూచి సిగ్గుచే తలవంచుకొనుడు. స్వమత దురభిమానమున మతిహీనులగు మీరు బయటికి నిచ్చి నంతనే జాతిభ్రష్టత సిద్ధించును, మీకు, పాపము! ఈ యూహారము స్పృశ్యమా, ఆ యూహారము స్పృశ్యమా—— అను చర్చలతో శక్తిసామర్థ్యములనన్నిటిని శతాబ్దులనుండి వ్యయించుచు, బహుయుగ పర్యంతమగు సాంఘిక రాజ్యశాసనములచే మానవత్వ మనునది లుప్తమంట, కరుణగల్గిన ఛాందసముచే, మూఢవిశ్వాసములచే, నిలదిమ్మ్రి, శతాబ్దిముల కొలది చదికిలబడియున్న మీరో, మీ స్థితి యెట్లున్నది? ఇక మీ రివుడు చేయుచున్న దేమి!... 'పుస్తకం హస్తభూషణమ్' అనునట్లు చేతులలో పుస్తకములతో సముద్రతీరమున విహరించుచు, బిరోపాధీగంజాత్తమైన మీ శాస్త్రములనుండియో నాలుగు ముక్కలు ముక్కున కంటిం చుకొని వాని నేకరువుపెట్టుచు, యీనవదాత్మను ముప్పది రూకల 'గుమస్తా పదప్రాప్తి' పై, లేదా, యువభారత దేశ మునకు ఆశాపరమావధి యనదగు 'లాయరుపదవి'పై లగ్న మొనర్చి——యిక ప్రతి విద్యార్థియు తనుద్యోగచే అల్లాడు పిల్లలపాలము ఆహారముకొఱకు 'కాకురు బీకురు' మనుచు

దన వెంటబడి దేవిరించుచుండ—మీ రిపుడు చేయుచున్న దేమి? మిమ్ములను, మీ పుస్తకములను, మీ గౌనులను, మీ విశ్వవిద్యాలయ బిరుదములను—సర్వము ముంచివేయ జాలినంత నీరు సముద్రమున లేదా?

లెండు, మీ పౌరుషమును ప్రకటింపుడు! సదా పురోవృద్ధిని అరికట్టు పురోహితబ్రువులను మతాచార్యులను లేశమును లెక్కసేయకుడు! ఏలందురా, వారి మనస్సు లిక మాఅవు, వారి హృదయములు వికసింపవు. తరతరములనుండి వచ్చుచున్న మూఢవిశ్వాసములును రాక్షసశాసనములును వారిని కన్నతల్లులు. మతాచార్యకై తనమును కూకటి వెళ్లతో పెల్లగించి వేయుడు! మీ కూపములనుండి వెలువడి బాహాటముగా నలునైపులను దిలకింపుడు. ప్రపంచమందలి వివిధజాతు లెట్లు ముందంజవేయుచున్నవో చూడుడు. (సోదర) మానవుని మీరు ప్రేమింతురా? స్వదేశమును మీరు ప్రేమింతురా? ప్రేమించుచో రండు, ఉన్నతపరిస్థితు లకై, యోగ్యతరస్థితిగతులకై నడుముగట్టుడము; వెనుకకు చూడకుడు. సన్నిహితులును ప్రియతములును విలపించిన వెనుకకు చూడకుడు! ముందునకేగాని వెనుకకు చూడవలదు!

భారతమాత వేలకొలది యువకుల త్యాగమును గోరుచున్నది; వలయునది ఇట్టి యువకుల మనోబలము, పశుబలము కాదు. పాషాణతుల్యమగు మీ నాగరికతను—ఆచారములను—సడలింప భగవత్ప్రేరణమునసే ఆంగ్ల ప్రభుత్వ మిచటికి వచ్చినది, ఇక భారతదేశమున ఆంగ్లేయు

లకు ఆస్పదమైనగ మొదట తోడ్పడిన జనులను సమకూర్చి నది చెన్నపగరమే. మీ తండ్రి తాతల నిరంకుశాధికారి ముచే పశుతుల్యముగా జేయబడిన మీ దరిద్రసోదరకోటి నుద్ధరించుటకై —నూతన పరిస్థితులను గొనివచ్చుటకై — పేదలయెడ సానుభూతిని—క్షుధార్తులగువారి కదుపుమంట చల్లార్ప బట్టెడన్నమును—జనసామాన్యమునకు విద్యను— చేకూర్చుటకై —ప్రాణముల సర్పించు త్యాగులను చెన్న నగరము ఇపుడు ఎందఱిను సమకూర్పగలదు ?—ఆప్పుడు,

—వివేకానందుడు.

మఱియొక మాట, నలయునది శాంతము, నిరాడంబ రము, అచంచలమున్నైన కృషి—అంతియేకాని వార్తా పత్రికా వంచనకాదు, పేరు ప్రతిష్ఠలకై డబ్బాటమునుకాదు, ఈ సంగతి సదా దృష్టిలో నుంచుకొనుము,

—వివేకానందుడు.

(32)

కుసుంబాగ్, 20-8-1898.

స్నేహాస్పద—, ...ఇక్కడ నే చేయువలసిన వ్యాయామ మతి ఘోరముగానున్నది. నగటున దినమునకు నాకు ఒక పౌండు (అనగా ఇంచుమించు రూ. 13-4-0) అగును; ఒక పొగచుట్టపెల మన లెక్క ననుసరించి ఎనిమిదగాలు. అమెరికాదేశీయులు ధనమును నీటివలె వ్యయింతురు, వారంతటి ధనికులు; కాసనసనిర్బంధమునే వారి ప్రతివస్తువు యొక్క వెలను ప్రపంచమందలి మఱియే యితర జాతియు

సమీపింపజాలనంతగా పెంచియుంచెదరు. సామాన్యుడగు ప్రతి కూలివాడును దినమునకు తొమ్మిది లేక పది రూపాయిలను సంపాదించి ఖర్చుచేయును. బయలుదేఱుటకు ముందు మనకుండిన పెద్దపెద్ద ఆశలన్నియు పటాపంచలగుటయు ఘోరపరిస్థితులను నేనిపుడు ఎదుర్కొనవలసివచ్చుచున్నది. ఈ దేశమును వీడి భారతదేశమునకు మఱలుదమని నూఱుసార్లు అనుకొంటిని. కాని నేనిపుడు కృతనిశ్చయుడనైయున్నాను. నాకు ఒక ఈశ్వరాదేశము కలదు మార్గమేదియు కానరాకున్నను పరమేశ్వరుడే మార్గమును జూపును. జీవనమో, మరణమో, ఏమి ప్రాప్తించినను సరియే నా కార్యమును నేను వీడరాదు.

నేనిపుడు బోస్టన్ సమీపమందలి యొక గ్రామమున వృద్ధురాలగు నొక యిల్లాలికి అతిథినైయున్నాను. రైలు బండిలో అకస్మాత్తుగా నా కామె పరిచయము కలుగుటయు నన్నామె తన యింటనుండుమని యాహ్వానించెను. ఆమె యింటనుండుటవలన దినమునకు నా ఒకపౌండ్డు వ్యయమును కూడివచ్చుట నాకొక లాభము, తన స్నేహితుల నిచటికి పిలిచి, హిందూదేశమునుండి వచ్చిన వింతను జూపుట ఆమె కొక లాభము! ఇదియంతయు సహింపవలసియున్నది. ఈ పవాసము, చలి, నా విచిత్రపు దుస్తులను జూచి వీధులలో వెక్కిరింపులు, లేవిడిగొట్టుచు పిల్లలు నన్ను కొంబడించుటలు—వీని నన్నిటిని నే నెదుర్కొనవలసియున్నది. కాని నాయనా! అష్టకష్టములు పడనిదే ఏ ఘనకార్యమును ఎవ్వరును సాధించియుండలేదు సుమీ.

...ఇది క్రైస్తవుల దేశమని—మఱియే యితర మత ప్రభావముగాని ఱంచుమించుగా నిచట బండిసున్న యని గ్రహింపుడు. ఇక నేనో, లోకమున ఏ మతస్థుల ద్వేషము—అస్థుల ద్వేషమును—లేశమును లక్ష్యించువాడను కాను. నే నిచట మేరీ (Mary) మాతృపుత్రుల నడుమనున్నాను. ఏసుప్రభువే నాకు తోడ్పడగలడు. హిందూమత విశాలాశయములనినను, ఏసుప్రభు యెడ నా ప్రేమమునిసను వారికి మిక్కిలి మక్కువ. ఆ మనోనీయునకు విరుద్ధముగా నేనేమియు బోధింప రాలేదని వారికి తెల్పుదును.

...తామసింపకు, నాయనా! ధైర్యము బూనుము. భారతదేశమున మనము ఘనకార్యములొనర్ప విధినిమంత్రితులమైయున్నాము. నమ్ముము నామాట. మనము చేసి తీరెదము. అనుతాపముగల మనసే—దరిద్రులము, శ్రమీకృతులము నగు మనసే—అంతియే కాని—వారి కాదు.

స్త్రీల చెరసాలకు పరీక్షాధికారిణీయగు...నాకు నిన్న యిచటికివచ్చెను. దీనిని వారిచట చెరసాల యనక, ప్రవర్తనసంస్కరణశాల (Reformatory) యందురు. అమెరికాలో నేఁజూచిన మహోన్నతవిషయ మిది. ఎంత చక్కగా, ఎంత యుద్యోగముగా ఖైదీల నాదరించి, వారి ప్రవర్తనమును దిద్ది, సమాజమున కుపకరించు సభ్యులుగా జేయుదురో చూచితీరవలయును. ఇక భారతదేశములోని దీనులను, నిమ్నజాతులను తూర్చి తలచిన గుండె బ్రద్దలగును. వారి కిక తరణోపాయమే లేదు. పేదలకు, దీనులకు, పాపు

లకు భారతదేశమున మిత్రులెవ్వరు? విశ్వప్రయత్నము చేసినను వారికి గతి కానబడదు...క్రూరసంఘ తాడనము లచే క్రుంగి కృశించుచు వారు తాము మానవులమను మాటనే మఱచిరి. ఇందులకు ఫలితము దాస్యము, బానిసత్వము. ఇటీవల ఆలోచనాపరులు దీనిని కనుగొనిరి కాని, ప్రారబ్ధవశమున సనాతనధర్మమున కీ దోషము నంటగట్టిరి; లోకమున అతిదివ్యమైన మతమును ధ్వంసముచేయుటొక్కటే బాగుచేయుటకు వారికి కనబడిన మార్గము. నాయనా! నామాట వినుము, భగవదనుగ్రహమున కీలకము కనుగొంటిని. మతమున—ధర్మమున—ఏ దోషమును లేదు. సమస్తజీవులును కోటిగుణితమైన మీ యాత్మయే యని మీ మతము—మీ సనాతనధర్మము—బోధించుచున్నది. ఏతదనుష్ఠానలోపము, సానుభూతిలోపము—ఈ న్నల్లోపమిది. భగవానుడు బుద్ధమూర్తియై మఱల మీ వద్దకు వచ్చి సానుభూతి నందుకొట్లో, పేదలయెడ—దీనులయెడ—పాపులయెడ—సానుభూతి నందుకొట్లో బోధించినాడు, కాని మీరు వినలేదు. మాయాసిద్ధాంతములచే రక్కసులను భ్రమింపజేయుటకై అత డిచటికి దిగెనని మీ మతాచార్యులు ఒక ఘోరగాథను గల్పించినారు! నిజమే, మనమే ఆ రక్కసులము, కాని యాతని తత్త్వములను నమ్మినవారు కారు. యూదులు ఏసుప్రభుని కాదని, నాటినుండియు ప్రతివాని చేతను మొట్టికాయలను దినుచు, కొంపయును గోడును లేక ప్రపంచమంతటను బికారివాండ్రై మెట్లు తిరుగుచున్నారో అట్లే మీరును మిమ్ములను పాలించుట పాడియని తోచి

జాతికెల్ల దాస్యముచేయుచున్నారు. ఓ క్రూరులారా! మన దేశమున నొకవైపున మీ రాక్షసాధికారమును మతీరొయిక వైపున నీచదాస్యమును తాండవించుచుండుట మీకు గోచరించుచుండుట లేదే! శూనిసత్వమును రాక్షసాధికారమును బ్రాహ్యామ్నాయములు.

సముద్రయానమునుగూర్చి పుదుచ్చేరిలో ఒకనాడు సాయంకాలము మేమొక పండితునితో జర్చించుట... జ్ఞప్తి యుండవచ్చును; ఆతని క్రూరచేష్టలను 'కదాపినా'* లను ఎన్నటికిని మఱవజాలను! హిందూదేశము ప్రపంచమున అత్యల్పభాగమని ఈ పండితు లెఱుగరు, పాపము! ఆ సుందర దేశమున ఒండొంటి ఘణాప యుత్పించుచు ప్రాకులాడు ముప్పదిమూడుకోట్ల వానపాములను లోకమంతయు అతి హేయముగా జూచుచున్నదని వా రెఱుగరు, పాపము! మతధర్మములను ధ్వంసము చేయుటచే గాక, సనాతనధర్మ మహోపదేశములను అవలంబించుచు, సవాజముగనే, సకారణముగనే, అందుండి బయలుదేఱిన బౌద్ధమతమందలి అద్భుత సానుభూతిని కైవసమొనర్చుకొనుటచే ఈ ఘోరకలిని దొలగింపవలయును.

పవిత్రహృదయులు, ప్రచండదీక్షాదక్షులు, భగవద్విశ్వాస బలోపేతులు,—పేదలపై, దీనులపై, అధఃకృతులపై, సానుభూతికతిన సింహసాహసాన్వితులు—ఒకలక్ష మంది స్త్రీ పురుషులు మొత్తుసందేశమును సంఘోద్ధరణ

---

* ఎన్నటికిని కాదు అనుట.

సందేశమును సమత్వ సందేశమును బోధించుచు, చూవ
ద్భారత దేశమునను సంచరింపవలసియున్నది.

కారుణ్య మహత్త్వమునుగూర్చి హిందూమత
మంతటి మహత్తరముగా బోధించు మతము లోకమున
వేఱులేదు; పేదల—దీనుల—కుక్కలపై పరమనీచముగా
హిందూమతమువలె కాలిడి త్రొక్కు మతమును లోకమున
వేఱులేదు. సనాతనధర్మమున కీ దోషము నంటుగట్టుట
తగదని—పారమార్థికములనియు వ్యావహారికములనియు సర్వ
విధ క్రూరసిద్ధాంతముల గల్పించు పండితంమన్యుల, పంచ
కుల, దోషమిది యని—పరమేశ్వరుడు నాకు దెలిపి
యున్నాడు.

అధైర్యపడకుము. "కర్మణ్యేవాధికారస్తే మా
ఫలేషు కదాచన" * యని భగవానుడు గీతలో జేసిన
మహోపదేశమును స్మరింపుము. వత్సా! లెమ్ము, కదుము
గట్టుము. ఈ కార్యమును నిర్వహించుటకు పరమేశ్వరుడు
నన్ను నియమించియున్నాడు. నా జీవితము యాతనలతో,
దుఃఖపరంపరలతో నిండిపోయినది. నా యాప్తబంధువులు,
మిత్రులు నిరాహారులై నా కష్టదుట మరణించిరి—దీను
లను దరిద్రులను జూచి వెక్కిరించి, దేవగించుకొనువా
రెవ్వరో వారియెడలనే నా యనుతాపమును జూచి, నాను
భూతిని జూచి జనులు నన్నెగతాళిచేసిరి. "వీనిని సమ్మా

---

* భగవద్గీత, 2-47. "కర్మాచరణమున నీకొకని తత్ఫలమున నీకు అధికారములేదు" అని భావము.

కాదు'' అనిరి. శుభమస్తు! నాయనా! ఈ లోకయాతనలు మనకు గుణపాఠములు! సానుభూతిని సహనమును, విశేషము ఈ నిఖిలప్రపంచము మన కట్టిదుట తుత్తునియలైనను చలింపని వజ్రసన్నిభ సంకల్పమును అలవఱుచుకొనుటకు గాను మహాత్ములకును ఆచార్యులకును సైతము ఈ లోక యాతనలు గుణపాఠములు. ఆహా! ఈ లౌకికులను జూచిన నాకు జాలివేయుచున్నది! ఇది వారి దోషముకాదు. సంఘ మున అగ్రజాతివారగుదురుగాక, ఘనులనిపించుకొందురు గాక; వారు, అభము, శుభము నెఱుగని బిడ్డలు, ఔను, అవివేకులగు పసిబిడ్డలు, కూరస్థమంత్రకూటములు—— ఎప్పటి దైనందినచర్య— తినుట, క్రొగుట, బిడ్డలను గనుట, సంపాదించుట——ఈ క్రమమున, ఈ నిష్ఫలోద్యోగ్రమ 'తు,చ్ఛ' తప్పరనుట నిజము—ఇంతకంటె వారికి మఱియొకటి తెలియదు, తోచదు. ఈ యల్పబుద్ధులు, 'ఇక మనయం తటివారు లేరు' అని, 'మనకేమి కొదవ' యని మురియు చుందురు. వారినిద్ర కెన్నడును భంగమువాటిల్లదు. అనేక శతాబ్ది పర్యంతమగు ప్రజాపరిపీడనమునకు ఫలితముగా భారతదేశము నాక్రమించిన దారిద్ర్యముచే, హైన్యముచే, దుఃఖపరంపరచే జనించు ఘోషవలన—హాహాకారములవలన ——వారి సుఖస్వప్నముల కెన్నడును భంగము వాటిల్లదు. సాక్షా దమృతపుత్రుని (మానవుని) కేవలము మూటలు మోయు పశువుగా జేసివేసిన —— జగన్మాతృచిహ్నమును (స్త్రీని) బిడ్డలను గను యానిసగా మార్చివేసిన—— జీవనముసే నరకముగా జేసిన——అనేకయుగపర్యంతమగు రాక్షసాధి

కారమునుగూర్చి—శారీరమానసిక స్థితిక రాజసాధికార
మునుగూర్చి—వారు కలసైనను దలపెట్టరు. కాని యీ
ఘోరకలినంతను జూచి, అనుతాపపడి, అంతరంగమున
రక్తాశ్రువులను రాల్చువారు—ఇందులకు తరణోపాయము
కలదని తలచువారు—ప్రాణార్పణ పర్యంతము ఆ తరణోపా
యమును ఆచరణమున జూపువారు—కొందఱు లేకపోలేదు.
(And "Of such is the kingdom of Heaven.")
వారే మోక్షసామ్రాజ్యమును బొందువారు. నాయనలారా!
మిత్రులారా! తుచ్ఛమగు తమవిషమును వెలిగ్రక్క-
ముందంజవేయు నీ క్షుద్రకీటకములను—అసహ్యమగు నీ
యల్పక్రిములను—తమ మహోన్నతస్థితినుండి దిగ తిలకింప
నా మహనీయులకు తీఱిక లేకుండుట సహజము కాదా?

ధనికులను నమ్మకుడు. వారు వట్టి జీవచ్ఛవములు.
సంఘమున సామాన్యులయ్యును వినయవిధేయులగు మీ
యందే నే నాశపెట్టుకొనియున్నాను. భగవానుని నమ్ముడు;
యుక్తిలో—తంత్రములో—ఏమున్నది? దీనులకోసము తపిం
పుడు. సాయము అయాచితముగా వచ్చితీరును. ఈ దుఃఖ
భారముతో, ఈ యాశయములతో, నేను పండ్రెండు సంవ
త్సరములు తిరుగాడితిని. ధనికులనువారి—ఘనులనువారి—
యింటింటికి దిరిగితిని. దుర్భరదుఃఖాగ్నిచే గుమిలిపోవుచు,
ప్రపంచార్ధభాగమును దాటి సాయమునిమిత్తము ఈ నూతన
దేశమునకు వచ్చితిని. సర్వేశ్వరుడు నాకు సాయపడునను
ధైర్యము కలదు. ఒకవేళ నేనీవిదేశములో ఆకలిబాధచే,

శీతయాతనచే, నాశమందవచ్చును. కాని యువకులారా! దరిద్రులను, దీనులను, అజ్ఞులను లేవనెత్తు నీ సానుభూతిని, ఈ కార్యదీక్షను, ఈ పోరాటమును స్థిరాస్తిగా నేను మీ కొసగుచున్నాను. ఈ నిముసమునచే పార్థసారథి దేవాలయ మునకు పొడలి, గోకులమందలి కీడ గోపబాలకుల నిచ్చేలి యగు నా దీనబాంధవునకు—అంత్యజుడగు గుహుని యూలిం గనమొనర్చుకొన పెనుదీయని యూ భక్తవత్సలునకు—తన బుద్ధావతారమున ఉన్నతవంశజుల యూహ్వానములను విడిచి పుచ్చి యొక వ్యభిచారిణి యూహ్వానమును అంగీకరించి యూమెను బ్రోచిన యూపతితపావనునకు—ఆ పార్థసారథికి —సాష్టాంగవందన మొనర్చి, యెవ్వరి నిమిత్తము యుగ యుగములందాత డావిర్భవించునో, విశేషము ఏ దీనులను, ఏ పేదలను, ఏ యధఃకృతులను ఆతడు మిగుల ప్రేమిం చునో వారికై మహోత్యాగ మొనరింపుడు, మీ యూవజ్జీవ మును వారికై ధారపోయుడు. నానాటికి అధఃపతనము జెందుచున్న యీ ముప్పదికోట్లదీనుల నుద్ధరించుటకై మీ యూవజ్జీవితమును ధారపోయ బ్రతిన బూనుడు.

ఇది యొకనాటితో దీరు పనికాదు; మూర్ఖమో— మహాకంటక భూయిష్ఠము. కాని పార్థసారథి మనసారథి యగుటకు సంసిద్ధుడైయున్నాడు, అది మనకు దెలియును; యుగయుగములనుండియు భారతావనిపై ప్రోగొనరింప బడిన దుఃఖరాశిని వాని పావననామస్మరణముచే, వాని యందలి సుస్థిరవిశ్వాసముచే, భస్మీపటల మొనర్తముగాక! రండు, సోదరులారా! గమనింపుడు, ఇది మహోద్యమము.

మనమో— అత్యల్పులమియున్నాము. కాని నిజముగా మనము అమృతపుత్రులము, భగవంతుని బిడ్డలము. భగవదనుగ్రహమున మనమయత్నము తప్పక సిద్ధించును. ఈ మహా సమరమున వందలకొలది పడిపోయిన, మఱుల వందలకొలది వచ్చినిల్వ సంసిద్ధులైయుందురు. అపజయమునకు ఆహుతియై నేనిచట మరణింపవచ్చును—మఱియొకడు ఈ యుద్యమమును నిర్వహించును. వ్యాధిగ్రస్తులెందఱో మీకు దెలియును, నివారణోపాయమును దెలియును, శ్రద్ధ నహింపుడు, చాలును. ధనికులనబడువారి, ఘనులనబడువారి, సాయమును ఆసింపకుడు; శుష్కరచయితలను సానుభూతిరహితములగు వారి వార్తాపత్రికా వ్యాసములను వీసమైనను లక్ష్యింపకుడు. వలయునది ఉజ్జ్వలమగు విశ్వాసము, సముజ్జ్వలమగు సానుభూతి! జన్మములేదు, మరణములేదు—ఆకలిలేదు, దప్పిలేదు. పరమేశ్వరుని స్మరింపుడు—ముందునకు సాగిపొండు. పరమేశ్వరుడే మన నాయకుడు. పడిపోయినవారికై వెనుకకు చూడకుడు! సోదరులారా! ఇదియే మార్గము!

ఈ గ్రామమునుండి రేపు నేను బోస్టను వెళ్లుచున్నాను. రామాబాయికి ఇచట సాయముచేయుచున్న ఒక పెద్ద స్త్రీ సమాజమున మాటలాడనున్నాను. ముందట బోస్టను వెళ్లి కొన్నిదుస్తులను గొనవలసియున్నది. చాలకాలమిట నుండవలసివచ్చుచో, ఈ విచిత్రపు బికారిదుస్తులు పనికిరావు. వీధులలో వందలకొలది జనులు నన్ను చూచుటకై మూగుచున్నారు. అందుచే నొక పెద్ద నల్లకోటును

ధరించుటయు నుపన్యసించునప్పుడు ఒక యెత్తైనదిస్టేను దల పాగను దాల్చుటయు నావశ్యకమైయున్నది. మిత్రులు ఒసగు సలహాయు నిదియే. ఏమేని పలుకుబడిని సంపాదింప వలయునన్న, కొంతకాల మిచట నుండుట ఆవశ్యకము.

కెనడాలోదక్క అమెరికాదేశమున రైలుబండ్లలో తరగతులులేవు. ఉన్నదియే అది కావున నేను మొదటి తరగతితోనే పయనింపవలసియున్నది; పుల్‌మాన్స్ (Pull-mans) అను నొక తనహోబండ్లలో బోనచ్చును గాని అందుకు నేను సాహసింపను. అవి చాల సదుపాయముగా నుండును—హోటల్లలోనలెనే వానిలో మీరు తినవచ్చును, త్రాగవచ్చును, నిద్రపోవచ్చును, స్నానముకూడ చేయ వచ్చును; కాని వ్యయమో, అపారము.

సంఘమున ప్రవేశమందవలయునన్నను, పలుపురు మీ మాటలను వినవలయునన్నను బహుకష్టసాధ్యము. ఇపుడు పట్టణములలో నెవరును లేరు, అందఱును వేసవిలో నివసింపదగిన శీతలప్రదేశములకు వెళ్లినారు. శీతకాలమున తిరిగి వత్తురు. అంతవఱకును నేను వేచియుండవలయును. కానిందు, ఇన్నితిప్పలుపడి కార్యమును ఇంతలో సులభముగా విడుచువాడను గాను. తలచినంతనే కాలచెంప్లి యగునా?...

తుదమొట్టువఱకును నాయత్నమును విడువను. ఆకలి బాధచేతనో, శీతయాతనచేతనో, మతి దోచు వ్యాధిచేతనో నే నిచట చనిపోయినను మీరు ఈ యుద్యమమును విడ

నాడక పూనుకొనవలయును. నలయునని విశుద్ధత, నిష్కా పట్యము, శ్రద్ధ. మొదట అమెరికాలో ప్రయత్నింతును, విఫలమైనచో ఇంగ్లాండులో ప్రయత్నింతును, అటను సాను కూలముగాదా, తిరిగి భారతభూమిని జేరి యట పరమేశ్వ రాజ్ఞకై నిరీక్షించెదను. —మీ వివేకానందుడు.

*(33)*

షికాగో, 2-11-1893.

స్నేహాస్పద—,...సర్వమత మహాసభ ప్రారంభమగు నాటియుదయమున Art Palace (కళాసౌధము) అను భవనమున మే మందఱము సమావేశమైతిమి; సభాకార్య క్రమమునకుగాను అందు ప్రహ్మాండమైన యొక చావడియు తాత్కాలికమైన చిన్నచిన్న చావడులును నిర్మింపబడినవి. నానాదేశములనుండియు సంఘములనుండియు వచ్చిన సభ్యులు అందుండిరి. ప్రాహ్మసమాజ ప్రతినిధియగు మజూం దారును బొంబాయినివాసియగు నాగర్కారును జైనమత ప్రతినిధియగు గాంధిగారును * దివ్యజ్ఞానసభా ప్రతినిధులగు చక్రవర్తి, ఆనిబిసెంటులును అందు భారతదేశమునుండి వచ్చిన ప్రతినిధులు. వీరిలో మజూందారును నేనును పూర్వ స్నేహితులమని చెప్పనక్కఱలేదు. చక్రవర్తిని నాకును ముఖ పరిచయము. (సభాప్రారంభదినమున మేమందఱము) దివ్యోత్సవమున సభావేదికను జేరితిమి. దేశమందలి శిష్ట్లు లలో నుత్తమోత్తములగు నేడెనిమిది వేలమంది స్త్రీ పురు

---

* ఈయన గాంధిమహాత్ముడు కాడు.

షులతో గిటకిటలాడుచున్న యా సభాస్థలి, ప్రపంచమందలి నానాజాతులనుండియు విచ్చేసిన పండితప్రకాండములతో గూడిన యా సభాస్థలి యెట్లుండునో భావింపుడు. బన్నెండు మున నెన్నడును బహిరంగసభలలో నుపన్యసించియెఱుగని నేను ఈ సభాసమక్షమున నుపన్యసించుటయా! దివ్యమైన ముఖముతో, హాస్యవములతో, ఉపన్యాసములతో, మహోజ్జ్వలవముగా సభ ప్రారంభింపబడియెను. ప్రతినిధుల నొకరి వెంబడి నొకరిని అధ్యక్షుడు సభకు కొలువుచేయుచుండ, ముందున కుఱికి వారు ఉపన్యసింపసాగిరి. నా గుండె దడదడ కొట్టుకొనసాగెను, నాలుక పిడుచకట్టుకొనిపోయెను, సభాకంపము చే నాట్టియుదయము మూర్ఛపోవ సాహసింపజాలనైతిని. మజూందారు మంచి యుపన్యాసము చేసెను,—చక్రవర్తి యంతకంటెను బక్కగా నుపన్యసించెను, సభ్యులు చాల మెచ్చుకొనిరి. వారందఱును సిద్ధోపన్యాసములతో వచ్చిరి. నేనో, మూఢుడను, ఉపన్యాసమును ఆయిత మొనర్చుకొని రాలేదు. కాని సరస్వతీదేవికి మ్రొక్కి, వేదిక నెక్కితిని; డాక్టరు బారోస్ (Dr. Barrows) నన్ను సభ్యులకు పరిచయము నొనర్చెను. నేనొక చిన్నయుపన్యాసము చేసినాను. సభ్యులను "అమెరికా సోదరసోదరీమణులారా!" యని సంబోధించినాను—సభ్యుల హర్షధ్వనులు మిన్ను ముట్టసాగెను, అట్లు రెండు నిమిషములు గడచెను, ఉపన్యాసమును సాగించినాను, అంతమున బదికీలబడుసరికి ఇంచుమించుగా అలసిపోయినాను. నా యుపన్యాసము నాటి మేలుబంతియని యమెరికా పత్రికలన్నియు ప్రకటించినవి.

యావదమెరికా దేశమునకును నా పేరు వెల్లడి యైనది. ''మూకం కరోతి వాచాలమ్'' — ''మూధనుడు కటాక్షించుచో మూగవానిని మహోవక్తను జేయును'' అని భాష్యకారుడగు శ్రీధరుడు వచించినదెంతయు సత్యమగు భగవన్మహిమ! నాటినుండియు నేను విఖ్యాతుడ నగుటయు నా 'హిందూమత ప్రకాశిని' (Paper on Hinduism) చదివిననాడు అపూర్వరీతిని సభాభవనము క్రిక్కిఱిసిపోయినది. ఒక వార్తాపత్రికనుండి క్రోడీకరించెను: ''ఎల్లెడలను దొరసానులు, దొరసానులు, దొరసానులు — ఇసుకవేసిన రాలకుండునట్లు సభాస్థలివారితో గ్రిక్కిఱిసిపోవ, వివేకానందునుండి తమ్ము వేఱుచేయు పత్రికలు ఒకటొకటిగా జదువబడుచుండ, చాతకపక్షులనలె వారాతని యమృత వాక్కులకై నిరీక్షించుకొని యుండిరి,'' ఇత్యాదికము. వార్తాపత్రికలనుండి యీ ఘట్టములను మీకు బంపిన మీరు ఆశ్చర్యచకితులగుదురు, కాని పేరప్రతిష్ఠలనిన నాకు పరమా సహ్యమనుసంగతి మీ కిదివఱకే తెలియును. సభావేదికపై నే నడుగిడినపుడెల్ల సభ్యుల హర్షధ్వనులు మిన్నుముట్టునని తెల్పిన జాలును. ఇంచుమించు పత్రికలన్నియు విశేషముగా నన్ను అభినందించినవి. సంకుచితభావములకును స్వమతదురభిమానమునకును బేరువడసిన పత్రికలుసైత మిట్లు అంగీకరింపవలసివచ్చెను: ''సుందరవదనముతో, మోహనమూర్తితో, అద్భుత వాగ్ఝాటితో సొంపు నీ వ్యక్తి మతమహాసభకెల్ల మహాప్రముఖుడగు మూర్తి'' ఇత్యాదికము.

...నాకిపు డేలోపము లేదు. ఈ మహానగరమందలి దివ్యభవనము లనేకములు నాకు ఆతిథ్య మొసగ పోటి పెట్టుకొనుచున్నవి. ఇంతవఱకును ఎవరియింటనో ఒకరి యింట అతిథినై వసించుచున్నాను. నూతనవిషయములను గ్రహింప నీ దేశీయులకుగల ఉత్సాహాలము ప్రపంచమున మఱియెచ్చటను గానరాదు. వారు తెలియగోరని విషయమే లేదు—వారి నారీమణులో, ప్రపంచమున సంతోషవికాసము నొందినవారు లేరు. అమెరికా దేశమున సామాన్యురాలగు స్త్రీ సామాన్యుడగు పురుషునికంటె విశేష విద్యావంతురాలు, విజ్ఞాన సంపన్నురాలు. పురుషులు యావజ్జీవనము డబ్బుకోసము దాస్యముచేయుచుండ, స్త్రీలు అభివృద్ధిపొందుటకుగాను సమస్తమైన యవకాశములను జూఅకొనుచున్నారు. వీరు (ఈ దేశీయులు) అతిదయార్ద్ర హృదయులు, నిష్కపటులు. ఏ విషయమొట్టి అవకతవక సిద్ధాంతములనో బోధించు ప్రతివ్యక్తియు నిచటికి వచ్చును, వీరికి ఆలోచనలేకుండుట శోచనీయము. అమెరికా దేశీయుల దొసగులు లేకపోలేదు. ఆ మాటకు వచ్చిన దొసగులు లేని జాతియేది? నా యభిప్రాయ మిది: అసిపూవా (ఖండము) నాగరికతాబీజములను జల్లినది, అసిపూవా మానవుని వికాసము నొందజేసినది, అమెరికా స్త్రీలను జనసామాన్యమును వికాసమునొందించుచున్నది. స్త్రీలకును కార్మికులకును ఈ దేశము భూతలస్వర్గము. అమెరికా స్త్రీలను జనసామాన్యమును మన దేశమువారితో బోల్చిచూడుడు, నిగ్గు తేలును. అమెరికా దేశీయులు త్వరితగతిని ఉదారాశయముల నల

వఱుచుకొనుచున్నారు. హిందూదేశమున మీకు గాన్పించు "Hard-shelled Christians" పరమత సహాన విహీను లగు క్రైస్తవులను (అమెరికాదేశీయు లుపయోగించు మాటయే ఇది) బట్టి చూడకుడు. వారు ఇచటను ఉన్నారు కాని వారిసంఖ్య విశేషముగా క్షీణించుచున్నది. హిందువులు తమ హక్కుని ప్రశ్నలు పలుకునట్టి పారమార్థికసంపదను అలవఱుచుకొనుటకై ఈ దేశీయులు ముందంజ వేయు చున్నారు.

హిందువులు తమ సనాతనధర్మమును విడువరాదు, ఐనను మతమునకు దగు మర్యాద జూపుచు సంఘము వికాసము జెందుటకు నలయ స్వేచ్ఛ నొసగవలయును. ఘోరమగు మతాచార్యకైతవమునకేమి, దేశపతనమున కేమి, కారణము మతమని—మన సనాతనధర్మమని—తలచుట అగ్గలమైన పిచ్చి భ్రమ; భారతదేశ సంస్కర్తలంద ఱును అనశ్వరమైన యీ వ్యవస్థను గూడ బెఱుకబూనుట వాని భ్రాంతి; ఫలమేమి? అపజయము!! బుద్ధుడు మొదలు కొని రామమోహనరాయలవఱకును ప్రతివ్యక్తియు నర్ణ వ్యవస్థతో బాటు మతమును—ధర్మమును—ధ్వంసముచేయ బూని విఫలులైరి! పురోహితులును మతాచార్యులును ఎంత ప్రలాపించినను, గగ్గోలుచేసినను వర్ణవ్యవస్థ కేవలము కదుముగట్టిన సాంఘికసంస్థ; తనపని తీఱిన వెనుక నిప్పు డిది భారతవాతావరణమును దన దుర్గంధముతో నింపుచున్నది; జనులు కోల్పోయిన సాంఘికవ్యక్తిత్వమును మఱల వారికి ఒసగుటయే ఈ దుర్గంధమును—ఈ క్రుళ్లును—దొలగించు

మార్గము. ఇచట (అనగా అమెరికాదేశమున) బుట్టిన ప్రతివ్యక్తియు తాను మానవుడనని యెఱుగును. ఇక హిందూదేశమందలి ప్రతి వ్యక్తియు సంఘమునకు దాను బానిసనని యెఱుగును. స్వాతంత్ర్యము లేనిదే వికాసమున్న టికిని గలుగదూలదు; స్వాతంత్ర్యము తొలగించితిరా, పతనమే అందులకు ఫలితము. ఉద్యోగములలో, పనులలో— నేటి పోటిచే వర్ణవిభేదములు ఎట్లు అదృశ్యమైపోవుచున్నవో చూడుడు! వానిని నిర్మూలించుటకు మఱి యే మతమును అక్కఱలేదు. బ్రాహ్మణవస్త్రికుడు, బ్రాహ్మణచర్మకారుడు (Brahmin shoemaker), బ్రాహ్మణసాంధికుడును (Brahmin wine-distiller) ఉత్తరహిందూస్థానమున సర్వసామాన్యముగా గనిపించువారేకదా! కారణము? పోటి, నేటిప్రభుత్వమున జీవనోపాధిగాను ఎవ్వరిపని చేయుటకైనను అభ్యంతరము లేదు; పోటి—హోరాహోరీలైన పోటి—తత్ఫలితము. సంఘమున అధోగతిపాలై దేవులాడుటకుబదులు ఈరీతిని వేనవేలమందిని జనులు తమ 'జన్మహక్కును'—మహోత్తమమైన తమ 'తాహాతు'ను గనుగొని సాధించుచున్నారు.

అధమము శీతకాలమువఱకైనను నేనీదేశములో ఉండి, అనంతరము ఐరోపాకు వెళ్లవలసియున్నది. సర్వేశ్వరుడే సమస్తము నాకు సమకూర్చును. ఆ విషయమై నీవు బెంగపెట్టుకొనక్కఱలేదు. నాయందలి నీ ప్రేమకు నాకృతజ్ఞత యిట్టిదని తెలుపఁజాలను.

పరమేశ్వరుఁడే నా ప్రాపు—ఇది నా నిత్యానుభవము. పరమేశ్వరుఁ డెట్లు నడపునో అట్లు నడువఁ బ్రయత్నించుచున్నాను. వాని సంకల్పమే నెఱవేఱుఁగాక! జగద్ధితార్థము మనము మహాకార్యములను జేయవలసియున్నది—జగద్ధితార్థముకాని పేరుప్రతిష్ఠలకోసముగాదుసుమీ!

"Ours not to reason why, ours but to do and die" (పరమవిధేయులమై కర్తవ్యాచరణమున జీవితమును ధారపోయుటే మనవిధి). ఉత్సాహస్ఫూరితుఁడవు కమ్ము, నమ్ముము నానూట—మహాకార్యముల నొనర్ప మనము విధినిమంత్రితులమై యున్నాము, మనము చేసి తీరుదుము. సంసిద్ధుఁడవు కమ్ము—అనఁగా, అకలంకుడఁవై, పవిత్రుఁడవై, అవ్యాజప్రేమ ననలంబింపుము. దీనులను, పీడలను, అధఃకృతులను అవ్యాజముగాఁ బ్రేమింపుము, భగవంతుఁడు నిన్ను అనుగ్రహించును.

...పీడలను వారెట్లు హింసించుచున్నారో తెలిపి, వారిని ఉద్ధరింపఁబూనవలెనో, "మీరు మానవు లనిపించుకొనఁదగరు" అని...చెప్పుము. నిర్భయుఁడవై వర్తింపుము. పరమేశ్వరుఁడు నీదండ నున్నాఁడు. పరమేశ్వరుఁడే భారత దీనజనకోటిని మూర్ఖజనకోటిని ఉద్ధరించును. మీ యువకులలో అనేకులకంకె, మీ ప్రభువులలో మూఁడునంతుల ముప్పాతికమందికంకె, ఇచట నొక రైలుబండి మూటలు మోయువాఁడు అధిక విద్యావంతుఁడు. ప్రతి అమెరికాదేశ స్త్రీయును హిందూస్త్రీజనబాహుళ్యము ఆసింపఁజాలనంతటి

ఉత్తమవిద్యావంతురాలు. అట్టివిద్యను మన మహిళలు ఏల పొందరాదు? పొందితీరవలయును.

మేము పేదలమని తలందకుడము; యోగ్యత, పవిత్రత—శక్తిసామర్థ్యములనడగా నివికాని ధనము కాదు. ప్రపంచమున ఎచటనైనను ఇది యెట్లు వాస్తవమో వచ్చిచూడుడు.

—మీ వివేకానందుడు.

(34)

చికాగో, 28-12-1893.

నేహాస్పద—, భారతదేశ వార్తాపత్రికలలో నా చికాగో ఉపన్యాస సమాచారము తెలువడుట చాల విచిత్రముగానున్నది, నే నేమిచేసినను చాటింపు తొలగించుకొనఁ బయత్నింతును. ఈ దేశమున గమనింపఁదగిన విషయములు అనేకములు కలవు. దారిద్ర్యమనునది ఇచట లేనేలేదని చెప్పవచ్చును. ఈ దేశస్త్రీలవంటి విదుషీమణులను విజ్ఞానవతులను నేను మఱెచ్చటను జూడలేదు. మనదేశమున విద్వాంసులు కలరు, కాని యిచటి మహిళలవంటివారిని మఱెచ్చటను మీరు కనఁబోరు. సాక్షాత్ భాగ్యదేవతలు పుణ్యవంతులగృహములలో మనుచుందురనుట అతిశయోక్తి కాదు. హృదయసన్నిభ వినిర్మలమానసలగు మహిళావతల్లులను వేనవేలయందిని నే నిచటఁ గాంచినాను. ఆహా! వీరికంత స్వతంత్రులు! సాంఘిక పురపాలక విధులనన్నిటిని అధీనమొనర్చుకొని వారే నడపుదురు. పాఠశాలలును కళాశాలలును స్త్రీలతోనే నిండియుండును. మనదేశమునన్నో,

మున విహరించు విహంగములంతటి స్వతంత్రులు వారు. బజారునకేమి, పాఠశాలలకేమి, కళాశాలలకేమి, స్వేచ్ఛ గా వెడలి సర్వవిధకార్యములను నిర్వహింతురు. ధనికు రాండ్రగు స్త్రీలు దీనజనోద్ధరణార్థము పాటుపడుదురు. ఇక మనము చేయుచున్నదేమి? పాపము, స్త్రీ లెక్కడ చెడి పోవుదుకో యని మనపిల్లలకు పదునొకిండేండ్లు దాటక ముమ్మే పెండ్లిచేయ బాగరూకలమగుచున్నాము. మనువు ఏమని విధించియున్నాడు? * ముప్పదియేండ్లు పర్యంతము బ్రహ్మచర్యమును బరిపాలించిన పిమ్మట పుత్రుల నెట్లు వివాహితులను జేయనలసియున్నదో అట్లు పుత్రికలను బ్రహ్మ చర్య మవలంబింపఁజేసి తల్లిదండ్రులు విద్య చెప్పింపవలసి యున్నది. కాని నిజముగా మనము చేయుచున్నదేమి? మీ స్త్రీల స్థితిగతులను మీరు భాగుచేయలేరా? లేనిచో ఎప్పటివలె మీకు అధోగతి గలదు.

మన దేశమున నెవ్వరైనను హీనకులమునఁ బుట్టినచో వారికిఁక దుర్గతి గలదు. ఏలా? ఏమి క్రౌర్యము! ఏమి ఘోరకలి! ఈ దేశమునఁ బ్రతివ్యక్తియు భాగుపడుటకు అవకాశము గలదు, సదవకాశము గలదు. నేఁడు ఇచట దరిద్రుఁడై

---

* ద్వౌ॥ పట్త్రింశదబ్దికాంచర్యాం గురా త్రైవేదికం వ్రతమ్,
తదర్ధికం పాదికం వా గ్రహణాన్తిక మేవవా,
వేదానధీత్య వేదౌ వా వేదంవాపి యథాక్రమమ్,
అవిప్లుత బ్రహ్మచర్యో గృహస్థాశ్రమ మావసేత్.
—మనుస్మృతి. 3. 1. 2.

యున్నవాఁడు లేపు ధనవంతుఁడు కానచ్చును, విద్వాంసుఁడు గావచ్చును, పూజనీయుఁడు గావచ్చును. ఇచట ప్రతి వ్యక్తియు పేదలకు సాయముచేయ నాతురపడుచుండును, మేము పరమ దరిద్రులమని హిందూదేశములో పెద్ద గందర గోళము చేయుచున్నారే కాని పేదలశ్రేయమునకుఁగాను ఏ ధార్మికసంస్థలు నెలకొల్పఁబడినవి? భారతదరిద్రజనకోటి దురవస్థనుగూర్చి నిజముగా పరితపించు వారెవ్వరు? ఏడ్చు వారెవ్వరు? మానవులమేనా మనము? వారి జీవనోపాధికై, పురోవృద్ధికై, మనము చేయుచున్నదేమి? వారిని మనము ముట్టుకొనము, వారినీడ మనమీఁదఁ బడరాదు! మానవ నామార్హులమేనా మనము? వేలకొలఁది యీ బ్రాహ్మణులు—అధఃకృతమగు భారతదీనజనకోటిని లేవనెత్తుటకు వారు చేయుచున్నదేమి? "నన్నుముట్టుకోకు", "నన్ను ముట్టుకోకు"—ఎంతనేపు ఇదియే వారుచ్చరించుచున్న మహామంత్రము! వీరి చేతులలోఁ బడి మన సనాతన ధర్మము ఎంత భ్రష్టమై, అడుగంటినదో! మన మతము—మన సనాతనధర్మము—ఇపు డెచటనున్నది? "నన్ను ముట్టుకోకు", "ననుముట్టుకోకు" మని మిట్టిపడుటలో నున్నది!

నే నిచటికి వచ్చినది కుతూహలముచేఁగాదు, పేరు ప్రతిష్ఠలకై కాదు—భారతదేశమందలి కోట్లకొలఁది పేదల జీవనోపాధి కేమైనమార్గము కనఁబడు నేమోయని వచ్చి నాను. పరమేశ్వరుఁడు నాకుఁ దోడ్పడునెడల ఆ మార్గ మేమో మీకుఁ దెలియఁగలదు.

ఆధ్యాత్మికవిషయమున మనతోఁ బోల్చినచూచిన, అమెరికావా రిల్లులు; కాని సాంఘికముగా మనకంటె వారు కోటికెక్కిన ఘనులు. వారి సంఘములో నున్న మంచి విషయములను గ్రహించుచు మన పరమార్థమును వారికి బోధింతముగాక. మీరందఱును నాకు అత్యంతప్రేమాస్పదులని గ్రహింపుఁడు,—మీ శ్రేయోభిలాషి,

—నివేశానందుఁడు.

(35)

కుటుంబమున విపత్తుగొందిన చెన్నపురి వాస్తవ్యుఁడగు నొక మిత్రునకు 1883-వ సంవత్సరమున స్వామి వ్రాసిన లేఖ

స్నేహాస్పద—, మహాపదల ననుభవించుచు పూర్వాధిక మహనీయుఁడగు యీశుఁడు ఇట్లు పలికి యున్నాఁడు: "దిగంబరుఁడనై మాతృగర్భమునుండి వెలువడినాను, దిగంబరుఁడనై అచటికి వెడలనున్నాను; భగవంతుఁడొసఁగినాఁడు, భగవంతుఁడే కైకొనిపోయినాఁడు." ఆతఁడు భ్రమపడలేదు. ఇదియే జీవనరహస్యము. ఉపరిభాగమున అలలు లేచుఁగాక, తుపానులు వీచుఁగాక, గర్భమున అనంతశాంత్యానందములు నెలకొనియున్నవి. "Blessed are they that mourn, for they shall be comforted" (దుఃఖితులు ధన్యులు, ఏలన వారే ఓదార్పఁబడువారు). ఏల? మహాపదల ననుభవించునపుడు—తండ్రిరోదనమును తల్లి యార్పు

లను గమనింపని యీ ప్రచండవిధిచే హృదయము మథింపఁ బడునవుడు—ఘోర దుఃఖభారమున, నిరాశాభారమున లోకము గాంధాంధకారబంధురమై తోఁచునవుడు—ఆంత రంగికదృష్టి కలుగును, ఆకస్మికముగా జ్ఞానతేజము భాసించును, సంసారస్వప్నము అదృశ్యమగును, సృష్టిరహస్యము—బ్రహ్మము—సాక్షాత్కరించును. దుఃఖభారము దుర్బలనైకలను సంసారసాగరమున బుడుంగున ముంచివేయఁ జాలియున్నపుడే ప్రతిభాఢ్యుఁడు, బలాఢ్యుఁడు, ధీరుఁడునగు వాఁడు అఖండసచ్చిదానందబ్రహ్మమును—వివిధనామములచే, వివిధదేశములం దుపాసింపఁబడెడి పరమాత్మను—సందర్శించును. దుఃఖభాజనమగు ఈ సంసారమునఁ దన్ను బంధించు కర్మపాశములు విచ్ఛిన్నమైనంతనే జీవుఁడు అనంతశాంతినిలయమగు సచ్చిదానంద సామ్రాజ్యమును ప్రాపించును. "పరమేశ్వరా! నీ సంకల్పమే సిద్ధించుఁగాత!" మని యహర్నిశము ప్రార్థించుట మానకుము, సోదరా! మానకుము.

"పరమవిధేయులమై కర్తవ్యాచరణమున జీవితమును ధారపోయుటే మనవిధి."

పరమేశ్వరా! నీ కల్యాణనామమునకు జయము! నీ సంకల్పమే సిద్ధించుఁగాక! తండ్రీ! లోకేశ్వరా! నిన్ను శరణుసొచ్చుటయే మా విధియని యెఱుంగుదుము. శిక్షించినచో అది తల్లిచేయియని యెఱుంగుదుము, తండ్రీ! ప్రేమస్వరూపా! నీవు ఉపదేశించు ప్రశాంతశరణాగతిని ప్రతిఘటించు పరితాపము నా హృదయమును మథించుచున్నది.

కష్టెదుట నీ యదువంశమంతయు నశింప, లోమ్మునం గర కమలముల నిడుకొని నిర్వికారుడవై విలసించిన యో పురు షోత్తమా! మాకు బలము ననుగ్రహింపుము! భగవదిచ్ఛ యుద్ధై వర్తించుటో భటుని విధియని మాకు బోధించిన యో గురోర్గురూ! జగత్ప్రభూ! రమ్ము, నన్నేలుకొనుము! నిన్ను శరణుసొచ్చుటయే జీవితపు టాయూగ్ధమని మున్ను పార్థు నకు బోధించిన యో పార్థసారథీ! ఓ యోగేశ్వరా! రమ్ము, నన్నేలుకొనుము! ప్రాచీన ఋషిపుంగవులవలె నేనును, "ఓం శ్రీ కృష్ణార్పణమస్తు!" అని ధైర్యముతో, కృత నిశ్చయుడవై ఘోషింతునుగాక! "భగవంతుడు నీకు శాంతి నొసగుగాక!" అని యహర్నిశము ప్రార్థించు

—వివేకానందుడు.

(36)

చికాగో, 24-1-1894.

ప్రియమిత్రులకు——...అమెరికాజనులును వారి మత చార్యులలో అనేకులును నన్ను విశేషముగా ఆదరించు చున్నారు. (మీరు పెట్టిన) ఆ పత్రిక సమాజముచే గొని యాడఁబడువానినిగూర్చి కవిమర్శచేసి కొంచెము అపఖ్యాతి గడించుకొనసించినది. ఈ కుయుక్తి యెల్లరకును ఇచట బాగుగాఁ దెలిసినదే. వారు దానిని ఖనుయంతయుఁ బాటిం పరు. కాని మనహిందూదేశపు మిషనరీలు దీనినిగూర్చి గడబిడచేయుదురనుటకు సందియములేదు. వారేమైన

చిందులుత్రొక్కినచోనిట్లను పలుప్పఁడు: "పుల్లయ్యలారా! జాగ్రత! ఇఁక మీ యాటలు సాగవు!" వారి పురాతనపు టిల్లు పునాదులదన్ని నూగిసలాడుచున్నది, వారెంత ప్రలాపించిన ను అది కూలిపోక తప్పదు. ప్రాచ్యమతములు ఇటఁ ద్వేషించుటవలన హిందూదేశములో వారి సుఖజీవనసాధనములు అడుగంటినవి కాఁబోలును!—ఆ నిర్భాగ్యు లేమిచేయఁగలరు, పాపము! కాని వారి మతాచార్యులలోఁ ద్రిముఖుఁడైన వాఁ డొక్కఁడైనను నాకుఁ ద్రతికూలుఁడుగా లేఁడు. ఏపైనను గజ్జెకట్టినప్పుడు నృత్యముచేయ వెనుదీయఁదగునా?

మతమహాసభలో మన సనాతనధర్మమును గుఱించి నేను జదివిన చిన్నవ్యాసమును ఇచటి యొక వార్తాపత్రిక నుండి కైకొని మీకుఁ బంపుచున్నాను. నా యుపన్యాసములు సర్వసాధారణముగా ఆశువులు. ...హిందూదేశమునుండి నాకు ఎవ్వరును దోడ్పడనక్కఱలేదు, ఇచ్చటనే కావలసినంత తోడ్పాటు లభించుచున్నది. మీవద్దనున్న ధనమును ఈ చిన్నవ్యాసమును ముద్రించి ప్రకటించుటకుఁగాను వినియోగింపుఁడు; వివిధదేశభాషలలోనికి దానిని అనువదించి ప్రాహాటముగా వ్యాప్తిచేయుఁడు—మన జాతీయవిజ్ఞానమును అది మన దృక్పథమున నిల్పును. ఈ సందర్భమున (ముఖ్యముగాఁ ప్రాచ్యవిజ్ఞానమును బోధించు) కేంద్రకళాశాలను గూర్చియు, నఁదుండి నలుదెసలను భారతదేశమున వివిధశాఖలను స్థాపించు మనకార్యక్రమమునుగూర్చియు మఱువకుఁడు. తీవ్రకృషిచేయుఁడు....

అమెరికా స్త్రీలవిషయమున నాయెడల వారి దయను గూర్చి నా కృతజ్ఞత యిట్టిదని వర్ణింపఁజాలను. పరమేశ్వరుఁడు వారికి సకల శుభము లొనఁగూర్చుఁగాక! ఈ దేశమునఁ బ్రత్యూద్యమమునకును స్త్రీలు పాల్గొనుటలు, జాతీయ విజ్ఞానమునకుఁ బ్రతినిధులు; పురుషులకు స్వాయముగా విద్యా గఱపించుట కే వ్యవస్థ లేకున్నది.

...లేఖలు అందినవి. వర్ణవ్యవస్థ నిలుచునా, నిలువదా యను విషయముతో నాకు లేశమును జోక్యము లేదు. భారతదేశమునను వెలుపలనుగూడ మానవజాతీయ హృదయమునుండి వెలువడిన యుదారాశయములను దీననారాయణ సన్నిధికి—దరిద్రనారాయణ సన్నిధికిఁ—దోడ్కొని వచ్చుట, తమకేది శ్రేయస్కరమో స్వాయముగా వారి నాలోచింపనిచ్చుట—ఇదియే నా ఆశయము. వర్ణవ్యవస్థ నిలువవలయునా, పోవఁయునా; స్త్రీలకు సంపూర్ణ స్వాతంత్ర్యము కూడునా, కూడదా. ...యను నీ సమగ్యలతో నాకు సంబంధము లేదు. "ఇచ్ఛాస్వాతంత్ర్యము, క్రియాస్వాతంత్ర్యము ననునవి లేనిదే చైతన్యముగాని వికాసముగాని, శ్రేయముగాని యెన్నఁటికిని గలుగనేరదు." స్వాతంత్ర్యము లేని మానవుఁడు, స్వాతంత్ర్యములేని సంఘము, స్వాతంత్ర్యములేని జాతి యధఃపతనము నొందితీరును.

వర్ణవ్యవస్థ నిలువనిందు, నిలువకపోనిందు; శాస్త్ర సంప్రదాయములు ఉండనిందు, ఊడనిందు; వ్యక్తిగతమైన యిచ్ఛాస్వాతంత్ర్యమును క్రియాస్వాతంత్ర్యమును నరికట్టి

నే మానవుఁడైనను, గులమైనను, జాతిదైనను, సంఘమైనను, మఱి యే సంస్థదైనను గానిండు,——పరులను అది బాధింపకున్ననుగూడ——పరమదుష్టము, అది నశించి తీర వలయును.

ప్రతివ్యక్తిని ఉన్నతాశయములను దెలిపి, స్త్రీ పురుషులను దమ కర్తవ్యమును దాము నిర్ణయించుకొన నవకాశమొసఁగు సౌకర్యవ్యవస్థను నిర్మించుటయే నా జీవితాశాపరమావధి. జీవితమున నతిముఖ్యమైన సమస్యలనుగూర్చి మన పూర్వులును నితర జాతులును నేమని తలఁచిరో వారిని దెలిసికొననిండు. ముఖ్యముగా నితరు లిపుడేమి చేయుచున్నారో చూచి తమకర్తవ్యమును వారిని నిర్ణయించుకొన నిండు. రసాయనములను ఒండొంటితోఁ జేర్చినంతవఱకే మనపని, తన నియమముల ననుసరించి ప్రకృతియే సృష్టికి కరణకృత్యమును నెఱవేర్చును. తీవ్రముగాఁ బనిచేయుఁడు, ధైర్యస్థైర్యములను విడువకుఁడు, భగవానుని నమ్ముఁడు, కార్యరంగమున దిగుఁడు, ముందుగనో వెనుకనో నేనును వచ్చుచున్నాను. "మతమునకు —. ధర్మమునకు——హానికలుగని రీతిని జనసామాన్యమును ఉద్ధరింపవలయును" అను మూలమంత్రమును విస్మరింపకుఁడు.

కుటీరమే మనజాతీయ జీవననిలయము——ఈ సంగతి సదా జ్ఞప్తిలో నుంచుకొనుఁడు. ఆహా! జనసామాన్యమునకై ఏమియుఁ జేసినవారెవరును లేరైరి! విధవా వివాహ

ములనుగూర్చి మన నవీన సంస్కర్తలు పరవళ్లు ద్రొక్కు చున్నారు. ఏ సంస్కరణ విషయమునన్నినను నాకు సారు భూతి కలదు. ఇది నిస్సంసయము; కాని దీక్షముగతి జనసామాన్యస్థితిపై నాధారపడియుండునది కాని విధవల కెంతమంది భర్తలు దొరకుదురను దానిపై నాధారపడి యుండునట్టిది కాదే! జనసామాన్యమును మీరు శుద్ధరింపఁ గలరా? సహజమగు వారి పారమార్థికశీలమునకు హాని కలుగని రీతిని వారి వ్యక్తిత్వమును—ప్రభవిష్ణువైన వారి సాంఘిక వ్యక్తిత్వమును—మలుల వారి కొసఁగఁగలరా? సమత్వమున, స్వాతంత్ర్యమున, కర్మమున, సామర్థ్యమునఁ బాశ్చాత్యుల కిల్లఁ బాశ్చాత్యులై, తోఁబుట్టనే పారమార్థిక విజ్ఞానమున, శీలమునఁ బరిశుద్ధ భారతీయులై వర్తింపఁ గలర్కా? ఇదియే మన నిధ్యుక్తధర్మము—దీనిని మనము సాధించి తీరుదుము. ఇంచుమించు పురందలును జన్మించి యున్నారు. ఆత్మవిశ్వాసమును బూనుఁడు. మహోశయు ములు మహాకార్యములను గన్నతల్లులు. సదా అగ్రసరులు కండు! పేదలయెడ, దీనులయెడ, అధఃకృతులయెడ సారు భూతి—ఇదియే మన మంత్రము.

ధైర్యసాహసాన్వితులగు వత్సలారా! ముందంజ వేయుఁడు!—ఆప్తుఁడు, —వివేకానందుఁడు.

మఱియొక మాట. ఒక కేంద్రకళాశాలను స్థాపించి, యందు సుశిక్షితులైన ధర్మప్రచారకుల మూలమున విద్యను ధర్మమును దరిద్రనారాయణులకు అందఁజేయుచు దీనజనో

ధ్వరణసందేశమును వ్యాప్తిచేయుఁడు. ప్రతి వ్యక్తికిని ఈ యుద్యమమున నభిరుచి గలుగఁజేయఁ బ్రయత్నింపుఁడు.

—వివేకానందుఁడు.

(37)

షికాగో, 29-1-1894.

దివాన్ మహాశయా—ఇటీవల మీరు వ్రాసిన లేఖ కొలఁది దినముల క్రితము అందినది. దీనులగు మా అమ్మను దమ్ములను జూచుటకు మీరు వెళ్లియుండుట నాకు సంతోషకరము. కాని నా హృదయమున నే విషయమున దార్బల్య మింకను మిగిలియున్నదో దాని నే మీరు నా స్మృతిపథమునకుఁ దెచ్చియున్నారు. దివాన్‌జీ! నిజముగా నేను భాషాణ హృదయుఁడను గానని మీరు గ్రహింపవలయును. లోకమందంతటను నేను అత్యంతము ప్రేమించు వ్యక్తి యెవ్వరైవనున్నచో అది మా తల్లి యైనను సంసారమును ద్యజింపనిదే నా గురుదేవుఁడగు శ్రీరామకృష్ణ పరమహంస యవతరించి లోకమునకు బోధింపఁబూనిన మహాసందేశము వ్యాప్తి నొందదని నమ్మినాను, నేఁటికిని నమ్ముచున్నాను; మతీయు ననాత్మవాదము, విషయలోలతయునను నేఁటి ప్రచండతరంగములఁ ధాటి నెదిర్చి హిమశైలములై నిల్చిన యీ యువకుల గతి * యేమగునో యని పరితపించినాను. భారతదేశమునకు—అందు ముఖ్యముగా వంగదేశమునకు—వారు విశేషహితమొనర్చిరి, కాని యిది కేవల ప్రారంభము. దైవసాహా

---

* అనఁగా తన సోదర శిష్యులగతి.

య్యానున వారు ఆ చంద్రార్కము లోకము తమ్ము ఆశీర్వ
దించునట్టి కార్యములను జేయుఁగలరు, కావున నా దృక్పథ,
మునన్న విషయము లివి: ఒక నైపున భారతీయుల సనా
తనధర్మముయొక్కయు ప్రపంచముయొక్కయు భావిస్థితి,
దిక్కును దివాణమును లేక క్రుంగి కృశించుచున్న భారత
దీనజనకోటియెడ నా ప్రేమ; మటియొక నైపున పరమా ప్త
వర్గమును దుఃఖభాజనము చేయనలసివచ్చుచున్నది గదా
యను పరితాపము. ఇందు మొదటిదే నాకు నరణీయము,
మిగిలినదంతయు అల పరమేశ్వరున కెఱుక. పరమేశ్వరుఁడు
నాదండ నున్నాఁడు—ఇది నా నిశ్చయము. నేను నిమ్న-
పటినై యున్నంతవఱకు ఆ పరమేశ్వరుఁడు నాకుఁ ప్రాపై
నిల్చును గాన నన్ను అడ్డఁజాలినదేదియు నుండదు. హిందూ
దేశమ్ములో అనేకులు నా తత్త్వము ననగాహనచేసికొనఁ
జాలకపోయినారు—పాపము, ఆహారనిద్రాదులు తప్ప మఱి
యొక విషయము నెఱుఁగని—మఱియొక చింతలేని—యూ
నిర్భాగ్యులు అవగాహన చేసికొనుచున్నా? మీవంటి యుదార
హృదయులు ఏకొలఁదిమంది మాత్రమో నన్ను గొనియాడు
దురని నాకుఁ దెలియును. పరమేశ్వరుఁడు మిమ్ము అను
గ్రహించుఁగాక! పరులు నన్ను గొనియాడనిండు, కొని
యాడకపోనిండు—ఈ యువకులను ఒక కట్టుపాటులోనికిఁ
గొనివచ్చుటకు నేను జన్మించియున్నాను, విశేషము ప్రతి
పట్టణమునను వందలకొలఁది యువకులు వచ్చి నాతోఁ గృషి
చెయ సంసిద్ధులైయున్నారు; అప్రతిహతనై పొంగిపారలు
రంగములవలె వారిని యావద్భారతదేశమునకును బంపి,

పరమదీనులకు — అధఃకృతులకు — మతమును ధర్మమును విద్యను సౌకర్యమును గరతలామలక మొనర్పవలయునని నా కోరిక. ఈ కార్యమును నేను సాధింతును, లేనిచో నిందులకై ప్రాణములు ధారపోసెదను.

ఆలోచన యనునది మన జనులకు లేదు, గుణ గ్రహణమనునది యంతకు ముందేలేదు. సరికదా. అనేక యుగపర్యంతదాస్యసంజనితమై, ఘోరమైన యీ అసూయ, ప్రతివిషయము నెడలను ప్రతివ్యక్తి యెడలను అపరిమితమైన యీ అనుమానము నూతనాశయములన్నిటికిని వారిని ఘోరవిరోధులుగాఁ జేయుచున్నది. ఐనను భక్తవత్సలుఁడగు పరమేశ్వరుఁడు లేఁడా?

హారతినిగూర్చియు నితర విషయములను గూర్చియు మీరు వెలువరించిన శంకలకు నా సమాధాన మిది: భారత దేశమున నానాభాగములందునుగల మతములలో నీ యాచారము లేకపోలేదు. గురుపూజ వేదములు శాసించు నట్టి ప్రధానవిధి. కీడుమేళ్లు ఇందును గలవు; కాని మాది యద్వితీయమైన యొక సమాజమనియు మామత మవలంబింపవలయునని యితరులను నిర్బంధింప మాలో నెవ్వరికిని హక్కులేదనియు మీరు గమనింపవలసియున్నది. ఏ విధమైన విగ్రహారాధనమునను నమ్మకములేనివారు మాలో నసేకులున్నారు, కాని యితరులు దానిని జరుపుచున్నపుడు వలదనుటకు వారికి అధికారములేదు. మన మతధర్మములందలి ప్రధాన సూత్రములకే అది విరుద్ధము గదా. అదిగాక మానవునియందే, మానవుని మూలమునసే

భగవంతుని దెలిసికొనినగును. తేదస్స్పందనములు ప్రతిచో
టను గలవు, ఐనను దీపమునందే అవి మనకు ద్యోతకమగు
చున్నవి. భగవంతుఁడును ఇట్లే సర్వత్ర నెలకొనియున్నను
వానిని ఒక పెద్ద మానవునిగా మాత్రమే భావింపఁగలుగు
చున్నాము. కారుణ్యమూర్తి, జగద్రక్షకుఁడు, దీనబాంధ
వుఁడు—ఇత్యాది భగవద్విశేషణములున్నియు, భావనలన్నియు
మానవభావనలే కదా, బ్రహ్మమునకు మానసరూపాకోపణ
జేయునవే కదా, మఱియు గురువనుఁడు, ప్రవక్తయనుఁడు,
అవతారమూర్తియనుఁడు—ఎన్నో యీకమానవ నామ
యించుకొనియుండునవే కదా యీభావములు. మానవుఁడు
తన స్వభావము నతిక్రమించుట మీ శరీరమునుండి మీరు
బయటికి దుముకుటవలె నసాధ్యము. మఱియుఁ గొందఱు తమ
గురువును ఆరాధించుచో, ఆ గురువు చారిత్రక ప్రశస్తిగనిన
మన ప్రవక్తలందఱను ఏకముగాఁ గ్రహించి చూచినను వా
రందఱికంటెను గూడ సహస్రగుణాధిక మహనీయమూర్తియై
యుండునఁడ, వానిని ఆరాధించుచో, నుపద్రవమేమి?
క్రీస్తునుగాని, కృష్ణునిగాని, బుద్ధునిగాని యారాధించుటవలన
బాధలేనిచో, దుష్కార్యముల నెన్నఁడును జేసియెఱుఁగని,
యపవిత్రభావమును గలనైనను దలఁచి యెఱుఁగని యీ
పురుషోత్తమునిఁ—కేవల సహజజ్ఞానమువలననే యెవ్వని
ధీవైభవము లితరప్రవక్తలందఱి ధీశక్తిని—వారందఱిను
బాత్కికాశయములుకలవారి కావున—అతిశయించిన యీ
మహనీయు నారాధించుటవలన హానియేమి? ప్రతి మతము
నందును సత్యమొలదనికాక, ప్రతి మతమును సత్యమేయని

మొట్టమొదట లోకమునకు బోధించిన దీ మహానీయుడే కదా! మతమేయు నే భౌతికశాస్త్రము యొక్కయు, నే వేదాంతము యొక్కయు, మతమేమో యితర శాస్త్రములయొక్కయు సాయము లేకయే ఆ అద్వితీయసామ్రాజ్యమును గనుగొనెనే! నేడు ప్రపంచమంతటను అతని సిద్ధాంతము వ్యాపించుచున్నదే!

కాని దీనిని (గురూపాసనమును) బలిపి తీరవలయునను నిర్బంధము లేదు. ఎల్లరును గురువును (ఫోటో దీప నై వేద్యాదులతో) ఆరాధించి తీరవలయునని నా సోదర శిష్యులలో మీ రెవ్వరును జెప్పియుండ లేదు, ముగ్గురాటికిని లేదు. కాని యొకరు ఆరాధించుచో, వలదనుటకు ఇతరులకు అధికారము లేదు. ఏల? వేర్వేరు భావములును వేర్వేరు ఆశయములును గల పలువురు సంపూర్ణ సమరసభావముతో మనుచున్న యీ సంఘము—ప్రపంచము ఇతఃపూర్వమెన్నడును గని వినియెఱుంగని యీ అద్వితీయసంఘము—దానివలన నశించిపోవుటకు అవకాశముండుటచేత. దివాకర్ బీ, ఓపిక బట్టుడు, దేవునిదయవలన నింకను విశేషము కనబోయెదము,

ప్రతిమతము నెడలను ధర్మము నెడలను మేము సమానము గలిగియుండుటయేగాక, అయ్యవి మోక్షసూర్గములని మనఃపూర్వకముగా నంగీకరింతుము; భగవదనుగ్రహమున ఈ తత్త్వమును నేను బాహాటముగా లోకమునకుఁ బ్రకటన బ్రయత్నించుచున్నాను.

ప్రతిమానవుడును మహాపురుషుడగుటకు, ప్రతి సంఘమును మహిమాన్వితమై వెలయుటకు, మూడు విషయములు అనశ్యకములు :—

1. సౌజన్యము సాధింపబడిన నీడియు లేదను విశ్వాసము.

2. అసూయాసంశయ రాహిత్యము.

3. సజ్జనులై మనుటకును సత్కార్యముల నాచరించుటకును ప్రయత్నించువారి కెల్లరకును గౌరవమిడుట.

అద్భుత స్నిగ్ధవాదులచే నిగడిన హైందవజాతి ఐకమత్యమును గోల్పోయి చిల్లాచదరై పోవుటకు కారణమేమి? అసూయయని నేను జెప్పెదను. ఒండొరులమెడ నేడు పీనమనిక్రుష్టముగా నసూయపడుటలో, ఒండొరుల పేరు ప్రతిష్ఠలనుజూచి కండ్లలో నిప్పులు పోసి కొనుటలో, ఈ నిర్భాగ్య హిందూజాతిని మించినజాతి జగత్తున లేదు. మీరు బయలు దేఱి యొకసారి పశ్చిమఖండమునకు వచ్చినపక్షమున, ఈ నీచగుణము లేకుండుట పాశ్చాత్యసంఘములందు మీకు గోచరించు ప్రథమలక్షణము.

హిందూదేశములో ముగ్గురు ఐదునిమిషములు ఐకమత్యముగలిగి పనిచేయుట యసాధ్యముకదా! ప్రతివ్యక్తియుఁ దనగొప్పకై —ఱెన యధికారమునకై —ప్రాఁకులాడుటయుఁ గాలక్రమమున సంఘమంతయు ధ్వంసమైపోవుటయు! ప్రభూ! సర్వేశ్వరా! ఎన్నఁడు మేము అసూయారహితవర్తనమును

నేర్చుకొందునొకదా! ఇట్టి సంఘమున, ముఖ్యముగా వంగ దేశమున, భేదాభిప్రాయములను గాటింపక, అనశ్వర ప్రేమ సూత్రబద్ధమై యైకమత్యముతో మెలగు నొక సంఘమును నెలకొల్పుట యద్భుతముగదా! ఈ సంఘము అభివృద్ధి నొంది తీరును. అద్భుతౌదార్యముతో అఖండ సామర్థ్యమును విశ్వాసమును మేళవించెడి యీ పరమాశయము భారతదేశమం దంతటను వ్యాప్తి నొందనలయును, జాతిని నూతనచైతన్యముచే బులకింపఁజేయవలయును, బానిసలతోఁగూడిన యీ జాతికి పరంపరానుగతము, ఘోరమునగు నజ్ఞానము, ద్వేషము, ఆభిజాత్యము, ఛాందసము, ఈర్ష్యయునను పిశాచముల నావలకుఁ ద్రోలి సంఘమున నీ పరమాశయము అస్థిగతము కావలయును.

కదలికయునది లేక చదికిలఁబడియున్న యీ జాతీయసాగరమునుండి పర్వతములవలె పెలువడు కొలఁది మంది యుదారచరిత్రులలో మీరు ఒకరు. పరమేశ్వరుఁడు సదా మీకు సమస్త శుభము లొనఁగూర్చుఁగాక!— చిర స్నేహాస్పదుఁడు,

—వివేకానందుఁడు.

(38)

చికాగో, 8-8-1894.

స్నేహాస్పద—, విశ్వాసము అద్భుతమగు నంతరవలోకనమును అద్వితీయతరణోపాయము నను నంతవఱకు నీతో నే నేకీభవింతును; కాని యది పురోవృద్ధి నరికట్టు

స్వమతాభినివేశమును దురభిమానమును గలుగఁజేయ వచ్చును—ఇందలి ప్రమాదమిది.

జ్ఞానము మంచిదే, గాని యది మిట్టివేదాంతముగాఁ బరిణమింపవచ్చును—ఇది యిందలి ప్రమాదము. భక్తి దొడ్డదియే, మనకాధిక్యమైనదియే, గాని యది నిరర్థక భావోద్రేకమున నశింపవచ్చును. వలయునది వీనియన్నిటి యొక్కయు సామరస్యము. రామకృష్ణుండిట్టి సమరసమూర్తి. ఇట్టి మహనీయులు అరుదుగాఁగాని కానరారు; గాని యీ మహనీయు నాదర్శముగాఁ గొని—ఈతని యుపదేశములను ఆదర్శముగాఁగొని— మనము బ్రహ్మమార్గమునఁ బరింప వచ్చును. మనలోఁ బ్రతివ్యక్తియు నాతని పరిపూర్ణతను బొందఁజాలకపోయినను, అన్యోన్యలోప పరిహారమూలమున, అన్యోన్యవ్యత్యయ సమీకరణమూలమున, అన్యోన్యాశ్రయ సాఫల్యమూలమున, నట్టిపరిపూర్ణతను సాధింపవచ్చును గదా. ఇది పలువుర యైక్యభావముచేఁ గలుగు సామరస్యమై యితరమత సంప్రదాయములనన్నిటి నధిగమింపఁగలదు.

మతిధర్మములు పటుత్వము గలిగియుండవలయుననిన, నుత్సాహము ఆవశ్యకము. దీనికిఁదోడు శాఖాసంప్రదాయ ములు పెరుగకుండఁ జూచుకొనవలయును. పక్షపాతరహిత మగు సంప్రదాయము నవలంబించుటవలన మన కీప్రమా దము తొలఁగును, అందు విశ్వమానవ మతౌదార్యముతోఁ బ్రత్యేక సంప్రదాయములందలి లాభములన్నియు మేళ వించును.

భగవంతుఁడు సర్వాంతర్యామియైయున్నను మానవ రూపమునను మానవశీలమునను మాత్రమే మనకు గ్రాహ్యము కాఁగలఁడు. రామకృష్ణునంతటి పరిపూర్ణమైన వ్యక్తియు రామకృష్ణుని శీలమంతటి పరిపూర్ణమైన శీలమును మున్ను ఎన్నఁడును వెలసియుండలేదు——అతని శీలవ్యక్తిత్వము లే మనకు గమ్యము కావలయును; మఱియుఁ బ్రతి వ్యక్తియుఁ దన దృక్పథము ననుసరించి యాతని భగవంతుఁడుగనో, రక్షకుఁడుగనో, ఆచార్యుఁడుగనో, ఆదర్శమూర్తిగనో, మహాపురుషుఁడుగనో పరిగణింప మనము అంగీకరింప వలయును.

సాంఘిక సమత్వమునుగాని, యసమత్వమునుగాని బోధింపక, ప్రతివ్యక్తికిని సమానాధికారములు గలవని తెలుపుచు, సర్వవిధములను భావస్వాతంత్ర్యమును శ్రీయా స్వాతంత్ర్యమును ఆవశ్యకమని మనము చాటుదము.

ఆస్తికులను నాస్తికులను, విశిష్టాద్వైతులను అద్వైతులను, అజ్ఞేయవాదులను (Agnostics)——ఎవ్వరినైనను మనము నిరాకరింపఁదగదు; శిష్యుఁడగుటకును సాధకుఁడగుటకును వలయునది యొక్కటే నియమము——మహోదారము, మహాగంభీరము నగు శీలము నలనఱుచుకొనుటయే.

ప్రవర్తనమునుగూర్చికాని, శీలమునుగూర్చి కాని, అన్నపానీయములను గూర్చికాని——అవి యితరులకు బాధ కలిగింపకుండునంతవఱకు——మనము ఏవిధమైన ప్రత్యేక నియమమును విధింపఁబోము.

పుట్టుకతోనే వృద్ధి నరికట్టబడినట్టిది, లేదా, పతనమునకుఁ దోడ్పడునట్టిది, వదిలివేయుము; ఉద్ధరించునదియు సమన్వయము నొందించునదియు నేదియైనను బుణ్యమే.

తన కేది యనుకూలించునో, తోడ్పడునో దాని నెన్నుకొని యవలంబించుటకుఁ బ్రతిన్యక్తికిని స్వాతంత్ర్యము కలదని మనము అంగీకరింతుము. ఉదాహరణమునకు మాంసాహారము ఒకనికిని ఫలాహారము మఱియొకనికిని దోడ్పడనచ్చును. ప్రతిన్యక్తియు యథేష్టముగాఁ దన వైచిత్ర్యమును అభిరుచిని అనుసరించుఁగాక; ఇతరుల ప్రవర్తనమును—దానిని దాము అవలంబించిన దమకది హానికరమగునను కారణమున—నిరసించుటకుఁగాని, వారు తమ మార్గము నవలంబింపవలయుననుటకుఁగాని యెవ్వరికిని హక్కులేదు. ఇట్టి యాత్మవికాసమునఁ గొందఱికి భార్య యున్నచో సాయపడనచ్చును, గొందఱికామె కేవలము హానికరము గావచ్చును. కాని యవివాహితుఁడగు శిష్యునకు (లేదా, సాధకునకు) వివాహితుఁడగువాని మార్గము తప్పు అనుటకుగాని, తనయాదర్శమునే తన సోదరుఁడును అనలంబింపవలయుననుటకుఁగాని యధికారము లేదు.

ప్రతిజీవియు సాక్షాద్భగవంతుఁడని మనము నమ్మెదము.. జీవుఁడు, లేక జీవాత్మ అజ్ఞానమేఘములచే నావరింపఁబడిన జ్ఞానభాస్కరుఁడు; ఈ మేఘముల సాంద్రత యందుఁగల వ్యత్యాసమే ఒక జీవికిని మఱియొక జీవికిని గల వ్యత్యాసము. తెలిసినను దెలియకున్నను సర్వమతధర్మ

ములకును ఇదియే మూలాధారమనియు నైహికముగాఁగాని, యాముష్మికముగాఁగాని, నైజ్ఞానికముగాఁగాని మానవాభ్యుదయచరిత్రమున కంతకును నిదియే ప్రధానసూత్రమనియు మనము నమ్మెదము—ఒకే ఆత్మతత్త్వము వివిధావస్థలయందు వ్యక్తమగుచున్నది.

ఇదియే వేదసారమని మన నమ్మిక.

ఇతరజీవుల నిట్లు, అనఁగా వారు భగవత్స్వరూపులని గణుతించుటయు వారియెడ తదనుగుణముగా వర్తించుటయు ప్రతి జీవియొక్కయు కర్తవ్యమని మనము నమ్మెదము ; ఇతరజీవులను ద్వేషించుటయు నిరసించుటయు, ఏ రూపమునను, ఏ విధమునను హింసింపఁ దలపడుటయుఁ దగదని మనము నమ్మెదము. ఇది సన్న్యాసులకు సూత్రమే కాక, సమస్త స్త్రీ పురుషులకును విధ్యుక్తమగు ధర్మము.

ఆత్మయందు జాతిభేదము లేదు, లింగభేదము లేదు, ఏ విధమైన కళంకమును లేదు.

వేదములోఁగాని, దర్శనములలోఁగాని, పురాణములలోగాని, తంత్రములలోఁగాని, యెచ్చటను ఆత్మయందు జాతి మత లింగభేదములున్నట్లు తెలుపఁబడ లేదని మనము నమ్మెదము. కావున "మతతత్త్వములకు సంఘసంస్కారముల జోలి యేల?" యనువారితో మనము ఏకీభవింతుము. సాంఘిక సూత్రములను విధించి వ్యక్తులనడుమ భేదమును బాటింప వలయుననుట మతతత్త్వములకుఁ దగదని వారికి మనము తెలుపునపుడు వారును మనతో నేకీభవింపవలయును. భేద

దృష్టిచేఁగలుగు సమస్తప్రభమలను సైషమ్యములను దొలఁగిం
చుటయేగదా మతతత్వముల గమ్యము !

కాని యీ భేదములమూలమున నే పరమసామ్యమును పరమైక్యమును మనము సాధింపఁగలమని వారు వాదించుచో, బురదచే బురద యెన్నఁటికిని క్షాళితముకాదని మతధర్మము లెలుఁగెత్తి ఘోషించుచున్నదని వారికి మన సమాధానము.

దుర్గామూలమున మానవుఁడు సన్మార్గుఁడు కాఁగలఁడు కాఁబోలును !

మతధర్మముల సమ్మతి నాధిక పరిస్థితుల ననుసరించి సాంఘికనియమము లేర్పడియున్నవి. సాంఘికవిషయములలోఁ గలుగఁజేసికొనుటకు మతముచేయు గొప్పతప్పు. కాని, "సంఘసంస్కరణములతో మతతత్వములకు సంబంధము లేదు" అని పలుకుచు మతము ఎట్లు మఱుల ఆత్మవిరుద్ధముగా నడచునో ! మతము సంఘసంస్కర్త కాఁదగదనియే మన మతము. సాంఘికశాసన కర్తృత్వమునకు మతమునకు అధికారములేదు. ఓ మతతత్వములారా ! చాలుచాలును ! మీ భాగోగులను మీరు చూచుకొనిన, మిగిలినదంతయుఁ జక్కఁబడును లెండు !

1. పరిపూర్ణత మానవునియందుండనే యున్నది, తత్ప్రాకటనమే విద్య.

2. ఐనత్వము మానవునియం దుండనేయున్నది, తత్ప్రాకటనమే ధర్మము, పరమార్థము.

కావున నాటంకములను దొలఁగించుట యీ రెండింటి యందును (అనఁగా విద్యావిషయమునను బరమార్థవిషయ మునను) ఆచార్యుని విధి. నే నెప్పుడును జెప్పిడికీతిని మనము లేనిపోని జాఢ్యము కల్పించుకొనినిచో సమస్తము చక్కఁబ డును. మార్గమునుండి యాటంకములను దొలఁగించుటయే మనవిధి. మిగిలినదంతయు భగవంతుఁడే యొనరించును.

కావున మీరు ముఖ్యముగా గమనింపనలసిన విషయ మిది: ఆత్మతోడనే మతత్వ్యములకుఁ గల సంబంధము; సాంఘికవిషయములలోఁ గలుగఁ జేసికొనుటకు వానికి హక్కు లేదు: ఈ విషయము గమనింపకపోవుటయే ఇంతవఱకు జరి గిన గందరగోళమున కంతకును మూలకారణము. ఒకనిసొత్తు బలాత్కారముగా నపహరించి, యాతఁడు తిరిగి దానిని సంపాదింప యత్నించువో, ముక్కుచు, మూలుగుచు, స్వాతంత్ర్యాధికార పవిత్రతనుగూర్చి ధర్మసూక్తులను సాయించి నట్లున్నది కథ!

తమకేమి హక్కు గలదని—కోట్లకొలఁది జనులజీవితము దుఃఖభాజనముచేయుచు—ప్రతి సాంఘిక విషయములనను బురోహితులును మతాచార్యులును గలుగఁ జేసికొనినారు?

క్షత్రియులు మాంసాహారులని నీ వేమో అధిక్షేపించి నావే! మాంసమో, గీంసమో—హిందూమతమందలి యుత్తమాశయముల కన్నింటికిని, మహోత్తమధర్మముల కన్నింటికిని వారే మూలపురుషులు! ఉపనిషత్తులు రచించిన దెవరు? రాముఁడెవరు? కృష్ణుఁడెవరు? బుద్ధుఁడెవరు? జైన

తీర్థంకరు లెవరు ?...గీతను వ్యాససూత్రములను జదువుము, లేనిచో నెవరిచేతనను జదివించుకొనుము. గీతలో సమస్త స్త్రీ పురుషులకును సర్వవర్ణములకును మోక్షమార్గము భాసమానమయ్యెనా, సనాతనాచారముతోడ బ్రకటింపబడి యున్నది, కాని వ్యాసుడు శూద్రులను వెట్టినాంద్రను జేసి, వారి కనుమార్గమునుట్టి వేదములకు దూరమైపోను యర్థములు గల్పించును. ఒక మానసపుముక్క మూలమున వాని కరుణారస మింకిపోవుననుటను భగవంతుడు మీవలె భయగ్రస్తుడగు మార్గదర్శకుడా యేమి? అగుచో నట్టి భగవంతుడు కేవలతృణ ప్రాయుడు!

నామీాద నేమియు నాశపెట్టుకొనకుడు, కానిమీకు నేను బ్రాసియున్నటుల, మీతోడ జెప్పియున్నటుల, భారత దేశము ఎన్నడిస్థైనను భారతీయులవలననే యుద్ధరింపబడ వలయును, కావున మాత్సదేశీయయువకులారా! మీలో వందలకొలదివిమంది దానూతినాశయమునుగూర్చి యించు మించుగా నీరాత్రిశపరులు కాగలరా? సమాలోచనాపథమై సామగ్రిని సంపాదించి, యిమాసుమక్రియలను అద్భుతములను అన్నిటిని బ్రయత్న పూర్వకముగా దొలగించి రామ కృష్ణుని జీవితమును బ్రాయుడు. ఆతని సిద్ధాంతములకు నిదర్శనముగానుండునట్లు జీవితచరిత్ర బ్రాయబడవలయును. ఆతను చరిత్రమాత్రమే నుడీ——నన్నుగాని, సజీవులగు మఱెవ్వరినిగాని యందుడ బొనుపకుడు. లోకమున కాతడేమి బోధించెనో, అందులకు నిదర్శనమగు నాతని చరిత్ర మొట్టిదో——తెలుపుటయే మీ ముఖ్యాశయమై యుండ

వలయును. అనగ్రుడ్డనైనను నా యధీనమందుంచబడిన రత్నపేటికను వెలికిగొనివచ్చి దానిని మీకు అందజేయుటయే నా కార్తవ్యమగు యత్నము. ఎందువలననో తెలియునా? ఐహికవిషయలాలసులగు నంచకులు, ఈర్ష్యాళువులు, బానిసలు, పిటికిపందలు ఎన్నడును సేమియుం జేయజాలరు కావున. భానిసజాతికి స్వతస్సిద్ధమగు ననుకూయ మన జాతీయశీలమునకు వేరుపురుగు. సర్వశక్తిసంపన్నుడగు సాక్షాత్పరమేశ్వరుడు కూడ...అనుకూయాగ్రస్తులగు నీ నిర్భాగ్యుల కేమియుం జేయజాలడు.

తన కర్తవ్యమును నెఱవేర్చి యీవును గతించిన వానిగా ననున్నగూర్చి భావింపుడు. కార్యభారమంతయు మీ భుజములమీదనే యున్నదని భావింపుడు....యువకులారా! భారతమాతృపుత్రులారా! ఈ కార్యమును నిర్వహింప విధినిమంత్రితులమని భావింపుడు. మీరే యీ మహోద్యమమునకుఁ బూనుకొనుడు. భగవంతుడు మిమ్ను అనుగ్రహించుఁగాక! నన్ను విడిచిపెట్టుడు. నన్ను లక్ష్యింపకుడు. నూతనాదర్శమును, నూతనసిద్ధాంతమును, నూతన జీవనవిధానమును జనులకు బోధింపుడు. ఏ వ్యక్తిని నిగసింపకుడు, ఏ యాచారమును నిందింపకుడు, వర్ణ వ్యవస్థను దూషింపకుడు; మతీయు భూషింపకుడు. ఏ సాంఘిక లోపమును గూర్చియు ననుకూలముగాఁగాని ప్రతికూలముగాఁగాని బోధింపకుడు: "అనవసరమైన జోక్యము వలదు" అని మాత్రమే బోధింపుడు. మిగిలినదంతయు స్వయముగనే చక్కఁబడును.

ధీరులారా! సుహృదులారా! వత్సలారా! మీకందరకును నా ప్రేమాశీర్వచనములు. —మీ వివేకానందుడు.

(39)

అమెరికాలోని యుండగు నొక మిత్రునకు

డిట్రాయిట్, 15-8-1894.

ఉపన్యాసాదికమైన యీ గందరగోళమనిన నాకు విసుగు పుట్టుచున్నది. వేయివిధములైన యీ మానవవ్యగ్ర ములతోడి యీ సమావేశములు నా మనస్సును గలంచినవి. నా యభిరుచి యేమో చెప్పెదను. వినుము. నేను ధ్యాయించుదును, ఉపన్యసింపఁజాలను. కాని గంభీరముగా నాలో చింపఁగలను, ఆవేశపూరితుఁడనైనపుడు భావవిస్ఫులింగములను వెలిగ్రక్కఁగలను. కాని యిది యేర్చికూర్చిన యీ కొలఁదిమందికో మాత్రమే సుమా, నేను గాక, యిచ్చవచ్చినచో వారే నా భావములను గ్రహించి నలుదిక్కులను వ్యాప్తిచేయుదురుగాక. ఇది కేవల పరిశ్రమవిభజనము. సమాలోచించుట, తన భావములను దానే వ్యాప్తి చేయుట—రెంటిని ఒకే వ్యక్తి యున్నఁడును గూడసాగించి యుండలేదు. ఒకవేళ నున్నచో, ఆ భావములకు విలువ లేదు. ఏమందువా, ఆలోచించుటకు, ముఖ్యముగా నాధ్యాత్మికవిషయములను సమాలోచించుటకు, వేలసినంత స్వేచ్ఛావిరామము లుండవలయును.

ఈ స్వాతంత్ర్యప్రకటనము, మానవుఁడు కేవల నిర్జీవ యంత్రము కాదను నిశ్చీకరణము సమస్త మతతత్త్వములు

కును హృదయము. కావునసే యివి కేవలము పరిపాటిగా, 'ఆపామోహీ'గాఁ జింతింపఁదగిన విషయములు కావు. ప్రతి విషయమును యంత్రస్థితికిఁ దీసికొనిపచ్చు మనఃప్రవృత్తి పాశ్చాత్యలోకమునకు అద్భుతమైన కటిమి కలుగఁజేసినది. మఱియు నిదియే మతధర్మములను బ్రహ్మచమఖండమునుండి యావలకు సాగనంపినది. లేశమైనను మిగిలియున్నచో నది కేవలము కవాతులోనికి దిగినది.

నిజముగా నే నెంతమాత్రము "ప్రచండుఁడను", "తుపానువంటివాఁడను" గాను. నా ప్రకృతి కేవలమిందులకు వ్యతిరేకము. నేను గోరునది యిదటలేను, ఈ "ప్రచండ" పరిస్థితులను నిఁక సహింపఁజాలను. ఆత్మమోక్ష యత్నముతోఁబాటు కొలఁదిమంది స్త్రీలను బురుషులను ముక్తులనుజేయఁ బ్రయత్నించుట—ఇదియే మోక్షమార్గము: ఆధ్యాత్మిక సింహములను గొలఁదిమందిని పెలుపడఁజేయుట, అతిసూక్ష్మమైన భస్మనావ్యములతో నాయువును బలమును ఆరోగ్యమును దుర్వినియోగముచేసికొనుట కాదు—ఇదియే నా జగద్ధితాచరణ విధానము.

కొన్నిసంవత్సరములపాటు మూకీభావము నవలంబించి మాటాడనే మాటాడకుండునట్టి విరామము నా కిపుడు ప్రాప్తించునో కదా! ఈలౌకిక సమరములు, ఈ గందరగోళమును నా తత్త్వమునకుఁ గేవల వ్యతిరిక్తము. ఏవో స్వప్నము లల్లుకొనుచు, మనోరాజ్యమున నల్లన విహరించుటయే నా స్వభావము. స్వతస్సిద్ధముగా నేను లౌకికవిషయ

మిథ్యావాదిని, భావనాప్రపంచమే నా జీవనరంగము. లౌకిక విషయస్పర్శ నా మనోరథములను గలంచి నాకు అశాంతిని గల్గించును. ఇనను, పనిమేస్వారా! నీ సంకల్పమే జరుగుగాక!

(40)

ఓం నమో భగవతే రామకృష్ణాయ!

కాళీ, 19-3-1894.

ప్రియమిత్రుడగు——... ఈ దేశమున నాకేమియు లోటు లేదు; కాని భిక్షాటనము ఇచటి యాచారము కాదు— అందుచే నేను గృహిచేయనలయును, అనగా నందందు ఉపస్యసింపవలయును. ఇచట శీతోష్ణములు అత్యధికములు. వేసవి కలకత్తావేసవికి దీసిపోదు. ఇక శీతకాలమందలి చలియో, చప్పనలవికాదు! మూడు నాలు గడుగుల యెత్తైన, ఏల, కొన్నిచోట్ల నాఱేడుగులయెత్తైన దేశమంతయు మంచుతో గప్పబడియుండును! దక్షిణప్రాంతము లందు మంచుండదు. అనను జలిని మంచును ఇచటి వాకిలియు లెక్కచేయరు... కనడాలో నుత్తరభాగమున నుష్ణమాపకమునందలి పాదరసము (అపరిమిత శీతలమైయుండవలయు ననుకొనువాడను, వాస్తవ మదికాదు; ఇంచుమించుగా నుక్కపోయు దినములలోగూడ మంచు కురియును. అమిత మైన చలి యొక విధమైన మత్తు గొల్పును. బండ్లు నడవవు; చక్రములులేని Sledge అను

నొకవిధమైన మోటుబండి నేలబీడునుండి జాఱుచుబోవును! సర్వము గడ్డికట్టయుండును—నదులబీదను గాలువల బీదను జెఱువులబీదను ఏనుఁగులుకూడ నడవవచ్చును. బ్రహ్మాండమైన నయాగరా జలపాతము—అంత యురవడి గలిగిన జలపాతము—చలువరాతివలె గడ్డికట్టుకొనిపోవును!! కాని నేను హాయిగనే యున్నాను. మొదట కొంచెము భయపడినానుగాని క్రమముగా—అవశ్యకతచే ననుఁడు—కెనడా ప్రాంతములకు నేఁడు రైలుబండిలోఁ బయనించుచు మఱునాఁడు దక్షిణామెరికాలో నుపన్యసించుట జరుగు చున్నది! ఆవిరిగొట్టముల మూలమున మనగదివలెనే తోఁచు తీటిని బండ్లు వెచ్చగా నుంచఁబడును, వాని చుట్టును నెటు చూచినను స్వచ్ఛమైన తెల్లని మంచుగుట్టలు కన్నులపండువు చేయుచుండును!

నా ముక్కును జెవులును ఊడిపోవునేమో యని చాల భయపడినాను, కాని నేఁటివఱకు యథాప్రకారము గనేయున్నవి. ఏమైనను మోపీఁదు వెచ్చని దుస్తులతో—ఒక బొచ్చుకోటు, కాళ్లకు బూట్లు, ఉన్నితోఁ జేయఁబడిన నిలువుటంగీ—ఇంత పెద్ద హంగామాతో నేను బయటికి వెళ్లవలసియుండును. ఊపిరి విడిచియు విడువకమునుపే అది గడ్డమునను మీసమునందును బేరుకొనిపోవును! దీని కంత కును దోడు, విచిత్రము, నీటిలో నొక మంచుగడ్డను వేయ నిదే యిండ్లలో వీరు మంచినీళ్లు త్రాగుట. ఏలన నిండ్లలో వెచ్చగానుండును. ప్రతిగదియుఁ బడికట్టును ఆవిరిగొట్టముల మూలమున వెచ్చగా నుంచఁబడును. కళలలో నుపకరణ

నిర్మాణములో, సంపాదనములో, భోగభాగ్యములలో వీరిదే ముందంజ ; న్యాయమునను వీరిదే ముందంజ. దినమునకు ఒక కూలివానికి లేదా, సేనకునకు జీతము ఆఱు రూపాయిలు ; గుఱ్ఱపుబండి యద్దె అధమము మూడు రూపాయిలు; ఒక పొగచుట్ట వెల కసీసము నాలుగణాలు; ఒక మంచి జోడు పాతిక రూపాయిలు ; 'సూట్లు' ఐదువందల మూపాయిలు. సంపాదన యెట్లో వ్యయమును వారికి అట్లు. ఒక యుపన్యాసమునకు రెండువందలు మొదలుకొని మూడువేల రూపాయిలవఱకును దొరకును. నేను ఐదువందల వఱకును ఎక్కినాను. * నా యదృష్టము ఇపుడు ఉచ్చస్థితి నందియున్న దనుటకు సందియము లేదు. నే ననిన ఈ దేశీయులకు మక్కువ; వేలకొలది జనులు నా యుపన్యాసములను వినుటకై వస్తారు.

వివిక్తముగా...మహాశయుని గలిసికొంటిని. మొట్ట మొదట ఆతడు నాయెడ విశేషమైన సద్భావముఁ జూపెను, కాని షికాగో పొగలందఱును గుంపులు గుంపులుగా నా వద్దకు రానారంభించినంతనే ఆతని కళ్లి కుట్టినవి, మనస్సులో కుళ్లి బయలు దేఱినది!...క్రైస్తవమతాచార్యులు నన్ను

* షికాగో విశ్వమతమహాసభలో నుపన్యసించిన వెనుక స్వామియొక్క యుపన్యాససంస్థ యోజమాన్యమున (అమెరికాలో) నుపన్యసింపసాగెను; కాని తన కిది స్వాతంత్ర్య ప్రతిబంధకమను కారణమున నచిరకాలమున నే యా సంస్థతో సంబంధమును విడి, తానార్జించిన ధనము విశేషభాగము భారతదేశమందలి వివిధభాగములలో ననేక ధర్మకార్యములకుఁగాను వినియోగింపసాగెను.

అణఁచుటకు విశ్వప్రయత్నముచేసిరి. కాని గురుదేవుఁడు నా దండనుండఁగా నెవ్వ రేమిచేయఁగలరు? అమెరికాదేశ మంతయు నన్ను ప్రేమించుచు, గౌరవించుచు, నా న్యాయమును భరించుచు, నన్ను గురునివలెఁ బూజించుచున్నది... నాకుఁ బ్రతికూలముగా నేమిచేయుటకును మీ ఆచార్యులకు శక్తిలేకపోయినది, పాపము! ఇచట వీరందఱును విద్యాధికులు, పండితులు. "మేము విధవా వివాహమును చేయుదుము", "విగ్రహారాధనచేయము" అని యేమేమో ఏకరువుపెట్టుటనలన నేమియుఁ బ్రయోజనము లేదు. వీరు చూచునది పాండిత్యము, వేదాంతవిజ్ఞానము. కల్లబొల్లి మాటలవలన నేమియు లాభము లేదు....

సోదరా! వాస్తవస్థితిగతులు బోధపడుచున్నవి. "యేతుష్ణ్తి నిరర్థకం పరహితం తేకేన జానీమహే"—"వృథాన్యార్థభంగము గావించెడు వారలెవ్వరో యెఱుంగన్ శక్యమే యేరికిన్." * అన్నా! మనము అన్నింటిని దొలఁగించుకోవచ్చునుగాని పరమ దుర్భాగ్యమైన యీర్ష్యాసూయను మాత్రము తొలఁగించుకోఁజాలము ... పరదూషణము—పరుల గొప్పతనమును జూచినంతనే కడుపుమంట—మన

---

* మ. తిమి కోట్యంబుఁ బరిత్యజించియుఁ బరార్థప్రాపకుల్ సజ్జనుల్, దమకార్యంబు ఘటించుచున్ పరహితార్థ వ్యాపృతుల్ సుధ్యముల్, దమకై యసన్యహితార్థ సూతుకజనుల్ ప్రీత్యల్ వృథా వ్యర్థభం, గము గావించెడు వార లెవ్వరో యెఱుంగన్ శక్యమే యేరికిన్.

—భర్తృహరి నీతిశతకము, 64 (ఏనుఁగు లక్ష్మణకవి యనువాదము).

కిది జాతీయపాతకము. నా ఘనతయే ఘనత, పరులెవ్వరును దీనిని బొందరాదు !!

ఈ దేశ స్త్రీలనంటివారు జగత్తున మఱొచ్చటను లేరు. వారెంతటి విసిగ్నలస్నాదయంగో ! స్వతంత్రంగో ! ఆత్మ విశ్వాసవతులగో ! దయానిధులగు ! జాతీయజీవనమునకు వారే పట్టుగొమ్మలు. నైదుష్యము—విజ్ఞానము—వారియందే నెలకొనియున్నది. "యా శ్రీ స్వయం సుకృతీనాం భవనేషు" ((శ్రీమహాలక్ష్మి పుణ్యవంతుల యిండ్లలో నెలకొనియుండును) అను వచనము ఈ దేశమునకే చెల్లును; ఇంక, "పాపాత్మనాం హృదయే వ్వలక్ష్మీ" (పాపాత్ముల హృదయము అభాగ్యదేవతకు వాసస్థానము) అను వచనము మనకు వర్తించును. సమాలోచింపుడు. ఆహా! పుణ్యేశ్వరా!..ఎమెరికా స్త్రీలనుజూచి నేను నిశ్చేష్టుండనైనాను. "త్వం శ్రీస్త్వ మీశ్వరీ త్వం హ్రీ:—నీవే శ్రీ మహాలక్ష్మివి, నీవె యీశ్వరివి, నీవేలజ్జవు." "యా దేవీ సర్వభూతేషు శక్తిరూపేణసంస్థితా—శక్తిరూపమున నేదేవి సర్వభూతములందును నెలకొనియుండునో"—ఇత్యాది వచనములన్నియు ఈ దేశమునకు వర్తించును. హిమసన్నిభ వినిర్మల మానసులగు మహిళామణుల్లులను వేనవేలమందిని నేనిచట గాంచియున్నాను. ఇంక పదునాలుగేండ్లైనను నిండకమునుపే పిల్లలతల్లులగు మన బాలికలో ! ఆహా ! సర్వేశ్వరా ! ఏమి యీ దారుణకృత్యము ! నా కిపుడంతయు బోధపడుచున్నది. సోదరా!"యత్రనార్యస్తు పూజ్యన్తే రమన్తే తత్ర దేవతాః—స్త్రీ లెచట పూజింపఁబడుచుందురో దేవతలచట రమించు

నాయనా! ఈ దారుణమును దలఁచినకొలఁదియు, ముఖ్యముగా మన దేశీయుల దారిద్ర్యమును అజ్ఞత్వమును దలఁచినకొలఁదియు నాకు నిద్రపట్టకుండెను. కన్యాకుమార్యగ్రమున, కుమారీ మాతృదేవి యాలయమున, భారత దేశాంతిమశిలపై గూరుచుండియుండ నాకొక మార్గము తట్టినది. జనులకు వేదాంతము చెప్పుచుఁ, ద్రిమ్మరులమగు సన్న్యాసుల మిందఱము ఉన్నామే—ఇదియంతయు నున్నా దము. "'అన్నమో రామచంద్రా!' యని పలవించు నార్తులకు మతబోధ లెందులకు?" అని మన గురుదేవుఁడు వచింపలేదా? అజ్ఞతవలననే కదా, నిరక్షరాస్యతవలననే కదా, వారు కేవల పశుప్రాయులై మనుచున్నారు! తరతర ములనుండియు మనము వారి రక్తమాంసములను బీల్చి పిప్పి చేసి వారి కుత్తుకలపైఁ గాలిడి త్రొక్కుచున్నాము.

...స్వార్థరహితులు, పరోపకారపరాయణులు నగు సన్న్యాసులు గొందఱు నోటిపాఠముల మూలమునను భూగోళపటములు, చిత్రప్రదర్శకదీపములు, గోళములు మొదలగు సాధనముల మూలమునను విద్యావ్యాప్తిచేయుచు నా చండాలము జనుల స్థితిగతులను జక్కఁజేయ బహు విధములఁ బ్రయత్నించుచు నూరూర సంచరింతురను కొనుము—ఇది సకాలమున లోకకల్యాణము నొనఁగూర్చునా? ఈ యుపాయముల నన్నింటిని ఒక చిన్నలేఖలో నివరింపఁ జాలను. సారాంశమిది: కొండ మహమ్మదుగారివద్దకు రానపుడు మహమ్మదుగారే కొండకుఁ బోవలయునుగదా. పేదలు పాఠశాలలకుఁ బోజాలనంతటి నిరుపేదలై యున్నారు,

మఱియు వారి కావ్యాదులను జదువుటవలన బొందదగిన లాభమేమియుఁ గాన్పింపదు. సాంఘికముగా మనము న్యూనత్వమును గోల్పోయియున్నాము; దేశక్షోభకంతకును ఇదియే కారణము. జనులకు మఱుల వ్యక్తిత్వమును జీకూర్చి జనసామాన్యమును లేవనెత్తుటయే మనమిఁక చేయవలసినది. హిందువులేమి, మహమ్మదీయులేమి, క్రైస్తవులేమి—ఎల్లరును వారిని దిగఁద్రొక్కినారు. మఱుల వారి నుద్ధరించునట్టి శక్తి దేశమునుండిరాదు. అనఁగా సనాతన హిందువులనుండియే, వెలువడవలయును. ఏ దేశమునైనను మతధర్మముల మూలమునఁగాక, వానిని నిరసించుటవలననే కీడు వాటిల్లుచుండును.

ఈ మహాకార్యమును గొనసాగించుటకు మనకు వలయు సాధనములు రెండు—(1) మనుష్యులు, (2) ధనము. గుర్వనుగ్రహమునఁ బ్రబుద్ధపట్టణమునను బది పదునైదుగురు ధీరులు దొరకకపోరని నిశ్చయించుకొంటిని. తదుపరి వలయు ధనమును సంపాదించుటకై తిరుగాడితిని, కాని హిందూదేశీయులు ఇందులకు ధనము వ్యయింపఁబోరే దరా!!...మూర్తీభవించిన స్వార్థపరత యనఁదగు వారికా, డబ్బు ఖర్చుచేయుట! కాన్పున స్వయముగా ధనమార్జించుటకు ఈ దేశమునకు వచ్చినాను, పిమ్మట స్వదేశమునకు మఱలి నా యీ జీవితపరమాశయమును సాధింప నా మిగిలిన యాయువును ఛాయిపోయుదును.

మన దేశము సాంఘిక సుగుణములకుఁ గొఱవడియున్నట్లే ఈ దేశము పారమార్థిక శీలమునకుఁ గొఱవడి

యున్నది. వీరికి నేను పరమార్థమును దెలుపుచున్నాను, నాకు వీరు ధనమొసఁగుచున్నారు. నా గమ్యప్రాప్తి కింకను నా కెంతకాలము పట్టునో తెలియకున్నది...వీరు వంచకులు కారు, అనూయ యనునది వీరియందు కానరాదు. హిందూ స్థానమున నే నెవ్వరిమీఁదను నిర్భరపడువాఁడనుగాను. శక్తికొలఁదియు స్వయముగనే వలయు ధనమును సంపాదించి నా కార్యక్రమమును గొనసాగింపఁ బ్రయత్నింతును, లేదా, తత్ప్రయత్నమునఁ బ్రాణములు ధారపోయుదును—"సన్ని మిత్తే వరం త్యాగో వినాశే నియతే సతి"—మరణము ధ్రువమైయుండ సదుద్యమమునకై ప్రాణములు ధారపోయుట మంచిదికాదా?

ఇదియంతయు నేమి భ్రాంతియని బహుశః మీరు అనుకోవచ్చును! నా మనఃపరితాప మెట్టిదో మీకుఁ దెలియకున్నది. నా యుద్యమమును గొనసాగించుటకు మీ రెవ్వరైనఁ దోడ్పడిన సరియే, తోడ్పడరా, గురుదేవుఁడే నాకు దారి చూపును...ఈర్ష్యను విడిచి మనమందఱు మేకీభవింపఁ జాలకున్నాము. ఇది మన జాతీయపాతకము! ఈ దేశమున నీర్ష్య కలికమునకైనను గానరాదు, ఇందువలననే వారింత గొప్పవారైనారు.

మనవంటి కూపస్థమండూకములను లోకమున మఱెచ్చటను నేను గనలేదు. నూతనత్వ్వము అనునది యే దేశమునుండియైనను వెలువడనిండు, అమెరికా దానిని స్వీకరింప ముందంజవేయును. ఇఁక మనమో,—ఆర్యులమని

విజ్ఞులీగు మనవంటి సంకుచితబుద్ధులు లోకమున మఱి లేవ!! ఆ పారంపర్యము. ఆ జాతీయత, యే కోణమున నున్నదో నాకుఁ గానరాకున్నది...మనను మీరు ఆర్యసంతతి యఁట! —సదా మీ నివేకానందుఁడు.

(41)

న్యూయార్క్, 9-4-1894.

స్నేహాస్పద—, ..."కార్యదర్శి సాస్సీబు" గారు నేను భారతదేశమునకు గానలయుననియు అదియే నా కార్య రంగమనియు వ్రాయుచున్నారు. నిజమే, అందులకు సందియము లేదు, కాని నాయనా! భారతదేశ మంతటిని వెల్గొందఁజేయు దివ్యజ్వాలను మనము వెలిఁగింపవలసి యున్నది. అందుచే మనము లొంగదరపడిన ప్రయోజనము లేదు, భగవదనుగ్రహమున సర్వము సిద్ధించును. అమెరికాలో ననేకమైన పెద్దపెద్ద పట్టణములలో నుపన్యసించి యున్నాను...అనేకులు నా కిచట మిత్రులైనారు, వారిలోఁ గొందఱు విశేషమైన పలుకుబడి గలవారు. మనను క్రైస్తవ మతాచార్యులలోసనాతనులు మాత్రము నాకుఁ బ్రతికూలులై నన్ను గబళించుట సులభసాధ్యముకాదని గ్రహించి, విశ్వ ప్రయత్నము చేయుచున్నారు—ఎందుకు? నాకు ఆటంకములు గల్పించుటకు, నన్ను దూషించుటకు, నా పేరు చెఱచుటకు. నాయనా! విఘ్నములులేనిదే యే సత్కార్యము సాగినది? తుదివఱకును గార్యదీక్షాపరులై యుండువారే విజయము నందఁగలరు. ఒకేజాతియు నొకేవేదమును శాంతి సామరస్య

ములును నెపుము వెలయునో అపుము సత్యయుగము వెలయు నని నా నమ్మకము. ఈ సత్యయుగాశయమే భారత దేశమును బునరుజ్జీవింపఁజేయఁగలదు. నమ్మండు, నాసూటి...

వత్సలారా! లెండు, ఈ యుద్యమమునకు బుజము లొడ్డుఁడు!...జయ! సనాతనధర్మమునకు జయ! వత్స లారా! లెండు, లెండు! మనము జయించి తీరుదుము.

...మన మందఱము కార్యాంగణమున నుండినంతనే విజయోత్సవసూచకమగు ''కోలాహలము'' ఉదయింపవల యును—కాని కృషిచేయనిదే మాటాడనొల్లను...ఆశీ స్సులు.

—సదా మీ వివే

(42)

పి కాగో, 28-ని-1894.

నే వాస్పద—, న్యూయార్క్‌నుండి బోస్టనూరకును, బోస్టనునుండి న్యూయార్క్‌నకును దిరుగుచుండుటచే వెంటనే మీకు వ్రాయఁజాలనైతిని. భారత దేశమున కెపుడు మఱలుదునో నాకే తెలియకున్నది. ఆ కాధార భూతుఁడై నన్ను నడుపుచున్న యల పరమేశ్వరుఁడే సర్వము నిర్ణయించుఁగాక! నేను లేనని భావించి, నన్ను విడిచిపెట్టి, మీ రాయంతట మీరే కృషి సాగింపఁ బూనుఁడు. ''అయ్యో వచ్చినటకును అమావాస్య ఱాగదు''—దేనికొసము, ఎవ్వరి కోసమును నిరీక్షింపకుఁడు.

...ఇంతలో మీరొక సంఘముగా నేర్పడి మన కార్యక్రమమును నడపఁ బ్రయత్నింపుఁడు. సమస్తము మనకు

సాధ్యమని నమ్మినాడు. పరమేశ్వరుడు మనకంటే బ్రహ్మాపి యున్నాడని గ్రహింపుడు, కాపున ధీరులారా! అగ్రసరులు కండు!

మాతృదేశమున వలసినన్ని పొగడ్తలను బొందిడిమి. ఒకరు మిమ్మునబొగడినను బొగడకున్నను దదేక దీక్షతోనే బనిచేయుడు. వెనుకంజవేయకుడు. మన కార్యక్రమమున లేశమును శంకను గొనసాగలేదని మీరు గుర్తింప వలసియున్నది.

విద్యాధికులగు యువకులను వశమొనర్చుకొనుడు, వారి సేకీభవింపజేసి యొక సంఘమును నెలకొల్పుడు. మహాత్యాగమువలననే కాని మహాకార్యములు సిద్ధింపవు. స్వార్థపరత్వము అణుమాత్రమును గూడదు, మీవగుటగాక, నావగుటగాక, తుదకు నా గురుదేవునివే యగుటగాక,— పేరుప్రతిష్ఠల నిమిత్తము మనము ప్రాణులాడరాదు. వత్సలారా! ధీరోదారులారా! సహృదయులారా! ఉజ్జ్వలకీర్తి దత్తులు కండు, అశేష సాఫల్యమునకుగాను కృషి చేయుడు, కార్యక్రమమును గొనసాగింపుడు! పేరు ప్రతిష్ఠలనుగాని, మతీయే మూఢతనుగాని యూహింపకుడు. స్వార్థమును బాహ్యాడ్రోలి కార్యాంగణమున నుంచుకొనుడు! గడ్డిపోచలను పేని వెంటిగాడ జేసినచో వానితో మదించిన యేనుగును బంధింపవచ్చునని జ్ఞప్తిలో నుంచుకొనుడు. సర్వేశ్వరుడు మిమ్మందఱి ననుగ్రహించుగాక! సర్వేశ్వర శక్తి మీ యందఱియందును వెల్లొందుగాక!— వెల్లొందు.

చున్నదనియే నా నమ్మకము. "ఉత్తిష్ఠత, జాగ్రత, ప్రాప్య వరాన్నిబోధత!" (కఠోపనిషత్తు)—లెండు, మేలొ్కనుడు, పరమపదప్రాప్తి పర్యంతము ఆగనలదు అని వేదము లుద్ఘోషించుచున్నవి. లెండు, లెండు! దీర్ఘనిశీధము పటాపంచలగు చున్నది, ప్రభాతము సమీపించుచున్నది, ఉత్సాహతరంగము బయల్వెడలినది, తత్ప్రభావము నవ్వారికట్టడి జాలదు. ధైర్యసాహసములు, వత్సలారా! ధైర్యసాహసములు! ప్రేమ, నాయనలారా! విశ్వమానవప్రేమ; విశ్వాసము— ఆత్మవిశ్వాసము; ఇక భయములేదు! భయమే మహాపాతకము!

ఎల్లరకును నా యాశీర్వచనములు. మన యుద్యమమునఁ దోడ్పడిన యచటి యుదారహృదయులందఱకును నా శాశ్వత ప్రేమకృతజ్ఞతలను దెలియఁజేయుఁడు. కాని దీక్ష విడువవలదని వారికి నా ప్రార్థన. మన యాశయములను దశదిశలను వ్యాప్తిచేయుఁడు. అహంభావము నొందకుఁడు. హేతురహితమగు నే యాచారములను వాలాయింపకుఁడు, దేనిని నిరసింపకుఁడు— రసాయనముల నొండొంటితోఁ జేర్చుటయే మన పని, స్ఫటిక మెపుడొటు లేర్పడునో పరమాత్మున కెఱుక. అన్నిటికంటెను నా విజయమును గూర్చిగాని, మీ విజయమునుగూర్చిగాని గర్వింపకుఁడు. ఘనకార్యములు జరుగవలసియున్నవి. భావిభాగ్యోదయ ముతోఁ బోల్చిచూచిన-చో నీ యల్పవిజయము ఏపాటిది? నమ్ముఁడు, నామాట—భారతదేశము ఉద్ధారణ మొందితీరును, జనసామాన్యమును బేదలును సుఖవంతు లొనర్పఁ

బడి తీరెదరు—ఇది విధాయకము, ఈశ్వరాజ్ఞ అనుచుం
వుఁడు...ఆధ్యాత్మిక వాహిని బయల్వెడలినది. అపూర్వము,
అప్రతిహతము, సర్వాప్లావమునై యీదివ్యవాహిని మాత్స్య
భూమిపైఁ బ్రవహించుట నాకుఁ బ్రత్యక్షమై భాసించు
చున్నది. ప్రతిన్యక్షయు ముందున కీగఁ బ్రతిక్షియుఁ దత్స
భావము నుద్దీప్తమొనర్పఁ బ్రతిమానవుఁడును దన్మార్గమును
రాజమార్గ మొనర్పఁగ దోడ్పడును! జయ పరమేశ్వరా!...

నాకు ఏసాయమును అక్కఱలేదు. కొంత మూల
ధనమును సేకరింపఁ బ్రయత్నించి, కొన్ని చిత్రప్రదర్శక
దీపములను భూగోళములను బటములను గొన్నిరసాయనము
లను—ఇట్టి వానిని సంపాదింపుఁడు. ప్రతి సాయంకాలమును
బేదలను నిమ్నజాతివారిని మూలమూదిగలను బ్రోగుచేసికొని
దేశభాషలో వారికి మొదట మతధర్మములనుగూర్చి యుప
న్యసింపుఁడు, తరువాత చిత్రప్రదర్శక దీపాదులమూలమున
భూగోళశాస్త్రము, ఖగోళశాస్త్రము మొదలగు వానిని
బోధింపుఁడు, కార్యపరాయణులగు యువకులను గొందఱను
సుశిక్షితుల నొనర్పుఁడు, మీధ్యేయోద్దేశములను వారి
కలవడఁ జేయుఁడు, క్రమముగా ఆయువజన సమాజమును
అభివృద్ధిచేయుఁడు. ఈ కార్యార్థము మీ యీవచ్ఛక్తిని
ఇవుడు వినియోగింపుఁడు. ఈతరుణమును దాఁటనీయకుఁడు.
పత్రికాప్రకటనాదులు మంచివే, సందేహము లేదు, కాని
నాయనలారా! నిజమైనకృషి లవలేశమైనను ఊరక నేమి
యో గిలుకుచుఁ గూర్చుండుటకంటె మంచిదికాదా?...సభ
జరిపి, కొంతధనము వసూలుచేసి, నేను దెలిపిన పరికరము

లను గొనుఁడు. ఒక కుటీరము నద్దాకుఁ దీసికొని యిువ్యమ మారంభింపుఁడు. పత్రికలు ప్రకటించుట తరువాతి సంగతి, కాని యిది ప్రధానము. జనసామాన్యమును మీరు నమ్మ మొనర్చుకొనవలయును, భయపడకుఁడు. "అల్పారంభం గరీయసీ" యనునట్లుల అల్పారంభములే మహాకార్యము లుగాఁ బరిణమించును. ధైర్యముఁ బూనుఁడు. మీ సోద రులపైఁ బెత్తనము వహింపఁ బ్రయత్నింపక వారిని సేవింపఁ బూనుఁడు. పెత్తనము వహింపవలయునను పెద్దదయే అనేక సమాజములను నశింపఁజేసినది. ముఖ్యముగా నీ విషయ మున శ్రద్ధవహింపుఁడు; ప్రాణమున్నంతను ధారపోయుటకు వెనుదీయక స్వార్థరహితులై కృషిచేయుఁడు, నాహృదయ మున నున్నదంతయు వ్రాయఁజాలకున్నాను, నత్సలారా! ధీరులారా! భగవంతుఁడే స్వామి మీ కటుకపటిచుఁగాక! వత్సరారా! ప్రచండదీక్షఁ బూనుఁడు! జయ! పరమేశ్వర!—

ఆప్తుఁడు,

—వివేకానందుఁడు.

(43)

చికాగో, 20-6-1894.

దివాన్ మనాశయా—నాయందు విశేషదయతో మీరు వ్రాసిన లేఖ నేఁ డందినది. నాదుసుకు మాటలచేఁ, గఠిన వాక్కులచే, మీవంటి యుదారహృదయునకు బాధ కలి గించినందులకుఁ జాలవిచారించుచున్నాను. ప్రేమపూర్వకము లగు మీ సవరణలను శిరసావహించెదను. "పుత్ర స్తేఽహం శాధి మాంత్వాం ప్రపన్నమ్"—వినతుఁడనగు నన్ను మీ

పుత్రునిగా భావించి నాకు బోధింపుఁడు. కాని దివాన్‌జీ, నాప్రేమఁగొని నన్నాస్థాపలుకఁ బురికొల్పినదని మీకు బాగుగాఁ దెలియును. మన సీందుభూలు తమకు నేను బ్రతినిధిగా వచ్చియున్నానని యమెరికా జనులకుఁ బ్రకటింపఁ బెదవి లైనను మొదపని కారణమున నిచ్చటి 'నాడీకోదులు' నాకుఁ బరోక్షముగా హాని కలిగించినవారని చెప్పనలసియున్నది. మనవాడు నేను దమ ప్రతినిధినని పేరుపుచు నాయందు అమెరికాజనులు నమ్మాపినదయకుఁగాను వారి నభినందించుచు నాలుగుముక్కలు బ్రాసిన పాపమున నఁ బోయిరా? అమెరికా యందే నే నీ 'కపట సన్యాసివేషము' వేసితినని యు నేను వట్టి మాయలమారినని యు నా కెవ్వరును ఆతిథ్యమీయరా దని యు...అమెరికాజనులతోఁ జెప్పుచున్నారు. అమెరికా జను లీయపవాదములను బాటింపరు, నా యుద్యమమునకుఁ గాను వారు చేయు ధనసాహాయ్యముపట్ల మాత్రము వారి చేయూతను నిరమింపఁ జేయుటలో ఈ దుష్ప్రచారము ఘోరముగాఁ బనిచేయుచున్నది. నేనిచటికి వచ్చి యొక సంవత్సరమైనను భారతదేశమునుండి పేరుప్రతిష్ఠలుగల వ్యక్తి యొక్కఁడైనను నేను "వంచకుఁడను" గానని యమెరికా జనులకుఁ దెలుపు టుచితమని తలఁపఁడయ్యె. ఇఁక క్రైస్తవప్రచారకులు నామీఁద నిందలుమోపుటకుఁ దడవు లాదుచు—వారికింతసేపు ఇదియే గొడవ—హిందూదేశపుఁ క్రైస్తవపత్రికలు నాకుఁ బ్రతికూలముగా నేమేమి బ్రాసినను వానిని బ్రకటించుచుఁ బెద్దగందరగోళము చేయుచున్నారు. హిందూదేశమునందలి క్రైస్తవాభిప్రాయమున

కును భారతీయాభిప్రాయమునకును గల భేదము ఇచటి జను లకుఁ దెలియునే తెలియదని మీరు గ్రహింపవలసియున్నది.

నా యుద్యమనిర్వాహణమునకు ధనము సంపాదించు నుద్దేశము నేనిచటికి వచ్చుటకు ముఖ్యకారణము. ఆకథను మీకు వివరించెదను.

ప్రాచ్యపశ్చిమదేశములకుఁ గల భేదమంతయు నిది : పశ్చిమదేశములు జాతీయాశయములు గల సంఘములు, మనము కామ, అనఁగా నాగరికతయు విద్యయు నిచట సర్వ జన సాధారణములు, జనసామాన్యమున నివి ప్రవేశమంది నవి; హిందూదేశమునను అమెరికాదేశమునను అగ్ర జాతులు సమానమేకాని రెండిటియందలి నిమ్నజాతులకును గలభేదము హస్తిమశకాంతరము. ఆంగ్లేయులు హిందూ దేశము నంత సులభముగా జయించుటకుఁ గల కారణమేమి? వారొక సంఘమైయుండుటయు మనము కాకుండుటయునే. మనదేశములోని ఘనులలో నొకఁడు గతించిన మఱి యొకఁడు లభించుటకు మనము శతాబ్దములపర్యంతము కని పెట్టుకొని యుండవలయును—ఆంగ్లేయసంఘమో, తన యందు ఘనులగువారు గతించియు గతింపకమునుపే యిత రుల నట్టివారిని వెలువరించును. మన దివాన్ మహా శయుఁడు గతించుచో, (దేశక్షేమార్థము భగవానుఁ డిందుకు చిరకాల విలంబము చేయుఁగాక !) ఆయనస్థాన మును బూర్తిచేయు నెంతకష్టమో మనసంఘమునకు వెంటనే గోచరించును—రాష్ట్రము మీసేవలను విడనాడఁ

జాలకుండు కొందువలననో విదితమేకదా! మన దేశమున నిట్లు ఋనులగువారు కొఱవడియుండుటకుఁ గారణమేమి ? ఎప్పటి కప్పుడు ఋనులను జేకూర్చుకొనుటకు ఆంక్షేయులు మున్నగు వారికి విశేషావకాశముండుటయు మనకు లేకుండుటయుఁ బో. ఏ మూఁడు నాలుగు, లేదా, ఆఱుకొండ్లు జనాభానో కలిగి యున్న సంఘములతోఁ బోల్చి చూచినచో, ముప్పదికొండ్లు జనాభాగల (మన) సంఘము ఎప్పటికప్పుడు ఋనులను సమకూర్చుకొనఁ జాలకున్నది. దేశమున వలసినంతమంది విద్వాంసులగు స్త్రీపురుషులు లేకుండుటయే యిందులకు హేతువని వేఱుగఁ జెప్పనక్కఱలేదు. మిత్రమా, దయ యుంచి నా మాటల నపార్థము చేసికొనకుండుము; మన సంఘము నందలి మహాలోపమిది, దీనిని మనము తొలఁగించుకో వలయును. జాతీయభావముగల సంఘము నిర్మింపఁబడ వలయుననన్నచో, విద్యగఱపి జనసామాన్యమును లేవనెత్త వలయును. పుం జాచట నున్నచో మన సంఘసంస్కర్తలు మూడరు, విధవావివాహాముల మూలమున వారు మన సంఘము నుద్ధరింపఁదలఁతురు—సంఘసంస్కరణము విధ వలకు లభింపఁగల భర్తలసంఖ్యపై నాధారపడియుండు మనియా మీ యభిప్రాయము ? దోషము మన సనాతనధర్మ మునకును అంటఁగట్టఁదగదు, ఏమందురా, ఒక విగ్రహ మొక్కపైనను దక్కపైనను దుదకొక్కటిదే, ఉన్నదోష మంతయు, లోపమంతయు, నిదిః కుటీరమున నివసించు నిజ మైన సంఘము తన మానవత్వమును వ్యక్తిత్వమును గోల్పోయినది, మఱచిపోయినది. ఏ హిందువులో, తురకలో,

క్రొస్తవులో, కాలిక్రిందవైచి త్రొక్కివేయువండ, చేత బడికాసులున్న ప్రతివ్యక్తిచేతను దాను త్రొక్కబడుటకే పుట్టితినని తలచునట్టి దుఃస్థితికి దిగినది మనసంఘము. వేదలు కోల్పోయిన వ్యక్తిత్వమును దిరిగి వారి కొసగవలయును. వారిని విద్యావంతులను గావింపనలయును. విగ్రహములు నిలుచునా నిలువవా, విధవలకు నలసినంతమంది భర్తలు దొరకుదురా దొరకరా, వర్ణవ్యవస్థ మంచిదా చెడ్డదా—యనునిట్టి సమస్యలను గూర్చి నాకేల లేనిపోని తాపత్రయము? ప్రతివ్యక్తియు దనమోక్షమును—తరణోపాయమును—దానే సాధింపవలసియున్నది. రసాయనముల నొండొంటితోడ జేర్చినంతవఱకే మనపని, సృష్టికీకరణము దైవనియమములననుసరించి జరుగును. జనులకు మన ముత్తమాశయములను గలుగజేయుదము, మిగిలినదంతయు వారు చేయవలసినపనియే. అనగా జనసామాన్యమునకే మనమిపుడు విద్యగఱపవలసియున్నది. ఇందలి చిక్కులివి: దరిద్ర ప్రభుత్వమేమియు జేయజాలదు, చేయదు. కావున ఆసైపు మండి సాయము లభించుననుకొనుట కలలోని వార్త.

ఒకవేళ నూరూరను ఉచితపాఠశాలలను నెలకొల్పగలమనుకొన్నను జీవనోపాధికై పేదబాలురు మరి బడికి వచ్చి బలపము చేపట్టుటకంటె (మడికి పెడలి) అరకను చేపట్టుటయే మేలుగా నెంతురు. మనకు దగినంతధనమూ, లేదు; పిల్లలను బడికి రావించు సామర్థ్యమూ, అంతకు మునుపే లేదు. ఇది మహావిషమ సమస్య; నాకు దోచిన యుపాయమిది. కొండ మహామ్మదుగారివద్దకు రానిచో,

మహామ్మదుగారికి కొండకుఁ బోవలయును. పేదలు విద్యా
నార్జించుటకు రాఁజాలనిచో, నగరమధ్యమున గర్మాగారము
సందును, వేయేల? ప్రతిచోటను స్వయముగా విద్యయే
పేదలను జేరనలయును. మాగ్గమున నా సోదరులను (అనగా
సోదరసన్న్యాసులను) మీరు చూపియున్నారుకదా. ఇపు
డట్టి స్వాశ్రమహితులు, యోగ్యులు, విద్వాంసులును వందల
కొలఁదిమంది నాకు లభింపఁగలరు. ప్రతిన్యక్తిపాదములకడ
కును ధర్మమునే కాక, విద్యను గొనివచ్చుచు వీరు దేశమం
సంచరింతురుగాక. ఇట్లు మనస్త్రీలకు వితంతువులను విద్యా
బోధకురాండ్రుగ నేర్పాటుచు కార్యక్రమము బీజావస్థయం
దున్నది.

తమ పనులైనవెనుక జాగుపడులు గడియారములో నే చెట్టు
క్రిందనో కూరుచుండి, చుట్టకాల్చుకొనుచు లోకాభి రామా
యణము చెప్పుకొనుచున్నా రనుకొనుఁడు. విద్వాంసులగు
మన సన్న్యాసులు లిఖనపుర వారిని గలిసికొని, చిత్రప్రదర్శక
దీపముతో ఖగోళచిత్రములను వివిధజాతీయ దృశ్యములను
చారిత్రక పటములను ఇత్యాదులను ప్రదర్శింతు రనుకొ
నుఁడు. దివాన్‌జీ ! తన్మ్యాలమున నెంతపని చేయవచ్చునో
యూహింపుఁడు. జ్ఞానేంద్రియము—జ్ఞానద్వారము—కన్ను
ఒక్కటిదేనా? చెవిమూలమునఁగూడ జ్ఞానము సంపాదింప
వచ్చునుగదా. ఈ రీతిని వారు సదాశయములను ధర్మము
లను అవలంబించి బాగుపడుట కెంతేని యవకాశము
గలదు. మన కర్తవ్యము అంతటితో సరి, మిగిలినది వారి
పని. సన్న్యాసులు నీ త్యాగమునర్పి—నీ మహాకార్యమును

నిర్వహింపఁ— బురికొల్పునదేమి ? ధార్మికోత్సాహము. ప్రతినూతన ధార్మికసంచలనమునకును నూతన గమ్యము— నూతనాశయము—ఒకటి యుండు టావశ్యకము. నూత నాశయమువలననే ప్రాచీనధర్మము సముద్ధరింపఁబడఁగ లఁదు....దివ్యశీలము—దివ్యనగనము-అనఁ గారమూర్తి— త్రోవచూపవలయును: ఇట్టివ్యక్తులును సాధనసంపదయు స్వయముగనే వానిని జుట్టువారును. తదీయదివ్య ప్రభావ మపుడు మహోత్తుంగతరంగమై సంఘమునఁ బ్రసరించి సమ్మో మును దనతోఁ గొనిపోవును, సమస్తమాలిన్యమును గడిగి వేయును. వీఁచు రేఁగకుండు నైపుణుండియే కట్టను నుల్ల ముగాఁ గోయఁగలుగు రీతిని నేఁటి పెట్టిమొట్టి సంస్కరణో ద్యమములమూలమునఁగాక సనాతనధర్మమూలమునసే మన ప్రాచీన మతమును సంస్కరింపఁగలము. అదిగాక సంస్కర్తలగువారు ప్రాక్పశ్చిమ విజ్ఞాన సమన్వయస్థానీయులు కాఁగలిగియుండవలయును. ఇట్టి మహోద్యమ ప్రభాతము మీకు గోచరించుట లేదా ? దేశమును ముంచియెత్తఁ బోవు పారమార్థికమహోత్తుంగతరంగఘోష మీకు వినవచ్చుటలేదా? ఆ యాదిర్మమూర్తి—ఆ మహానాయకుఁడు— ఆ యవతారమూర్తి—భారతదేశమునఁ బ్రాదుర్భవించెను. అతఁడే శ్రీరామకృష్ణ పరమహంస —ఈ యువజనబృందము మెల్లమెల్లఁగాఁ దత్కేంద్రమును జుట్టువారుచున్నది. వీరే యీ యుద్యమమును నిర్వహింతురు. దివాన్‌జీ మహా శయా! ఇపుడిందుల కొక సంస్థకానలసియున్నది, ధనము కావలసియున్నది—ఈ యంత్రమును నడపుట కధమము

కొంచెమైనను గావలసియున్నది. హిందూదేశమున మాకు ధనమొసగియుంజెడి వారెవరు?...దివాన్ జీ మహాశయా! అందువలన నేను సముద్రమును దాటి యమెరికా చేరినాను. (యాత్రకు వలయు) ధనమునంతయు బేదలకడనే యాచించితి నని మీరు ప్రపంచమునందంతటను చెప్పుదురు. బేదలనేల యాచింప వలయును సందురా, ధనికులు నా యుద్యోగమును గ్రహింపఁ జాలకుండుటచే వారివద్ద నేను జేయిచాపఁ దలచుకోలేదు. ఈ దేశమున నిరువురు సంవత్సరములుపాటు ఉపన్యసించినాను కాని కార్యసాఫల్యము నొందనైతిని. కాని స్వయముగా నాకేకొఱతయులేదు, ఐనను నా యుద్యోగము నకుఁ బునాదులను సిద్ధపఱచుకొఱకు కొంత మూలధనము కావలసియున్నదికదా. మఱియొకవిషయము: అమెరికాలో ఈ సంవత్సరమెంతో యనుకూలమునది. వారిలో వేలకొలఁది మంది బేదలకుఁ బనివొసఁగుట లేదు. క్రైస్తవప్రచారకులును... నాయుద్యోగములు నన్నిటిని దాటుమూటుచేయుఁ జూచుచుండుట మఱియొకసంగతి. (నే నిచటికి వచ్చి) యొక సంవత్సరము దాటినను మనవాఁడ నేను 'దగాకోరు'ను గాననియు నిజమైన సన్న్యాసినేయనియుఁ దమమతప్రతినిధిననియు నమెరికాజనులకుఁ జెప్పినపాపమునఁ బోదురు. ఈ మాత్రము—నాలుగు మాటలవ్యయము—వారు చేయఁజాలకున్నారు!!! సెబాసు! నా దేశీయులారా!! దివాన్‌జీ! వారిని నేను బ్రోవింపకపోను. ఖస్సీ! మానవసాహాయ్యమున నే పాటిదిగొండలలో, కనుమలలో, అడవులలో, ఎడారులలో నేను సంచరించునప్పుడొవ్వఁడు నాదండనుండెనో ఆ పరమేశ్వరుఁడే

యిప్పుడును నాకుఁ బ్రాణాపై నిల్చునని నాయాశ ; లేదా, నాకంకెఁ విశేషసమర్థుఁడగు నేధీరాత్ముఁడో భారత దేశమున నుదయించి యీ మహాకార్యమును గొనసాగించును. కావున విషయము వెల్లడించినాను. దివాన్ జీ! నాయెడ నిజమైన సానుభూతిగల—దయగల—కొలఁదిమంఁడిలో నొక రగు నుదారహృదయుఁడా! నెచ్చెలీ! క్షణదినము ప్రాసినం దులకు తీవమింపుఁడు. నన్ను మనోరాజ్యపతునిగా భావిం చిన భావింతురుగాక, కాని మిత్రమా! నేను కడుపులో నొకటి పెట్టుకొని పైకి మఱియొకటి చెప్పువాఁడను గానని, మాతృదేశమును మితిమీఱి ప్రేమించుటగోని నాగొప్ప తప్పిదమని, నమ్ముఁడు. సహృదయా! నెచ్చెలీ! భగవా నుఁడు మిమ్మును భవదీయులను మీ ప్రేమపాత్రులను ఎల్ల రను సదా, సర్వదా రక్షించుఁగాక! మీయెడ శాశ్వత ముగాఁ గృతజ్ఞుఁడను. మీరు నామిత్రులగుటవలననేకాక, యావజ్జీవమును భగవద్భక్తులై యుండుటచే, అఖండ దేశ సేవకులై యుండుటచే, మీకు నాఋణ మనంతము—సదా కృతజ్ఞతాబద్ధుఁడు,

—వివేకానందుఁడు.

(44)

శ్రీ శ్రీ మైసూరు మహారాజుగారికి

షికాగో. 28-6-1894.

మహారాజా—మిమ్ములను భవదీయులను శ్రీనారాయణుఁ డనుగ్రహించుఁగాక! దయతోఁ దాముసర్చిన సాయము వలన నే నీదేశమునకు రాఁగలిగినాను. నాఁటినుండియు

నిచటఁ బలువురకుఁ దెలిసినవాఁడన్నితిని : పరులనాదరింపు
నీ దేశీయులు నా కేమికావలసివచ్చినను సమకూర్చి
యున్నారు. ఇది యదృచ్ఛాసాధ్యమైన దేశము, మఱియు బహు
విషయములలోఁ అద్భుతమైన సంఘము. నిత్యకృత్యములలోఁ
ఈ దేశీయులుపయోగించునంతటి యంత్రబలము లోకమున
మఱి యే దేశీయులు నుపయోగింపరు. అంతయు నిచట
యంత్రమయము. ప్రపంచమందలి జనాభాలో వీరు కేవ
లము పదునాఱవవంతు. ఇనను ప్రపంచసంపదయందు
అఱవవంతునకు వీరధీశులు. వీరి భోగభాగ్యములకుఁ
బరిమితి లేదు. ఇన నిచటఁ బ్రతివస్తువును అపారమైన వెల
గలిగియుండును. కార్మికుల కిచ్చు జీత మిచటనుండునంత
హెచ్చుగా లోకమున మఱెచ్చటను నుండదు, ఐనను
గార్మికులకును ధనికులకును నడుమ సదా పోరు సాగుచునే
యుండును.

అమెరికాస్త్రీలకుఁగల హక్కులు ప్రపంచమున మఱి
యేయితరస్త్రీలకును లేవని చెప్పవచ్చును. వారు సర్వము
మెల్లఁగాఁ గైవసముచేసికొనుచున్నారు. మఱియు, విచి
త్రము, విద్యయు సభ్యతయుఁగల స్త్రీలు పురుషులను మించి
యున్నారు. కాని ప్రతిభానిధులు విశేషముగాఁ బురుషుల
యందే కలరనుటకు సందియములేదు. మన వర్ణవ్యవస్థను
బాహ్యాత్యులు నిందింతురు గాని దానిని మించినది—డబ్బు
నాశ్రయించుకొనియుండు వర్ణవ్యవస్థ — వారిలోనున్నది.
అమెరికా దేశీయులనునట్లు 'డాలరు దేవుఁడు' (డాలరు అను
నది యించుమించు రెండున్నర రూపాయిలకు సమమైన

యమెరికా దేశపు నాణెము) ఇవటం జేయఁజాలని దేమియు లేదు.

ఈ దేశములోనున్నన్ని శాసనములు మఱియే దేశమునను లేవు. మఱియు లోకమున మఱెవ్వరును వాని నీ దేశీయులు చేయునంతటి యలక్ష్యము చేయరు. మిత్తము మీఁద మన వేదహిందువులే పాశ్చాత్య దేశీయు లందఱి కంటెను గొట్టిర్లు విశేషపాదమూశిఖలీయుఁ. మతధర్మముల పట్ల వారు మోసమును లేదా, మూర్ఖాభిమానము నవలం బింతురు. సమాలోచనపరులు మూఢవిశ్వాసయుతములగు తమ మతములనిన విసువుచుంది నూతనవిజ్ఞానము భారత దేశముదెరఁ జూచుచున్నారు. నవీన భౌతికశాస్త్రముల దాడి నెదిర్చి నిలువఁగలిగిన మన పవిత్రవేదములందలి ప్రతి దివ్యాశయము నెంతటి తమకముతో—మక్కువతోఁ—పాశ్చాత్యులు స్వీకరించుచున్నారో వచ్చి నఁూచినచో మీకుఁ దెలియఁగలదు. శూన్యమునుండి సృష్టి బయలుదే ఱినదను రిక్తవాదము—ఆత్మ సృజింపఁబడినదను కల్పసిద్ధాం తము—స్వర్గము (Heaven) అను నొకానొక తావున సింహాసనారూఢుఁడై దేవుఁడను నొక మహాచండశాస నుఁడు గలఁడను మూఢసిద్ధాంతము—శాశ్వత ఘోరనరక ములు గలవను పిడివాదము—వివన్నియు విద్యావంతులకు విసుగుఁ బుట్టించినవి; సృష్టియు నాత్మయు శాశ్వతమనియు —దేవుఁడు మన యంతరాత్మయే యనియుఁ బ్రకటించు నుత్కృష్టవైదికభావముల నేదియో యొక రూపమున వారం దఱును ద్వరితగతి నవలంబించుచున్నారు. అర్ధశతాబ్దము

లోపలనే ప్రపంచమునందలి విద్వాంసులు మన పావనవేద ములలోఁ దెలుపఁబడినటువంటి స్వాతంత్ర్యము నాత్మయు శాశ్వతము లనియు మనుష్యుఁడు స్వామమును, పరిపూర్ణమునగు మన స్వాభావి భగవంతుఁడనియు నమ్మఁగలరు. వారి మతాచార్యుల లలోఁ బ్రాచ్యులగువా రిప్పుడే పైబిలు నీ విధముగా వ్యాఖ్యా నించుచున్నారు. వేదాంత, పాశ్చాత్యులకు విశేషముగా ధార్మికనాగరికతయు మనకు విశేషముగా నాస్తికనాగరి కతయు నానాస్వీకరణీయమున్నవిని నా యభిప్రాయము.

పేదలదుఃస్థితిఁగూర్చి మీరందరూ జీవనందలి చిఱుగుల కన్నింటికిని బుట్టినిల్లు. పశ్చిమఖండమునందలి పేదలు కేవల రాక్షసులు; వారిలోఁ బోల్చిచూచినచో, మనవారు దేవత లని చెప్పవచ్చును, అందుచే మన పేదలను లేవనెత్తుట యంత్రకష్టసాధ్యమైన పనికాదు. విద్యనేర్పులు, మారు కొల్పోయిన వ్యక్తిత్వమును బలుపఁజేయుట—ఇదిగో పేదలకు మనము చేయవలసిన సేవ. దేశీయప్రభువులు జన సామాన్యమును నుద్ధరించుటకుఁగాను జేయవలయు మహాకార్య మిది. ఇంతవఱకు నీ విషయమునఁ గలుగఁజేసికొనినవా రెవ్వరును లేరిచట. మతాచార్యుల నిరంకుశాధికారముచే నేమి, విదేశీయులవలని దాడులచే నేమి, యనేక శతాబ్ది ములనుండియు జనసామాన్యము అధఃపతితమైయున్నది. తుదకుఁ దాము మానవులమను సంగతినే మఱచిపోయినారు మన పేదలు. వారికి మనము సదాశయములను దెలుప వలసియున్నది; లోకమున నేమి జరుగుచున్నదో కన్నులు విప్పి చూపవలసియున్నది. అప్పుడు స్వయముగనే

వారు తమ విమోచనమును సాధించుకొనఁగలరు. ప్రతి జాతియుఁ ప్రతిపురుషుఁడును ప్రతిస్త్రీయును దన విమోచనమును దానే సాధించుకోవలయును. బలులకు సనాశేయములను దెలుపుఁడు—వారికి నలయు సాయ మిచ్చినీ, మిగిలిన దంతయుఁ దన్మూలమునఁ జేసికొనఁగలదు. రసాయనముల నొండొంటితోఁ జేర్చినటుఁగా మనపని, ప్రకృతినియమముల ననుసరించి స్వయముగనే సృష్టిక్రమమేర్పడును. జనుల కాశయములను గలుగఁజేయునంతవఱకే మన కర్తవ్యము, మిగిలిన పనియంతయు వారిదే. ఇదిగో భారతదేశమున మనము చేయవలయు కార్యము. చిరకాలమునుండి నా హృదయమునఁగల యాశయమిది. హిందూదేశమున దీనిని నెఱవేర్పఁబూనుటకు యీ దేశమునకు వచ్చినాను. పేదలకు విద్య నేర్పుటయం దొక గొప్ప చిక్కు గలదు, అదియిది: ఊరూరను మీ రచితపాఠశాలలను నెలకొల్పుదు రను కొందము, ఐనను దానివలన గలుగు లాభము కానఁబడదు. ఏలన పేదబాలురు బడికి వచ్చుటకంటె మడికి వెళ్లి తమ తలిదండ్రులకు సాయముచేసిరో, మఱి యేరీతినకో జీవనోపాధి నార్జించుకొనఁ జూతురు—భారతదేశ దారిద్ర్య మిట్లున్నది...పేదబాలుఁడు బడికి వచ్చి విద్యనేర్వఁబూనని స్థితిలో నున్నప్పుడు విద్యయే వానికడకుఁ బోవలయును. * ...స్వదేశమునఁ దోడ్పాటునకై ప్రయత్నించి ఫలముగానక ప్రభువువారి సాయమున నీ దేశమునకు వచ్చినాను. హిందూదేశమందలి పేదలు చనిపోయినను బ్రదికియున్నను అమె

---

* పాఠకులు 42-వ లేఖను జూడఁ బ్రార్థితులు.

రికాజనుల కొక్కటిగా, మనవారే యెంతసేపు స్వాస్థ్య చింతలో ముసిగిలేలుచుండ, ''కందకులేని దురద బచ్చలికా?'' యనునట్లు అమెరికా జనులకేమి కావలయును?

మహారాజా! ఉదారస్వాదయా! ఈ జీవితము మూడునాళ్ళ ముచ్చట, భోగములు బుద్బుదప్రాయములు. ఎవ్వరు పరాగ్రహస్థులుగా వాగే సుజీవులు, మిగిలిన వారందరును జీవన్మృతులు. మీవంటి భూతిమాత్సల్యపుత్రుడు, ఉదారచరిత్రుడు, భారతదేశమును బుణగ్రస్థముగ నెగలేని తోడ్పడగల్గును, కాన నామము నాచంద్రార్కస్థితి మొనర్చుకొని పూజనీయుడను కాగల్గును. అజ్ఞాననిమగ్నమై కుందుచున్న భారతదీనజనకోటియందు భగవానుడు మిమ్ము అఖండ్ఞసానుభూతి వహింపజేయుగాతమని ప్రార్థించు,

—నివేదానందుడు.

(45)

## చెన్నపురమందలి యొక శిష్యునకు

షికాగో, 29-6-1894.

మొత్తముమీద హిందువులకంటె నమెరికా జనులు కోటి రెట్లుదారులు; కృతఘ్నులతో, నిర్దయాత్ములతో గూడిన దేశమునకంటె నిచటనే నే నెక్కువగా జనహిత కార్యములు చేయగలను...చెన్నపుర పౌరులు నా యర్హతను దమశక్తినిగూడ మించి నాకు సాయముచేసియున్నారు.

ఏ యాశయమునైనను గొనసాగించుటకు అమెరికా యుత్తమ రంగము, కావున నేనితలో అమెరికాను విడిచి రాజాలను. ఏల? ఇచట నాకు అన్నపానాదులకు నవిధమైన లోపమును లేకుండఁ బ్రభిన్యస్థియు నా యెడ దయాసమ్రద్రమైయుండ, (అంగ్లేయు నాలుకు మంచినూటలకు సుమా!!) నే నెందులకు రావలయును ? కిసిన మనుజాది— దయాదాక్షిణ్యములనునవి —యణుమాత్రము, మూఢపిశాచములకు శాశ్వతదాసులై, పరమమనూర్ధులై, కృతఘ్నులై, పశుప్రాయులై, నిర్భాగ్యులైమనుచున్న వారల దేశమున కీయుదాత్త సంఘమును విడిచి నే నేల రావలయును ?

(46)

అమెరికా సంయుక్తరాష్ట్రములు, 11-7-1894.

ప్రియుస్మ్మంతుఁడగు—, నాయనా! వ్యవహారధర్మము కొంచెము నేర్చుకొనుము. మన మింకను మహాకార్యములను జేయవలసియున్నది! గతసంవత్సరము కేవలము నిత్తనములు చల్లినాను, ఈ సంవత్సరము ఫల మనుభవింపఁ దలఁచుచున్నాను. ఇంతలో భారతదేశమున యావచ్ఛక్తి తోడను ఉత్సాహమును బురికొల్పుము...ఆతనిని దన యిష్టానుసారము వర్తింపనిమ్ము. సకాలమున నాతఁడే చక్కఁబడును. ఆతని బాధ్యత నాది. తన యభిప్రాయము ననుసరింప నాతనికి సంపూర్ణస్వాతంత్ర్యము గలదు, అధికారమునుగలదు. ఆతనిని బత్రికకు వ్రాయఁజేయుఁడు, దానితో నాతఁడు ప్రసన్నుఁడగును! ఆతనికి నా యాశీస్సులు.

...డిట్రాయట్ ఉపన్యాసమున నాకు 900 డాలర్లు, అనగా 2,700 రూపాయిలు వచ్చినవి. ఇతర యుపన్యాస ములం దొకడానికి 2,500 డాలర్లు, అనగా 7,500 రూ పాయి లొక గంటలో సంపాదించినాను. కాని నాకు ముట్టి నవి 200 డాలర్లే! (అనగా 600 రూపాయిలు మాత్రమే) ఒక 'దగాకోరు ఉపన్యాససంస్థ' నన్ను మోసగించినది. దానితో నా సంబంధము వదలుకొన్నాను.

రాబోవు సంవత్సరము నే నసేక విషయము లచ్చొ త్తింపవలసియుండును. క్రమవిధానమునఁ బని సాగించు చున్నాను. సంకల్పసిద్ధియే సమస్తము సాధించును...మీ రొక సమాజము నేర్పాటుచు. క్రమము తప్పక సమావేశము లను జరుపుచు, సాధ్యమైనంతవఱకు తఱుచు నాకు వ్రాయు చుండవలయును. నిజముగా మీ రింత యుత్సాహమును జనింపఁజేసిన నంత మంచిది. అసత్యమును గాపట్యమును గూర్చి మాత్రము జాగరూకులై యుండుఁడు! నత్సలారా! కృషిచేయుఁడు, తీవ్రత—ప్రచండదీక్ష—మీ కలవడి తీరును! ఏ కార్యమునకైనను నలువుర నేకీభవింపఁజేయు శక్తిసామర్థ్యములు మనలోఁ బూర్తిగా శూన్యము, కాని వీనిని గలుగఁజేసికొనవలయును. ఆనూయను వీడుటయే యిందలి గొప్ప రహస్యము. మీ సోదరుల యభిప్రాయము లకు సమ్మతించుటకు సర్వదా సంసిద్ధులై యుండుఁడు, సదా సమాధానపడుటకుఁ బ్రయత్నింపుఁడు. ఇదియే కీలకము. ధీరులై కృషి సాగింపుఁడు! పట్టు విడువకుఁడు! జీవితము కలకాలము ఉండఁబోదు! మహోద్యమార్థము దానిని ధార

పోయుఁడు!...మనము ఏశాఖాసంప్రదాయములందును జేర రాదు, కాని వానియెడ సానుభూతి కలిగియుండవలయును, వానితోఁగలిసి పనిచేయవలయును...కృషిచేయుఁడు, తీవ్ర కృషిచేయుఁడు, మీ ప్రేమానురాగములచే నెల్లరను బయింపుఁడు !

ఉద్యమమును విస్తరింపఁజేయుఁ ప్రయత్నింపుఁడు, సంచలనవికాసములే జీవనలక్షణమని గుర్తింపుఁడు...సుస్థిరులై కృషి సాగింపుఁడు. ఇంతవఱ కద్భుత కార్యముల నొనర్చితిమి. ధీరులారా! అగ్రసరులు కండు. మనము బయించి తీరుదుము. సంస్థలను నిర్మింపుఁడు, సంఘములను స్థాపింపుఁడు, ఉద్యమమును గొనసాగింపుఁడు—ఇదియే మార్గము.

...మీ కందఱికిను నా యాశీర్వచనములు. భీఱుచు ప్రాయకున్నను ఎవ్వరిని మఱచిపోవునట్టివాఁడను గాను. అదిగాక సదా ప్రయాణము చేయుచుండుటచే నొక తావు నుండి మఱియొక తావునకు లేఖలు త్రిప్పి వేయఁబడవలసి వచ్చుచున్నది.

తీవ్రముగాఁ బనిచేయుఁడు. అకలంకులై యుండుఁడు, అపుడు ప్రచండదీప్తి లభించును.—మీ ప్రేమ పాత్రుఁడు, —నివేకానందుఁడు.

(47)

గ్రీన్‌ఏకర్, జూలై, 1894.

...ఒక మహాత్ముఁడు బోస్టనునుండి యిటకు వేంచేసి యున్నాఁడు; ప్రతిదినము భూతప్రేతముల పనుపున నీయన

ప్రసంగించునని వారు చెప్పినారు...—పత్రికకు అధిపతురా లిచటనే మకాము ఏర్పఱచుకొనియున్నది. అమె త్త్వో బోధలు చేయుచు, సర్వవిధకోగనివారణార్థము (బోధనకు) తరగతులను నెలకొల్పినది; అచిరకాలమునసే వీరు అంను లకు నేత్రప్రదానము ముస్సగు లోకసంగ్రహకార్యములను సాధింపసాగుసు రనుకొందును! ఇంతకు నిదియొక విచిత్ర సంఘము...

...మీ సంప్రదాయమున సేమాపోమిలలో నొకడు...ఇచట నున్నాడు. ఆతడు తాను ఆధ్యాత్మిక — పాదమూనిక — భౌతిక — రాసాయనిక (ఇత్యాది, ఇత్యాది) సాంప్రదాయక మానసిక చికిత్సకుడనని చెప్పు కొనుచున్నాడు! నిన్న బ్రహ్మాండమైన గాలివానవచ్చి యీ సంప్రదాయస్థుల గుడారములకు మంచి "చికిత్స" చేసినది. వీ రుపన్యాసములు జరుస్తుకొను పెద్ద గుడారము మానవ దృష్టినుండి పూర్తిగా నదృశ్యమైపోవునంతటి యాధ్యాత్మిక శక్తి నీ "చికిత్స" వలనఁ బొందినది; మఱియు రమారమి రెండువందల కుర్చీలు దివ్యావేశపారవశ్యమునఁ గాఁబోలు నచట నృత్యముచేయ నారంభించినవి!...

నాతోఁగూడ నిచట బసచేసియున్నవారు మిన్న రాత్రి దేవదారు (Pine) వృక్షముక్రింద నిదురించినారు; ఈ చెట్లుక్రిందనే నేను బ్రతిదినము శుద్ధ సనాతన పద్ధతిని గూర్చుండి వీరితోఁ బ్రసంగించుచుందును. తారాసందీపితా కాశవితానముక్రింద నిలయను తల్లియొడిలోఁ బవళించి నాఁటి

రేయి మే మందఱము దివ్యానందము నొందితిమి. నాఁటిరాత్రి వైభవమును వర్ణింపఁ జాలము. సంవత్సర పర్యంతము మూర్ఖ జీవనము గడపినపిమ్మట కాననమునఁ దరుచ్ఛాయలందు ధ్యాన మొనరించుట, అహా! ఎంత బ్రహ్మానంద దాయకము! వసతిగృహమున నున్న వారందఱును నింపుమించుగా శ్రీమంతులు; శిబిరమునందలి స్త్రీలును బురుషులు నంద ఱును దృఢగాత్రులు, యువకులు, నిష్కపటులు. ''శివోఽహం, శివోఽహం'' అను శంకరాచార్య విరచిత గేయమును నేను బోధింప, నమాయకులు, నభిజాతధీరులు నగు వీరంద ఱును ''శివోఽహం, శివోఽహం'' అని నాతోఁగూడఁ బురశ్చరణ మొనరింతురు. ధన్యోఽస్మి! ధన్యోఽస్మి! నన్ను నిర్ధనుని జేసిన యాభగవానునకుఁ గోటి నమస్కారములు, — శిబిరమునందలి యీ సౌమ్యులను నిర్ధనుల నొనర్చిన యా భగవానునకు శతకోటి నమస్కారములు!... నన్నుగూర్చి లేశమును మీరఁ బాపత్రయపడ నక్కఱలేదు, పరమేశ్వ రుఁడే నాకు సమస్త సదుపాయముల నొనఁగూర్చును, ఒనఁ గూర్పఁడా, నా సమయము వచ్చునని గ్రహించి నిర్లిప్తుఁడనై గతింతును.

''మధురస్వరూపా! మనోమోహనా! అనేకులు నీ కనేకము సమర్పింతురు. నేను నిరుపేదను— కాని నాకు శరీరము గలదు, అంతరంగము గలదు, ఆత్మ గలదు—వీనిని నీ కర్పింతును, స్వీకరింపుము, ప్రభూ! నిరాకరింపకుము.'' నా మనఃప్రాణములు 'వానికి' సమర్పితమైనవి. ఒకమాట— ఇచట వీరు రసజ్ఞులుకారు—రసజ్ఞులు నిజముగా లోకమున

నందఱున్నారు? మధురమూర్తియగు మాధవునిత్వము వీరవగాహన చేసికొనఁజాలరు. శుష్కజ్ఞానమార్గము నవలంబింపఁ జూతురు, లేదా, ఏ విశ్వాసచికిత్స (Faith cure) నో, ఏమంత్రవిద్యనో, ఏ ప్రేతవాదమునో, భూతవాదమునో పట్టుకొని ప్రాఁకులాడుచుందురు. ప్రేమ, స్వాతంత్ర్యము, జీవనము ననువానినిగూర్చి యీ దేశస్థులుచేయునంతటి యూహ్యభంగము మఱొచ్చటను వినఁబడలేదు, ఇఁక వీనినిగూర్చి యిట్టి దేశస్థుల కున్నంతటి దురభిప్రాయమును మఱొచ్చటను గనఁబోము, ఇఁక వీరికి భగవంతుఁడనగానఁ బెద్ద "యముఁడు" లేదా, "రోగనివారణశక్తి", లేదా, "స్పందనము". మఱి యేమేమో! సెలవు!! ఇఁక నీ "రామచిలుకలు" ఎంతసేపు "ప్రేమ", "ప్రేమ", "ప్రేమ" యని ప్రలాపించుచుందురు!

* మీ మనోరథములు యోగ్యమై వెలయుఁగాక! మీ భావములు మనోనీయమై నటిలుఁగాక! మీ రందఱును యోగ్యులు, ఉదారులు. చైతన్యమును జడస్థితికిఁదెచ్చుటకు బదులు—ఈ లౌకికులు చేయునట్లు ఆత్మ నైహికస్థితికి దింపుటకు బదులు—ఐహికవిషయముల నాధ్యాత్మికముగా మార్చివేయుఁడు, నిర్మలశాంతి సాగరమగు సచ్చిదానంద పరబ్రహ్మమును ననుదినము నణుమాత్రమైన ననుభూతమొనరించుకొనుఁడు. అహర్నిశము బ్రహ్మభావమున మనఁబ్రయత్నింపుఁడు....

సదా పరమేశ్వరాయత్తచిత్తులై యుండుఁడు! శరీరాదులకేమి సంభవించిననేమి? ఘోరాపదలను మరణ

యాతన ననుభవించునపుడు, "పరమేశ్వరా! నీవే నా ప్రేమ జ్యోతివి" అనుఁడు. ఏ పరితాపము సంభవించినను, "పరమేశ్వరా! నీవే నా ప్రేమజ్యోతివి" అనుఁడు. "నీవు నాకుఁ బ్రత్యక్షమూర్తివి, నీవు నాదండనున్నావు, ఇది నాయనుభవము; నేను నీవాఁడనే కదా, నన్నేలుకొనుము. నేను లౌకికుఁడనుగాను, నీబిడ్డను, నన్ను గైకొనుము"—మీ మనోభావము లిటు లుండవలయును. రత్నరాసులను వీడి గులకరాళ్లకై పరుగులిడఁబోకుఁడు! ఈ జన్మము మహా దుర్లభము. అట్టిచోఁ దుచ్ఛవిషయ సుఖములకై ప్రాఁకులాడ దరా?—పరమేశ్వరుఁడు సచ్చిదానందమూర్తి. పరమార్థము నన్వేషింపుఁడు, తప్పక లభించును. ఆశీర్వచనములు.

—మీ నిజేకానందుఁడు.

(48)

అమెరికా సంయుక్తరాష్ట్రములు, 31-8-1894.

నేనొహాస్పద—,...."పిల్లి" వద్దనుండి లేఖ వచ్చినది. అతని ప్రశ్నలన్నిటికిని సమాధానించిన, నొక గ్రంథ మగును....

...ఇపుడొక చిన్నసంఘము నేర్పాటుచేయుము.... ఉద్యమమునంతను—నాయకుఁడవుగాఁ గాదుసుమీ, సేవకుఁడవుగా—నీవే నిర్వహింపవలసియున్నది. పెత్తనము వహించున ట్లేమాత్రము కాన్పించినను సర్వము ధ్వంసమగును, పెత్తన మిర్వ్యను బుడికొల్పును!...ఉత్తమాశయములను

వ్యాప్తిచేయుచు మెల్లగా బనిచేయుము. . .మైసూరు కాలక్రమమున మన సేవాసంఘము (Mission) న కొక 'కోట' యగును. . . .మైసూరునుండియు నితర స్థలముల నుండియు ధనము ప్రోగుచేసి మద్రాసుకో నొక యాలయము నిర్మింపఁ బ్రయత్నింపుఁడు. అందొక పుస్తకభాండాగారము ఉండవలయును, కార్యాలయమునకుఁ గొన్ని గదులుండవల యును, ప్రచారకులగు సన్న్యాసులయొక్కయు నాగంతు కులగు బైరాగులయొక్కయు నివాసమునకుఁగాను మఱికొన్ని గదులుండవలయును. ఈ విధమున మెల్లమెల్లఁగా మన మభి వృద్ధి పొందనలయును. . .నట్కా! ధీరాత్ముఁడా! నీ వింత వఱకుఁ జేసినపని చాల భాగుగా నున్నది. సమస్తశుభములును నీకుఁ జేకూరుఁగాక!. . .

. . .ధనము నా వద్ది నుంచుకొనుట—తుదకు దానిని ముట్టుటకూడ—నాకు మహాకష్టమను సంగతి నీకుఁ దెలిసి నదే కదా. నా కిది చెడ్డరోఁత, పాతిత్యము, కావున ధన వ్యవహార విషయములను జూచుకొనుటకుఁగాను నీవు ప్రత్యేక మొక సంఘము నేర్పాటుచేయవలసియున్నది. ధనసంబంధ మైన నా వ్యవహారములనన్నిటిని జక్కఁబెట్టుటకు నాకిచట మిత్రులున్నారు. దారుణమైన యీ గొడవనుండి విము క్తుఁడనైతినా, నాకు శాంతియు విశ్రాంతియు లభించును—బోధపడినదా? కావున మీ రింత శీఘ్రముగా నొక సంఘ ముగా నేర్పడి, యిచటి నా మిత్రులతోడను సహకారుల తోడను నీవు కార్యదర్శిగను కోశాధిపతిగను నుత్తర ప్రత్యు త్తరములను జరుప సంసిద్ధుఁడవైన మీకును నాకును గూడ

నంత మంచిది. వెంటనే యీ కార్యమును జరిపి నాకు వ్రాయుము. సంఘమున కే ప్రత్యేక సంప్రదాయమున కను జెందనిపేరు పెట్టుడు.

...ఊరును బేరును లేని స్థితినుండి దీ స్థిభివృద్ధి పొంది ప్రపంచదృష్టి నరికట్టినితిమో చూడుడు! భారత దేశమే కాక బాహ్యలోకమంతయు మన మూలమున మహాకార్యములు నాశించుచున్నది.

...సత్యమును ప్రేమను ధర్మదీక్షను నడ్డగొనిన దేదియులేదు. మీరు నిష్కపటులేనా? ప్రాణత్యాగమున కైనను సిద్ధపడు స్వార్థరహితులేనా? ప్రేమమయులేనా? అగుచో మీకు భయములేదు. మృత్యువులన కైనను భయములేదు. వత్సలారా! ముందంజ వేయుడు! లోకమున కంతకును వికాసము అత్యావశ్యకమైయున్నది. దానికై లోకము వేచియున్నది! భారత దేశమున నీ యీ వికాసము—జ్ఞానతేజము—కలదు; ఇంద్రజాలమునను, కాదు; మంత్ర తంత్రములందా, కాదు; పరమార్థ సైభవ బోధనమున—మహోన్నతాధ్యాత్మిక తత్త్వబోధనమున—నయ్యది పెల్లుగొందు చున్నది. ఇందువలననే సమస్త విభూతములనుండియు భారత జాతిని విధాత కాపాడి, నేటివఱకును నిలిపియున్నాడు. ఇపుడు సమయము వచ్చినది. వత్సలారా! ధీరులారా! మీ రందఱును ఘనకార్యముల నొనర్చుటకు జన్మించితిమని నమ్ముడు! శ్వానగర్జనములకు—మూర్ఖ ప్రతిఘటన ములకు — జడియకుడు, వజ్రాయుధఘాతమునకైనను

వెలువకుఁడు, నుస్థిరులై, కృషి సాగింపుఁడు!—చిరస్నేహా
స్పదుఁడు, —వివేకానందుఁడు.

(49)

అమెరికాదేశీయ శిష్యుఁడగు నొకసన్న్యాసికి

బొంబాసి, 13-9-1894.

...నీవు నాకుఁ గృతజ్ఞతాభివందనము లర్పింపనక్కఱ లేదు. ఏలన నిది కేవలము నాకర్తవ్యము. గురువు గతించుచో శిష్యుఁడే యాతనికి వారసుఁడగుననియు సన్న్యసింపకమును పూర్వమునకుఁ గురుపూజఁజేయుచున్నను నాతఁడు వారసుఁడు కాఁడనియు హిందూధర్మశాస్త్రము. ఇది నిజమైన పారమార్థిక బాంధవ్యముకాని మీ దేశీయుల ''ట్రస్టీటరు' * వ్యాపారము'' గాదు సుమీ!

నీ కభ్యుదయము గలుఁగుఁగాక!... మీ
—నివేకానందుఁడు.

(50)

బొంబాసి, 21-9-1894.

స్నేహాస్పద—...వెంటనే భారతదేశమునకు రావలయునని నా యభిప్రాయము. ఈ దేశమున నునికి చాలు నని పించుచున్నది—ముఖ్యముగా మితిమీఱిన పని నాకు నాడీకంపము గలిగించుచున్నది. లెక్కకు మించిన బహిరంగో

* అనఁగా డబ్బుపుచ్చుకొని చదువులు చెప్పువాఁడు.

పన్యాసము లేమి, అనవరతమైన 'అడ్డావుడి' యేమి, నాకీ కంపమును గలిగించుచున్నది...కావున వెంటనే మఱలుదును—ఏమందువు? కాని నాయందు విశేషప్రీతిఁ జూపువారిసంఖ్య, సదా నేనిచటనే యుండవలయునను వారిసంఖ్య, దినదినాభివృద్ధి జెందుచున్నది. ఈ వార్తాపత్రికా సంరంభము, ఈ లౌకికజీవనదంభము, ఇఁక బాలును.

...పెదవులు చప్పరించుచు సానుభూతి ప్రకటించినంతమాత్రమున నెవరివలనను నీదేశమునను మేలు చేకూరనేరదు. క్రైస్తవదేశములలోఁ గొందఱు ధనకొసఁగకపోఱ—కాని యది యేయుద్దేశమో, ఏ నరకభయమునకో కావున నది "కాకులను గొట్టి గద్దలకుఁ బెట్టి" ననునట్లు తోఁచును. (లేదా, వంగదేశీయ సామ్యమునలె) "గోవును జంపి, చర్మముతోఁ జెప్పులుకుట్టించి బాపనయ్యకు దానము చేయుము" అనునట్లుండును. ఇక్కడను నంతే, లోకమున మఱొక్కడనునంతే. ఏమైనను మన ప్రాచ్యదేశీయులతోఁ బోల్చిచూచినచోఁ, పాశ్చాత్యులు లోభు లనిపించును. ఆసియాఖండవాసులు లోకులందఱియందును మహోదారు లని నానమ్మకము, కాని వారు పేదలు.

...ఈ యుపన్యాసవ్యాపారమనిన నాకు విసుగు పుట్టుచున్నది. ఆత్మవిద్యను—పరమార్థమును—గ్రహించుటకుఁ బాశ్చాత్యుల కింకను బాలకాలము పట్టును. సర్వము వారికి రూపాయలు, అణాలు, పైసలు. ఏమతమైనను సరియే, ఏధర్మమైనను సరియే, ఆయురారోగ్యములను సిరి

సంపదలను సౌందర్యమును నొడిలో వేయునా, తేనెటీగల వలె వారు దానిచుట్టును మూగుదురు, లేనిచో దాని మూతి చూడరు...శాశ్వతప్రేమబద్ధుడు,

—వివేకానందుడు.

(51)

లండను కొరకు సంయుక్తకార్యదర్శులు, 21-9-1894.

ప్రియుష్మంతుడగు—, ఇంతలో సంసారత్యాగముచేయ నిశ్చయించుకొంటివని వినుట నా కతి విచారకరము. పక్వమైనపండు చెట్టునుండి రాలును కావున యుక్త సమయమునకుగాను వేచియుండుము. తొందరపడకు. అది గాక తన యవివేక కృత్యములచే నితరులను దుఃఖితులఁ జేయుట కెవ్వరికి నధికారములేదు. నిదానింపుము, తొందర పడకు, సకాలమున నంతయుఁ జక్కఁబడును.—ఆశీర్వాద కుఁడు,

—వివేకానందుఁడు.

(52)

న్యూయార్క్, 25-9-1894.

ప్రియుష్మంతుఁడగు—, నీవద్దనుండి కొన్ని లేఖ లందినందు లకుఁ జాలసంతోషము...ఇతరులును గొంత సంచల నము గలిగించుచున్నందులకు మఱియు సంతోషము. మనము సంచలనము, కాదు, విప్లవము కలిగింపవలయును. లేనిచో లాభములేదు. చూడుఁడు, ప్రపంచమును మీ రభ్యూత్థా నూఁగింపఁగలరు—జయగురుదేవ! "శ్రేయాంసి బహు

విఘ్నాని'' (శ్రేయస్కరకార్యములకు విఘ్నములు మెండు) అని మీకుఁ దెలియనుగదా. ఈ విఘ్నములే శీలమును నిర్మించును, జనులను మహనీయుల నొనర్చును... ఈ తాఁకుడు నెదిరించి నిలుచుట 'మిషనరీ'ల తరమా! వారి తాతలతరమా?...''మహాగజాః పలాయన్తే మశకానాంతు కాగతిఃఁ''—''మదపుటేనుఁగులు కొట్టుకొని పోవుచుండ దోమగతి మాటయేమి!'' నాయనా! ఆవిషయమ్మై నీవు బెంగపెట్టుకోక, మనస్సు నుదుటఁబఱచుకొనుము. ప్రత్యూషమునను గుణగ్రహణపారీణులు కొందఱు, రంధ్రాన్వేషకులు మఱికొందఱు. మీ పనిని మీరు సాగింపుఁడు, ఏపత్తు మునకుఁగాని మీరు సమాధానింపనేల? ''సత్యమేవ జయతే నానృతం, సత్యేనైవ పన్థావితతో దేవయానఃఁ'' (ఎన్నఁటికైనను సత్యమే జయించునది, అన్యతముకాదు: సత్యము ననే దేవయాన మార్గము వెలయుచున్నది.)...క్రమముగా సర్వము సిద్ధించును.

...ఈ దేశమున బాలికలమూలమునసే భాంధవ్యము. కుమారుఁడు పెండ్లియాడినంతనే యిఁక గుటుంబమునకుఁ జెందఁడు, కాని యల్లుఁడు మామగారియింటిని దఱచు సందర్శించుచుండును. ''పెండ్లాము దొరకువఱకే కొడుకు కొడుకుగాని కూతురు యూవజ్జీవము కూతురే'' యని వారి సామెత.

...చిన్నెతనమునసే యిచట బాలుఁడు జీవనోపాధి నార్జింపఁబోవుదురు; బాలికల్లో, విశ్వవిద్యాలయములలో

విద్యనభ్యసించుచుండుము. కావునకే సభలలో నూటికిఁ దొంబదితొమ్మండ్రు భాలికలే కనిపించుచుండుదురు. వారితోఁ బోల్చిచూచినచో, భాలుర కిచటను నాస్పదమే లేనట్లు తోఁచును.

ఈదేశమున భూతవాదులును ప్రేతవాదులును (Spiritualists) కావలసినంతమంది కలరు. భూతమును లేదా, విగతజీవుని వెలువఱుపు వ్యక్తియే Medium (మధ్యస్థుఁడు). ఈ వ్యక్తి యొక పెరచాటునకు వెడలును, అందుండి నానావర్ణములతో, ఆకృతులతో, భూతములు వెలువడును. ఈ సంఘటనములను నేను గొన్నిటిని జూచినాను, కాని యిదియంతయు నాకు 'తమాషా'గాఁ దోఁచినది. దీనినిగూర్చి యిదమిత్థమని నిర్ణయించుటకుముందు మఱి కొన్నిటిని బరిశీలింపవలసియున్నది. ఈ భూతవాదులనేకులు నన్ను గౌరవింతురు.

తరువాత గమనింపఁదగినది "Christian Science" (క్రైస్తవవిజ్ఞానము). ఈ రోజులలో నెక్కడఁజూచినను నీ క్రైస్తవవిజ్ఞానవాదులప్రభావమే నెలుఁగుచున్నది—ఎక్కడఁ జూచినను వీరే. వీరనినను, వీరిసిద్ధాంతియనినను (క్రైస్తవులలో) సనాతనులకుఁ గడుపుమంట. ఈ క్రైస్తవ విజ్ఞాన వాదులు వేదాంతులు—అనఁగా అద్వైతదర్శనమునందలి కొన్ని సిద్ధాంతములను బట్టుకొని బైబిలునకు ముడివెట్టుచున్నారని నాయభిప్రాయము. "సోఽహం, సోఽహమ్" అనుచు మనశ్శ్వాసమూలమున పీరు దొరగనివారణ చేయు

చుందురు. వీరందఱును నన్ను విశేషముగాఁ గొని యాడుదురు.

ఈ దేశములోని 'సనాతనులు' ఇపుడు నిస్సహాయులై గోలచేయుచున్నారు. ''పిశాచారాధకులను''* దూషించుదిన ములు వెనుకఁబడినవి. నేనని న వారికి సింహావ్యాప్తము, నన్ను గూర్చి వారు, ''ఏమి శనిగ్రహము మనకు దాపరించినది! వేలఁకోలది జనులు మీసి వెంటఁబడుచున్నారు! సనాతన క్రైస్తవమతమును మీఁదు రూపుమాపునాయేమి?'' అని మొత్తుకొనుచుందురు. కానిండు, అగ్నిముట్టించినాము, గుర్వాను గ్రహమున నీ జ్వాల యిఁక నాఱిపోవునదికాదు. ఈ స్వామిత దురభిమానులు ఉక్కిరిబిక్కిరియగు దినములు వచ్చి తీరును....

ఇచటి దివ్యజ్ఞానసామాజికు లంతఁగా శక్తిమంతులు కారు. ఐనను మీరికిని క్రైస్తవ సనాతనులలనిన బరమా సహ్యము.

ఈ క్రైస్తవవిజ్ఞానము సరిగా మన కార్తభాజ సాంప్రదాయము† వంటిది; ''నా కేవ్యాధియు లేదు''

---

* క్రైస్తవులలోఁ బూర్వాచారపరాయణులు హిందువులను నితర మతస్థులను ''పిశాచారాధకులు'' (Devil worshippers) అని నిరసించు చుందురు.

†వంగీయ వైష్ణవమతము త్రీణదశ నొందినపు డందుండి వెలువడిన యొకశాఖ. కార్తభాజులు భగవంతుని 'కర్త' యందురు. విశ్వాసమును బురికొల్పి రోగికిఁ జికిత్స చేయుటలో వీరు కొంతవఱకుఁ బ్రసిద్ధులు.

అనుఁడు—మీరు ఆరోగ్యవంతులగుదురు; "సోఽహమ్" అనుఁడు,—విముక్తులగుదురు. ఇది శుద్ధలౌకిక చింతాపరాయణమైన దేశము. రోగములను నివారింపఁ గలిగితివేని, యమానుషక్రియలనుఁ జూపఁగలిగితివేని, ధనసంపాదనకు నూతన మార్గములను దెలుపఁగలిగితివేని, ధార్మికవిషయమునఁ బరమమార్గదుఁడవైయుందువుగాక! వీరు నీమతమును దలఁదాల్చరు. కాని యిందులకు భిన్నసంఘటనములును లేకపోలేదు.

ఇచటి జనులకు నేను గేవల మపూర్వవ్యక్తిని. వీరికి నాతత్త్వమేమియు బోధపడుటలేదు. పాపము, సనాతనులకుఁగూడ నేమిచేయుటకును బాలుపోకున్నది. జనులిపుడు నేనని భయభక్తులు కనఁబఱచుచున్నారు. నాయ్మనా! బ్రహ్మచర్యమును మించిన బలమున్నదా?

చిన్నపురిపౌరులు పంపిన వినతిపత్రము నిచటిజనులతి కుతూహలముతోడను నాత్రముతోడను గమనించుచున్నారు. పత్రికలన్నియు దానిని బ్రకటించినవి. దానికిపుడు సమాధానము వ్రాయుచున్నాను.

...ఇచటి కన్యలు డెూగ్యురాంధ్రు, ఆత్మగౌరవము కలవారు.... మొత్తముమీఁద నిచటిజనులు విరోచనసంతతివారు. * శరీరపోషణమే వీరిపరమార్థము: సింగాడించు

---

* విరోచనుఁడు బ్రహ్మానుని పుత్రుఁడు, దానవప్రభువు. ఈతఁడు ఆత్మవిద్యాసారమును బ్రహ్మవద్దకు వెళ్లెను. కాని యీతని బోధనలను నపార్థము చేసికొని తుదకు విషయలోలుఁడయ్యెను. (చూ. ఛాందోగ్యోపనిషత్తు, అష్టమాధ్యాయము.)

కొనుట, దిద్దుకొనుట—నీనియందే నీరిక్షేత్రాభక్తులు; గోళ్ళు తీసికొనుటకు వేయిసాధనములు, కేశఖండనమునకుఁ బది వేలసాధనములు—ఖడ్గదుస్తులు, ముస్తాబులు, పరిమళద్రవ్యములు, నెన్నిరెన్నిరకములుగా నలంకరించుట కాదిశేషుఁడు రావలయును.

...నీరు మంచివారు, దయగలవారు, ఆడినమాట తప్పరు; అంతయు భాగుగనేయున్నదికాని భోగమే నీరి భగవంతుఁడు. సౌందర్యమును నీచికలతో, విద్యయును నలలతో, భోగాంగణమున సిరిసంపద లేటులై పాఱు దేశమిది.

కాంక్షన్త కర్మణాం సిద్ధిం యజన్త ఇహ దేవతాః,
క్షిప్రం హి మానుషే లోకే సిద్ధిర్భవతి కర్మజా.

—గీ, అ-12.

ఈ లోకమునఁ గర్మఫలములను గాంక్షించుచు జనులు దేవతల నారాధింతురు. ఈ మనుష్యలోకమున శీఘ్రముగాఁ గర్మములు ఫలించునుగదా.

ఈ దేశమున శక్తిసామర్థ్యములును గార్యకీర్తియు నత్యద్భుతముగా వ్యక్తమగుచుండును.—ఏమి యఖండ బలము! ఏమి కార్యాచరణము! ఏమి పౌరుషము! బ్రహ్మాండమైన యేనుఁగులవంటి గుఱ్ఱములు భవనములవంటి పెద్దపెద్ద బండ్లను లాగికొని పోవుచుండును. ఇతరవిషయములు నిట్టివేయని మీరు గ్రహింపవచ్చును...స్త్రీలను వీరు గౌరవ భావముతోఁ జూతురు. సభ్యవిషయములందును స్త్రీలు

ముందంజ వేయుచున్నారు. స్త్రీలయెడ గౌరవభావ మిచట పరిపూర్ణత వహించినదని నాయభిప్రాయము. పరికింపుడు, —ఈ దేశస్త్రీలను జూచి నిజముగా నేను నిశ్చేష్టుండనైతిని! ఏమిచాకచక్యము! ఏమి శక్తిసామర్థ్యములు! నేను గేవలము పసిపిల్లవాడనో యనునట్లు నన్ను వా రంగములకును సర్వ ప్రదేశములకును దీసికొనిపోవుదురు. సర్వవిధమైన పనులను వారు చక్కఁబెట్టుదురు—వారు చేయు పనులలోఁ బదునాఱవంతుగూడ నేను జేయఁజాలను. సౌందర్యమున శ్రీ మహాలక్ష్మికిని విద్యలలో సరస్వతీదేవికిని సమయగు వారు సాక్షాత్ పరమేశ్వరి యపరావతారములు. వారిని బూజించుచోఁ, బరిపూర్ణతనందు టబ్బురము కాదేరదు. రామ! రామ! మనము మనుష్యుల మనిపించుకొనఁదగుదుమా? అట్టి జగన్మాత్రృమూర్తులను జేయుమంటిని—నేను గతించుటకు ముందు—మన దేశమున వెలువడఁజేయఁగలిగినచో, మనశ్శాంతితో మరణింతును. అట్టివారు వెలువడినపుడే మీ దేశీయులు భారతీయు లనిపించుకొనఁగలుగుదురు...

ఈచటి స్త్రీలను జూచి నిజముగా నేను దిగ్భ్రాంతుఁడనైతిని. జగజ్జననికి వారిపై నెంత యనుగ్రహము! నిజముగా మానత్యాద్భుతనైపుణ్యశక్తులు! సర్వవిషయములందును స్త్రీలతోఁ బోటిలోఁ బురుషులు నిలువలేకున్నారు. తల్లీ! లోకేశ్వరీ!...ఈ స్త్రీ పురుష భేదమును రూపుమాపనిదే నేను నిద్రపోరాదు, ఆత్మయందేమైన లింగభేదము కలదా? ఈ స్త్రీ పురుష భేదమును నిర్మూలింపుఁడు—సర్వమునాత్మయే! శరీరాభిమానమును దుష్టనియలు చేయుఁడు,

లెండు! "అస్తి! అస్తి!" యను సద్భావమును బ్రకటింపుడు—సమన్వయభావములను జేపట్టుడు. "నాస్తి, నాస్తి" యను వ్యతిరేకభావములను బట్టుకొని యూఁగులాడుచుండుటచేతనే దేశ మధోగతిపాలగుచున్నది! "సోఽహం, సోఽహం, శివోఽహమ్!" ప్రతిజీవియందును సఖండనాస్తిక్యలదు; "నే నల్పుఁడను, తుచ్ఛుఁడను" అను వ్యతిరేకభావముల నాశ్రయించి పందులును బిల్లులును నగుటయా మీరు? ఏమి ఘోరకలి! నాస్తికతను నిరసనమును బోధింప సాహసించువా రెవ్వరు? 'అబల' లనియు 'భీరువు' లనియు నెవరిని మీరు నిరసించుచుండుట? "శివోఽహం, శివోఽహమ్." నాస్తిక భావములను నిరసనభావములను జనులు నోక్కి నక్కాణించుట వినిన నాకుఁ దలపైఁ బిడుగు పడినట్లు తోఁచును. ఈ విధమైన యాత్మనిరసనము వ్యాధికి మూఁడుపేరు కొడదా? ఆత్మనిరసనమును వినయమననచ్చునా? అది దొంగవేషమునన్న దంభము—అహంభావము. "నల్బిం ధర్మకారణం, సమతా సర్వభూతేషు ఏతన్ముక్తస్య లక్షణమ్"—బాహ్యచిహ్నములును వేషములును బరమార్థము నొసఁగజాలవు; సర్వభూతములందును సమతయే ముక్తలక్షణము. "అస్తి, అస్తి; సోఽహం, సోఽహం; చిదానన్దరూపఃశివోఽహం, శివోఽహమ్"—నేను చిదానందమూర్తిని, శివుఁడను, శివుఁడను! "నిర్గచ్ఛతి జగజ్జాలాత్ పఞ్జరాదివ కేసరీ"—పంజరమునుండి కేసరివోలె జగజ్జాలమునుండి యాతఁడు (ముక్తుఁడు) వెలువడునుగా! "నాయమాత్మా బలహీనేన లభ్యః"—ఈ యాత్మ బలహీనులకు లభ్యము

కానేరదు...హిమసంఘాతమువలెఁ బ్రపంచముపైఁబడుఁదు —తదాభరమునఁ బ్రపంచము గుభిల్లుమని పగిలిపోఁగాక! హర! హర! మహాదేవ! "ఉద్ధరేదాత్మనాత్మానమ్" — తనవలననే, పురుషప్రయత్నమునఁనే — తన్నుద్ధరించుకోవలయును.

పరహితార్థము ఈ జీవిత మూహింపతియగు దిన మొన్నఁడు ప్రాప్తించునో కదా! జీవయాత్ర యునఁగా నిదియేమి యెకసక్కెమా? గుండెనెత్తురు ధారపోసి రాజమార్గమును నిర్మించువారే మహాత్ములు. అనాదిగా జరుగుచున్నదిదియే. మనశ్శరీరములను సమగ్రించి యొకఁడు సేతువును నిర్మింప, వేలకొలఁదిజను లితరులు తన్మూలమునఁ బ్రవాహమునుదాఁటుచుందురు. "ఏవమస్తు! ఏవమస్తు! శివోఽహం, శివోఽహమ్!"...

చెన్నపురిలో సంచలనము గలిగినదనుట శుభ వర్తమానము.

మీ కేమైనను బత్రికను ప్రారంభింపరా? దాని మాట యేమైనది? మన మందఱితోడను గలసి మెలసి వర్తింపవలయును, ఎవ్వరిని నన్యులుగా భావింపరాదు. దార్ఢ్యమును బ్రతిఘటించు సౌజన్యము — సమస్త దోషముల నెదిర్చి నిల్చు శ్రేయశ్శక్తి — ఇదియే మనకు వలయునది. ప్రతివ్యక్తియు మన గురుదేవునియందు విశ్వాసము గలిగియుండవలయునని పట్టుపట్టకుఁడు...సగము వంగభాషతోడను సగము హిందీతోడను గూడియుండు నొక పత్రిక

కును—, వీలగు-చో మఱియొక యాంగ్లపత్రికకును నీవు సంపాదకుఁడవు గావలసియున్నది—వీనిని నీవు నిర్వహించి తీరవలయును. ఊరక పరిభ్రమించుటవలనఁ బ్రయోజనము లేదు. నీ వెచటికి వెళ్లిన నచట నొక స్థిరమైన ప్రచారక కేంద్రమును నెలకొల్పవలయును. అప్పుడో జనులలో మార్పు కలుగసాగును. నేనొక పుస్తకము వ్రాయుచున్నాను. అది ముగిసి నంతనే మాతృదేశమునకుఁ బరుగున వచ్చెదను!

...పేరు ప్రతిష్ఠలకొఱకుగాక, లోకకల్యాణమునకై శ్రీరామకృష్ణుఁ డవిర్భవించెనని సదా దృష్టిలో నుంచు కొనుఁడు, ఆతఁడు దేనిని బోధించ నవతరించినాఁడో దానినే వ్యాప్తి చేయుఁడు. అదని నీడనుగూర్చి నిను ఆశ్రయించక నక్కఱలేదు—దానినాశ్రయించియే వ్యాపింపుము. మీ గురువును ప్రతివ్యక్తియు (అవతారమూర్తిగా) నంగీకరింపవలయునని లేనిపోని పట్టుదల చూపనారంభించినంతనే యొక శాఖను సృష్టించిన వాఁడగుదువు—కావున జాగ్రత! అందఱినీ యెడలను సద్భావమునే ప్రకటింపుఁడు—మంచిమాటలనే యాడుఁడు—క్రోధమును ద్వేషమును జూపిన-చో సర్వము ధ్వంస మగును. ఇచ్చనచ్చిన రీతిని లోకులేమైన నందమదగాక, మీ నిశ్చితాభిప్రాయములను విడువకుఁడు, లోకము తుదకు మీకుఁ బాదాక్రాంతమగునని—ఐతీరునని—నమ్ముఁడు. "వీరియందో, వారియందో శ్రద్ధాభక్తులు కలిగియుండ వలయును" అని వాఁరందురు, కాని "మొట్టమొదట ఆత్మ విశ్వాసము గలిగియుండుఁడు" అని నేను జెప్పెదను—ఇదియే తరణోపాయము. ఆత్మవిశ్వాసమును బూనుఁడు—సమస్త

శక్తియు మీాయం దేకలదు—దానిని వెలువడఁజేయుఁడు. ''సమస్తము సాధ్యము'' అని ప్రకటింపుఁడు. ''గట్టిగా నిరా కరింపఁగలిగితివా, విషముగుడ నిన్నేమియుఁ జేయఁజాలదు,'' *''లేదు'' అనకుఁడు, ''కాదు'' అనకుఁడు, వెలుఁకువ గలిగి వర్తింపుఁడు! నాస్తిక భావములను, నిరసన భావములను నిరాకరింపుఁడు, నిరసింపుఁడు! ''సోఽహం, సోఽహమ్'' అని చాటుఁడు!

[illegible]

—''సఖుఁడా! నీ వెందులకు విచారించెదవు? సమస్తశక్తియు నీయందే కలదు. ఓ భగవానుఁడా! నీ భగవత్స్వభావము నామతింపుము. ఈ ముల్లోకములును నీకుఁ బాదాక్రాంతమగును. ప్రభావోపేతమై వెలయున దాత్మయే, జడప్రకృతి యెన్నఁటికిని గాదు.

అప్రతిహతశక్తితోఁ బనిచేయుఁడు! భయ మేమి? మిమ్ములనెదిర్చి నిలువఁగలుగు వారెవ్వరు? ''కుర్మస్తారక చర్వణం త్రిభువనముత్పాటయామః బలాత్ కిం భోన విజానన్యస్మాన్, రామకృష్ణదాసావయమ్''—తారకలను బిండి చేసి వేయుదము, ముజ్జగములను వెల్లగించి వేయుదము, మన

* శ్రీరామకృష్ణ పరమహంస సూక్తి

మెవరమో మీకుఁ దెలియదా? (శ్రీరామకృష్ణదాసులము.
భయపడుటయా? ఎవరికి? సరి, సరి!

[illegible]

—"తమదేహములతోఁ దాదాత్మ్యము నొంది, 'మేము దుర్బలులము, అల్పులము' అని దీనముగా విలపించు వారు మూఢులు. ఇదంతయు నాస్తికత్వము. భయమును వీడిన మన మభయప్రతిష్ఠులమై, వీరులమై వర్తింతుము. రామకృష్ణదాసులమగు మన కవలంబనీయమగున దిట్టి యాస్తికతయే.

"సంసారరాగమును బరిత్యజించి. సదా పరమామృతపాన మొనర్చుచు, సకల కలహములకును మూలమగు స్వార్థపరతను సమూలముగా విడనాడి, మన గురుదేవుని

సర్వకల్యాణరూప పాదారవిందముల ననవరతము ధ్యానిం చుచు, సకల జనుల నీ యమృతపానమునఁ బాల్గొనుఁడని , వందన సహస్రపూర్వకముగా నాహ్వానింతుము.

"ఎయ్యది యనంత వేదోదధిని మథించుటచే లభిం చెనో, నూరివార బ్రహ్మాదిదేవత లెందు తమబలమును గ్రున్ని రించియుండిరో, అనతాగమస్తుల ప్రాణసారము చే నెయ్యది పూరింపఁ బడియెనో—అట్టి పరమామృతము శ్రీరామకృష్ణుని వ్యక్తిత్వమునఁ బరిపూర్ణమై యొప్పారు చున్నది!"

ఆంగ్లవిద్యావంతులగు యువకులనడుమ మనము కృషిచేయవలయును. "త్యాగేనైకే అమృతత్వ మానశుః —త్యాగమువలన నే జను లమృతత్వము నొందిరి." త్యాగము!— త్యాగము!— అన్నిటికంటెను త్యాగమునే విశేషముగా మీరు బోధింపవలయును. సంసారత్యాగము చేయనిదే యాధ్యాత్మికశక్తి యలవడదు...

...అంతగా బాధపడుచుండుటకు హేతువేమి? నాస్తి కత, ఆత్మనిరసనము. మనోబలముచే వ్యాధిని నిరాకరింప వలయునని తెల్పుము—గంటలో వ్యాధి నిర్మూలమగును! ఆత్మనగు నేను వ్యాధిపీడితుఁడనగుటయా? వ్యాధియును లేదు, గీధియునులేదు! "నే నాత్మను: వ్యాధిపీడితుఁడ నగు దునట్లు?" అని యొకగంటసే పేకాగ్రముగా ధ్యానింపుఁడని వారికిఁ జెప్పుము!—సమస్తము నదృశ్యమైపోవును. అఖండ శక్తిమంతమగు నాత్మను నేను" అని మీరందఱును భావిం

పుఁడు—ఎట్టిశక్తి సామర్థ్యము లలవడునో చనూడుఁడు!... ఆత్మనిరసనమా! ఏల? నేను సర్వశక్తి స్వరూపిణియగు జగజ్జనని సుతుఁడనుగానా? వ్యాధిగాని, భయముగాని, మోహముగాని నన్నేమి చేయఁగలదు? "నేను దుర్బలుఁడను" అను నాస్తిక భావమును విషమువలెఁ బరిత్యజింపుఁడు—తన్మూలమున సమస్త శుభములును మీకుఁ జేకూరును. నాస్తిక భావములను గలనైనను దలఁపక, సదా సమన్వయ భావములను, ఆస్తిక భావముల ననలంబింపుఁడు. నేనున్నాను, భగవంతుఁడున్నాఁడు, సకలము నాలోనున్నది, ఆరోగ్యమును—నైర్మల్యమును—జ్ఞానమును—నాకేది వలయునో దానిని వ్యక్తముచేయఁగలను. చూడుఁడు, ఈ విదేశీయులు నా బోధనలను గ్రహింపఁగలుగుచున్నారు కాని మీరు నాస్తిక భావములచే రోగగ్రస్తులగుచున్నారు! మిమ్ము రోగు లనువారెవ్వరు?—రోగము మిమ్మేల నేమి చేయఁగలదు? రోగమును దృణీకరింపుఁడు!..."వీర్యమసి వీర్యం, బలమసి బలం, ఓజోఽసి ఓజో, సహోఽసి సహో మయి ధేహి"—"నీవే వీర్యము, నాకు వీర్యము నిమ్ము; నీవే బలము, నాకు బలము కలిగింపుము; నీవే సహనము, నాకు సహనము గలుగఁజేయుము!" మీరు పూజచేయునపుడాసన ప్రతిష్ఠ ("ఆత్మానమచ్ఛిద్రం భావయేత్"—తాను నిష్కృష్టుఁడనను సంకల్పముతోఁ గూడుకొనియుండు క్రియ) నాచరింతురుగదా—దాని యభిప్రాయమేమి? "సమస్తము నాలోనున్నది, ఇచ్ఛామాత్రమున దానిని వ్యక్తముచేయఁగలను" అని ప్రకటింపుఁడు. అఖండాత్మస్వరూపులగు (ఫలాని) వారు

రోగపీడితులగు టట్లు ?—అని మననము చేయుఁడు, క్రమము తప్పక కొన్నిదినములపాటు—— ప్రతిదినము రెండుగంటల చొప్పున—ఇట్లు మననముచేయుచు వచ్చినయెడల నే వ్యాధియైనను సరియే మటుమాయ మగును.

—సదా మీ వివేకానందుఁడు.

(53)

(ఆంగ్లమునుండి అనువదింపబడినది)

27-9-1894.

నేనీ యుపన్యాసములతోడను వచనములతోడను గలకత్తాలోఁ బ్రకటింపఁబడుచున్న పుస్తకములలో నాకొక సంగతి కనిపించుచున్నది, అందుఁ గొన్ని రాజకీయభావగర్భితములని తోఁచురీతిని ముద్రితమగుచున్నవి ; రాజ్యతంత్రముతోఁగాని, రాజకీయాందోళనముతోఁగాని నాకు లేశమును సంబంధములేదు. నేను లక్ష్మించునది పరమాగ్ధ మొక్కటియే—అది సరిగానున్నయెడల మిగిలిన వన్నియు స్వయముగనే చక్కఁబడును—నా వ్రాతలకుఁగాని, వచనములకుఁగాని రాజకీయాభిప్రాయములను ముడిపెట్టనలదని కలకత్తాజనులకు నీవు గట్టిగాఁ జెప్పవలసియున్నది. నేనొక రాజకీయ ప్రతినిధినని కై స్తవప్రచారకుల కుపన్యసించుచు, Reverend కాళీచరణ బెనర్జీ చెప్పెనని వింటిని. ఏమి యర్థరహిత ప్రలాపము!...ఆతఁడు బహిరంగముగా నట్లు చెప్పినయెడల నే నెట్లు రాజకీయ ప్రతినిధినో బహిరంగముగా నే కలకత్తా పత్రికకైనను వ్రాసియా భాబును బుజువు చేయుమనుము; లేనిచోఁదన మూర్ఖ

ప్రకటనము రద్దుచేసికొనుమని నామాటగాఁ జెప్పుము. ఇది వారి కుయుక్తి! సామాన్యముగాఁ క్రైస్తవప్రభుత్వము లన్నిటి యందును గాననగు లోపములను గూర్చి న్యాయదృష్టితోఁ గొన్ని ఖండనలను జేసి యున్నమాట నిజమే. అంతమాత్ర ముచే రాజకీయపు గొడవలతో నాకు సంబంధమున్నదనియా యభిప్రాయము? ఆ యుపన్యాసములనుండి కొన్ని ఘట్టము లను వేఱుగా ముద్రించి నేనొక రాజకీయప్రచారకుఁడనని చూపుట మహాఘనకార్యముగాఁ దలఁచువారికి, "పర మేశ్వరా! ఈ మిత్రుల బారినుండి నన్నుఁ గాపాడుము" అని మొఱపెట్టెదను.

అవిచ్ఛిన్న మానమే నాయపవాదకులకు నా సమా ధానమని నా మిత్రులకుఁ జెప్పుము. "కుక్క కాటునకుఁ జెప్ప దెబ్బ" సామ్యముగా వారితో నేను వాదమునకు దిగిన పక్ష మున మనమును వారి స్థితికే దిగినవారమగుదుము. సత్యము స్వయంజ్యోతియనియు నా కోసము వా కెవ్వరితోడను వివా దమునకు దిగనక్కఱలేదనియుఁ దెలియఁజెప్పుము. వారింకను నేర్చుకోవలసిన విషయము లనేకములు గలవు, వారు కేవ లము పసిబిడ్డలు, సుఖస్వప్నములతో—వెట్టితొట్టి యూహ లతో—నిండియున్నవి వారి బుఱ్ఱలు—బొడ్డుపచ్చ లాఱని కుఱ్ఱలుగదా వారు!

...అర్థరహితమైన యీ లౌకికజీవితముతో, పత్రికా ఘోషలతో, వర్ణనలతో నాప్రాణము విసివి వేసారినది. ఆహా! హిమాలయప్రశాంతి మఱల నాకెప్పుడు లభించునో కదా!—సదా మీ యాప్తుఁడు, —వివేకానందుఁడు.

(54)

యు. యస్. ఏ. సంయుక్తరాష్ట్రములు, 29-9-1894.

...వత్సలారా! ధీరులారా! స్వార్థరహితులారా! మీ రందఱును చేయుచున్నపని చక్కఁగానున్నది. మిమ్ము లను జూచి నేను గర్వించుచున్నాను.... ధైర్యము గలిగి యుండుము, నిరాశచెందకుము. శుభోదర్కమగు నిట్టి ప్రారంభస్థితిలో నీవు నిరాశ చెందినచో నవివేకి వనిపించు కొందువు.

మనకార్యక్షేత్రము భారతదేశము. మాతృదేశ మును మేలొక్కల్పఁ బూనని వో విదేశీయుల మెప్పువలని ప్రయోజనమేమి?... మనకుఁ బ్రబలకేంద్రస్థాన మొకటి యుండనలయును. అందుండి నలుసైపులను మన యాశయ ములు వ్యాప్తినొందనలయును.... ఎన్నఁటికిని ధైర్యము వీడ కుము. సమస్తము చక్కఁబడును. సంకల్పబలమున్నచోఁ బ్రపంచము నుల్లోఁతలూఁగింపవచ్చును.

కొందఱు యువకులు క్రైస్తవులగుచున్నందులకు నాయనా! నీవు విచారింప నక్కఱలేదు. ప్రస్తుత సాంఘిక బంధములలో—ముఖ్యముగా మదరాసున—వారు క్రైస్త వులుగాక మఱియేమి చేయఁగలరు? స్వాతంత్ర్యము లేనిదే యభివృద్ధి యెన్నఁటికిని గలుగనేరదు. మానసికవిషయమున మీ పూర్వులు సంపూర్ణ స్వాతంత్ర్యము నొసఁగినారు,—మతధర్మము లందుచే వికాసము నొందినవి. శారీరకవిష యమున వారు బంధములు కల్పించినారు, సంఘ మందుచేఁ

బిట్టతల వేసినది. పాశ్చాత్య దేశములందలి పరిస్థితు లిందులకుఁ గేవలము భిన్నము. సాంఘికవిషయములం దే స్వాతంత్ర్యము; మత విషయమున నేమియు లేదు. ఇపుడు ప్రాచ్యసంఘము నుండియే కాక, పాశ్చాత్య మతమునుండియు బంధములు సడలుచున్నవి.

ప్రతిజాతియందును ప్రత్యేకలక్షణములు గోచరించు చుండును. పారమార్థికదృష్టి, లేదా, అంతరనలోక నపరత్వము భారతీయులందును ఐహికదృష్టి, లేదా, బాహ్యనలోకనపరత్వము పాశ్చాత్యులందును విలక్షణమై కాన్పించును. పరమార్థము నంతయుఁ బాశ్చాత్యులు సాంఘికవికాసమూలమునఁ బడయఁగోరుదురు; ప్రాచ్యులో, సమస్తసాంఘికశక్తులను బరమార్థమూలమునఁ జేపట్టుదల తురు. హిందూసంఘమును సంస్కరింపవలయునన్నచో, సనాతనధర్మమును నిర్మూలించుటకంటె మఱియొకమార్గము లేదని నవీన సంస్కర్తలకుఁ దోఁచుట కిదియే హేతువున. వారు ప్రయత్నించి విఫలులైనారు. ఎందువలన ? వారిలో నెవ్వరును స్వీయమతధర్మములెట్టివో పరిశీలింపకుండుటవలన —సమస్తమతధర్మములకును తల్లి యనఁదగు సనాతన ధర్మ తత్త్వమును గ్రహించుటకు వలయు శిక్షణమును బొందిన వ్యక్తి వీరిలో నొక్కఁడును లేకుండుటవలన. హిందూ సంఘమును బాగుపఱుచుట కెట్టి ధర్మవినాశనమును జేయ నక్కఱ లేదనియు నేఁటి సాంఘికదుఃస్థితికి మూలము మత ధర్మము లెంతమాత్రముఁ గావనియు వానిని సంఘమునకు వర్తింపఁ జేయకుండుటయే హేతువనియు నేను నొక్కి

వక్కాణింతును. ఇందలి ప్రత్యుత్తరమును మనవేదశాస్త్రములనుండి నిరూపింప సంసిద్ధుడనైయున్నాను. ఇదియే నాహితోపదేశము, దీనిని నిర్వహించుటకు మనము యావజ్జీవము, యానచ్చ క్తితోడను ప్రయత్నింపవలసియున్నది. విషయము నవగాహన మొనర్చుకొనుటకుఁ జాలకాలము పట్టును. తొలిమి నహించి పనిచేయుఁడు. "ఉద్ధరే దాత్మనాత్మానమే — తనవలనే తన్నుద్ధరించుకోవలయును." — ఆప్తుఁడు, —వివేకానందుఁడు.

మఱియొకమాట. ఆముష్మిక చింతాసక్తులకును భారమాత్ములకును మాత్రమే నేటి హిందూసంఘమేర్పడియున్నది,—తదితరులందఱును గంగ పాలుకానలసినదే. నేల? ఐహికసౌఖ్యములను గాసంత యనుభవింపఁ గోరువారి గతియేమి? మనమతమగు సనాతన ధర్మమునలెనే మనసంఘమును నెల్లరికును దావొసఁగవలయును. మన మత ధర్మముల త క్త్వము నవగాహన చేసికొని పిమ్మట వానిని సంఘమున కనువర్తింపఁ జేయుటయే యీ కార్యమును గొనసాగించు మార్గము. నెమ్మదిగానయ్యను నిశ్చయముగా జరుగనలయు కార్యమిది. —వివేకానందుఁడు.

(55)

షికాగో, సెప్టెంబరు, 1894.

దివాన్ మునశ్శేయా—దయతో మిూరు హేల్ (G.W.Hale) దొర కభినందన లేఖ ప్రాసియుండుట నా కమితానంద దాయకము—వారియెడ నేను గృతజ్ఞతాబద్ధుఁడను. ఇంతవఱ

ఈ దేశమున యాత్రలు చేయుచుం బ్రతివిషయమును గమ
నించు చున్నాను. ధర్మమనఁగాఁ—బరమార్థమనఁగా—
నేమో గ్రహించిన దేశము ప్రపంచమున భారతదేశ
మొక్కటియే యని నా సిద్ధాంతము ; ఏదోషము లుండుఁ
గాక, నైతికముగను ప్రాణమార్థికముగను నితరజాతులన్నిటి
కంటెను హిందువులు కోటిరెట్లు ఘనులని నానిశ్చయము ;
స్వార్థరహితులగు భారతపుత్రులందఱును శ్రద్ధవహించి
తగుకీర్తిని బ్రయత్నించుచోఁ, భారాన్ఛాత్య తీవ్రకార్యదక్షతను
భారతీయ ప్రశాంతి సందీపిత సుగుణములతోఁ మేళవించుటచే
లోకమునఁ బరమోత్కృష్టములగు వ్యక్తులు వెలువడఁగలరని
నా నమ్మకము....

—విశ్వాసపీయుఁడు, వివేకానందుఁడు.

(56)

ఆల్మోరా సంగతులు క్లార్క్స్ వీయులు, 28-10-1894.

నేస్తమా—,...మన జీవితోద్దేశ్యము లోక హితా
చరణమే కాని లోకులవలని యభినందనము కాదు...
ఆతని ప్రాపునొందినవారి నైశ్వర్యమేమి, సుగుణము లేమి,
స్వాతంత్ర్యమేమి—సమస్తము కరతలామలకమగును....
మా భీః మా భీః—ధైర్యముబూనుఁడు! క్రమముగా సర్వము
సిద్ధించును. అంతఃకలహాములను గతులను బురికొల్పుట,
ఆత్మశ్లాఘనము, ఒరులను జూచి యసూయపడుటయున్నను
నీ మాటిని మీరందఱును శాశ్వతముగా విసర్జింపవలయును.
భూమాతవలె మీరు క్షమాపూర్ణులైయుండవలయును. ఇది

మీరు సాధించుచో, ముజ్జగములును మీకుఁ బాదాక్రాంత మగును.

...గురుదేవుని జన్మదినోత్సవములలో నైహికమగు నన్నదానాదులను దగ్గించి, యందులకుఁ బదులు ధీవికాసము నొనఁగూర్చు నాధ్యాత్మిక తత్త్వబోధలను విశేషముగాఁ జేయఁ బ్రయత్నింపుఁడు.... —వివేకానందుఁడు.

(57)

బాఙ్గింగ్‌టన్, 27-10-1894.

నేనేమి చేయువాఁడనో యిక్కడను నదే చేయుచున్నాను. కార్యసిద్ధిఁ గూర్చి సదా భగవంతునిపై నిర్భరపడుటయేగాని ముందుఁగా వ్యూహములు పన్నుట నాపద్ధతి కాదు...మఱియు నీ దేశములో నేను విధివిరామము లనునవి లేకుండఁ బనిచేయవలసియున్నది. నా భావములను గ్రంథరూపమున వెలువరించుటకు నాకు వ్యవధిలేదనియు నీవు గుర్తింపవలసియున్నది. నిరంతరమైన యీ యొత్తిడివలన నా నాడులు బలహీనమగుచున్నవి—ఇది నా యనుభవము. నానిమిత్తము నీవొనర్చిన స్వార్థరహిత వీరకృత్యములకుఁగాను నీయెడలను జెన్నపట్టణములోని నా మిత్రులందఱియెడలను నేనెంతటి కృతజ్ఞతా బద్ధుఁడనో తెలుపఁజాలను. నేను నిర్మాతనుగాను; ధ్యానము, విద్యావ్యాసంగము—ఇదియే నా సహజప్రవృత్తి. చేయఁదగినంత కృషిచేసితిననియే తలఁతును. నేనిఁక విరామము నొందుచు, నాగురుదేవుని సన్నిధినుండి నావద్దకు వచ్చినవారి

కొంకింత బోధింపవలసియున్నది. మీ శక్తిసామర్థ్యములను మీ రిపుడు గ్రహించితిరిగదా ; చెన్నపురి యువకులారా ! నిజముగా మీరే సర్వము సాధించితిరి, నేను నిమిత్త మాత్రుడను. నేను ధ్యాగిని, నాకు వలయు కార్యమొక్క టియే. అనాథుల కన్నీటి నాపఁజాలని—వారల కడుపుఁ జిచ్చు చల్లార్పఁ బట్టెడన్నమును బెట్టఁజాలని—ధర్మమని నను దేవుఁడనినను నాకు నమ్మకములేదు. ఎంత గొప్ప సిద్ధాంతములను బ్రకటించినను, ఎంత బ్రహ్మాండమైన వేదాంతమును జాటినను, పుస్తకములతోడను సిద్ధాంతములతోడను గూడుకొనియుండు ధర్మమును నేను ధర్మమనఁజాలను. కన్ను నుదుటనున్నదికాని నీఁపునలేదు. మా మతధర్మములని చెప్పుకొని మీరు గర్వించునట్టివాని నాచరణలోఁ జూపుఁడు, అగ్రసరులు కండు. భగవాన్నుఁడు మిమ్మనుగ్రహించుఁగాక !

ఆత్మవిశ్వాసమును బూనుఁడు, నాపై నాశపెట్టుకొన కుఁడు. దేశమునఁ గొంత యుత్సాహమును బురికొల్ప నిమిత్తమాత్రుఁడనైనందుల కానందించుచున్నాను. దాని నూఁతగాఁగొని ముందంజవేయుఁడు, సమస్తము చక్కఁ బడును. వత్సలారా! ప్రేమ మెన్నఁడును నిరర్థకము కాదు; నేఁడో, రేపో, శతాబ్దానంతరమో, సత్యము జయించి తీరును ! ప్రేమయే విజయసింహాసన మధిష్ఠించును. మీ సోదర మానవులను మీరు ప్రేమింతురా ? దేవు నెచట వెదకఁబోయెదరు ? ఈ పేదలును, ఈ దీనులును, ఈ దుర్బ లులును ప్రత్యక్షదైవస్వరూపులు కారా ? ముందుగా వారినేల

యుర్చింపరాదు? గంగానదీకూలమున నూతులు త్రవ్వనేల? ప్రేమ యఖండమహిమాన్వితమగు చింతామణియని నమ్మండు. పేరుప్రతిష్ఠలనెడి యీ గాజుబొళ్లు నాసించువా రెవ్వరు? వార్తాపత్రికాఘోషను నేను గణుతింపను. నీకుఁ బ్రేమ కలదా? ఉన్నచో నఖండశక్తిమంతుఁడవు. నీవు స్వార్థరహితుఁడవేనా? ఐనచో హరిబ్రహ్మాదులైనను నిన్ను అడ్డుకొనఁజాలరు. ఎల్లెడలను శీలమే మహిమాన్వితము. సాగరగర్భమునన్నను దన బిడ్డలను బరమేశ్వరుఁడు కాపాడును. మీ దేశమునకు వీరులు కావలసియున్నారు; కావున వీరులు కండు!

ప్రతివ్యక్తియు నేను భారతదేశమునకు రావలయు ననును. నేను వచ్చినపట్టమున మనము లోకమును మార్చి వేయ్గలమని వారి యభిప్రాయము. నాయనా! వారు పొరపడుచున్నారు. నేటి యుత్సాహము కేవలము తాత్కాలికమైన దేశభక్త్యావేశము—అందులో నేమున్నది? అది నిజమైనట్టనయెడల స్వల్పకాలమునసే వందలకొలఁది వీరులు కార్యాంగణమున నుతికి మన యుద్యమమును నిర్వహింతురు. కావున నిజముగా మీరే యంతయుఁ జేసితిరని గ్రహించి ముందంజవేయుఁడు. నాకోసము నిరీక్షింపకుఁడు. ఇచట బ్రహ్మాండమైన కార్యక్షేత్రమున్నది. ఈమతముతోఁ గాని, యీమతముతోఁ గాని నాకేమి పని? నే నీశ్వర సేవకుఁడను, ఉత్తమాశయములను వ్యాప్తిచేయుటకై లోకమున నింతకంటె—ఈ దేశముకంటె ఉత్తమాంగణము మఱెచ్చట నున్నది? ఒకఁడు ప్రతికూలుఁడైనచో, వంద

మంది నాకుఁ దోడ్పడసంసిద్ధులై యున్న యీ దేశముకంటె —మానవుఁడు సోదరమానవునియెడ సానుభూతిజూపెడు నీ దేశముకంటె—స్త్రీలు సాతంత్ర్యోన్నతులై యున్న యీ దేశము కంటె — నుత్తమకార్యక్షేత్రము మఱెచ్చట నున్నది? అంతయు నిజముగా శుభసూచకమైయున్నప్పుడు పరమ మూర్ఖులు సైతము స్తోత్రాలాపప్రియులై నడుముగట్టి కొందురు, పిటికిపందలు సైత మప్పుడు భీములే!—కాని నిజమైన వీరుఁడు నిరాడంబరముగాఁ బనిచేయును. ఒక బుద్ధుఁడు లోకమున వెలయుటకుముం దెందఱు బుద్ధులు తమ జీవితముల నాహుతి యొనర్పవలసియుందురో! నాయనా! నాకు మాధవునియందును మానవునియందునుగూడ విశ్వాసము గలదు. దీనులకుఁ దోడ్పడుటయే పరమపురుషార్థమని నా నమ్మకము. పరహితార్థము నరకానుభవమైనను నాకు సమ్మతమే. పాశ్చాత్యులను గుఱించియు నీవు చెప్పుచున్నావు!— నాకు వారు—శుద్ధసనాతనులగు క్రైస్తవులు సైతము—అన్నపానము లొసఁగిరి, ఆశ్రయము నొసఁగిరి, స్నేహము నొసఁగిరి, సంరక్షణ నొసఁగిరి! వారి మతాచార్యులలో నెవ్వరైనను హిందూదేశమునకు వచ్చినచో, మన వారు ఏమి చేయుదురు? వారిని దాఁకనైనను దాఁకరు.— 'వారు మ్లేచ్ఛులు!' నాయనా! ఏ మానవుఁడుగాని, యేజాతిగాని పరులను ద్వేషించి బ్రదుకఁజాలదు సుమీ! ఏనాఁడు మ్లేచ్ఛశబ్దమును సృజించి మనవారితరులతో రాకపోకలను విరమించిరో అనాఁడే భారతదేశమునకు దౌర్భాగ్యము దాపరించినది. ఈ ద్వేషభావమును నిర్మూలించుటకై జాగ

కూకులగుఁడు ! మిట్టవేదాంతము చెప్పుట చాల సులభమే— మంచిదే—కాని యణుమాత్రమైనను వేదాంతము ననుష్ఠాన మునఁ జూపుట మహాకష్టసాధ్యము !— ఆశీస్సులు.—సదా —నీ వివేకానందుఁడు.

మఱియొక మాట. అధికారవాంఛ, అసూయయునను నీ రెంటినిగూర్చియు జాగరూకుఁడవు కమ్ము. సదా ఆత్మ విశ్వాసమును బూనుము. —వివేకానందుఁడు.

(58)

షికాగో, 15-11-1894.

దివాన్ బహద్దరు— ...ప్రపంచమందలి యితర జాతు లతో సంబంధమనునది లేక, యొంటరిగా నుండుటయే మన క్షీణదశకుఁ గారణము, విశ్వవాహినియుం దితర జాతు లతోఁ గలిసి పయనించుటయే మనకుఁ దరణోపాయము. సంచలనమే ప్రాణలక్షణము. అమెరికా యద్భుతమైన దేశము, పేదలకును స్త్రీలకును భూతలస్వర్గము. ఈ దేశమునఁ బేద లనిక మనునది లేనేలేదని చెప్పవచ్చును, మఱియు లోకమున మఱొక్కఁడను నింతటి స్వతంత్రులును విద్యుచ్ఛీమణులును విజ్ఞానసంపన్నులునగు స్త్రీలులేరు. సంఘమున సర్వకార్యము లందును వారిదే ప్రధానస్థానము.

...నావంటి యొక సన్న్యాసి యీ యమెరికా దేశమున నెందుల కుండవలయునో మీకు బోధపడక పోవచ్చును, కాని నే నుండవలసివచ్చుటచేతనేయున్నాను. ప్రపంచము మన నామరూపములను గుర్తింపవలయుననుటకు

మన సనాతనధర్మ మొక్కటియే మనకుఁగల యధికారము, యోగ్యత; భారతదేశ మింకను నశింపలేదని లోకమందలి యితర జాతులకుఁ దెలియఁజేయుటకుఁగాను మన ధార్మికోత్తములను బాహాటముగా బయటికిఁ బంపవలసియున్నది.

భారతీయులు మృగప్రాయులుకారని తెలుపుట కైనను భారతదేశమునుండి తగిన వ్యక్తులు కొందఱు బయలుదేఱి ప్రపంచమందలి నానాదేశములకును వెడల వలసియున్నది. ఇంటిపట్టునన్న మీకు దీనియావశ్యకత గోచరింపకపోనచ్చును, కాని నమ్మండు, నామాట,—మీ జాతీయాభ్యుదయము దీనిమీఁదనే విశేషమాధారపడి యున్నది. సోదరమానవశ్రేయమునుగూర్చి తలపోయని సన్న్యాసి పశుప్రాయుఁడుకాని సన్న్యాసికాఁడు.

నేను గేవల మిచటి వింతలను జూడవచ్చిన వాఁడను గాను, పనిలేని పాంథుఁడనుగాను; ఈ కంటి కీ తెప్పలు దూరముకాని చో నంతయు మీకుఁ ద్వరలోనే వెల్లడి కాఁగలదు, అపుడు మీరు యావజ్జీవము నన్ను దీవింతురు.

మతమహాసభలో మాటాడినాను—నా మాటలను సభ్యులెట్లు వినిరో మీకుఁ దెలియుట కిచట సిద్ధముగానున్న వార్తాపత్రికలనుండి క్రోడీకరింపఁగలను. నేను గర్వాంధుఁడను గానక్కఱలేదు, కాని నాయందలి మీ ప్రేమానురాగముల నెంచి నే నీవిషయమును మీకు వెల్లడింపక తప్పదు: ఏ హిందువుఁడు నమెరికా నట్లూహింపలేదు. విశేష నాగరికతఁ జెందిన దేశములు స్వైతము పాదాక్రాంతమై

యెవ్వరియొద్ద నీతి ధర్మములను నేర్వఁదగునో యట్టి వ్యక్తులను నేఁటికిని భారతదేశము ప్రాధున్యవింపఁజేయుచున్నదని యమెరికా దేశీయులకు విదితమైనది—వేఱేమియుఁగానిచో సిడ్నీ నాగరికవలనఁ గలిగిన ఫలము. భారతీయులు తమ సన్న్యాసి నింతదూరము పంపుట యుక్తియుక్తమేయని దీనివలన నెన్నఁడును దలఁపరాగా?...

పత్రికలనుండి నేను గ్రోడీకరించు విషయములివి:—

"సంగ్రహమగు నుపన్యాసములలో నసేకము వక్తృత్వమును ప్రదర్శించినను మతమహాసభోద్దేశ్యమును దాని లోఁతు పాఁతులను గూర్చి హిందూమతాచార్యునంతటి చక్కఁగా నుపన్యసించిన వక్త మఱియొకఁడు లేఁడు. ఆతని యుపన్యాసమును సమగ్రముగాఁ బ్రకటింతును, కాని సభ్యుల హృదయము నదియెట్లువశమొనర్చుకొనెనో కేవలము సూచించివిడుతును, ఏలన నాత్రఁ డీశ్వరప్రేరిత మహావక్త; ధైర్యస్థైర్యములును వివేకమును రూపొందిన యాతని వదనమును వదనమునకు మర్యాదనొసఁగు నాతని కాషాయాంబరములును మనోజ్ఞమైయొప్పు, మనఃపూర్వకములగు నాతని మృదుమధురవచనములు సభ్యులను దన్మయతనొందించెను."

(ఇట నుపన్యాసము పూర్తిగానుదాహరింపఁ బడినది.)

న్యూయార్క్ క్రిటిక్.

"స్వామి పరిజ్ఞానము, వక్తృత్వము, నాతని మనోహారమూర్తియు, హిందవ నాగరికతనుగూర్చి మనకు నూతనాభిప్రాయము నొసఁగినని. ప్రతిభావిలసితమగునాతని

మనోహరవదనమును మధురగంభీరస్వరమును శ్రోతలను ముగ్ధులనొనర్చు మన సమాజములందును ప్రార్థనాలయము లందును స్వామి బోధించుచుండినకతన స్వామిమతధర్మములు మనకుఁ బరిచితములైనవి. ప్రాతఃకాలకృత్యము నేయాధార మునులేకయే యఖండచాతురితో, విశ్వసనీయమగు సద్భావముతో, హృదయోత్తేజకమగు వచఃపాటవముతో నాతఁడు తనయుపన్యాసవిషయములను దనసిద్ధాంతములను ప్రకటించును.''

సుప్రసిద్ధ- క్రిటిక్.

''విశ్వమతమహాసభలో వివేకానందుఁ డగ్రగణ్యుఁడనుట నిస్సంశయము. అతనిప్రవచనములను వినినవానుక, నట్టివిద్వజ్జననిలయమగు భారతదేశమునకు మన క్రైస్తవ మతబోధకులను బంపు టెంతటి యవివేకమో గ్రహించితిమి.'' న్యూయార్క్-హెరాల్డ్. (ఇచటిప్రతికలలో నిది యగ్రగణ్యము.)

మీరు నన్ను గర్వితునిగా నెంచవచ్చునను భయమున నింతటితో విరమించుచున్నాను; లోక మెట్లునడచు చున్నదో గమనింపక, యించుమించు కూపస్థమండూకమునై యున్న మీకీసంగతులను నేను దెలుపవలసివచ్చినది. వ్యక్తి గతముగా మిమ్మునుగాక, సర్వసాధారణముగా మనసంఘమును నుద్దేశించుచున్నాను—స్వయముగా మీరుదార హృదయులను సంగతి నాకుఁ దెలియును.

భారతదేశములో నేనెట్లుంటినో యిక్కడను నట్లేయున్నాను,—కాని కల భేదమిది: ఉత్తమ సంస్కృతిగల

యీ దేశములో గుణగ్రహణము, సానుభూతియు ననునవి కలవు—మనమూర్ఖులలో నిని కంచుకాగడాలు పెట్టి వెదకి నను గాన్పింపవు. మా బోటి సన్న్యాసులకుఁ బిడికెఁడన్నము పెట్టుటకై యచటి మనవారు సమ్మతించిరి! ఇచ్చటనో, ఒక చిన్నయుపన్యాసమునకై వేయిరూపాయిలైన నిచ్చుటకు వెనుదీయరు. మఱియుఁ దమ కొనర్పఁబడిన బోధలకై యావజ్జీవము కృతజ్ఞులై యుందురు. చూచితిరా, తేడా?

భారతదేశమున మనవారికంటె విశేష మీ విదేశీయులే నాబోధల నవగాహనచేసికొని కొనియాడుచున్నారు. తలఁచినచో యావజ్జీవము నేనిచట భోగసాగరమునఁ దేలియాడఁగలను, కాని నేను సన్న్యసించి; "మీరాయం దెన్ని దొసఁగులున్నను, ఓ భారతీయులారా! మీరు నాకుఁ బ్రేమ పాత్రులే." కావునఁ గొలఁదినెలలలో నేను వచ్చుచున్నాను. (గుణగ్రహణము, కృతజ్ఞతయు ననునవి యెట్టివో మన జనులకుఁ దెలియకున్నను సరియే) నేనింతవఱకును జేయు చున్నరీతిని బ్రతిపట్టణమునను మతధర్మనికాసములను వ్యాప్తి చేయ నారంభింతును.

విదేశీయుఁడను, అన్యమతస్థుఁడను నగు నాయెడ నమెరికాజనులు చూపుచున్న యాదరణతో, సానుభూతితో, గౌరవముతో, వారు నాకొనరించుచున్న తోడ్పాటుతో మన దేశీయుల నీచ—స్వార్థభూయిష్ఠ—జ్ఞానవిహీన—కృతఘ్నతను బోల్చిచూచినచో నాదేశీయులను జూచి నేను సిగ్గుపడవలసియున్నది. కావున దేశమునుండి యీవలకు

వచ్చి యితరులను జూడుఁడు, చూచి వ్యత్యాసమును గ్రహింపుఁడు.

నేను గ్రోడీకరించిన విషయములను జూచినపిమ్మట నైనను నమెరికాదేశమున కొక సన్న్యాసిని బంపుట సమంజసమేయని మీకుఁ దోఁచుటలేదా?

దీనిని ప్రకటింపఁబోనుఁడు. పరమనీచస్థితిని యీ పేరుప్రతిష్ఠలనిన నాకు రోఁత—భారతదేశమున వాని నెన్నఁగించుకొనువాఁడనో మీకుఁ దెలియునుగదా.

భగవత్కార్యమును జేయుచున్నాను, భగవంతుఁ డెట్లు నడపునో యట్లునడతును. "మూకం కరోతి వాచాలమ్," ఇత్యాది. మూఁగవాని నివ్వఁడు మహావక్తను జేయునో, కుంటివానినివ్వఁడు గిరిని దాఁటించునో యీ భగవంతుఁడే నాకుఁ దోడ్పడును. నరునిసాయమును నేను లక్ష్యింపను. భారతదేశమున, అమెరికాదేశమున, వేయేల, తగునని వానికిఁ దోఁచినచో, నుత్తరధ్రువమున నాకుఁ దోడ్పడ భగవంతుఁడు సంసిద్ధుఁడైయున్నాఁడు. భగవంతుఁడు సాయముచేయనిచో, లోకమున మఱెవ్వరును సాయముచేయఁజాలరు. సదా భగవంతునకు జయము! ఆశీర్వాదకుఁడు,

—వివేకానందుఁడు.

(59)

చికాగో, నవంబరు, 1894.

దివాన్ మహాశయా,—మీలేఖ నాకమిత సంతోష ప్రదమైనది. మీహాస్యము నాకర్థమైనది, కాని పరిహాస

వాళ్ళలాగోడ్ ప్రోసివేయడమంటకు నేను బసిబిడ్డనుగాను. విశేషములు కలవు. అయుడు.

సంస్కృభావన క్కి—సంస్కికరణ క్కి—ద్రదియే పాశ్చాత్య విజయకీలకము; ఒండొరులయెడ నమ్మకము, ఒండొరుల తోడ్పాటు—అనుసవి లేనిదే యివి యెన్నటికిని సాధ్యము కానేరదు....

ఎవ్వండైన నభిన్నభిన్నుండై బ్రియుష్మించుచో, నిచట వారికి సాయముచేయుట క్రియ్య క్తియు ముందంజవేయును. హిందూ దేశమున, నిందు మన (హిందూ) పత్రికలలో దేనిలోనైన నను నన్నుగుటించి కేపు నాలుగు మంచిమాటలను —రనంత ప్రశంసను—జేయుదురనుకొనుడు, మఱునాడు నాముద్రాద నందటును దండెత్తరా? ఎందుచేత? అది భానిసల నైజము కానున, తమలో—తమసోదరులలో—నెవ్వడైన నను గానంత తలయెత్తుకొని మసులుచుండుట చూచినంతనే కన్నులలో నిప్పులు పోసికొందురే!... అట్టివారిని స్వాతంత్ర్యమునకు—స్వయంసాహాయ్యమునకు—సోదరప్రేమకు—నిలయము కు నమిరికానూత్యపుత్రులతోడ బోల్చుటయా! సిగ్గు, సిగ్గు !! అమెరికా సంయుక్తరాష్ట్రములలో నిటీవల బంధవిముక్తులైన నీగ్రోభానిసలకు మనవారు సరి వత్తురు. ఏల ? అమెరికాలో దక్షిణభాగమున రెండుకోట్ల మంది భానిస లిటీవల విముక్తులై నారు. ఐనసేమి?—ప్రేళ్లపై లెక్కింపదగిన కొలదిమంది తెల్లవారు వారిప్రాణముల నింకను హస్తంగతము చేసికొనియున్నారు. కారణము?

శాసనప్రకారము తమకెన్నిహక్కులున్నను, ఈ బానిసలను విడిపించుటకై సోదరులు తమలోఁ దామురక్తపాతము చేసికొనవలసివచ్చుటకుఁ గారణమేమి? (నీగ్రోబానిసల) పర్వాలేనితనము—మఱియొకటికాదు, ఇదియే దోషము—తమ సోదరుఁడగునొక నీగ్రో కాసంత ముందునకు వచ్చుచున్నాఁడనుకొనుఁడు, ఒకరి మెప్పుపొందుచున్నాఁడనుకొనుఁడు; మిగిలిన నీగ్రోలందఱును వానిపైయుద్ధమునకు సిద్ధము. వానిని దిగఁద్రొక్కుటకై వెంటనే యీ నీగ్రోలు తెల్లవారితో నేకమగుదురు. హిందూదేశమునుండి మీరీవలకు వచ్చిననేకాని యీ సంగతులు మీకు బోధపడవు. దీనులగతి యేమని ధనికులు, నధికారవంతులును జింతింపరు. వారికంతయుఁ జక్కఁగనేయున్నట్లు కనఁబడును. కాని నిమ్న జాతుల కష్టార్జితమూలమున—కోట్లకొలఁది పేదలుధార పోయు గుండెనెత్తురు మూలమున—తాము భోగులును విద్వాంసులునై వారిని ద్వేగంటనైనను జూడకుండు వారందఱును దేశద్రోహులని నేను వక్కాణింతును. మీ ధనికులును మీజమీందారులును మీ ప్రభువులును నెక్కడ, మీదేశచరిత్రలో నేనాఁడు, పేదలనుగూఁచి తలపెట్టిరో చెప్పుఁడు! పేదల నధఃపాతాళమునకుఁ ద్రొక్కఁకదా, తాము పైకివచ్చినది! వారి రక్తమాంసములను బీల్చి పిప్పిచేసి కదా, తా మధికారము సంపాదించినది!

కాని పరమేశ్వరుని కనుమాయఁగల వారెవ్వరు? ఇప్పుడో, మఱియొకప్పుడో, ఎవ్వరైనను బాపఫలమనుభ

వింపకతప్పునా? ఎవ్వరు పేదలరక్తమాంసములను బీల్చి పిప్పి చేసిరో, వారికస్పార్జితముచేఁ దాము విద్యావంతులైరో, వారిని బరమదరిద్రులను జేసి తామధికారపదవుల నధిష్ఠించిరో—వాకే తిరిగి వేనవేలమందిచే భానిసలుగా విక్రయింపఁబడిరి, వారి భార్యాపుత్రికలు మానభంగమునకు గుఱియైరి, వేయేండ్లనుండియు వారియాస్తులు దోఁచుకోఁబడుచున్నవి—ఇది యంతయు నిస్కారణముగా జరుగుచున్నదనియా మీ యభిప్రాయము?

భారతీయులందుఁ బేదలలో నంతమంది యెందుచే మహమ్మదీయులైనారు? ఖడ్గభయమున వారు మతాంతరులైరను టగ్గరహితము...జమీందారుల దుండగముల నుండియు...మతాచార్యులనఁబడువారి నిర్బంధమునుండియు విముక్తినొందుటకై వారు మతాంతరులైరి. కావునఁ బేవంగ దేశమున వ్యవసాయదారులలో హిందువులకంటె మహమ్మదీయులు హెచ్చుగానున్నారు—జమీందారులచట విశేషముగా నుండిరికదా. ఈ యధఃకృతసోదరకోటి నుద్ధరింపఁదలఁచువారెవ్వరు? సమాజమనునది యల్పసంఖ్యాకులగు నాంగ్లవిద్యాధికులచేఁగాని, ధనికులచేఁగాని యేర్పడునది కాదే! అవకాశములు మనకుఁ దక్కువగానున్నవనుటకు సందియములేదు, కాని ముప్పదికోట్లజనుల కన్నవస్త్రములను సమకూర్చి, వారిని సుఖపెట్టుటకు—ఏల, భోగులనుజేయుటకు వలసినంత యవకాశము లేకపోలేదు. మనలో నూటికిఁ దొంబదిమంది విద్యాహీనులయ్యో—కాని యీసంగతి

యెవరికిఁ గావలయును? దేశభక్తులనఁబడు మన యీబాబులలో * నెవరికిఁ గావలయును?

నామాట వినుఁడు—భగవంతుఁడనువాఁడు—విధాతయనువాఁడు—కలఁడు. విధాతయే మనమనుగడను నియమించుచున్నాఁడు. తమకు హితమైనట్టిదానిని బొనిసలు తప్పక హింసింపఁబూనుదురని నాకుఁ దెలియును. కాని లోకహితకార్యములయెడ నిజమైన సానుభూతిగల వారిలో నొకరగు మీరు—నిష్కపటులు, ఉదారులు, ఋజుమార్గవర్తనులునని నే నెఱింగిన మీరు—

"తమసో మా జ్యోతిర్గమయ."

(అజ్ఞానాంధకారమునుండి మమ్ము జ్ఞానతేజోమార్గమున నడపుము) అని భగవంతుని ప్రార్థింతురుగాక!

లోకు లేమనుకొనిననేమి? నాయిష్టప్రవయును నా ధర్మమును నాదేశమును, విశేషము, వేదభిత్తుకుఁడనగు నన్ను—నేఁ బ్రేమించుకొందును. అజ్ఞుల, నగౌఁక్యతులను, బేవలను నేఁ బ్రేమింతును. వారికై పరితపింతును. నాపరితాప మెట్టిదో పరమేశ్వరునికెఱుక. లోకులు నన్ను దూషించినను భూషించినను సరియే, అది నాకుఁ దృణప్రాయము. వారిలో ననేకులనుగూర్చి యజ్ఞులనియు నర్భకులనియుఁ దలఁతును—సానుభూతితత్త్వమును—ప్రేమమయాత్మతత్త్వమును—వా రరసినవారుకారు.

---

* వంగదేశమున బాబనుపదము వ్యక్తినామమునకడ నుండఁగాని వెనుకఁగాని చేర్పఁబడు గౌరవవాచకము.

రామకృష్ణు ననుగ్రహమున నాకిది యవగతమైనది—ఈపరిజ్ఞానము లభించినది. నా యల్పప్రయత్నముతో—నావలెనే భిక్షుకులగు వారలతో — గృషిచేయం బ్రయత్నించుచున్నాను. మీరు వానిని జూచియున్నారు కదా. ఏనను బేదలే, వినయవిధేయులే సర్వదా భగనత్కార్యముల నొనర్చియున్నారు. గురువిశ్వాసము, ఆత్మవిశ్వాసము, భగవద్విశ్వాసమును గలిగియుండినట్లు నన్నాశీర్వదింపుడు.

ప్రేమయు సానుభూతియునే యున్నటిస్నేహను మనకుం దరణోపాయము. ప్రేమదే యూరాధన.

మీకును భవదీయులకును సదా, సర్వదా భగవంతుడు తోడ్పడుగాక! ఆశీర్వచనములు.

—వివేకానందుడు.

(60)

న్యూయార్క్, 18-11-1894.

మహాశయా,—కలకత్తా పురమందిర సభాతీర్మానముల తోడను బౌరసోదరులు నన్నుద్దేశించి ప్రాసిన ప్రేమమయవాక్కులతోడను గూడిన యభినందనలేఖ నందుకొంటిని.

మహాశయా! నా యల్పసేవలను మీరు గణుతించి నందులకు నా హృదయపూర్వక కృతజ్ఞతను గ్రహింపవేఁడెదను.

వ్యక్తిగానిండు, సంఘముగానిండు, ఇతరులతో, నితరసంఘములతో, సంబంధము వీడి, యేకాకియై మనఁ

జాలదని నా నిశ్చితాభిప్రాయము; తాము గొప్పవారమని కాని, యది యొక మహానీతియని కాని, దురభిప్రాయమున నెవ్వరైనను నటులొంటరిగానుండ బ్రయత్నించినపుడెల్ల మహోపద్రవము సంభవించితీరినది.

అన్యులయెడ ద్వేషభావమను పునాదిపై దేశాచార మను గోడను దనచుట్టును గట్టుకొనుటయే భారతజాతిపతన మునకు ముఖ్యకారణమని నాకుఁ దోచుచున్నది. చుట్టుపట్ల నున్న బౌద్ధజాతులతో సంపర్కము లేకుండుటకే భారతీయు లీ గోడను గట్టుకొనిరని నా నమ్మకము.

ప్రాచీనమైనదిగానిండు, నవీనమైనదిగానిండు, ఏ కృత కాంబరముచే—నే కుతర్కముచేఁ—గప్పిపుచ్చినను విధి విహితమైన ఫలితమిది: ప్రాచీనజాతులలో నగ్రగణ్యమై మించినజాతి నేఁడు ప్రపంచమంతటిచేతను నీసడింపఁబడు చున్నది, ఇంతటి శూద్రజాతి లేదనిపించుకొన్నది. దీనివలన బుజువగుచున్నదేమి? ఏ జాతియు, నే వ్యక్తియుఁ దాను బతనమునొందనిదే పరులను ద్వేషింపఁజాలదనియొక దా! ఏ ధర్మమును మొట్టమొదట మనపూర్వులు వివేచించి కనుఁ గొనిరో, ఆ ధర్మము నుల్లంఘించుటచేఁ గలుగు దుష్ఫలము నకు మనమే లోకమునకుఁ బ్రత్యక్షనిదర్శనములము.

దానము, ప్రతిగ్రహము—ఇదియే నియతి. భారత జాతి పునరుద్ధారణ నందవలయునన్నచో, విధిగాఁ దన రత్న రాసులను వెలికిఁ గొనివచ్చి బాహాటముగాఁ బ్రపంచజాతుల కందఁజేయవలయును, తత్ప్రతిఫలముగా నితరు లేమియొసఁగె

దరో దానిని బరిగ్రహింప సంసిద్ధముకావలయును. జీవన మనఁగానేమి?—వికాసము, ప్రేమ. మరణమనఁగానేమి?—సంకోచము, ద్వేషము. ఇతరజాతుల నేనాఁడు ద్వేషింప మొదలిడితిమో, అనాఁడే మనక్షీణదశ—అవసానదశ—ప్రారంభమైనది; మఱల వికాసముదెస—జీవనముదెస—దృష్టి సారింపనిచో, మన వినాశము నేదియు నిరోధింపఁజాలదు.

ప్రపంచజాతు లన్నిటితోడను మనము కలసి మెలసి వర్తింపనలయును. తా మనుభవింపక, యొరులకుఁ బెట్టక, స్వార్థపరాయణులై, కూపస్థమండూకములై, మూఢవిశ్వాస పరులై మను వందలకొలఁది వ్యక్తులకంటె విదేశయాత్ర చేయు నొకడలు ప్రతి హిందువును దేశమునకు విశేషహితమొనఁగూర్చినవాఁడగును....

ఒరులకు స్వాతంత్ర్యమీయ సిద్ధపడనివారు స్వయముగాఁ దాము స్వతంత్రులు కానక్కరలా? ఒరులనుజూచి యూరక చిఱుబుఱుమనుటకుబదులు—మన శక్తిసామర్థ్యములను వ్యర్థముచేసికొనుటకుబదులు—నడుముగట్టుకొని పౌరుషవంతులమై శాంతముగాఁ బనిచేయుదముగాక. ఎవ్వఁడు దేనికక్కరఁడో దాని నాతఁడు పొందితీరును, లోకమున నేశక్తియు దీని నడ్డుకొనఁజాలదని నా నిశ్చయము. ప్రాచీన భారతవర్షము మహత్తరమైనదనుటకు సందియము లేదు, కాని భావిభారతవర్ష మింకను విశేష మహిమో పేతమై వెలయునని నా నిశ్చయము. సహనస్థైర్యశౌర్య కార్య

దీక్షలందు మహేశ్వరుఁడు మనలను సుస్థిరుల నొనర్చుఁగాక!
మీ స్నేహాస్పదుఁడు; —వివేకానందుఁడు.

*(61)*

న్యూయార్కు, 19-11-1894.

వత్సలారా, ధీరులారా,—కార్యదీక్షను బూని సంఘ కార్య క్రమమును సాగింపుఁడు. ప్రేమ, నిష్కాపట్యము, సహనము—ఇవియే మనకు వలయునవి. జీవనమనఁగానేమి? వికాసము, ప్రేమ. కావున సమస్తమున ప్రేమయు జీవనమే; ప్రేమయే జీవననియమము, స్వార్థపరత్వమే మరణము. ఇహమునన్నైనను బరమునన్నైనను నిదిగో యథార్థము. సత్కార్యాచరణమే, పరహితాచరణమే, జీవనము—తద భావమే మరణము. మానవమాత్రులలోఁ—పశుప్రాయులలో—నూటికిఁ దొంబదిమంది జీవచ్ఛవములు, పిశాచములు—ఏలందురా, నాయనలారా! ప్రేమవిరహితులు జీవన్మృతులు. సానుభూతి గలిగి వర్తింపుఁడు: వత్సలారా, దీనులను, బేదలను, అజ్ఞులను, అధఃకృతులనుగూర్చి పరితపింపుఁడు—హృదయము స్తంభించుపర్యంతము, తల దిమ్ము వట్టునంతవఱకు, చిత్తవిభ్రాంతి గలుగునాయని తోఁచునంత దనుక పరితపింపుఁడు. అపు డీశ్వరచరణోపాంతమున నాత్మ సమర్పణము గావించుకొనుఁడు. నిక్షిప్తసామర్థ్యములును దోడ్పాటును అప్రతిహతబలమును నపుడు మీకు లభించును. ప్రయత్నము—కఠినప్రయత్నము—ఇదిగో పదిసంవత్సరముల నుండి నేఁటివఱకు నా ప్రతిజ్ఞయియున్నది. తీవ్రప్రయత్నము

చేయుమనిగాని యింకను నాయాత్మబోధ, మార్గ మగో చరమైయుండ, సర్వము నంధకారబంధుర మైయుండఁ, బ్రయత్నింపుమనిగాని నేఁబలుకువాఁడను. వికాసము—తరణోపాయము—తోఁచునప్పుడును బ్రయత్నింపుమనిగాని నేఁ బలుకుదును. వత్సలారా! భయపడకుఁడు. కొండ నిటీగి మీఁదఁ బడునేమో యను భయద్యుక్కులలోఁ, బేలచూపులలోఁ, బూచాదగేల? ఉండుఁడు, శాంతిని వహింపుఁడు! కొలఁదిగడియలలో నంతయు మీకుఁ బాదాక్రాంతమగును. పరికింపుఁడు. ధనమువలన నేమి ప్రయోజనము? పీఠప్రతిష్ఠలవలన నేమి ప్రయోజనము? పాండిత్యమువలన నేమి ప్రయోజనము? ప్రేమగాని ఫలప్రదము; దుర్భేద్య కష్టపటలమెడి పర్వతములను విదళించి రాజమార్గ మేర్పఱుచునది వజ్రాయుధతుల్యమగు శీలము.

మనము గమనింపవలసిన విషయమిది: స్వాతంత్ర్యము లేనిదే వికాసమనునది కలుగనేరదు. మనపూర్వులు మతవిషయములలో స్వాతంత్ర్యము నొసఁగిరి; తన్మూలమున నద్భుతమైన మతము మనకు లభించినది. కాని సమాజశరీరమును వారు శృంఖలములచే బంధించినారు—ఫలిత మేమి? మనసమాజము రాక్షససమాజమైనది. పాశ్చాత్యదేశములందో, సమాజము సదాస్వాతంత్ర్యము ననుభవించుచున్నది—అందుచే ఆ సమాజమెట్లు వికాసము నొందుచున్నదో చూడుఁడు. ఇఁక వారి మతమెట్లు సంకుచితమైపోవుచున్నదో గమనింపుఁడు.

ఎచట స్వాతంత్ర్యము లేదో, యచట వికాసమును లేదు. ఆలోచించుటకు, మాటాడుటకు, మానవున క్కొన్ని స్వాతంత్ర్యము కావలయునో అన్నే—పరుల కాతడు బాధ కలిగింపకుండునంతవఱకు—ఆహార వస్త్రధారణ వివాహ విషయములలో వానికి స్వాతంత్ర్యము వలయును.

ఐహికనాగరికతనుగూర్చి మన మేమేమో ప్రలాపించుచుందుము. ద్రాక్షపళ్లు పులుపన్నదఁట నక్క ! మాట వరుస కామూర్ఖప్రలాపముల నన్నిటిని యథార్థమేయని యంగీకరించినను భారతదేశమం దంతటను నొకలక్షమంది నిజమైన పారమార్థికులుందురేమో. ఇఁక వీరిపారమార్థిక సాధనలకై ముప్పదికోట్లమంది జనులు నిరాహారులై, పశు ప్రాయులై, తమస్సునఁ బడి తల్లడిల్లవలసినదేనా? ఎవ్వరైన నెందులకుఁ బస్తుపడియుండవలయును? ఘనాఘ్మనీయులచే హిందువులు జయింపఁబడు కొన్ని సంభవించినది? ఐహిక నాగరికతను హిందువు లెఱుఁగకుండుటచే సంభవించినది. కుట్టఁబడిన దుస్తులను గట్టుకొనుట మహమ్మదీయులు హిందువులకు నేర్పిరి. వీధులలోని ధూళితోఁ గలియకుండ తమ యాహారమును శుచిగా నొట్లు తినవలయునో మహమ్మదీయులు హిందువులకు నేర్పిన భాగుండొడిది! పేదలకుఁ బని కల్పించుటకై యైహికనాగరికతకాదు, భోగములుసైత మావశ్యకమని చెప్పెదను. అన్నము! అన్నము! ఈలోకమున నాకు అన్నముపెట్టఁజాలక యెక్కడనో పరలోకమున శాశ్వతబ్రహ్మానందము నొలకఁబోయునను దేవునియందు నాకు నమ్మకములేదు! ఇస్సీ! భారతదేశ ముద్ధరింపఁబడ

వలయును, పేదలకు అన్నము పెట్టినలయును, విద్యావ్యాప్తి చేయవలయును, మతాచార్యుల—పురోహిత బ్రువుల—దుండగములను నియ్యాలింపవలయును. మతాచార్యుకి తప మిఁక జెల్లదు, సాంఘిక నిరంకుశాధికారి మిఁక జెల్లదు! వలయు నది ప్రతివ్యక్తిని మతికొఱకు కబళిమన్నము, (అభ్యుదయ మునకుఁగాను) మతికొంత యవకాశము! ఆంగ్లేయులనద్ది నుండి మతికొన్ని పాఠ్యాంశములను బొందు తలంపున మన "యువకమూగ్గులు" సభలు చేయుమందురు. వారు (ఆంగ్లే యులు) ఊరక నవ్వుచుందురు. ఒరులకు స్వాతంత్ర్యము నీయ సంసిద్ధులుకానివారు స్వయముగాఁ దాము స్వాతం త్ర్యము పొందుట కిట్లన్నాలు! మాటవరుస కాంగ్లేయులు మిమ్ము సమస్తాధికారములకును బట్టాభిషిక్తులను జేయుదు రనుకొందము. చప్పనేల? అధికారులగువారు జనసామాన్య మును 'గాలిక్రిందవేసి త్రొక్కుదురు. వారు జనసామాన్య మును స్వాతంత్ర్యము ననుభవింపనిత్తురా? బానిస లొరులను బానిసలను జేయుటకే యధికారము గోరుదురు.

ధర్మావశ్యకతను జూపుచు, సంఘమునకు స్వాతం త్ర్యమునొసఁగుచు, నీ మార్పును క్రమక్రమముగాఁ దీసికొని రావలయును. మతాచార్యకైతవమును మన సనాతన ధర్మమునుండి తొలఁగించితిరా, మహోత్కృష్టమగు ధర్మ మేర్పడును. బోధపడినదా? భారతధర్మముతోఁగూడిన పాశ్చాత్యసంఘమును మీరు నిర్మింపఁగలరా? ఇది సాధ్యమే యనియు జరిగితీరుననియు నానమ్మిక.....భారతదేశమునఁ గేంద్రస్థానమున నొక వలస నేర్పఱిచి, యందు స్వతం

త్రముగా మీరు మీ యాశయముల ననలంబించుట మహా
త్తమవిధానము; తన్మూలమునఁ గ్రమముగా మీ యాశ
యము లెల్లెడను వ్యాపించును. ఇంతలో నొక కేంద్ర
సంఘము నేర్పడి, శాఖోపశాఖలలోఁ గ్రమముగా దేశ
మంతటను వ్యాపింపుఁడు. ప్రస్తుతము మతిధర్మములనే
యాధారముగాఁ గొని యుద్యమము నారంభింపుఁడు. తీవ్ర
మైన యీసంఘ సంస్థానము నిప్పుడు బోధింపఁబోకుఁడు;
ఐనను మూఢ విశ్వాసములనుమూత్ర మూనుమూదింపకుఁడు.
శంకర రామానుజచైతన్యాది పూర్వాచార్యులు చెప్పినరీతి
నెల్లరకును ముక్తిని నెల్లరసమత్వమును నంగీకరించి సంఘము
నుద్ధరింపఁబూనుఁడు.

కార్యదీక్షాదక్షులై (శాఖోపశాఖలతో) దేశమం
తటను నలముకొనుఁడు. కృషిచేయుఁడు, తీవ్రకృషిచేయుఁడు.
ఒరులను నడపునెడ సేవకభావము వహింపుఁడు, స్వార్థరహి
తులుకండు, చురుకుని నింపుని నిండిన మూటలఁ దన్నఁ
డును జెని యూగ్గకుఁడు. తాలిమిని భూమాతనుబోలి వర్తిం
పుఁడు, అపుడు విజయము మిమ్ము వరించును...జాగ్రత!
ఒరులను "సాధింపఁ" బోకుము—ఒరులపై నెన్నఁడును
(అమెరికావారనునట్లు) లేనిపోని యధికారము చలాయింప
కుము—కట్టుపెట్టినము చేయకుము. ఎప్పుడును, నా లేఖలను
నీపేరవ్రాయుచుండుటచే నా యితరమిత్రులపై నీయాధి
క్యము ప్రకటింపఁబోకుము. * నీ వట్టిమూర్ఖుఁడవు కాఁజాల

---

* ఈలేఖ పలువురను సంబోధించుచున్నను నొక్కనిపేరనే
వ్రాయఁబడినదని పాఠకులు గమనింతురుగాక.

వని నేనెఱుంగుదును, కాని నిన్ను వెచ్చరించుట నాధర్మ మనుకొందును. లేనిపోని యాధిక్యము చూపుటచే సంఘ మంతయు నశించును. కృషిచేయుఁడు, తీవ్రకృషిచేయుఁడు; పరహితార్థము కృషిచేయుటగాక దా జీవనము.

కీర్తియనునది కూడదు, వంచనయనునది వలదు, కాపట్యమనునది పనికిరాదు. పరమేశ్వరునియందే నే నెల్లప్పుడును నిర్భరపడియున్నాను, స్వయంజ్యోతి యగు సత్యమునందే సదా నే నాధారపడియున్నాను. పేరుప్రతి ష్ఠలనిమిత్తముగాని, తుదకుఁ బరహితార్థముగాని యాత్మ వంచకుఁడనైతినను వ్యాకులతతో, మనోమాలిన్యముతో, మరణింపకుందునుగాక. లవలేశమైన నవినీతి వలదు, దుస్తంత్ర మణు మాత్రమును బనికిరాదు.

'తటపటాయింపు' వలదు, 'గుప్తసాధనలును' గూడ దుర్మార్గావలంబనములును నెంతమాత్రము కూడవు, రహస్యముగా నొకమూల నక్కి, యే కార్యమును జేయరాదు. గురుదేవునియందుంచిత మీ ప్రత్యేకాభిమానము, నే పథ పాతమును వలదు. వత్సలారా! ధీరులారా! పురోగమన మొనర్పుఁడు. ధనము లభించుఁగాక, లభింపకపోఁగాక. మీకుఁ బ్రేమ కలదా? ఆస్తిక బుద్ధి కలదా? ఉన్నచో మిమ్మడ్డుఁజాలినవారు ముల్లోకములందును నుండరు. అగ్ర సరులుకండు, గమ్యమును బ్రాపింపుఁడు.

ఏమిపై పరీత్యము! తాము నా విజయమునకు దారి చూపితిమనియు నానుకూల్యము గల్పించితిమనియు... తమ

పత్రికలలో వ్రాసికొనుటయా! నిజమే!! అగ్నిరహిత ప్రలాపము!... సమాజిమువారు దా-రి-స్తూ-పి-రి!!...

జాగ్రత! అసత్యమును మోసమునుగూర్చి మెలగువగలిగి వర్తింపుడు, సత్యవ్రతులైయుండుడు—నెవ్వని గానయ్యును నిశ్చయముగా మనము నెగ్గితీరుదుము. నేను లేనని భావించి పనిచేయుడు. మీలోనొక్కబ్రతివ్యక్తిమీదను గార్యభారమంతయు గలదని భావించి పనిచేయుడు. ఏబది శతాబ్దములు మి మ్మవలోకించుచున్నవి, భారతభాగ్యోదయము మీపై నాధారపడియున్నది. అగ్రసరులుకండు! నే నెప్పుడు రాగలనో నాకుదెలియదు. ఇది మహాక్షేత్రము. హిందూదేశీయులు కేవలము స్తుతిచేయవచ్చును, దేని నైనను వారొక దమ్మిడీసియగాజాలరు; అదిగాక స్వయముగా యాచకులగు వారి కెక్కడనుండివచ్చును? మటియు, లోక హితాచరణ సామర్థ్య మిరువది శతాబ్దములనుండి వారియందు లోపించియున్నది. జాతీయత, ప్రజాస్వామ్యము—మున్నగువానినిగూర్చి వారిప్పుడిప్పుడే నేర్చుకొనుచున్నారు. కావున వారిని నేను నిందింపనక్కఅలేదు....ఆశీర్వాదములు.

—మీ నివేకానందుడు.

(62)

30-11-1894.

స్నేహాస్పద—, మన మతసంస్థయందు వ్యవహారమునకు సంబంధించినంతవఱకు మన శక్తిసామర్థ్యములన్నిటిని వినియోగించి తగిన కట్టుపాట్లు నెలకొల్ప

వలయును ; కాని మతవిషయమున నే ప్రత్యేక శాఖా సంప్రదాయములను సృష్టింపకుండునట్లు మెలఁకువతో మెలఁగ వలయును....

ఏ పరమాదర్శములను సాధించుటకును బోధించుటకును శ్రీరామకృష్ణుఁడవతరించెనో వానిని ప్రకటించుటకై యెవ్వరైన నాతని జీవితమును సరిగా ప్రాయఁగలిగిన పక్షమున ప్రాయనిండు, అంతేకాని యాతని జీవితోపదేశములను దికమకచేసి, యెవ్వరు నసాధ్యములు మాత్రము కల్పింపకుందురుగాక....అతని భక్తిజ్ఞానములను ప్రకటించుచు, సర్వమతములనుండియు నాతఁడు గ్రహించిన పరమధర్మములను గూర్చిన యాతని యుపదేశములను.... అనువదింపనిండు. విషయమిది. శ్రీరామకృష్ణుని జీవితము దివ్యజ్యోతి, తదీయ తేజఃప్రసారమున హిందూమత పరమావధినంతయు, సనాతనధర్మపరమాదర్శముల నన్నిటిని యథారూపమున గ్రహింపనగును. వేదశాస్త్రోక్త జ్ఞానమున కంతకును నాతఁడే ప్రత్యక్ష నిదర్శనము. ఋషులును నవతారమూర్తులును నిజముగా వేనిని బోధింపనించిరో యాతత్త్వములనన్నిటిని నీతఁడు తన జీవితమునఁ జూపెను. మతగ్రంథములు వాదమాత్రములు, ఈతఁడో, తదీయాచరణము, అనుభవము. ఈ పురుషుఁడు తనయేఁబదియేండ్లలోనే పంచసహస్రసంవత్సరపర్యంతమగు భారత జాతీయ పారమార్థిక జీవితమునంతను జీవించి, భావిజనసంతతి కాదర్శప్రాయుఁడై యొప్పెను. ద్వైతము, విశిష్టాద్వైతము, అద్వైతమునను నవి యాత్మ వికాసమునఁ గ్రమావస్థలనెడి యాతని సిద్ధాంతమువలననే

వేదము లర్థవంతములగును, శాస్త్రములకు సమన్వయ మేర్ప
డును. అన్యమత నిరూనము ననలంబింపనలయు ననుటగాక
కాక, అన్యమతములును మోక్షమార్గములేయని మనఃపూర్వకముగా నంగీకరింపవలయుననియు, సత్యమే సర్వధర్మములకును మూలాధారమనియు నాతని యుపదేశము. ఈ క్రమమున నత్యంతమనోజ్ఞము, హృదయోత్తేజకమునగు రీతిని యాతని జీవితమును ప్రాయనగును. ఐనను సర్వము సకాలమునఁ బ్రాప్తించును....ఒకరిక్ నిరీక్షింపక మీ కృషిని మీరు సాగింపుఁడు. "వండి వడ్డించిన పదార్థములను దినుటకై వచ్చికూర్చుండు వారనేకులు." జాగరూకతతో మీ యుద్యమమును సాగింపుఁడు. ఆశీస్సులు.

—సదా మీ నిజోగానందుఁడు.

(63)

30-11-1894.

నేఁ బాల్యమున—....శ్రీరామకృష్ణునిగూర్చి ప్రకటింపఁబడిన యద్భుతగాథలనుగూర్చి మీకు నేఁజేయు హితోపదేశమేమన—వానిని, వానిని ప్రాయు మూర్ఖులను మీరొకి రానీయకుఁడు. అవి వాస్తవములేయైనను నీ యువివేకు లన్నిటిని దలక్రిందులు చేయుదురని నానిశ్చయము. లోకమున కాతనిజ్ఞానబోధ యనంతమైయుండ. నిజముగా ననావశ్యక విషయములను, అద్భుతములను బట్టుకొని ప్రాఁకులాడనేల! వానివలన బుజువగునదేమియులేదే! జడమువలన నాత్మ నిరూపితము కాఁజాలదు. ఆత్మ యనుఁడు, పరమాత్మ

యనుఁడు, అమృతత్వమనుఁడు—వీని యునికికిని నీ యద్భుత సంఘటనములకును నేమియు సంబంధము లేదు.... శ్రీరామకృష్ణుని తత్త్వమునుగూర్చియు నాతని వ్యక్తిత్వమునుగూర్చియు బోధింపుము. నీ పిపాసను దీర్చిన యమృత భాండము నోరుల కందఁజేయుము. మిట్టవేదాంతముచేఁ గలవరపడకుము, స్వమతదురభిమానముచే నోరులను గలవరపెట్టకు. ఆశీర్వచనములు. —సదా మీ నివేకానందుఁడు.

(64)

టి మిరికా సంయుక్తరాష్ట్రములు, 30-11-1894.

ఆయుష్మంతుఁడగు—, ముదావహమైన నీలేఖ యిపుడే యందినది. శ్రీరామకృష్ణుని తత్త్వమును నీవవగాహన చేసికొనుట నా కమిత సంతోషకరము. నీదృఢవైరాగ్యమునుఁ గని యెంతయో యానందించు చున్నాను. భగవత్సాక్షాత్కృతి వైరాగ్యము ముఖ్యావశ్యకము. చెన్ననగరము సదా నా కాశాజనకమైయున్నది. భారతదేశమునంతను మించియెత్తు నాధ్యాత్మికతరంగము చెన్ననగరమునుండియే పొలువడునని నేటికిని నా దృఢవిశ్వాసము. ఈశ్వరానుగ్రహమున నీసదాశయములు ఫలించుఁగాక! కాని నాయనా! ఇచటనే చిక్కులు. ఏకార్యమైనను దొందరపడి చేయరాదు—ఇది మొట్టమొదట నీవు గమనింపఁదగిన విషయము. రెండవది మీ యమ్మాయొక్కయు నీ భార్యయొక్కయు మనోభావములు నీకు సమాదరణీయములు. "శ్రీరామకృష్ణుని శిష్యులగు మీరు మీ తల్లిదండ్రుల భావముల నేమంత

పాటించితిరి?'' అని నీవు మమ్మడుగుదువు కాఁబోలును, నిజమే. మహాత్యాగము వలననే మహాకార్యములు సాగునని నే నెఱుఁగుదును—నిస్సంశయముగా నెఱుఁగుదును. భారత మాత తన పుత్రులలో నుత్తమోత్తములు, మహాఋనులు నగు వారి త్యాగమును గోరుచున్నదని నే నెఱుఁగుదును, సందియము లేదు. అట్టివారిలో నొకఁడవగు భాగ్యము నందుదువుగాక యని మనఃపూర్వకముగా నాసించు చున్నాను.

మహాపురుషులు మహాత్యాగము చేయుచుండుటయు జనసామాన్యము వాని సత్ఫలముల ననుభవించుచుండుటయు లోకవిదితము. నీ మోక్షమునకుఁగాను నీవు సమస్తము త్యజించుటొక ఋనకార్యముకాదు. లోకకల్యాణార్థ మాత్మ మోక్షమును సైతము పరిత్యజింప నెంతువా? ఎంచెదవేని సాక్షాత్ భగవానుఁడవు—ఈ విషయము నాలోచింపుము. బ్రహ్మచర్యము నవలంబింపుము, ఇదియే నీకు నాహితోక్తి. నాయభిప్రాయమేమన, సమస్తవిషయసుఖములను విడనాడి, కొంతకాలమువఱకు నీతల్లిదండ్రులవద్ద నుండుము—ఇది ''కుటీచకావస్థ.'' జగద్ధితార్థము నీ మహాత్యాగమునకు నీభార్యను సమాధానపఱుపఁ బ్రయత్నింపుము. దృఢవిశ్వాసము, సర్వవిజయసమర్థమగు ప్రేమానురాగములు, అఖండ నైర్మల్యము—ఇవి నీ కలవడునేని, యచిరకాలమునన్నే ఎజయోపేతుఁడవగుదు వనుటకు నాకిసుమంతయు సందియము లేదు. శ్రీరామకృష్ణుని బోధనలను వ్యాప్తిచేయుటకుగాను నీమనశ్శరీరములను ధారపోయుము, కర్మమేగదా

ప్రథమావస్థ. శ్రద్ధతో సంస్కృతము నభ్యసింపుము; భక్తి సాధనల నవలంబింపుము. నీవు గొప్ప యాచార్యుఁడవు కావలసియున్నది. "తన్నుదాఁ జంపుకొనుట కొకచాకు చాలును, పరులను జంపుటకో, కత్తులును గఠారులును గావలయును" అని నాగురుమహారాజు వచించువాఁడు. నీ వెప్పుడు సంసారమును వీడి యీ మహనీయుని పావననామమును లోకమునకు బోధింపవలయునో నకాలమున నీకవగతమగును. నీ సంకల్పము యోగ్యమైనది, పవిత్రమైనది. భగవదనుగ్రహమున నది సిద్ధించుఁగాక. కాని తొందరపడి యే కార్యమును జేయరాదు. కర్మయోగ భక్తియోగములచే ముందుఁ బవిత్రుఁడవుకమ్ము. దీర్ఘకాలము భారతవర్ష మనేక బాధలఁ బాల్పడినది, ఐనను భగవంతుఁడు దయామయుఁడు. తన బిడ్డలకుఁ జేయూఁత నొసఁగుటకుఁగాను భగవంతుఁడు మఱల ననతరించినాఁడు, పతితభారతవర్షము పునరుద్ధారణ మొందుటకు మఱల నవకాశము లభించినది. శ్రీరామకృష్ణునకుఁ బాదాక్రాంతమైననేకాని భారతదేశము పునరుద్ధారణ నందఁజాలదు. గురుదేవుని జీవితసందేశములు దేశదేశాంతరములలో వ్యాప్తి నొందవలయును, హిందూసంఘమున నవీనయస్థిగతము కావలయును. ఈ కార్యభారమును వహించువారెవరు? శ్రీరామకృష్ణ పతాకమును గైకొని జగత్కల్యాణార్థ మగ్రసరులగు వారెవ్వరు? పేరు ప్రతిష్ఠలను సిరిసంపదలను భోగభాగ్యములను, వేయేల, ఐహికాముష్మికములను సర్వము విడనాడి, దేశమునకు దాపరించిన యీ యాయుధోగతి నరికట్టు వారెవ్వరు? ఏకొలఁదిమంది యువకులో ఆత్మార్పణ

మొనరించినాడు. వారు కేవలము వేళ్లమీఁద లెక్కింపఁదగి
యున్నారు, అట్టివారు మనకు వేలఁదొలదిమంది కావలయును,
వారు వచ్చి తీరుదురు. వారిలో నీవొకఁడవు కావలయునను
వాంఛ భగవానుఁడు కలుగఁజేసియుండు టానందదాయ
కము. భగవత్కార్య నిమంత్రితులమగు లెంతటి భాగ్యము!
అంధకారనిమగ్నమగు జనసహస్రమును బరంజ్యోతిస్సాన్ని
ధ్యము నొందింపవలయునను నీ యాశయ ముత్కృష్టము,
నీ మనోనిశ్చయము నిశ్చయముగా మహనీయము.

కాని నాయనా! లోపమిది: తొందరపడి యే కార్య
మును జేయరాదు. పవిత్రత, సహనము, దీక్ష...వీని
యన్నిటికంటెను ప్రేమానురాగములు—ఇవి యున్నచో,
విజయము నిన్ను వరించును. సమస్తకాలమును నీదియే,
ధీరక తొందర పడనేల? పరిశుద్ధాత్ముఁడవై, నిష్కపటివై
యున్నచో సర్వము చక్కఁబడితీరును. శతఘ్నివలె
సంఘముపైఁబడి, యెల్లెడలను నూతనవికాసమును నూతన
చైతన్యమును గలిగించుటకుఁగాను నీవంటియువకులు వందల
కొలఁదిమంది మనకుఁ గావలసియున్నారు. భగవానుఁడు
నీ యాశయములను సఫలమొనర్చుఁగాక!—ఆశీర్వాదకుఁడు,

వివేకానందుఁడు.

(65)

అమెరికా సంయుక్తరాష్ట్రములు, 26-12-1894.

ధన్యాత్ముఁడును నాప్తుఁడునగు—...క్రైస్తవ ప్రచారక
పత్రికలలో నన్నుగూర్చి ఖండనలు చేయఁబడుచున్నట్లు
వినుచున్నాను, కాని నేను వానివైపుఁజూడనేమూడను. అట్టి

పత్రికలను వేనినిగాని నీవు నాకీఁకఁబంపిన పక్షమున 'బుట్ట దఖలే' వానిగతి. మన యుద్యమమునకుఁగాను కొంచెమూం దోళన మవసరమైనది. వలసినంత జరుగనే జరిగినది. మంచి కానిమ్ము, చెడ్డకానిమ్ము, లోకులు నన్నుగూర్చి చెప్పువిషయ ములకీఁక నెంతమాత్రము నీవు చెవియొగ్గకుము. "సహి కల్యాణ కృత్ కశ్చిత్ దుర్గతిం తాత గచ్ఛతి—మేలు చేసిన వాఁడొకప్పుడును దుర్గతి నొందఁ" డనెడి గీతావాక్య మును దృష్టిలోనుంచుకొని మీపని మీరు సాగింపుఁడు.

అనుదినము జనులిచట నన్నభినందించుచున్నారు. సర్వము మెల్లఁగా జరుగవలయును....వార్తాపత్రికా నింద లనుగాని స్తుతులనుగాని నేను లేశమును లక్ష్యించువాఁడను గానని నీకు నేనిదివఱకే వ్రాసియున్నాను, మఱల వ్రాయు చున్నాను. అట్టివానికి నేను జేయునది దహనసంస్కారము. మీరును ఆపనియే చేయుఁడు. వార్తాపత్రికా ప్రలాపములను గాని ఖండనలనుగాని మీరెంతమాత్రమును బాటింపరాదు. నిష్కపటులై మీ కర్తవ్యము మీరు గొనసాగింపుఁడు. సర్వము చక్కఁబడును. సత్యము జయించితీరును....

క్రైస్తవ ప్రచారకుల యవకతవక వ్రాఁతలను మీరు తృణీకరింపవలయును. వానిని మీరు కన్నెత్తి చూడరాదు....పరిపూర్ణమౌనమే వానికిఁ దగు నిరసనము. మీరును నిశ్శబ్దులై చేయుదురని నమ్ముచున్నాను. ...మీరందఱును నా కౌప్పులని గ్రహింపుఁడు. ఆశీస్సులు.

—సదా మీ వివేకానందుఁడు.

(66)

అమెరికా సంయుక్తరాష్ట్రములు, 1894.

ప్రేమభాజన—, . . . నిష్కాపట్యమే యుత్తమనీతి, గుణవంతుఁడు తుదకు విజయము నందితీరును. . . . వత్సా! నే నెంతటి కార్యనిమగ్నుఁడనైయున్నను, ఎంతదూరమున నున్నను, ఎంతటి ఘనులతో మసలుచున్నను నా మిత్రులందుఁ బ్రతివ్యక్తిని—అతి సామాన్యునిసైతము—జ్ఞప్తిలో నుంచుకొందునని, వారి నాశీర్వదింతునని, వారి శ్రేయమునకుఁగాను భగవంతునిఁబ్రార్థింతునని, సదా నీవు గుర్తింప వలయును. —ఆశీర్వాదకుఁడు, వివేకానందుఁడు.

(67)

ఓం నమో భగవతే శ్రీరామకృష్ణాయ!

1894.

ప్రియుఁడా—, అచటి సమాచారమంతయు నీ లేఖ మూలమునఁ దెలియుచున్నది. . . . కలిగిన విపత్తు సంతాపకరము, ఈశ్వరసంకల్పమటులున్నది. ఇది కర్మక్షేత్రము, భోగాంగణముకాదు. తన పనియైనంతనే ప్రతివ్యక్తియు స్వస్థానమునకు వెళ్లును—కొందఱు ముందు, కొందఱు వెనుక. అంతే. . . గతించెను—సరి, భగవదిచ్ఛ యటులున్నది! శ్రీరామకృష్ణ జన్మోత్సవ మతిశైభవముగా జరిగినదను వార్త ముదావహము; ఆతని నామ మెంత వ్యాప్తిచెందిన నంత మేలు. కాని మన మొకవిషయమును గుర్తింపవలయును—పేరు ప్రతిష్ఠలనిమిత్తము కాక, లోక

మున కర్తవ్యావశ్యకమగు సందేశముల నొసఁగు నిమిత్తము మహాత్ముల నావిర్భవింతురు, కాని వారియనుచరులు వారి బోధలను గంగలోఁ గలిపి, వారి నామములను నిలువఁబెట్టు టకై ప్రాఁకులాడుచుందురు, అందులకై కలహించుచుం దురు—ఇదియే లోకుల ధోరణి. జనులాతని (గురుదేవుని) పేరు ప్రతిష్ఠల నంగీకరించినను మానసమును నాకొక్కటియే, కాని యాతని బోధనలు, ఆతని జీవితము, ఆతని దివ్యసందేశము నిఖిలజగద్వ్యాప్తి నొందఁ దోడ్పడఁ బ్రాణములు ధారపోయుటకు సంసిద్ధుఁడను. ఒక విషయము. పూజాలయ విషయమున నా కనితభయము. స్వతఃఅందు దోష మేమియు లేదు, కాని కొందఱు దానితోడిదే లోకమనియు, అదియే పరమార్థమనియుఁ బూర్వపు ఛాందసమును మఱలఁ బాదుకొల్ప నుద్యమించుచుందురు—ఇదియే నా భయము. అగ్గరహితమైన యీ పురాతనకలాపములను బాహ్యాచారము లను బట్టుకొని వారెందుకుఁ బ్రాఁకులాడుచుందురో నే నెఱుఁగుదును. వారి యుత్సాహము, శక్తిసామర్థ్యములు, కర్మాచరణమును గొంకించుచుండును, కాని ప్రకటన చూర్ణమును గానక, గంట వాయించుట మున్నగు కార్యములతో వెలు వడుచుండును.

నేను మీకొక నూతనాశయమును దెలుపుచున్నాను. దానిని మీరు కొనసాగింపఁగలుగుదురేని మీరు ధీరులనియు, సేవానిరతులనియు నన్నెదను. కొన్ని చిత్రప్రదర్శకదీపములు, గోళములు, భూగోళపటములు, కొన్ని రసాయనద్రవ్యములు మొదలైనవి సంపాదింపవలయును. తరువాత మీకు వలసి

నది యొక పెద్దకుటీరము. అటుపిమ్మట మీరు కొందఱు పేదలను చేరదీసి, వారికి జ్యోతిశ్శాస్త్రము, భూగోళ శాస్త్రము మొదలైనవానియందుండి పటములను చూపి, పిమ్మట శ్రీరామకృష్ణునిగూర్చి బోధింపుడు. వివిధదేశములలో నేమి జరిగినదో, జరుగుచున్నదో, లోకమెట్టులున్నదో —మొదలగు విషయములను గుర్తింపజేయఁ బ్రయత్నింపుడు. నిరక్షరాస్యులు —నిరుపేదలు—మీ కచట వేలకొలఁదిమంది దొరకుదురు. ఉదయమో, మధ్యాహ్నమో, సాయంకాలమో, వెళ్లి వారికి సంగతులను దెలుపుడు. పుస్తకాదులు పనిచేయవు—వాగ్రూపమునఁ జే వారికి బోధింపుడు. పిమ్మట మెల్లఁగా మీ కేంద్రముల నభివృద్ధిచేయుఁడు. ఈ పనియంతయు మీరు చేయఁగలరా? లేక కేవలము గంటలు వాయించుటయేనా?

...(గురుదేవుని) భక్తురాండ్రు కొందఱు వితంతువులను శిష్యురాండ్రుగాఁ జేయలేరా? వారికి రవంత విద్యాగంధము మీరు కలుగఁజేయలేరా? ఇంటింటికిఁ దిరిగి శ్రీరామకృష్ణునిగూర్చి బోధించుచు, దానితోఁబాటు పేదలకు విద్యగఱపుటకై వారిని మీరు బయటికిఁ బంపలేరా?...

రండు! ఈ కార్యార్థము కంకణము గట్టుకొనుఁడు. కల్లబొల్లిమాటలకును నిరర్థక కర్మకలాపములకును గాలము గాదిది, వత్సా! నీవిపుడు కార్యాంగణమున దిగి పనిచేయవలయును....

ఇది బహువిచిత్రదేశము. ఇపుడిచట వేసవికాలము—నేఁడుదయమిచట వంగదేశములో వైశాఖమాసమున

నెంత యుక్కా పెట్టునో యంత యుక్కా పెట్టినది, ఇంతలోనే యలహాబాదులో మాఘమాసమున నెంత చలివేయునో యంత చలి వేయుచున్నది! నాలుగు గంటలలోనే యంతటి వ్యత్యాసము! ఇచటి భోజనశాలలు వర్ణనాతీతములు. భోజనమునకు జెల్లింపనలసినదాని నటుంచి, దినమున కొక గది కైదు వేలరూపాయిలపట్టుకు నద్దినీయవలసిన వూటకూటి యిల్లు న్యూయార్క్‌లోగాని గలదు. భోగవిషయమున నీ దేశమున కెనయగు దేశము ఐరోపాలోగూడ లేదు. ప్రపంచమంతటియందును నిది మహాభాగ్యవంతమైన దేశము, ఇచట డబ్బు నీటివలె వ్యయమగును. నే నెన్నడో కాని యీ హోటళ్లలో నివసింపను, కాని తఱచుగా నిచటిమనుల కతిథినై యుందును. వారికి నేను భాగుగా దెలిసినవాడను. దేశమంతటికి నిపుడు నేను బరిచితుడను, అందుచే నే నెచటికి వెళ్లినను నత్యంతాదరముతో వారు నన్ను దమగృహములకు గొనిపోవుచుందురు....వారి యిల్లు షికాగోలో నా కేంద్రము. ఆతనిభార్యను నేను 'అమ్మా' యని పిలుతును. ఆతనికుమార్తెలు నన్ను 'అన్నా' యందురు. అంతటి దయానిలయము, నంతటి పావనమునగు కుటుంబము నెచటను గానము. కాని చూ, నాయనా! భగవంతుడు తన కటాక్ష పరంపరలను వారిపై నెందులకుం బూపును? ఆహా! వారెంతటి దయామయులో! ఫలానిచోట నొక పేదవాడు బాధపడుచున్నాడని వినిన జాలును. వానికి నన్నవస్త్రముల నొసగి యే దేని యొక యుద్యోగమును బూపుటకై సకుటుంబముగా వారు పెడలుదురే! ఇక మనమేమి చేయుచున్నాము?

ఈ దేశీయులకుఁ బుస్తకాదిసామగ్రియుఁ గలదు. కాని వెల చాల హెచ్చు. అదే మూల్యమునకు మీ కైదు రెట్ల వస్తువులు కలకత్తాలో దొరకును. అనఁగా విదేశీయ వస్తువులను దమ దేశములోనికి వీరు దిగుమతి కాసీయరు. వానిపైన విశేషమైన సుంకము విధింతురు, అందువలన ధర యమితముగాఁ బెరిగియుండును. ఐనను వీరు బట్టలు మొద లైనవాని నంతగాఁ దయారుచేయరు. యంత్రములను బని ముట్లను నిర్మింతురు; మఱియు గోధుమలు, వస్త్రు, ప్రతి మొదలైనవాని నుత్పత్తిచేయుదురు—ఇవి చాల చౌకగా నుండును.

...ఇచటఁ బలువిధములైన పండ్లు దొరకును; అనఁటి, నిమ్మ, జాము, ఆపిల్, బాదము, ద్రాక్ష—యీ పండ్లు విస్తార ముగా దొరకును; ఇవిగాక యితరఫలము లనేకములు కాలిఫోర్నియానుండి వచ్చును. అనాసపండ్లు పుష్కలముగా దొరకును. కాని మామిడి మొదలైనపండ్లు మాత్రము దొరకవు.

...శిష్యులు—ప్రచండదీక్షాదక్షులగు యువకులు—కొందఱు మనకుఁ గావలసియున్నారు,—తెలిసినదా? బుద్ధి మంతులు, ధైర్యశాలులునగువారు—యమాలయమునకుఁ బోవుటకైనను వెనుదీయనివారు—సముద్రము నీఁదివేయు టకు సంసిద్ధులగువారు—ఇట్టి యువకులు మనకుఁ గావలసి యున్నారు. బోధపడినదా? స్త్రీలును బురుషులును వందల కొలఁదిమంది యిట్టి వ్యక్తులు మనకుఁ గావలసియున్నారు.

ఇందులకై యావచ్ఛక్తిని వినియోగించి ప్రయత్నింపుఁడు. సంకోచింపక నిరభ్యంతరముగా జనులచే మన యాశయములఁ నవలంబింపఁజేసి వారికి మనశిక్షణమును దరబియతుచేయుఁడు.

...అంతయుఁ గ్రమముగాఁ జక్కఁబడును. ఊరక లేఖలు వ్రాయుచుఁ గూర్చుండుటకు నాకుఁ దగినంత వ్యవధి లేదు. ఉపన్యాసాది విషయమునకైనను ముందుగా వానికై యాయిత్తపడను. నేను వ్రాఁతమూలకముగాఁ జేసిన దొక్కే యుపన్యాసము, దానిని మీరు ముద్రించినారుగదా. మిగత వానిని సమయస్ఫూర్తిపై నిర్భరపడి యాశువుగనే చేయుదును—గురుదేవుఁడే నాకాధారభూతుఁడు, కలముతోడను గాగితముతోడను నాకుఁ బనియేలేదు. డిట్రాయట్‌లో నొకప్పు డేకధారగా మూడుగంటలసే పుపన్యసించినాను. ఈ ప్రుల్లయ్యనద్ది నింత సరకున్నదా యని—యొక్కొక్కప్పుడు నా విజయమునకు నాకే యాశ్చర్యమగుచుండును!...

సమాజమునకు—లోకమునకు—మనము గగుర్పాటు కలిగింపవలయును, ప్రకంపనము గలిగింపవలయును. కల్లబొల్లిమాటలును శుష్కకర్మకలాపములును బనికిరావు. కర్మకలాపములు గృహస్థులకుద్దేశింపఁబడినవి. భావప్రవాహములను జగద్వ్యాప్తిచేయుటే మీ కర్తవ్యము. ఈ కార్యమును మీరు సాధింపఁగలరా? ఐనచో భయములేదు...

వలయునది శీలనిర్మాణము,—శీల మేర్పడనిండు, అప్పుడు నేను మీ నడుమనుందును. తెలిసినదా? స్త్రీలును బురుషులును—మనకొక్క వేయిమంది సన్న్యాసులు, కాదు,

పదివేలమంది—ఇరువదివేలమంది—సన్న్యాసులు కావలసి యున్నారు. మన తల్లులు—ఏమి చేయుచున్నారు? ఏమైనను సరియే, మన యాశయముల నవలంబించువారు మనకుఁ గావలసియున్నారు. వెళ్లి వారితోఁ జెప్పుడు, మనఃపూర్వకముగా, స్వయముగా, మీరు ప్రయత్నింపుఁడు. గ్భహస్థ శిష్యులుకాదుసుమీ, మనకుఁ గావలసినవారు సన్న్యాసులు. మీలోఁ బ్రతివ్యక్తియు నొక వందమందిని— విద్యావంతులగు యువకులను — మూర్ఖులనుగాదుసుమీ — ముండిత శిరస్కులను జేయవలయును. అపుడు మీరు ధీరులని తలఁతును. లోకమున మనము కల్లోలము గలిగింపవలయును. నిర్లక్ష్యభావమును విడిచి, యువకులారా! నడుములు బిగియింపుఁడు, లెండు! కలకత్తా చెన్ననగరములనడుమ విద్యుద్వేగముతో మీరెల్లు పర్యటనములు చేయుదురో, నేను జూడవలయును. అందందుఁ గేంద్రములను నెలకొల్పుఁడు. సదా జనులను వశపఱచుకొని వారిచే మీ యాశయముల నవలంబింపఁజేయుచుండుఁడు. స్త్రీలు కానిండు, పురుషులు కానిండు, వాంఛించిన వారికెల్ల—ప్రతివ్యక్తికిని—సన్న్యాసము నొసగుఁడు, అపుడు వచ్చి నేను మీనడుమ నుందును. ఆధ్యాత్మికమహోత్తుంగతరంగము వెలువడుచున్నది, కనుఁడు —ఆ మహనీయుని కటాక్షమున—హీనులు మహనీయులగుదురు, అజ్ఞులు పండితవరేణ్యుల కాచార్య లగుదురు: "ఉత్తిష్ఠత జాగ్రత ప్రాప్యవరా న్నిబోధత—లెండు, మేల్కొనుఁడు. గమ్యప్రాప్తిపర్యంతము నాఁగవలదు." అనవరతవికాసమే జీవనము, సంకోచమే మరణము. సదా

స్వసుఖమునకుఁగాను బ్రాఁకులాడుచుండు నలసులకు నరకమున
నైనను దావులేదు. సర్వభూతహితుఁడై, సర్వభూతదయా
మయుఁడై, తనకు నరకము ప్రాప్తించిననుసరియే యనువాఁ
డవ్వఁడో—వాఁడే శ్రీరామకృష్ణుని బిడ్డఁడు; "ఇతరే
కృపణాః"—ఇతరులు కృపణులు, అల్పులు. ఈ మహో
త్కృష్టసమయమున ధీరుఁడై నిలిచి, యీ మహనీయుని
సందేశము నింటింటను, వాడవాడలందును, ఊరూరను
నెవ్వఁడు వ్యాప్తిచేయునో వాఁడే నా సోదరుఁడు, వాఁడే
శ్రీరామకృష్ణుని ప్రియసుతుఁడు. ఇదియే నిదర్శనము—రామ
కృష్ణుని బిడ్డఁడగువాఁడు స్వలాభము నాసింపఁడు, ఆత్మహిత
మును జూచుకొనఁడు. ప్రాణాత్యయేఽపి పరకల్యాణ
చికీర్షవః—ప్రాణాంతమున నైనను సరియే, అట్టివాఁడు పర
కల్యాణము నొనఁగూర్పనభిలషింతురు." ఎంతసేపు, "మన
కాయుష్యము, మనకారోగ్యము" ననుకొనుచు, స్వసుఖ
మును జూచుకొను సోమరులకు మన సమాజమునఁ దావు
లేదు; అట్టివారి నావలకు దయచేయనిండు. గురుదేవుని
సచ్చరిత్రము, నాతనిబోధల, నాతని మతతత్త్వములను
వ్యాప్తిచేయుఁడు. ఇదియే సాధన, ఇదియే యారాధన,
ఇదియే మార్గము, ఇదియే గమ్యము. లెండు! మేల్కొ
నుఁడు! మహోత్తుంగతరంగము వెలువడుచున్నది! అగ్ర
సరులుకండు! ఆచండాలము సమస్తస్త్రీపురుషులు నాతని
దృష్టిలోఁ బరమపవిత్రులే. ముందంజవేయుఁడు! వెనుకకుఁ
జూడకుఁడు! పేరు ప్రతిష్ఠలనుగాని, భక్తిముక్తులనుగాని
కాంక్షించుట కిపుడు వ్యవధిలేదు! మటియొకప్పుడు వీని

మాట చూచుకొందముగాక. ఇవు డీజన్మమున నాతని దివ్య చారిత్రము. నాతనీ మహో త్తమజీవితము, నాతని యనంత భావముల నఖండవ్యా ప్తి చేయుదముగాక. ఇదియే మన విధి, ఇదియే మనక ర్తవ్యము! ఆతని పవిత్రనామము చెవిని బడినంతనే క్షుద్రకీటకమైనను సరియే, దివ్యత్వము నొం దును, ప్రత్యక్షముగాఁ బొందుచున్నది—మీకు గోచరిం చుటలేదా ? ఇది వా స్తవముకాని యెకసక్కెముగాదు, అవివేకముగాదు, పసిపాపల ప్రలాపముకాదు. "ఉ త్తిష్ఠత! జాగ్రత!—లెండు, మేల్కొనుఁడు!" జయపరమేశ్వర! పరమేశ్వరుఁడు మనకుఁ బ్రాపైయున్నాఁడు. ఇంతకంటె నేను వ్రాయఁజాలను.—పురోగమన మొనర్పుఁడు! ఈ లేఖ నెవ్వరు చదివినను వారికి నాభావములు హృద్గతమగును! శ్రద్ధవహింపుఁడు! అగ్రసరులు కండు! జయ! పరమేశ్వర! ...ఎవ్వరో నన్నిట్లు వ్రాయఁబురికొల్పుచున్నారని—కాదు —వ్రాయించుచున్నారని తోఁచుచున్నది. పురోగమన మొనరింపుఁడు! జయ! పరమేశ్వర! ఎల్లరును ముగ్ధులై పోవుదురు! మెలఁకువ గలిగియుండుఁడు! అతఁడు వేంచేయు చున్నాఁడు! ఆతని సేవింప సంసిద్ధులగువారియందు—కాదు, ఆతని బిడ్డలను, దీనులను, పతితులను, అధఃకృతులను, ఆర్తులను, సమ స్తజీవులను—సేవింప నెవ్వరు సంసిద్ధులగు దురో వారియందు—ఆతఁ డావిర్భవమునొందును, వారి నాల్కపై సరస్వతి తాండవించును, సర్వశక్తి స్వరూపిణి యగు జగన్మాత వారి హృదయసింహాసనమున నధివసించును. శ్రద్ధావిరహితులు, నా స్తికులు, వ్యర్థులు, దాంభికులును నా

మహనీయునకు గ్వాజనమని చెప్పుకొనుటయా ?...

—ఆవ్తుఁడు, వివేకానందుఁడు.

మఱియొకమాట....సంఘమనఁగాఁ బరిశ్రమవిభాగ మని భావము. ప్రతివ్యక్తియుఁ దనవంతు పని తాను జేయును —ఇట్టి విభాగముల నేకీభవించుటచే సమన్వయాదర్శము సిద్ధించును.... —నివేదితాదేవి.

(68)

షికాగో, 1894.

ప్రేమాస్పద—, ... నా ప్రతిష్ఠ యిపు డుచ్చస్థితి నంది యున్నది. గురుదేవుని సంకల్పమటులున్నది, నేనేమి చేయుదును ? దీనిని జూచి...కండ్లలో నిప్పులు పోసికొను టూతని యవివేకము. ఉపేక్షితవ్యం తద్వచనం భవత్స దృశానాం మహాత్మనాం, అపి కీటదంశన భీరుకా వయం రామకృష్ణతనయాస్తద్ హృదయరుధిర పోషితాః. "అలోక్య సామాన్య మచింత్యహేతుకం నిన్దన్తి మన్దాశ్చరితం మహాత్మనామ్." * — ఇత్యాదీని సంస్మృత్య తూష్ణీమ్ భూయం జాల్మః.— (ఆతని మాటలను నీవంటి ఘనులు పాటించుట పాడిగాదు. రామకృష్ణహృదయరుధిర పోషితులము—ఆతని బిడ్డలము, మనము—క్షుద్రకీటకములను జూచి జడియుటయా? "మహాత్మలలోకాతీత సచ్చరిత్రమును సచింత్యాశయములను మందులు నిందింతురు"—ఇత్యాది వచనములను స్మరించి యీ యవివేకిని క్షమింపుము.) ఈ

* కాళిదాసుని కుమారసంభవము.

దేశీయుల పరిశీలనశక్తి వికాసము నొందు టీశ్వరసంకల్పము. ఈశ్వరపురోగమనమే నరికట్టఁగలవారెవ్వరు ? నా కేపీఠను బ్రతిష్ఠయు వలదు—అపౌరుషవాణినై యుండుటయే నా యభిమతము—నానామముతోడను వ్యక్తితోడను నిమిత్తము లేక నా భావములు వ్యాప్తినొందుటయే నా యభిమతము. నన్నెవ్వరును సమర్థింపనక్కఱలేదు—కోఽహం తత్ప్రాదప్రసరం ప్రతిరోద్ధుం సమర్థయితుం వా, కే వాన్యే ? తథాపి మమహృదయ కృతజ్ఞతా తాన్ ప్రతి. —(వాని పురోగమనము నరికట్టుటకుఁగాని, దానికిఁ దోడ్పడుటకుఁగాని నే నెవ్వఁడను ? ఇతరులుమాత్ర మెవ్వరు ? ఐనను వారికి మనఃపూర్వకముగాఁ గృతజ్ఞుఁడను.) ''యస్మిన్ స్థితో న దుఃఖేన గురుణాపి విచాల్యతే''—నైషః ప్రాప్తవాన్ తత్పదవీమితి మత్వా కరుణాదృష్ట్యా ద్రష్టవ్యోఽయమితి—(''ఏ స్థితియందు నెలకొనియున్నచో, మానవుఁడెంతటి మహా దుఃఖము కలిగినను జలింపఁడో'' (గీత)—ఆస్థితి నాతఁడు పొందలేదు—అని గ్రహించి యాతనిఁ జూచి జాలిపడుము.) ఈశ్వరానుగ్రహమున యశోవాంఛ నా హృదయమున నింకను బ్రవేశింపలేదు, ఇఁక బ్రవేశింపదనియుఁ జెప్పఁగలను. నేను నిమిత్తమాత్రుఁడను. ఈ దూరదేశమున నన్ను నిమిత్తముగాఁ జేసికొని పరమేశ్వరుఁడు జనసహస్రములహృదయములలోఁ భారమార్థిక చిత్తవృత్తిని బురికొల్పుచున్నాఁడు. ఇచట వేలకొలఁదిమంది స్త్రీ పురుషులు నన్ను బ్రేమింతురు, గారవింతురు....''మూకం కరోతి వాచాలం పఙ్గుంలఙ్ఘయతే గిరిమ్—మూఁగవానిని వాఁడు మహావక్తను జేయును, కుంటి

వానిచేఁ బర్వతములు దాఁటించును.'' ఆహా! యేమి నాని కటాక్షమహిమ! నే నెచటకు, ఏపురమునకు, వెళ్లినను, అచట కోలాహలము! నాకు వారు ''హిందూ ఝుంఝూ మారుతము'' (The Cyclonic Hindu) అని పేరుపెట్టిరి. ఇదియంతయు వాని సంకల్పమని—నే నపౌరుషవాణినని—గుర్తింపుఁడు. *

ఇంగ్లాండునకుఁ గాని, యిలలో మఱియేతావునకుఁ గాని నే నెపుడు వెళ్లెదనో—వెళ్లెదనో లేదో—అల పరమేశ్వరున కెఱుక. పరమేశ్వరుఁడే సర్వము నాయిత్తము చేయును.

ఇక్కడ నొక చుట్టుఖరీ దొకరూపాయి. గుఱ్ఱపు సారటులో నెక్కినఁ జాలును, మూడురూపాయి లీయవలయును; ఒక కోటివెల నూఱురూపాయిలు; ఒక దినమునకుఁ బూటకూటియింటియద్దె తొమ్మిదిరూపాయిలు. ——సర్వము పరమేశ్వరుఁడే సమకూర్చుచున్నాఁడు.... నా కేమియుఁ దెలియదు. అంతయు వాని విలాసము. ''సత్యమేవ జయతే నానృతం, సత్యేనైవ పన్థావితతో దేవయానః—అనృతముకాదు, సత్యమే జయించునది. సత్యముననే దేవయానమార్గము నెలకొనియున్నది.'' నీవు నిర్భయుఁడవైయుండుము. జడియుచుఁ దన్ను దాను సమర్థించుకొనఁ జూచువాఁడు పిటికిపంద. మీలో నెవ్వరును నన్ను

* తిరస్కారమును వ్యక్తినిగాక జనులు తన భావములను గణింపవలయునని స్వామిభావము.

సమర్థింప నడుముగట్టుకొన నక్కఱ లేదు. చెన్నపురిని గూర్చియు రాజపుత్రస్థానమునుగూర్చియు నా కపుడపుడు సమాచారమంతయుఁ దెలియుచున్నది, . . . పదునాలుగు వేల మైళ్ళ పర్యంతము గమనింపఁగల కన్నులు కలవు. వాస్తవము, ఉండుఁడు, సర్వము సకాలమున—పరమేశ్వరసంకల్పానుసారము—సుప్రకాశితమగును. ఈశ్వరవచనము మిథ్యకాదు. నాయనా! కుక్కలు, పిల్లులును బోల్లాడుకొనుచున్నచో నెవ్వరైనను దుఃఖింతురా? కావున సామాన్య లొండొరులను జూచి యసూయపడుచున్నచోఁ, గొట్లాడుకొనుచున్నచో, నీవు కలవరపడనేల? అభాగ్యమీభూవరణము వీడుచున్నదనియు, (భారతభాగ్య) భానూదయ మగుచున్నదనియు నాఱు నెలలనుండియుఁ జెప్పుచున్నాను. క్రమక్రమముగా నైనను నిశ్చయముగా, నావరణము తొలఁగుచున్నది—సకాలమున నీకుఁ దెలియఁగలదు. అంతయుఁ బరమేశ్వరవిలాసము. హృదయాంతర్గతవిషయముల నన్నిటిని వెల్లడింపఁజాలము. ఇవన్నియు వ్రాయఁదగినసంగతులుకావు.... మన నౌక సక్రమముగనే నడచుచున్నది, సంశయింపకుఁడు, చుక్కానిపట్టు వీడకుఁడు, కొంతకాలముపట్టును, వేఁచేమియుఁ గాదు. నాయనా! నాయకుని నిర్మింపఁగలమా? ఎవ్వఁడైనను జన్మతఃనాయకుఁడై పుట్టవలయును. బోధపడినదా? నాయకత్వము వహించుట బహుకష్టసాధ్యము. "దాసస్య దాసః"—(నాయకుఁడగువాఁడు) దాసానుదాసుఁడై యుండవలయును, వేయి (వేర్వేఱు) మనస్సులను సముదాయింపవలయును. అణుమాత్రము నసూయ కెడమీయరాదు,

స్వార్థపరత్వము కలవైనను బనికిరాదు. ఈ గుణములున్నచో, నీవు నాయకుఁడవు కాఁగలవు. మొదటిది జన్మసిద్ధమగు యోగ్యత, రెండవది స్వార్థరాహిత్యము—ఇవి నాయక లక్షణములు. అంతయుఁ జక్కఁగనే నడచుచున్నది, సమస్తము చక్కఁబడితీరును. గురుదేవుఁడు సరిగనే వల పన్నుచున్నాఁడు. అదేవిధముగా నుపసంహరించుచున్నాఁడు—"వయమనుసరామః, వయమనుసరామః, ప్రీతిః పరమసాధనమ్—అనుసరించుటయే మనవంతు, ప్రీతియే పరమసాధనము." విజయశీలమగునది ప్రీతి—ప్రేమ. ఊరక కలవర పడినఁ బ్రయోజనము లేదు—ఉండుఁడు, నిదానింపుఁడు,—కాలమి విజయము నంది తీరును....

నాయనా! యథాప్రకారముగనే సర్వము సాగనిమ్ము, ఏ సంప్రదాయమునుఁ—ఏ బాహ్యాచారమును—ఆవశ్యకము గాకుండునట్లు మాత్రము చూడుము—అనేకత్వమున నేకత్వదర్శనమునకుఁ, సర్వమతసమభావమునకు, ఇసుమంతయు భంగము కలుగకుండునట్లు చూడుము, సర్వమతసమదర్శనమున కావశ్యకమగునో, సమస్తము త్యజించి వేయనలయును. నేనున్నను, గతించినను, భారతదేశమునకు వచ్చినను, రాకున్నను ఈ విషయమును సదా దృష్టిలో నుంచుకొనుఁడు—అన్యమతసహనముతోనూరకుండుటకాదు. సర్వమతములును మోక్షమార్గములేయని మన మాచరణ పూర్వకముగా బోధింతుము. ఇతరులహక్కుల నేమాత్రమును నిరసింపకుండుటకుఁగాను మీరు జాగరూకులు గావలయును. మహానౌక లా నుడిగుండములోఁ బడి మునిఁగిపోయి

నవి. పక్షపాతరహితము, అభిమానరహితమునగు నఖండ శ్రద్ధాభక్తులను మనము చూపనలయును.—ఈ సంగతి మఅవకాడు. భగవదనుగ్రహమున సగ్వాము చక్కబడును. ...ప్రతివ్యక్తియుఁ దాను నాయకుఁడు' కాఁదలఁచును, కాని నాయకత్వము జన్మసిద్ధ మనుసంగతి జనులు గ్రహింపఁజాల కున్నారు. ఇదియే యన్ని చిక్కులకు, నల్లరికిని మూల కారణము....

మన తల్లులందఱును క్షేమముగా నున్నారను కొందును....తల్లి యెక్కడనున్నది? అట్టి మహోదార స్వభావముగల తల్లులు మనకొక వేయిమందిగలుగునను గావలసి యున్నారు....ఎల్లరును మనకుఁ గానలసియున్నారు. మన గురుదేవునియందు మన కెట్టినమ్మకమున్నదో, యట్టి నమ్మ కమే యెల్లరను గలిగియుండనక్కఱలేదు. సర్వవిధములను దౌర్జన్యమును సౌజన్యముచే మనము జయింపవలయును.... మేము సన్న్యాసులమను నహంభావమే సన్న్యాసులను వలగొను మహాపాతకము, ప్రారంభస్థితియం దిట్టి యహం భావమునకుఁ గొంతవఱకుఁ బ్రయోజన ముండఁగాక, కాని సాధకుఁడు పక్వావస్థ నొందినంతనే దానికిఁక దావులేదు. వీఁడు గృహస్థుఁడు, వీఁడు సన్న్యాసియు ననెడి భేదదృష్టి కూడదు—అభేదదృష్టిగలవాఁడే నిజమైన సన్న్యాసి....

చేతఁ జిల్లిగవ్వలైనను లేని దైవదాఱుగురు బాలు రారంభించిన యుద్యమము—నేఁడిపుడింత మహావేగముగా విజృంభించుచున్న యుద్యమము—బూటకమా, భగవ దిచ్ఛయా? అగుచో నెల్లరను స్వపక్షాభిమానము, నసూ

యను విడనాడి సంక్షోభావముతో వర్తింతురుగాక. విశ్వమానవమత మనునది—విశ్వమానవధర్మ మనునది—స్వపక్షాభిమానమూలమునను గతులమూలమునను వెలువడఁజాలదు.

"తలఁచినంతనే తాతపెండ్లియా?" యనున ట్లైవ్వగైనను దలఁచిన మాత్రముననే మహోత్కర్షలు కాఁజాలవనియుఁ, బరమేశ్వరుఁ డెవ్వరి నుద్ధరించునో వారే వృద్ధిపొందుదురనియు, నెవ్వరి నణఁచునో వారే కూలుదురనియు నెల్లరు నొక్క నిమేషము గ్రహించినఁ జాలును, సమస్తబాధలును దుదముట్టును. కాని యీ యహంభావ మెచటికిఁ బోవును?—గడ్డిపోఁచనైనను గదపఁజాలని నిస్సారనిరర్థకావహంభావము—"నే నెవ్వరిని బైకి రానీయ" నను నహంభావము—ఎంత హాస్యాస్పదము! ఇట్టి ద్వేషభావమే, పదుగురి నేకీభవించి పనిచేయఁజాలకుండులటయే, బానిసజాతుల నైజము. కాని మనము దీనిని దొలఁగించుకోవలయును. పరమనికృష్టమైన యీ యసూయయే మనలను బట్టి పీడించుచున్నది....ఇతరదేశములకు వచ్చి చూచినచో, మీకిందలి సత్యము బోధపడఁగలదు. ఈవిషయమున మన నిర్భాగ్యులీ దేశములోని నీగ్రో బానిసలకు సరివత్తురు—వారిలో నొక్కఁడు కాసంత పైకివచ్చినచో, నాధిక్యముపొందినచో, నితరులందఱును వానిపైఁ గత్తికట్టి తెల్లవారితోఁజేరి వానిని గూలఁద్రోయ విశ్వప్రయత్నము చేయుదురు....

ఏమైనను, ఎటులైనను, ఈ యసూయ మాత్రము మనలోఁ బ్రవేశింపకుండుటకుఁగాను మనము జాగరూకులము

గావలయును. ఇందులకై బద్ధదీక్షితులము గావలయును. మనము పదుగురమైయున్నను దుద కిరువురమైయున్నను సరియే, వలయునది సౌశీల్యము....భగవంతుడే మన యోగక్షేమములను వహించును—మీ రా విషయమై బెంగ పెట్టుకోనక్కఱలేదు....గురుదేవుని నామమును మనము రాజపుత్రస్థానమునను బంజాబునను సంయుక్తపరగణాలలోను జెన్నరాష్ట్రములోను నితరరాష్ట్రములలోను వ్యాప్తిచేయ వలయును. ఔను, "ప్రాణభయము కలిగినను రఘువంశీయులు తమ వాగ్దానమును నెఱవేర్ప వెనుదీయరు" అని చెప్పఁజాలు ధీరులు నేఁటికిని గల రాజపుత్రస్థానమున వ్యాప్తి చేయవలయును.

విహంగము వియ్యస్థలమున నెగురుచు, నొక మహోన్నతస్థానమును జేరి ప్రశాంతముగా నటనుండి నేలను బరికించును. నీవట్టి తావును జేరితివా! ఇతరులకు బోధించుట కా తావును జేరినివాని కధికారము లేదు....

క్రమముగా నిచట శీతల మంతరించుచున్నది...శీతకాలమున నిచట శరీరము విద్యుచ్ఛక్తిమయమగును. కరచాలనము (Shake hand) చేయునెడ శబ్దసంయుతమగు ప్రకంపనము గలుగును. ప్రేలితోడనే వాయువు (Gas) ను వెలిఁగింపవచ్చును. ఈ శీతకాలమునుగుఱించి మీ కిదివఱకే వ్రాసియున్నానుగదా. దేశమునందంతటను బర్యటనములు చేయుచున్నాను, కాని మికాగో నా "మఠము"; పర్యటనానంతర మెప్పుడు నచటికి వెళ్లుచుందును. ప్రాచ్యభూమికి

వచ్చుటకై యీయి త్తపడుచున్నాను. నా నాక యెప్పుడు దరిఁజేరునో నారాయణునకెఱుక.....

నిజమే, నాయనా! సన్న్యాసికిని గృహస్థునకును భేదము మిథ్యయే. "మూకం కరోతి వాచాలమ్—మూఁగ వానిని వాఁడు మహావక్తను జేయును." నాయనా! ఏ పుట్టలో నే పామున్నదో యెవరికెఱుక!....—సదా మీ యాప్తుఁడు,

—నివేకానందుఁడు.

*(69)*

ఓం నమో భగవతే శ్రీరామకృష్ణాయ !

1894.

చిరంజీవి యఖండానందునకు—...జాగ్రత్తగా సంస్కృతము, నాంగ్లము నభ్యసింపుము....

క్షేత్రీనగరమున నింటింటికిని వెళ్లి నిమ్నజాతులకును బేదలకును మతధర్మములను బోధింపుము. మఱియు భూగోళ శాస్త్రము మొదలైన భౌతికశాస్త్రములను గూర్చి వారికి నోటిపాఠములు చెప్పుము. పేదలకేమియు మేలుచేయక, యూరక రాజభోజనములు చేయుచు, "రామకృష్ణప్రభూ!" యని స్మరించుచుఁ గూర్చుండుటవలన నేమియు లాభము లేదు. అప్పుడప్పు డితర గ్రామములకును బల్లెలకును వెళ్లి మతధర్మములను జీవనవిధానమును జనులకు బోధించుచుండుము. కర్మము, భక్తి, జ్ఞానము—మొదట కర్మము నాచరింపుము, అపుడు నీకు చిత్తశుద్ధి లభించును, లేనిచో భస్మహావ్యములవలె సర్వము నిష్ప్రయోజనమగును...

ఆతనితో గలిసి రాజపుత్రస్థానమున నూరూరను బేదలును దీనులును నివసించు ప్రతికుటీరమునకును వెళ్లుము. నీవు తిను నాహారమునుగూర్చి జను లభ్యంతరము వెలిపుచ్చినయెడల వెంటనే దానిని విసర్జింపుము. పరహితోద్దిష్టమైనచో, బిచ్చిక తిని జీవించుటయైనను మేలు. కాషాయధారణము భోగార్థముకాదు. కాషాయము ధీరోదాత్తమ పతాకము. మనో వాక్కాయములను నీవు పరహితార్థము సమర్పింపవలయును. "మాతృదేవో భవ, పితృదేవో భవ" యని నీవు పఠించియున్నావు, కాని నేను, "దరిద్రదేవో భవ, మూర్ఖదేవో భవ" యని చెప్పెదను.—పేదలు, అజ్ఞులు, నిరక్షారాస్యులు, దీనులు—వీరినే నీవు శివముగా భావింపవలయును. దీననారాయణసేవయే మహోత్తమధర్మమని గ్రహింపుము. ఆశీస్సులు,

—సదా మీ వివేకానందుడు.

*(70)*

షికాగో, 1894.

ప్రేమాస్పద—,...పాశ్చాత్య విజయరహస్యము సంఘీభావము; అన్యోన్యవిశ్వాసము, అన్యోన్యగుణగ్రహణము—ఇవియే దానికి మూలము. దేశమున దౌర్బల్యము, అధైర్యము ననునవి హెచ్చినకొలఁదియు నసూయాపిశాచము చెలరేఁగుచుండును. కాని నాయనా! భానిసజాతినుండి మనకు మేఘనకార్యము నాసింపరాదు. విషమపరిస్థితులే—కాని ఏషయమును విశదీకరింతును. చైతన్యవిరహితము, ధార్మికాశయహీనము, భావిభాగ్యోదయాశయవిహీనమునై,

తనకు మేలొనఁగూర్చిన వారిపైఁబడ సదా సంసిద్ధమైయున్న యీ హిందూజాతిని—ఈ మృతకళేబరమును—మీరు పునర్జీవింపఁజేయఁగలరా? తన్నులు తన్ను మొండి బండపిల్ల వాని గొంతులో బలవంతముగా మందు పోయు వైద్యుని వలె మీరు వర్తింపఁగలరా?...విదేశములోనున్న స్వదేశీయుని కమెరికాదేశీయుఁడుగాని, ఐరోపాదేశీయుఁడుగాని సదా సర్వావిధములను దోడ్పడుచుండును....

"కర్మణ్యేవాధికారస్తే మాఫలేషు కదాచన—కర్మమునకేకాని తత్ఫలమునకు నీ కెన్నఁటికి నధికారము లేదు" అని నీవు గుర్తింపవలయును. అచలమువలె నిశ్చలుఁడవైయుండుము. సత్యమే సదా విజయశీలము. శ్రీరామకృష్ణునివత్సలు సదా ఋజుమార్గవర్తనులై యుండవలయును, ఉన్నచో సమస్తము చక్కఁబడును. ఫలప్రాప్తిపర్యంతము మనము జీవింపకపోవచ్చును, ఐనను గాలక్రమమున ఫలము లభించితీరును. సాంఘికశరీరమున నూతనశక్తిని బురికొల్పునట్టి తీవ్ర నూతనోత్సాహము భారతదేశమున నావశ్యకమైయున్నది. ఐన నిది యెప్పుడును గ్రమముగా, మెల్లఁగా జరుగవలసిన కార్యము. కర్తవ్యాచరణమునఁ దృప్తుఁడవై, సుస్థిరుఁడవై యుండుము. అకలంకుఁడవై, ధీరుఁడవై, నిష్కపటివై యున్నచో, సర్వము చక్కఁబడును, శ్రీరామకృష్ణుని శిష్యులచరిత్రమందలి విశిష్టత యేమన, వారు నిష్కపటచిత్తులు, కృత్రిమమనునది వారియందుఁ గానరాదు. నూర్గుర నిట్టివారిని వెలువడఁజేసి, భారతదేశకార్యాంగణమునఁ బ్రవేశింపఁ జేయఁగలిగితినేని

నాకర్తవ్యమును నెఱవేర్చితినను సంతృప్తితో గతింపఁ గలను. ఐన నంతయు భగవత్సంకల్పము. అజ్ఞులను వాఁగ నిమ్ము, మన మొకరిసాయము నపేక్షించువారముగాము, ఉపేక్షించువారమును గాము—భగవత్సేవకులము మనము. మనల నణఁచుటకై తుద్రులు చేయు నల్పయత్నములను మనము పాటింపరాదు. అగ్రసరుఁడవు కమ్ము! అనేక యుగ పర్యంత ప్రయత్ననిర్మితము శీలము. ధైర్యము వీడకుము. సత్యవాక్య మొన్నఁటికిని వినష్టముకానేరదు; యుగముల తరబడి నది మఱుఁగుపడియున్నను నెప్పుడో యొకప్పుడు సుప్రకాశితమైతీరును. సత్యము, సౌజన్యము, నైర్మల్యము—వీని కెన్నఁటికిని నాశనమనునదిలేదు. వందలకొలఁది పరమభావలంబులకంటె నొక్క నిష్కపటి మేలు. వత్సా! ధీరుఁడవై యుండుము! ఒకరిసాయము నపేక్షింపకుము! నరునిసాయ మన నేపాటిది? నరునిసాయముకంటె నారాయణుని సాయము కోటిరెట్లు ఘనతరముకాదా? అకలంకుఁడవై యుండుము—పరమేశ్వరుని విశ్వసింపుము, సదా వాని మీఁదనే నిర్భరపడుము, అపుడు సన్మార్గగామివై వెలయుదువు, అపుడు నిన్నేదియు నిరోధింపఁజాలదు....

"తమసో మా జ్యోతిర్గమయ—తమస్సునుండి వెలువరించి మమ్ము తేజోమార్గమున నడిపింపుము" అని పరమేశ్వరుని ప్రార్థింతముగాక— గాఢాంధకారమునుండి యొక కిరణము, మనకుఁ జేయూఁత నొసఁగుటకై యొకకరము, వెలువడును. సదా మీ క్షేమార్థము నేను ప్రార్థింతును: మీరును నాక్షేమమును గోరి ప్రార్థింపవలయును. దారిద్ర్య

ముచే, మతాచార్యకైతవముచే, రాక్షసకాసనములచే, నధఃకృతమైయున్న భారతదీనజనసమూహముల యభ్యుదయార్థము మనమందఱు మహార్నిశము ప్రార్థింతముగాక, అగ్రజాతులకును ధనికులకునుగంటె నీదీనులకు మతధర్మములను బోధించుటయే నాయభిమతము. నేను దార్శనికుఁడనుగాను, వేదాంతినిగాను. ఋషి నంతకంటెఁ గాను; నేనుబేదను, పేదలయందు నాకుఁ బ్రీతి. ఈదేశమునఁ బేదల నెట్లూదర పూర్వకముగాఁ బిలుతురో, వారియెడ నెంద టొందఱు సానుభూతి వహింతురో, ప్రత్యక్షముగాఁ జూచుచున్నాను. కాని హిందూదేశమునకును ఈదేశమునకును నెంతటి వ్యత్యాసము! దారిద్ర్యమున, అజ్ఞత్వమున, మునిఁగితేలుచున్న యిరువదికోట్ల స్త్రీపురుషుల క్షేమమును గోరి పరితపించువారెవ్వరు? వారికిఁక గతియేమి? ఎవ్వరు వారిబాగు కోరి పరితపించువారు? ఆహా! వారికి విద్యలేదే! దిక్కులేదే! దివాణములేదే! వారికి దారిచూపువారెవ్వరు?—ఇంటింటికిఁ దిరిగి వారికి విద్యనేర్పువారెవ్వరు? సోదరులారా! ఈదీనులే మీ బ్రతుకని భావింపుఁడు—వారినిగూర్చియే చింతింపుఁడు—వారికోసమే కృషిచేయుఁడు, అహర్నిశము వారిక్షేమార్థమే ప్రార్థింపుఁడు—భగవంతుఁడు మీకు దారి చూపును. పేదలనిమిత్త మెవ్వఁడు పరితపించునో వాఁడే మహాత్ముఁడు, పరితపింపనివాఁడు దురాత్ముఁడే. మనమందఱు మోక్షమై, వారిశ్రేయస్సునకుఁగాను ప్రార్థింతము. మనముంటి మనిష్టమైనను లోకమునకుఁ దెలియకపోవచ్చును, లోకము మనలనుగూర్చి జాలిపడినను బొందకపోవచ్చును, ఏమియు

సాధింపకయే మనము గతించినను గతింపవచ్చును—కాని సదాశయమొక్కటియు వినష్టముకాదు. ఇప్పుడో, యుగాంతమునకో ఫలము గలిగితీరును. నా హృదయపరితాప మెట్టిదో తెలుపఁజాలను—నీకాసంగతి తెలియును, నీ వూహించుకోవచ్చును. లక్షలకొలఁదినుండి స్వదేశీయు లజ్ఞులై, క్షుద్భారులై దినములు గడపుచుండఁ, వారిని బ్రతిగంటనైనను బాధర, వారి నశ్వపిపాశార్తమున కణాగర్భమొక్క- తామ్ర నిదర్శనులైన వారుందటను దేశద్రోహులని నాయభిప్రాయము. పేదల నెత్తురు పీల్చి తమ సిరిసంపదలను సంపాదించి, క్షుద్భార్తులై, మృగప్రాయులై మనుచున్న యిరువదికోట్లజనుల భాగోగుల నిసుమంతయుఁ దలపెట్టక, మేలిదుస్తులను నగలను సింగారించుకొని కులుకుచు సంచరించువారి నేమనవచ్చునో తెలియకున్నది! సోదరులారా! మనము నిర్ధనులమను మాట నిజమే, ఊరును బేరును లేనివారమనుట నిజమే; కాని యిట్టివారే భగవత్కార్యముల నొనర్చుటకు సాధనభూతులై యున్నారు. మిమ్మందటను బరమేశ్వరుఁ డనుగ్రహించుఁగాక!

—ఆప్తుఁడు, నివేదానందుఁడు.

(71)

అమెరికా సంయుక్తరాష్ట్రములు, 1894.

ప్రీతిభాజన—, . . . నిజమైన పారమార్థికుఁడగు వాఁడు సదా యుదారహృదయుఁడై యుండును. వాని ప్రేమయే - పాని నట్లు వర్తింపఁ బురికొల్పును. ఇఁక గర్వములతోఁ, గార్పణ్యములతో, స్వార్థపరత్వముతోఁ గూడిన 'లౌక్య

ము'ను మతత్రయములందుఁ గలుపువారో, సంకుచితబుద్ధులు, దుర్మార్గులునై మనలుట విధాయకము—మతమనునది, ధర్మమనునది, వాదిదృష్టిలో వర్తకము.

—సదా మీసోదరుఁడు, నివేదానందుఁడు.

(72)

అమెరికా సంయుక్తరాష్ట్రములు, 1894.

ప్రేమాస్పదా—, ఒక కథ చెప్పెదను, వినుము. దారిని విచారపడుచుండు, నొక సోమరి యింటిగుమ్మముకడఁ గూర్చుండియున్న యొక వృద్ధుని జూచి యాఁగి, "యీ తా విచటి కెంతదూరము?" అని యడిగెను. వృద్ధుఁడు మాటాడక యూరకుండెను. బాటసారి మఱలమఱల నడిగెను. ఐనను సమాధానము రాలేదు. వినుగుకొనుచు, సణుగుకొనుచు బాటసారి గిట్టినఁ దిరిగి పోఁబోవుచుండ, ముదుసలి లేచి, "యీ తా విక్కడికొక మైలుదూరమండు" అనెను. బాటసారి, "ఆమాట ముందే చెప్పలేకపోయినావఁటయ్యా!" అనెను. ముదుసలి యిట్లు జవాబిచ్చెను: "లేదు, అప్పుడు నీవు తచ్చాడుచు, ముందునకుఁ బోవుట కలత్యముగా నున్నట్లు కనఁబడితివి; ఇప్పుడో, చట్టినబయలు దేటి పోవుటకు సిద్ధపడితివి, అందుచే సమాధానము నొందుటకు నీకు హక్కు గలిగినది."

నాయనా! ఈ కథ నీవు మఱచిపోవ్వుగద! కృషి చేయుము, మిగిలినదంతయు స్వయముగనే సిద్ధించును.

"అనన్యాశ్చిన్తయన్తో మాం యే జనాః పర్యుపాసతే,

తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్ —ఎవరితరచింతలులేక నన్నే యుపాసించుచుందురో వారి యోగక్షేమములను నేను వహించుదును'' అనెడి గీతా వాక్యము యథార్థముకాని కలకాదు, కల్లకాదు.

...ప్రస్తుతము మనయుద్యమము మతప్రచారమూనవ సేవారూపమున సాగవలయును మీరు ప్రతివారము సమావేశమగుటకుఁ దగిన తావు నెన్నుకొనుఁడు, అచట ప్రార్థనాదులను జరిపి, భావ్యసహితముగా నుపనిషత్తులను బఠించుచు, మెల్లఁగా విద్యనార్జించుచుఁ, బని సాగింపుఁడు. ఉద్యమమునకు మీరు వూనుకొనినయెడల సర్వము మీకు సంప్రాప్తమగును.

...ఉద్యమమున నిమగ్నుఁడవు కానలయును. ఇది కేవలప్రారంభము. ప్రతిజాతియుఁ, బ్రతిసంఘమును దన్నే దానే యుద్ధరించుకోవలయును ; సనాతనధర్మపునరుద్ధరణార్థి మనమెరికానుండి ధనము వచ్చునని నిరీక్షించుచు మీరు గుర్చుండరాదు, అది కేవలము పిచ్చిభ్రమ. ఒక కేంద్రస్థానముండుట చాల మంచిది ; చెన్నపట్టణమువంటి పెద్దపట్టణములో నట్టి తావును సంపాదింపఁ బ్రయత్నింపుఁడు, అచటినుండి నల్దిక్కులను మీ ప్రభావము వ్యాప్తిచెందవలయును. నెమ్మదిగా నారంభింపుఁడు. మఠస్థులుగాకున్నను మతప్రచారకులగు నితరులు కొలఁదిమందితో నుద్యమ మారంభింపుఁడు, జీవితమంతయు నుద్యమమునకుఁగాను ధారపోయువారు క్రమముగా లభింతురు. ఎన్నఁడును నాధిపత్యము నెఱుపఁ బ్రయ

త్నింపకుము. ఉత్తమసేవకుఁడగువాఁడే యుత్తమపరిపాలకుఁడు. ప్రాణభయముకలిగినను సత్యవ్రతమును ధర్మదీక్షను వీడకుము. కృషియే మనకు వలయునది. పేరుప్రతిష్ఠలతోఁగాని సిరిసంపదలతోఁగాని మనకుఁ బనిలేదు....ధీరుఁడై వర్తింపుఁడు. ...ఉద్యమనిర్వాహణార్థము ధనము ప్రోగుచేయుటకుఁగాను చెన్నపురిపౌరులకు శ్రద్ధఁ గలుగఁజేయుఁ బ్రయత్నింపుఁడు....స్వార్థవిహితులై వర్తింపుఁడు, తప్పక విజయము నందుదురు.

కార్యనిర్వాహణార్థము నావత్స లవసరమగుచో, అగ్నికీలలలో దుముకుటకు సంసిద్ధులు కావలయును. కృషి చేయుఁడు, తీవ్రకృషిచేయుఁడు, ఫలాఫలములనుగూర్చియు లాభనష్టములనుగూర్చియుఁ దరువాత నాలోచించుకో నవచ్చును. సహనము, కార్యదీక్ష, నైర్మల్యము—ఇవియే మీకు వలయునవి.

...హిందూమతమునుగూర్చి యిపుడు నే నేగ్రంథమును వ్రాయుటలేదు; నా భావములను దిఙ్మాత్రముగా వ్రాయుచున్నాను. వానిని ప్రకటించు టెంతవఱకు సాధ్యమో నాకే తెలియదు. పుస్తకములలో నేమున్నది? లోక మీ వఱకే యర్థరహిత విషయములతోఁ గ్రిక్కిఱిసియున్నది. వేదాంతభావముల ననుసరించి మీరొక పత్రిక నెలకొల్పఁగల్గిన, మన యుద్యమాభివృద్ధికిఁ దోడ్పడును. సమన్వయ భావములను జేపట్టుఁడు, పరులనుగూర్చి లేనిపోని విమర్శలు చేయకుఁడు. లోకమునకు మీసందేశమును దెలుపుఁడు,

మీరు బోధింపవలయు విషయములను బోధించి యూరకుండుడు. మిగిలిన దంతయు భగవంతున కెఱుక.

వార్తాపత్రికలను నాకిడకు బంపకుడు, స్తుతిప్రచారకులు నన్నుగూర్చి చేయువిమర్శలను నే నంతమాత్రము లక్ష్యింపను. నేను వానిని లక్ష్యింపకుండుటచేతనే యిచటి జనులకు నాయందలి గౌరవభావము విశేషము.

...నిజముగా మీరు నా కాప్తులగుచో, నిర్భయులై, అప్రతిహతులై యుండవలయును, సింహసాహసాన్వితులై యుండవలయును. భారతపుత్రులారా! మనము భారత దేశమునకాక ప్రపంచమునంతను మేల్కొల్ప వలసి యున్నది. అసాధ్యమనునది పనికిరాదు. 'లేదు', 'కాదు' అను నాస్తికవాక్కులను నేను వినను. బోధపడినదా?... ప్రాణాంతమునైనను సత్యనిష్ఠను కార్యదీక్షను వీడకుడు! ...ఇందలి కీలకము గురుభక్తి—ప్రాణత్యాగపర్యంతమగు గురుభక్తి. మీకట్టి గురుభక్తి కలదా? కలదనియే నామనఃపూర్వకమగు విశ్వాసము. మీయందు నాకిట్టి విశ్వాసము కలదని మీకును దెలియును—కావున కార్యరంగమునకు బ్రవేశింపుడు. మీరు విజయము నందితీరుదురు. మీ కేమి తలపెట్టినను, ఉద్యమించినను, అనుగడుగునను నా యాశీస్సులును ప్రార్థనలును మిమ్ము వెంబడించును. పొత్తుకలిగి పనిచేయుడు. ఎల్లరయెడలను సహనము కలిగి వర్తింపుడు— మీ గందఱును నాకుఁ బ్రేమపాత్రులే. మిమ్ములను నేను గనుఁగొనుచునే యున్నాను, మ్రుందండవేయుడు! వెను

కకుఁ జూడకుఁడు. ఇది కేవల ప్రారంభము, ఇచటి నా చిన్న యుద్యమము భారత దేశమున బ్రహ్మాండమైన యుత్సాహమును వెలువరించును, తెలిసినదా ? కావున నేను దొందర పడి రారాదు. ఇచటి నేదియైనను గొంత శాశ్వతమైన కార్యమును సాధింపనలయునని నా సంకల్పము, అనుదిన మా సంకల్పముతోడనే కృషి చేయుచున్నాను. అమెరికా దేశీయులకు నాయందలి విశ్వాసము నానాఁటి కభివృద్ధి చెందుచున్నది....మీహృదయములను నాశయములను విశ్వవిశాలమొనరింపుఁడు. సంస్కృతమును—ముఖ్యముగా వేదాంత భావత్రయము — నభ్యసింపుఁడు. నాకెన్నియో భావి కార్యాలోచనలు కలవు. కావున నీవు కార్యభారమును వహింప సంసిద్ధుఁడవై యుండవలయును. సభ్యులను సమ్మో హితుల నొనర్చు మహావక్తనగుటకుఁ బ్రయత్నింపవల యును. శ్రద్ధయున్నచో సమస్తము చేకూరును. ఈసంగతి నచటి నావత్సలందఱకును దెలియఁజేయుము. క్రమముగా వాఁడు చేయు కార్యములు లోకమున కాశ్చర్యజనకములు కాఁగలవు. ధైర్యోత్సాహములతోఁ బని చేయుము....నిమ్న పటివై యుండుము. నీ యుద్యమమును నాశయములను వీడ కుము. మీరింతవఱ కొనర్చిన కార్యములు నాకాశా జనకములై యున్నవి, కావున ముందంజవేయుచు ఘనతర కార్యముల నొనర్పుఁడు.

జనులతోఁ గలహింపకుఁడు, ఎవ్వారిని విరోధులను జేసికొనకుఁడు. ఏ పుల్లయ్యలో, ఎల్లయ్యలో క్రైస్తవులైనా రని మనమెందులకు విచారపడవలయును ? వారికేమత

మనుకూలించునో యీమతమునే యవలంబింపనిండు. వాగ్వా
దములలో మనమేల కలుగఁజేసికొనవలయును ? జనుల
వివిధభావములయెడ సహనముగలిగి వర్తింపుఁడు. సహనము,
నైర్మల్యము, కార్యదీక్ష—ఇవియే మీయున్నఁటికి నను
జయించునవి. —మీ నిత్యాశీర్వాదములుగల

## (73)

## శ్రీ క్షేత్రీమహారాజునకు వ్రాయఁబడిన లేఖ

అమెరికా సంయుక్తరాష్ట్రములు, 1894.

..."నగృహం గృహమిత్యాహుః గృహిణీ గృహ
ముచ్యతే—ఇల్లనఁగా గోడలును ద్వారబంధములునుగావు,
ఇల్లాలే యిల్లు" అని యొక సంస్కృతకవి పలుకును. ఎంత
యథార్థము ! శీతాతపములనుండి మిమ్మునుగాపాడునిల్లు దాని
కాధారభూతములగు స్తంభములనుబట్టి—అవి యెంతదివ్య
మైనవి గానిండు—ఇట్టిదని నిర్ణయింపరాదు, ఇంటికి నిజ
ముగాఁ శ్రీకారము నిల్లాలిని బట్టియే యింటిని నిర్ణయింప
నగును. ఈ నియమము ననుసరించి చూచినచో, నమెరికా
వారి యింట్లు లోకమందలి మఱియేయింట్లకును దీసిపోవు.

అమెరికాగృహములనుగుఱించి నే ననేక గాథలను
వినియున్నాను—స్వాతంత్ర్యమనునది విశృంఖల వర్తనము
లోనికి దిగుచున్నదనియు స్త్రీత్వములేనిస్త్రీలు స్వాతం
త్ర్యము పేర గృహజీవనశాంతిసౌఖ్యముల నొడలొఱుఁగని
పివమునఁ నశింపఁజేయుచున్నారనియు—నింక నేమేమో
యర్థరహితప్రలాపములను వినియున్నాను. అమెరికాగృహ

జీవన మెట్టిదో యిపుడొక యేడాదిపాటు స్వానుభవము నొందినసిమ్మట, నా విధమైన యభిప్రాయమెంత నిరాధార మైనదియో, యెంత దురభిప్రాయమో, తెలియవచ్చు చున్నది! అమెరికామాతలారా! నూఱుజన్మములెత్తినను మీయెడ నాకృతజ్ఞతాఋణమును దీర్చుకొనఁజాలను. మీకు నా కృతజ్ఞత యిట్టిదని తెలుపుటకు మాటలు చాలవు. ప్రాచ్యుల యతిథిసత్కృతియే ప్రాచ్యుల కృతజ్ఞతాతిశయ మును దెలుపఁజాలును—"హిందూమహాసముద్రమే సిరా యును మహోన్నత హిమాలయపర్వతమే లేఖిని యు భూతలమే కాగితమును గాలమే లేఖకుఁడు నైయున్నను * మీయెడ నాకృతజ్ఞతను వెల్లడింపఁజాలవు!"

పేరప్రతిష్ఠలుగాని, విదేశీయుల పరిచయము సంపా దింపఁదగిన పాండిత్యగాని లేని పకీరునై, నిస్సహాయుఁడనై, యతిదూర దేశమునుండి గతసంవత్సరము వేసవికాలమున నీదేశమునకు వచ్చినాను; అమెరికాస్త్రీలే నా నెచ్చెలు లైరి, అన్నపానము లొసఁగి నన్ను రక్షించిరి, తమయిండ్లకుఁ దీసికొని వెడలి, తమ సోదరునివలెఁ, దమ పుత్రునివలె నన్నాదరించిరి. "ఈభయంకరుని"—"ఈ క్రైస్తవ మతబాహ్యుని" (Dangerous Heathen) విడనాడుఁడని తమ మతాచార్యులే తమ్ముఁ బ్రోత్సహింపఁ బూనుచున్నను —"అజ్ఞాతుఁడును బహుళశః ఆతతాయియునగు నీ విదేశీ యుని జేరదీయకుఁ" డని తమమిత్రులే తమ కుపదేశించు

* శివమహిమ్నస్తోత్రము ననుసరించి కూర్పఁబడినది.

చున్నను గూడ నమెరికామాతలు నానచ్చెలులై, నాకు బాసటలైనిల్చిరి. వారే నాస్వభావవర్తనములను బాగుగాఁ బరిశీలింపఁగలిగిరి—నిర్మలమైన యద్దమేగదా ప్రతిబింబమును జక్కఁగా గ్రహింపఁగలుగును!

మఱియు నమెరికాదేశమున నేనెన్నియో యానంద నిలయములగు గృహములను గాంచియున్నాను; అనిర్వచనీయమనఁదగు వినిర్మలశీలముతోఁ, బుత్రవాత్సల్యముతో నొప్పారు సతీమతల్లుల నెందఱనో కనియున్నాను; ఉత్తమోత్తమమగు విద్యచేఁ, బరిజ్ఞానముచేఁ, బారమార్థిక సంపదచే విభూషితలు, హిమసన్నిభవినిర్మలమానసలు నగు కన్యకామతల్లులను బుత్రీమతల్లులను నెందఱనో కాంచియున్నాను! అగుచో, ''గంధర్వస్త్రీలతోఁ''—స్వైర విహారిణులతో—నమెరికాదేశము నిండియున్నదని యెప్పఁ డెల్లనా? మంచిచెడుగులనునవి యెల్లెడలను నుండుననుమాట నిజమే—కాని దుర్జనులనఁబడెడి బలహీనులను బట్టి మనమొకజాతి గుణస్వభావములను నిర్ణయింపఁదగదు,—జాతీయవాహినియందు వారు వెనుకఁబడియుండు చిత్తవంటివారు; జాతీయ జీవనప్రవాహము వినిర్మలము, అనర్గళమునై యెట్లు ప్రవహించుచున్నదో తెలుపు యోగ్యతలను నుదారహృదయులను భావనాత్మలను బట్టి జాతీయ జీవనస్వభావమును గ్రహింపవలయును.

నేలపైఁగుప్పలుగాఁ బడియుండుఁగాక—కనుగాయలను గుంటికాయలను బుచ్చుకాయలను బట్టి మూఁటిడి చెట్లును

మూఁడిడిపండ్లను నిట్టివని నిర్ణయింపఁదగునా ? ఎదుగఁజాలని వందలకొలఁది కాయలుకాక, బాగుగాఁనెదిగి పరిపక్వమైన యొక్కపండున్నను, అదియే మూఁడిచెట్టు యోగ్యతను బ్రయోజనమును శక్తిసామర్థ్యములను బ్రకటించును.

నేఁటియమెరికాస్త్రీల విషయమున వారి యుదార బుద్ధిని నేను గొనియాడుదును. ఈదేశమున నుదార హృదయులగు పురుషులను—అత్యంతసంకుచిత సంప్రదాయములందు పైతము—నే ననేకులను జూచియున్నాను, కాని భేదమిది—మతతత్త్వములను బారమార్థికశీలమును నలత్యముచేసి వారుదారదృష్టి నవలంబింతురు—స్త్రీలన్ననో, స్వీయమతతత్త్వముల నిసుమంతయు వీడకయే యన్నిటి యందునుగల మంచిని గ్రహించు సానుభూతికతన నుదార దృష్టినవలంబింతురు. వలయునది సమన్వయభావముకాని నిరాకరణభావము కాదని— కలుపుకొనుటయేకాని తీసి వేయుట కాదని—స్వతస్సిద్ధముగా వారికిఁ దెలియును....

షికాగోలో జరిగిన ప్రపంచవస్తుప్రదర్శన మేమి మహాద్భుతసంఘటనము! ఇఁక బ్రపంచమందలి నానా భాగములనుండియు నానావాణులును దమతమ మతాశయ ములను బ్రకటించిన యీ యద్భుత విశ్వమతమహాసభయో! డాక్టర్ బారోస్ (Dr. Barrows), బానీ (Bonney) యను వారి ధర్మమాయని నేనును నాభావములను సభాముఖమున వెల్లడింప ననుమతి నొందితిని. బానీదొర నిజముగా మహా ద్భుతవ్యక్తి! మహోత్కృష్టకార్యమును నిర్వహించుచు,

బ్రహ్మాండమైన కార్యక్రమమును నిర్మించి, దాని నఖండజయ ప్రదముగా నిర్వహింపఁగలిగిన యాతని ఛీశక్తియెట్టిదో యోచింపుఁడు ; ఆతఁడు మతాచార్యుఁడుకాఁడు, కేవలము న్యాయవాది (Lawyer): ఐనను సర్వమతాచార్యుల తోడను బీఠాధిపతులతోడను గూడిన ప్రపంచమతమహాసభ కధ్యక్షత వహింపఁగలిగిన యాప్రాఁడు, మధురభాషి, శాంతమూర్తి, తన యుదారహృదయమును వేనోళ్లఁ బాటు కాంతిమంతములగు కన్నులతోఁగూడిన యా భానీదొర యెంతటి మహనీయుఁడో భావింపుఁడు....

—మీ నివేకానందుఁడు,

(74)

ఆమెరికా సంయుక్తరాష్ట్రములు, 1894.

ప్రేమాస్పద—,...పత్రికలలో నన్ను గూర్చి యెవ్వరేమి వ్రాసినను—ననుకూలముగాఁగానిమ్ము, ప్రతికూలముగాఁగానిమ్ము—వ్రాయనిమ్ము, లేశమును నీవు దానిని గమనింపరాదు. నాయనా ! క్షణముం దిట్టి పత్రికలను గట్టలకొలఁదియు దట్టలకొలఁదియు నాకుఁ బంపనలదని మాత్రము పదేపదే నిన్ను ప్రార్థించెదను.—విశ్రాంతిమాట యిపుడెల్లి తలపెట్టుట ? ఈ శరీర పతనానంతరముమాత్రమే మన కేమైనను విశ్రాంతి. సోదరా ! దేశమంతయు దివ్యో త్సాహాపరవశమగునట్లు నీవొకసారి యుత్సవము * జరుపుము. ఆహా ! దిగ్విజయము ! ప్రేమోత్తుంగతరంగమునఁ బ్రతి

* శ్రీరామకృష్ణ జన్మదినోత్సవము

పక్షులును నిందకాలును నెల్లరును గొట్టుకొనిపోవలయును! ఏమనుకొనుచున్నారో! గజేంద్రములు మీరు! చీమ కుట్టినని వెఱచుటయా!

...కన్నులును జెవులును రెండు రెండేకాని నోరొక్కటియే—ఈసంగతి సదా దృష్టిలో నుంచుకొనుము! మూకీభావము, మూకీభావము! "న హి కల్యాణకృత్ కశ్చిద్దుర్గతిం తాతగచ్ఛతి"—నాయనా! మంచిచేయువాడెన్నడును దుర్గతి నొందడనుమీ! అహా! భయపడుటయా? నాయనా! ఎవరిని జూచి? ఇచటి మీవనరీలును నీ భాపతున్యక్తులును నఱచియఱచి, తుదకు నోరు కట్టువడి యూరకున్నారు—లోకమంతయు నేకమైనను జేయునదేమి? ఇంతేకదా!—

నిన్ను నిత్యనిపుణుడు యది వా స్తువస్తు
లక్ష్మీ సమాపతిశతు గచ్ఛతు వా యథేష్టమీ,
అద్యైవ వా మరణమస్తు యుగాన్తరే వా
న్యాయ్యాత్పథః ప్రవిచలన్తి పదం న ధీరాః.

"తమ్ము నీతివేత్తలు దూషింతురుగాక, భూషింతురుగాక; లక్ష్మీకటాక్షము కలుగుచుగాక, ఇంట దారిద్ర్యదేవత తాండవించుచుగాక; ఇప్పుడే మరణము సంభవించుచుగాక, యుగాంతమందుచ గలుగుచుగాక: ధీరులగువారు న్యాయ్యమార్గమును దప్పరు." *

* భర్తృహరి సుభాషితము, 1-74.

సామాన్యజనులతో—జడులతో—నీవు చెట్టుపట్టములు పెచుకొని తిరుగనక్కఅలేదు, వారిని యాచింపనునక్కఅలేదు. భగవానుడే సర్వము సమకూర్చుచున్నాడు, ముందును సమకూర్చగలడు. నాయనా! భయమెందులకు? మహావిఘ్నములు లేనిదే ఘనకార్యములెన్నడు కొనసాగినవి? సోదరీ! కురుపౌరుషమూన్నవి, ఉపేక్షితవ్యా జనాః సుకృపణాః కామకాఙ్క్షిన నరగాః—(సోదరా! నీపౌరుషమును ప్రకటింపుము, కామకాంచననరివర్తులగు సామాన్యజనులుపేక్షింపదగినవారు.) ఈదేశమున నాకిపుడు స్థానబలము కలిగినది, కావున నాకిక సొయ మక్కఅలేదు. కాని సోదరప్రేమమూలమున నాకడ్డపడవలయునను నాత్రమువే మీలో బయల్వెడలిన పౌరుషమును దీన్న భావమును నారాయణసేవకై వినియోగింపవలయునని మీకందఱకును నాప్రార్థన. ముఖ్యముగా నుపయోగకర మని తోచినదేకాని నీహృదయము నెవ్వరికిని నొవ్వడింపకుము. ప్రబలవిరోధిపట్లసైనను హితము, ప్రియమునగు మాటలనే వినియోగింపుము. నాయనా! ధనభోగయశో వాంఛలు ప్రతిమానవునకును సహజము, మటియు నుభయ తారకముగా—ననగా రామునిగూడ గాముని గూడ సేవింప ననుకూలించునట్లు—తోచునెడల నెల్లరును మహోత్సాహమును ప్రకటింతురు. పరగుణములను గోరంతలు కొండంతలుచేసి కొనియాడుచు, సదా లోక కల్యాణమును గోరి వర్తించువారేకదా మహాత్ములు—"పరగుణ పరమాణూం పర్వతీకృత్య," అపిచ, "త్రిభువన ముపకార శ్రేణిభిః ప్రీయ

మానః" ఇత్యాది. * కావున సర్వమనాత్మయనియు జడమనియు భావించు జనులను బాల్యచేష్టలు చేయనిమ్ము, ఇది తమకుఁ గొఱకరాని కొయ్యయని తెలిసినంతనే వారే విడిచిపెట్టుదురు! చంద్రునిపై నుమియుఁ బ్రయత్నించుచోఁ దిరిగి తమమీఁదనే పడునుగదా! శుభం భవతు తేపాస్!

వారిలో నొక్కినను జవసత్త్వములనునవి యున్నచో, వారి విజయము నెవ్వ రరికట్టఁగలరు? కాని యది యసూయా సంజనితదంభమైనచో, నంతయు నిష్ప్రయోజనము...కాని మనదేశములోఁ జెల్లునట్టి మతమిచటఁ జెల్లదని మీరు గ్రహింపవలయును. జనుల యభిరుచికి మీరు దానిని సరిపడునట్లు చేయవలయును. మీరు వీరిని హిందువులు కండని చెప్పినపక్షమున మనము క్రైస్తవ మిషనరీలమెడ వర్తించు నట్లు వీరందఱును మీ బారినుండి తప్పించుకొని మిమ్ము ద్వేషింప నారంభింతురు. హిందువుల వేదశాస్త్రములందలి కొన్ని భావనులను మీరామోదింతురు—అంతవఱకే. అంత కంటె విశేషమేమియు లేదని మీరు గ్రహింపవలయును. పురుషులలో ననేకులు, "మతసంబంధమైన గొడవలు మాకక్కఱలే" దందురు. స్త్రీలు కొంచె మభిరుచి కనఁబఱతురు—అంతవఱకే, కాని మోతాదు మించనీయరు! కొన్ని వేలమంది జనుల కభ్యస్తసిద్ధాంతమున నమ్మకము కలదు. కాని యే తంత్రములనుగూర్చియో, వర్ణవ్యవస్థను గూర్చియో, స్త్రీలనుగుఱించియో మీ రేకరువు పెట్ట మొదలు

* భర్తృహరి నీతిశతకము, 70.

పెట్టినచో, "చిత్తము, సెలవ్రుతీసికొందుము" అని తొలఁగు దుఱు. సర్వము క్రమముగా జరుగనలయును. సనాతనము, నైర్మల్యము, కార్యదీక్ష—ఇవియే మనకు వలయునవి.

—మీ సి వే ర "సలదుఁడు.

(75)

అమెరికా సంయుక్తరాష్ట్రములు, 1894.

అభిన్నహృదయ—, నీ లేఖ యిప్పుడే అందినది. ఇతరమైన నా లేఖలు మీ కీపాటి కందియుండవచ్చును. వానినిబట్టి యమెరికా కిఁక నేమియుఁ బంపనక్కఱలేదని నీవు గ్రహించి యుండవచ్చును. "అతి సర్వత్ర వర్జయేత్." ఈ పత్రికా ఘూోష జనులకు నాయందుఁ బ్రీతి కలుగఁజేసినదనుటకు సందియములేదు, కాని తత్ఫలిత మిచటికంటె హిందూదేశ మునఁ బ్రశేషము. నిరంతరఘూోష యిచటి యు త్సాహవర్గ ములకు వెగటు కలుగఁజేయును. కావున నిఁకఁజాలును. ఇపు డీ సభలను బురస్కరించుకొని హిందూదేశమున మీ రొక సంఘముగా నేర్పడఁ బ్రయత్నింపుఁడు. ఈ దేశమున కిఁక మీ రేమియుఁ బంపనక్కఱలేదు. ధనవిషయమున, మాతృదేవి * నిమిత్తము—మొదట స్త్రీల కొఱకు నివాస స్థలము గావలయును గాన—సగర్వముగా నిర్వేశనము నిర్మింప నిశ్చయించుకొనియున్నాను. మాతృదేవి నివాసమునకుఁ దగిన తావునిమిత్తము సుమారు రెండువేలరూపాయిలను బంపఁ గలను. ఆ స్థలము దొరికిన నాకు మఱేచింతయు నుండదు.

* గురుపత్నీమాత శ్రీ శారదామణిదేవి.

నే నిచటినుండి వచ్చినను, ఈ దేశమునుండి సాలునకు రూ. 1,600 లు రాగలవని నా యభిప్రాయము. స్త్రీనిలయ సంరక్షణార్థ మా ధనమును మీరు కల్పింతురు; అభివృద్ధి వృద్ధిపొందును, స్థలము సంపాదింపుమని నే నిదివఱకే వ్రాసి యున్నానుగదా....

ఇంతకుముందుగనే హిందూదేశమునకు వచ్చియుండుదును, కాని హిందూదేశములో డబ్బులేదు. వేలకొలది మంది రామకృష్ణపరమహంసను పూజింతురు, కాని యొక పైసనిచ్చువారెవ్వరును గానింపరు,—హిందూదేశస్థితి యిటులున్నది....ఏదైన నొండొరులతోడ బొత్తుగలిగి మనుచుండుదుము. నియమములను లోకము లేశమును పాటింపదు, కాని వ్యక్తులను గణించును. తమకిచ్చవచ్చిన వానిమాటలను—అవి నట్టిప్రలాపములై యుండుగాక—లోకులు చెవులప్పగించి వినుదురు, ఇచ్చగింపరా, ఎంతటివాని మాటలనైనను వినరు. ఈ విషయము తెలిసికొని నీ నడవడిని దీననుసారము నియమించుకొనుము, అంతయుఁ జక్కఁబడును. నాయకత్వము వహించుచో, సేవకుఁడవై యుండుము—ఇదియే కీలకము. మాటలు కఠినములై యుండుగాక, ప్రేమయే భావ నేపథ్యమును దాల్చియున్నను సహజముగనే జనులు గ్రహింతురు.

నాయనా! రామకృష్ణపరమహంస సాక్షాత్ భగవంతుఁడనుటకు నాకు లేశమును సందియములేదు, కాని యా మహనీయుని తత్త్వమును బోధలను జనులను స్వయముగా

నవగాహనచేసికొనని మ్మ్ము—ఈ విషయమున నీ యభిప్రాయ
మునే వా రవలంబింపవలయునను పట్టుదల పనికిరాదు—
ఇదియే నా యాక్షేపణ.

తమతమ యభిప్రాయములను జనులు ప్రకటింతురు
గాక, కాని మన మెంచులకు మన యభిప్రాయములను బాట
వలయును? రామకృష్ణపరమహంస బోధలను దర్శ్వమును
నవగాహన చేసికొనని వే వేదవేదాంత భాగవత పురాణాదుల
తత్త్వము నెవ్వరును నెన్నటికిని గ్రహింపఁజాలరు. శ్రీరామ
కృష్ణుని జీవితము దివ్యజ్యోతి—తత్కిరణప్రసారమున భార
తీయ పారమార్థిక విజ్ఞానమంతయు నుప్రకాశితమ్ము వెల
యును, వేదములకే కాక, వేదగమ్యమునకును నాతనిజీవితము
జీవద్భాష్యము. భారతజాతీయ ధార్మిక విజ్ఞానకల్పమునంతను
నాతఁ డొక్క జీవితకాలమున జీవించెను.

శ్రీకృష్ణభగవానుఁ డసలు జన్మించెనా యను విష
యము మనము నిర్ణయింపఁజాలము; బుద్ధుఁడు, చైతన్యుఁడు
మున్నగు నవతారమూర్తు లొకేస్థానమున నొకేపాటున్న
పాఁడిరి; రామకృష్ణపరమహంసయో, అతినవీనుఁడు, అఖండ
పరిపూర్ణుఁడు. జ్ఞానభక్తివైరాగ్యములు, ఔదార్యము, విశ్వ
మానవ సేవేచ్ఛ—ఇనన్నియుఁ గేంద్రీకృతమ్ము యాతని
యందు మూర్తీభవించినవి. కావున రామకృష్ణునకు సాటి
యెవ్వరు? ఆతని గణింపఁజాలని వాని జన్మము నిరర్థకము!
జన్మ జన్మాంతరములందును నాతనిసేవకుఁడ నగుటయే నా
మహాభాగ్యముగా గణింతును. ఆతఁ డాడిన యొక్కమాట

వేదవేదాంతములకంటెను నాకు విశేషమూననీయము. తస్య దాసదాసదాసోఽహమ్—అహా! అతని దాసదాసానుదాసుఁడను నేను. సంకుచితబుద్ధియు స్వమతదురభిమానమును నాతని సిద్ధాంతములకుఁ గేవల విరుద్ధము. సంకుచితబుద్ధియనిన నా కొడలుమంట. ఆతనిపేరు విస్మరింపఁబడినను గరిమే; ఆతనియుపదేశములు మాత్రము ఫలించుఁగాక! ఆతఁడు పేరుప్రతిష్ఠల కేమైన దానుఁడా? కొందఱు పల్లెవాండ్రును నిరక్షరకుక్షులును నేసుక్రీస్తును దేవుఁడనిరి, కాని చదువుకొనినవా రాతనిఁ జంపిరి. కొందఱువర్తకుల వలనను బనులకాపరులవలనను బుద్ధుఁడు తనజీవితకాలమున గౌరవము నందెను. కాని రామకృష్ణపరమహంసదాఁకా, తన జీవితకాలమున— ఈ పందొమ్మిదవశతాబ్దమున— విశ్వవిద్యాలయరాక్షసులచేఁ బూజలనందెను...వారిని(కృష్ణుఁడు, బుద్ధుఁడు, క్రీస్తు మొదలగువారిని) గూర్చి యేవో కొలఁది విషయములు పుస్తకములలోఁ బేర్కొనఁబడినవి. "పెరటి చెట్టు మందునకు రా" దందురు. కాని మనమువ్వారితో నిరహంకారముతో సహవాసము చేసితిమో, అట్టి యీవ్యక్తిని వాఁడంటకంటెను మహనీయునిగాఁ బరిగణించుచున్నాము. బోధపడినదా?

అద్భుతమగు మాతృదేవిజీవితార్థము, జీవిత ప్రాముఖ్యము, నీకు—నీకనవేల—మీలో నెవ్వరికిని నింకను బోధపడలేదు. కాని క్రమముగాఁ దెలియఁగలదు. 'శక్తి' వినా లోకమునకుఁ బునర్జీవనములేదు. సమస్తదేశములందును మనదేశ మతిబలహీనమై వెనుకఁబడియుండుటకు

హేతువేమి? 'శక్తి' యిచట నగౌరవింపఁబడుటయే. భారత దేశమున నా యద్భుతశక్తిని బునర్జీవింపఁ జేయుటకే మాతృ దేవి యవతరించినది; ఆమెను మూలాధారముగాఁ జేసికొని గార్గులును మైత్రేయులును లోకమున మేటులఁ బ్రభవింతురు. నాయనా! నీ కిపుడు తెలియకున్నది. కాని క్రమముగా నంతయుఁ దెలియఁగలదు. అందుచే నాకు మొట్టమొదటఁ గావలయున దామెమఠము...'శక్తికటాక్షము' లేనిదే యేమియు సాధింపఁజాలము. అమెరికా, ఐరోపాఖండములలో నాకు గోచరించినదేమి?—శక్తిపూజ, శక్తిపూజ, కాని తెలియక వారామెను (శక్తిని) నింద్రియస్పృహ యారాధించుచున్నారు. అకలంకహృదయముతో, శుద్ధసాత్త్వికభావముతో, శక్తిని దమమాతృదేవతగా నారాధించువా రెట్టి శ్రేయమునొందుదురో యూహింపుము! నానాఁటికి నాకు సంగతులు విస్పష్టమగుచున్నవి, దృష్టి విశదించుచున్నది. కావున మాతృదేవికై మొదట మనము మఠము నిర్మింప వలయును. మొదట మాతృదేవియు నామె కిష్టసఖులను, తరువాతఁ దండ్రియు నాతని పుత్రులును—బోధపడినదా? తండ్రికటాక్షముకంటె తల్లికటాక్షము నాకుఁ గోటిరెట్లు మానసీయము. మాతృదేవియనుగ్రహమును నాశీస్సులును నన్నియు నాకు వరప్రసాదములు...దయయుంచి నన్ను మన్నింపుము. అమ్మవిషయమున నాకుఁ గొంచెము పిచ్చి పట్టుదల. అమ్మ యాజ్ఞాపించినఁ జాలును, ఆమె 'భూతకోటి' యైనను సాధింపఁగలవు. నాయనా! నే నమెరికాకు వెళ్లుటకుముందు నన్నాశీర్వదింపుమని యమ్మకు (శ్రీ

శారదాదేవికి) ప్రాసినాను, ఆకు యాశీస్సులు లభించినవి, ఒక్క దుముకున సముద్రము లంఘించినాను, చూచితివా! (ఆమిమహిమ!) ఈఘ్యోర శీత కాలమున నొక చోటినుండి మఱియొక చోటికి వెళ్లి యుపన్యసించుచు, మాతృదేవి మత నిర్వాహార్థము ధనము వసూలుచేయుటకై ఘ్యోపరిస్థితుల నెదుర్కొనుచున్నాను....పోల్గాడొడి స్వభావముగలవాడను, కాని మాతృదేవియం దాతనికి విశేషభక్తి, అందుచే నాతనిపిచ్చిచేష్టల నన్నిటిని నేను సులభముగా సహింపఁగలను. ఇపు డాతఁ డద్భుతమైన పనిచేయుచున్నాఁడు. నా కిచట స్థానబలము చేకూరినది. చెన్నపుఁబోరులతో నేకీభవించుటలో నీవును జక్కనిపనిచేసినావు. నాయనా! నీపై నేనెంతో యాశపెట్టుకొనియున్నాను. ఏకీభవించి కృషి చేయుటఁగాను నీ నందటిని నొక కట్టుపాటులోనికిఁ దీసికొనిరావలయును, మాతృదేవినిమిత్తము నీవు స్థలము సంపాదించినంత నే తిన్నఁగా నేను హిందూదేశము వచ్చెదను. స్థలము విశాలమైనచో యుండవలయును; మట్టియింటితో నారంభింపవచ్చును; క్రమముగా నేను మంచి భవనమును నిర్మింతును, భయపడకు.

మస్నెపుజ్వరమునకు ముఖ్యకారణము జలదోషము. నీరు పడియఁగట్టు సాధనములను రెండు మూఁడింటిని నీవేల తయారుచేయరాదు? నీటిని గాఁచినపిమ్మట వడఁబోసిన పిమ్మట భాధలేకుండును. క్రిమిభయము కలుగనీయని వడఁబోత సాధనములను (Pasteur's bacteria-proof filters) పెద్ద వానిని రెండిటిని గొనుఁడు. ఆ నీటితో వంట

చేసి, త్రాగుటకును దానినే యుపయోగించినపక్షమున మన్నెపుజ్వర మింక మటుమాయమై పోవును....

ముందంజవేయుడు, కృషిచేయుడు, ప్రచండ దీక్షతో గృషిచేయుడు——ఇది కేవల ప్రారంభము.

——సదా మీ వివేకానందుడు.

## మొదటిభాగము సమాప్తము

శ్రీ రామకృష్ణార్పణమస్తు

# అ ను క్ర మ ణి క


అంతఃపురాంగనలకు, 20, 29.
అమెరికా
—ఆదిమనివాసులు, 119, 140, 158, 159.
—ఇనుము కితకటులు, 68-65, 70, 104, 105, 111, 119, 121, 124, 127, 129, 130, 137, 142, 163, 190.
—కొకసిలి, 59, 95-96, 124, 139, 140, 188, 190, 197, 202.
—క్రైస్తవ మిషనరీలకును వీరికిని సంఘర్షణలు, 70, 104, 112, 121, 122, 133, 141, 168, 164, 165.
—వాణిజ్యవస్తువులు (స్వామి నిమిత్తమై), 62, 161, 162.
—సువార్తిక కార్యక్రమములు, 105, 138, 139, 158.
—స్త్రీలు, 63, 67, 68, 119, 136, 137, 142, 158, 159, 214-217.
—స్త్రీలు: క్రైస్తవులు స్త్రీలు, 63, 99, 100.
అస్పృశ్యత, 88, 47, 70, 100, 101.
ఆత్మనిగ్రహము, 77, 91, 139, 142, 143, 145, 148, 159.
ఆహారము, 23, 87, 90, 91, 208.
ఏసు, క్రీస్తు, 51, 52, 225.
కలిందుడు, 11.
కాంగ్రెసు సంప్రదాయము, 138.
కుటీరమే మన జాతీయజీవన నిలయము, 76, 113-115.
క్రీస్తు ధర్మావలంబనము, 6.
క్రైస్తవ ప్రచారకులు, 88, 97-98, 105, 111, 117, 136, 149, 184, 185, 212, 219, 221.
క్రైస్తవ విజ్ఞాన వాదము, 137, 138.
క్రైస్తవ సనాతనులు, (చూ. సనాతన క్రైస్తవులు).
గుర్వారాధనము, 82.
చైతన్యుడు, 10, 21.

ఇచ్ఛా, 42, 11.

ఇప్సాంగ్, 45, 47.

ఉపాధి, (మూ. పదార్థకల్పన).

ఉపనిషత్తులు, 5.

ఉపోద్ఘాతము, 11.

ఎక్సిజెట్, 20.

ఏకాక్షరములు, 48, 49, 57, 131, 143, 147, 182, 183, 193, 194, 201.

ఏకపదాత్మకత్వము, 77, 204.

ఏకాక్షరత్వములు, 110, 130, 176, 198, 199, 223.

పాణిని, 2, 3.

పదపాఠ భాగము, 18, 30, 31.

పాశ్చాత్య మతము, 15, 139.

ప్రజాపాలనము, 10.

ప్రాక్పశ్చిమములు, 70, 77, 83, 96, 99, 100, 103, 104, 112, 114, 119, 122, 123, 124, 129, 133, 135, 137, 138, 140, 151, 153, 157, 163, 166, 173, 175, 189, 190, 204.

ప్రాచ్యపాశ్చాత్యగుణసమీకరణము, 70, 77, 116, 122, 153, 175.

ప్రేమ, 24, 26, 29, 108, 126, 182, 156, 168, 172, 174, 177, 208, 218, 223.

బాణి, 217.

బాణభట్ట, రచన, 61, 217.

బాలక్రీడనకాధ్యాయము, 68, 99.

బ్రహ్మసూత్రము, 68, 70.

భక్తులు, 13, 21, 22, 52, 57, 158;
భక్తుడు : ధ్రువుడు, 21,
భక్తి : శాండిల్య, 21.

భగవద్గీత, 121.

భర్తృహరి, 60, 87, 139, 182.

భాగవతము, 23.

భాష్యకారులు, 81, 88.

భారతదేశము —

భారతీయులు : ఆధునికులు, 69, 70, 113.

భారతీయులు : ఋషులు, 13.

భారతీయులు : జనులు, 15.

భారతీయులు : పూర్వపశ్చిమ లుప్తత్వము

77, 112, 113, 121, 123, 124, 150, 151, 153, 163-165, 173.

—పురాతన జనుల పూర్వపశ్చిమ వ్యవహారములు, 15, 47.

—పురాతన జనుల పశ్చిమోత్తరత్వము, 79, 98-104, 117, 154, 165-167, 173-175, 178, 208, 223.

—అందరి జనులలో చూడుము, 83, 84, 98, 104, 125, 154, 158, 165, 166, 201, 204.
—అందరి ధర్మములోగము, 52, 70, 71, 101, 118, 152, 158.
—అందరి మతము, (చూ. సనా తన ధర్మము).
—అందరి యుస్పృశ్యత, (చూ. అస్పృశ్యత).
—అందరి వర్ణవ్యవస్థ, (చూ. వర్ణవ్యవస్థ).
—అందరి సంస్కారములు, 64, 77, 114; (చూ. సంఘ సంస్కార ములు).
అందరి స్త్రీలు : వసిష్ఠికా స్త్రీలు, 63, 99, 100.
అందరి స్త్రీ బాల్య వివాహము, 68, 99.
అందరి స్త్రీ విద్యాసమస్య, 67, 69, (చూ. స్త్రీ స్వాతంత్ర్య సమస్యలు).
అనాథ్యత్వము, 38, 51, 53, 55, 83, 100, 113.
అనుపపత్తులు నిరాకరణ, 48, 49, 51-58, 66, 75-77, 79, 81, 91-92, 98, 101, 104, 107, 110, 113, 117, 121, 123, 126, 130, 131, 136, 151, 160, 167, 169, 174, 176, 183, 187, 191, 199, 200, 203, 208, 209, 214, 220-223.
—కాలాతీతమైనది, 108, 109, 116, 174, 178, 198.
—లోకమునకు సందేశము, 182, 159, 160, 212.
—వీరుపక్షము వాదనము, 88, 100, 112, 118, 159, 169, 170.
భూతవాదము, 127, 128, 187.
మతసమన్వయము, 58, 64, 85, 89, 116, 175, (చూ. సనా తనధర్మము).
మతసహనము, 80, 82, 86, 88, 158, 169, 170, 199, 200, 213, 214.
మన్వాది ప్రజ్వర నివారణ, 227.
మహాత్ముని కొవశ్యకమగు సమాధాన విషయములు, 88.
మాతృదేవి, (చూ. శారదాదేవి).
ముక్తి, 9, 23, 34, 94, 142; ముక్తి : నిర్వాణము, 9.
—యోగము, 60.
రాజకీయము, 60.
రామకృష్ణ పరమహంస —అవతారము భారతదేశ పున రుద్ధరణార్థము, 183.
—ఆదిగ్రంథమూర్తి, 116, 179.

—ఆదిగ్రంథము లక్షణాదిగతము, 31, 144, 186.
—ఔచిత్యము దివ్యశక్తి, 179, 224.
—కర్తృత్వము, 1.
—మహాకర్తృత్వము, 31, 81, 82, 116, 224.
—శివ వాత్సల్యము, 26.
—సంకేతము, 102.
—సమగ్రసమూహ, 85.
—స్తోత్రము, 140, 147.
—ఆతనికి స్వామి శరణాగతి, 81.
—ఆతని కైవల్యము సాధించును, 25, 28, 86, 224, 225.
—ఆతనిచూర్చిన యదుస్థితగాథల వివరణము, 180.
—ఆతని జీవితచరిత్ర క్రమము పలుగాము విధానము, 91, 179, 180.
—ఆతని యాసులను బయలుదేరుట, 32.
—ఆతనియొడ వివేకానందస్వామి భక్తి, 27, 31, 33.
—ఆతని సందేశ వ్యాపనము, 155, 186.
వర్ణవ్యవస్థ, 5-8, 40, 64, 65, 69, 75, 90-92, 119.
—గుణకర్మములపై నాధారపడి యుండుట, 5, 8.
—సాంఘిక దుష్టత, 8, 65.
విద్య, 67, 69, 90, 114, 115, 122.
విప్రహారాధన, 45, 80, 81, 187.
విదేశీయుల నాగత్యశక్తి, 37, 46, 48, 53, 117, 160-162, 166, 171.
వివేకానందస్వామి
—అభేదదర్శనము, 7, 200, 203.
—ఆతనిపుట్టి మహాపరిక్రమణము, 62, 161, 162.
—ఆత్మసాక్షాత్కారము, 54, 79, 103, 142, 143, 145, 147, 148, 196.
—ఈశ్వర శరణాగతి, 4, 15, 16, 66, 72, 78, 106, 117, 128-130, 155, 161, 209-210.
—కార్యదక్షత, 4, 15, 18, 33, 50, 51, 54, 55, 57, 59, 80, 103, 104, 172, 187, 188, 209, 210, 219.
—కృతజ్ఞత, 2, 8, 75, 108, 118, 153, 155, 169, 215.
—గురుభక్తి, 26, 31, 33.
—జగదాచరణ విధానము, 94.
—దీనజన సానుభూతి, 24, 88.

39, 46-49, 51-58, 69, 70, 76, 77, 99, 104, 143, 167, 168, 187, 189, 204, 207, 208.
—భవభక్తి, 4, 15, 128.
—మాతృప్రేమ, 78.
—రాజకీయము నెడ స్నేహ భావము, 149.
—వినయము, 7, 16, 18, 20, 86, 110, 117, 118.
—వైరాగ్యము, 94, 131, 150.
—శంకలు, 4, 13.
—సోదర శిష్యప్రేమ, 19, 24, 29, 30.
—స్వభావము, 24, 29, 78, 93, 95, 131, 149, 168, 177.
పదములు, 2, 3, 10, 88, 108, 179.
[illegible]యాణము, 10, 13.
వైరాగ్యము, 15, 28, 71, 94, 128, 131, 181, 182.
వ్యాసుడు, 9, 11, 13, 91, 101.
శంకరాచార్యుడు ప్రచ్ఛన్న బౌద్ధుడనబడుట, 10.
శంకరుడు: బుద్ధుడు, 21, 22.
—శూద్రుని వేదాధికారము నుగూర్చి, 5-7.
శంకలు, 5-13.
శరణాగతి, 31, 57, 66, 72, 73, 106, 128, 130, 155, 164, 210.
శారదాదేవి, 18, 28, 222, 223.
—మహాత్మ్యము, 254, 255.
శిలము, 15, 16, 35, 36, 40, 41, 66, 67, 86, 89, 92, 98, 143, 144, 154, 155, 171, 173, 176-177, 181, 184, 186, 191, 200, 201, 205, 206, 211, 212, 219, 220.
శూద్రవేదాధికార విషయము, 5, 6.
శూద్రులు గొలుసెందుకుండకూడదు, 8.
సంఘ సంస్కరణము, 64, 77, 89, 90, 113.
సత్యకాముడు, 5.
సత్యము, 132, 136, 156, 177, 178, 197, 206, 211.
సనాతన ధర్మము, 15, 22, 37, 51-54, 64, 99-101, 120, 158, 159, 175, 179, 221.
(చూ. మతసముద్ధరణము).
సర్వమత మహాసభ, 60, 61, 160-162, 217.
స్త్రీ స్వాతంత్ర్య సముద్ధరణములు, 44, 63, 66-69, 75, 99,

స్త్రీలు వీధిలో నడచుటకుఁగూడ జంకుచుందురు! నాయెడ వారిదయ వర్ణనాతీతము. నేనిచటికి వచ్చిననాఁటినుండియు దమయిండ్లకు నన్నాహ్వానించి వారు నన్ను ఆదరించుచున్నారు. నాకు భోజన మిడుచున్నారు. ఉపన్యాసముల నేర్పఱచుచున్నారు, బజారునకుఁ దోడ్కొనిపోవుచున్నారు, వేయేల, నా సదుపాయముల నన్నిఁటిని వారే చూచుచున్నారు. వారికి నా కృతజ్ఞతాఋణమును సహస్రాంశమైనను దీర్పఁజాలను.

నిజమైన "శక్త్యుపాసకుఁడు" ఎవ్వరో మీకుఁ దెలియునా? భగవంతుఁడే సర్వజగద్వ్యాప్తమగు శక్తి యని గ్రహించి, స్త్రీని యీ శక్తిస్వరూపిణిగా నెవ్వఁడు గాంచునో వాఁడు. ఇచటి పురుషులు అనేకులు స్త్రీలయెడ నిట్టి మనోభావము కలవారు. "యత్ర నార్యస్తు పూజ్యన్తే రమన్తే తత్ర దేవతాఃఁ" (స్త్రీ లెచట పూజింపఁబడుదురో దేవతలు అచట రమింతురు) అని మనువు వచింపలేదా? ఇచటి పురుషులు యథాయోగ్యముగా స్త్రీల నాదరింతురు—అందుచేతనే వారంతటి విద్వాంసులై, స్వతంత్రులై, శక్తిమంతులై శోభించుచున్నారు. మనమో, దాసులమై, నిర్వీర్యులమై, మృతప్రాయులమై మనుచున్నాము. కారణము తెలియుచునే యున్నది.

ఈ దేశ స్త్రీ లెంతటి వినిర్మల హృదయలో! విశుద్ధ వర్తనలో! ఇరువది, ఇరువదియై దేండ్ల ప్రాయమునకు ముందు ఏ కొలఁదిమందిమాత్రమో పెండ్లియాడుదురు, వియత్తల

# శ్రీ వివేకానంద లేఖావళి

## (రెండవ భాగము)

అనువాదకుఁడు:
శ్రీ చిరంతనానంద స్వామి

పీఠికా రచయిత:
ఆంధ్ర విశ్వకళాపరిషదుపాధ్యక్షులగు
డాక్టర్, సర్ కట్టమంచి రామలింగారెడ్డి

శ్రీ రామకృష్ణమఠము
మైలాపూరు :: మద్రాసు

# విజ్ఞప్తి

వివేకానంద లేఖావళి **వివేకానంద హృదయ దర్పణము:**

భారత దేశ భక్తులకేకాక, భారతవర్ష పునర్నిర్మాణ కర్తల కెల్లరకును మార్గదర్శని; భారతీయులు దేశభక్తిరహితులై స్వధర్మచ్యుతులై, పాశ్చాత్యనాగరికతా వ్యామోహితులై యుండ, భారతీయ వైజ్ఞానిక వియత్తలమున మెఱసిన విద్యుల్లేఖావళి.

Letters of Swami Vivekananda అను గ్రంథము నకు మా యనువాదమగు దీనిని రెండు భాగములుగాఁ బ్రకటించియున్నాము. సాధ్యమైనంతవఱకు వెల తగ్గించి జనుల కందుబాటులో నుండునట్లు చేయు తలంపున, మూలమునఁ జదువరుల కంతగా ప్రయోజనకరముకాని కొన్ని లేఖలను, అట్టి భాగములను విడిచినను, ముఖ్యమగువాని నన్నిటిని వెలువరించియున్నాము. ఆయా వివరములు గ్రంథాంత మునఁ దెలుపఁబడినవి.

ఎంతటి కార్యనిమగ్నులైయున్నను, ఎట్లో తీఱిక చేసి కొని యీ లేఖావళికి పీఠిక వ్రాసిన డాక్టర్, సర్ కట్టమంచి రామలింగా రెడ్డిగారికి శ్రీ రామకృష్ణ భగవానుఁడు చిరాయు రారోగ్యములను, పరిపూర్ణ భక్తి జ్ఞానములను బ్రసాదించి వారిచే నితోధిక దేశభాషా సేవలను జేయించుఁగాక!

తూర్పుగోదావరిజిల్లా, రాజోలు తాలూకా, జనిపి రెడ్డివారిపాలెము వాస్తవ్యులు, కీర్తిశేషులు శ్రీ కంచెర్ల మంగమ్మ - వెంకటస్వామిగార్ల జ్ఞాపకార్థము వారి కుమార్లు ఈ పుస్తకప్రకటనకై ప్రథమముద్రణావసరమున నూట డెబ్బది రూపాయల ధనసాహాయ్య మొసర్చి వెల తగ్గించుటకు మాకుఁ దోడ్పడియున్నారు. శ్రీ రామకృష్ణ భగవానుఁడు వారిని వారి కుటుంబమును అనుగ్రహించుఁగాక!

శ్రీ రామకృష్ణమఠము
మైలాపూరు, చెన్నపురి
మార్చి, 1947.

చిరంతనానందస్వామి

# పీఠిక

చిరంతనానందస్వాములవారు రాంధ్రవాఙ్మయమున నిదివఱ
లోనే మంచిపేరును బ్రసిద్ధినిఁ గన్న మహనీయులు.
గద్యరచనయం దాధునికులలో నద్వితీయులు. నన్నయ్యను
చిన్నయ్యను జ్ఞప్తికిఁ దెచ్చువారు. వీరి శైలి మనోహరము;
అద్భుతము. శైలికంటెను ముఖ్యమైనది వీరు నివేదించు
విషయములు. వీరు వ్రాయునది వినోదార్థము కాదు, క్రీడగా
కాదు; గొప్ప మనస్సుతో, నిండుహృదయముతో జనుల
యొక్క ఐహికాముష్మిక వినియోగార్థము. ఇట్టి గొప్పవిష
యములను ఇంత రసవంతముగా వ్రాయుట చాలా దుస్తర
మైన పని. దానిని నెఱవేర్పఁజాలిన కొలఁది సంఖ్య గొప్ప
వారిలో బూర్వాశ్రమమున (బ్రహ్మచర్యాశ్రమమున)
మాధవచైతన్యులనియు, సన్న్యాసానంతరము చిరంత
నానందస్వామి ఎనియుఁ బేరువడసిన యీ గ్రంథకర్తగా
రొకరు.

కొన్నిసంవత్సరముల క్రిందట వీరితో సల్లాప
సౌఖ్యము ననుభవించుచు, వివేకానందస్వాములవారి లేఖ
లను తెనిఁగించి యాంధ్రలోకమునకు వికాసము కల్పింపుఁ
డని సూచించితిని. నా సూచన యధికప్రసంగమని నాకుఁ
దెలియకపోలేదు. నా యాతురత ఆ జిహ్వాచాపల్యమునకుఁ
బాల్పడఁజేసినది. తమ మనోరథమును కర్తవ్యమును ఆ
దిక్కుననే ప్రసరించి యుండుటచేత అనాయాసముగ నంగీ

కరించిరి. ఆ సంభాషణ నిమిత్తమాత్రము; హేతువు వారి మనోరథము.

వేయిన్ని తొంబన్నూట యెనిమిదవ సంవత్సరమున నన్నగా ముప్పదియేడేండ్ల క్రిందట వివేకానందుల లేఖలను గుఱించి మైసూరు పట్టణములోఁ బ్రసంగించితిని, ఆ సభకు వచ్చినవారి మాటలనుబట్టి యీ కాలమునకు వానికిఁ దగినంత ప్రాచుర్యము వచ్చి యుండలేదని తోఁచినది, ఇప్పటికిని వచ్చియున్నదో లేదో విచార్యము. వివేకానందుల రాజయోగాది తత్త్వగ్రంథములకును, ప్రసంగములకును లభించినంత వ్యాప్తి వారి లేఖలకు రాలేదు కాఁబోలు.

ఇది యెంతయు శోచనీయము. భారతదేశములోఁ బ్రతియింటను ఉండవలసిన పుస్తకములలో నిది యొకటి. బాలికా బాలకులెల్లరును శ్రద్ధతో పదే పదే చదువవలసిన పుస్తకములలో నిది యొకటి. నేను చిన్ననాఁడే దీనిని జదివితిని. నా యల్పజీవితమును కొంతకుం గొంత బహుశః తాత్కాలికముగా మేలునకుఁ దెచ్చుటకై పనికివచ్చిన గ్రంథములలో నిదియు, శ్రీరామకృష్ణ పరమహంసగారి దివ్యచరిత్రమును, ఉపదేశములును ముఖ్యములు.

ఈ లేఖలలోని విశేషము లెవ్వి? ఇవి అప్పుడప్పుడనేక ప్రదేశములనుండి వ్రాయఁబడినవి. వివేకానందులు హిందూతత్త్వ ప్రచారార్థము 'అమెరికా' ఖండమునకు యాత్రసలుపునపుడు 'జపాను' మొదలైన మధ్యదేశములను

దర్శించిరి. అచ్చటి స్థితిగతులను గమనించిరి. 'అమెరికా' లోఁ జేరినపిదప ఆ దేశముయొక్క ఔన్నత్యమును, అచ్చటి స్త్రీపురుషుల విద్యాదిగుణసంపత్తిని జూచి యద్భుతముతోఁ సహా ఆమోదమును జెందిరి. అట్టి తరుణములలో హిందూ జనుల స్థితిగతులకును, ఆ యభివృద్ధిఁ జెందిన దేశముల స్థితి గతులకును ఉండు వ్యత్యాసములు గ్రుడ్డివానికైనఁ గన్నులఁ గట్టినట్లు స్ఫురింపకపోవు. ఇఁక దివ్యదృష్టిఁ గలిగిన వివేకానందుల సంగతిఁ జెప్పవలయునా! చూచినది చూచినట్లు వ్రాసిరి, తట్టినవి తట్టినట్లు తెలిపిరి; ఎప్పుడెప్పు డేయే విషయములు గోచరించెనో, యేయే యోజనలు ప్రభవిల్లెనో వానిని వేఁడివేఁడిగా నివేదించిరి. అట్లనుటచే నివి శాశ్వత త్వములేని తాత్కాలికములైన సంచలన సంజనిత బుద్బుదములనుట యేమాత్రము కాదు. వివేకానందునివంటి దివ్యదృష్టి, దీర్ఘదర్శిత్వముఁ గల యఖండ జ్ఞానులయందు క్షణికములకు, సనాతనములకు భేదము లట్లె యుండదు. అవకాశమప్పటిద కావచ్చును; సిద్ధాంతమెప్పటిదియ.

ఈ లేఖలకు నుత్తేజకమైన కారణము వివేకానందుల దేశభక్తియు, దైవభక్తియు. 'దైవం పురుష రూపేణ.' దేవునియందు నిజమైన భక్తిఁగలిగినవాఁడు మానవకోటియందుఁ బ్రేమఁజూపకపోఁడు. మఱియు భగవంతుని కృపావిశేషముచేఁ దాను ఉద్దేశించిన ప్రయోజనములన్నియుఁ దప్పక నెఱవేఱునను విశ్వాసమును వహించినవాఁడగును. జయము సిద్ధమని నమ్మినవాఁడు కార్యములయం దుత్సాహమును

జూపును. ఈ లేఖలయందు దైవభక్తి, మానవభక్తి, కార్యాసక్తి—ఇవి నిరంతర సంయోగముఁ దాల్చి జీవి తాంధకారమును దొలఁగింపఁజేయు జ్యోతిగ నుండుట స్పష్టము.

మానవులయందలి ప్రేమ ముఖ్యముగాను సమాజము గాను ప్రభవించి, ప్రవహించు రంగము తనదేశము, తనజాతి. భారతీయులపై స్వాములవారి కుండు ప్రేమావేశము ఇంతిం తనరానిది; కులభేదములు, మతభేదములు మొదలగు వైష మ్యములచే నేమాత్రము దూషితము, పరిమితము కానిది; ఐనను జాలితోఁ గూడికొన్నది. ఈ జాలి, శోకము, ఎందు లకు? మన హీనస్థితినిగూర్చి. హిందువుల తత్త్వశాస్త్రములు, ధర్మోపదేశములు భావాంబరమున ఉచ్చస్థానము నధిష్ఠించి యుండు నఖండతేజస్సులు. మఱి, వారి శీలము, దినదిన వర్తనము, జీవితము వ్యక్తులనుబట్టి గణించినను సరే; సమష్టి సాంఘికముగా లెక్కించినను సరే; చాలహీనము, దౌర్గత్యపూరితము; ఐకమత్యము లేదు, పరస్పర విశ్వాసము తక్కువ. సత్యము విశ్వాసమున కాలవాలము. ఒకరియుం దొకరికి నమ్మకము లేదన్న, వీనిమాటయందు వానికి, వాని మాటయందు వీనికి నమ్మకము లేదనుట. అనఁగా, వీఁ డసత్యపరుఁడని వాఁడు, వాఁడసత్యపరుఁడని వీఁడు శంకించుట. సత్యము సామాన్యముగాఁ బ్రవర్తిల్లెనేని సంఘమున నిట్టి సంశయము లుండవు. దానిసంఘటనము విఘటనము కానేరదు. హిందువులలో విద్యతక్కువ; చాదస్తము లెక్కువ,

శ్రోత్రము లేదు; బాసిసల భావములు తఱచు. కావున నిక్కమైన సాత్త్వికమును అరిది. ఆర్థికముగ తుయము, శ్రోమము పట్టినవారలు. కోటానఁగోట్ల జనులకు అనాఁడు ఒక్కపూటయైనఁ గడుపు నిండ కూడు దొరకుట కష్టము.

ఏమీ! ఐహికమునుగుఱించి యంత తెలిసిన వారు వర్తనమున నింత నీచస్థితికి రానేల? పరలోకమునకు సమీప స్థులగుటవలననా, ఈ లోకమునకు దూరులైరి? ఐహికాముష్మికములు పరస్పర విధ్వంసకములా, యన్యోన్యాశ్రయములు కావా? ఒక్క భగవంతుఁడే కదా యీ రెంటికిని గారణభూతుఁడు? ఒక్క బుగ్గనుండియ యొకవంక పాలు, నొకవంక విషముఁ బ్రవహించునా? హిందువులలో విచ్ఛిన్నమైన జీవితమును బునస్సంధాన మొనరించి యేకాగ్రముగఁ బరివర్తించునట్లు చేయుట సాధ్యముకాదా? అట్టి పురోవృద్ధి మార్గము లెవ్వి ఇత్యాది గంభీరములైన భావములతో నిండి భారతీయులకును—అందుఁ బ్రధానముగా హిందువులకును—అమూల్యములైన వితర్కములతోను ఉపదేశములతోను నిండియున్నదీ లేఖాకృతి.

వ్యక్తికి సంఘమునకు, మతమునకుఁ బ్రకృత్యాది శాస్త్రములకు, ఇహమునకుఁ బరమునకుఁ, ధ్యానమునకు నార్థికాభ్యుదయమునకు, శాంతమునకు శ్రోత్రమునకు, విమర్శనదృష్టితోఁ జూచినయెడలఁ బరస్పర వైరుధ్యము లేదనియు, నవి నిత్యమును నిరంతరమునైన సంయోగమును మనయందుఁ దాల్చినవే కాని, మన జీవితము పరిష్కృతము,

పరిపక్వము, పరిపూర్ణము కానేరదనుట యీ లేఖల యమోఘమైన సిద్ధాంతము.

కావునసే కదా మన భారతీయులలో నాబాలగోపాల మెల్లరును జదివి యనుష్ఠానమునకుఁ దెచ్చుకొనవలసిన మహత్తర గ్రంథములలో నిది యొక్కటి యని మొట్ట మొదటనే నేను సాహసించి నివేదించియుండుట? ఈ కర్తవ్య మాంధ్రులలో సులభముగ నెఱవేఱుఁ జేయఁబడు టకునై చిరంతనానందస్వాములు తెనుఁగున నాకర్షకశైలి యందు దీనిని రచించి మనకెల్లరకు వందనీయులైరి. వారి కృషికి వారు కోరు ఫలమొక్కటియ. మనయొక్క శీలాభివృద్ధి, మనదేశముయొక్క పురోవృద్ధి, వీనికై వలసిన ప్రయత్నములను ద్రికరణశుద్ధిగఁ జేసి, వారి ఋణమును దీర్చి, వారికి మనకృతజ్ఞతను దెలిపి ధన్యులమగుదుముగాక యని నా ప్రార్థన.

పద్మప్రభాస,
చిత్తూరు,
9-2-'46.

కట్టమంచి రామలింగారెడ్డి

ఓమ్

ఓం నమో భగవతే శ్రీ రామకృష్ణాయ!

# శ్రీ వివేకానంద లేఖావళి

## 1

1894.

ప్రాణాధిక—...సరియే కాని నాయనా, భారతదేశమున ధర్మమేమైన నింకను మిగిలియున్నదనియా నీ యభిప్రాయము! జ్ఞానయోగము, రాజయోగము, భక్తియోగము—ఇవన్నియుఁ బలాయనమైనవి—ఇఁక నస్పృశ్యత యొకటియే, 'నన్ను ముట్టుకొనకుము!' అను యోగమొక్కటియే నిలిచియున్నది. 'ప్రపంచమంతయు నశుద్ధము, నే నొక్కఁడనే శుద్ధుఁడను!' పరిశుద్ధ బ్రహ్మజ్ఞానము! శ్రీరామకృష్ణ! ఈరోజులలో బ్రహ్మ మంతరంగమునఁగాని, కైలాసమునఁగాని, వైకుంఠమునఁగాని, సకలజీవకోటిలోఁగాని లేదు—మఱి యెచటనున్నదనిన, వంటకుండలో. "త్రిభువన ముపకారశ్రేణిభిః ప్రీయమాణః"—తమ యుపకార పరంపరలచే ముల్లోకముల నానందింపఁజేయుట పూర్వము మహాపురుషలక్షణముగాఁ జెప్పఁబడుచుండెడిది—ఇపుడో యనిన, "నే నొక్కఁడనే శుద్ధుఁడను, జగమంతయు నశుద్ధము—పోయి ధనము గైకొనివచ్చి నా పాదసన్నిధిని సమర్పింపుము" అనునది మహాపురుషలక్షణము...ఇచటి నా ప్రచారమును జాలించి యింటికి మఱలుమని వ్రాయుధీమంతునకు "ఈ దేశమే నాయిల్లు—హిందూదేశమున

నేమున్నది?" అని చెప్పుము. ధర్మము నాదరించువా రెవరు? విద్య నాదరించువా రెవ్వరు?

ఇంటికి మఱలుటయా!! ఇల్లెక్కడ? ముక్తినిగాని, భక్తినిగాని నేను లక్ష్యింపను, వానికంటె "వసన్తవల్లోక హితం చరన్తః" యనునట్లు (నిరాడంబరముగా) వసంతము వలె లోకహిత మొనరించుచు, లక్షపర్యాయములైనను నరకమునకైనను సరియే, వెడలుటయే నా యభిమతము, నా ధర్మము. అలసుల, కఠినహృదయుల, క్రూరుల, స్వార్థపరుల—జోలి నాకేల? ఎవఁ డదృష్టవంతుఁడో వాఁడే యీ మహాకార్యమునఁ దోడ్పడుఁగాక.

...అచటివా రందఱును నాకుఁ బ్రేమపాత్రులే—ఈ విషయమును వారందఱికిను దెలుపుము. అందఱితోడ్వాటును నాకుఁ గావలసియున్నది. ధనమువలనఁగాని, పేరువలనఁగాని, ప్రతిష్ఠవలనఁగాని, పాండితివలనఁగాని లాభము లేదు. కష్టపర్వతములను బటాపంచలు చేయఁజాలునది శీలము, సత్స్వభావము. ఈ సంగతి మఱవకుఁడు...—సదా మీ స్నేహపాత్రుఁడు, వివేకానందుఁడు.

**2**

షికాగో, 3-1-1895.

ప్రియవర—ప్రేమ—విశ్వాస—కృతజ్ఞతాపూర్ణహృదయుఁడనై మీకు వ్రాయుటకై కలము చేపట్టితిని. స్థిరబుద్ధియు స్థిరభావములును గల వ్యక్తులను లోకమున నే నింతవఱకే కొలఁదిమందినో చూచినాను.—అట్టివారిలో మీరొకరని

చెప్పవలసియున్నది. ఆచరణశక్తియే కాక, యత్యద్భుత సమ్మేళన మొందియున్న జ్ఞానమును సానుభూతియు మీ వశమైయున్నవి. మఱియు మీరు నిష్కపటహృదయులు, కావున, నాయభిప్రాయములను గొన్నిటిని మీకు విప్పి చెప్పెదను.

భారతదేశమున మన యుద్యమము చక్కఁగా నంకురించినది, దానిని మనము సంరక్షించుటయేకాక, విశేషశక్తిసామర్థ్యములతో వికాసము నొందింపవలసి యున్నది. ఇదే తరుణము, ఇది దాఁటిన, మఱియొకతరుణము దొరకదు. పరిస్థితులను బాగుగాఁ బరిశీలించినపిమ్మట నాకిట్లు తోఁచుచున్నది. చెన్నపట్టణమున మొట్టమొదటఁ దత్త్వకళాశాలను స్థాపించుట మంచిది; తరువాతఁ క్రమముగాఁ దదాశయములను నవకాశమును విస్తరింపవచ్చును; వేదములందును వివిధమైన భాష్యములందును వీనితోఁబాటు ప్రపంచమందలి యితరమతధర్మములందును విద్యార్థులకుఁ గూలంకషమైన విద్య గఱపవలయును. మఱియు నీ కళాశాలనుండి యాంగ్లమునందును దేశీయభాషయందును నొక పత్రికను నడపవలయును.

ఇది కేవలము మొదటి మెట్టు; అల్పారంభములే మహాకార్యములై పరిణమించును గదా. ప్రాచీన నవీన జీవనదృక్పథములను రెంటిని గణుతించుటచేఁ జెన్ననగర మిపుడు మహత్తరమైన మధ్యేమార్గము నవలంబించుచున్నది.

గుణదోషములను బరిశీలించి సమాజమును బున ర్నిర్మాణము చేయవలసియున్నదనుటలో విద్యాధికులతో నేను బూర్తిగా నేకీభవింతును. కాని దీనికి మార్గము? సంస్కర్తల విధ్వంసకమార్గములు నిష్ఫలములైనవి. నా మార్గమిది. గతకాలమున మనము చేసినపని దోషభూయిష్ఠము కాదు, ఎన్నిటికిని కాదు. మన సంఘము చెడ్డదికాదు. మంచిదే, ఇంకను మంచిది కావలయునని మాత్రమే నేను జెప్పెదను. భ్రమను వీడి సత్యమును, చెడుగును వీడి మంచిని గ్రహింపవలయుననుట కాదు, కాని సత్యమునుండి—శ్రేయము నుండి—అధికతర శ్రేయమును బరమశ్రేయమును బొంద వలసియున్నది. నా దేశీయులకు నేను జెప్పిదిది: "ఇంత వఱకు మీరుచేసినది చక్కగనే యున్నది; మఱింత చక్కని పనిచేయుటకుఁ దరుణమిది." ఉదాహరణమునకు వర్ణవ్యవస్థ నెత్తుకొందము. వర్ణమనఁగా జాతి. సృష్టివిష యమున మొదటఁ దోఁచు భావమిదియే. సృష్టియనఁగా విచిత్రత—అనఁగా జాతి. "ఏకమగు నే ననేకమగు చున్నాను."* సృష్టికిఁ బూర్వ మేకత్వ మనునది యుండ వలయును. భిన్నత్వమే—వైచిత్ర్యమే—సృష్టి. వైచిత్ర్యము నశించినచో సృష్టియే నశించును. ఏజాతియైనను సజీవమై, వీర్యవంతమైయున్నంతవఱకు వైచిత్ర్యమును వెలువరించు చుండవలయును. వైచిత్ర్యమును వెలువఱుచుట మాని నంతనే జాతియు నశించును, వ్యక్తి తన స్వభావమును—

* "ఏక ఏవ అగ్ర ఆసీత్, సోఽమన్యత బహుస్యాం ప్రజాయేయ ఇతి."—శ్రుతి.

ప్రకృతిని—జాతిని—వ్యక్తమొనర్ప స్వతంత్రమైయున్నది—ఇదియే జాతియందలి మూలభావము. కావుననే జాతివ్యవస్థ వేలకొలఁది సంవత్సరములనుండియు నిలిచియున్నది. అతి నవీనస్మృతులలోఁ గూడ జాత్యంతరోద్భవనము నిషేధింపఁబడలేదు, అతిప్రాచీనస్మృతులలోనైతే మంతర్వివాహము నిషేధింపఁబడలేదు. అగుచో, భారతదేశపతనమునకుఁ గారణమేమి?—పైనిదెల్పిన జాతిభావమును విడనాడుటయే. గీత తెలుపు రీతిని జాతి నశించిన, లోకమే నశించును. ఈ వైచిత్ర్యమును నిరోధించుటచేఁ బ్రపంచమే నశించునని తేలుచున్నది. నేటి వర్ణవ్యవస్థ సరియైనదికాదు, పైపెచ్చు తద్వికాసమునకుఁ బ్రతిబంధకము. జాతియొక్క వ్యాపారమగు వైచిత్ర్యప్రకటనమును స్వేచ్ఛగా సాగనీయక నిజముగా నిది యరికట్టియున్నది. చైతన్యరహితమై, పాషాణతుల్యమైన యే యాచారమైనను, ఆధిక్యమైనను, ఎట్టిపరంపరానుగతవర్గమైనను జాతిని సంపూర్ణవికాసము నొందనీయక నిరోధించును; మఱియు నే జాతియైనను, సమాజమైనను, ఈ బహుళవైచిత్ర్యమును వెలువఱుచుట మానినంతనే నశించితీరును. కావున స్వదేశీయులారా! నామాట వినుఁడు, జాతివ్యవస్థను మీరు నిరోధించి వెలివేయుటచేతనే భారతదేశ మధోగతి పాలైనది. పాషాణతుల్యమైన యే "అగ్రజాతి" యైనను జాతి యనిపించుకొనఁజాలదు. అది జాతివ్యవస్థకు ఘాత. స్వేచ్ఛగా జాతి నాత్మవికాసము నొందనిండు; ఆటంకములను దొలఁగింపుఁడు, అప్పుడు మన మభివృద్ధినొందుదుము. ఐరోపాఖండమును గనుఁడు. వ్యక్తుల

పురోగమనమార్గమందలి యాటంకములను జాలవఱకుఁ దొలఁగించి, ప్రతివ్యక్తియుఁ దనజాతిని వికసింపఁజేసికొను సదవకాశ మొసఁగి,—యిట్లు జాతికి స్వాతంత్ర్య మీయఁగలుగుటచేతనే యిరోపాఖండ మభివృద్ధిపొందినది. అమెరికాలో సరియగు జాతివ్యవస్థ వికాసమునొందుటకు మహోత్తమమైన యవకాశము గలదు. కావుననే యమెరికా దేశీయులు ఘనులైనారు. శిశువు జన్మించినంతనే జ్యోతిషికులు తదీయజాతిని నిర్ణయింపఁబూనుదురని ప్రతి హిందువు నకును దెలియును. ఇదియే నిజమైనజాతి, నిజమైన వ్యక్తిత్వము; జ్యోతిషము దానిని గుర్తించియున్నది. మఱల జాతికి సంపూర్ణస్వాతంత్ర్యము నొసఁగుటచేతనే నున మభివృద్ధినొందఁగలము. వైచిత్ర్యమనఁగా నసమత్వమని కాని, ప్రత్యేకాధికారమనికాని భావింపరాదు. హిందువులు దేనిని విడనాడనక్కఱలేదనియు బహుశతాబ్దాగత దాస్యఫలిత మగు మాంద్యమును వీడి, మహర్షులు చూపిన మార్గమునఁ జరింపఁదగుననియు వారికిఁ దెలుపుదును—ఇదియే నా విధానము. ప్రజాపీడనముతోఁగూడిన...ప్రభుత్వమున మన యభివృద్ధి వెనుకఁబడినదనుట వాస్తవము, ఏలన నపుడభివృద్ధిమాట యటుండ, 'ఉండుటయా, యూడుటయా' యను సమస్య యేర్పడినది, ఇపు డాయెత్తిడి తొలఁగిపోయినది కావున మనము ముందంజవేయవలయును,—స్వధర్మత్యాగులును మిషనరీలును దెలుపు విధ్వంసకమార్గమునఁగాక స్వధర్మమార్గమున—ముందంజవేయవలయును. భవనము పూర్తికానిచో నంతయు వికృతముగాఁ గాన్పిం

చును — మనవిషయముకూడ నిట్టిదే. ప్రజాపరిపీడనముతోఁ గూడిన శతాబ్దములలో భవననిర్మాణము నాఁపివేయవలసి వచ్చినది. ఇపుడు భవనమును బూర్తిచేయుఁడు — చేసినచో సర్వము యథాస్థితియందు వెలయుచు దివ్యసుందరమై దీపించును. ఇదియే నాకార్యవిధానము. ఇది నాదృఢవిశ్వాసము. ప్రతిజాతియందును ప్రతిసంఘమునను జాతీయజీవనవాహిని ముఖ్యమగు నొక మార్గమునఁ బ్రవహించుచుండును; భారతదేశమున నీ ముఖ్యమార్గము మతము, పరమార్థము. దీనిని మీరు బలపఱిచినచో, నిరువైపులనున్న జలమును దీనితోఁబాటు ప్రవహించితీరును. నా కార్యక్రమమునం దిదియొక ప్రధానాంశము. కాలక్రమమున మిగిలిన కార్యక్రమమునంతను దెలుపనెంతును. ఐనను ప్రస్తుత మీ దేశమున సైతము నేను నిర్వహింపవలయు నొకకార్యము గలదని తోఁచుచున్నది. మతియు వేఱొచ్చటినుండియుఁగాక, యీ దేశమునుండియే తోడ్పాటు లభింపఁగలదని యూహించుచున్నాను. కాని యింతవఱకు నాయాశయములను వ్యాప్తి చేయుటకంటె మతోపనిని చేయఁజాలనైతిని. ఇపుడు భారతదేశమున సైత మిట్టిప్రయత్నమే జరుగవలయునని నిశ్చయించితిని...భారతదేశమునకు నే నెపుడు రాఁగలనో నాకేతెలియదు. భగవదాజ్ఞాబద్ధుఁడను. నేను వానిచేతిలో నున్నాను.

"ప్రభూ! సర్వేశ్వరా! ఈ లోకమున నిధినిక్షేపముల నన్వేషించుచు, నీవే నా వెన్నిధివని — చింతామణివని — కనుఁగొంటిని. నన్ను నీకు సమర్పించుకొనుచున్నాను.

"ప్రీతిపాత్రుని వెదకుచు, నీవే నా ప్రాణప్రియుఁడవని కనుఁగొంటిని. నన్ను నీకు సమర్పించుకొనుచున్నాను." (యజుర్వేదసంహిత.)

భగవానుఁడు మిమ్ము సదా, సర్వదా, అనుగ్రహించుఁగాక!—సదా కృతజ్ఞతాబద్ధుఁడు, భవదీయుఁడు, వివేకానందుఁడు.

3

షికాగో, 11-1-1895.

ప్రేమాస్పద—, ఇప్పుడే నీ లేఖ యందినది...ఎవరేమి యెఱ్ఱైతిననుఁ * హిందువుల వేదాంతమతము (విశ్వమత మహాసభలో) తన 'తాహతును' నిలువఁబెట్టుకొనఁగలిగినది. డాక్టర్ బా—యును ఆతరగతి వ్యక్తులును 'శుద్ధ సనాతనులు,' వారివలన నే నెన్నఁటికిని సాయము నపేక్షింపను ...పరమేశ్వరుఁడు నా కీదేశములో మిత్రుల నసేకులను సమకూర్చియున్నాఁడు, వారిసంఖ్య నిరంతరము వృద్ధిపొందుచున్నది...భగవంతుఁడు వారి ననుగ్రహించుఁగాక!... ఇంతవఱకు సదా నీ దేశములో మహాకేంద్రము లనఁదగు న్యూయార్క్, బోస్టన్ పట్టణములనడుమ సంచరించుచున్నాను—బోస్టన్ ఈ దేశమునకు ధీశక్తి యనియు న్యూయార్క్ ఖజానాయనియుఁ జెప్పవచ్చును. ఈ రెంటి

* జె. ఎచ్. బారోస్ (Rev. J. H. Barrows) అను నాతఁడు వ్రాసిన The World's Parliament of Religions (విశ్వమత మహాసభ) యను గ్రంథమును జూడుఁడు.

యందునుగూడ నావిజయ మసామాన్యమై యొప్పినది. వార్తాపత్రికాప్రకటనలను నేను లక్ష్యింపను, అట్టివానిని వేనిని మీకు నేను బంపుదునని మీ రాసింపరాదు. ఉద్యమ ప్రారంభమునకుఁ గొంచెము "హోరు" కావలసి వచ్చినది, అది చాలును.

...మీ రవలంబింపవలసిన కార్యక్రమము నిదివఱకే మీకుఁ దెలిపియున్నాను. ఇపుడు మీరు దాని నెంతవఱకు సాధింపఁగలరో కార్యరూపమున నాకుఁ జూపవలయును. అర్థ రహిత ప్రలాపము లిఁక బనికి రావు, కార్యరంగమున దిగ వలయును; నిజమైన పని చేసి చూపి, హిందువులు తమ మాటలను నిలువఁబెట్టుకొనవలయును, చేతఁగాని చో వా రెందుకును బనికిరారన్నమాట...నా విషయమో యందురా, సత్యప్రకటనమే నా మతము, ఇచటనైన నేమి, మఱెచ్చట నైన నేమి!

నన్నుగాని, మిమ్ముఁగాని, జనులు దూషింపనిండు, భూషింపనిండు, ఇఁకముందెన్నఁడు మీరు వానిని లక్ష్యింప కుఁడు, పని సాగింపుఁడు, సింహబలసాహసములతోఁ బని సాగింపుఁడు, భగవంతుఁడు మిమ్మనుగ్రహించును. ప్రాణము లున్నంతవఱకు నేను నాయుద్యమమును విడువను, మరణా నంతరముకూడ లోకకల్యాణార్థము కృషిచేసెదను. అస త్యముకంటె సత్యము కోటిరెట్లు ఘనతరము; సౌజన్యవిష యము నిట్టిదే. సత్యసౌజన్యములు మీవద్దనున్నచో, అప్రతిహతమగు మార్గమేర్పడును.

...ఉత్తములు వేలకొలఁదిమంది నన్ను గణుతించుచున్నారు; ఇది మీకుఁ దెలియును గావున భగవంతుని యందు విశ్వాసము గలిగియుండుఁడు. వార్తాపత్రికాశ్రుతోపలన్నియు నాకుఁ గలుగఁజేయఁగలిగిన దానికంటె విశేషమైన పలుకుబడి క్రమముగా నాకీదేశమునఁ గలుగుచున్నది...

శీలము, నైర్మల్యము, సత్యవ్రతము—వ్యక్తిత్వము—వీని ప్రభావమే ప్రభావము. ఇవి నావద్దనున్నంతవఱకు నా శిరోజమునైన నెవ్వఁడును దాఁకఁజాలఁడు, నా విషయమై మీరు తాపత్రయపడనక్కఱలేదు. నాకార్యవిఘాతము చేయఁబూనిన వారియత్నము భగ్నమగును, భగవద్వాక్యమును స్మరింపుఁడు...పుస్తకములలో, వాదములలో నేమున్నది? ప్రత్యక్షజీవితమే, ఆచరణమే, అఖండశక్తిమంతము, ఇదియే మానవుల హృదయమును వశమొనర్చుకొనును. ఆచరణమే వ్యక్తిప్రభావ నిలయము...విషయమును నానాఁటికి భగవంతుఁడు నాకు విస్పష్టమొనర్చుచున్నాఁడు. కృషిచేయుఁడు, తీవ్రకృషిచేయుఁడు. అర్థరహిత ప్రసంగము లిఁక జాలును; భగవంతునిగూర్చి మాటలాడుఁడు. ఆయుఃప్రమాణ మత్యల్పము, వంచకులను గూర్చియు వెడఁగులను గూర్చియుఁ బ్రసంగించుచుఁ గాలయాపన చేయుటకు వ్యవధిలేదు.

ప్రతిదేశమును బ్రతిమానవుఁడును దన్ను దానే యుద్ధరించుకోవలయును; పరులు వచ్చి సాయముచేయుదురని యాసింపకుఁడు. ఇచటఁ దీవ్రకృషిచేసి మీరుద్య

మమునకుఁగాను నేనపుడపుడు కొంచెము డబ్బు పంపఁగలను —అంతవఱకే. దీనికోసము మీరు వేచియుండ వలసివచ్చిన పక్షమునఁ బని చాలించుటయే మేలు. నా యాశయము లంకురింపుట కిదిమహాక్షేత్రమనియుఁ హిందువులైననేమి, మహమ్మదీయులైననేమి, క్రైస్తవులైననేమి—భగవంతుని ప్రేమించువా రెప్పవారైనను సరియే.—వారికి నేను దాసుఁడననియు గ్రహింపుఁడు.

...నెమ్మదిగా, నిశ్శబ్దముగాఁ బనిచేయవలయునని నాకోరిక, భగవంతుఁడే సదా నాకుఁ బ్రాపైయున్నాఁడు. నిష్కపటులై, స్వార్థరహితులై, యన్నిటికంటెను విశుద్ధ చరిత్రులై, మీ యిచ్ఛవచ్చినచో నన్ననుసరింపుఁడు. మీ కివే నా యాశీస్సులు. ఒకరినొక రభినందించుకొనుచుఁ గూర్చుండుట కిపుడు వ్యవధిలేదు. ఈ మహాసమరానంతరము మనసార మనమొండొరుల నభినందించుకోవచ్చును. ఒండొరులతో మన యాశయములను ముచ్చటించుకోవచ్చును. ప్రజ్ఞలు పలుకకుఁడు. నడుములు బిగియింపుఁడు, పనిచేయుఁడు, కార్యశూరులు గండు! హిందూదేశమున మీ రింతవఱకుఁ జేసిన ఘనకార్యమేదో నాకుఁ జూపుఁడు—మీరు నిర్మించిన కేంద్ర మేదో, మీరు కట్టించిన దేవాలయ మేదో, నెలకొల్పిన భవనమేదో, నాకుఁ జూపుఁడు—మీతో సహకారమునఁ బనిచేయు వ్యక్తులెవరో నాకుఁ జెప్పుఁడు—ఎంతసేపు ప్రగల్భములు, ప్రగల్భములు.—అంతే! మేము గొప్పవారము, మేము ఘనులము! అర్థరహితప్రలాపము! మన మర్కటకులము, ఇది మనస్థితి! పేరుప్రతిష్ఠలు మున్నగు

బూటకములతో—ఈ ప్రాఁకులాటతో—నా కేమిపని? అవి యేమైన నాకేమి? వందలకొలఁదిమంది భగవత్సన్నిధి కరు దెంచుటయే నాకు వాంఛనీయము! వారేరి? వారు నాకుఁ గావలసియున్నారు, వారిని నేను గనవలయును. వా రెచట నున్నారో మీరు వెదకి కనుఁగొనవలయును. నాకు మీరిచ్చు చున్న వేమి? పేరుప్రతిష్ఠలు. వానిని గంగార్పణముచేసి, యో ధీరులారా! నా భారతవీరులారా! మీరు కార్యరంగ మున నుఱుకవలసియున్నది. నా దీక్షను మీరింకను గుర్తింప కున్నారు—నా తత్త్వము మీ కింకను బోధపడలేదు! మాంద్యము, భోగానుభవము—అను మీ ప్రాఁతపుంతల లోనే నడయాడుచున్నారు. అలసతను నైహికాముష్మిక భోగములను విసర్జింపుఁడు. త్యాగాగ్నికీలలలో దుమికి జనులకుఁ బారమార్థికచింతఁ గలిగింపుఁడు.

నా ధైర్యమును నుత్సాహమును గ్రహింతురుగాక యని, మనఃపూర్వకముగా వర్తింతురుగాక యని, కార్య శూరులై రణరంగమున వీరమరణము నొందుదురుగాక యని నిరంతరము ప్రార్థించు—వివేకానందుఁడు.

మఱియొకమాట.—మనలగూర్చి ప్రతికూలముగాఁ గాని, యనుకూలముగాఁగాని, యేపుల్లయ్యయో, యెల్లయ్య యో చెప్పు మాటలను నమ్మక, తమశక్తిసామర్థ్యముల నన్నిటిని నుద్యమముపైఁ గేంద్రీకరింపుఁడని...తోడను మిగిలినవారందఱితోడను జెప్పము.—వి.

4

12-1-1895.

పేరుప్రతిష్ఠలనుగాని మతియే బూటకమునుగాని నేను లక్ష్యించువాఁడను గానని నిష్కర్షగా గ్రహింపుఁడు. లోక కల్యాణార్థము నాయాశయములను ప్రచారముచేయుటయే నాయభిమతము. మీరు గొప్పపనిచేసితిరి, కాని ఫలిత మేమి?—అది నాకుఁ బేరుప్రతిష్ఠలను గలుగఁజేసినది. అమూల్యమగు నీ జీవితమును లోకుల పొగడ్తలను సంపాదించుటకై వ్యయించుట పాడిగాదు. అట్టి వెఱ్ఱినడత నడచుటకు నాకు వ్యవధిలేదు. మన యాశయములను వ్యాప్తిచేసి భారతదేశములో నొక వ్యవస్థను—ఒక సంఘమును—నెలకొల్పుటకు మీరు చేసినపనియేమి? ఏమియు లేదు, లేనేలేదు.

అన్యోన్యసహకారము, అన్యోన్యగుణగ్రహణము—వీనిని హిందువులకు బోధించు సంస్థ యత్యావశ్యకము. ఇచటి నా యుద్యమమునుగూర్చి తమ యభినందనమును ప్రకటించుటకై కలకత్తాలో నైదువేలమంది సమావేశమై రనుచున్నారా?—మంచిది! కాని తలకొక యణా యిమ్మని మీరు వారి నడిగినపక్షమున వా రిచ్చియుందురా? మన జాతీయకథయంతయుఁ బసిపాపలే బరులపై నాధారపడుటతోఁ గూడుకొనియున్నది. బువ్వ కలిపి నోటి కందించిన యెడలఁ దినుటకు వారందఱును సిద్ధముగానున్నారు; కొందఱు కదియుఁ జాలదు, పాపము!—గొంతులోనుండి దానిని

గ్రిందికిఁ ద్రోయవలయును. మీకు మీరు సాయపడఁజాల నిచో జీవించుటకు మీ రనర్హులు...

నా జనసామాన్యవిద్యాకార్యక్రమమును బ్రస్తుతము విరమించినాను. అది క్రమక్రమముగా సాగును. ప్రచండ దీక్షయు నుత్సాహమును గల ప్రచారకదళము—సేవక దళము—నా కిపుడు కావలయునదిది. ఒండొంటితో సంప్ర తించురీతిని వివిధమతధర్మములను సంస్కృతమును వేదాంత మందలి వివిధసంప్రదాయములను ముఖ్యమైన కొన్ని దేశీయ భాషలను గఱపుటకై చెన్నపట్టణమున మన కొక కళాశాల యుండవలయును; దీనితోఁబాటొక ముద్రణాలయమును దన్మూలమున నాంగ్లమునను దేశీయభాషలందును బత్రిక లును వెలువడవలయును. ఈ కార్యమును నెఱవేర్చినయెడల మీరేమైనను సాధించితిరని నే ననుకొనఁగలను. పనిచేయ సంసిద్ధులమని దేశస్థులను జూపనిండు. భారతదేశమున నిట్టి కార్యమును మీరు దేనిని జేయఁజాలనియెడల నామాట తలపెట్టక నన్ను విడిచిపెట్టుఁడు. నాకు లోకమున కొసఁగ వలయు నొక సందేశము గలదు. ఎవ్వ రభినందింతురో, ఎవ్వ రాచరింతురో వారికి నేను దానినొసఁగెదను. దానిని స్వీకరించువా రెవ్వరైన నాకేమి! "పరమపితయగు భగవంతుని యాజ్ఞ ననువర్తించువాఁ డెవ్వఁడో వాఁడే"* నావాఁడు...

---

* "He who doeth the will of My Father, is my own." —Bible.

నా పేరునకు మీరు ప్రాముఖ్యము చూపరాదు. కొనసాగవలసినవి, కార్యరూపము నొందవలసినవి నా యాశయములు—ఇదియే నా యభిమతము. ప్రవక్తలై, ఆచార్యులై వెలసినవా రందఱియొక్కయు శిష్యులు తమ గురుని భావముల ననివార్యముగా, అభేద్యముగా, నాతని వ్యక్తితో ముడివెట్టి, తుదకాతని పేరు నిలువఁబెట్టవలయు నను నాందోళనమున నాతని భావములను గంగపాలుచేసిరి. శ్రీరామకృష్ణుని శిష్యులును నీ పుంతనే త్రొక్కకుండుటకుఁ గాను జాగరూకులు కావలయును. వ్యక్తినిగాదు, ఆశయము లను లక్ష్యమున నిడుకొని పనిచేయుఁడు. భగవంతుఁడు మిమ్మనుగ్రహించుఁగాక!—ఆశీర్వాదములు.—సదా మీ వివేకానందుఁడు.

*5*

## ధీరమాత యనునొక యమెరికా దేశీయ మహిళా మతల్లి పితృవియోగము నొందిన సందర్భమున స్వామి యామెకు వ్రాసిన లేఖ

బ్రూక్లిన్ జనవరి 1895.

...మీ నాయన తన శరీరమును జాలించునని నాకుఁ బొడకట్టినది; కఠోరమగు మాయాతరంగ పాతమునకు గుఱికానున్న సమయమున నెవ్వరికిని వ్రాయుట నా యాచారము కాదు. కాని యివియే (విపత్తులే) జీవ యాత్రలో నూతనపథములను మనకుఁ జూపునవి. దుఃఖభార మున నీవు ధైర్యము కోల్పోలేదని నే నెఱుఁగుదును. సాగరో

పరిభాగము లేచుచుండును, మఱలఁ బడుచుండును, కాని సాక్షీభూతులగువారికి—ప్రాజ్ఞులకు—ప్రతిపాతమును మగ్న తయు సముద్రపు లోఁతును గర్భముననున్న రత్నరాసులను బ్రకాశిత మొనరించుచుండును. రాకపోకలనునవి వట్టి మాయ—ఆత్మ యెందుండియు రాదు, ఎచటికిని బోదు. దేశమనునదంతయు నాత్మయందే యున్నపు డెచటికిఁ బోవుట? కాలమనున దంతయు నాత్మయందే యున్నపు డొక వస్తువునందుఁ జొచ్చుటకుఁగాని, యొకవస్తువును వీడుటకుఁ గాని సమయమేది?

సూర్యుఁడు తిరుగుచున్నాఁడను భ్రాంతిని గలుగఁ జేయుచు, భూమియే తిరుగుచున్నది. ఇట్లే ప్రకృతి, లేదా, మాయ మార్పులొందుచు, ఒకదానివెంబడి నొకటిగాఁ దన తెరలను విప్పుచు, జీవితగ్రంథమునందలి పుటలను ద్రిప్పుచుఁ జరించుచున్నది. సాక్షీభూతమగు నాత్మయో, నిశ్చలమై, నిర్వికారమై, జ్ఞానసుధను గ్రోలుచుండును. ఇంతవఱకుండిన, ఇప్పుడున్న, ముందుండఁబోవు జీవులన్నియు వర్తమాన కాలమునసే యున్నవి—భ్రాంతికోదాహరణముతోఁ జెప్పుచో—అన్నియు నొక బిందువున నిలిచియున్నవి. ఆత్మయందు




దేశసంబంధమగు భావమున కవకాశము లేదు: కావున మన వస్తువులై యిదివఱకుండినవియు నిప్పుడున్నవియు ముందుండఁబోవునవియు సదా మనవద్దనే యున్నవి, సదా మనవద్దనే యుండినవి, సదా మనవద్దనే యుండఁగలవు. వానియందు మన

మున్నాము, మనయం దవి యున్నవి. ఈ ప్రతిమలోని విభాగములను గైకొని చూడుము. ప్రతివిభాగమును వేర్వేఱు వ్యక్తులై యున్నను నన్నియు 'అఆ' యను నక్షరమునఁ గలియుచున్నవిగదా. అచట నవి యన్నియు నేకమగుచున్నవి. ఏ విభాగమును నీ యక్షరమును దప్పించుకొని పోఁజాలదు. కైవార మెంత చెడినను నక్షరరేఖవద్ద నిలిచినచో, మన మేయఱలోనైనను ప్రవేశింపఁగలము. ఈ యక్షరరేఖయే భగవంతుఁడు. అచట వానితో మన మైక్యమగుచున్నాము; సర్వమున సర్వ మేకీభవించుచున్నది; భగవంతునియం దన్నియు నైక్యమగుచున్నవి.

చంద్రుఁడు చరించుచున్నాఁడను భ్రమను గలుగఁజేయుచు చంద్రబింబమమీఁదుగా మబ్బు చరించుచున్నది. ఇట్లే యాత్మ చరించుచున్నదను భ్రాంతిని గలుగఁజేయుచుఁ బ్రకృతి, శరీరము, చరించుచున్నది...

ప్రతిజీవియు నొక నక్షత్ర మనుకొనుము. అఖండ చిదాకాశమున — బ్రహ్మమున — ఈ నక్షత్రములన్నియు భాసించుచున్నవి. సర్వజీవుల యథార్థవ్యక్తిత్వమును నందే నెలకొనియున్నది. మన దిశావలయమును దాఁటి వెడలిన యిట్టి తారలను గొన్నిటి నన్వేషించుటయే ధర్మమునకు, లేదా, పారమార్థికజీవనమునకుఁ బ్రారంభము. మన యునికిని వానియునికిని వానియందుఁ గాంచుటయే తద్దర్శనము. రహస్య మిదీ: మీ నాయన తన పూర్వవేషమును విసర్జించి, యనాదిగాఁ దానెచట నుండెనో యచట నెలకొని

యున్నాఁడు. ఈ లోకమునఁగాని, మఱి యేయితరలోక మునఁగాని యాతఁ డా వేషము మఱులఁ దాల్చునా? ఒక వేళ పూర్ణప్రజ్ఞతోఁ దాల్చినఁ దాల్పవచ్చునేమోకాని లేకున్నచో నట్లు చేయకుండుఁగాతమని మనఃపూర్వకముగా భగవానుని ప్రార్థించుచున్నాను. పూర్వకర్మవశవర్తులై యెవ్వరు నట్లాకర్షింపఁబడకుందురుగాతమనియే నా ప్రార్థన. ఎల్లరును ముక్తులగుదురుగాతమని, యనఁగాఁ దాము ముక్తులమని గ్రహింతురుగాతమని, నా ప్రార్థన. ఒక వేళ మఱుల వా రీ (సంసార) స్వప్నమును గందురో. వారి స్వప్నము శాంతాత్యానందమయమై వెలయుగాతమని ప్రార్థింతము.....ఆప్తుఁడు, వివేకానందుఁడు.

6

## త్రిగుణాతీతానంద స్వామియను నొక సోదరశిష్యునకు

న్యూయార్క్, 17-1-1895.

ఆయుష్మంతుఁడగు—రుద్రాక్షమాలలను గుశాసనములను నాకుఁ బంపితినని...ప్రాసి నాలుగునెలలైనది. కాని వాని టీకాతా యింకను దెలియకున్నది...ఏమైన నీ పాతాళమునకు (అమెరికా ఖండమునకు) మీరు బంపు సరకులు విధాయకముగాఁ జేరుననుట సంతసింపఁదగిన సంగతి. సరకులందినంతనే నీకు ప్రాయుదును. అధమము మూడునెలలైనను నీవు మౌనముదాల్చి యుండవచ్చును!...

పత్రిక ప్రారంభించుటకు నీ కిదియే తరుణము...రమ్మ్, నీ కిచటఁ బనియున్నది, ఆ పత్రికను నడపుము.

బలవంతముగానైనను జనులను జండాదారులను జేయుము, భయపడకుము. భీరువులనుండియు నల్పబుద్ధులనుండియు నేమి ఘనకార్యము లాసింపఁగలము?—శుద్ధశూన్యము! ఈ సాగరము దాఁటుటకు నీకు వజ్రసన్నిభమైన సంకల్ప ముండవలయును. పర్వతములను బగుల్చునట్టి బల ముండవలయును. రాఁబోవు శీతకాలమున నేను వచ్చుచున్నాను. ప్రపంచమునఁ బ్రచండోత్సాహమును బురికొల్పుదము—ఇచ్చనచ్చినవారు మనతోఁ జేరి ధన్యులగుదురుగాక, రాని వారిని శాశ్వతముగా వెనుకఁబడియుండనిమ్ము! నడుము కట్టుకొని నీవు సిద్ధముగా నుండుము...భయము లేదు! నీ నాల్కపై సరస్వతీదేవి తాండవించును. నీహృదయమున భగవానుఁ డధివసించును. లోకము నాశ్చర్యచకితులను జేయు కార్యములను నీవుచేయఁగలవు. కాని, బాబూ, నీకంత పెద్దపే రెందులకోయి? కొంచెము కుదించుకొనఁ గూడదా? పుస్తకమున నీ పైపునుండి యీ పైపునకుఁ బట్టునంత పెద్దపే రెందులకోయి! భగవన్నామము మృత్యువును బాఱఁద్రోలు నందురు. ఊరక "హరి" కాదుకాఁబోలును, ఆనామము! "అఘభగనరకవినాశన," "త్రిపురమదభంజన", "అశేషనిశ్శేషకల్యాణకర"—ఇట్టి శ్రావ్యగంభీర నామములు యమధర్మరాజును సకుటుంబసపరివారముగాఁ బలాయనము చేయించును—కాదా? నీపేరు కొంచెము తగ్గించుకొనిన బాగుండదా? కాని యది నలుదిక్కులను వ్యాపించి నది కావునఁ దగ్గించుకొనినను నీకు లాభ ముండదేమో! కాని నామాట నమ్ము, మృత్యుంజయశీలము, ప్రపంచ

సమ్మోహనమునగు నామము, నీనామము!—నీ ప్రియ సోదరుఁడు, వి.

మఱియొకమాట. వంగదేశమునేగాక, నిజముగా భారతదేశము నంతను విలవిలలాడింపుఁడు? వివిధప్రదేశములలో కేంద్రములను నెలకొల్పుఁడు.

...ఇంగ్లాండు, అమెరికాదేశములతోఁ జెరపప్పు, కందిపప్పు మొదలైన వానితో దిగ్విజయముగా వ్యాపారము సాగింపవచ్చునని—బాబుతోఁజెప్పు. తగురీతిని ప్రవేశపెట్టిన యెడలఁ బప్పుచారిక్కడఁ జక్కఁగాఁ జెలామణీయగును. పచనవిధానమును బైన వ్రాసి, చిన్న చిన్న పొట్లములలో నా పప్పులను సంభారములను నింటింటికి నందఁజేయుచు, సరకు నిలువఁజేయుట కొక 'డిపో' నెలకొల్పినపక్షమున మంచివ్యాపారము సాగును, ఇన్లేవడియములకుఁగూడ మంచి గిరాకి యేర్పడును. మనకుఁ జొరవ తక్కువ. అలసులమై జీవించుటవలన నేమియు సాధింపఁజాలము. ఎవరైనను నొక 'కంపెనీ' యేర్పఱిచి, యిచటకును నింగ్లాండు దేశములోని కిని సరకుల నెగుమతిచేసిన, మంచి వ్యాపారము సాగును. కాని మనవారు సోమరులు...

7

అమెరికా సంయుక్తరాష్ట్రములు, 28-1-1895.

ప్రేమాస్పద—,... ఆమరణము బద్ధదీక్షితులు, విశ్వాసనీయులు—ఇట్టివారే నన్ననుసరింపవలయు నని కోరెదను. జయాపజయములు నాకు గణనీయములు కావు...

నా యుద్యమమును నేను బరిశుద్ధముగా నుంచవలయును, లేకున్నచో నుద్యమమును సాగింపకుండుటయే మేలు — 'కలితీపనులు' నాకుఁ బనికిరావు...—మీ వివేకానందుఁడు.

8

న్యూయార్క్, 24-7-1895.

నేనొహస్పదురాలగు—,...నా శక్తిసామర్థ్యముల నన్నిటిని వినియోగించి పనిచేసినాను. అందేమైనను సత్యబీజమున్న యెడల సజీవమై వికాసము నొందితీరును. ఆవిషయమున నాకేమియుఁ జింతలేదు. ఉపన్యాసములన్నను, బాధలనిననను నాకు విసుగుపుట్టుచున్నది. ఇంగ్లాండులోఁ గొలఁది నెలలపాటుండి, తదుపరి భారతదేశమునకువచ్చి కొన్ని సంవత్సరముల పర్యంతము, లేదా, శాశ్వతముగా దాఁగు కొనియుందును. సోమరిపోతునై యుండలేదని నామట్టునకు నేను సంతుష్టుఁడను. ప్రపంచమంతటను నాతోఁ బర్యటనము చేసిన గమనిక పుస్తకము (Note Book) ఒకటి నావద్ద నున్నది. "ఇఁక నొకమూల చూచుకొని, మరణమును బ్రతీక్షించుచు నుండెదను!" అనుమాట లేడెండ్లక్రితమందు వ్రాయఁబడియున్నవి. ఐన నీకర్మమంతయు మిగిలినది. కర్మానుభవము పూర్తియైనదనుకొందును. ఈ ప్రచార కర్మము నుండియు నీ సుకృతబంధములనుండియు భగవంతుఁడు నన్నిఁక విముక్తుని జేయునని యాశపడుచున్నాను.

"ఆత్మ యద్వితీయమని గ్రహించితివా, ఎవరికోసము, ఏకోరిక నిమిత్తము నీవు తాపత్రయపడుట? లోకసంగ్రహము మొదలైనవన్నియు మాయాప్రభావమున నామననునఁ బ్రవే

శించినవి—ఇపు డవి వీడుచున్నని. జ్ఞానసాధనకుఁ జిత్తమును యోగ్యమొనరించుటకంటె—చిత్తశుద్ధికంటె— కర్మమునకు మఱియొక ప్రయోజనము లేదని నానాఁటికి నాకు ధ్రువపడు చున్నది. మంచిచెడుగులతోఁగూడిన యీ ప్రపంచము వివిధనామరూపములలో సాగుచునేయుండును. నిరుపద్రవ మగు శాశ్వతశాంతికై నామనస్సు తల్లడిల్లుచున్నది.

"నిస్సంగివికమ్ము, నిస్సంగివికమ్ము. నిస్సంగియగు వాని కెవ్వరితోడను దగవుండదు—ఎవ్వరిని నాతఁడు బాధిం పఁడు, ఎవ్వరివలనను బాధపడఁడు." ఆహా! నాకాషాయము, నాముండితమస్తకము, నాయరణ్యవిహారము, నాభిక్షాచరణ మును మఱల నాకెప్పుడు లభించునోకదా! ఎన్నిలోపము లుండుఁగాక, భారతదేశమొక్కటియే యంతఃకరణము, తన దైవమును స్వాతంత్ర్యమును గాంచఁదగు నిలయము. ఈ పాశ్చాత్య వైభవమంతయు వట్టి బూటకము, మనోబంధము. సంసారసారహీనత నింతకంటె విస్పష్టముగా నాజన్మ ములో నెన్నఁడును గాంచలేదు. ఎల్లరి బంధములను సర్వేశ్వరుఁడు విచ్ఛిన్నము చేయుఁగాకయని—ఎల్లరును మాయావిముక్తులగుదురుగాకయని—నిరంతరము ప్రార్థించు— వివేకానందుఁడు.

9

న్యూయార్క్, 1-2-1895.

ప్రియసోదరికి—నీ లేఖ యిప్పుడే యందినది—చాల సంతో షము...ఔను, ఫలానుభవమైనను బొందకుండ, "ఇది నా విధ్యుక్త" మను భావమునసే కర్మ మాచరింపవలసి

వచ్చుట మన కొక్కొక్కప్పుడు సుశిక్షణమగుచుండును...నీ విమర్శలనుజూచి చాల సంతోషించుచున్నాను, చింతించుట లేదు. మొన్న—ఇంటివద్ద ఒక "ప్రెస్‌బిటీరియన్" పెద్ద మనుష్యునితోఁ దీవ్రవాదముచేసినాను, అతఁడు మామూలు గనే పరుషవాక్కు లాడుచు, కోపోద్రిక్తుఁడై దూషింప నారంభించినాఁడు. ఏమైన నిట్టిపనులు నాకార్యవిఘాతము కలుగఁజేయవచ్చుననుకారణమున...తదుపరి నన్ను గట్టిగా మందలించినది. నీ యభిప్రాయము నట్టిదే యనుకొందును.

సరిగా నిప్పుడే నీవు దీనినిగూర్చి ప్రాసినందులకు సంతోషము, ఏమన, దీనినిగూర్చి పర్యాలోచించుచున్నాను. ఈ సంగతు లిట్లు జరిగినందులకు నా కెంతమాత్రము చింత లేదు. నీ కిది విసుగుపుట్టింపవచ్చును—అందు కవకాశము లేకపోలేదు. ఇంపుగా మాటలాడుటయు హృద్యముగాఁ బ్రవర్తించుటయు నైహికోన్నతి కెవ్వరికైనను నెంతమంచిదో నాకు బాగుగాఁ దెలియును...ఇంపితముగా నుండవలయు ననియే నేనును సర్వకార్యములను జేయుదును, కాని యంతరాత్మను జంపుకోవలసిన సందర్భమున నిఁక విరమింతును. వినయమున నాకు నమ్మకములేదు. సమదర్శిత్వమునకు—అందఁటితొడలను సమభావమునకు—నేను దాసుఁడను. తనకు "దేవుఁడు" అగు సమాజముయొక్క యాజ్ఞలను బరిపాలించుట సామాన్యమానవుని విధి, కాని ప్రాజ్ఞు లెన్నఁడును నట్లు చేయరు. ఇది శాశ్వతనియమము. సంఘాభిప్రాయము తోడను బరిస్థితులతోడను సమాధానపడి భోగ్యవిషయ

ముల నన్నిటిని సమాజమువలన నొకఁడు పొందుచుండును, సంఘమట్టివానికిఁ గల్పతరువు. మఱియొకఁడు స్వతంత్ర జీవియై సంఘమును దనవైపున కాకర్షించుకొనును, సమాధానపడువానికిఁ బూలబాట, పడనివానికి ముండ్లబాట; కాని "లోకాభిప్రాయము" నారాధించువారు క్షణములో నశింతురు, సత్యారాధకులో, శాశ్వతజీవులు.

హరించుటయం దఖండశక్తిగల వస్తువుతో సత్యమును బోల్తును. మెత్తనివస్తువైనయెడల శీఘ్రముగను, నల్లరాతి వంటి కఠినమైనదైనయెడల మెల్లఁగను—ఇట్లది యెచటఁ బడినను నచట భగ్నమ మందుచుఁ ద్రోవచేసికొనును, తప్పదు. అది బ్రహ్మవ్రాత, దానికిఁ దిరుగు లేదు. సోదరీ, ప్రతిశుద్ధాబద్ధముతోడను మోహముతోడను నేను రాజీపడ జాలనందులకు, సందర్భానుసార మింపుగాఁ బ్రవర్తింపఁజాల నందులకు, ఎంతో చింతించుచున్నాను. అది నావలనఁ గాదు, ఈ గుణమువలన యావజ్జీవము బాధపడినాను, కాని నావలనఁ గాదు; విశ్వప్రయత్నము చేసినాను, కాని నావలనఁ గాలేదు. తుట్టతుద కాప్రయత్నము విరమించినాను. సర్వేశ్వరుఁడు నన్నాత్మవంచకుఁడను గానీయఁడు. లోపల నేమున్నదో నైకిరానిమ్ము. అందఱను సంతుష్టులను జేయు మార్గమేదియు నాకుఁ గనఁబడలేదు, స్వభావవిరుద్ధముగా నే నుండఁజాలను, కృత్రిమము నావలనఁగాదు. "యౌవనము, సౌందర్యమును మాయమగును; జీవనము, సంపదలును నశించును; పేరును ప్రతిష్ఠయుఁ బలాయనమగును,

పర్వతములు సైతము ధూళియైపోవును; మైత్రియుఁ బ్రేమానురాగములును మటుమాయమగును. సత్యమొక్కటియే యనశ్వరము. సత్యనారాయణా! నీవే నాప్రాపు, మార్గదర్శకుఁడవును. వయసు చెల్లినవాఁడను, కమ్మని మాటలను దియ్యని నడవడిని నేనిపు డలవఱచుకొనఁజాలను. ఎప్పటియ ట్లేనన్నుండనిమ్ము. "నిర్భయుఁడవై, ఫలాపేక్షతోఁ బ్రాఁకులాడక, శత్రువులు వచ్చినను మిత్రులు వచ్చినను గూడ లెక్కసేయక సత్యనిష్ఠుఁడవై, యోసన్నాస్యనీ! ఈ క్షణమునుండియు నిహపరములను నిస్సారమగు భోగములను సమస్తము త్యజించివేయుము." సత్యనారాయణా! నీవే నాకు దారి చూపువాఁడవు. సోదరీ, పేరు ప్రతిష్ఠలందుఁగాని, భోగభాగ్యములందుఁగాని నాకు వాంఛలేదు, అవన్నియు నాకు ధూళి. నా (దీననారాయణ) సోదరులకుఁ దోడ్పడఁ గోరినాను. దేవుని ధర్మమాయని ధనార్జననైపుణి నాకు లేదు. అంతర్వాణి నాలకింపక లోకుల యాటలకును బాటలకును నేనేల తాళము వేయవలయును? దార్బల్యముచే, సోదరీ! అనాలోచితముగా మనస్సాక్ష్యక్కప్పు డైహిక సాహాయ్యము నపేక్షించుచుండును. ఐనను భయములేదు. భయమే మహాపాతకమని నామతము.

"ప్రెస్‌బిటీరియన్" మతాచార్యునితో గతవాగ్వాదమును దరువాత...దీర్ఘవాదమును "ఏక ఏవ చ రేన్నిత్యం"*

* శ్లో. ఏక ఏవ చరేన్నిత్యం సిద్ధ్యర్థ మసహాయవాన్,
సిద్ధి మేకస్య సమ్పశ్యన్ న జహాతి న హీయతే,
—మనుస్మృతి, 6-42.

(సదా నిస్సంగివై చరింపుము) అనిసన్న్యాసికి మనువు చేయు బోధయందలి సత్యమును నాకు ధ్రువపఱిచినవి. సమస్త మైత్రియు సమస్త ప్రేమానురాగములును—నన్నియు సంకీర్ణములు—మన కావరణమును గల్పించునవి. చెలిమి, ముఖ్యముగా స్త్రీలతోఁ జెలిమి, నిర్బంధించునట్టిది. ఓమహర్షులారా! మీరు చెప్పిన మాట నిజము! పరుల నాశ్రయించువాఁడు సత్యదేవత నారాధింపఁజాలఁడు. మనసా! శాంతి వహింపుము! నిస్సంగివికమ్ము, పరమేశ్వరుఁడు నీదండనుండును. జీవనము మిథ్య! మరణము భ్రాంతి! జగత్తులేదు! బ్రహ్మమే సత్యము! మనసా, భయపడకుము, నిస్సంగివి కమ్ము! సోదరీ, మార్గము దూరము, కాలమో, అల్పము, సాయంసమయ మాసన్నమగుచున్నది, శీఘ్రముగా నేనింటికిఁ బోవలయును. మాటలలో, నడవడిలో, ఇంపును సొంపును నలవఱుచుకొనుటకు నాకు వ్యవధి లేదు. నాసందేశమును దెలుపుటకే నాకు సమయము కాన్పింపకున్నది. మీరు యోగ్యులు, ఎంతో దయామయులు; కాని కోపగింపకుఁడు, మీరందఱును గేవలము పసిబిడ్డలు.

మనసా! ఈ స్వప్నమిఁక జాలును, ఈ స్వప్నమిఁక జాలును! ఒక్కమాట—నాకు లోకమునకుఁ దెలుపవలయు నొక సందేశము గలదు. దానిని లోకమున కింపుగను సొంపుగను నుండునటు లొనరించుటకు నాకు వ్యవధిలేదు. అటులుండుటకుఁ జేయుఁ బ్రతియత్నమును నన్నాత్మవంచకుని జేసివేయును. స్వదేశమగుఁగాక, పరదేశమగుఁగాక—ఈ

మూర్ఖలోకము చెప్పిన దానికెల్ల 'చిత్త'మనుచు, జీవచ్ఛవ ములవలె జీవించుటకంటె సహస్రపర్యాయములు మరణించుట మేలని భావింతును. నాకొక కార్యము గలదని...ఆమెవలె నీవును దలచునెడ బొరపడుచున్నావు. పూర్తిగా బొర పడుచున్నావు—లోకమునఁగాని, లోకమున కవ్వలఁగాని నాకేకార్యమును లేదు. నేఁ దెలుపవలయున దొక సందేశము. దానిని నాపద్ధతిని నేను దెలుపుదును. నా సందేశమును ప్రస్తవీయముగాఁగాని, హైందవీయముగాఁగాని, మఱియే "ఈయము" గాఁగాని యొనర్పను, దానిని 'మదీయముగా' నొనర్తును, అంతే. ముక్తియే నామతము, నాధర్మము; దాని నడ్డగింపఁజూచున దేది గానింకు, పోరియో, పాటియో, దానిని దొలఁగించుకొందును. ఇస్సీ! మతా చార్యులను నేను సమూధానపఱుప యత్నించుటయా!! సోదరీ, వేఱు విధముగా భావింపకుము. కాని మీరు బిడ్డలు, పసిబిడ్డలు; శిక్షితులగుటకై బిడ్డలు సమ్మతింపవలయును. "యుక్తిని యుక్తి శూన్యముగా—నశ్వరము ననశ్వరముగా—ఈలోకమును మిథ్యగా—నరుని నారాయణునిగాఁ" జేయు తత్త్వామృతపానమింకను మీరు చేయలేదు. "లోకము" అనెడి యీ యజ్ఞానకూపమునుండి చేతనైనచో, వెలు వడుఁడు. అపుడు నిజముగా మీరు ధీరులనియు స్వతం త్రులనియుఁ జెప్పెదను. చేతఁగానిచో, సంఘమనెడి యీ మిథ్యాద్వైతమును నేలఁగొట్టి సాంఘికదంభముపైఁ గాలిడ సాహసించువారిని జూచి సంతసింపుఁడు, హర్షధ్వను లొన ర్పుఁడు; అదియుఁ జేతఁగానిచో నూరకుండుఁడు, ఇది నా

మనవి, అంతియే కాని "సమాధానపఱుచుట" యనియు "ఇంపుగాఁ బలుకుట" యనియు నర్థరహిత ప్రసంగములచే, మాయోపదేశములచే, వారిని మఱుల రొంపిలోనికి దిగలాగఁ జూడకుఁడు.

పరమదుష్కార్యములతో, శ్రీరంగనీతులతో—పెక్కులపై మంత్రములతో, హృదయమునఁ దంత్రములతో—మేకవన్నె బెబ్బులులతో—పయోముఖ విషకుంభములతో—అన్నిటికంటెను బారమార్థికపుఁ గోమటి బేరములతోఁ—గూడిన యీప్రపంచమనిన—ఈ పీడకలయనిన—నాకు భీతి. ఏమేమి! సాంసారిక దాసానుదాసులు చెప్పుమాటలనుబట్టి నాస్వభావమును నిర్ణయించుటయా!—ఇస్సీ! సోదరీ, నీకు సన్న్యాసిత్త్వమింకను బోధపడలేదు. వేదశిరోభాగమున సన్న్యాసి సుప్రతిష్ఠితుఁడై యుండునని వేదములే చాటుచున్నవి. ఏలన, మతములను సంప్రదాయములను ప్రవక్తలను గ్రంథములను—ఈయార్భటమునంతను నాతఁ డతిక్రమించినాఁడు! మిమ్మనరీలుగానిమ్ము, మఱెవ్వడుగానిమ్ము, ఇచ్చవచ్చినట్లఱవనిమ్ము, యావచ్ఛక్తితోడను నన్నెదురొక్కనిమ్ము, భర్తృహరియుఁ దులసీదాసును జెప్పినరీతిని నేనిట్లుభావింతును:

ఉ. "మాలఁడొ వీఁడు విప్రకులమండనుఁడో మఱి శూద్రుఁడో తప
శ్శీలుఁడొ సిద్ధుఁడో యనుచుఁ జెంతలఁ జేరి వికల్పజల్పవా
చాల జనంబు లాడఁగ వెసం గపిలాత్ములు గారు సమ్మదో
ద్వేలురుగారు మిన్నక భువిన్ విహరింతురు యోగిపుంగవుల్"*

* శ్లో. చణ్డాలః కిమయం ద్విజాతి రథవా శూద్రోఽథ కిం తాపసః
కిం వా తత్త్వవివేక పేశలమతి ర్యోగీశ్వరః క్రోఽపి కిమ్.

"ఏనుఁగు విపణివీథిని బోవుచుండఁ గుక్కలు మొఱుఁగుచుండును, కాని యది లేశమును లక్ష్యింపదు. అట్లే లోకులు తన్ను నిందించుచున్నను సాధువగువాఁడు లేశమును దుర్భావము నొందఁడు."*

* * *

సదా, సర్వదా, భగవంతుఁడు మిమ్మందఱ ననుగ్రహించుఁగాక!—ఈ మహా మాయాజాలమునుండి—ఈ సంసారమునుండి—విముక్తులను జేయుఁగాక! అనాదియైన యీసంసారమోహిని మఱల మిమ్మాకర్షింపకుండుఁగాక! శంకరుఁడు మీకుఁ దోడ్పడుఁగాక! ఉమాదేవి తత్త్వజ్ఞానమును బ్రసాదించి మీ భ్రాంతులనన్నిటిని నాశమొనరించుఁగాక?—అప్పుఁడు, ఆశీర్వాదకుఁడు, వివేకానందుఁడు.

**10**

న్యూయార్క్, 9-2-1895.

ప్రేమాస్పద —, ...పరమహంస దేవుఁడు నాగురుశ్రేష్ఠుఁడు,—ఆతని గూర్చియు నాతని మహత్త్వమును గూర్చియు నే నెట్లు తలఁతునో లోకమును నటులే యేల తలఁపవలయును? ఈ

---

ఇత్యుత్పన్న వికల్పజల్పముఖరై రాభాష్యమాణా జనై
ర్నాక్షుబ్ధాః పథినైన తుష్టమనసో యాన్తి స్వయం యోగినః.

—భర్తృహరిసుభాషితము, వైరాగ్యశతకము, 97.

* హాతీ చలే బజారమే కుత్తా భోకే హజార,
సాధు ఓక దుర్భావ నహీ జబ నిందే సంసార.

—తులసీదాసు.

విషయమున మీరు పట్టుదల చూపినపక్షమున నంతయుఁ బాడుచేసినవా రగుదురు. గురుని భగవంతునిగా నర్చించు భావము వంగదేశమువెలుపల నెక్కడను గానరాదు, ఐనను నితరు లీ యాశయమును గైకొన సంసిద్ధులై యున్న వారు కారు....

...యోగవాశిష్ఠరామాయణమున కాంగ్లానువాద మును నాకుఁ బంపఁబ్రయత్నింపుము....

ఇదివఱకు నే నడిగిన పుస్తకములవిషయము—అనఁగా నారదశాండిల్య (భక్తి) సూత్రములనుగూర్చి—మఱవకుము.

"ఆశా హి పరమం దుఃఖం, నైరాశ్యం పరమం సుఖమ్—ఆశయే పరమదుఃఖము, నిరాశయే పరమసుఖము."—ఆప్తుఁడు, వివేకానందుఁడు.

11

న్యూయార్క్, 14-2-1895.

స్నేహస్పదురాలగు —,... మాతృప్రేమతోఁగూడిన నీ హితవాక్కులకు నా మనఃపూర్వకమైన కృతజ్ఞతను గ్రహింపుము.

...తొందర యేమున్నది? భారతదేశము శతాబ్దములతరబడి నూరక వేచియున్నది, చేతివద్ద సిద్ధముగానున్న పని నెప్పుడును ముందు చేయవలయును—సిద్ధాన్నము విడువరాదు.

సత్కార్యమునకుఁ గానిమ్ము, ధనము ప్రోగుచేయుట సన్న్యాసికిఁ దగదని మనువు వచించును. ప్రాచీనమహర్షుల వాక్యములు యథార్థమని, న్యాయ్యమని నాకిపుడు బోధ పడుచున్నది. "ఆశా హి పరమం దుఃఖం, నైరాశ్యం పరమం సుఖమ్—ఆశయే పరమ దుఃఖము, నిరాశయే పరమసుఖము." ఇది చేయవలయు నదిచేయవలయునని యీ బాల్యభావములు నాకుండినవి, ఇపుడివియన్నియు భ్రాంతులవలెఁ దోఁచుచున్నవి, తద్విముక్తుఁడ నగుచున్నాను.

"కోరికలను విడనాడి శాంతి వహింపుము. శత్రు మిత్రరహితుఁడవై నిస్సంగివి కమ్ము. ఈ విధముగా శత్రుమిత్రులను సుఖదుఃఖములను రాగద్వేషములను వీడి, యహింసావ్రతులమై, భగవన్నామ ప్రభావమును జాటుచు నూరూరను సంచరింతముగాక!"

"అధికులవలనఁగాని, యల్పులవలనఁగాని, యూర్ధ్వ లోకమునుండికాని, యధోలోకమునుండికాని యేసాయ మును నపేక్షింపకుము. నిష్కాముఁడవై, సాక్షీభూతుఁడవై యీ మాయాదృశ్యమును గాంచుచు, దానిని సాగనిమ్ము."

బహుశః ఈ పిచ్చికోరికలు న న్నీదేశమునకుఁదీసి కొనివచ్చుట కావశ్యకమై యుండి యుండవచ్చును. ఐన నీ యనుభవము నొనఁగూర్చినందులకు భగవానునకుఁ గోటి నమస్కారములు.

నాకిపుడు బ్రహ్మానందముగా నున్నది. అన్నమును నపరాలను లేదా, యవలను మేము వండుకొని నెమ్మదిగాఁ

దిందుము. అనంతర మేదియైనను వ్రాయుదును, లేక చదువుదును, లేదా, ఏమైనను నేర్వఁదలఁచివచ్చు పేదలను గలిసికొందును,—ఈ రీతి నిపుడిచట (అమెరికాలో, మతి యెచ్చటికంబెను) విశేషముగా సన్న్యాసినై మనుచున్నట్లు తోఁచుచున్నది.

"ఐశ్వర్య మనుభవించుచో, దారిద్ర్యమెక్కడ సంభవించునో యను భయము కలదు, పండితుఁడనుగదా యనుకొనునపుడు ప్రతివాదులవలన భయముకలదు, చక్కఁదనము గలదనుకొనునపుడు ముసలితనము వచ్చునో యను భయము కలదు, యశోవంతుఁడ ననుకొనునపుడు నిందకుల వలన భయము కలదు. విజయమును సాధించితినిగదా యనుకొనునపుడు అసూయాపరులవలన భయము గలదు. అరసి చూచిన, లోకమున సర్వము భయాన్వితమే. వైరాగ్యమొక్కటియే భయరహితము." *...

—నీ ప్రియపుత్రుఁడు, వివేకానందుఁడు.

**12**

న్యూయార్క్, 1895.

స్నేహాస్పద—,...సంఘసంస్కారము జోలికిఁబోకు, ఏలన మొదట పారమార్థిక సంస్కారము లేనిదే యేసంస్కారమును బనిచేయదు...భగవంతునిగూర్చి బోధింపుము—

* ఇది యీ క్రిందిశ్లోకమందలి భావము:

శ్లో. భోగే రోగభయం కులే చ్యుతిభయం విత్తే నృపాలాద్భయమ్
మానే దైన్యభయం బలే రిపుభయం రూపే జరాయా భయమ్

జనుల మూఢవిశ్వాసములనుగూర్చిగాని, దోషములనుగూర్చి గాని దూషణభూషణలను జేయకు...అధైర్యపడకు, గురు భక్తి వీడకు, భగవద్భక్తిని వీడకు—నాయనా, ఇవి మూడును నీవద్దనున్నంతవఱకు నిన్నెవ్వరును ఏమియుఁ జేయఁజాలరు. ఆత్మబలమున నానాఁటి కభివృద్ధి నొందు చున్నాను. వత్సలారా! ధీరులారా! కృషిచేయుఁడు. మీకు నా యాశీర్వాదములని గ్రహింపుఁడు. — సదా మీ వివేకానందుఁడు.

**13**

6-3-1895.

ప్రేమాస్పద—,...ఈ (అమెరికా) దేశీయులు పారమార్థిక విషయములలో ననుభవము గలవారని యెన్నఁడును భావింపకుము. వారి యనుభవ మెంతసేపు ఆర్థికవిషయమున ; పారమార్థిక విషయమున ననుభవశీలులు హిందువులే.

...కార్యక్రమమునఁ బెద్దపెద్ద వ్యూహములు పన్నక, మీ బలమును బరిస్థితులను జూచుకొనుచుఁ జిన్నచిన్నపనుల తోడనే ప్రారంభింపుఁడు.

...వత్సలారా! ధీరులారా! ఉద్యమము సాగింపుఁడు. కాలక్రమమున వికాసము నందితీరుదుము.

వలయునది సామరస్యము, శాంతి...నెమ్మదిగా నుద్యమ మభివృద్ధి పొందనిండు. ఒక్కనాఁ డేమహాకార్య

---

కాస్తే వాద భయం గుణే ఖలభయం కాయే కృతాన్తాద్భయమ్
సర్వం వస్తుభయాన్వితం భువినృణాం వైరాగ్య మేవాభయమ్.
—భర్తృహరివైరాగ్యశతకము, 31

మును సాధింపఁజాలము. మనకుఁ బ్రాపగువారిలో నొకఁడగు మైసూరుమహారాజు గతించెను, కానిండు, మనకు సాయపడుటకై సర్వేశ్వరుఁ డితరులను బంపును.

వీలైనచోఁ గొన్నికుశాసనములను బంపుఁడు. ఆశీర్వచనములు.—సదా మీ వివేకానందుఁడు.

**14**

న్యూయార్క్, 21-3-1895.

స్నేహాస్పదురాలగు—,...మన మెట్లు ప్రవర్తించినను, అపవాదములను గల్పించు వ్యక్తులు కొందఱుందురు. షికాగోలో నావిషయమున నిట్టి ఘోరకలి నిత్యకృత్య మైపోయినది!...

హిందువుఁడు, క్రైస్తవుఁడు—మొదలైన యీ నామములన్నియు నొండొరులమెడ సోదరభావమునకుఁ బ్రతిబంధకములని నా గురుదేవుఁడు వచించువాఁడు. ముందు వానిని మనము నిర్మూలింపఁ బ్రయత్నింపవలయును. వాని యందలి శ్రేయస్కర సామర్థ్యమంతయు నంతరించినది, ఇఁక నవి కేవలము చెడుగున కాలవాలమగుచున్నవి, తన్మూల మున మనలో నుత్తములుకూడఁ గేవల రాక్షసులవలె వర్తించుచున్నారు. ఏమైనను మనము కష్టపడి పనిచేయ వలసియున్నది. చేసిన, విజయము నందితీరుదుము.

ఇందువలననే మన కొక కేంద్రము కావలసియున్న దని ఘోషించుచున్నాను. సంఘస్థాపనమున దోషములుండుఁ గాక, కాని సంఘమనునది లేనిదే మన మేకార్యమును

సాధింపఁజాలము. జను లాడినదియాట, పాడినది పాటయు నని యంగీకరించుచుఁ, దోడ్తోడనే మహాకార్యములను సాధింపఁగలిగిన వా రెవ్వరును లేరు—మీ రేమనుకొని నను నాయభిప్రాయమిది. అంతర్వాణి నాలకించి కృషి చేయుటయే మనవిధి, అది యోగ్యము, న్యాయ్యము నైనచో, మనయనంతరము శతాబ్దముల కగుఁగాక, సమా జము తనయభిప్రాయములను మార్చుకొనితీరును. త్రికరణ శుద్ధిగాఁ బూనుకొని మనము కార్యాంగణమున దిగవల యును. ఒకే యాశయనిమిత్తము సర్వము త్యజింపఁజాలకుండు నంతవఱకు వికాసము మన కెన్నఁటికిని గలుగదు, కలనైనను గలుగదు.

మానవకోటికిఁ దోడ్పడఁగోరువారు తమ సుఖ దుఃఖములను బేరుప్రతిష్ఠలను సమస్తమైన స్వలాభము లను గట్టకట్టి గంగలోఁ గలిపి, తదనంతరము భగవంతు నాశ్రయింపవలయును. మహాత్ములందఱును జెప్పినదియుఁ జేసినదియు నిదియే....

ధనికులనఁబడువారివలన నేఘనకార్యమైనను లోక ములో నింతవఱకెన్నఁడైనను జరిగినదా? హృదయము, మేదస్సు—ఘనకార్యములను సాగించున వివేకాని సంచులు కావు.

సాయమునకై భగవంతు నర్థింపవలయును—మఱెవ్వ రినిగాదు—నాయభిప్రాయము, నాయావజ్జీవి తానుభవము నిదియే! ఇదియే విజయ కీలకము; ఈ విషయమున నాతో

మీ శేకీభవింతురని నానమ్మకము. ...—చిరస్నేహా స్పదుఁడు, కృతజ్ఞుఁడు, మీ వివేకానందుఁడు.

**15**

అమెరికా సంయుక్తరాష్ట్రములు, 4-4-1895.

స్నేహాస్పద—,...అమెరికానుగూర్చి నీకు సరిగాఁ దెలి యదు....బ్రహ్మాండమైన యీ దేశమున జనబాహుళ్యము మత విషయముల నంతగా లెక్క సేయదు.

కేవలదేశభక్తిరూపమునఁ క్రైస్తవమత మిచట నిలువఁబడియున్నది, అంతకంటె విశేషమేమియులేదు.... వత్సా! ఇపు డిఁక ధైర్యము వీడకుము.

...దౌర్బల్యము తోఁచినపుడెల్ల నీకేకాక, ఉద్యమమున కంతకును హానికరమని గ్రహింపుము. అఖండ బల విశ్వాసములే విజయప్రదాయకములు.

ఉత్సాహము బూనుము....నీయాదర్శము వీడకుము. ...అన్నిటికంటెను నితరులను నడపుటకును, వీరనునట్లు, "కట్టుపెత్తనము చేయుటకు"ను ప్రయత్నింపకుము. ఎల్లరకును సేవకుఁడవైయుండుము. నీకు నా యాశీస్సులని గ్రహింపుము.—సదా మీ వి.

**16**

న్యూయార్క్, 11-4-1895.

స్నేహాస్పదురాలగు—,...నా కామె చాలఁ దోడ్పడు చున్నది. ఆమెకు నేనెంతయో కృతజ్ఞుఁడను. ఆమె దయార్ద్రహృదయ, మతీయు నిష్కపటహృదయయునని నా

నమ్మకము. నేను "సరియైనవారి" పరిచయము సంపాదింపవలయునని యీమె యభిప్రాయము. నాకు "కవాతు తరిబియతుచేయు గ్రంథమునకు" ఇది మలికూర్పేమో యనుకొందును! భగవంతుఁడెవ్వరిని నావద్దకుఁ బంపునో వారే "సరియైనవారు"—ఇదియే నా జీవితానుభవము. వారే నాకు సాయముచేయఁగలవారు, చేయువారును. మఱెవ్వరైన నున్నచో, భగవంతుఁడు వారందఱికిను దోడ్పడి నన్నువారి బారిపడకుండఁ గాపాడుఁగాక!

పేదలుండుచోట నివసించుటయు వారికేబోధించుచుండుటయు—నిదంతయుఁ దుదకు నిరర్థకముగాఁ బరిణమించునని యు నిచటికి దొరసాను లెవ్వరు నెన్నఁడును రారని యు నామిత్రులందఱును దలఁచిరి...ఐనను "సరియైనవారు" ఇచటికి రేయింబవళ్లు వచ్చుచునే యున్నారు.—ఆమెయును వచ్చుచున్నది. పరమేశ్వరా! నిన్ను, నీకటాక్షమును నమ్ముట, ఆహా! నరున కెంత దుర్లభము! శివా! శివా! సరియైన వారెవరు? కానివారెవరు? తల్లీ! సర్వము అల పరమేశ్వరుఁడే! పులియందు, మేకపిల్లయందు, పావనాత్మునియందు నున్నవాఁడు అల పరమేశ్వరుఁడేకదా! మనోవాక్కాయములను వానినే నేను శరణుజొచ్చినాను. కన్నాకై నన్నింతవఱకుఁ గాపాడినవాఁడు, నాచేయిఁబట్టుకొని నడిపించుచున్నవాఁడు, నన్నిపుడు విడిచివేయునా? పరమేశ్వరుని కరుణాకటాక్షమే లేనిచో సాగరమున నీటి బొట్టయిననుండదే, మహారణ్యమున చిన్నపలవైన నిలువదే,

కుబేరునియింట పిడికెడన్నమైన దొరకదే! వాడు సంకల్పించినచో భిక్షాధికారి లక్షాధికారియగును, ఎడారులు నదీనద ప్లావితములై ప్రకాశించును. చీమ చిటుకుమన్నచో, భగవానునకుఁ దెలియును, తల్లీ! ఇవన్నియు వట్టిమాటలను కొనుచుంటివా? ప్రత్యక్ష జీవితానుభవములు!

"సరియైన విధానము" మొదలైన వీనికన్నిటికిని స్వస్తియగుఁగాక! శివా! సర్వేశ్వరా! నాయొప్పిదమును దప్పిదమును నీవే. చిన్ననాఁటనుండియు నిన్నే నమ్మియున్నాను. సాగరగర్భమునఁ బయనించినను, పర్వతాగ్రముల సంచరించినను, ఎడారులలోఁ దిరుగాడినను, ధ్రువములకడ కరిగినను నీవు నాదండనుందువు. నాప్రాపు—నాజీవనజ్యోతి—నాశరణ్యము—నామిత్రము—నాగురువు—నాదైవము—నాయంతరాత్మయు నీవే, నీవు నన్నెన్నఁడును, కలనైనను విడువవు, ఇది నానిశ్చయము. ఏకాకినై, కష్టసాగరమున నీదులాడుచు, దుర్బలుఁడనై, యొక్కొకతఱి, తండ్రీ, నీదుని సాయమునుగూర్చి తలపోయుచుందును. నిన్ను దక్కఁ మరెవ్వరిని, ఎన్నఁడును, గలనైనను సాయమర్థింపకుండున ట్లీదౌర్బల్యమునుండి సదా నన్ను గాపాడుము. ఒకఁడు మఱియొక సజ్జనుని నమ్మియున్నచో, నాతఁడు వాని నెన్నఁడును విడనాడఁడు, ఎన్నఁడును మోసపుచ్చఁడు. శివా! శంకరా! అజన్మము నీదాసుఁడనని యెఱింగియున్న నీవు నన్ను విడనాడుదువా? పదులచే వంచితుఁడనగుటకై, లేదా, ధోసమునఁ గూలఁబడుటకై నీవు నన్ను విడిచిపుత్తువా?

తల్లీ! అల పరమేశ్వరుఁడు విడనాడఁడని నానిశ్చయము.— నీపుత్రుఁడు, వివేకానందుఁడు.

17

అమెరికా సంయుక్తరాష్ట్రములు, 11-4-1895.

ఆయుష్మంతుఁడగు —,... "శరీరమాద్యం ఖలు ధర్మసాధనమ్" అనున ట్లారోగ్యవిషయమున మొదట మీరు జాగరూకులు కావలయును. మీరు త్రాగు నీటిని గాఁచి వడియఁగట్టుకొనుఁడు...మీ యన్యోన్య ప్రేమానురాగముల మీఁదనే మీ కార్యసాఫల్య మాధారపడియుండును. ద్వేషము, అసూయ, అహంకారము—ననునివి చెలరేఁగు చున్నంతవఱ కే శ్రేయమును గలుగఁజాలదు. పరోక్షముగా నితరులలోపముల నెన్నుట పాపమని గ్రహింపుఁడు. మీరు దానిని విషమువలె విడనాడవలయును. మనస్సున నెన్నేని తోఁచవచ్చును, కాని వానిని వెల్లడింపఁబూనినచో, గ్రమముగా గోరంతలు కొండంతలు చేయుచుందుము. ఈమ చూపిన, సర్వము శాంతించును...విద్యావిషయమున మీరు ప్రత్యేకశ్రద్ధవహింపవలయును. తెలిసినదా! మూర్ఖులను బెక్కుమందిని గుమికూడఁజేయకుఁడు. యోగ్యులైన వ్యక్తులను నలువురను సమావేశమొనర్చినను నాకు సంతోషమే.

శ్రీరామకృష్ణుని (వాఁడు) నమ్మినను నమ్మకున్నను, ఎల్లరను ప్రేమసానుభూతులతోఁ జూడుఁడు, ఆదరింపుఁడు. శుష్క-వాగ్వాదములకై యెవ్వరైనను మీ వద్దకు వచ్చిన, మర్యాదగా నొత్తిగిలుఁడు....సర్వమత సంప్రదాయస్థుల

యెడలను మీ సానుభూతిని ప్రకటింపవలయును. ప్రధాన మైన యీగుణములు మీయందు వ్యక్తమైననాఁడే యఖండ శక్తి సామర్థ్యములతోఁ బనిచేయఁగలుగుదురు. ఊరక గురు నామమును ఘోషించినఁ బ్రయోజనములేదు. "మాచేతఁ గాదు, మావలనఁగాదు" అనుచుఁ గూర్చున్నచో నేమియు సాధింపఁజాలరు, ఏమియు గ్రహింపఁజాలరు. ఉత్తమాశయ ముల నుదాత్తభావములను మనము ప్రకటింపవలసియున్నది. విద్వాంసుల కవి నచ్చును, ఊరక సంకీర్తన సమాజాదు లను జేరఁదీసి కూర్చుండుటవలన లాభములేదు. ఈజన్మ దినోత్సవము శ్రీరామకృష్ణుని స్మారకోత్సవమగుటయేకాక, ఆతని దివ్యాశయములను దీవ్రప్రచారము చేయుటకుఁగాను నేంద్రస్థానీయమగు సమావేశము కాఁగలదు...సర్వము సకాలమునఁ బ్రాప్తించును. ఐనను నే నొక్కొక్కప్పుడు చిఱ్ఱుమనుచుందును. పురోగమనము, పురోవృద్ధి—ఇదియే నాధర్మసూత్రము...ఆప్తుఁడు, వివేకానందుఁడు.

## 18

## ఒక యాంగ్లేయునకు

న్యూయార్క్, 24-4-1895.

...ప్రాచ్యలోకమునఁ గానిమ్ము, పాశ్చాత్యలోక మునఁ గానిమ్ము, ఎచ్చటనైనను మానవస్వభావమునకు బలోన్నతులను ప్రసాదించి...మూఢవిశ్వాసములనుండి జనులను గాపాడఁగలిగినది యద్వైతమత మొక్కటియే

యను విషయమున మీతో నేనేకీభవింతును. పాశ్చాత్య దేశములలో నీతత్త్వమెంత యావశ్యకమైయున్నదో భారత దేశమునందును నంత, అంతకంటె నెక్కువగాఁ గూడ, ఆవశ్యకమైయున్నది. కాని యిది బహుకష్ట సాధ్యమైనపని. ఏలన, మొదట మనము (జనులకు) అభిరుచి కలుగఁజేసి తరువాత బోధింపవలయును, అపుడే యీ మహా (అద్వైత) సౌధమును నిర్మింపఁబూనఁగలుగుదుము.

అఖండనిష్కాపట్యము, పావిత్ర్యము, బ్రహ్మాండమైన ధీశక్తి, సర్వవిజయశీలమగు సంకల్పము—వీనితోఁ బదిమందిని బనిచేయనిండు, ప్రపంచమంతయుఁ బూర్తిగా మాటిపోవును....సహననసందీపితమగు శీలము, జ్ఞానోపలబ్ధికి వలయు తీవ్రసాధన—ఇవియే లోకమున నెన్నఁటికైనను బరిణామమును గల్గించునవి. కొందఱు స్త్రీలను బురుషులను —ఒక చిన్న బృందమును—బ్రహ్మ సాక్షాత్కారము నొందుట కీ పద్ధతి ననుసరించి యీసంవత్సరము తరిబియతు చేయఁదలఁచుచున్నాను. ఇందు నేనెంతవఱకు విజయము నందఁగలనో నాకుఁ దెలియదు. ప్రత్యేకముగాఁ దన సంప్రదాయమునకును దన దేశమునకును గంటె విశేషము మానవకోటికిఁ దోడ్పడఁదలఁచువానికి పశ్చిమఖండమే తగిన కార్యాంగణము. పత్రిక విషయమున మీయభిప్రాయమును బూర్తిగా నే నామోదింతును. కాని యిట్టికార్యనిర్వహణమునకు నాకు వ్యవహారనైపుణ్యమేమియులేదు. బోధించుట, ప్రచారముచేయుట, ఒక్కొక్కప్పుడు కొంచెము వ్రాయుట

—ఇవి నేను చేయఁగలిగిన పనులు. కాని సత్యమున—పరమార్థమున—నా కఖండ విశ్వాసము. తోడ్పాటును నాతోఁ గలిసి పనిచేయువారిని భగవంతుఁడే సమకూర్చును. అకలంకుఁడను, నిష్కపటిని, స్వార్థరహితుఁడను నైయుండ నిండు, చాలును.

"సత్యమేవ జయతే నానృతమ్, సత్యేనైవ పన్థా వితతో దేవయానః—సత్యమే జయించునది, అనృతము కాదు; సత్యముననే దేవయానమార్గము నెలకొనియున్నది."

లోక కల్యాణార్థము స్వార్థము నెవ్వఁడు విడనాడునో అట్టివాఁడు లోకమంతయుఁ దనదేయని కనుఁగొనును.... భగవంతుఁడే సకాలమునఁ ద్రోవఁజూపును.

19

న్యూయార్క్.

"సత్యమే జయించునది, అసత్యముకాదు. సత్యమునసే దేవయానమార్గము (బ్రహ్మమార్గము) నెలకొనియున్నది." అసత్యమనెడి తియ్యని యనుపానమును గొంచెము చేర్చినసేకాని సత్యము పనిచేయఁజాలదనియు శీఘ్రముగా వ్యాప్తిచెందఁజాలదనియుఁ దలఁచువారు పొరపడుచున్నారు, ఒక్కచుక్కవిషము పాల నన్నిటిని బాడుచేయునని క్రమముగా వారు తెలిసికొందురు...నిష్కపటియు సాహసోపేతుఁడు నగువాఁడే సర్వకార్యములను సాధించును. భ్రాంతులనుండియు పిచ్చిభ్రమలనుండియు భగవంతుఁడు సదా నిన్ను గాపాడుఁగాక! నీతోఁ బనిచేయుటకు నేను

సిద్ధముగానున్నాను, మొదట మనకు మనము మిత్రుల మైనచో, సర్వేశ్వరుఁడు వందలకొలఁది మిత్రులను మనకడ కంపును. "ఆత్మైవహ్యాత్మనో బన్ధుః—తనకుఁ దానే బంధువు." (గీత).

ఐరోపా సాంఘికశక్తికిని, ఆసియా ఆధ్యాత్మికశక్తికిని సదా నిలయమైయున్నవి. ఈశక్తులు రెండును నొండొంటితో నొకప్పు డెక్కువగను మఱియొకప్పుడు తక్కువగను సమ్మేళన మొందుచుండు కథయే జగత్కథ, మానవ చరిత్రలో మెల్లఁగా నూతనాధ్యాయము ప్రారంభమగుచున్నది. ఇందులకు నిదర్శనము లెల్లెడలను గాన్పించుచునే యున్నవి, నూతన కార్యక్రమములు వందలకొలఁది నిర్మాణ మగును, వందలకొలఁది విధ్వంసమగును, అర్హమైనదేదియో అదియే నిలుచును. సరియైనదియు, శ్రేష్ఠమైనదియుఁ దక్క నర్హమైనది మఱేమి?

**20**

న్యూయార్క్, 25-4-1895.

స్నేహస్పదురాలగు—, ... "అయోగ్యుల" నుండి "యోగ్యులను" వెలువడఁ జేయుటయే సదా యాచార్యనివిధి...నాయల్పకార్యమును నాయంతట నేనే చేయుట మేలని నాయభిప్రాయము....

...కాని, తల్లీ, నేనొకని మొగమువైపుఁ జూచి నంతనే వాని గుణస్వభావము లిట్టివని రామకృష్ణుననుగ్రహమున సహజముగా, నించుమించుగా నమోఘముగా, గ్రహింతును....—సదా నీపుత్రుఁడు, వివేకానందుఁడు.

## 21

అమెరికా సంయుక్తరాష్ట్రములు, 2-5-1895.

ఆయుష్మంతుడగు—, కావున నీవు సన్న్యసించుటకు నిశ్చయించుకొన్నావన్నమాట, నీమనోరథమునుగూర్చి నాకు సానుభూతి లేకపోలేదు. స్వార్థత్యాగముకంటె మహత్తరమైన దేదియులేదు. కాని నీమీఁద నిర్భరపడియున్న వారి క్షేమార్థము నీయభీష్టమును త్యజించుట తక్కువత్యాగము కాదనిమాత్రము నీవు గుర్తింపవలసియున్నది. శ్రీరామకృష్ణుని బోధనల ననుసరించి నిర్మలమైన జీవనము నవలంబించుచు, నీకుటుంబకష్టసుఖములలోఁ బాల్గొనుచుండుము. నీకర్తవ్యమును నీవు నిర్వర్తించి మిగిలినదంతయు భగవంతునకు విడిచి పెట్టుము.

ఒకరికిని మఱియొకరికిని, ఆర్యునకును మ్లేచ్ఛునకును, బ్రాహ్మణునకును, జండాలునకును, దుడకుస్త్రీకిని బురుషునకును నడుమ నెట్టిభేదమును ప్రేమ పాటింపదు. ప్రేమ సమస్తవిశ్వమును స్వీయనిలయముగా నొనరించును. నిజమైన వికాసము మెల్లఁగాఁ గలిగినను, అమోఘమై వెలయును. భారతదీనజనోద్ధరణమనెడి యద్వితీయ కర్తవ్యమునిమిత్తము తమ మనశ్శరీరములను సమర్పింపఁగలుగు యువకులను మేలొల్పుటకై నీ యావచ్ఛక్తిని వినియోగింపుము. ఒండొరులతో వారి నే కీభవింపఁజేయుము, ఈత్యాగాశయమును వారి హృదయమునఁ బురికొల్పుము, భారతదేశసౌభాగ్యము యువకులమీఁదనే యాధారపడియున్నది.

విధేయత నలవఱుచుకొనుము, కాని నీ విశ్వాసమును వ్యజింపకుము, పెద్దలయెడ విధేయతయనునది లేనిదే కేంద్రీకరణముతో—సంఘీభావముతో—గూడిన యే కార్యమును గొనసాగఁజాలదు. వ్యక్తిగతశక్తుల నేకసూత్రబద్ధమొనర్చి యిట్లు కేంద్రీకరించిననే కాని యే ఘనకార్యమును సాధింపఁజాలము. కలకత్తా (శ్రీరామకృష్ణ) మఠము ప్రధాన కేంద్రము; తన్నియమములతో నేకీభవించి వాని కనుగుణముగా శాఖాకేంద్రములలోని సభ్యులు వర్తింపవలయును.

అసూయను నహంభావమును విసర్జింపుము. ఇతరులతోఁ గలిసి పనిచేయ నేర్చుకొనుము, మనదేశమునకిది ముఖ్యావశ్యకము, ఆశీర్వాదములు, ఆప్యుఁడు, వివేకానందుఁడు.

22

6-5-1895.

ప్రేమాస్పద—,...హిందువు లందఱును మాకేమని నిద్రపోవుచుండగా హిందూమతమును సమర్థించుచు నా శక్తిసామర్థ్యములను నేనేల వ్యర్థముచేసికోవలయును? ముప్పదికోట్ల జనులు మీరందఱును, ముఖ్యముగాఁ దమ చదువుసంధెలను జూచుకొని త్రుళ్లిపడు వారు, అచట నేమి చేయుచున్నారు? బోధనప్రచారముల మాట నాకు విడిచి పెట్టి మీరేల సమరములోనికి దిగరాదు? నూతనవ్యక్తుల నడుమ నేనిచట నహర్నిశము పెనఁగులాడుచున్నానుగదా... హిందూదేశమేమి సాయముచేయుచున్నది? హిందూజాతి యంతటి దేశభక్తివిహీనమైన జాతిని ప్రపంచమెన్నఁడైనను

గని విని యెఱుఁగునా? ఏరోపా, అమెరికాలలోఁ బ్రచారము చేయుటకుఁగాను విద్యార్థికులైన పదిపండ్రెండుగురు యువకులను బంపి, వారినిచటఁ బోషింపఁగలిగితిరేని నైతికముగనే కాక, రాజకీయముగఁగూడ భారతదేశమునకు మీరఖండసేవ చేసినవారగుదురు; భారతదేశముపట్ల నైతిక సానుభూతి చూపు ప్రతివ్యక్తియు రాజకీయమిత్రుఁడగును. పాశ్చాత్యులలో నసేకులు మి మ్మర్థనగ్నులైన యడవిజాతి వారనియు నాగరికతను మీకుఁ దరిబియతు చేయవలసి యున్నదనియుఁ దలఁతురు. అది కాదని వారికి మీరేల చూపరాదు?...అతి దూరదేశములో నొక్కఁడేమి చేయఁగలఁడు? నేను జేసినదానికై నను మీ రనర్హులు....

ఇంతవఱకుఁ బశ్చిమదేశములకు వచ్చిన హిందువులు పాశ్చాత్యుల మెప్పుకోసమో, డబ్బుకోసమో, తమ మతమును తమదేశమును పదేపదే దూషించియున్నారు. పేరు ప్రతిష్ఠలను గడించుటకు నేనిచటికి రాలేదన్నసంగతి మీకుఁ దెలియును; అవి నామీఁద వచ్చి పడినవి. హిందూదేశమునకు నేనెందుకు మఱలవలయును? నాకుఁ దోడ్పడు వారెవరు? మతప్రచారము నిమిత్తము సంసారత్యాగము చేయువారు చెన్నపురిలో నేరి? తమదేశమును సమర్థింప సాహసించిన వాఁడను నేనొక్కఁడ నైతిని; ఒక హిందువు వలన వారెన్నఁడును ఆసింపనటువంటి యాశయములను వారికిఁ దెలిపినాను. ఈ దేశమున నాకు మిత్రులైనవారు వేలకొలఁదిమంది కలరు, ఆమరణము నన్ననుసరించువారు

వందలకొలఁదిమంది కలరు; ఏకోట వారి సంఖ్య వృద్ధి పొందఁగలదు, మఱికొంతకాలముపాటు జీవించి వారితో నేను బనిచేసినపక్షమున నాజీవితాశయములును ధార్మికాదర్శములును గూడ నెఱవేఱఁగలవు. తెలిసినదా?

...కావున వత్సలారా! కృషిచేయుఁడు. ఒక నెల లోపలఁ గొంతధనము పత్రికకొసము పంపఁగలుగుదును. హిందూ (దేశపు) బిచ్చగాండ్రను యాచింప బయలుదేఱకుఁడు. నాబుద్ధితోడను బలమైన యీకుడిభుజముతోడను ఆ కార్యము స్వయముగా నేనే చేయుదును. ఇచటఁగాని హిందూదేశమునఁగాని మఱెవ్వరి సాయమును నాకక్కఱ లేదు....రామకృష్ణుఁడవతారమూర్తియని నమ్మవలయు నని లోకులను నిర్బంధింపకుఁడు.

నేను గనుఁగొనిన విషయము నిపుడు మీకుఁ జెప్పెదను. వేదాంతమున, అనఁగా ద్వైతము, విశిష్టాద్వైతము, అద్వైతమునను మతములలోఁ దత్త్వమంతయు నిమిడియున్నది! ఇవి మూఁడును క్రమావస్థలు, మానవుని యాత్మవికాసమందలి స్థితులు. ఒక్కొక్కటియు మనకావశ్యకమైయున్నది. ఏధర్మమునకైనను నిదియే ప్రధానమగు తత్త్వము. భారతదేశమందలి వివిధ జాతి మతాచారములకనువర్తించు వేదాంతమే హిందూమతము, ఐరోపాఖండమందలి వివిధజాతుల యాశయములకును భావములకును ననువర్తించు ద్వైతమను ప్రథమావస్థయే క్రైస్తవమతము;

అరబ్బులు మొదలైన వారి కనువర్తించునపు డదియే మహమ్మదీయ మతము. యోగానుభవరూపమున నను వర్తింపఁ జేయఁబడిన యద్వైతమే బౌద్ధాదిమతములై వెలసినది. మతమనఁగా వేదాంతమని యభిప్రాయము; వివిధజాతుల, వివిధదేశకాలపరిస్థితుల కనుగుణముగా నను వర్తన విధానము మాఱువలయును. తత్త్వమొక్కటే యైనను శాస్త్రేయులు, శైవులు మున్నగు వివిధసంప్రదాయ స్థులు దానిని దమతమ ప్రత్యేకసంప్రదాయములకును ఆచార ములకును అనురూపముగా నొనర్చుకొనుచుందురు. ఈ మూడుసంప్రదాయములను (అనఁగా ద్వైతాద్వైత విశిష్టా ద్వైతములను) గూర్చియు వాని వాని యాచారకాండ నటుంచి, యన్యోన్యసమన్వయమును క్రమమును జూపుచు మీ పత్రికలో వ్యాసములను గుప్పింపుఁడు. తత్త్వమును బోధించి జనులను దమతమ మార్గములకును సంప్రదాయ ములకును యథాయోగ్యముగా వర్తింపఁజేసికొనినిండు. ఈ విషయమున నేనొక పుస్తకము వ్రాయఁదలఁచియున్నాను, అందుకే భాష్యత్రయము * కావలయునని వ్రాసియున్నాను, కాని యింతవఱకు రామానుజభాష్య మొక్కటియే నా కందినది.

...స్వార్థమును బూర్తిగా విడనాడి దీక్షతోఁ బని చేయుఁడు; మనము ఘనకార్యములను జేయుదుము, భయ పడకుఁడు....ఆశీర్వాదములు.—సదా మీ వివేకానందుఁడు.

* శంకర రామానుజ మధ్వాచార్యుల భాష్యములు.

**23**

న్యూయార్క్, 14-5-1895.

స్నేహాస్పద——,...లోకమందలి యైశ్వర్యమంతటికంటెను ధీరులగు మానవులే విశేషమైన విలువగలవారు.... అఖండ నైర్మల్యము, అనంత సహనము, అపరిమిత దీక్ష—— ఇవియే యే యుద్యమమునైనను విజయ రహస్యము. ఆశీర్వచనములు.——సదా మీ వివేకానందుఁడు

**24**

అమెరికా సంయుక్తరాష్ట్రములు, 20-5-1895.

ఆయుష్మంతుఁడగు——,...ఒక చిత్రము. మీలో నెవ్వరి కైనను జబ్బుచేసినఁ, దనంత తానుగాని, మీలో నెవ్వ రైననుగాని యాతని రూపము ననుసంధానించి, స్వస్థుఁడై యున్నాఁడని దృఢముగా భావింపనిండు, శీఘ్రముగా నాతనికి నిమ్మళించును. వ్యాధిగ్రస్తునకుఁ దెలియకున్నను, మీకును వానికిని నడుమ వేలకొలఁది మైళ్ల దూరమున్నను భయము లేదు....

తన పిల్ల పెండ్లివిషయమై——ఆతని కంత చిత్త క్షోభయొందులకో నాకుఁ దెలియకున్నది....పిల్లకుఁగానిమ్ము. పిల్లవానికిఁగానిమ్ము, పెండ్లియనుమాటయే నా కసహ్యము. ఓయీ, మతిహీనుఁడా! ఎవ్వరికైనను బంధము కల్పించు టకు నేను దోడ్పడవలయుననియా నీయభిప్రాయము? నా తమ్ముఁడు మ——పెండ్లి చేసికొనినయొడల నావలకుఁ ద్రోసి వేయుదును. ఇది నా నిశ్చయము. ... —— ఆప్తుఁడు వివేకానందుఁడు.

**25**

న్యూయార్క్, మే, 1895.

ప్రేమాస్పద——,...అంతయు మన మేలునకే, సంయోగ ములన్నియుఁదుదకు వియోగమునకే. అసహాయుఁడనై పనిచేయఁ బూర్తిగా సమర్థుఁడను గాఁగలనని నా యాశయము....నరునిసాయము తగ్గినకొలఁదియు నారాయ ణుని సాయ మధికమగుచుండును....అన్న పానీయములవలె, ఊచ్ఛ్వాసనిశ్వాసములవలె, తత్త్వ బోధనము నాజీవితమున ననివార్యము, అత్యావశ్యకమునైన యంశమైనది.——మీ స్నేహాస్పదుఁడు, వివేకానందుఁడు.

మఱియొకమాట.... వంచకులచే లోకమెంత సుల భముగా మోసగింపఁబడుచుండునో! మానవ చరిత్రయందు నాగరికత ప్రారంభమైనది మొదలు కొని——పాపము—— మానవకోటి యెంతటిమోసము పాలగుచున్నదో!

**26**

సెర్సీ, న్యూహాంప్‌షైర్, 7-6-1895

స్నేహాస్పద——, నేనింతవఱకుఁ జూచిన యత్యంత మనో హరప్రదేశములలో నిది యొకటి, మహారణ్య పరివృత మైన పర్వతములనడుమ నున్న యొకసరోవరము నాహిం పుము,——అందు మే మేకాంతముగానున్నాము! ఆహా! యిది యెంత మనోజ్ఞము! ఎంత ప్రశాంతము! ఎంత విశ్రాంతిదాయకము! పట్టణసంకుల ఘోషనుండి వెలువడి యిచటనున్న నాకిపుడెంత హాయిగా నున్నదో మీ రూహించుకోవచ్చును.

ఇచటి నివాసము నాకు నూతనజీవనప్రదము. ఏకాంతముగా నడవిలోనికి వెడలి గీతను జదువు కొనుచు హాయిగా నున్నాను. ఇటనుండి పదిదినములలో సహస్రద్వీపోద్యానము (Thousand Island Park) నకు వెళ్లెదను. నియమితకాలమున నచట ధ్యానించుచుఁ గేవల మేకాంతముగా నుందును. ఈభావనయే మహోత్సాహకరముగదా!—మీ వి.

**27**

న్యూయార్క్, 22-6-1895.

స్నేహాస్పద—,...నే నపజయముల కలవడినవాఁడను గాను, ఇచట నేను నాటిన బీజము వృక్షము కానున్నది, ఐతీరును.....—విశ్వసనీయుఁడు, వి.

**28**

1895.

స్నేహాస్పద—,... రామకృష్ణపరమహంస యవతార మూర్తియనియు మఱి యేమేమో యనియు మీరు ప్రచారము చేయనక్కఱలేదు. లోకకల్యాణార్థమాత్రఁ డావిర్భవించెను—తనపేరు చాటుకొనుటకుఁ గాదు—ఈ సంగతి సదా మీరు జ్ఞప్తిలో నుంచుకొనవలయును. తమగురుని బోధనలను గంగలోఁ గలిపి, శిష్యులాతనిపేరు నిలువఁ బెట్టుటకై ప్రాకులాడుచుందురు—ఫలితమేమి?—స్వమత దురభిమానాదుల....నీవు కర్మకలాపమును విడువఁ బ్రయత్నింపుము. అది సన్న్యాసుల కుద్దేశింపఁబడినదికాదు, జ్ఞానోపలబ్ధిపర్యంతమే కర్మాచరణము చెప్పఁబడినది....

స్వమతాభిమానముతోడను — శాఖాసంప్రదాయసృష్టితో డను — కూపస్థమండూకజీవనముతోడను నా కెంతమాత్ర మును సంబంధము లేదు. రామకృష్ణపరమహంసదేవుని యుదారాశయములను బోధించుచుఁ దోడ్తోడనే శాఖలను సంప్రదాయములను నెలకొల్పుట యసంభవము....నాకు బోధపడున దొకేపని. అది లోకహితాచరణము, మిగిలిన దంతయుఁ జెడుగే. అందుచే బుద్ధదేవునికి నేను బాదా క్రాంతుఁడనగుదును....నేను వేదాంతిని — సచ్చిదానంద మయ బ్రహ్మమే నాదైవము, దివ్యమగు నాయంతరాత్మ కంటె మఱియొక దేవుఁడు నాకంతగా గోచరింపఁడు. 'అవతారము' అనఁగా బ్రహ్మజ్ఞానము నొందినవ్యక్తి, లేదా, జీవన్ముక్తుఁడని భావము, అవతారములలో విశేష మేమియు నాకుఁ గాన్పింపదు, బ్రహ్మాది స్తంబపర్యంతము కాలక్రమమున జీవన్ముక్తినంది తీరును, ఆస్థితి నొందుటకుఁ గాను ఎల్లరకును దోడ్పడుటయే మనవిధి. ఈ తోడ్పాటే ధర్మము, కర్మము; మిగిలిన దంతయు అధర్మము, దుష్కర్మము, — అనియే నాకుఁ దోఁచుచున్నది. వైదిక తాంత్రికాదులగు నితరకర్మములు ఫలప్రదములు కావచ్చును, కాని వాని నాచరించుట కేవలవ్యర్థమగు కాలయాపన, ఏలందువా, కర్మాచరణగమ్యమగు చిత్తశుద్ధి పరహితాచరణము వలననే ప్రాప్తించును. యజ్ఞయాగాదులవలన భోగములు లభింపవచ్చును, కాని చిత్తశుద్ధి నొందుట యసాధ్యము. ఎల్ల జీవుల యంతరాత్మయందును సర్వము నెలకొనియే యున్నది. ఎవ్వఁడు తాను ముక్తుఁడనని వక్కాణించునో,

నిశ్చయించునో, వాఁడేము క్తుఁడగును. తానుబద్ధుఁడనను కొనువాఁడు బద్ధుఁడుగనే యుండును. మానవుఁడు తాన ల్పుఁడననియు హీనుఁడననియుఁ దలఁచుట దోషమనియుఁ బాతకమనియు నజ్ఞానమనియు నా యభిప్రాయము. "నాయ మాత్మా బలహీనే న లభ్యః—ఈ యాత్మబలహీనులకు లభ్యముకానేరదు." "అస్తి బ్రహ్మావదసిచే దస్తి భవి ష్యతి, నాస్తి బ్రహ్మావదసిచే న్నాస్త్యేవ భవిష్యతి—బ్రహ్మము కలదందువా, అస్తిత్వమే ఫలము, బ్రహ్మము లేదం దువా, నాస్తిత్వమే ఫలము." తాను దుర్బలుఁడ ననుకొను చుండువాఁ డెన్నఁటికిని బలవంతుఁడు కానేరఁడు. తాను సింహ బలాన్వితుఁడనని భావించువాఁడో, "నిర్గచ్ఛతి జగజ్జాలాత్ పంజరాదివ కేసరీ—పంజరమునుండి కేసరిలీల జగజ్జాలము నుండి వెలువడును." మఱియొక విషయమును మీరు గుర్తింపవలయును—రామకృష్ణపరమహంస యే నూతన తత్త్వములను బోధింపరాలేదు, ఐనను నాతని యాగమనము పురాతన తత్త్వములను సుప్రకాశిత మొనర్చి మించినది. ప్రాచీనభారతీయ ధార్మికవిజ్ఞానమంతయు నాతనియందు రూపుఁదాల్చినదని చెప్పనొప్పును. శాస్త్రతత్త్వము ఇర యుట కేమి, ప్రాచీన తత్త్వశాస్త్రగమ్యమును విధానమును నంతయు నవగాహన మొనర్చుకొనుట కేమి, యాతని జీవి తమే నాకు సాధనభూతమైనది.

...జనులను వంచించుచుఁ, గేవల కుక్షింభరుఁడనై కాలయాపన చేసియుండినచో, నాత్మహత్య చేసికొనియుండెడి

వాఁడను. సోదరమానవులకు బోధింప నసర్హులమని గ్రహించియు, ఆచార్యవేషమును దాల్చి, జనులను వంచించుచుఁ గుశింభరులై జనులేల సంచరింతురో నాకుఁ దెలియకున్నది. అది మహాపాతకము కాదా?...—మీ యాప్తుఁడు, వివేకానందుఁడు.

**29**

అమెరికా సంయుక్తరాష్ట్రములు, 1-7-1895.

...మిమ్మనరీల ప్రయత్నములను జూచి నగ్గోలు చేయుచు, ఏమియుఁ జేయఁజాలక మీరు గంతులు వేయుచున్నంతనేపు మిమ్ములను జూచి నేను నవ్వుదును—మీరు వట్టి మట్టి బొమ్మలు, అది మీస్థితి....ఏండ్లు మీఱిన యీ యర్భకులకోసము స్వామి యేమి చేయఁగలఁడు!!

నాయనా! మిమ్ముఁ బురుషులను ధీరులను జేయుటకై నేను రావలసియున్నదని నాకుఁ దెలియును. హిందూదేశమున నున్న వీ రబలలును నపుంసకులును ననుసంగతి నాకుఁ దెలియును. అందుచేఁ జికాకుపడకుము. ఇచటఁ బని చేయుటకు నాకు సాధన సంపద కావలసియున్నది. నే నర్భకుల చేతిలోఁ బడను. నీ వాందోళన పడనక్కఱలేదు. ఏ కొంచెమైనను నీ చేతనైన పని చేయుము. తుడుముమొదలు కొని దేవతార్చనవఱకు నంతయు స్వయముగా నేనే చేసి కొనవలసి యున్నది.

...మీ రేమి చేయఁగలరో చేసి చూపుఁడు, అపుడు నేను సంతసింతును....నన్ను గూర్చి యేమూర్ఖుని యభి

ప్రాయము కోసమును నేను గనిపెట్టుకొనియుండలేదు. ఓ యర్భకులారా! అఖండసహనము, అఖండధైర్య సాహసములు, అఖండప్రయత్నములు—వీని మూలమున నే మహాఫలములు గలుగఁగలవని గ్రహింపుఁడు....

...అకలంకుఁడనై నేను వాని సేవకుఁడనై యున్నంత వఱకు నాశిరోజమునైన నెవ్వఁడును దాఁకఁజాలఁడు....

జనసామాన్యమునిమిత్తము మీరేమైనను గొంత పనిచేయుఁడు, అప్పుడు వారు మీకుఁ దోడ్పడుదురు. వీరులై వర్ధింపుఁడు, మరణ మొక్కసారియే. నా శిష్యులు పిఱికిపందలు కారాదు. మీరందఱును నాకుఁ బ్రేమపాత్రులని గ్రహింపుఁడు.—సదా మీవి.

## 30

## శ్రీ క్షేత్రీమహారాజునకు వ్రాయఁబడిన లేఖ

అమెరికా సంయుక్తరాష్ట్రములు, 9-7-1895.

...ప్రతిమహాకార్యమును హేళన, ప్రతిఘటన, అంగీకారము—నను నీ మూఁడుదశలను దాఁటవలసి యుండును. తమ్మధిగమించు వాని యాశయముల నెప్పుడును జనులపార్థము చేసికొందురనుట నిస్సంశయము. కావునఁ బ్రతిఘటనమును హింసయు యథేచ్ఛముగాఁ గలుగనిండు. స్థైర్యము, నైర్మల్యము, అఖండ భగవద్విశ్వాసము—ఇవి నాకుండినఁ జాలును, ఎన్ని యాటంకములు వచ్చినను తుణ ముల్లో మట్టుమాయమగును.

## 31

## ఒక యాంగ్లేయునకు

న్యూయార్క్, 9-8-1895.

...అర్వాచీనమగున దేదియో అదియే నిలుచునని చరిత్ర మనకుఁ దెలుపుచున్నది; శీలము గానిచో, సుస్థిరముగా నిలువఁగలుగునది మఱేమి? అద్వైతమే యిఁక మానవ కోటియందు సమాలోచనాపరులగువారి మతమై వెలయును—ఇది నిస్సంశయము. ఎవ్వరు మహోత్తమ శీల సంపన్నులై ప్రకాశింతురో—ఎచట నున్నను—వారే సర్వ మత సంప్రదాయములందును విజయపతాకమును దాల్చువారు.

ఈ విషయమున స్వానుభవమును గొంచెము తెలిపెదను. నా గురుమహాశయుఁడు తనువు చాలించిన పిమ్మట మేము పది పండ్రెండుగురము ఊరును బేరును లేని యువకులము. మేము తలయొత్తినంతనే అణఁచివేయుటకు బలాఢ్యమగు శతసంస్థలు సిద్ధముగా నుండినవి. వాచాలతను వాక్చ్ఛాతురతనుగాక, పారమార్థిక జీవనము గడపవలయునన్నెడి మహావాంఛను, ఆమరణమగు తత్ప్రయత్నమును రామకృష్ణుఁడు మాకుఁ బ్రసాదించియున్నాఁడు. నేఁడు భారతదేశమంతయు రామకృష్ణుని ప్రతిభాతిశయమును దెలిసికొని పూజించుచున్నది. ఆతఁడు బోధించిన తత్త్వములు సూర్యకిరణములవలె వ్యాపించుచున్నవి. ఆతని జన్మదినోత్సవమును జరుపుటకుఁ బదిసంవత్సరముల క్రితము నేను వంద

మందినైనను సమావేశపఱుపఁజాలకుండఁగా నిరు డేబదివేల మంది సమావేశమైనారు.

వలయునది జనసంఖ్యకాదు, శక్తి సామర్థ్యములు కావు, ఐశ్వర్యముకాదు, పాండితికాదు, వక్తృత్వము కాదు,—నైర్మల్యము, ప్రత్యక్షచరణము, ఒక్కమాటలో—అనుభూతి—ఇదియే వలయునది. ప్రతిదేశమునను నిట్టి ధీరాత్ములు—బంధవిముక్తులు, బ్రహ్మానుభవయుక్తులు—సిరి సంపదలనుగాని, యధికారమునుగాని, పేరు ప్రతిష్ఠలనుగాని, మఱి దేనినిగాని లక్ష్యింపనివారు పదుగురు ఉండనిండు,—ప్రపంచము నుల్లూఁతలూఁగింపఁగలరు.

రహస్యమిది. సమస్తయోగసిద్ధులను బరిత్యజించినవాఁడు ధర్మమేఘమును స్థితిని బడయునని యోగ జనకుఁడగు పతంజలి వచించును.* అట్టి యోగి భగవంతుని దర్శించును, భగవంతుఁడగును; అట్టిస్థితిని బొందుటకై యితరులకుఁ దోడ్పడును. ఇదియే నేను బోధింపవలయు తత్త్వము. సిద్ధాంతములు కుప్పతిప్పలుగాఁ బ్రకటింపఁబడియున్నవి. కోట్ల కొలఁది పుస్తకములు వెలువడియున్నవి. ఆహా! అణుమాత్ర మాచరణముండిన నెంత బాగుండెడిదో కదా!

---

* "ప్రసంఖ్యానేఽప్యకుసీదస్య సర్వథా వివేకఖ్యాతేర్ధర్మమేఘస్సమాధిః—సకల తత్త్వములను జక్కఁగా వివేచించునట్టి జ్ఞానము నొందియు, ఫలాపేక్షలేక యుండునట్టివాని కట్టి పరిపూర్ణ వివేక ఫలితముగ ధర్మమేఘమను సమాధి కలుగుచున్నది." పాతంజలయోగ సూత్రములు, 4. 28.

...లోకులు నన్ను బ్రతిష్ఠించినకొలఁదియు నా సామర్థ్యము వెలువడియున్నది. రాజాధిరాజులు నా వాహనమును లాగిరి, నన్ను బూజించిరి, మఱియు మతాచార్యులును లోకులును సమానముగనే నన్ను దూషించిరి. ఐన నేమి? భగవంతుఁడు వారినందఱిని బ్రోచుఁగాక! వా రందఱును నా యంతరాత్మయే కదా! నా శక్తి సామర్థ్యములు క్రమవికాసము నొందుటకై వారందఱును సాధనభూతులే కదా!

...యావజ్జీవము మనము చేయు కృషి వలన నొక్కఁడు—ఒక్కజీవి—సంసారబంధవిముక్తుఁడు కాఁగల్గినచో, మనము మన యుద్యమమును నిర్వహించిన వారమే. హరిః ఓమ్!

...మరియొకమాట. భారతదేశము నాకుఁ బ్రేమాస్పదమనుటకు సందియములేదు. కాని నానాఁటికి నాకు విషయము విస్పష్టమగుచున్నది. మనకు భారతదేశమనఁ నేమి? ఇంగ్లాండనఁ నేమి? అమెరికా యనఁ నేమి? అజ్ఞులచే నరుఁడనఁబడు నారాయణునకు మనము దాసులము. పాపతలమున నీరు వోయువాఁడు పాదపమున కంతకును నీరు వోసినవాఁడే కదా!

సాంఘికముగా ననుఁడు, రాజకీయముగా ననుఁడు, పారమార్థికముగా ననుఁడు—శ్రేయోమార్గ మొక్కటియే—నేనును నా సోదరుఁడును నేకమేయని గ్రహించుటయే యీ మార్గము...,

పేరు ప్రతిష్ఠలమీఁది వాంఛను, బిరుదులను బరిపాలింప వలయునన్నెడి కాంక్షను వీడి పనిచేయుటముగాక. కామ క్రోధలోభములను వీడి వర్తింతముగాక. అప్పుడు తత్త్వము మనకుఁ గరతలామలక మగును !

**32**

సకూప్రద్వీపోద్యానము, ఆగస్టు, 1895.

స్నేహస్పద—,...సమస్తజీవులందును మానవుఁడే యుత్తమోత్తముఁడను హైందవాశయము నానాఁటికి నాకు విస్పష్టమగుచున్నది. మహమ్మదీయుల యభిప్రాయము నిదియే. అల్లా దేవతలను ఆదాము ప్రేమల మోకరింపుఁడనెను. ఇబ్లిస్ మోకరింపలేదు, అందుచే నాతఁడు సైతానయ్యెను...నరుఁడే నారాయణుఁడు కాఁగలఁడు, దైవత్వము నొందుటకు దేవతలును దిరిగి మానవజన్మమెత్తవలసి యున్నది...— మీ వివేకానందుఁడు.

**33**

అమెరికా సంయుక్తరాష్ట్రములు, ఆగస్టు, 1895.

...మిషనరీలనుగూర్చి నీవు బాధపడకు. నన్ను బాధ పెట్టకు. గోలచేయుట వారికి సహజము. అన్నము పడిపోవు చుండఁగా నెవరు గోలచేయరు?...ఐనను సర్వదా వారికి శుభము కలుగుఁగాఁవుతమనియే కోరెదను. గురునందును భగవంతునియందును భక్తియు సత్యమున శ్రద్ధయు నున్నంత వఱకు, నాయనా! నిన్నెవ్వరును నేమియుఁ జేయఁజాలరు... సత్యమే నా దైవము, విశ్వమే నాదేశము, కర్తవ్య మను

దానిని నేను నమ్మను. కర్తవ్యమనునది సంసారుల దుర దృష్టము, సన్న్యాసికిఁ గర్తవ్యమనున దేమికలదు? అది మిథ్య. నేను ముక్తుఁడను, నా బంధములు విచ్ఛిన్నము లైనవి. ఈ శరీర మేమైన నాకేమి?...పేరుప్రతిష్ఠ లనెడి బుద్బుదములను నే నెన్నఁడును గాంక్షించినవాఁడనుగాను. భగవత్పుత్రుఁడనగు నేను లోకమునకుఁ బరమార్థమును బోధింతును...ఆ పరమార్థమును – దత్త్వార్థమును —నాకుఁ దెలిపిన భగవంతుఁడే నాకుఁ దోడ్పడుటకై ధీరులను నుత్త మోత్తములను నాకడ కంపును...ఆశీర్వాదములు.—సదా మీ వివేకానందుఁడు.

**34**

ప్యారి, 9-9-1895.

ప్రేమాస్పద—,...మిమనరీల ప్రలాపములను మీ రింతగా గమనించుట నాకాశ్చర్యముగా నున్నది ...భారతీయులు నేను సరియగు హైందవాహారమునే తినవలయునని కోరు నెడల వెంటనే యొక వంటవానిని వలయు ధనమును బంపుఁడని వారికిఁ దెలియఁజేయుఁడు. అణుమాత్రమైనను సాయము చేయని యీ యవివేకుల వాచాలతను జూచిన నాకు నవ్వు వచ్చుచున్నది. మఱియు సన్న్యాసికిఁ బ్రధానవ్రతములగు బ్రహ్మచర్య త్యాగముల కెన్నఁడైనను వ్యతిరిక్తముగా వర్తించితి నని మిమనరీలు మీకుఁ జెప్పినయెడల వారువట్టి 'అబద్ధపు కోరు' లని తెల్పుఁడు....

ఇఁక నాసంగతి వినుఁడు. నేనొకరి యాజ్ఞలకు బద్ధుఁడనుగాను, నా జీవిత మెందుల కుద్దేశింపఁబడినదో

నాకుఁ దెలియును. స్వదేశదురభిమానముతోనాకు సంబంధము లేదు. మనఃపూర్వకముగాఁ జెప్పుచున్నాను. నేను భారత దేశమున కెంత చెందుదునో ప్రపంచమునకును నంత చెందుదును....నాచేత నైనంతవఱకు మీకు సాయము చేసి నాను. మీకిపుడు కావలసినది స్వయంసాహాయ్యము. ఏ దేశమునకుఁ గాని నా మీఁదఁ బ్రత్యేకమైన హక్కు లేదు, ఒక దేశమునకు నేను దాసుఁడనుగాను. విశ్వాసహీనులగు నో నా స్నికులారా! అర్థరహితప్రసంగము లిఁక జేయఁబోకుఁడు.

కష్టపడి పనిచేసి, దొరకిన ధనమంతయుఁ గలకత్తా కును జెన్నపట్టణమునకును బంపినాను. ఇంతచేసి, యవివేకుల యాజ్ఞలకు బద్ధుఁడనగుటయా! సిగ్గులేదా మీకు? వారికి నేను ఋణపడిన దేమి? వారు నన్ను దూషించిన నేమి, భూషించిన నేమి? నాయనా! నే నసాధారణుఁడను, నీ కైనను నాతత్త్వమింకను బోధపడ లేదు. మీపని మీరు చేయుఁడు, చేతఁగాని-చో నూరకుండుఁడు; అంతేకాని యీ యర్థరహిత బోధలతో నన్నూరక "సాధింపఁ" బోకుఁడు. దైవ మానవ రాక్షసశక్తులన్నిటికంటెను మహత్తరమైన శక్తి నాకాధారభూతమై యున్నది. ఇది నా ప్రత్యక్షాను భవము, నా కెవరి సాయము నక్కఱలేదు. యావజ్జీవము నితరులకు నేను సాయముచేయుచున్నాను...తమ దేశమున నావిర్భవించిన మహనీయుని—రామకృష్ణ పరమహంస దేవుని—కార్యమునకుఁ దోడ్పడుటకుఁగాను వారు నాలుగు రూపాయిలను భ్రోగుచేయ లేకపోయినారు, పై పెచ్చు తా

పెవని కెటువంటి సాయమును జేయలేదో, ఎవఁడు తమ కోసమే యావచ్ఛక్తితోడను బాటుపడెనో, అట్టివాని నాజ్ఞాపింపఁజాచుచున్నారు! కృతజ్ఞతయనునది యెట్టిదో యెఱుఁగనిలోక మిటులుండును!

హిందూసంఘమున 'విద్యాధికు'లందు మాత్రమే కానవచ్చు స్వజాత్యహంకార పిశాచగ్రస్తులలో, మూఢ విశ్వాసపరులలో, దయా విహీనులలో, వంచకులలో, పితికిపందలలో, ఒకఁడనై తుచ్ఛజీవనముచేసి చచ్చుటకు జన్మించినవాఁడ నని భావింపకుఁడు, పితికితనమనిన నాకుఁ బరమాసహ్యము. పితికిపందలతోఁగాని, రాజకీయ మూర్ఖ ముతోఁగాని నా కెట్టిసంబంధమును లేదు. రాజకీయ మున నాకు లేశమును విశ్వాసములేదు, ప్రపంచములో భగవంతుఁడు, పరమార్థము—ఇవియే నారాజకీయ ములు, మిగిలిన దంతయుఁ జెత్త...ఆశీర్వాదములు.—ఆప్తుఁడు, వి.

## 35

ఓం నమో భగవతే శ్రీ రామకృష్ణాయ!

1895.

నాయనా—...కలకత్తాలోనివారుగాని, మద్రాసులోనివారు గాని, హిందువులు, ఒక సభజరిపి, నన్ను దమ ప్రతి నిధిగా గుర్తించుచు,—నాయెడఁ జూపిన దయకు అమెరికా జనుల నభినందించుచు—ఒక తీర్మానము చేసియుండిన యెడలఁ బరిస్థితు లెంతో బాగుండెడివి, ఉద్యమము విజృం

భించెడిది. కాని యొకసంవత్సరము గడచినను ఎవ్వరును ఏమియుఁ జేయలేదు...

మనదేశమునకు గతిలేదు. స్వతంత్రమైన భావ మొక్కటియు నెవ్వరికిని దట్టదు, ఎంతసేపు ప్రాఁతపుంతలనే త్రొక్కుచు,—రామకృష్ణ పరమహంస యింతవాఁడని అంత వాఁడని, తలయుఁ దోఁకయులేని గాథలను గల్పించుచు, వానినిగూర్చి తమలోఁ దాము తగవులాడుచుఁ, గాలయాపన చేయుచుందురు. రామ! రామ!! జనసామాన్యమునకును మీకును ఏమైనను దారతమ్యముగలదని లోకమునకుఁ జూపుటకుఁగాను మీరేమైనను జేయరా!—ఎంతసేపు మీ పిచ్చియేనా మీ జ్ఞానందము!...నేఁడు (పూజామందిరమున) మీ కొకఘంట, రేపు దానిపైన నొక జేగంట, మఱునాఁ డొక చామరము—లేదా, నేఁడొక శయ్య, మఱునాఁడు దాని కోళ్లకు పెండిమలామా—ఇఁక భక్తులకుఁ బరమాన్న మును బిండివంటలును; ఇఁక దలయుఁదోఁకయు లేని వేయి గాథలు—వేయేల, బాహ్యకర్మ కలాపము—ఇదియేకాదా మీ కార్యక్రమము! మీ ధోరణి!! దీనికి ఆంగ్లమున Imbecility (బుద్ధిమాంద్యము) అనిపేరు. ఈ విధమైన కుట్టి తనపుఁ జేష్టలకంటె మఱేమియుఁ దల కెక్కనివారే Imbeciles (బుద్ధిహీనులు) అనఁబడుదురు. గంట కుడివైపున వాయించవలెనా!—చందనపుబొట్టు నుదుటనే పెట్టవలెనా, మఱెచ్చటనైనను గూడ పెట్టవలెనా—హారతి మూడు సార్లీయవలెనా, నాలుగుసార్లీయవలెనా? ఈ విధమైన సమ

స్యలతో నహర్నిశ మెవ రించుమించుగాఁ గలవరపడు చుందురో వారే Wretches (నిర్భాగ్యులు) అనఁదగినవారు. ఈ ధోరణివలననే భాగ్యదేవతకు వెలివైై, ప్రతివారిచేతను సేవగించుకొనఁబడుచుఁ, బ్రతివారికిని లోకువవైై మనము మొట్టికాయలను దన్నులను దినుచున్నాము. పాశ్చాత్యులో, ప్రపంచాధిపతులై యున్నారు....త్యాగవైరాగ్యములకును సోమరితనమునకును హస్తిమశకాంతరము.

అభ్యుదయము నొందవలయుననిన, మీకర్మ కలాపమును గంగలోఁ గలిపి, సజీవద్దైవమును, మానవదైవమును—ప్రతి మానవ రూపుని—విశ్వమునసే కాక, ప్రతి వ్యక్తియందును వెలయు భగవంతుని—ఆరాధింపుఁడు. భగవానుని విశ్వరూపమే యీ ప్రపంచము. తదర్చనమే, లేక సేవనమే కర్మాచరణము, కర్మకలాపములందును ఆచారములందును నిమగ్నులైయుండుట కాదు. అన్నపుఁ బల్లెరము దేవునిముందు పదినిమిషము లుంచవలయునా, అఱగంట సేపుంచవలయునా యని యాందోళన పడుటయు (కర్మము) కాదు—అది మతిభ్రమ; కాశీయందును, బృందావనమునందును దేవాలయపుఁదలుపులు తెఱచునపుడుగాని, మూయునపుడుగాని తదాదిగానవి దినమంతయు గణగణ మ్రోఁగుటకుఁ గాను లక్షలకొలఁది రూప్యములు వ్యయింపఁబడినవి! ఇపుడు దేవునకు అలంకార సమయము, ఇపు డారగింపు సమయము, ఇపుడు మనకుఁ దెలియని మఱేదియో సమయము...ఇక నిదియంతయు సజీవ ప్రత్యక్షదైవము తిండిలేక మలమల

మాడుచున్నప్పుడు, చదువులేక 'అయ్యో' లక్ష్మణా! యని విలపించుచున్నప్పుడు! తోడిమానవులకుఁ బ్రాణము మీఁదికి వచ్చినను వాఁకేమియుఁ జేయరుకాని బొంబాయిలోని బనియాలు (వైశ్యులు) నల్లుల యోగక్షేమార్థము ఆసుపత్రులను గట్టించుచున్నారు! ఈ యల్ప విషయము గ్రహింప మీకు బుద్ధిబలము చాలకున్నది—ఇదియే మన దేశమునకు ముప్పు; పిచ్చి సంస్థలు మన దేశమునఁ గుప్పతిప్పలు...ప్రచండ దీక్షతో, మహోత్సాహముతో మీలోఁ గొందఱు నలుదిక్కులకును వెళ్లి మన దేశమున నింత వఱకెవ్వరును నిర్వహింపని యావిశ్వరూపారాధన ప్రచారమును సాగింపుఁడు, జనులతోఁ దగవులాడకుఁడు, ఎల్లరితోడను మనము మైత్రితో మెలఁగవలయును ...

భగవదనుగ్రహమున మీ నోటినుండి లక్షల కొలఁది వేదములును దంత్రములును బురాణములును వెలువడఁగలవు...శిష్యపారంపర్య మనునది లేనిదే ఏమియు సాధింపఁజాలము....

...ఇతరులకు ముక్తిని జేకూర్చుటకుఁగాను నరకమున కైనను సరియే పొమ్ము....

...ఈక్రింది సంగతులను సదా జ్ఞప్తిలో నుంచుకొనుము:

1. భక్తిని ముక్తిని భోగమును సమస్తము త్యజించి వేసిన సన్న్యాసులము మనము.

2. ఆచండాలము సర్వజనులకును హిత మొనర్చుటయే మన వ్రతము....

3. లోకకల్యాణార్థము రామకృష్ణ పరమహంస యావిర్భవించెను. ఆతనిని మానవుఁడనుఁడు, భగవంతుఁడనుఁడు, అవతారమనుఁడు—మీమీ పరిజ్ఞానము ననుసరించి, మీ యిష్టానుసార మాతనిత త్త్వమును గ్రహింపుఁడు.

రామకృష్ణ పరమహంస కంజలి ఘటించువా రాతఁడు మునకే దివ్వులై వెలయుదురు.

...—ఆప్తుఁడు, వివేకానందుఁడు.

## 36

ఓం నమో భగవతే శ్రీరామకృష్ణాయ!

1895.

...నాయనా! నీవు ముక్తిని బొందకున్న నేమి? కొలఁది పర్యాయములు నరకమునే యనుభవించిన నేమి? భర్తృహరి చెప్పినమాట యసత్యమా?

శ్లో. మనసి వచసి కాయే పుణ్య పీయూష పూర్ణా
స్త్రిభువన ముపకార శ్రేణిభిః ప్రీణయ న్తఃపరగుణ పరమాణూన్ పర్వతీకృత్య నిత్యం
నిజహృది వికసన్తఃసన్తి సన్తఃకియన్తఃం.

చ. "హృదయవచశ్శరీరముల నెంతయుఁ బుణ్యసుధాప్రపూర్ణులై
ముదము బహూపకారముల మూఁడు జగంబులకున్ ఘటించుచున్
వదలక సాధుసద్గుణలవంబులు గొండలుసేసి మెచ్చుచున్
మదిని వికాసయుక్తులగు మాన్యులు గొందఱు పొల్తురిద్ధరక్షా."*

* భర్తృహరి సుభాషితము, నీతి శతకము, 70.

నీకు ముక్తి కలుగకున్నదేమి? (నీవనునది) ఏమి బాల్య ప్రలాపము! ఆహా! దృఢముగా నిరాకరింపఁగలిగినచో గాలకూట విషమైనను శక్తిహీనమై పోవునని చెప్పదురే! "నా కేమియుఁ దెలియదు!" "నేను అధముఁడను!" అనుట యేమి వినయమో యి! అది మిథ్యా వైరాగ్యము—నక్క వినయము—అని నేను జెప్పెదను...

మనకుఁ గట్టుదిట్టమైన యొక సంఘము కావలసియున్నది....పని చేయునపుడు మీరు మద్రాసువారితో సంప్రతింపుఁడు. వారికి మంచి కార్యనైపుణి కలదు.

...ఉచితముగాఁ బంచిపెట్టిన పుస్తకములు జనులు చదువరు. కావున నామకార్థము కొంత వెలపెట్టుఁడు,

హరి సభలను నితర సంస్థలను మెల్లఁగా మనలోఁ గలుపుకొనవలయును....

నీవు నారాయణుఁడవు, నేను నారాయణుఁడను, నరుఁడు నారాయణుఁడు, మానవరూపమునన్న యీ నారాయణుఁడే లోకమున సమస్తము చేయుచున్నాఁడు. నారాయణుఁ డెక్కడో కొండమీఁదఁ గూర్చుండియున్నాఁడా! కావున నడుము కట్టుకొని కార్యరంగమునఁ బ్రవేశింపుము?

...హిందూదేశములోనున్న కొలఁదిమంది బ్రాహ్మణులకు మాత్రమే ధర్మాధికారమఁట!...(ఇట్టివారి) ఆచారములలో—సాధనలలోఁ—గల తత్త్వార్థము సంగ్రహముగా నిది: "నేను బరిశుద్ధుఁడను, లోకమంతయు

నశుద్ధము!" పరమ నికృష్టమతము, పాషండమతము, ఘోరరాక్షస మతమిది!...ఇక వీరు చేయు ఘనకార్యములో!—"వంకాయ బంగాళాదుంపను దాకిన పట్టుమునఁ బ్రళయము సంభవింపకుండఁ బ్రపంచ మెంతకాలము నిలుచును?" "చేతులను శుద్ధి చేసికొనుటకుఁగాను బండ్రెండుసార్లు మట్టివైచితోము కొనని యెడలఁ బితరులు పదునాలుగు తరముల వారా, అధోగతి పాలగువారు, ఇరువదినాలుగు తరముల వారా?"—జనాభాలో నాలుగవ వంతు తిండిలేక పస్తుండియుండగా నీ విధమైన ధర్మసూక్ష్ములను రెండువేల యేండ్లనుండి చర్చించుచున్నారు, ఇందులకు శాస్త్రోపపత్తులను గనుఁగొనుచున్నారు. ఎనిమిదేండ్ల పిల్లను ముప్పదియేండ్ల వానికిచ్చి తల్లిదండ్రులు బ్రహ్మానంద పడుచున్నారు. దాని నెవ్వరైనను బ్రతిఘటించినయెడల, "మా మతము ధ్వంసమై పోవుచున్నది" అని పెద్దగోల! యీవనమైనను రాకమునుపే తమపిల్లలు తల్లులు కావలయునని యీందోళనపడుచు, నీ వైపరీత్యమునకు శాస్త్రోపపత్తులను జూపఁబోవువారి మతము నేమన వచ్చును? అనేకు లిక నీదోషమును మహమ్మదీయాగమనమున కంటఁగట్టుదురు. మహమ్మదీయుల దీదోషము, మనది కాదు! గృహ్యసూత్రములలో బాలికల వివాహవయస్సును జూడుఁడు....అతిబాల్యమునసే బాలికలకు వివాహము చేయవలెనని యందు వక్కాణింపఁబడినది....ఇక వైదికమైన యశ్వమేధయాగమున నింతకంటె నధ్వానమైన సంగతులు చెప్పఁబడినవి. బ్రాహ్మణములన్నియు వానిని

సూచించును, వ్యాఖ్యానకర్తలందఱును యథార్థమని యంగీకరింతురు. వీనిని మీరెట్లు కాదనఁగలరు?

ఇంతకును నా యభిప్రాయ మేమన, ప్రాచీనకాలమున —ప్రాచీన చరిత్రమున—అనేకమైన మంచి విషయము లుండవచ్చును, ఉండినవి, వానితోఁ బాటు చెడ్డ విషయ ములు నుండినవి. మంచివానిని మనము నిలుపుకొనవలయును, కాని భావిభారతదేశము ప్రాచీనభారతదేశముకంటెను మహత్తరమై వెలయవలయును. శ్రీరామకృష్ణుఁడుద యించిన నాఁటినుండియు నవీనభారతదేశవికాసము, సత్య యుగము, ఆరంభమైనది. మీరు తత్ప్రతినిధులు కావలసి యున్నారు. ఈ నిశ్చయముతోఁ గృషిచేయుటయే మీ కర్తవ్యము....నాస్తికుని మనస్సున నే మున్నది?—చెత్త. ఆస్తికులే వీరులు. అద్భుత శక్తిని వారు ప్రకటింపఁగలరు. ప్రపంచము వారికిఁ బాదాక్రాంతమగును.—"దీన జన సానుభూతి సాహాయ్యములు": "నరుఁడే నారాయణుఁడు": —"ఆత్మ స్త్రీ పురుష బ్రాహ్మణ క్షత్రియాదిభేద విర హితము";—"సర్వం విష్ణుమయంజగత్" (భగవంతుఁడు సర్వాంతర్యామి). పరులకుఁ దోడ్పడుటయే మనయందలి దైవాంశము వ్యక్తమగు విధానము....

బ్రాహ్మణునికంటెఁ జండాలునికే విద్య విశేష మావశ్యకము. బ్రాహ్మణపుత్రున కొకగురువు గావలసి యున్నచోఁ, జండాల పుత్రునకుఁ బదుగురు కావలసి యున్నారు....కమ్మరివీధిలో నూదు లమ్మనేల? దరిద్రులు,

దీనులు, అధఃకృతులు, అజ్ఞానులు --వీరే మీ కారాధ్యులు కావలయును.

...అస్పృశ్యత మనోజాడ్యము, కావున జాగ్రత! వికాసమే జీవనము, సంకోచమే మరణము. ప్రేమయే జీవన ధర్మము...— మీ సేవకుఁడు, వివేకానందుఁడు.

**37**

1895.

ఆయుష్మంతుఁడగు నఖండానందునకు—...నీ యూహ మద్భుతమైనది, కాని యొక కట్టుపాటునకు వచ్చుశక్తి మన హిందూసంఘమున శుద్ధశూన్యము—ఇదియే సర్వానర్థములకును బుట్టినిల్లు. మన మే విషయమునను ఏకీభవింపము, పైగా నందులకు విముఖులము. కట్టుపాటునకు ముఖ్యవిషయము విధేయత. "తోఁచినచో నేదో కొంచెము చేయుదును, తరువాత నది ధ్వంసమైనను సరియే—" ఇది మన ధోరణి—ఈ విధమైన పనివలన నేమియుఁ బ్రయోజనము లేదు. సహనము, అఖండ కార్యదీక్షయు మనకుఁ గావలసియున్నవి....

...అగ్నికీలలలో దుముకుటకైనను నీవు సిద్ధముగా నుండవలయును—అపుడే యేమైనను సాధింపఁ గలుగుదువు ...—నీ ప్రియసోదరుఁడు, వివేకానందుఁడు.

**38**

కీడింగ్, ఇంగ్లాండ్, 4-10-1895.

స్నేహాస్పద—,...జీవన రహస్యము భోగానుభవము కాదు, అనుభవ మూలమున జ్ఞానార్జనము...నీ శ్రేయోభిలాషి, వివేకానందుఁడు.

39

రీడింగ్, ఇంగ్లాండ్, 4-10-1895.

స్నేహాస్పద —,...నైర్మల్యము, సహనము, కార్యదీక్ష —ఇవియే సమస్త విఘ్నములను జయించును. మహా కార్యము లెప్పుడును నెమ్మదిగా సాగును....అప్పుడు, వివేకానందుడు

40

రీడింగ్, ఇంగ్లాండ్. 4-10-1895.

ప్రేమాస్పద —,ఇతరులను నేను ప్రేమించుకాని శ్రీరామ కృష్ణుని శరణు జొచ్చినవానికి రవంత ముల్లు గ్రుచ్చుకొనినదని వినిన ఘోరపరితాపమును బొందుదును....

నాయభిప్రాయమును దెలిపెదను, దయ యుంచి కోపపడకుము. నీ వాతని వాడవై యున్నంతవఱకు నేను నీ దాసుడను,— తన్మార్గమునుండి లేశముతొలగితివా, నీదారి నీది, నాదారి నాది. నాయనా! దేశములోని సమస్త సంప్రదాయములకును నాతడు పాపోశనము పట్టి నాడు. "మయైవ తే తే నిహతాః పూర్వమేవ నిమిత్త మాత్రం భవ సవ్యసాచిన్ —ఓ సవ్యసాచీ! (అర్జునా) వీరందఱను నాచే బూర్వమేనిహతులైరి, నీవు నిమిత్త మాత్రుడవు కమ్ము." (గీత). నోడో, శేషో, అవి మీ సంఘమునకే లయించును. నరుడా! విశ్వాసహీనుడా! ఆతని కృపచే, "బ్రహ్మాణ్డం గోష్పదాయతే —బ్రహ్మాండ మంతయు గోష్పద మాత్రమైపోవును సుమా", గురుడ్రో

హులు కాకుఁడు, గురుద్రోహము ప్రాయశ్చిత్తము లేని పాతకము. పేరు ప్రతిష్ఠలు, సత్కర్మములు, "యజ్ఞహోమి, యత్తపస్యసి, యదశ్నాసి," ఇత్యాది.—మీ రేమి యజ్ఞములొనర్చినను, ఏమి తపమొనర్చినను, ఏమి భుజించినను—సర్వము నాతని చరణోపాంతమున సమర్పింపుఁడు. లోకమున మనకిఁక నేమి కావలయును?—ఆతఁడు మన కాశ్రయము నొసఁగినాఁడు, ఇంతకంటె మనకేమి కావలయును? భక్తికి భక్తియే ఫలము—ఇఁక నేమి కోరఁదగినది? సోదరా? మనలను బెంచి, పోషించి, జ్ఞానవిజ్ఞానముల నొసఁగిన మహానీయునియెడ—మన మెవనిని సాక్షాత్ భగవానుఁడని గ్రహించితిమో ఆ పురుషోత్తమునియెడ—ద్రోహములము కాఁదగునా!!! ఆ ప్రభుని దయను మఱచితివా! బుద్ధుఁడు, కృష్ణుఁడు, ఏసు—వీరి జీవితములు పురాణేతిహాసవిషయములు, వీరు చారిత్రకపురుషులా, కాదా, యను శంకలు వెలువడుచున్నవి; ఇఁక శ్రీరామకృష్ణు నౌన్నత్యమును బ్రత్యక్షముగాఁ గాంచిన నీవు ఒక్కొక్కప్పుడు భ్రమించుటయా! ఇస్సీ! నేను జెప్పవలసిన దేమియులేదు. దేశదేశాంతరములలో, నాస్తికులచే, నిర్దయాత్ములచే, నాతని విగ్రహము పూజింపఁబడుచుండ నీవపుడపుడు సంశయాత్ముఁడవగుటయా!! నీవంటివారిని వందల కొలఁది, వేలకొలఁదిమంది; 'నాతఁడుచ్ఛ్వాసమాత్రమున సృజింపఁగలఁడు. అతని పాదధూళిని శిరమునఁ దాల్పఁగలుగుటచే నీ జన్మము ధన్యమైనది, నీ వంశము ధన్యత చెందినది, నీ దేశము ధన్యమై ప్రకాశించుచున్నది. నేనేమి చెప్పుదును? ఆతఁడు

మనరక్షకుఁడు—ఇది నాప్రత్యక్షానుభవము. నాయనా! పిచ్చివాఁడవు గాకున్న, అప్సరసలును లక్షలకొలఁది రూప్యములును నన్ను లేశము నాకర్షింపఁజాలక, తృణప్రాయముగాఁ దోఁచుటకు నాబలమేనా కారణము? లేక నన్ను రక్షించుచున్న యీమహనీయుఁడా, కారణము? ఆతనియందు విశ్వాసము లేనివాఁడు, ఆతనియెడ గౌరవము లేనివాఁడు, భ్రష్టుఁడగునని నిష్కర్షగాఁ జెప్పెదను.

...హిందువులకుఁ బ్రపంచజ్ఞానము లేనట్లుతోఁచుచున్నది; ఏపనినైనను జేయుదునని నీవు మాటయిచ్చిన యెడల సరిగాఁ జెప్పిన సమయమునకు నీవా పనిచేయవలయును, లేకున్న, జనులకు నీ యందలి నమ్మకము చెడిపోవును. ధనాదివ్యవహారవిషయములకు వెంటనే జబాబు చెప్పవలయును. వ్యవహార మెన్నఁటికిని వ్యవహారమే... మీ వివేకానందుఁడు.

**41**

చెల్సీ, 31-10-1895, సాయంకాలము. గం. 5 లు.

ప్రియమిత్రునకు—...సాధారణముగా లోకమున కేదియో యొక సంప్రదాయమనునది కావలయును. కర్మకాండ మూలమునను ప్రతీకముల మూలమునను రూపకల్పన నొందిన వేదాంతమే సామాన్యముగా మతము లేక ధర్మమని భావింపఁబడుచున్నదని చెప్పనొప్పను.

ఏదియో యొక విధమైన యాచారకాండ నేర్పఱచుట—మన కొక సంప్రదాయమనునది యుండుట—అత్యా

వశ్యకము. వీలైనంత శీఘ్రముగా మన మొక యాచార కాండను నిర్ణయింపవలసి యున్నదని నా యభిప్రాయము... భాండాగారమునుండి హిమాద్రికోశమును ఉపనిషత్తులను నీవు తీసికొని రాఁగోరెదను. మానవునకు ఆజన్మాంత ముత్కృష్టమగు నొక ధర్మశాస్త్రమును నిర్మింతము. కేవల తత్త్వశాస్త్రమును వేదాంతమును జనుల తలకెక్కవు—జనుల నవి వశపఱచుకొనఁజాలవు.—ఆప్తమిత్రుఁడు, ఆశీర్వాదకుఁడు, వివేకానందుఁడు.

**42**

లండన్, 18-11-1895.

ఆయుష్మంతుఁడగు నఖండానందునకు—...నాయనా! ఇది బహువిచిత్రమైన ప్రపంచము—బ్రహ్మ విష్ణు మహేశ్వరులు సహితము కామినీ కాంచనములబారి పడకుండ తప్పించుకొనుట దుర్ఘటము...మఠముపేర నెవ్వరిని డబ్బు వసూలు చేయనీయకుము...గృహస్థుఁడైవఁడైనను మఠము కట్టించుటకను మిషతో నాపేరఁగాని, మనపేరఁగాని ధనము వసూలుచేయుచున్నట్లు వినుట తటస్థించిన, నీవు మొదట చేయవలసినపని వానిని నమ్మకుండుటయు వానితో జోక్యముకల్పించుకొన కుండుటయునే...భక్తుఁడగు ధర్మకర్తయైనను, యోగ్యుఁడును స్థితిపరుఁడునగు గృహస్థుఁడైనను నిట్టికార్యమును బూనినయెడల, లేక వసూలు చేయఁబడిన సొమ్ము ధర్మకర్తయగు గృహస్థుని యధీనమున నుంచఁబడినయెడల మంచిదే, భయములేదు...

...ఈ దేశమున (ఇంగ్లాండున) నేయుద్యమమైనను సాగవలయుననినఁ గొంతకాలము పట్టును. కాని John Bull (అనఁగా నాంగ్లేయుఁడు) ఏ పనికైనను బూనుకొనెనా, అది భల్లూకపుఁబట్టే. అమెరికాదేశీయులు చుఱుకైనవారేగాని వారి యుత్సాహము తాటియాకుమంట...మీ ప్రియసోదరుఁడు, వివేకానందుఁడు.

43

లండన్, 18-11-1895.

స్నేహాస్పద—,...ఇంగ్లాండులో నా యుద్యమము దివ్యముగా సాగుచున్నది. ఇచటి విజయము నాకే ఆశ్చర్యకరముగా నున్నది. ఆంగ్లేయులు పత్రికలలో గడబిడచేయరు, కాని శాంతముగాఁ బని సాగింతురు...(పాఠములు మొదలైనవానినిమిత్తము) జనులు గుంపులు గుంపులుగా వచ్చుచుండుటచే వారికిఁ దగు నాసనము లొసఁగుటకు నాకు శక్యముగాకున్నది, కావున దొరసానులును నెల్లరును నేల మీఁదనే కూర్చుందురు. రాఁబోవు వారము నే నమెరికాకు వెళ్లెదనని విని యిచటి జనులు చాల విచారించుచున్నారు. నేను వెళ్లినచో, నిచట నా యుద్యమమునకు హానికలుగునని కొందఱి యభిప్రాయము. కాని నే నట్లు తలంపను. మానవులపై, పరిస్థితులపై, నే నెన్నఁ డాధారపడువాఁడను గాను, పరమేశ్వరుఁడే నా కాధారభూతుఁడు...

...ఆత్మవంచకుఁడవును, బిఱికిపందవును గాకుండ, నెల్లరకును సంతోషకరముగా వర్తింపుము. ...మన దేశీయు

లనునట్లు నాకు మరణించుటకుఁగూడ తీఱిక లేకున్నది... ఆత్మవికాసమునకు గురుభక్తియే మూలము.

...నిజముగా కార్యభారముచే నలసియున్నాను. ఇంత తీవ్రముగాఁ బనిచేసినచో, మఱి యేహిందువైన నీపాటికి మరణించియుండును....చిరకాల విశ్రాంతి నిమిత్తము భారతదేశము రాఁగోరెదను...ఆప్తుఁడు, ఆశీర్వాదకుఁడు, వివేకానందుఁడు.

**44**

న్యూయార్క్, 20-12-1895.

ప్రేమాస్పద—,...సూక్తముల ననువదించుటలో భాష్యకారులు తెలుపు విషయములను శ్రద్ధతో గమనింపుము, అంతేకాని ప్రాచ్యభాషాపండితు లనఁబడువారి యభిప్రాయములను బాటింపకుము. మన శాస్త్రములనుగూర్చి వారికి రవంతయుఁ దెలియదు. శుష్కశబ్ద శాస్త్రజ్ఞులు మతధర్మములనుగూర్చియుఁ దత్త్వమునుగూర్చియు గ్రహించుట దుస్తరము...ఉదాహరణమునకు ఋగ్వేదములోని "ఆనీదవాతమ్" అను మాటలు "ఆతఁడు శ్వాసింపకుండ జీవించెను" (He lived without breathing) అని యనువదింపఁబడినవి. 'అవాతమ్' అనుదానికి 'అచలితముగా' లేక 'స్పందనరహితముగా' అని మూలార్థము. కల్పారంభమున విశ్వశక్తి, లేక ప్రాణస్థితి యిందు వర్ణితము;—భాష్యకారుల వచనములను గమనింపుము. మన ఋషుల ననుసరించియే కాని, ఐరోపా పండితుల ననుసరించి వ్యాఖ్యానింపకుము. వారి కేమి తెలియును?

...మీలో మీరు తగవులాడకుండు. అసూయయే మన జాతికి వేరుపురుగు. నీవును నచటి మిత్రులెల్ల రును నాకత్యంత ప్రేమపాత్రులని గ్రహింపుడు.— వివేకానందుడు.

**45**

న్యూయార్క్, 29-12-1895.

ప్రియసోదరికి —, కామాది ప్రవృత్తుల కున్నతగతి కల్పించుటయే మన ధర్మముకాని వానిని నశింపజేయుట కాదు....

...భక్తులను సేవించువాడే మహోత్తమ భగవద్భక్తుడని మన భగవద్గీత బోధించుచున్నది...— సదా మీ ప్రియసోదరుడు, వివేకానందుడు.

**46**

స్నేహాస్పద —,...ఎవ్వరికైనను ధనికులు సాయము చేసియుండిన దేశమేదియో నాకుఁ జెప్పుము! సమస్త దేశములందును ఘనకార్యము లొనర్చినది నడిమితరగతి జనులే...ఏమియు భయము లేదు! అల జగన్మాత నాకుఁ దోడ్పడుచున్నది!...మీ ప్రియసోదరుడు, వివేకానందుడు.

మఱియొకమాట....వంగమాసపత్రికను నెల కొల్పుటనుగూర్చి ప్రస్తావించుచున్నాఁడు. ఆతనికి నీ చేతనైనంత వఱకుఁదోడ్పడుము....ఏ యుద్యమమునను ఎవ్వరిని నిరుత్సాహపఱుపరాదు. నిరసనమును ఖండనమును విసర్జింపుము,

పశువులు సరియైన మార్గమవలంబించుచున్నట్లు తోఁచునంత వఱకు వారికిఁ దోడ్పడుము, పెడదారిని బోవుచున్నట్లు తోఁచెనా, మెల్లఁగా వారి తప్పిదమును వారికిఁ దెలుపుము. పరస్పర ఖండనమండనములే యల్లరికి మూలము. ఇదియే సంస్థలకు వేరుపురుగు....వి.

**47**

అమెరికా సంయుక్తరాష్ట్రములు, 1895.

ఆయుష్మంతుఁడగు—,...ఈ లేఖ నీకొక్కనికే యుద్దే శింపఁబడినది. ఈ లేఖయందలి హితబోధలను బ్రతి దినము పఠించి వాని ననుసరింపుమని కోరెదను....

1. మన తాపత్రయము సహజముకాదు. కావున దానిని దొలఁగించుకొనవచ్చునని శాస్త్రములు చెప్పు చున్నవి.

2. జనులు తమలోఁ దాము జాతులను దెగలను నేర్పఱుచుకొనుటయే యాధిభౌతికతాపమునకు మూల మని—అనఁగా జన్మముపైఁగాని, సిరిసంపదలపైఁగాని యా ధారపడి యుండునట్టి జాతిభేదమే యీ తాపమునకు మూల కారణమని — బుద్ధావతారమున భగవానుఁడు తెల్పి యున్నాఁడు. ఆత్మయందు స్త్రీపురుషవర్ణాశ్రమాదిభేదము లేవియులేవు; బురదను బురద శుభ్రముచేయఁజాలనియట్లు భేదభావముచే నెన్నఁటికిని ఏకీభావము కలుగఁజాలదు.

3. సమస్తపాపములకును దుఃఖములకును అవిద్యయే మూలమనియు నిష్కామకర్మము చిత్తశుద్ధిని జేకూర్చు

ననియుఁ గృష్ణావతారమున భగవంతుఁడు పలికియున్నాఁడు. కాని, ''కిం కర్మ కి మకర్మేతి కవయోప్యత్ర మోహితాఃఏది కర్మము, ఏది యకర్మమను విషయమునఁ బండితులు సైతము మోహితులగుచున్నారు.'' (గీత)

4. పారమార్థిక శీలమును బెంపొందించిన దేదియో అదియే కర్మము. ఐహికచింతను బురికొల్పున దేదియో అదియే అకర్మము (దుష్కర్మము).

5. కావున మానవుని చిత్తవృత్తిని దేశకాలములను ననుసరించి కర్మాకర్మములు నిర్ణయింపఁబడవలయును.

6. యజ్ఞయాగాది కర్మములు పూర్వకాలమున కే కాని యాధునిక కాలమునకుఁ దగవు.

7. రామకృష్ణావతారము సత్యయుగ ప్రారంభము.

8. ఈ యవతారమున నాస్తికభావములు...జ్ఞాన కుఠారముచే నిర్మూలింపఁబడును; నిఖిల ప్రపంచమును ప్రేమమూలముననును భక్తిమూలముననును నేక మొనర్పఁ బడును....రామకృష్ణు నవతారముగా నంగీకరించినను, అంగీకరింపకున్నను నాతని బోధల నవలంబించువా రెవ్వరైనను ధన్యులై వెలయుదురు.

9. ప్రాచీన కాలమునఁగాని, యాధునికకాలమునఁ గాని వివిధ సంప్రదాయ కర్తలు త్రొక్కినది పెడదారి కాదు, వారు చేసినది మంచిదే, కాని యింకను వారు

విశేషమైన మేలు చేయవలయును. యోగ్యము—యోగ్యతరము—యోగ్యతమము—ఇది మననూత్రము.

10. ఎల్లరను వారివారి స్థితినుండియే మనము లేవనెత్తవలయును. ఇష్టనిష్ఠనుండి మఱల్పక, యెల్లరకును క్రమముగా నుత్తమాశయములను జూపవలయును. నేటి సాంఘిక పరిస్థితులు యోగ్యమైనవే, ఐనను వానిని యోగ్యతరముగను యోగ్యతమముగను నొనరింపవలసి యున్నది.

11. స్త్రీల స్థితిగతులను జక్కఁజేయనిచో, లోక శ్రేయమున కవకాశము కాన్పింపదు. ఒక్కతెక్కతోఁ బఱి యెగురఁజాలదు.

12. రామకృష్ణావతారమున స్త్రీ గురువుగా స్వీకరింపఁబడుటయు స్త్రీవేషమునను మధురభావమునను నాతఁడు (శ్రీ రామకృష్ణుఁడు) సాధన లొనర్చుటయు స్త్రీ జగన్మాతృస్వరూపిణి యని లోకమున కాతఁడు చాటుటయు — పైని దెల్పిన విషయములనే ప్రకటించుచున్నవి.

13. కావున నే స్త్రీలకోసము మొట్టమొదట మఠమును స్థాపింపవలయునని నా ప్రయత్నము. గార్గ్గులును మైత్రేయులును వీరిని మించు విశిష్టగుణసంపన్నులును ఈ మఠమునుండి వెలువడవలయును.

14. మోసముచే నే ఘనకార్యమును సాధింపఁజాలము. ప్రేమ, సత్యవ్రతము, అఖండ కార్యదీక్ష—వీని

వలననే యుద్యమములు కొనసాగుచుండును. ''తత్ కురు పౌరుషమ్.'' (కావున నీ పౌరుషమును ప్రకటింపుము.)

15. ఎవ్వరితోడను మనము వివాదపడనక్కఱలేదు. మీ సందేశము నొసగి జనులను వారి యభిప్రాయము నవలంబింపనిండు. ''సత్యమేవ జయతే నానృతమ్''—సత్యమే జయించునది, అనృతము కాదు.'' తదా కిం వివాదేన? (కావున వివాద మెందులకు?)

...కార్యదీక్ష నఖండనిష్కాపట్యముతోడను సౌజన్యముతోడను మేళవించి వర్తింపుము. ఎల్లరతోడను బొత్తు కలిగియుండుము. అహంభావమును బాత్కికభావములను బూర్తిగా విడనాడుము. వ్యర్థ వాగ్వాదము మహాదోషము.

...N—ఘోషు నన్ను ఏసుక్రీస్తు మొదలగువారితోఁ బోల్చినట్లు తెలియవచ్చుచున్నది. మన దేశములో దానికిఁ దలయూఁపువా రుందురేమో కాని, వానిని (అట్టి యభిప్రాయములను) అచొచ్చి త్తించి మీ రిచటికిఁ బంపిన, నన్ను వీరు దూషింపవచ్చును! ఒకరి భావస్వాతంత్ర్యముజోలికి మనము పోరాదని నా యభిప్రాయము. అది నే నిచ్చగింపను—నేనేమి 'మిషనరీ'నా?

...ఏకార్యమైనను, ఉద్యమమైనను ఆరంభించుటకు ముందు శ్రీ రామకృష్ణుని ప్రార్థింపుము, నీ కాతఁడు సరియైన మార్గము చూపును...

...నే నీ లోకమున నుండ, శ్రీ రామకృష్ణుఁడు నన్ను నిమిత్తమాత్రుని జేసికొని తన యుద్యమమును

సాగించుచున్నాఁడు. మీ కిందు విశ్వాసమున్నంతవఱ కే కీడును హానియుఁ బాటిల్లునను భయము లేదు.

...మనము లోకుల దృక్పథమున నున్నామనియు మన మొనర్చు ప్రతికార్యమును, నుచ్చరించు ప్రతివాక్కును వారు గమనించుచున్నారనియు జ్ఞప్తిలో నుంచుకొనుఁడు.

...ప్రతిపత్రులను గొట్టుటకుఁ గత్తులును గఠారులును గావలయును, కావున శ్రద్ధతో నాంగ్లమును సంస్కృతమును నేర్చుకొనుము...ఆలంకారికశైలి విడిచిపెట్టుమని...చెప్పము. విదేశీయభాషలో నాలంకారికశైలిని వ్రాయుట దుర్లభము.

**48**

ఇంగ్లాండ్, 1895.

స్నేహాస్పద—,...పెద్దమనుష్యులకుఁ దగునట్లు మనవా రేల స్వదేశీయవేషమును ధరింపరాదు?—తమ కాఱునలుపునకుఁ దోడు (దొరటోపీలతో) ఆ భయంకర వేషమేల! శ్రీరామ రక్ష!...

...నిరంతరోపన్యాసములచే నాడీదార్బల్యమును దన్మూలమున నిద్రలేమియు నితరబాధలును గలుగు చున్నవి...—ఆప్తుఁడు, వివేకానందుఁడు.

**49**

రీడింగ్, ఇంగ్లాండ్, 1895.

...'లౌక్యము' మహాదుర్గుణము, దానిని దొలఁగించుకొనుట దుర్లభము...ఇందున, నందునఁ బొందక సగము సన్న్యాసులును సగము గృహస్థులునై యుండు

విచిత్రవ్యక్తులు నా కక్కఱలేదు. "దుర్విమర్శలను జేయు లోకులను గ్రిమితుల్యులుగాఁ జూడవలయును!" అని శ్రీ రామకృష్ణుఁడు వచించువాఁడు ... మీ మాటలకును జేతలకును సంపూర్ణ సామరస్యము ఉండవలయును ... సాంఘికాచారముల కన్నిటికిని 'జూసోఁహా' మను సనాతన పౌరాణిక హిందువుఁడనా నేను? నే నెన్నఁడును అట్లు నటింపలేదు—ఎన్నఁడును అట్లు చెప్పుకొనను. ఏ పక్షము నకుఁగాని యింపుగానుండు విషయములను మీరు చెప్పనక్కఱలేదు...నాయనా! ప్రతివ్యక్తియు రామకృష్ణ పరమహంస గానేరఁడు!

...ఇంగ్లాండులో ధార్మికోద్యమములు మెల్లఁగాఁ గాని సాగవు. ఇచటి జనులు మొండిపట్టుదలగలవారు, లేదా, నాస్తికులు. ఇందు మొదటి తరగతివారికి మఱల నేదో కొంచెము నామమాత్రమగు ధర్మముండును. వారు "దేశభక్తియే మామతము" అందురు. అంతే.

...ఉపన్యాసాదుల నిమిత్త మాంగ్లేయులు పైస ఖర్చుపెట్టరు. - వీరు నీ మాటలను వినవచ్చినయెడల నీ వదృష్టవంతుఁడవనుకొనవలసినదే—మనదేశమునను నింతే కదా...దీనికిఁదోడు బ్రహ్మము మొదలగు తత్త్వములను గూర్చి నీవు వారికి బోధింపఁబోయినయెడల, "చిత్తము, సెలవు పుచ్చుకొందుము" అందురు. "ఈతఁడెవరో మఱి యొక Clergyman (మతగురువు) కాఁబోలునురా బాబూ!" అనుకొందురు!...మీ స్నేహాస్పదుఁడు, వివేకానందుఁడు.

## 50

1895.

...ఉన్నసంగతి యిది: 'మిషనరీ' పండితుల చేతులనుండి యెవరైనను దమ యన్నమును లాగుకొన వలయును. అనఁగాఁ బాండిత్య ప్రకర్షచే వీరిని గద్దించి వ్యవహరింపవలయును. లేనిచో వానిని 'ఊఫ్' అని యూఁదివేయుదురు. మీ సాధువు లెట్టివారో, సన్న్యాసు లెట్టివారో, మీ నైరాగ్యమేమో వారికేమియు బోధ పడదు. కాని, వారికి బోధపడున దొకటి కలదు—అది పాండిత్యప్రకర్ష, వక్తృత్వవిజృంభణము, తీవ్రకార్యపర త్వము. అన్నిటికంటెను ఎల్లరును రంధ్రాన్వేషణ చేయు చుందురు, శక్తిచేతనో, యుక్తిచేతనో మతాచార్య లహర్నిశము గద్దింపఁ జూచుచుందురు. తత్త్వప్రచారము చేయుటకై యీ యాటంకములను దొలఁగించుకోవలయును. అల జగన్నాథ కృపవలన సమస్తము సాధ్యమగును....

...ఉడుకఁబెట్టఁబడి సిద్ధముచేయఁబడిన దానిలో మీరు కాసంత యుప్పు వేయఁజాలని యెడల, సామగ్రి నంతయు సమకూర్చుకొనఁగలరని నే నెట్లు నమ్మఁగలను?... మీ విశ్వాసమునుండి చలింపకుఁడు...—సదా మీ వివేకానందుఁడు.

## 51

1895.

స్నేహాస్పద—,...నేను సన్న్యాసిని, కావున సేవకుఁడ ననుకొందునే కాని యధిపతి ననుకొనను...జనులు

నన్ను ప్రేమించిన సంతోషము, ప్రేమింపకున్నను సంతోషమే.

...నాకెవ్వరైనను దోడ్పడినచో, అది వారియను గ్రహము, నా 'హక్కు' గాదు, కావున శాశ్వతముగా కృతజ్ఞుడనై యుందును....

నేను బిచ్చగాడను, నా మిత్రులు పేదలు. పేదలను నేను ప్రేమింతును, పేదతికము నాహ్వానింతును. ఒక్కొక్కప్పుడు పస్తుండవలసి వచ్చినందులకు నా కానందము... "సుఖ దుఃఖే సమే కృత్వా లాభాలాభౌ జయాజయౌ, తతో యుద్ధాయ యుజ్యస్వ నైవం పాప మవాప్స్యసి—సుఖదుఃఖములను లాభనష్టములను జయాపజయములను సమముగా నెంచి యటుపిమ్మట యుద్ధము చేయుమీనుము; అట్లుచేయుదువేని పాపమును బొందవు." (గీత.)...—మీ వివేకానందుడు

...సింహబల సాహసములను సుసుమమార్దవముతో మేళవించి పనిచేయుడు...(శ్రీ రామకృష్ణ జన్మోత్సవదిన మున) వేదవేదాంత గ్రంథములకు మంగళహారతు లొసగుడు...

మీరు క్రిందఁ బడుండుట మాని వేయఁగలిగినయెడల చాల భాగుగా నుండును. రోగములకు మూలకారణము ముతికిగుడ్డలు...

...శ్రీ రామకృష్ణుని నైవేద్యమునకుఁ గొంచెము పాయసాన్నము చాలును; అందే గురుదేవుడు ప్రీతి

వహించువాఁడు...కర్మకలాపములను దగ్గించి గీతనో, ఉప నిషత్తులనో, ఇతర పవిత్రగ్రంథములనో చదువుచుండుఁడు.

...ఊరూరను వాడవాడలందును శ్రీ రామకృష్ణుని బోధనలను జాటుఁడు—ఇంతకంటె మహత్తరభాగ్యమేమి కలదు?

...స్త్రీలకును, బురుషులకును, ధనికులకును, నిర్ధనులకును, బండితులకును, బామరులకును, బ్రాహ్మణులకును, జండాలురకును గల భేదమును రూపుమాపుటయే శ్రీ రామకృష్ణ జీవితోద్దేశము. ఆతఁడు శాంతిదూతగా హిందువులకును మహమ్మదీయులకును, హిందువులకును క్రైస్తవులకును గల భేదము లిపుడు భూతకాలవిషయములు.

...హిందువులలోఁ గల గొప్పదోషములు రెండు—స్త్రీల నణఁగఁద్రొక్కుట, జాతిభేదాదుల మూలమునఁ బేదలను బీడించుటయును....శ్రీ రామకృష్ణుని పూజను బ్రతిగృహమునను నెలకొల్పనిమ్ము—ఆతనిని బూజించుట కెల్లరకును హక్కుగలదు. భక్తితో నాతని నారాధించువాఁ డెవ్వఁడైనను ధన్యుఁడై తీరును....—ఆప్తుఁడు వివేకానందుఁడు.

**52**

జనవరి, 1896.

...పత్రికకుఁ జందాదారులు దొరకుట చాలకష్టము, నిజమే. కాని మార్గమిది: పరివ్రాజకులై సంచారము చేయుఁడు; మీ మాతృభాష (వంగభాష) మాటాడువా

రున్న తావులం దెల్ల చేతి కందిన వారిని—వా రెవరైనను సరియే—నిర్బంధించి చందాదారులను జేయుఁడు. బలాత్కారమే మార్గము! —డబ్బు ఖర్చు పెట్టవలసివచ్చినయెడల వా రెప్పుడును బెడమొగము పెట్టుదురు....

...మీరు కలుగఁజేయు కోలాహలము లోకాంతమున మాఱుమ్రోఁగవలయును ... యావచ్ఛక్తితోడను గృషిచేయవలయును!...భయమేమి!...

...చెన్నపురి కొకరిని బొంబాయికి మఱియొకరిని వెళ్లనిండు, లోకము అల్లల్లాడి పోవలయును! ఆహా! నావంటి రాకుసు లిద్దఱు ముగ్గురు దొరకినయెడలఁ బ్రపంచము నుల్లూఁతలూఁగించి వైచియుందును. కాని నేను బ్రస్తుతము నెమ్మదిగా నడుపవలసియున్నది. లోకము నామూలముఁ గదల్చివేయుఁడు! ఒకరిని జైనాకును మఱియొకరిని జపాన్నకును బంపుఁడు! తమ సంసారములతో, అల్పాయుర్దాయములతో, పాపము, గృహాస్థు లేమిచేయఁగలరు? శివుని భూతములు, సన్న్యాసులు, "హర! హర! మహాదేవ! శంభో!" యను నినాదములచే భూమ్యాకాశములను గంపింపఁ జేయవలయును.—ఆప్తుఁడు, వివేకానందుఁడు.

**53**

న్యూయార్క్, 24-1-1896.

ప్రేమాస్పద—,...డార్జిలింగువంటి శీతలప్రదేశములకు వెళ్లఁగలవా? శైత్యాధిక్యము (నావిషయమునవలెనే)

సి జీర్ణశక్తిని సరిచేయును. నేతిని సంభారములను బూర్తిగా విడువఁగలవా? నేతికంటె వెన్న దబ్బున జీర్ణమగును....

ఎల్లరియెడలను సమానమగు ప్రేమముండుట దుర్లభము; కాని యది లేనిదే ముక్తిలేదు.—ఆప్తుఁడు, వివేకానందుఁడు.

**54**

17-2-1896.

స్నేహస్పద—,...గ్రహింప దుస్తరమగు నద్వైతము కళాసంశోభితమై దైనందిన జీవితమున సజీవమై యొప్పవలయును; దుర్భేద్యమైన పురాణములనుండి సుబోధమగు నైతికసూత్రములు వెలువడవలయును; భీతిగొలుపు యోగసంప్రదాయమునుండి యత్యంత శాస్త్రీయమును ఆచరణయోగ్యమునగు మానసికశాస్త్రము బయల్వెడలవలయును—ఇదియంతయుఁ బసిబాలునకుసైత మవగాహనమగు భాషాస్వరూపము నొందవలయును. ఇదియే నా జీవితోద్యమము. ఇందు నే నెంతవఱకు విజయము నందఁగలనో పరమాత్మ్నన కెఱుక. కృషిచేయుటకేకాని ఫలమున మన కధికారములేదు. ఇది కష్టసాధ్యము. నాయనా! కష్టసాధ్యమే! కామకాంచన ఝంఝామారుతముచేఁ జలింపక, స్వీయాదర్శములను వీడక, పరిపూర్ణత్యాగము, ఆత్మానుభవము—నన్నెడి పరమాశయములను శిష్యులు గ్రహించునంతవఱకు వారికి శిక్షణ గఱపుచు వర్తించుట నిజముగాఁ గష్టసాధ్యమే. ఐనను భగవదనుగ్రహమున నిదివఱకే యిందుఁ జాలవఱకు విజయము నందినాను. క్రైస్తవ

ప్రచారకులును నితరులును నా తత్త్వము నవగాహన చేసి కొనఁజాలనందులకు వారిని నేను నిందింపఁజాలను — కామిని కాంచనములను లెక్కసేయనివానిని, పాపము, వా రెన్నఁడును జూచియెఱుఁగరు. ఇది సాధ్యమని మొదట వారు నమ్మఁజాలరైరి; ఎట్లు నమ్ముదురు! బ్రహ్మచర్యమును గూర్చియు నైర్మల్యమును గూర్చియు భారతీయులకున్న యాశయములే పాశ్చాత్యులకును గలవని మీరు భావింప రాదు. వారికి వీని ప్రత్యామ్నాయములు సౌజన్యము, ధైర్యమును...ఇపుడు జనులు నాకడకుఁ దండోపతండములుగా వచ్చుచున్నారు. కామక్రోధాదులను నిగ్రహింపఁగాలవారు నిజముగాఁ గలరని వందలకొలఁదిమందికి (పాశ్చాత్యులకు) నమ్మకము కలిగినది; సనాతనధర్మ తత్త్వములయెడ గౌరవభావము వారిలో వృద్ధిపొందుచున్నది. ఓరిమితో వేచియుండువారికి సర్వము సిద్ధించును. శాశ్వతముగా మీరు ధన్యులగుదురు గాక! — మీ వివేకానందుఁడు.

*55*

బోస్టన్, 23-8-1896.

ప్రీతిభాజన —,...ఇచటి నా నూతన సన్న్యాసి బృంద మున నొకరు స్త్రీ... మిగిలినవారు పురుషులు. ఇంగ్లాండులో మఱికొందఱను సన్న్యాసుల నొనర్చి, నాతోఁ గూడ భారతదేశమునకుఁ దీసికొని వచ్చెదను, హిందువుల కంటె నీ "శ్వేత ముఖములకు" హిందూదేశములో విశేషమైనప్రభావముండును — అంతేగాక వీరు బలవంతులు,

పరాక్రమవంతులు ; హిందువులో, — మృతప్రాయులు, హిందూదేశమున కెన్నఁటికైనను ఆశాజనకమగునది జనసామాన్యమే. అగ్రవర్ణజులు శారీరకముగను నైతికముగను మృతప్రాయులైయున్నారు....

జనహితమగు శైలియే నావిజయమునకుఁ గారణము—బోధకుని ఘనత భాషాసరళతలో నిమిడియుండును...మీరందఱును నాకుఁ బ్రేమపాత్రులనియు మీకు నాయాశీర్వచనము లనియు గ్రహింపుఁడు. వివేకానందుఁడు.

## 56

అమెరికా సంయుక్తరాష్ట్రములు, 1896.

ప్రేమాస్పద —,...మీరు నడపుచున్న పత్రిక (బ్రహ్మవాది) శుద్ధపారిభాషిక పదభూయిష్ఠము, జటిలమునై యుండుటచేఁ జందాదారు లెవరును జేరుట లేదు—మీరిది గమనింపవలయును. కేవలసాంకేతిక పదములత్త్వము—అతికఠినమై, పండ్లూడిపడఁజేయు సంస్కృత శబ్దములత్త్వము—ఇదంతయు సామాన్య పాశ్చాత్యునకుఁ దెలియదు—తెలిసికొనుటకాతఁడు తాపత్రయమును బడఁడు... ప్రత్యేకార్థమున వాడఁబడిన ప్రతిపదమును సంపాదకీయములనుండి తొలఁగింపవలయును, మఱియు భారతదేశమును మాత్రమేకాక, యావత్ప్రపంచమును మీరుద్దేశించుచున్నారనియు మీరు చెప్పఁదలఁచిన విషయములను గూర్చి లోకులకేమియుఁ దెలియదనియు సదా మీరు గుర్తింపవలయును. జాగ్రత్తగాఁ బ్రతిసంస్కృత శబ్దమును అను

వదించి విషయమును సాధ్యమైనంతవఱకు సుబోధము చేయుఁడు...—మీ వివేకానందుఁడు.

57

న్యూయార్క్, 14-4-1896.

స్నేహాస్పద—,...నా కొక (పరిచయ) లేఖను గైకొని యీ పెద్దమనుష్యుఁడు బొంబాయినుండి వచ్చి యున్నాఁడు. ఈతఁడొక యంత్రకారుఁడు. ఈ దేశము నందలి యినుప యంత్రాగారములను గోఁత పనిముట్లను జూడవలయునని యీతని యభిప్రాయము....ఈతనిఁగూర్చి నా కేమియుఁ దెలియదు, కాని యీతఁడు వట్టి మోస గాఁడై యుండుఁగాక, నా దేశీయులలోఁ బరిశ్రమాభివృద్ధికి సంబంధించిన యిట్టి చొరవను (బోత్సహించుటయు నభివృద్ధి చేయుటయు నా యభిమతము...దారిఖర్చులకుఁ దగినంత డబ్బీతనివద్ద నున్నది...నమస్కారములు.—భవదీయుఁడు, వివేకానందుఁడు.

58

న్యూయార్క్, 14-4-1896.

సహృదయ—,...సంస్కృత వాఙ్మయమున నద్భుతమైన కథలు వెల్లివిరియుచున్నవి. వానిని మఱల జనహితము, సుబోధమునగు భాషలో (వాయవచ్చును. (మీ పత్రికకు) నాకవకాశము గలిగినపుడెల్ల వీలైనన్ని కథలను (వాయుచుందును....అత్యంతసరళభాష నుపయోగింపుఁడు, పత్రిక విజయము నందితీరును. కథల మూలమునఁ దత్త్వములను దెలుపుటయే పత్రికకుఁ (బధానలక్షణమై యుండవలయును.

దాని నెంత మాత్రము వేదాంతమయముఁ చేయకుఁడు... ఏకీభావ శక్తి—సంఘ నిర్మాణశక్తి—లేకుండుటయే మన దేశమునండలి గొప్పలోపము. విధేయతయే సంఘ నిర్మాణ కీలకము...—ఆప్తుఁడు, వివేకానందుఁడు.

**59**

న్యూయార్క్, 14-4-1896.

స్నేహస్పద—,...రంభ్రాన్వేషణము సులభమే, గుణగ్రహణమునకు సాధుశీలము కావలయును—ఈ సంగతి మఱువకుఁడు...మీకుఁ గావలసియున్నది సంఘీభావము—దానికి విధేయతయుఁ బరిశ్రమ విభాగమును ఆవశ్యకములు...—ఆప్తుఁడు, వివేకానందుఁడు.

**60**

రీడింగ్, ఇంగ్లాండు, 27-4-1896.

స్నేహస్పద—,...శాసనబద్ధులమై యుండుట దోషమనుటకు సందియము లేదు; ఐనను బరిపక్వము చెందని యారంభావస్థలో శాసనబద్ధులమై—నియమబద్ధులమై—యుండు టావశ్యకము—మొక్క చుట్టును గంచె వేయవలయునని గురుదేవుఁడు వచించు వాఁడుగదా....

...మీలో నెవ్వరును వామాచార సాధనలకుఁ దగరు...వామాచారము పేరైనను మతమున నెత్తరాదు. దుష్టవామాచారమును శ్రీ రామకృష్ణ సంఘమునఁ బ్రవేశ పెట్టఁ జూచుదురాత్మ్మఁ డిహపర భ్రష్టుఁడగును!

* * *

...మీలో నెవ్వఁడైనను, ఎంతటి వాఁడైనను, దుర్మార్గ మవలంబించిన పక్షమున వెంటనే వానిని (మఠము నుండి) వెడలఁగొట్టుఁడు....మిథ్యాచారులు—వంచకులు—మన కక్క-అలేదు. కావలసినంత మంది యోగ్యులను భగవంతుఁడే కైకొనివచ్చును.

* * *

...పరమహంసదేవుఁడు శీలమునఁ బూర్వావతార మూర్తులందఱి కంటెను మిన్న. బోధన విషయమునఁ బూర్వులందఱిబోధలకంటెను నాతనిబోధలు విశేషముగా స్వతంత్రములు, ఉపజ్ఞావిలసితములు, ఉదారములు, విశాల సమన్వితములు; పూర్వాచార్యుల భావములు పాక్షికములై యుండ, యోగ జ్ఞాన కర్మ భక్తి మార్గములందలి యుత్తమ తత్త్వములు నూతన సమాజమును నిర్మించునటుల నేఁ డొండొంటితో సమ్మేళన మొందింపఁబడవలయునని యీ యాచార్య శేఖరుఁడు—అవతారమూర్తి—మన కుపదేశించుచున్నాఁడు...పూర్వ సంప్రదాయములు మంచివే, కాని యోగ జ్ఞాన కర్మ భక్తి సమ్మేళనము—స్త్రీ పురుషాది భేదములను బాటింపక, యీచండాలము భక్తిజ్ఞానముల నందఁజేయు ధర్మవ్యాపనము—వర్తమానయుగ నవీన ధర్మము. పూర్వావతారపురుషులు తెల్పిన విషయములు యోగ్యములే, కాని యన్నియు రామకృష్ణుని వ్యక్తిత్వమున సమ్మేళన మొందినవి. సాధారణుఁడగు సాధకున కిష్టనిష్ఠ యత్యావశ్యకము. అనఁగా మహాపురుషుల నెల్లరను

ఆచార్యుల నెల్లరను ఉచితరీతిని బూజింపవలసియున్నను రామకృష్ణునకు మాత్రము నేఁ డెల్లరును బాదాక్రాంతులు గావలసియున్నదని జనులకు బోధింపుఁడు. నిష్ఠయనునది లేనిదే పటుత్వము ఉండఁజాలదు. అది లేనిదే హనుమంతుని దీక్షవంటి దీక్షతో నెవ్వఁడును ప్రచారము చేయఁజాలఁడు. నూతన దైవముతో, నూతన ధర్మముతో, నూతన వేద ములతో నొప్పు నవీన భారత వర్షము నేఁడు మనకు లభ్య మైనది. ఎంతసేపు పురాతన విషయములను బట్టుకొనియే, ప్రాత పుంతలను బట్టుకొనియే, ప్రాఁకులాడుచుండు చాంద సమునుండి, పరమేశ్వరా! మా దేశ మెపుడు విముక్తి నొందునోగదా! ఏమైనను గొంచెము స్వమతాభిమానమును అవసరమే, కాని యితరులయం దెన్నఁడును ద్వేషభావమును వహింపరాదు....

...ఎవ్వఁడనంత ప్రేమమూర్తియో, న్యూనతాధిక్యము లనునవి పాటింపక, యెవ్వఁ డెల్లరను సమాన ముగాఁ ప్రేమించునో, వానికి లోకమంతయుఁ బాదసేవ యొనర్చును.—మీ వివేకానందుఁడు.

**61**

లండన్, మే, 1896.

ప్రియసోదరికి—...నూతన విషయములను జూడ నే నభిల షింతును,...ఇపుడు హిందూదేశమునకు వెడలి, స్వమత దురభిభూత సంకుచిత భావపూరితమైన ఘోరకళే బరమునుండి యొక నవీన సంస్థను,—సరళము, బలీయము,

ప్రథమోదిత శిశువులీల నవ్యనూతనము—నగు నొక సంపూర్ణ నవీనసంస్థను—నిర్మించుటకుఁగాను నేనేమి చేయఁగలనో చూడఁబోవుచున్నాను...దాపున దివ్యగంగానదీ తోయములు లభించుచుండ, దాహపీడితులకు ముఱుగునీటి నీయనేల? అది కేవలము స్వార్థపరత్వము...సదా మాయాప్తుఁడు, వివేకానందుఁడు.

**62**

లండన్, 5-6-1896.

ప్రేమాస్పద—,...నాతండ్రి ప్లీడరైనను నాకుఁ బ్రేమాస్పదుఁడగు వాఁ డెవ్వఁడును బ్లీడరగుటకు నేను సమ్మతింపను: నాగురుదేవుఁడును సమ్మతించువాఁడుకాఁడు... మనదేశము ప్లీడరులపుట్ట, విశ్వవిద్యాలయములు వీరిని వందలకొలఁదిమందిని దయాదు చేయుచున్నవి. ధైర్య సాహసములును (భౌతిక) శాస్త్ర ప్రతిభయు దేశమున కిపుడావశ్యకమై యున్నవి...విద్యుద్యంత్రకారకుఁడు (Electrical Engineer) హిందూదేశములో జీవనోపాధి సంపాదించుకోఁగలఁడు....ఆప్తుఁడు, వివేకానందుఁడు.

**63**

లండన్, 8-6-1896.

స్నేహాస్పదురాలగు నోబుల్ కన్యామతల్లికి *—సంగ్రహముగాఁ జెప్పినచో—మానవులకు వారి దైవత్వమును

* సోదరి నివేదితకు.

గూర్చి చాటుచు, జీవితమున ననుక్షణమును దానిని వ్యక్తీకరించు విధానమును బోధించుటయే నా యాదర్శము.

లోకము మూఢవిశ్వాస బద్ధమై యున్నది. హింసితులను— అంతకంటె విశేషముగా—హింసకులను జూచి నేను జాలిపడుదును.

అజ్ఞానమే దుఃఖహేతువని నాకు విస్పష్టముగాఁ గాన్పించుచున్నది... మహాధీరులు, మహావీరులు, ఉత్తమోత్తములు నగువారు బహుజనహితార్థము, బహుజన సుఖార్థము, స్వార్థత్యాగము చేయవలసియుందురు. చిరంతన ప్రేమసానుభూతులతోఁ గూడిన వందలకొలఁదిమంది (గౌతమ) బుద్ధు లావశ్యకమైయున్నారు.

లోకమందలి మతధర్మములు ప్రాణవిరహితమై పరిహాసాస్పదమై యున్నవి. లోకమునకుఁ గావలసినది శీలము, స్వార్థరహితులై, యుజ్జ్వల ప్రేమపూరితులగు వ్యక్తులు లోకమునకుఁ గావలసియున్నారు. ఇట్టి ప్రేమతోఁగూడిన ప్రతిపదమును వజ్రాయుధము.

నమ్ముము, నామాట—లోకము నుజ్జూఁత లూఁగించు శక్తి నీయం దణఁగియున్నది—ఇది మూఢవిశ్వాసముగాదు, నీవంటివా రితరులును వెలువడుదురని నానమ్మకము, నిశ్చయము. మనకుఁ గావలసినవి సాహసవాక్కులు, సాహసోజ్జ్వల కార్యములు. ఓ మహాత్ములారా! లెండు, లెండు! లోకము దుఃఖానల సంతప్త మగుచున్నది. మీరింకను

నిద్ర పోఁగలరా?...సదా సకల శుభములును నీకొనఁగూడుఁ గాక!—ఆప్తుఁడు, వివేకానందుఁడు.

64

లండన్, 24-6-1896.

సహృదయ—,...మహోత్సాహమును మహాశక్తి సామర్థ్యములును మనకుఁ గావలసియున్నవి, నంగినంగి మాటలును నంగనాచితనమును పనికిరావు. ... సంక్షోభావమే శక్తి హేతువు, విధేయతయే యిందలి రహస్యము—ఆప్తుఁడు వివేకానందుఁడు.

65

లండన్, 6-7-1896.

స్నేహస్పద—,...ఇరువదేండ్ల ప్రాయమున నే నితరాభిప్రాయములతో రవంతయు సానుభూతిలేని—లేశమును సమాధానము నొందని—స్వమతాభిమాన పూరితుఁడను; కలకత్తాలో నాటకశాల వైపుననున్న బాటనే నడచువాఁడను గాను. ముప్పదిమూడేండ్ల వయస్సున (నిపుడు) వ్యభిచారిణులున్న యింటనే నివసించుచు, వారిని బ్లైత్తు మాట నైనను అనకుండ నుండఁగలను. ఇది క్షీణదశయా? లేక భగవత్స్వరూపమగు విశ్వమానవ ప్రేమానురాగము లందు లీనమగు వికాసమా?...నా కార్యశక్తియపారముగా వృద్ధిపొందుచున్నది. కొన్నిదినములలో దివ్యభావ పారవశ్యము గలుగుచుండును. ప్రతివ్యక్తిని, సర్వమును, ఆశీర్వదింపవలయునని, ప్రేమింపవలయునని, యాలింగన మొనర్చుకొనవలయునని, తోఁచును; అపుడు చెడుగనునది భ్రాంతి

యని తట్టును. ఇప్పటి నా మనోభావమిట్టిదే; నాయనా! నిన్ను దలంచుచు, నా యందలి...దయను అనురాగమును స్మరించుచు, ఆనందబాష్పములు విడుచుచున్నాను...ఆమహనీయునకు నేను నిమిత్తమాత్రుఁడను!...

ఇదియొక విచిత్రమైన లోకము, ప్రేమమూర్తియగు భగవానుఁడు మహావిచిత్ర వ్యక్తి! లీలామయుఁడు!...

నేను గ్రహించినవి యొకటి రెండు విషయములు: యుక్తికిని, బొండితికిని, ప్రవచనములకును నతీతమై "ప్రేమ జ్యోతి", పరంజ్యోతి వెల్గొందుచున్నది. అదియే మనకుఁ "బ్రియతమము." ...—ప్రేమోన్మత్తుఁడు, సదా మీ యాప్తుఁడు, వివేకానందుఁడు.

66

ఇంగ్లాండ్, 14-7-1896.

సహృదయ—,...విదేశ భాషలో వ్యాసము వ్రాయుటకంటెఁ గథవ్రాయుట కష్టతరము....

...వ్యక్తులవలెనే సంఘములును స్వయం సాహాయ్యమొనర్చుకొనవలయును, ఇదియే నిజమైన దేశభక్తి... ఆశీర్వాదములు.—ఆప్తుఁడు, వివేకానందుఁడు.

67

స్విజ్జర్లాండ్, 8-8-1896.

స్నేహాస్పద—,...విదేశీయు లెవ్వరును గాక, మనమే పారమార్థిక విషయములలో లోకమునకు బోధకుల

మని మనదేశీయులు గుర్తింతురుగాక ;—కాని వ్యావహారిక విషయములలో మనము వారివద్దనుండి నేర్చుకొనవలయును.

* * *

కృషి సాగింపుఁడు! పట్టు విడువకుఁడు! ధైర్యము వీడకుఁడు! సర్వమునకును సాహసింపుఁడు.

సంసారము దుఃఖనిలయము!—ఆశీర్వాదకుఁడు, ఆప్తుఁడు, వివేకానందుఁడు.

**68**

స్విజ్జర్లాండ్, 8-8-1896.

...ఏక్లిష్ట పరిస్థితులు—ఏ విషమ సమస్యలు—సంభవించినను వేదాంతులమగు మనము మనల నిట్లు ప్రశ్నించుకోవలయును: "ఇది నా కెందుకు సంభవించినది? ప్రేమచే దీనిని జయింపఁజాలనా?"...

**69**

స్విజ్జర్లాండ్, 23-8-1896.

ప్రేమాస్పద—,...నే నుద్యమము నారంభించినాను, ఇతరులను దానిని గొనసాగింపనిమ్ము. కావునఁ జూచితివా, ఉద్యమమును నడపుటకై కొంతకాలము నేను సిరి సంపదలను దాఁకవలసి వచ్చినది. ఈ కార్యమున నావంతు ముగిసినదని నానిశ్చయము. ఇఁక వేదాంతమునఁగాని, లోకమున మఱియేత్త్వమునఁ గాని, తుద కీ యుద్యమమునఁగాని, నా కభిమానము లేదు, రుచి లేదు. ఈ లోకమునకు—ఈ నరకమునకు—మఱల రాకుండుటకై ప్రయాణమునకు మూటఁగట్టుకొనుచున్నాను.

పారమార్థిక ప్రయోజనముగూడ నాకు నిస్సార ముగాఁ దోఁచుచున్నది. మఱల రాకుండునటుల జగన్మాత నన్ను దన సన్నిధిని జేర్చుకొనుఁగాక!

...సంసార బంధమునెడి యినుపసంకెలను విడిచి నాను—పారమార్థిక భ్రాతృత్వమనెడి బంగారుసంకెలను దగుల్చుకొనుటయు భావ్యము కాదు. ముక్తుఁడను నేను, సదా ముక్తుఁడనై యుండవలయును. ప్రతి వ్యక్తియు ముక్తమై, మలయమారుతము లీల స్వేచ్ఛామయమై యుండవలయునని నాకోరిక....

ఇంతటినుండి ధనవిషయమున నెట్టి జోక్యమును నాకు వలదు—ప్రాప్తించిన దానిని మీ యిష్టానుసారము వ్యయింపుఁడు; సకల శుభములును మీకుఁ గలుగును.—భగవదేక శరణుఁడు, వివేకానందుఁడు.

## 70

స్విజర్లాండ్, 23 8-1896.

ప్రీతిభాజన—,...పునీతుల నిమిత్తమునకంటె విశేషముగా పాపుల నిమిత్తమే భగవంతుఁడవతరించుచుండును.

...ఓవ్యభిచారులారా! ఓ చోరులారా! ఓ మధుపాన మత్తులారా!—రండు. మీరందఱును రండు,—రామకృష్ణ మందిరద్వారము మీకందఱికును దెఱువఁబడి యున్నది. "ధనికుఁడు దైవసామ్రాజ్యమును జొచ్చుటకంటె

సొంచెు సూదికంటిని జొచ్చుట సులభతరము." * మీరంద
ఱును నాకత్యంత ప్రేమపాత్రులు,—వివేకానందుఁడు.

71

స్విజ్జర్లాండ్, 26-8-1896.

ప్రేమాస్పద—,...పదుగు రేకమై చేయవలసిన ప్రయత్న
ములన్నియు—ఉద్యమము లన్నియు—హిందూదేశములో
నడుగంటుచుండును: కారణమేమి? కచ్చితమైన వ్యవహార
ధర్మములను మన మలవరచు కొనకుండుటయే. "ఎక్కడ
నైన బావకాని వంగతోటలో బావకాఁడు" అనునట్లు
వ్యవహార మెప్పటికిని వ్యవహారమే, అందు మోమోటమి
పనికిరాదు. తన కప్పగింపఁబడిన మూలధనమున కెవ్వఁ
డైనను దేట తెల్లముగా జమాఖర్చులు వ్రాయుచుండ
వలయును—అంతేకాని యొక కార్యమున కుద్దిష్టమైన
ధనమును మఱియొక కార్యమునకు—అది యెట్టిదగుఁగాక—
ఉత్తరఋణమునఁ దాను బస్తుండవలసి వచ్చుఁగాక—ఎన్నఁ
డును, గలనైనను, వ్యయింపరాదు. ఇది వ్యవహారనీతి,
తరువాతి విషయము కార్యదీక్ష. నీవేమి చేసినను దాత్కాలి
కముగా నది నీ యారాధనమై యుండవలయును. ఇపుడు
(నీవు నిర్వహింపవలసిన) ఈ పత్రికయే నీదైవమై యుండ
నిమ్ము, విజయము నిన్నువరించును.

---

* "It is easier for a camel to pass through the eye of a needle than for a rich man to enter the Kingdom of God."—Bible.

ఈపత్రికలో జయమొందిన తరువాతఁ దమిళము, తెలుఁగు, కన్నడము మొదలైన దేశభాషలలోఁగూడ పత్రికలను నెలకొల్పుఁడు, చెన్నరాజధానివారు యోగ్యులు, బలోత్సాహవంతులు, వారియం దింకను నెన్నియో సుగుణములు కలవు—కాని శంకరాచార్యుని దేశము త్యాగవైరాగ్యములను గోలొల్పోయి నట్లు తోఁచుచున్నది.

నావత్సలు సమరమున దుముకవలయును, సంసార పరిత్యాగము చేయవలయును—అపుడు సుస్థిరమైన పునాది యేర్పడును.

ధైర్యోత్సాహములతోఁ బని సాగింపుఁడు...నేను మీ దండనున్నాను, నా యనంతరముగూడ నా యంత రాత్మ మీతోఁ గలిసి కృషి చేయును. ముందంజ వేయుఁడు!—ఆశీర్వాదములు. ఆప్తుఁడు, వివేకానందుఁడు.

**72**

లండన్, 1896.

ప్రేమాస్పద—,...యోగ వేదాంతములను బ్రచార మొనర్చుటకై యమెరికాలో నిహవదిమంది బోధకులకుఁ దగిన తావు గలదు...సమర్థులును నిష్కపటులునగువారు కొందఱు దొరకినఁ బదియేండ్లలో నమెరికాసంయుక్తరాష్ట్రములలో సగము జయింప వచ్చును. వారేరి? మీరందఱును అర్భకులై తిరి! దేశభక్తులమనియు పారమార్థికుల మనియు విఱ్ఱవీఁగు మీరు, స్వార్థపరులగు పిఱికి పందలు!!!

మీ దేశ భక్తి నాలుక చివరిమాట! చెన్న రాష్ట్రీయులకుఁ జొరవయు నిలుకడయు నున్నవి, కాని ప్రతిమూర్ఖుఁడును బెండ్లి చేసికొనియున్నాఁడు...అంటియు నంటనట్లు సంసారము చేయఁదలఁపవచ్చును గాని చెన్న రాష్ట్రమున మనకిపుడు కావలసినది—బ్రహ్మచర్యమే—అవివాహత్వమే.

నాయనా! ఇనుపకండలు, ఉక్కునరములు, తదంతరమున వజ్రాయుధతుల్య మానసము—వీనితోఁ గూడిన వ్యక్తులు నాకిపుడు కావలసియున్నారు. బలము, పౌరుషము; క్షాత్రవీర్యము, బ్రహ్మతేజము. మన మెంతయో యాశ పడఁదగిన మన బాలురు—సౌమ్యులగు మనవత్సలు—పెండ్లియనఁబడు నీ ఘోరబలిపీఠమున నిహతులేకానిచో, వారి కేలోపమును లేకుండెడిది. ఓపరమేశ్వరా! నా మొఱాలకింపవా? చెన్నపట్టణమున నుత్తమోత్తములును విద్యావంతులు నగు యువకులు కనీస మొకవందమంది యైనను సంసారమును ద్యజించివై చి, యుజ్జ్వల దీక్షానిధులై దేశదేశాంతరములకు వెడలుచు, సత్య సమరమునఁ బోరాడ సంసిద్ధులైనచోఁ జెన్నపురి మేలొనును. భారతదేశము బయట పొందిన యొక విజయము దేశమందలి నూఱువేల విజయములకు సమానము....

..పదిలక్షలమంది హిందువులైనను ప్రపంచమంతయు సంచరించినచో నెంత భాగుండెడిదో కదా! సదా మీ యాప్తుఁడు, వివేకానందుఁడు.

**73**

ఇంగ్లాండ్, 22-9-1896.

న్నెహస్పద—,...జర్మనీలో డోయిసన్ (Prof. Deussen) పండితునితో నాకు మనోజ్ఞమైన కాలక్షేపము జరిగినది. తరువాత నిరువురమును లండన్ వచ్చినాము. మా కిరువుర కును నిట్లు చిరకాలమునసే ప్రాణమైత్రి కుదిరినది.

...ఇంకను నాకు క్షేత్రమున మనము విశేషమైన కృషి చేయవలసియున్నది,—కబీరు, నానక్ తులసీదాసుల యొక్కయు దక్షిణ దేశమందలి సాధు సత్తములయొక్కయు జీవిత చరిత్రములను వ్రాయవలసి యున్నది. అజాగ్రత్తగను గ్రమవిహీనముగనుగాక, సమగ్రముగను బండిత పామర రంజకముగను వ్రాయవలయును.

...శక్తి సామర్థ్యములతోఁ గృషి సాగింపుఁడు, మీరెల్లరును నా కత్యంతప్రేమపాత్రులని గ్రహింపుఁడు,—మీ వివేకానందుఁడు.

**74**

ఇంగ్లాండ్, 7-10-1896.

...ఒక గుహాలోనికి వెడలి ప్రశాంతముగామనుట సహజమగు నామనఃప్రవృత్తి, కాని వెనుకనుండి విధి నన్ను ముందునకుఁ ద్రోయుచున్నది, నేను బోవుచున్నాను. విధి నెవ్వ రెదుర్కొనఁగలరు ?

"నిత్యసంతోషులును సంతత సదాశా పూరితులును ధన్యులు, వారిదివఅకే భగవత్సాన్నిధ్యము నొంది యున్నారు

గదా"—యని కొండపైనుండి యొనర్చిన ధర్మబోధలో గ్రీస్తు ఏల చెప్పలేదు? యావల్లోకదుఃఖములను భరించిన యామహనీయుఁడు—పావనాత్మునిఁ బసిబిడ్డతో బోల్చిన యామహాత్ముఁడు—ఇట్లు చెప్పియుండవలెనని, చెప్పియే యుండెనని, నానిశ్చయము. అనుచరులు దానిని గ్రహింపలేదు? వేయింటి కే యొక్కటియో వారు గుర్తించి గ్రహింపరి, జ్ఞప్తిలోనుంచుకొనిరని నా యభిప్రాయము.

...హిందువులు, బౌద్ధులు, మహమ్మదీయులు, "సోదర బృందములను" మఱెవరెవరో యొక పెద్ద బలగమిటు నమెరికా సంయుక్త పరగణాలను, మహాత్మాన్వేషకులు, క్రైస్తవాచార్యులు మొదలైనవారితోఁ గూడిన మఱియొక బలగమటు హిందూదేశమును ప్రవేశించినవని విన్నాను!! మంచిది, సంయుక్త పరగణాలను హిందూదేశమును—ఇవి రెండే మృతసంబంధమైన చొరవకుఁ దగిన దేశములని తోఁచుచున్నది...ఆశీర్వాదకుఁడు, సదా మీ యాప్తుఁడు, వివేకానందుఁడు.

**75**

విమ్బుల్డన్, ఇంగ్లాండ్, 8-10-1896.

సహృదయ,...నా సిద్ధాంతము నీకుఁ దెలిసినదే. కామ కాంచనములను జయింపనివాని నెవ్వానిని నేను నమ్మఁ జాలను....పాఠములను గూర్చి ప్రచురణ చేయుచుఁ, గ్రమముతప్పక ప్రసంగములను నుపన్యాసములను సాగింపుము.

...ఉజ్జ్వలదీక్షను బూనుఁడు! ఉజ్జ్వలదీక్షను

బూనుఁడు! ఉచ్యమము నఖండవ్యాప్తి చేయుఁడు! మీ రందఱును నా కత్యంత ప్రేమాస్పదులు. ఆశీర్వాదములు.— వివేకానందుఁడు.

76

స్నేహస్పద—, పురోహితులు, సైనికులు, వర్తకులు, కార్మికులు—నను నీ నాలుగు జాతులచేతను క్రమముగా మానవసంఘము పరిపాలింపఁబడుచుండును. ఒక్కొక్క దానియందును గుణదోషములు గలవు. పురోహితులు (బ్రాహ్మణులు) పరిపాలించునపుడు పారంపర్యసంబంధమైన యుక్తులను బురస్కరించుకొని ఘోరమైన సంకీర్ణత యేర్పడుచుండును—సకలవిధ సంరక్షణోపాయములును వారిని, వారి వంశీయులను నావరించియుండును—తమకుఁ దక్క మఱెవ్వరికిని విద్యాధికారము లేదు—తద్ బోధనాధికారముగూడఁ దమకే. ఇందలి గుణమేమన, ఈ యుగమున సకలశాస్త్రములకును బునాదు లేర్పడును. పురోహితులు ధీశక్తిమూలమునఁ బరిపాలింతురు కావున ధీశక్తిని వికసింపఁజేసికొందురు.

సైనికుల (క్షత్రియుల) పరిపాలన నిరంకుశముగను గఠినముగను నుండును, ఐనను వీరు సంకుచితాశయులు కాదు, ఈ యుగమునఁ గళలును సభ్యతయు నుచ్చస్థితి నందును.

తరువాతిది వర్తకుల (వైశ్యుల) పరిపాలన. నెమ్మదిగా నెత్తురును బీల్చి వేయుచు (నెవ్వరినైనను) అణచుటలో ఈ పరిపాలనము ఘోరశక్తిమంతమైయుండును. వర్తకుఁడు నానా

ప్రదేశములకును వెడలుటచే ముందటి యుగములు రెండిటి యందును గూర్పఁబడిన భావములు భాగుగా వ్యాప్తియగు టయే యీ పరిపాలనమువలని లాభము, సంకీర్ణత యనునది లేకుండుటలో క్షత్రియులను మీరధిగమింతురు. కాని సామాజిక సభ్యత యీ యుగమున క్షీణింప నారంభించును.

కడపటిది కార్మికుల (శూద్రుల) పరిపాలనము. ఎల్ల రకును శారీరసౌఖ్యము నందుపాటులో నుంచుటయే యీ పరిపాలనమువలని లాభము—(ప్రాయికముగా) సభ్యత క్షీణించుట దీనివలనఁ గలుగు నష్టము. ఈ యుగమున సాధారణవిద్య విశేష వ్యాప్తిచెందును, కాని యసాధారణ ప్రతిభావంతుల సంఖ్య విశేషముగా క్షీణించును.

బ్రాహ్మణయుగమందలి జ్ఞానము, క్షత్రియయుగ మందలి సంస్కృతి, వైశ్యయుగమందలి సదాశయ సంప ద్వ్యాపనము, శూద్రయుగమందలి సమత్వాదర్శము—నివ న్నియు వెలయునట్లును వీని ననుసరించు దోషములు లేకుండు నట్లును రాష్ట్రమును నిర్మింపఁగలిగినచో నది యాదర్శ రాష్ట్రమై యొప్పుననుటకు సందియము లేదు. కాని యిది సాధ్యమా!

ఐనను మొదటి మూడిటి హాయామును గడచినది, ఇపుడు నాల్గవదానికి (శూద్రపరిపాలనమునకు) సమయము—శూద్రు లుచ్చుడశ నొందితీరవలసియున్నది—దీని నెవ్వరును అడ్డుకొనఁజాలరు. వెండి బంగారపుఁ బ్రమాణములను (Gold and Silver Standards) గూర్చిన చిక్కులన్నియు

నాకుఁ దెలియవు (ఆమాటకు వచ్చిన, నెవ్వరికిని దెలిసినట్లు కనఁబడదు); కాని సువర్ణప్రమాణము పేదలను మఱింత పేదలుగను ధనికులను మఱింత ధనికులుగను జేయుచుండుట మాత్రము నాకు స్పష్టమగుచున్నది. "బంగారపు సిలువపై మేము కొఱత వేయఁబడ నొల్లము"* అని బ్రయాన్ (Bryan) చెప్పినమాట యథార్థము. రజత ప్రమాణము (Silver Standard) ఈ విషమ సమరమునఁ బేదలకుఁ గొంత సదవ కాశము నొసఁగఁగలదు. సామ్యవాదము (Socialism) న లోపములు లేవని కాదు కాని, లేనిబావకంటె గుడ్డిబావ మేలు, కాఁబట్టి నేను సామ్యవాదిని.

ఇతర విధానముల నవలంబించి చూడఁగా నవి లోప భూయిష్ఠములని తేలినది. మఱెందుకును గాకున్నను, నేవల నవీనమని యైనను ఈ మార్గ మవలంబించి చూతముగాక. ఎంతసేపును నొకరే కష్టసుఖముల ననుభవించుచుండుటకంటె నితరులును నందు భాగస్వాములగునట్లు చేయుట మేలు కదా. లోకమందలి మంచిచెడుగులు మొత్తముమీఁద నెప్పుడును నొక్కటే. వేఱేమియుఁ గానిచో, నూతన విధానము వలన బండికాడి యొక పశువుమెడనుండి మఱియొక పశువుమెడ మీఁది కెత్తఁబడినదగును.

దుఃఖాలయమగు నీ లోకమునఁ బ్రతిజంతువును బ్రతి వ్యక్తిని దన యుచ్చదశ ననుభవింపనిండు,—ఈ సంసా

* "We refuse to be crucified on a cross of gold."

రాడంబరమును, ఈ ప్రభుత్వములను, ఈ బాధలను సర్వము విడనాడి తుదకెల్లరును భగవానునిఁ ప్రాపించుటకుగాను సౌఖ్యమనఁబడెడి యీ యనుభవమును బొందనిండు.

మీరెల్లరును నా కత్యంత ప్రేమాస్పదులని గ్రహిం పుఁడు.—సదా మీ యథార్థ సోదరుఁడగు వివేకానందుఁడు

**77**

లండన్, 20-11-1896.

స్నేహాస్పద—,...భారతీయ పత్రికలు భారతీయులచేతనే పోషింపఁబడవలయును. నానాదేశీయులకును బత్రికను సమానాంగీకార యోగ్య మొనర్చుటనిన, నానాదేశీయ లేఖక సముదాయము నేర్పాటు చేయవలయుననన్నమాట, అందులకుఁగాను ప్రతిసంవత్సరము కనీసము లక్షరూపాయిలు వ్యయింపవలయు ననుమాట.

...నా సంబంధ బాంధవ్యములనునవి యొక్క భారత దేశముతో మాత్రమే కాక, సమస్త దేశములతోడను గూడు కొనియున్నవను సంగతి మీ రెన్నఁడును మఱువరాదు.... ఆప్తుఁడు, ఆశీర్వాదకుఁడు, వి.

**78**

లండన్, 28-11-1896.

ప్రియసోదరీమణులకు—...ఆంగ్లేయులమెరికాదేశీయులంతటి బుద్ధికుశలులు కారు, కాని మీరు తెలుపు విషయములు వారి మనసునకు నచ్చెనా, శాశ్వతముగా మీ యధీనులగుదురు....

...ప్రతి నాగరిక దేశమునకును దత్త్వప్రచార ణార్థము హిందూయువకులను బంపుటయు (దేశోద్ధరణార్థము) హిందూదేశమునఁ గృషిచేయుటకు విదేశములనుండి స్త్రీ పురుషులను బడయుటయు నా యుద్యమము. ఇచ్చి పుచ్చు కొనుట కిది చక్కని మార్గముగదా.....—శాశ్వతప్రేమానురాగ బద్ధుఁడు, వి.

79

## డాక్టర్ బారోస్ అను క్రైస్తవ మతప్రచారకునకు భారతీయులు సముచిత స్వాగతము నొసఁగ వలయునని తెలుపుచు, 'ఇండియన్ మిర్రర్' పత్రికాధిపతికి స్వామి వ్రాసిన లేఖ

లండన్, 1896.

...కృతజ్ఞతయు నతిథిసత్కారమును భారతీయుల ప్రత్యేకలక్షణములని మనము గుర్తింపవలయును; భూగోళ మున కవ్వలితట్టునుండి వచ్చుచున్న యీ పరదేశి (Dr. Barrows) మనము త్రైణ్యదుఃఖ దారిద్ర్యముల ప్రస్తు చున్నను, ప్రాచీనకాలమున నేదేశ మార్యావర్తమనఁబరఁ గెనో, యేదేశ మైశ్వర్యమునకు నిఖల దేశములందును (రత్నగర్భయని) పేరుగాంచెనో, అట్టి భారతదేశము నేటి కిని దన ప్రాణశక్తిని గోల్పోలేదని (యీతఁడు) గుర్తించు రీతిని వర్తింపుఁడని నా దేశీయులను ప్రార్థించుచున్నాను.

## 80

## ఒక యమెరికాదేశీయు నారీమణిక్కి

లండన్, 13-12-1896.

అమ్మా—ధర్మములును నీతినియమములును మనోవికాస క్రమమున నాయాజనులకు వర్తించునను సంగతి మనము తెలిసికొనవలయును, తెలిసికొనిన యెడల సమస్తము తేట తెల్లమగును.

త్యాగము, అప్రతికారము, అహింస—యనునవి క్రమక్రమముగా లౌకికచింతను, ప్రతికారబుద్ధిని హింసాత్మక దృష్టిని విడనాడుటచే బొందఁదగిన యాదర్శములు. ఆదర్శమును దృక్పథమున నిడుకొని తత్ప్రాప్తి నిమిత్తము కృషి చేయుము. ప్రతికారము, హింస, కోరికగాని ననునవి లేనిదే లోకమున నెవ్వరును మనఁజాలరు. ఆదర్శమనునది సాంఘికముగా నవలంబనీయమై యనుభూతము కాఁదగినట్టి స్థితికింకను లోకము రాలేదు.

దోషములవలన గుణపాఠములను గ్రహించుచు లోకము పొందెడి వికాసము నెమ్మదిగానయ్యును నిశ్చయముగా నాదర్శప్రాప్తికి దానిని యోగ్యమొనరించుచున్నది. జనబాహుళ్యము మెల్లఁగా నిట్టి వికాసము నొందుచు సాగుచుండవలయును—అసాధారణులనఁదగువారు ప్రస్తుతపరిస్థితులలో నాదర్శప్రాప్తికై యీవలకు రావలసియే యుందురు.

సమయోచితవిధిని — సమయోచితధర్మమును — నిర్వహించుటయే ఉత్తమమార్గము. 'ఇది నాధర్మము', 'ఇది

నాకర్తవ్యము' అను భావముతో నాచరింపఁబడిన ధర్మము మనకు బంధమునుగాని సంఘమునుగాని కల్పింపదు.

గాన ముత్తమోత్తమమైన కళ, గ్రహింపఁగలవారికిది మహోత్తమారాధన.

శక్తికొలఁదియు మనము లోకమునందలి చెడుగును అజ్ఞత్వమును దొలఁగింపఁ బ్రయత్నింపవలయును. సౌజన్య వికాసమే దౌర్జన్య వినాశకమని మనము గ్రహింపవలసి యున్నది.—ఆప్తుఁడు, వివేకానందుఁడు.

**81**

రీడింగ్, 1896.

ప్రేమాస్పద—,...మనదేశమంతయుఁ గేవల తమస్సున మునిఁగియున్నది. మొదట మనకుఁ గావలసినది రజస్సు, సత్త్వ మెప్పటి మాటయో!—అది తరువాత వచ్చును....—ఆప్తుఁడు, వివేకానందుఁడు.

**82**

రీడింగ్, ఇంగ్లాండ్, 1896.

శక్తి కొలదియుఁ బ్రయత్నించినచోఁ కాని యేమైనను సిద్ధించునా? "ఉద్యోగినం పురుషసింహముపైతి లక్ష్మీః"* ఇత్యాది.

---

*శ్లో "ఉద్యోగినం పురుషసింహ ముపైతి లక్ష్మీ
ర్దైవం ప్రధాన మితి కాపురుషా వదన్తి,
దైవం నిహత్య కురు పౌరుష మాత్మశక్త్యా
యత్నే కృతే యది న సిద్ధ్యతి కోఽత్రదోషః?"*

క్రియాశూరుఁ డగువానిని, బురుషసింహుఁ డగువానిని, భాగ్యదేవత వరించును. వత్సలారా! వెనుకకుఁ జూడ నక్క అలేదు, ముందంజ వేయుఁడు! అఖండ ధైర్యసాహస ములు, అఖండదీక్ష, అఖండ సహనము ఇవి మనకు గావ లసినవి, వీని మూలముననే మహాకార్యములు సాధ్యమగును. —ఆప్తుఁడు, వివేకానందుఁడు.

**83**

రామనాథము, 30-1-1897.

అభిన్నహృదయ—, అతివిచిత్రముగా, తలవని తలంపుగాఁ బరిస్థితు లేర్పడుచున్నవి...సింహళము (Ceylon)న నేను దిగిన తావగు కొలంబోనుండి దక్షిణ దేశాగ్ర మనఁదగు రామనాథమువఱకును (రామనాథరాజునకు నేనివుడు అతి థినై యున్నాను) నా ప్రయాణము జనసమూహములతో, దీపావళులతో, స్వాగతాభినందన పత్రికలతో, ఇత్యా దులతో—బ్రహ్మాండమైన యుత్సవముగాఁ బరిణమించినది. నేను దిగిన తావున నలుబదియడుగుల యెత్తగు విజయ స్తూపము నిర్మింపఁబడినది. రామనాథరాజు తన స్వాగత పత్రమును జక్కని నగిషీతోఁ గూడిన యొక పెద్ద మేలిమి బంగారు బరిణెయందిడి, "His Most Holiness" నకు (అఖండపావనాత్మునకు) బసఁగెను. యావద్దేశమును నాకుఁ బ్రత్యుత్థాన మొనర్పఁబోవుచున్నదా యను నటుల చెన్న నగరవాసులును కలకత్తా పౌరులును నారాకకై యుత్కం ఠతో నిరీక్షించుచున్నారు. నాకిది మహోచ్చదశయే కాని

మనస్సు ప్రశాంతమగు నేకాంతవాసము దెసకు, మిక్కాగోలోఁ గడపిన యాప్రేమ ప్రశాంతిమయ దివసములదెసకు, మఱలు చున్నది. కావుననే యిపుడు నీకు వ్రాయుచుండుట. మీ కందఱికును జిరాయురారోగ్యములును శాంతియు లభించుఁ గాక ;... మీ ప్రియసోదరుఁడు, వివేకానందుఁడు.

**84**

కలకత్తా, 26-2-1897.

ప్రేమాస్పద ,...ఉత్సవములచేనేమి, ఊరేగింపులచేనేమి, దేశమంతటను మఱి యితరవిధమైన స్వాగతములచేనేమి, సామ్యము చెప్పినట్లు నాకు మరణించుటకుఁగూడ తీఱిక లేకున్నది ;...(శ్రీరామకృష్ణ) జన్మదినోత్సవమైనంతనే 'బ్రదుకు జీవుఁడా' యని పర్వతములకుఁ బాఱిపోవుదును.

...నే నిపుడు రెండు కేంద్రములను—చెన్నపట్టణములో నొకటియుఁ గలకత్తాలో మఱొకటియు—నెలకొల్ప వలసియున్నది. చెన్నపురి పౌరులు కలకత్తావారికంటె విశేష గంభీరహృదయులును గార్యతత్పరులును ; చెన్నపురినుండియే వలయు ధనమును వారు ప్రోగుచేయగలరని నా నమ్మకము. దేశభక్తిని బురస్కరించుకొని కలకత్తా పౌరులు—అందు ముఖ్యముగా కులీనులు—ఉత్సాహవంతులైయున్నారే కాని వారి సానుభూతి యెన్నఁడును గార్యరూపము నొందదు. పైపెచ్చు నా యుద్యమమునంతను ధ్వంసముచేయుటకై విశ్వప్రయత్నముచేయు నసూయాపరులతోడను దయా విహీనులతోడను దేశము నిండియున్నది.

కాని యాటంకములు వెంచ్చినకొలఁదియు నీభూత మును జెలరేఁగుచుండును. సన్న్యాసుల కొకటియు స్త్రీలకు మఱొకటియు—నీరెండు కేంద్రములను నెలకొల్పకుండ నేను గతించిన, నా కర్తవ్యము నసంపూర్తిగా విడిచినవాఁడ నగుదును....—ఆప్తుఁడు, ఏవేకానందుఁడు.

**85**

సంస్కృతమునుండి యనువాదము

ఓం నమో భగవతే శ్రీ రామకృష్ణాయ!

డార్జిలింగ్, 19-8-97.

...నీ యభీష్టసిద్ధినొంది నిర్భయుఁడవై పఱుల నీ ఘోర సంసారసాగరమునుండి తరింపఁజేయ యథాశక్తిగాఁ బ్రయత్నింతువుగాక!—తన్నిమిత్తము నీ హృదయమున వెలయుమని యల జగద్గురుని—మహాసమన్వయాచార్యుని—శ్రీరామకృష్ణుని—ప్రార్థించుచున్నాను. సదా ధీరుఁడవై, వీరుఁడవై, వర్తింతువుగాక! భీరువునకుఁ గాదు—వీరునకే మోక్ష మతిసన్నిహితము. వీరులారా! సాయుధులుకండు! కట్టెదుట మహామోహరూపులగు శాత్రవులు. "శ్రేయాంసి బహువిఘ్నాని" యనుటకు సందియములేదు, ఐనను మీ గమ్యప్రాప్తికై యావచ్ఛక్తితోడను గృషిచేయవలసి యున్నది. మోహగ్రస్తమగు నీ లోకము నవలోకింపుఁడు! అతిదీనమై, హృదయభేదనకరమగు వారి యార్తనాదమును వినుఁడు! బద్ధులను బంధవిముక్తులను జేయుటకై, యార్తుల దుఃఖభారమునుపశమింపఁజేయుటకై, అజ్ఞానుల హృద

యాంధకారమును బటాపంచలొనరించుటకై, యో వీరు లారా! ముందంజవేయుఁడు? అగ్రసరులుకండు! "అభీఃఁ, అభీఃఁ, (భయము లేదు, భయము లేదు) అని భేరీనినాదములతో వేదాంతము ఎట్లు ఘూోషించుచున్నదో ఆలకింపుఁడు! ఆ గంభీరశబ్ద మెల్లరిహృదయగ్రంథులను భేదించుఁగాక!—నదా మీ శ్రేయోభిలాషి, వివేకానందుఁడు.

**86**

ఓం తత్ సత్

డార్జిలింగ్, 6-4-1897.

పూజ్యురాలగు భారతీ పత్రికాధిపురాలికి,

అమ్మా—...ఈ జీవన సమరమున నూతనభావములను బోధించువ్యక్తిని బ్రోత్సహింపఁబోవు స్త్రీల మాట యటుండ, నట్టివానికిఁ బ్రోత్సాహము నొనఁగూర్చు పురుషులు—ముఖ్యముగా మన యభాగ్యదేశమున దుర్లభులు. భారతదేశములోని • పురుషులందఱి గంభీర స్తుతులకంటెను మీవంటి వంగదేశీయ విదుషీమణి యభినుతి నాకు విశేష మాన్యము.

భగవదనుగ్రహమున మీవంటి మహిళామతల్లులనేకు లీ దేశమున నుద్భవించి, మాతృదేశక్షేమార్థము జీవితము ధారపోయుదురుగాత!

భారతిలో నన్నుగూర్చి మీరు వ్రాసిన వ్యాస విషయమునఁ గొన్నిమాటలు చెప్పవలసియున్నది. భారత

దేశశ్రేయమునకుఁగాను బాశ్చాత్యలోకమున మతప్రచార మిపుడు జరిగినది, పాశ్చాత్యులు మనకుఁ దోడ్పడనిదే మనము పైకిరాఁజాలమని సదా నానిశ్చయము. గుణగ్రహణము గాని, ఆర్థిక బలముకాని—యన్నిటికంటెను శోచనీయము —అణుమాత్ర మాచరణకాని యీ దేశమునఁగానరాదు.

చేయవలసిన కార్యము లనేకములు కలవు, కాని యీ దేశమున సాధనసంపద లోపము. మెదడు మనకున్నది, కాని చేతులు లేవు. మనకు వేదాంత సిద్ధాంతము కలదు, కాని దాని ననుష్ఠానమునఁ జూపు శక్తిలేదు. గ్రంథములలో సర్వసమత్వ సిద్ధాంతమున్నది, కాని క్రియలో భేదములను బ్రహ్మాండముగాఁ బాటించుచుందుము. మహోత్కృష్ట నిష్కామ కర్మము బోధింపఁబడినది భారతదేశమున; తిరిగి మనమే ఘోరక్రూరులమై, ఘోరనిర్దయాత్ములమై, మన రక్తమాంసమయశరీరము దక్క మఱి దేనిని గూర్చియుఁ జింతింపఁజాలకున్నాము.

ఐనను బ్రస్తుత పరిస్థితులనుండియే మనము కృషి సాగింపవలసియున్నది, వేఱుమార్గము లేదు. మంచి చెడు గులనుగూర్చి విమర్శించుటకుఁ బ్రతిమానవునకును శక్తి కలదు; దుఃఖప్రమాదనిలయమగు సంసారతరంగములకు జడియక—యొకచేతితోఁ గన్నీటిని దుడుచుచు, నచంచల మైన రెండవచేతితో మోక్షమార్గము నెవ్వఁడు చూపఁ గల్గునో వాఁడే వీరుఁడు, వాఁడే ధీరుఁడు. జడమైన మట్టి ముద్దవలె నొకవైపున సంకీర్ణమైన సంఘము, మఱియొక

వైపునన్నాందోళనముతో, నాత్రముతో, నూరక మండిపడు చుండు సంఘ సంస్కర్త; శ్రేయోమార్గ మీయుభయ పక్షములకును నమమ నున్నది. జపాన్ దేశములోని బాలికలు తమ యాట బొమ్మలను హృదయపూర్వకముగాఁ బ్రేమించిన నవి సజీవములగునని నమ్మెదరని యా దేశమున నేను విన్నాను. జపాన్ దేశీయ బాలిక తన బొమ్మ నెప్పుడును విఱుగఁగొట్టదు. ఓ మహాభాగ్యశాలులారా! సిరిసంపద్విహీనులై, యదృష్టహీనులై, వివేకభ్రష్టులై, యధఃకృతులై, తిరస్కృతులై, యసూయాద్వేషపూరితులై యున్న యీ దేశీయుల నెవ్వరైనను హృదయపూర్వక ముగాఁ బ్రేమింపఁగలిగినచో, భారతదేశము పునర్జీవిత మగునని నేనును నమ్ముచున్నాను. అజ్ఞానదారిద్ర్యముల నానాఁటికిఁ గ్రుంగిపోవుచున్న తమసోదరకోటి శ్రేయమును గాంక్షించి వందలకొలఁది స్త్రీపురుషులు, ఉదారులు, ఎవుడు భోగవాంఛలను బూర్తిగా విడనాడి యావచ్ఛక్తితోడను గృషిచేయుదురో అపుడే భారతదేశము మేల్కొనును. సత్సంకల్పము, నిష్కపట్యము, అఖండ ప్రేమానురాగ ములు ననునవి లోకమును జయింపఁజాలునని క్షుద్రమగు నా జీవితమునఁ నే నా కనుభూతమైనది. ఈ సుగుణములు గల యొక్కవ్యక్తి లక్షలకొలఁది వంచకుల—పశుతుల్యుల—కపటోపాయములను నశింపఁజేయఁజాలును.

నేను బడమటకు వెళ్లుట యింకను నిశ్చయము గాలేదు; వెళ్లుటయే తటస్థించునెడ నది భారతదేశముకోసమే

యని గ్రహింపుఁడు. ఈ దేశములో మనుష్య బలమెంత? ఆర్థిక బలమేది? భారతీయమార్గమున, భారతీయధర్మ మూలమున నత్యంతనిమ్న జాతులకు—చండాలురకు—సైతము సేవచేయుచు, భారత దేశ హితమొనరించుటకుఁగాను బశ్చిమ దేశములందు స్త్రీపురుషులసేకులు సంసిద్ధులైయున్నారు. ఈ దేశమున నట్టివా రెందఱున్నారు? ఇక నార్థికబలము! నా స్వాగతమునకైన ఖర్చులను భరించుటకుఁగాను గలకత్తా పౌరులు నాచే నుపన్యాసముచేయించి, టిక్కట్లమ్మినారు. ఇందుకు నేనెవ్వరిని నిందింపను, దూషింపను, పాశ్చాత్య దేశములనుండి స్త్రీలును బురుషులును రానిదే మన దేశము బాగుపడుటనునది యసంభవమని తెలుపుటయే నా యభిప్రాయము.

సదా మీయెడ కృతజ్ఞుఁడై సదా మీ క్షేమార్థము భగవంతుని ప్రార్థించు—వివేకానందుఁడు.

87

డార్జిలింగ్, 24-4-'97.

అమ్మా—...నీ సమాలోచనమునకుఁగాను నా యనుభవ పూర్వకమైన యభిప్రాయములను (సంగ్రహముగాఁ) దెలిపెదను.

మనము శాశ్వతముగా బానిసలమైయున్నాము, అనఁగా జన్మసిద్ధమగు నంతర్జ్యోతిని వెలువరించుటకు భారత జనసామాన్యమున కవకాశము లేదయ్యె. కొన్నిశతాబ్దము లనుండియుఁ బాశ్చాత్యలోకము స్వాతంత్ర్యముదెస పురోగ

మన మొనర్చుచున్నది. కులీనత్వము మొదలుకొని భోజన విధి నిషేధములవఱకును రాజే హిందూదేశమున శాసన కర్తయైయుండువాఁడు. పాశ్చాత్యదేశములందో, జనులే స్వయముగా సర్వకార్యములను జేయుదురు.

సాంఘికవిషయములలో రాజున కిపుడేమియుఁ బెత్త నములేదు; ఇఁక హిందువులు స్వశక్తిని నమ్ముకొను మాటటుంచి, యాత్మవిశ్వాసము లేశమైనను లేనివారై యున్నారు. వేదాంతమునకు మూలాధారమనఁదగు నాత్మ విశ్వాస మణుమాత్రమును నింకను నాచరణలోనికి రాలేదు. ...మన కాశాజనకులగు యువకుల నడుమ నిరాడంబర ముగా, శాంతముగా, స్థిరముగా మనము కృషిచేయు టుత్తమము.

...జనసామాన్యమున విద్యాబుద్ధులు వ్యాప్తి చెందినగొలఁదియు దేశ మభివృద్ధిచెందుట నాకు విస్ప ష్టముగాఁ గాన్పించు విషయము. ఆభిజాత్యముతో, రాజాధి కారముతో, నేకొలఁదిమందియో విద్యనంతను దమ యధీన మున నుంచుకొనుటయే—తమ హక్కుగాఁ దలఁచుచుండు టయే—హిందూదేశపతనమునకు ముఖ్యకారణము. ఎన్నఁటి కైనను మఱల మనము పైకి రావలయుననిన, నదేవిధ ముగా ననఁగా జనసామాన్యమున విద్యావ్యాప్తిచేయుటయే మార్గము. సంఘసంస్కారమునుగూర్చి యర్ధశతాబ్దముగాఁ బెద్ద గడబిడ. పదియేండ్లనుండియుఁ బర్యటనముచేసి చూచు చున్నాను; సంఘసంస్కారసమాజములు కుప్పతిప్పలుగా

బయలుదేఱియున్నవి. కాని "పెద్ద మనుష్యులు" అనిపించు కొనువాఱు, ఎవరి రక్తమును బీల్చి పెద్దమనుష్యులై యున్నారో యట్టి జనసామాన్యము నిమిత్తము నెలకొల్పఁ బడిన సమాజమొక్కటియు నాకంటఁబడలేదు! ముసల్మానుల వలన నేమాత్రముమంది సిపాయిలు తీసికొనిరాఁబడినాఱు? ఆఱురూపాయిలకు స్వయముగాఁ దమ తండ్రుల కుత్తుకలను సోదరుల కుత్తుకలను నుత్తరించుటకు లక్షల కొలఁది మంది హిందూదేశములోఁదక్క మఱెక్కడ దొరకుదురు? ఏఁబదిశతాబ్దముల మహమ్మదీయ పరిపాలనమున నాఱుకోట్ల మంది ముసల్మానులు, నొక్కశతాబ్దపుఁ గ్రైస్తవ పరిపాలన మున నిరువదిలక్షలమంది క్రైస్తవులునా? — ఎందుచేత? స్వతంత్రమైన యాలోచనాశక్తి దేశమునుండి యెందుచేఁ బలాయనమైనది? హస్తలాఘవమును నైపుణ్యమును గల మన శిల్పులు, ఐరోపావారితోఁ బోటికి నిలువలేక దిన దినము నెందుచే నశించుచున్నారు? అనేకశతాబ్దములుగా నిలువఁ ద్రొక్కుకొనియున్న యాంగ్లదేశపుఁ బనివాని స్థాన బలము నేశక్తిచే జర్మన్ దేశీయకార్మికుఁడు గదల్చి వేయఁ గలిగినాఁడు?

విద్యాభ్యాసము, విద్యాభ్యాసము, విద్యాభ్యాసము— మఱేమియుఁగాదు! ఐరోపాఖండమున వివిధపట్టణములలోఁ బయనించునపుడు, అచటి పేదలకు సైతము గల సదుపాయ ములును సౌఖ్యమును విద్యయు మనదేశీయుల దైన్యావస్థను దలఁపునకుఁ దెచ్చుటచేఁ గన్నీళ్లుగార్చువాఁడను. ఈవ్యత్యాస

మునకుఁ గారణమేమి? విద్యయేయని నేను బొందిన సమాధానము. విద్యవలన, ఆత్మవిశ్వాసమువలన, (మఱిదేని వలననుగాదు) అంతర్గతబ్రహ్మము వారియందు మేలొక్కను చున్నది; మనయందలి బ్రహ్మమో, నిద్రపోవుచున్నది. మఱి మూన్యములనునవి లేక, చేతఁ గాసైననులేక, యధాకృతులై, వెఱ్ఱివాలకముతో, బుద్ధిమాంద్యముతో,—నొక కఱ్ఱయు దానిచివరఁ గట్టఁబడిన చింపి గుడ్డల మూటయు—నీమాత్రపుటాస్తితో, బేలచూపులతో—నైర్లాండుదేశము నుండి వలసవచ్చువారిని న్యూయార్కులో నేను గమనించు వాఁడను. ఆఱునెలలలో వేఱుదృశ్యము—ఆవ్యక్తియే తీవితోనడచుచుండును, దుస్తులు మాఱును. కన్నులలోఁ గాని, అడుగులలోఁగాని దైన్యమేమియుఁ గానరాదు. కారణము? స్వదేశమున నందఱిచేతను నాతఁ డేవగించుకొనఁబడుచుండెనని—యేకగ్రీవముగా సమస్త ప్రకృతియు వానితో, "నోరి పుల్లయ్యా! నీకింతకంటె గతిలేదు, బానిసవై పుట్టినావు, బానిసవై నీవుండవలయును" అని చెప్పుచుండెనని వేదాంతము మనకుఁ దెలుపును. పుట్టుక నుండియు నట్లు చెప్ప బడుటచేఁ బుల్లయ్య దానిని నమ్మి తానల్పుఁడనని భ్రమించినాఁడు, వానియందలి బ్రహ్మము నిహితమైపోయినది. కాని యమెరికాలోఁ గాలిడినంతనే—"పుల్లయ్యా, నీవును మావలెనే మనుష్యుఁడవు, మనుష్యుఁడే సర్వము సాధించియున్నాఁడు, నిన్నుఁబోలు మనుష్యుఁడు కూడ సర్వము సాధింపఁగలఁడు; ధైర్యము నవలంబింపుము!"

అని నానాదిక్కులను ఘోషించినవి. పుల్లయ్య తల యెత్తెను, అది నిజమేయని గ్రహించెను, అంతర్గతమగు బ్రహ్మము మేల్కొనెను, "ఉత్తిష్ఠత, జాగ్రత, ప్రాప్య వరాన్నిబోధత*—లెమ్ము, మేల్కొనుము, గమ్యప్రాప్తి పర్యంత మాఁగవలదు" అని ప్రకృతియే వానికిఁ జాటెనని చెప్పనగును.

ఇదేవిధముగా మన బాలుర విద్యాభ్యాస మంతయుఁ బెడదారిని బట్టుచున్నది. పాఠశాలలోఁ బిల్లవాఁడు నేర్చు కొనునది శూన్యము, వాని చిత్తసంస్కారమంతయు ధ్వంసమగును—ఫలితము, అశ్రద్ధ, వేదవేదాంతముల కన్నిటికిని గీలకమగు శ్రద్ధ—నచికేతుని యమునెదుట నిల్పి, యాతనిఁ బ్రశ్నింపఁజేసిన శ్రద్ధ—లోకగమనమునకును లోక సంస్థితికిని మూలమగు శ్రద్ధ—యిట్టి శ్రద్ధ నశించుట సంభవించుచున్నది! "అజ్ఞశ్చాశ్రద్ధధానశ్చ సంశయాత్మా వినశ్యతి †—అజ్ఞుఁడును శ్రద్ధావిహీనుఁడును సంశయాత్ముఁడును వినాశము పాలగుదురు." కావున మనము వినాశమున కతిసన్నిహితులమైయున్నాము. విద్యావ్యాప్తియే యిందుల కిపుడు నివారణోపాయము. మొట్టమొదటి దాత్మజ్ఞానము. ఈ మాటవలనఁ దోఁచునట్టి జటాజూటములు, దండకమండలువులు, కొండగుహాలును నని నా యభిప్రాయము కాదు. ఇఁక నేమని నా యభిప్రాయము? సంసారబంధ

---

* కఠోపనిషత్తు, 1. 3. 4.

† భగవద్గీత, 4, 40.

విమోచనము చేయఁజాలునట్టి జ్ఞాన మైహికసంపదలను గలుగఁ జేయఁజాలదా? నిస్సందేహముగాఁ గలుగఁజేయఁ గలదు. మోక్షము, విరక్తి, త్యాగము — నివన్నియు మహోత్తమాదర్శములు, కాని "స్వల్ప మప్యస్య ధర్మస్య త్రాయతే మహతోభయాత్ * — స్వల్పమైన ధర్మాచరణమైనను మహా (సంసార) భయమునుండి రక్షించును." ద్వైతి, విశిష్టాద్వైతి, అద్వైతి, శైవుఁడు, వైష్ణవుఁడు, శాక్తేయుఁడు, తుదకు బౌద్ధుఁడు, జైనుఁడు తదితరుఁడు — వీరిలో నెవ్వరు గానిండు, — భారతదేశమున నేయే సంప్రదాయస్థులు వెలువడిరో వారందఱును జీవాత్మయం దఖండశక్తి యిమిడియున్నదని యంగీకరించుచున్నారు; వ్యక్తీకరణమునఁ దారతమ్యముండుఁగాక, పిపీలికాది బ్రహ్మపర్యంతము నెల్లరయందును నొకే యాత్మ వెలయుచున్నది. "నిమిత్తమప్రయోజకం ప్రకృతీనాం వరణభేదస్తు తతః క్షేత్రికవత్ † — సత్కర్మములును దుష్కర్మములును స్వయముగఁ బ్రకృతియొక్క మార్పులకుఁ గారణములు కానేరవు. కాని యవి ప్రకృతి పరిణామముల యాటంకములను దొలఁగించును. వ్యవసాయి ప్రవాహమున కాటంకములను దొలఁగించిన తోడనే స్వాభావికముగా నీరు పొలములోనికిఁ బ్రవ

---

* భగవద్గీత. 2. 40.

† పాతంజలయోగసూత్రములఁ, కైవల్యపాదము, 3. మూలమున స్వామి యీ సూత్రము సుచారింపక, భావమునుమాత్ర మే కొలఁదిగా సూచించియున్నాఁడు: అది యిచట వివరింపఁబడినది.

హించునుగదా," సముచిత దేశకాలపాత్రములు లభించి నంతనే యీ యఖండశక్తి ప్రకాశించుచున్నది. బ్రహ్మాది స్తంబపర్యంతము సర్వమునను-వ్యక్తమైయున్నను, అవ్యక్తమైయున్నను — ఒకేశక్తి నెలకొనియున్నది. ప్రతివ్యక్తివద్ద కును వెడలి జనులందు మన మాశక్తిని విజృంభింపఁ జేయవలసియున్నది.

...(జనసామాన్యమున విద్యావ్యాప్తినిమిత్తము నెలకొల్పఁబడు) ముఖ్యకేంద్రములలోఁ క్రమముగా వ్యవసాయము, పరిశ్రమలు మొదలగునవి నేర్పఁబడుటయేగాక, శిల్పాభివృద్ధినిమిత్తము కర్మాగారములు స్థాపింపఁబడును.

...జ్ఞానదానమును గాంక్షించుచు నైరోపా, యమెరికా ఖండములు భారతదేశముదెస వీక్షణములను బఱపుచున్నవి—ఇదియే లోకహితాచరణమునకు సమయము, ఇదియే శత్రుదుర్గముల నాక్రమించుటకు సమయము.

...భారతబుద్ధీశ్వరప్రకటిత ధర్మతత్త్వములను భారతీయనారి భారతీయవేషమున వెడలి ప్రచారము చేయుచోఁ, బాశ్చాత్యలోకమును ముంచియెత్తు ధార్మిక మహోత్తుంగతరంగము బయల్వెడలును—ఇయ్యది నాకు గోచరించు దివ్యదృశ్యము. మైత్రేయి, ఖానా, లీలావతి, సావిత్రి, ఉభయభారతి మున్నగు నారీమతల్లులను గన్నతల్లియైన భారతదేశమున నీ కార్యమొనరింప సాహసించు స్త్రీలెవ్వరు నుండరా?...మనము ఇంగ్లాండు దేశమును జయింపవలయును, ఆధ్యాత్మికశక్తివలన నింగ్లాండు మన

యధీనము కావలయును. "నాన్యః పన్థా విద్యతే అయ నాయ—మటియొక మార్గము లేదు." సభలవలనను సంఘ ములవలనను ముక్తి చేఁజిక్కునా? మన యాధ్యాత్మికశక్తివలన మన విజేతలను మనము దేవతలుగా మార్పవలయును.... ఇంగ్లాండ్, ఐరోపా, అమెరికా దేశములను జయించుట— ఇదియే నేఁడు మన మహామంత్రము కావలసియున్నది, ఇందే దేశాభ్యుదయము నెలకొనియున్నది. వికాసమే జీవన లక్షణము, మన యాధ్యాత్మికాశయములతో లోకమున మనము వ్యాపింపవలయును. ఆహా! ఇది బలహీనమైన శరీరము, పైఁగా వంగదేశీయుని శరీరము; ఈపాటి పరిశ్రమ వలన నొక ఘోరవ్యాధి దీనికి సంక్రమించినది, ఐనను నాశ లేకపోలేదు—

శ్లో॥ "ఉత్పత్స్యతేఽస్తిమమ కోఽపి సమానధర్మా,
కాలోహ్యయంనిరవధి ర్విపులా చ పృథ్వీ,"

(భవభూతి)

(అపారమైనకాలమున, బహుజననివాసమైన వసుం ధరయం దీకార్యమును గొనసాగించుటకై సమానధర్ముఁ డుద్భవించియున్నాఁడు, లేనిచో నుద్భవింపఁగలఁడు.)

శాకాహారమునుగూర్చి నేఁ జెప్పవలసిన దిది; నాగుహదేవుఁడు శాకాహారి యనునది మొదటివిషయము. కాని దేవికి నివేదింపఁబడిన మాంసము నాతని కొసఁగిన పక్షమున దానిని శిరమున కద్దుకొని స్వీకరించువాఁడు. ప్రాణహాని పాపమే, సందియము లేదు; కాని రసాయన

శాస్త్రాభివృద్ధిమూలమున శాకాహారమును మానవశరీర మునకు సరిపడునట్లు చేయఁబడకుండునంతవఱకు మాంసా హారముకంటె గత్యంతరము లేదు. నేటిపరిస్థితులతో మానవుఁడు రాజసిక జీవనము గడపవలసియున్నంతవఱకు. మాంసాశనముకంటె వేఱు మార్గములేదు. మరణదండనచే జనులను భయపెట్టి, యశోకచక్రవర్తి లక్షలకొలఁది జంతు వుల ప్రాణము కాపాడెననుమాట నిజమే, కాని వేయేండ్ల బానిసత్వమంతకంటె ఘోరతరము కాదా! కొన్ని మేకల ప్రాణము తీయుటయా, లేక భార్యాపుత్రికల ప్రాణమును గాపాడుకొనఁజాలకుండుటయు, దోపిడిగాండ్ర చేతులనుండి బిడ్డల పోషణార్థ మన్నమును రక్షించుకొనఁజాలకుండు టయునా?—వీనిలో నేది విశేష పాపకృత్యము? ఇంత కంటెఁ గాయకష్టమువలన జీవనోపాధి నార్జించుకొనని యగ్ర వర్ణజులు పదిమందియు మాంసాహారము తినకుందురుగాక; కాని యహర్నిశము కష్టపడి పనిచేసి యన్నము సంపా దించుకోవలసియున్న వారిని బలవంతపెట్టి శాకాహారులను జేయుట మన దేశస్వాతంత్ర్య నాశనమునకుఁ గల హేతు వులలో నొకటి. మంచి పుష్టికరమగు నాహార మేమి చేయఁ గలదో జపాన్‌ను జూచిన బోధపడును. సర్వేశ్వరమయియగు విశ్వేశ్వరి మీకు మహోదారాశయములను గలిగించుఁగాక!

—వివేకానందుఁడు.*

---

* ఈ లేఖ శ్రీమతి సరళా ఘోషాల్ అను విదుషీమణికి వ్రాయఁ బడినది.

**88**

డార్జిలింగ్, 28-4-1897.

స్నేహాస్పద—,...దేశమంతయు నేకీభవించి నా కిచట స్వాగత మొసఁగెను. ప్రతిచోటను లక్షలకొలఁది జనుల హర్షధ్వనులు, జయజయధ్వానములు, ప్రభువులు నా శకట మును మూఁపున వహించుటలు, ముఖ్యపట్టణవీథులం దంత టను దివ్యస్వాగత వాక్యాలంకృత తోరణములు, ఇంకను నేమేమో!!!...

పాపము,—ఈపాటికి అమెరికా చేరెనని తలంతును! శుద్ధ దురభిమానగ్రస్తమగు తన క్రైస్తవమత బోధచే భార తీయుల నాతఁ డుద్ధరింపవచ్చెను. ఆతని బోధల నెవ్వరును జెవియొగ్గి వినలేదఁట! కాని వారాతనియెడ విశేషాదరముఁ జూపిరి. అందులకుఁ గారణము నా లేఖయేసుమీ. కాని యాతనికి వివేకమును గలుగఁజేయఁజాలనైతిని! ఆతఁడు విచిత్రవ్యక్తివలెఁ గనిపించుచున్నాఁడు. నా స్వదేశాగమన సందర్భమందలి జాతీయోత్సాహమును నుత్సవములను జూచి యాతఁడు మనోవైకల్యము నొందెనని వింటిని....ఆధ్యాత్మిక విషయములలో భారతదేశము నెదుట నిలువఁగలిగిన దేశము ప్రపంచమున మఱి లేదు; అది యేమి చిత్రమో కాని క్రైస్తవదేశమునుండి యిచటికి వచ్చు వ్యక్తులందఱును బురా తనమైన పిచ్చి యభిప్రాయమొకటి యావేశించియున్నది. క్రైస్తవు లధికారవంతులు, ధనవంతులు నఁట, హిందువులు కార్యఁట; అందుచే హిందూమతముకంటెఁ క్రైస్తవమతము మిన్నయైయుండవలయునని వారి వాదము. సరిగా నీ

హేతువుచేతనే హిందూమతము ధర్మమనిపించుకొనఁదగు ననియుఁ క్రైస్తవమతము తగదనియు హిందువులు తగినట్లు వారికి సమాధానము చెప్పుదురు. ఇంతకును నీ దుర్గార్గ లోకమున మోసమే యెప్పుడును ముందునకు వచ్చునది, సౌజన్య మెప్పుడును దెబ్బతినుచుండును. నా కిట్లు తోఁచు చున్నది — భౌతికవిజ్ఞానమునఁ బాశ్చాత్యు లెట్టి ఘనత వహించినను బారమార్థికవిషయములలో వారికింకను నష్ట రాభ్యాసము కాలేదు. భౌతికవిజ్ఞానము తుణిక భౌతిక సంపత్తి హేతువు, పరవిద్య శాశ్వత బ్రహ్మానందదాయకము. అమృతత్వమునది లేదనుకొన్నను, ఆదర్శములుగా గ్రహింపఁబడిన యాధ్యాత్మికాశయములచేఁ గలుగు నను భవము బహుసూక్ష్మము, విశేషానందదాయకమునై యొప్పును; లౌకిక చింతాపూర్ణమో, ఆర్పరాని తృష్ణను స్వర్థను బుట్టించి, తుదకు వ్యక్తిని సంఘమునుగూడ నశింపఁ జేయును.

ఈ డార్జిలింగు మనోహరమైన ప్రదేశము, (28,146 అడుగుల యెత్తున) మహావైభవాన్వితమై యొప్పు కాంచన గంగ మేఘము లెడ మిచ్చుచో, నప్పుడప్పుడు కాన్పించు చుండును; మఱియు (29,001 అడుగుల యెత్తగు) గౌరీ శంకర (శిఖర) మును సమీప పర్వతాగ్రమునుండి చూచా యగాఁ గనవచ్చును....

నాకిచట హాయిగా నున్నది, సమతలములకు వచ్చి మనుట యనిన యమయాతన. గడప దాఁటి కాలు వీధిలోఁ

బెట్టితినా, నన్ను విడ్డూరముగాఁ జూడవచ్చు జనస మూహము!! ప్రఖ్యాతి యనునది నిర్విచారముగా ననుభవించుచుఁ గూర్చుండుటకుఁ దగిన వస్తువుకాదు!! కేశములు నెరియుచున్నవి కావునఁ బెద్దగడ్డము పెంచఁబోవుచున్నాను. అది గౌరవనీయమైన యాకృతిని గలుగఁజేసి యెవరినైనను నమెరికా దేశపుటపవాదకులనుండి కాపాడును! ఓ పలిత కేశములారా! మీరెన్ని దోషములనైనను గప్పిపుచ్చుఁ గలరు, మీకు జయము!

తపాలాసమయము దాఁటుచున్నది, కావున ముగించుచున్నాను. సన్మనోరథములు, చిరాయురారోగ్యములు, సమస్తశుభములును నీ కొనఁగూడుఁగాక!

అమ్మయు బాబును మీరందఱును నా కఖండ ప్రేమాస్పదులని గ్రహింపుఁడు,—వివేకానందుఁడు.

**89**

కలకత్తా, 5-5-1897.

అభిన్నహృదయ—, ... నేను మఱికొన్ని సంవత్సరములు జీవించినను, జీవింపకున్నను సరియే —భారతదేశ మీ వఱకే రామకృష్ణునిది.

* * *

అసహ్యమైన యీ నవీన హిందూమతము (Modern Hinduism) అనఁబడునది మూలఁబడిన బౌద్ధమతముకంటె మఱియొకటి కాదని నా దృఢనిశ్చయము. ఈసంగతి స్పష్టముగా హిందువులను గ్రహింపనిండు, కిక్కుఱుమనకుండ,

వాడు దాని సనాయాసముగా విడనాడఁగలుగుదురు. కాని పూర్వము బుద్ధుఁడు బోధించిన ధర్మమునిను బుద్ధుఁడనినను నా కఖండగౌరవము, హిందువులమగు మన కాతఁడవతారమూర్తి యనుట మీ రెఱిఁగిన విషయమే. సింహళములోనున్న బౌద్ధమతమైనను సరియైనదికాదు. నేను సింహళము వెళ్లినప్పుడు నా భ్రమ పూర్తిగాఁ దొలఁగినది అచట సజీవులైయున్న జనులు హిందువు లొక్కరే. బౌద్ధులందఱును నాచారవ్యవహారములలో విశేషముగా నైకోపా సంప్రదాయముల నవలంబించినాడు....ఎల్లెడలను "కసాయిదుకాణములను" నెల కొల్పుటయే తమ పరమధర్మమగు నహింసయెడబౌద్ధులు చూపుచున్న గౌరవభావము!...

అమెరికాలో నేకొక వ్యక్తిని, ఇచటఁ గేవలము మఱియొక వ్యక్తిని. దేశమంతయు నిచట నన్నుఁ దన ప్రమాణ పురుషునిగాఁ బరిగణించుచున్నది—అచటనో, విశేషముగా దూషింపఁబడిన ప్రచారకుఁడను. ఇచట ప్రభువులు నాశకటమును మూఁపున వహింతురు, అచటనో, శుభ్రమైన హోటలు (Hotel) లోనికిఁ గూడ నన్ను రానిచ్చువాడు కాడు. కాఁబట్టి యిచటి నామాటలు—కొలఁదిమంది కెంత యదుచిగాఁ దోఁచినను—దేశశ్రేమోద్దిష్టములై యుండవలయును....

...గమనింపుఁడు, భారతదేశ మీవఱకే రామకృష్ణునిది; హిందూ ధర్మసంస్కరణార్థము నా యుద్యమమును గొంత కట్టుదిట్టము చేసినాను.—మీ వివేకానందుఁడు.

**90**

ఆల్మోరా, 29-5-1897.

సహృదయ—,...ఉదయ సాయంసమయములందు గుఱ్ఱపు స్వారిరూపమున విశేషమైన వ్యాయామము నారంభించి నాను. నాఁటినుండియు నిజముగా శరీరస్థితి బాగుపడినది.... నాకిపు డఖండబలము చేకూరినది. హిమాలంకృతములగు పర్వత శిఖరముల మ్రోల పద్మాసనస్థుఁడనై,—

శ్లో. న తస్య రోగో న జరా న మృత్యుః,
ప్రాప్తం హి యోగాగ్నిమయం శరీరమ్ *

అను నుపనిషద్వాక్యము నుచ్చరించుచు ధ్యానస్థితుఁడ నగు నన్ను, డాక్టరుగారూ! మీ రొకసారి వచ్చి చూచిన నే నెట్టి స్థితిలో నున్నానో తెలియఁగలదు... —ఆప్తుఁడు, భగవదేకశరణుఁడు, వివేకానందుఁడు.

**91**

ఆల్మోరా, 30-5-1897.

మహాశయ —...అట్టి భగవానుని —అవతారమూర్తిని— నా జీవితమునఁ గాంచియున్నాను, ఆతని యాజ్ఞలను బాలించుటకే జీవించియున్నాను, పరిమిత జ్ఞానవంతులై హేత్వాభాసములతో, భ్రమలతో, ఆభిజాత్యముతో, అసూయాద్వేషములతోఁ, గూడినవారివలన స్మృతులును బురాణములును వెలువడినవి, ప్రేమను, ఔదార్యమును

* "యోగాగ్నిమయమగు శరీరముగల యోగిని రోగ జరా మరణ దుఃఖము లేవియు సమీపింపఁజాలవు."

—శ్వేతాశ్వతరోపనిషత్తు, 2. 12

బ్రకటించు భాగములు మాత్రమే యందుండి స్వీకరింపఁ దగినవి, మిగిలినవి త్యాజ్యములు. ఉపనిషత్తులు, గీత—ఇవియే నిజమైన శ్రుతులును, బ్రామాణిక శాస్త్రములును. రాముఁడు, కృష్ణుఁడు, బుద్ధుఁడు, చైతన్యుఁడు, నానక్, కబీరు—ఇత్యాదులే నిజమైన యవతారమూర్తులు; ఏలన వారిహృదయము లాకసమువలె సువిశాలములు, జగద్వ్యాప్తములు;—అందటికంటెను మిన్న రామకృష్ణుఁడు. రామానుజుఁడు, శంకరుఁడు మొదలైనవారు విశేషసంకుచిత దృష్టితోఁ గూడిన కేవల పండితులని తోఁచుచున్నది. పండితుని శుష్కపాండిత్య ప్రకర్ష—హఁడావుడిగాఁ దానొక్కఁడే మోక్షపదవినిఁ బొందవలయునని యాందోళన! కాని, అయ్యా, అది సాధ్యమా? ఎన్నఁడైనను నట్టిది సంభవమయ్యెనా, ముందుఁ గాఁగలదా? అహంభావావేశ మున్నంతవఱకేమైనను బ్రాప్తించునా?

మఱియొక యసందర్భము : జాతిభేదాదులు జనులలోలేనిపోని భేదభావమునకుఁ గారణమని—మాయామూల మని—జన్మముపై నాధారపడినది కానిండు, గుణకర్మములపై నాధారపడినది కానిండు—సమస్తమైన జాతి విభజనయును బంధహేతువని—నానాఁటికి నాకు బాగుగా ధ్రువపడుచున్నది. కొందఱు మిత్రులిట్లు హితోపదేశము చేయుదురు : "నిజమేనోయి, దానినంతను నంతరంగమున నుంచుకొనుము, బయట వ్యావహారిక జగత్తులోమాత్రము జాతిభేదాదులు తప్పక పాటింపఁబడవలయును,"...అంత

రంగమున నైక్యభావము (బలవంతముగాఁ దెచ్చి పెట్టుకొనినదని భావము); బయట ఘోరరాక్షస తాండవము—దారుణహింస—ఔను, వేదలపాలిటి యముఁడు—కాని 'యస్పృశ్యుఁడు' ధనికుఁడైన పక్షముననో, "ఓహో, యాతఁడు ధర్మరాజు!"

వీని యన్నిటికంటెను నియమములును నిష్ఠలును శూద్రున కుద్దేశింపఁబడినవి కావని నా చదువులవలన నాకుఁదెలియుచున్నది; ఆహారవిషయమునఁగాని, విదేశయాత్రావిషయమునఁగాని, శూద్రుఁడు విచక్షణచేసినచో, నది నిష్ప్రయోజనము, వ్యర్థకాలక్షేపము, శూద్రుఁడను, ప్లేచ్ఛుఁడనునగు నా కా గొడవలతోఁ బనిలేదు. ప్లేచ్ఛాహారమైన నాకేమి, చండాలాహారమైన నాకేమి? జాతిభేదాదిమతిభ్రమలు మతాచార్యబ్రువులు వ్రాసిన గ్రంథములలోనే కాని భగవదావిష్కృతములగు వానిలోఁ గనఁబడవు. మతాచార్య బ్రువులను వారి పూర్వులు చేసిన ఘనకార్యముల ఫల మనుభవింపనిండు, నే నీశ్వరాదేశమునను సరింతును, నాకదియే శ్రేయస్కరము.

నేను గ్రహించిన మఱియొక తత్త్వమిది: పరహితార్థమగు సేవయే పరమధర్మము; మిగిలిన కర్మకలాపములన్నియు మతిభ్రమలు—స్వీయమోక్షమునకై ప్రాకులాడుటయుఁ దప్పే, పరహితార్థము సర్వము సమర్పించువానికే మోక్షము, "నాముక్తియో, నాముక్తియో" యని దేవులాడువారిహపరభ్రష్టులై తిరుగాడుచుందురు,—

ఇది నే ననేకపర్యాయములు ప్రత్యక్షముగాఁ గాంచి యున్నాను. ఈ చిల్లర విషయముల నన్నిటిని గూర్చియు నాలోచించుచుండ మీకు లేఖప్రాయ మనసు రాలేదు. ఈ యసందర్భము లన్నియు నిటులున్నను నాయెడ మీ యనురాగము చలింపనిచో నది నా కాహ్లాదకరము.*—మీ వివేకానందుఁడు.

**92**

ఆల్మోర్రా, 1-6-1897.

ఘనహృశయ—, వేదములనఁగా సంహితలని మనము భావింపఁ గలిగినచో వేదవిషయమున మీరు చేసిన యధిక్షేపము చెల్లును. వేదమను శబ్దము సంహితలు, బ్రాహ్మణములు, ఉపనిషత్తులు ననుమూఁడు భాగములకునుగూడ నన్వయించును, భారత దేశమున నిదియే సర్వజన సమ్మతమైన యభిప్రాయము. ఇందు సంహితలు బ్రాహ్మణములు ననుమొదటి రెండు భాగములును కర్మకాండాత్మకము లగుటచే నించుమించుగా నలఖితములై సమస్త తత్త్వజ్ఞులచేతను సంప్రదాయ కర్తలచేతను నుపనిషత్తులే ప్రమాణభూతముగా స్వీకరింపఁబడినవి.

---

* మహాపండితుఁడు, పూర్వాచార పరాయణుఁడునగు శ్రీ ప్రమదాదాసమిత్రున కిచ్చి స్వామి వ్రాసిన కడపటి లేఖ. స్వామి తనయాశయములయెడ మిత్రుని సానుభూతిని సమన్వయదృష్టినిఁ గాంక్షించుటయే యాంతరంగికమైన యీ లేఖయందించుక కఠిన వాక్కులను గొంతవఱకఠినోక్తులను బ్రయోగించుటకుఁ గారణమని తోఁచుచున్నది.—అనువాదకుఁడు.

సంహితలు మాత్రమే వేదము లను భావము మొన్న మొన్నటిది — దయానందస్వామి దానిని వెలువరించి యున్నాడు. సనాతనుల కిది యెంతమాత్రము మాన్యము కాలేదు.

సంహితలకు తన నూతన వ్యాఖ్యానము నాధార ముగాఁ గొని వేదమున కంతకును సమంజసమై యనువర్తించు నొక సిద్ధాంతమును గనుఁగొందమను తలంపున దయానంద స్వామి యీ మార్గమును ద్రొక్కెను, కాని చిక్కులెప్ప టివే, అవి వచ్చి బ్రాహ్మణముల పైఁ బడినవి. ప్రక్షిప్త వాదము, వివరణవాదము మొదలైన వాదము లెన్ని బయలు దేఱినను సమన్వయింపవలసిన భాగ మింకను గావలసినంత యున్నది.

సంహితల నాధారముగా గ్రహించి సుసంగతమైన మత మును స్థాపించుట యనునది సాధ్యమైనచో, నుపనిషత్తుల నాధారముగాఁ గైకొని సుసంగతము, శ్రుతిసంప్రదాయ ముల కవిరుద్ధమునగు మతమును స్థాపించుట యంతకంటె వేయిరెట్లు సులభతరమని నా నిశ్చయము; మఱియు నిందు శిష్టజనసమ్మతమైన యభిప్రాయమునకు విరోధమేమియుఁ గలుగదు. పూర్వాచార్యులందఱు నిందు మాతో నేకీభవింతురు; మఱియు నూతన వికాసమునకు విశేషమైన యవకాశము గలుగును.

హిందూ ధర్మమున కీవఱకే గీత యత్యంత ప్రామాణిక గ్రంథమై యున్నది, గీత కట్టి పరిపూర్ణమైన యర్థా

తయుఁ గలదు: కాని కృష్ణుని వ్యక్తిత్వమతిగూఢమై, యస్పష్టమై యుండుటవలన నేఁ డా జీవితమునుండి ప్రాణప్రదమగు భావములను గ్రహించుట దుస్తరము. మఱియు నూతనచైతన్యమును నూతన దృక్పథములును బ్రస్తుత యుగమున కావశ్యకములై యున్నవి. ఈ మార్గమునఁ బర్యాలోచించుటకు మీ కీలేఖ తోడ్పడునని నమ్ముచున్నాను. ఆశీర్వాదములు.—మీ వివేకానందుఁడు.

## 93

### సంస్కృతమునుండి యనువాదము

### ఒకశిష్యునకు

అల్మోరా, 1-6-1897.

...ఈ శ్లోకార్థమునకు * నీవు శంకరు ననుసరింప వలయును.

లేదా, ఈ క్రింది విధముగా నర్థము చెప్పవచ్చును:—

పెద్దపెద్ద భూభాగములు జలమయములై యున్నను జిన్న దొరువులు దప్పిగొనినవాని కెట్లు మహోపయుక్తములో —(అనఁగాఁ గొంచెమునీరే తనకుఁ జాలుటచే నాతఁ డిట్లు చెప్పవచ్చును, "ఈ పెద్ద జలాశయము నటుండ నిమ్ము, కొంచెము నీరే యీ యక్కఱనుదీర్చును.")— అట్లే

* శ్లో. యావానర్థ ఉదపానే సర్వతః సంప్లుతోదకే,
తావాన్ సర్వేషు వేదేషు బ్రాహ్మణస్య విజానతః

—గీత, 2. 46.

విద్వాంసుఁడగు బ్రాహ్మణునకు సమస్త వేదములు నాప్రయోజనమునే నెఱవేర్చును. నేలయంతయు జలమయమై యుండుఁగాక, తనకు వలయునది నీరు త్రాగుటయే యైయుండునట్లు సమస్త వేదములందును తత్త్వజ్ఞానమే పడయఁదగినది.

ఈ శ్లోకాభిప్రాయమునకు విశేషానుగుణమగు మఱియొక వివరణము తెలిపెదను :

నేలయంతయు జలమయమైయున్నను స్నానయోగ్యమగు నీటినే జనులన్వేషింతురు. భూమి జలావృతమై యుండుఁగాక—ఆధారభూతమగు నేలను బట్టి వేర్వేఱు ధర్మములు గల వేర్వేఱు జలము లుండవచ్చును. అట్లే నిపుణుఁడగు బ్రాహ్మణుఁడును సంసారపిపాసానివృత్త్యర్థము నానావిద్యా సమన్వితమైన వేదములనెడి శబ్దసాగరమునుండి యేది మోక్షమును బ్రాపింపఁజేయఁగలదో, యట్టి విద్యనే గ్రహించును. బ్రహ్మవిద్యయేగదా మోక్షదాయకము. ఆశీస్సులు, శుభాకాంక్షలు,—మీ వివేకానందుఁడు.

94

ఆల్మోరా, 8-6-1897.

ప్రీతిభాజన—,... నామట్టునకు సంతృప్తుఁడనైయున్నాను. దేశీయులలో ననేకులను మేల్కొల్పినాను, అదియే నాకు వలయునది. కర్మానుసార మిక్కనేమి జరిగినను సరియే. నేను బంధవిముక్తుఁడను, సంసారధోరణి గమనించినాను— "మనకాయుష్యము, మనకారోగ్యము." తనకే యాయువు, తనకే ప్రేమ, తనకే ప్రతిష్ఠ, అంతయుఁ దనకే, తనకొఱకే,

దృష్టి సారించి వెనుకకుఁ జూతునుగదా, స్వార్థపరమైన కార్యమేదియు నాకు గోచరించుటలేదు—నాదుష్కృతములు సైతము నానిమిత్తము చేసినవి కావు. కావున నేను సంతృప్తుఁడను; నేనేమియో ఘనకార్యముగాని, విశేష సత్కార్యముగాని చేసియుంటినని కాదు, ప్రపంచమత్యల్పము, సంసారమతి నికృష్టము, మనుగడ యతి హేయము—మానవులు, యుక్తియుక్తులు, అతినికృష్టమగు నీస్వప్రయోజనము నిమిత్తము దొర్లాడుచుండుటఁ జూచిన నాకు నవ్వు వచ్చుచుండును.

విషయమిది : మన మొక బోనున బంధితులమైయున్నాము, ఎంత శీఘ్రముగాఁ దప్పించుకొనిన నంతమంచిది. బ్రహ్మానుభూతి నందినాను, ఇఁక శరీర మెటు కొట్టుకొని పోయిన నాకేమి?

* * *

ఏకాంతముగాఁ బ్రశాంతముగా, గ్రంథావలోకన మొనరించుచుఁ బండితుఁడనై మనుట నా సహజ ప్రవృత్తి. కాని యమ్మ వేఱువిధముగా నడపుచున్నది—ఐనను జిత్తవృత్తి యదియే.—ఆప్తుఁడు,—వివేకానందుఁడు.

**95**

ఆల్మోరా, 14-6-1897.

స్నేహాస్పద,—(విక్టోరియా) మహారాణికిఁ బంపఁబోవు నభినందన పత్రికలో నీ క్రింది విషయములను గమనింతురు గాక ;

1. అతిశయోక్తి లుండరాదు, అనఁగా నామె భగవత్ప్రతినిధియని, మతియేమేమోయని, మన దేశీయులకుఁ బరిపాటియగు నతిశయోక్తి లుండరాదు.

2. ఆమె పరిపాలనమున సర్వమతములును సురక్షితములై యుండ, స్వదేశమునను నింగ్లాండునందునుగూడ నిర్భయముగా మన వేదాంత తత్త్వములను ప్రచారము చేయఁగలిగితిమి... — మీ వివేకానందుఁడు.

96

ఆల్మోరా, 15-6-1897.

అభిన్నహృదయ—,...ఔదార్యమే, జయించునది, ధీశక్తి కాదు. పుస్తకములు, పాండిత్యము, యోగము, ధ్యానము, జ్ఞానము—నివన్నియుఁ ప్రేమతోఁ బోల్చి చూచినచోఁ దృణప్రాయ మనిపించును, ధూళి యనిపించును. ప్రేమయే నీకు దివ్య శక్తులను జేకూర్చును. ప్రేమయే భక్తి నొసఁగును, జ్ఞానము నొసఁగును; ప్రేమయే ముక్తి నొసఁగూర్చును, మానవుఁడనెడి యీ యాలయమున మాధవు నుపాసించుటయే యుపాసన—"నేదం యదిదమువాసతే — జను లుపాసించు భగవదితర విషయము లుపాస్యములు కావు."...

...ఇట్టి యుద్యమమును సాగింపుము, నిన్ను నాబుజములపై నెత్తుకొని మోయుదును—సెబాసు! చూతువు గాక—క్రమముగాఁ బ్రతి జిల్లాయును నొక కేంద్రమై—వెలయును...నేను యోధుఁడను, యుద్ధరంగమున మరణిం

తును. ఇచట రాణివాసస్త్రీవలె నూరక కూరుచుండుట నాకుఁ దగదు.... —ఆప్తుఁడు, వివేకానందుఁడు.

## 97

## ఒక యాంగ్లేయ మిత్రునకు

ఆల్మోరా, 20-6 1897.

...ఒక విధముగాఁ జూచినయెడల నిచటి జనులకుఁ ద్యాగము చేయుట కేమియు లేదనుమాట వాస్తవము—ఐనను, త్యాగము భారతీయుల రక్తనాళములలో స్పందించుచున్నది. మఠమున శిక్షణము నొందుచున్న వత్సలలో నొకఁడు డిస్ట్రిక్ట్ ఎగ్జిక్యూటివ్ ఎంజినియరు (District Executive Engineer). అనఁగా నిచట నది గొప్పపదవి. దాని నాతఁడు తృణప్రాయముగాఁ బరిత్యజించినాఁడు!

## 98

ఆల్మోరా, 20-6-1897

ప్రేమాస్పద—,...గుట్టుపు స్వారిలో మంచి నైపుణ్యము సంపాదించుచున్నాను, బాధగాని, యలసటగాని లేశమును బొందక యెక్కాయకీ నిరువది, ముప్పది మైళ్లదూరము స్వారిచేయఁగలుగుచున్నాను....

...వంగభాషలోనున్న మంచిమంచి విజ్ఞానశాస్త్ర గ్రంథములను (Scientific books) అస్సలిని గొని వానిని బఠింపుఁడు. —మీ ప్రియసోదరుఁడు, వివేకానందుఁడు.

99

ఆల్మోరా, 30-6-1897.

ఆయుష్మంతుఁడగు నఖండానందునకు ...మన మూర్ఖులెంతసేపు జనుల నెరసులనే వెదకెదరు, ఈ రంధ్రాన్వేషణము మాని, కొలఁదిగా సుగుణములను గూడ వారు గ్రహింతురుగాక.

...రాజకీయ విషయములలో నెంతమాత్రము జోక్యము కల్పించు కొనకుము, ఐనను నెవ్వరితోడను నీవు వివాదపడ నక్కఱలేదు. కార్యసాధనార్థము నీవు త్రికరణశుద్ధిగాఁ బనిచేయవలయును.

ఇచట నేను...ఆంగ్లమున నొక యుపన్యాసమును ...హిందీలో మఱియొక యుపన్యాసమును జేసినాను...

...శరీర మెప్పుడో యొకప్పుడు నశింపక తప్పదు. అగుచో నలసులమై గతింపనేల? "త్రుప్పువట్టి చెడిపోవుట కంటె నఱిగిపోవుట మేలుకదా?" అందోళనపడకు, నేను గతించినను నాయస్థులే స్వయముగా నద్భుతకార్యములను జేయఁగలవు. పదియేండ్లలోపున మనము భారత దేశమంతటను వ్యాపింపవలయును, లేనియెడల లాభములేదు. రాకుసునివలెఁ బని చేయవలయును! జయ గురుదేవ! ధనాదులు వానియంతట నవియే వచ్చును, మనకుఁ గావలసిన వారు మనుష్యులు, ధనముకాదు...—నీ ప్రియసోదరుఁడు, వివేకానందుఁడు.

## 100

## సంస్కృతమునుండి యనువాదము

## ఒక శిష్యునకు

ఆల్మోరా, 8-7-1897.

శ్లో. యస్య వీర్యేణ కృతినో వయం చ భువనాని చ,
రామకృష్ణం సదా వన్దే శర్వం స్వతన్త్రం మీశ్వరమ్. *

ఆయుష్మంతుఁడవగు శరచ్చంద్రా!

ఉద్యోగశీలురుకాని శాస్త్రకారులందఱును విధియే బలీయమందురు; ఉద్యోగవంతులును గర్మకుశలులు నగువారో, పురుషకారమునే శ్రేష్ఠముగా నెంతురు. పురుషకారమును దుఃఖప్రతికారోపాయముగాఁ దలఁచి దానిపై నిర్భరపడువారు కొందఱు; దైవబలముపై నాధారపడియుండువారు మరికొందఱు. ఈ యుభయపక్షములవారి వివాదమును గేవల మజ్ఞానజనితము — ఇట్లు గ్రహించి మహోన్నత జ్ఞానశిఖరము నధిరోహింపఁబూనుము.

...కావున స్వతస్సిద్ధముగా జీవేశ్వరు లభిన్నులు. జీవసేవ, ఈశ్వరప్రేమ — ఇవి రెండును నొక్కటే. విశేషమేమన, జీవుని జీవబుద్ధితో సేవించినయెడల నది దయ, ప్రేమ కాదు. ఆత్మబుద్ధితో జీవుని సేవించినచో నది ప్రేమ.

* ఎవ్వని ప్రభావమున లోకమును, మనమును ధన్యులమైతిమో యట్టి స్వతంత్రుఁడు, నీశ్వరుఁడు, మంగళస్వరూపుఁడు నగు శ్రీరామకృష్ణునకు సదా ప్రణామములు.

ఆత్మయే ప్రేమాస్పదమని శ్రుతిస్మృతి ప్రత్యక్షాది ప్రమాణము లన్నిటివలనను దెలియుచున్నది. కావున చైతన్య భగవానుఁడు, "ఈశ్వరునియెడఁ ప్రేమ" యనియు, "జీవుని యెడ దయ" యనియు నుపదేశించియుండుట యుక్తమే. ఆయన ద్వైతవాది. కావున జీవేశ్వర భేదమును సూచించు నాతని యీ సిద్ధాంతము సమీచీనముగనే కానిపించును. కాని యుద్వైతనిష్ఠులమగు మనకు జీవుఁ డీశ్వరునికంటె భిన్నుఁడనుబుద్ధి బంధకారణము; కావున మన కవలంబనీయము ప్రేమ, దయ కాదు. జీవుని విషయమున దయ యను మాట నాకు సాహసపూర్వకముగను నహంభావ సంజనితముగను దోఁచును. మనము దయ చూపుటలేదు, కాని సేవించుచున్నాము. ఒరులయెడ ప్రేమ, సర్వత్ర యాత్మానుభవము—ఇదియే మన యనుభవము—అంతియే కాని కనికరముకాదు.

...—శాశ్వత ప్రేమబద్ధుఁడు, వివేకానందుఁడు.

**101**

ఆల్మోరా, 9-7-1897.

స్నేహాస్పద —,...నా శ్రేయమునుగూర్చి మీరు భయపడ నక్కఱలేదు. నాయపవాదకు లెంత గగ్గోలు చేసినను నువిశాలమగు నీ విశ్వమున నాకుఁ చావు లేకపోలేదు. ఏమైనను నాయుద్యమము నాకుఁ దృప్తికరముగా నున్నది. ప్రాప్తానుసారము వర్తించితినేకాని యీ కార్యమిట్లు జరుగవలయునని సంకల్పించిన వాఁడనుగాను. భారతజనసామా

న్యము నుద్ధరించు నెట్లనియే నేఁ బరితపించితిని. నేఁటికిఁ గొంతవఱకందు జయము గాంచితిని. దేశమున జనులు కాటకముచే, మహావ్యాధులచే, బాధల నొందుచున్న తఱి నా వత్సలెట్లు విషూచిక స్తులగు మాలలపజ్జను నిరాహారులై మరణించు పంచముల పంచను సేవచేయుచున్నారో చూచిన మీకు బ్రహ్మానందమగును. సర్వేశ్వరుఁడే నాకును వారికిని దోడ్పడుచున్నాఁడు. "మానవు లేపాటివారు?" నా ప్రియతముఁడు, సర్వేస్వరుఁడు నాదండ నున్నాఁడు; అమెరికాలో, ఇంగ్లాండులో నే నుండినప్పుడు, అజ్ఞాతముగా భారతదేశమున సంచరించుచుండినప్పుడు నాదండనుండినవాఁడల సర్వేశ్వరుఁడే. బొడ్డూడనివారి పలుకులనా నేను బోటించునది! ఏమేమి! పరతత్త్వమును సంసార సారహీనతను గ్రహించిన నేనా, పసిపాపల ప్రలాపములను విని నా మార్గమునుండి చలించుట! ఇదియా నన్నుఁగూర్చి మీ యభిప్రాయము?

స్వవిషయమున విశేషముగాఁ జెప్పుకోవలసివచ్చినది —అది మీవలననే. నావిధ్యుక్త కర్మము సమాప్తమైనదని తోఁచుచున్నది—కాకున్న మూడు నాలుగేండ్లకంటె నే నెక్కువ జీవింపను. స్వీయమోహచ్ఛ్చ సమసిపోయినది. ప్రపంచిక భోగముల నెన్నఁడును గాంక్షించిన వాఁడను గాను. లోక శ్రేయమునకై నేనారంభించిన యుద్యమము జయప్రదముగా సాగుటొక్కటే నాకు వాంఛనీయము. నా యుద్యమ మప్రతిహతము. కాకున్న భారత దేశమండైనను

నా కృషి కొనసాగుటఁ జూచి గుండెలపైఁజేయి వైచుకొని నిద్రింతును. సమస్త జీవస్వరూపుని, అద్వితీయుని, విశేషము నా యార్తనారాయణుని, నాదీన నారాయణుని, సమస్త దేశీయులకెల్లఁ బేదయకు నా భారత నారాయణుని, నాయిష్టదేవత నర్చించుటకై యెన్నిజన్మములైన నెత్తెదను గాక, యెన్ని వేల బాధలనైన ననుభవింతునుగాక.

"ఎవ్వఁడల్పుఁడుగను నధికుఁడుగను, గీటకముగను గిరీటాధిపతిగను, బాపిగను బుణ్యాత్ముఁడుగను వెల్గొందునో యా సర్వేశ్వరుని భజింపుఁడు; ఇతరవిగ్రహములను విచ్ఛిన్నముచేయుఁడు.

"ఎవ్వఁడు జననమరణాతీతుఁడో, గమనాగమన విరహితుఁడో, ఎవ్వనియందు మనము నెలకొనియుంటిమో, యెవ్వఁడు సదా యద్వితీయుఁడో, ఆ సర్వేశ్వరుని భజింపుఁడు, ఇతరవిగ్రహములను విచ్ఛిన్నముచేయుఁడు."

నా నియమితకాల మల్పము. ఒకరికిఁ జుఱుకుమనుఁ గాక, మఱియొకరిని జీకాకుపఱచుఁగాక, నాయంతరంగమున నున్నమాట చెప్పక తప్పదు. కావున నాయనా!...నా నోటినుండి యేమి వెలువడినను భయపడకుము. నా కాధార భూతమైయున్న వ్యక్తి సర్వేశ్వరుఁడుగాని వివేకానందుఁడు కాఁడు. వాఁడు సర్వజ్ఞుఁడు. లోకమును నేను సంతుష్టి పఱుపవలసివచ్చినచో లోకమునకు హానిచేసినవాఁడ నగుదును. ఏ విషయమునైనను బహుజనులు చెప్పినంతనే యది సమంజసమని భావింపరాదు, అనేకులు పరిపాలించుచున్నను

లోకులదురవస్థ యథాప్రకారముగనే యుండుట ప్రత్యక్షమే కదా. ప్రతినూతనభావమును ప్రతిఘటనమును గలిగించి తీరును—నాగరికలోకమున హేళనయు ననాగరికలోకమున నఱపులు, అసహ్యమైన నిందలును దలయెత్తితీరును.

...అర్భకులు సైతము వికాసము నందవలయును. అమెరికాదేశీయులు నడుమంత్రపుసిరిచేఁ గన్నును మిన్నును గానకున్నారు. నా దేశమునకు వేయిసార్లు, లక్ష్మీకటాక్షము కలిగినది, పోయినది. మనము నేర్చిన గుణపాఠము లింకను నేయర్భకునకును బోధపడవు. జగము మిథ్య. ఈ ఘోర మాయాజగమును — నిస్సారమగు నీ సంసారమును — త్యజించి సుఖింపుఁడు. కామకాంచనములను బరిత్యజింపుఁడు. పెండ్లి, కామకాంచనములు — ఇవియే నిజమైన విశాచములు. శరీరమే, శరీరాభిమానమే, మోహము. కామకాంచనమమత తొలఁగినచో మోక్షము కరతలామలకము. ...—చిరస్నేహాస్పదుఁడు, వివేకానందుఁడు.

**102**

ఓం నమో భగవతే రామకృష్ణాయ!

ఆల్మోరా, 10-7-1897.

ఆయుష్మంతుఁడగు నఖండానందునకు—నీవు నాకంపిన మన సంఘోద్దేశముల చిత్తుప్రతులను (Proofs) దిద్ది మఱల నేఁడు పంపుచున్నాను. అందు (మన సంఘసభ్యులచేఁ జదువఁబడిన) నియమావళీభాగము తప్పులతుప్పగా నున్నది.

దానిని జాగ్రత్తగా దిద్ది పునర్ముద్రణముచేయుఁడు, లేని యెడల లోకులు నవ్వుదురు.

(వంగదేశమందలి) బరం (బ్రహ్మ) పురము (Berham pore) లో సాగుచున్నపని చాలఁజక్కఁగానున్నది. అట్టి పనులే దిగ్విజయము నందఁగలవు—వాదములును సిద్ధాంతములును మానవహృదయమును వశపఱచుకోఁ గలవా? కృషి చేయుఁడు, దీక్షతోఁ గృషిచేయుఁడు—ధర్మముల నాచరణ మునఁ జూపుఁడు— వాదములును సిద్ధాంతములును నేమి చేయఁగలవు? వేదాంతము, యోగము, తపస్సు—పూజా మందిరము—మీ సన్న బియ్యపు టన్నపు నై వేద్యములు, మీ శాకోపహారములు—ఇవన్నియు నేయొకానొకనిధర్మమో ఏ దేశధర్మమో యైనఁ గావచ్చును; పరహితాచరణ మొక్క టియే సార్వజనీన మహావ్రతము. స్త్రీలు, పురుషులు— పిన్నలు, పెద్దలు—ఆబాలగోపాలము,—వేయేల, జంతు వులుసైత మీధర్మమును గ్రహింపఁగలవు. కేవల నిషే ధాత్మక ధర్మముల * వలన ఫలమేమి? ఱాయి యెప్పుడును వ్యభిచరింపదు, ఆవెన్నఁడును నసత్యము చెప్పదు. చెట్లు దొంగతనము చేయవు, దోపిడులను జేయవు—ఐన నేమి ప్రయోజనము? నీ వెన్నఁడును దొంగతనము చేయకుండ, వ్యభిచరింపకుండఁ, బ్రతిదినము నాలుగు గంటలసేపు ధ్యానిం చుచు, దానికి రెట్టింపుసేపు శాస్త్రోక్తముగా గంట వాయించు

* "న పరదారాం గచ్ఛేత్" (పరస్త్రీసంగమము కూడదు). "నానృతం బ్రూయాత్" (అసత్య మాడరాదు) మొదలగు నిషేధములు.

చున్నావనుకొందము—ఐన నేమి విశేషము ? అల్పమైనను నీవు చేసిన యీకార్యము, బరంపురమును నీకుఁ బొదా క్రాంత మొనర్చినది—ఇప్పుడు జనులు నీవేమి చెప్పినను శిరసావహింతురు. "రామకృష్ణుఁడు సాక్షాద్భగవంతుఁడు" అని నీవిఁక జనులతో వాదింపనక్క_అలేదు, ఆచరణహీన మైన శుష్కోపన్యాసములవలన నేమి ప్రయోజనము ?—మంత్రములకుఁ జింతకాయలురాలునా ? పది జిల్లాలలో నీ వట్లు చేయఁగలిగినయెడల నా పదియును నీ చెప్పుచేఁతలలో నుండును. నీవు ప్రాజ్ఞుఁడవు, కావునఁ బ్రస్తుతము కార్య శాఖయే ప్రధానమని చూపుచు. తద్విని యోగమును శక్తి కొలఁదియు వృద్ధిచేయఁ బూనుము. యువజనసంఘము నేర్పఱిచి, యింటింటికి వెళ్లి, ధనము, ప్రాఁతబట్టలు, బియ్యము, భక్ష్యములు—వీని దొరకిన వానిని 'అలాఖయా సాధువుల' వలె వారిని యాచించి తీసికొనిరానిమ్ము, అపుడు వానిని బంచిపెట్టుము. కృషియనఁగా, నుద్యమమనఁగా, నిది. అంతట జనులకు నమ్మకము కలుగును, అపుడు మీ మాట విని మీ రేమి చెప్పినను జేయుదురు.

కలకత్తాసభకైన ఖర్చులకు పోఁగా మిగిలిన దానిని క్షామనివారణార్థము జమకట్టుము, లేదా, కలకత్తాలోని గొందులు, గూడెములు మొదలగు వానిలోనుండు పేదల సాధనమును వినియోగించి సాయము చేయుము; స్మారక భవనములు మొదలైన వాని మాట దేవుఁ డెఱుఁగును. ప్రస్తుతము నా యారోగ్యము దివ్యముగా నున్నది....

దరిద్ర నారాయణసేవార్థ మిటువంటి శాఖ నొక దానిని నెలకొల్పుమని...వ్రాయుము.

...పూజకగు వ్యయము నెలకొకటి రెండు రూపాయిలు మించనీయకుఁడు. ఈశ్వర సంతానము తిండి లేక మాడుచున్నది....తులసీపత్రములతోడను జలముతోడను బూజచేసినఁ జాలును, నైవేద్యములకగు సొమ్ము పేదల యందు నెలకొనియున్న ప్రత్యక్ష దైవమున కాహార నివేదనార్థము వినియోగింపఁబడుఁ గాక—అపుడు సర్వము భగవదనుగ్రహప్రాప్తమై యొప్పును....—నీ ప్రియ సోదరుఁడు, వివేకానందుఁడు.

**103**

ఆల్మోరా, 11-7-1897.

ప్రేమాస్పద—,...ఇంతవఱకు జరిగిన పని నాకుఁ దృప్తికరముగనే యున్నది, కాని దానిని వృద్ధి నొందింపవలయును. రాసాయనిక శాస్త్రోపకరణములను భౌతిక శాస్త్రోపకరణములను గొన్నిటిని సంపాదించి, ప్రాథమికము, పరిశోధనాత్మకమునగు భౌతిక రాసాయనిక శాస్త్రములందును (Elementary and Experimental Chemistry and Physics) ముఖ్యముగా శారీరశాస్త్రమునందును (మఠసోదరులకుఁ) బాఠముల నేర్పఱచుట మంచిదని తెలిపియున్నానే—ఆ విషయమున మీరేమి చేయుచున్నదియు నాకింకను దెలియకున్నది.

వంగభాషలోని కనువదింపఁబడిన భౌతిక శాస్త్ర గ్రంథముల నన్నిటిని గొన్ని జతలను కొనవలయునని నేను సూచించితినే—దానిమాటయేమి?

ఒకేతూరి ముగ్గురు మహంతుల (మఠాధిపతుల) నెన్నుకొనవలయుననియు నందొకరు వ్యవహారశాఖను మఱి యొకరు పరిశోధనశాఖను నింకొకరు విజ్ఞానశాఖను బరిపాలింపవలయుననియు నాకిపుడు తోఁచుచున్నది.

కలకత్తాలోని బాబులు మాత్రమే మతమునకు వచ్చునట్టి జనులని వినుట నాకు విచారకరము. వారివలన లాభములేదు. మనకుఁ గావలసినవాఁడు ధైర్య సాహసా న్వితులగు యువకులు, కార్యదీక్షాపరులు, వట్టి యవివేకులు కాఁడు.

...మా హులాలో...అద్భుతముగాఁ బనిచేయు చున్నాఁడు. ఒక కుగ్రామములోనైనయుఁ గేవలము బియ్యము పంచిపెట్టుచు—వారు తమతమ శక్తిసామర్థ్యము లను గ్రమముగా వ్యర్థముచేసికొనుచున్నట్లుకనిపించుచున్నది, ఈ సాయముతోఁబా టేవిధమైన ప్రచారమును జరిగినట్లు కని పించుటలేదు. స్వయంసాహాయ్యమును జనుల కలవడఁజేయ నిచ్చో బ్రపంచైశ్వర్యమంతయు హిందూదేశములోని యొక చిన్నయూరికి సాయము చేయుటకుఁ జాలదు. మనధార్మి కోద్యమమును వైజ్ఞానికోద్యమమును ముఖ్యముగా స్వయం సాహాయ్య బోధకమై యుండవలయును. ఈ విషయమున మీరేమి చేయుచున్నారో నాకుఁ దెలియుటలేదు ఎంతసేపు 'ఇందఱు బిచ్చగాండ్రకు సాయముచేసిరి' మనుమాటయే! మనవద్దనున్న స్వల్పాదాయముతో వీలైనంతవఱకు విస్తీర్ణ

ప్రదేశమునకుఁ దోడ్పా టందుబాటులో నుండున ట్లాయాజిల్లా లలోఁ గేంద్రములను నెలకొల్పుమని... తెలియఁజేయుము.

* * *

అత్యంత సులభమైన మార్గమిది—ఒక కుటీరమును గైకొని దానిని గురుదేవుని యాలయ మొనరింపుఁడు. సాయము గోరియేకాక, పూజించుటకును జనుల నచటికి రానిండు. అచట నుదయసాయంసమయములందుఁ బురాణము జదువుచుండుఁడు. తన్మూలమున జనులకు మీరు బోధింపఁ దలఁచిన దానినంతయు బోధింపవచ్చును. క్రమముగా జనుల కభిరుచి కలుగును, ఆలయమును స్వయముగా వారే నిర్వహింతురు, కుటీరాలయము లొన్ని యేండ్లలో నొక మహా సంస్థగాఁ బరిణమింపవచ్చును. ఈమనివారణార్థము వెళ్లిన వారు ప్రతిజిల్లాలోను నిట్టి కుటీరాలయమును నెలకొల్పు నిమిత్త మొక కేంద్రస్థానము నెన్నుకోవలయును—అందుండి మన కృషియంతయు సాగుచుండును.

తనకు నచ్చినయెడలఁ బరమమూర్ఖుఁడైనను గార్యమును గొనసాగింపఁగలఁడు. కాని ప్రతికార్యమును దనకు నచ్చునట్లు—రుచించునట్లు—చేసికొనఁగలవాఁడే ధీమంతుఁడు. ఏకార్యమును హీనముకాదు. అల్పారంభములే మహాకార్యములుగాఁ బరిణమించుచుండును. రవంత మట్టి గింజయందు మహావటవృక్ష మిమిడియున్నది. లోకమందలి ప్రతివిషయమును నిట్టిదే. ఈ తత్త్వమును గ్రహించి, ప్రతి

కార్యమును నిజముగా ఘనకార్యముగా నొనర్చఁగలుగు వాఁడే ధీమంతుఁడు.

దీనజనసేవావిషయమున వంచకుల కర్ణులగువారి యన్నము చేఁజిక్కకుండునట్లు మీరు చూడవలయును. హిందూదేశము శుష్కసోమరిపోతులతో నిండియున్నను, విచిత్రము, ఆఁకలిచే వా రెన్నఁడును జనిపోరు, ఏదో వారికి దొరకుచునేయుండును. ఔమనివారణోద్యమమున నున్న ప్రతివ్యక్తికిని ఈ విషయములను దెలియఁజేయుమని... వ్రాయుము...వారు ధనము నిరర్థకముగా వ్యయింపరాదు. అధమాదాయముతో సాధ్యమైనంతవఱకు శాశ్వతకార్యమును మనము సాధింపవలయును.

ఎంతసేపు ప్రాఁతపుంతలనే పట్టుకొని ప్రాఁకులాడక, మీరిఁక స్వతంత్రమైన దారులను ద్రొక్కఁ బ్రయత్నింపవలయును—తెలిసినదా? లేనిచో నాయనంతర మంతయు విచ్ఛిన్నమై పోవును. ఉదాహరణమునకు "మనవద్దనున్న స్వల్పాదాయముతో శాశ్వత సత్ఫలములను బడయు టెట్లు?" అను విషయమును బర్యాలోచించుటకుఁగాను మీరొక సభ చేయుఁడు. ముందుగా నెల్లరకును గరపత్రములు పంపి, ప్రతివ్యక్తిని దనకుఁదోఁచిన విషయములను దెలుపనిండు, ఇటులందఱి సూచనలను గూర్చియుఁ జర్చించి, విమర్శించి, సారాంశమును నాకుఁ దెలియఁజేయుఁడు.

నా సోదరశిష్యులకంటెను నావత్సలే విశేషము సాధింపఁగలరని యాశించుచున్నానని మీరు గుర్తింపవలసి

యున్నది. నావత్సలలోఁ బ్రతివ్యక్తియు నాకంటె నూఱు రెట్లధికులు కావలయునని నాకోరిక, మీలోఁ బ్రతివ్యక్తియు వీరాధివీరుఁడు కావలయును—ఐతీరవలయునని నాయభిప్రాయము. విధేయత, సంసిద్ధత, ఉద్యమమున శ్రద్ధాభక్తులు —ఇవి మూడును మీవద్దనున్న పట్టుమున మీరు ప్రతిహస్తులై వెలయుదురు.— ఆప్తుఁడు, ఆశీర్వాదకుఁడు, వివేకానందుఁడు.

**104**

ఆల్మోరా, 28-7-1897.

స్నేహాస్పదురాలగు నోబుల్ కన్యామతల్లికి—ఇపుడీ కొలఁది పంక్తులు వ్రాయుచున్నందులకు నన్ను మన్నింపుము, పర్వతప్రదేశములనుండి సమతలములకు వెడలుచున్నాను గావున నేదేని యొకతావును జేరినంతనే వివరముగా వ్రాయుదును.

'చనవు లేకుండునట్టి నిష్కాపట్యము' (Frankness without familiarity) అనఁగా నీయభిప్రాయమేమో నాకు బోధపడుటలేదు—ప్రాచ్యుల లాంఛన మనునది లేశమును నావద్ద లేకుండునట్లు మోమోటమి విడిచి, బాలుని వలె సహజసరళరీతిని నాభావములను వెల్లడింతును. ఒక్కనాఁడైనను సంపూర్ణ స్వాతంత్ర్య తేజమున, నిష్కాపట్యమనెడి స్వచ్ఛంద వాయువును బీల్చుచు మనుట, యాహా! ఎంత బ్రహ్మానంద దాయకము! ఇదియొకటా మహోత్తమ నైర్మల్యము!

ప్రపంచమున మనమెంతసేపు లోకులకు జడిసి కార్య ములను జేయుచుందుము, జడియుచు మాటలాడుచుందుము, జడియుచునే యాలోచించుచుందుము, ఆహా! శత్రుభూమిలో మనము జన్మించియున్నాము! ప్రతివ్యక్తియుఁ బ్రత్యేకముగాఁ దన్నుఁ గనిపెట్టి చూచుటకే నియమింపఁబడిన చారుఁడో యనునట్లు కనిపించెడి యీ జడుపుగుండె విముక్తుఁడు కాఁగలిగిన వాఁడేఁడి? ఈ జడుపును — ఈ భయమును — జీల్చి చెండాడి, ముందునకుఁబోవువాని పాట్లు పరమాత్మునకెఱుక! ప్రపంచ మెన్నఁడైనను మిత్రభూమి యగునా? ఎవరు చెప్పఁగలరు? ప్రయత్నించుటయే మనవంతు.

ఉద్యమ మీవఱకే ప్రారంభమైనది, తొమ్మనివారణ మిపుడు చేయవలసిన కార్యము. అనేక కేంద్రములు నెల కొల్పఁబడినవి. ఉద్యమము — తొమ్మనివారణము, కొలఁదిగా ధర్మప్రచారమును సాగుచున్నవి. ఐన నిదియంతయు నత్యల్పమనుటకు సందియము లేదు, శిక్షణమందుచున్న వత్స లవసరము వెంబడి నాయా కార్యములకై పంపఁబడుచున్నారు. చెన్నపురి కలకత్తాలు ప్రస్తుత కార్యాంగణములు. గుడ్విన్ మహాశయుఁడు చెన్నపురిలోఁ బనిచేయుచున్నాఁడు. మఱి యొకరు కొలంబో వెళ్లినారు. నీ కీవఱకే యందియుండని యెడల మఱుసటివారమునుండి మాసకార్య నివేదిక నీకుఁ బంపఁబడుచుండును. కార్యాంగణమునుండి నేను దూరమున నున్నాను, గావునఁ జూచితివా? పని కొంచెము మెల్లఁగా సాగుచున్నది. ఐనను మొత్తముమీఁద సంతృప్తికరముగనే యున్నది.

ఇచటికి వచ్చి చేయుదానికంటె నింగ్లాండులో నుండియే నీవు మా నిమిత్తము విశేషముగాఁ గృషిచేయఁ గలుగుదువు. పేదలగు భారతీయుల నిమిత్తము నీవు మహా త్యాగ మొనరించితివి—భగవానుఁడు ని న్ననుగ్రహించుఁ గాక!

నే నింగ్లాండులో నున్నపట్టున నచటి యుద్యమము విశాసము నొందునను విషయమునఁ బూర్తిగా నీతో నే నేకీభవింతును. ఐనను యంత్రము కొంత వేగముగా నడచు వఱకును భారతదేశమును నేను విడుచుట భావ్యముకాదు; అదిగాక నేను లేకున్నను గార్యమును సాగించువా రచట ననేకులు గలరని నా నిశ్చయము. ముసల్మాను లనున ట్లల్లా సంకల్పించినయెడల నే నచటికి వచ్చుట కొలఁదినెలలలో సమకూడును....మాకు నీవు శాశ్వత ప్రేమపాత్రులవని గ్రహింపుము.—ఆశీర్వాదకుఁడు, వివేకానందుఁడు.

## 105

ఓం నమోభగవతే రామకృష్ణాయ!

ఆల్మోరా, 24-7-1897.

ప్రేమాస్పద ,...అనాథశరణాలయ విషయమున నీయాశ యములు చాలఁ జక్కనివి....అచట శాశ్వతమైన యొక కేంద్రమును నెలకొల్పుటకుఁగాను యథాశక్తిగాఁ బ్రయత్నింపుము. ... ధనవిషయమై బెంగపెట్టుకొనకు.... మొమనివారణార్థము నేను జందాలను వసూలుచేయుదును. ...కలకత్తాలోని మన మఠమువంటిది ప్రతిజిల్లాలోను

నొకటి వెలసిన నాయభీష్టము నెఱవేఱును. ప్రచార కార్య మును నిలిచిపోసీయకు, ప్రచారముకంటెను ముఖ్యమైన విషయము వేదలకు విద్యాబోధనము....

సర్వశక్తిసామర్థ్యములును నీలోనున్నవి, విశ్వాస మును బూనుము. అవి వ్యక్తము కాకపోవు...ధైర్యో త్సాహములతో నెల్లరును గృషిసాగించుచుండుటకుఁగాను భావోద్దీపకమగు లేఖల నపుడపుడు మఠమునకు వ్రాయుచుం డుము, జయ గురు దేవ!--నీప్రియసోదరుఁడు, వివేకానందుఁడు.

**106**

ఆల్మోరా, 29-7-1897.

స్నేహస్పదురాలగు నోబుల్ కన్యామతల్లికి భారతదేశ మునకు వచ్చి స్వయముగా విషయములను బరిశీలిం చుటకై నీవు నిశ్చయించుకొన్నట్లు...వద్దనుండి నిన్న నాకొక లేఖ వచ్చినది...

మనఃపూర్వకముగాఁ జెప్పుచున్నాను—భారతదేశా భ్యుదయార్థము నీవు చేయవలయు కృషి కెంతయో సదవ కాశము గలదని నా నమ్మకము. కావలసిన వ్యక్తి పురు షుఁడుకాదు, స్త్రీ; సింహబల సాహసాన్వితురాలగు స్త్రీ; ముఖ్యముగా స్త్రీలే హిందూదేశాభ్యుదయార్థము కృషి చేయవలసియున్నది.

హిందూదేశమింకను మహాస్త్రీలను వెలువడఁజేయఁ జాలదు, భారతమాత వారిని విదేశములనుండి కైకొని 'దత్తత చేసికొనవలసియున్నది.' నీ విద్యాబుద్ధులు, భావ

సంశుద్ధి, అఖండ ప్రేమానురాగములు, అన్నిటికంటెను సీ (Celtic) మనస్తత్త్వము —నివన్నియు ని న్నిపుడు సరిగా మాకుఁ గావలసిన వ్యక్తి నొనరించుచున్నవి.

ఐనను జిక్కు లనేకములు. ఇచటి జనులదుఃస్థితి, మూఢవిశ్వాసములు, దాస్యమును నిట్టివని నీ వూహింపఁ జాలవు. ఇఁక జాతివిషయకమగు విచిత్రభేదభావములతో, భయముచేఁ గానిమ్ము, తెల్లవారనిన నేవగించుకొనుచు, వారివలనఁ దీవ్రముగా నేవగించుకొనఁబడుచు, నిచట మసలు నానాగరిక స్త్రీ పురుషులనడుమ నీవు మనవలసియుందువు. దీనికిఁదోడు తెల్లవారు నిన్నుఁ గేవల విపరీతవ్యక్తిగాఁ దలపోయుచుందురు, నీ ప్రతిచలనమును ననుమానముతోఁ బరిశీలించుచుందురు.

తరువాత నిచటి శీతోష్ణస్థితి ప్రచండము, పలుతావులలో మాశీతకాలము మీవేసవిని బోలియుండును, ఇఁక దక్షిణదేశమున వేసవి సదా నిప్పులు కురియుచుండును.

ఐరోపాదేశీయసౌఖ్యముగాని, సదుపాయముగాని యిచటి పట్టణములను దాఁటినచో మచ్చునకైనను గానరాదు. వీనిని గణింపక కార్యాంగణమునఁ బ్రవేశింప సాహసించితివా, నీకు మాస్వాగతము, మనఃపూర్వకమగు స్వాగతము. నేనోయనిన, నిచటఁ గానిమ్ము, మఱెచ్చటఁ గానిమ్ము, అనామధేయుఁడను; కాని నా కే మాత్రము పరపతి యనునది యున్నను దానిని నీసేవకై వినియోగింతును.

ఈ యుద్యమమున దిగుటకుముందు నీవు బాగుగా నాలోచించుకోవలయును; నీవిందు విజయమునందఁజాల కున్నను, నీకు వినుగు జనించినను, భారతదేశ క్షేమార్థము నీవు కృషి చేసినను జేయకున్నను, వేదాంతమును నీవవలం బించినను విడనాడి వైచినను సరియే—ఆమరణము నేను నీకు బాసటయై నిల్చెదనని వాగ్దానము చేయుచున్నాను. "ఏనుఁగు దంతములు ముందునకు వచ్చునేకాని వెనుక కెన్నఁడును బోవు;"—ఇట్టివే మానవుని వచనములు. ఐన నీ వాగ్దానముతోఁబాటొక హెచ్చరిక చేయవలసియున్నది.... వారియండనుగాని, మఱెవ్వరియండనుగాని మనలక స్వశక్తి మీఁదనే నీవు నిర్భరపడవలయును.—అనేకులతోఁ దగు మాత్రము దూరమునసే మైత్రి కలిగియుండుట మేలు, స్వశక్తిపై నిర్భరపడువారి కంతయు సక్రమముగనే నడచును....మాకు నీవు శాశ్వతస్నేహస్పదురాలవని గ్రహింపుము.—భగవదేకశరణుఁడగు మీ వివేకానందుఁడు.

## 107

బేలూరుమఠము, 19 8-1897.

స్నేహాస్పద—,...మీరిరువురును హిందూదేశమునకు వచ్చుటనిన నిజముగా నాకపరిమిత సంతోషము; ఐనను మొదట మీరీ విషయమును గమనింపవలసియున్నది: పెద్ద పెద్ద ముఖ్యపట్టణములలో వినా, ఐరోపా దేశీయ సౌఖ్యముగాని సదుపాయముగాని లేక, యత్యంత మలినము, ననారోగ్య కరమునగు బిలము హిందూదేశము.

(ఇచటికి వచ్చుచో) ఆఫ్రికాఖండాంతర్భాగమునకు బయలుదేఱుచున్నారనియు నంతకంటె మేలేమైనను దట స్థించునెడల నది మీ యదృష్టమనియు భావించుకొనవల యును....—సదా మీ వివేకానందుఁడు.

## 108

## ఒక వంగదేశీయ నారీమతల్లికి

1897.

అమ్మా—...ఈ కాశ్మీరము భూతలస్వర్గము. ఇట్టి ప్రదేశము లోకమున మఱెచ్చటను లేదు. కొండలు, నదులు, చెట్లు, లతలు, మృగములు, పక్షులు, స్త్రీలు, పురుషులు —సర్వము రామణీయకమున నొండొంటిని మించుచుండును. ఇంతవఱకీ దేశమును దర్శింపనైతినే యని నా కెంతయో పరితాపము గలిగినది. తల్లీ, నీ యోగక్షేమములనుగూర్చి వివరముగా నాకు వ్రాయుము, నీకు నా యాశీర్వచనములు. సదా నీ శ్రేయోభిలాషినని నిశ్చయముగా గ్రహింపుము—విశ్వసనీయుఁడగు వివేకానందుఁడు.

## 109

శ్రీనగరము, కాశ్మీరము, 30-9-1897.

స్నేహాస్పద ,...తనలేఖలో నోబుల్‌కన్య వెలువరించిన ప్రశ్నలకు నా సమాధానము లివి :

1. ఇంచుమించుగాఁ గార్యశాఖలన్నియుఁ బని సాగించుచున్నవి, కాని యుద్యమ మింకను ప్రారంభావస్థలో నున్నది.

2. సన్న్యాసులలో ననేకులు విద్వాంసులు, విద్వాంసులుకానివారికి విద్యగఱపఁబడుచున్నది. కాని యన్నిటి కంటెను బరహితాచరణమునకు స్వార్థత్యాగ మత్యావశ్యకము కావున దానిని బలపఱచుటకుఁగాను ముందుఁగాఁ భారమార్థికసాధనల విషయమున విశేషశ్రద్ధ వహింపఁబడుచున్నది.

3. విద్యాబోధకులు: మతమునఁ జేరువారిలో ననేకులు లీవఱకే స్వయముగా విద్వాంసులైయుందురు. శీలమును బెంపొందించుచు మనవిధానము ననుసరించి వారికిఁ దగు శిక్షణగఱపుటయే మనము చేయవలసిన పని. వారిని వినయవిధేయులుగను నిర్భయులుగను నొనరించుటయే యీ శిక్షణోద్దేశము. పేదలకు మొదట జీవయాత్రకు వలయు సాయము నొనర్పవలయును, అనంతర ముత్తమ మానసికవికాసమును గలుగఁజేయవలయును—ఇదియే మన కార్యక్రమము.

కళలు, పరిశ్రమలును: తగిన మూలధనము లేమిఁ గార్యక్రమమందలి యీ భాగము మాత్రమే ప్రారంభింపఁబడఁజాలకున్నది. స్వయముగాఁ దాము తయారుచేసిన వస్తువుల నుపయోగింప భారతీయులను బ్రోత్సహింప వలయును, భారతీయ శిల్పచిత్రాదులు విదేశీయ విక్రయశాలలలో నమ్ముడుపోవుటకుఁ దగిన సదుపాయముల నరయవలయును—ఇదియే ప్రస్తుతము మన మవలంబింపఁదగిన యతి సరళమైనమార్గము. ఈ కార్యమును నిర్వహించు

నట్టివారు స్వయముగా దాము దలారులు కాకుండుట మాత్రమే కాక, యీ శాఖవలన వచ్చు నికరాదాయము నంతయు శిల్పుల యభ్యుదయార్థము వినియోగించునట్టివారై యుండవలయును.

4. విద్యనేర్చుటకు జనులు తమంతతాము వచ్చువఱకును మనమే పలుతావులందు సంచరింపవలసియుండును. పరివ్రాజకుల పారమార్థికశీలము తన్మూలమునసే విశేషముగా శోభించును.

5. సర్వజాతులందును మనధార్మికోద్యమము కార్యకారి కాగలదు. ఇంతవఱ కగ్రజాతులందుమాత్రమే మనయుద్యమము ఫలప్రదమైయున్నది. ఆయా తావులందలి మోమునివారణ కేంద్రములలోగార్యశాఖ బాగుగా బని చేయుచుండుటవలన నధోజాతులవారు క్రమముగా వశులగుచున్నారు.

6. ఇంచుమించుగా హిందువులందఱును మాయుద్యమము నామోదించుచున్నారు, కాని యిట్టికార్యములలో నాచరణపూర్వకమగు సహకారమునకు వారలవడినవారు కారు.

7. ఔను, ఆదినుండియు దానధర్మాదికమగు మాలోకహితకార్యములందు హిందూదేశములోని వివిధమత సంప్రదాయముల నడుమ మేమెట్టిభేదమును బాటించుట లేదు.....—వివేకానందుఁడు.

## 110

## ఒక యాంగ్లేయ మిత్రునకు

శ్రీనగరము, కాశ్మీరము, 1-10-1897.

ఇతరులు తమ్ము నడపునప్పుడే కొంద అత్యుత్తమముగాఁ బనిచేయుదురు. ప్రతివ్యక్తియు నాయకుఁడు కాఁజాలఁడు-జన్మసిద్ధముగా నొకానొకఁడు నాయకుఁ డగుచుండును. ఎటులైనను "బసిబిడ్డవలె నడపువాఁడు" ఎవ్వఁడో వాఁడే నాయకోత్తముఁడు. ప్రతివ్యక్తిమీఁదను నిర్భరపడియున్నట్లు పైకిఁ గాన్పించినను బసిబిడ్డఁ డింటికంతకును రాజు. ఏమైనను నామట్టునకు నాకిదియే రహస్యమని తోఁచుచున్నది....అనేకులు సానుభూతి నొందుదురు, కాని ప్రకటింపఁగలవా రేకొలఁదిమందియో. ఒకులయెడఁదనప్రేమానురాగములను, సానుభూతిని, గుణగ్రహణమును ప్రకటింపఁగలుగు శక్తియే యొకానొకనిని దనయాశయముల నితరుల కంటె విశేష జయప్రదముగా వ్యాప్తిచేయ సమర్థు నొనరించుచుండును.

కాశ్మీరమునుగూర్చి నీకు నేను వర్ణింపఁ బ్రయత్నింపను. ఈ భూతలస్వర్గమునువినా మఱి యే దేశమును విడనాడుటకైనను నే నెన్నఁడును బరితపింపలేదని చెప్పినఁ జాలును. ఇచట నొక కేంద్రమును నెలకొల్పుటకుఁగాను కాశ్మీరరాజును యథాశక్తిగాఁ బ్రోత్సహింపఁ బ్రయత్నించుచున్నాను. ఇచటఁ జేయవలసిన దెంతయో యున్నది, పరిస్థితులును నాశాజనకముగా నున్నవి.

కాని గొప్పచిక్కిది: నాయం దించుమించుగాఁ దమ యావత్ ప్రేమానురాగములను జూపు వ్యక్తులను గను చుందును. కాని నాప్రేమనంతయుఁ దిరిగి వారియందుఁ జూపరాదు, చూపితినో, ఉద్యమ మానాఁడే ధ్వంసమై పోవును. ఐనను వ్యక్తిగతదృష్టి నతిక్రమించు నుదారబుద్ధి లేనివా రట్టిప్రతిఫలమును గాంక్షించుచుందురు. అనేకులు నన్ను మనఃపూర్వకముగాఁ ద్రోహింపవలయును. ఐనను నాప్రేమ మెంతమాత్రము వ్యక్తిగతము కారాదు— ఉద్యమనిర్వహణమున కిది యత్యావశ్యకము. లేనిచో నసూయాద్వేషములును వివాదములును జెలరేఁగి యన్నిటిని జెఱచును. నాయకుఁడగువాఁడు వ్యక్తిగతదృష్టి కతీతుఁడై యుండవలయును. నీకిది బోధపడునని నానమ్మకము. ఒడుల శ్రద్ధాభక్తులను స్వప్రయోజనార్థము వినియోగించుకొనుచుఁ, దన తెలివికిఁ దాను సంతసించుచు, మానవుఁడవివేకియై యుండవలయునని నాయభిప్రాయముకాదు. వ్యక్తులయెడ గాఢమైన ప్రేమానురాగములను గలిగి యున్నను, అవసరమగుచో, బుద్ధుఁడు వచించిన చందమున, "బహుజన హితార్థము, బహుజన సుఖార్థము" స్వహస్తములతో నా హృదయమును నేను బెఱికికొనఁగలిగి యుండుటయే యని నా యభిప్రాయము. ప్రేమోన్మత్తత, కాని యందు బంధరాహిత్యము. ప్రేమ ప్రభావమున జడమాత్మగా మాఅవలయును. ఇదియే మన వేదాంతతత్త్వము. అద్వితీయమగు నాత్మనే యజ్ఞులు జడముగను విజ్ఞులాత్మగను గాంచుచున్నారు. క్రమక్రమముగా జడమున నాత్మను

దర్శింపనేర్చుటయే విజ్ఞాన వికాసము. అజ్ఞుఁ డాత్మను వ్యక్తిగాఁ గాంచును. విజ్ఞుఁడో, వ్యక్తియం దాత్మను దర్శించును. రాగద్వేషముల మూలమునను సుఖదుఃఖముల మూలమునను మనము నేర్చుకొనుచున్న గుణపాఠమిదియే...

(మరల నీయాంగ్ల మిత్రునకే)

అభిమానమువలనఁ గార్యములు చెడును, "వజ్రా దపి కఠోరాని మృదూని కుసుమాదపి—వజ్రముకంటెను గఠోరముగను గుసుమముకంటెను మృదులముగను నుండ వలయును" ఇదియే మన వ్రతము.

**111**

ముట్టీ, 10 10-1897.

ప్రేమాస్పద—, నీలేఖ యందినది, చాల సంతోషము.

ప్రస్తుతము పెద్ద కార్యక్రమమును గూర్చి నీవు చింతింప నక్క—అలేదు, ప్రస్తుత పరిస్థితులలో సాధ్యమైనదానినే చేయుము. క్రమముగా మార్గ మేర్పడును. అనాథశరణా లయము మనకావశ్యకము—సంశయింపఁ బనిలేదు. దిక్కు—లేక యల్లాడుచున్న బాలికలను మనము విడువరాదు. ఐనను, అనాథబాలికా శరణాలయమునకు మనకొక నిర్వా హకురాలు కావలయును. ఇందుకు—అమ్మ తగియున్నదని తలఁతును. లేదా, సంతానములేని వితంతువును—వయసు చెల్లిన యామెను—ఎవ్వరినైనను గ్రామములో నిందులకై నియోగింపుము. బాల బాలికలకు వేర్వేఱుతావు లుండ వలయును, సెవియరు సేనాని (Captain Sevier) ఇందులకు

ధనసాహాయ్యము చేయుటకు సంసిద్ధుఁడైయున్నాఁడు...—మీ వివేకానందుఁడు.

మఱియొక సంగతి. మహమ్మదీయ బాలురనుగూడ మీరు చేర్చుకొనవలయును, కాని వారి మతధర్మములతో మీరు జోక్యము కలుగఁజేసికోరాదు. వారి భోజనాదులకుఁ గాను ప్రత్యేకవసతుల నేర్పఱిచి, నీతిని ధైర్యసాహసములను బరహితాచరణమును వారికిఁగఱపుటయే మీరు చేయ వలయుపని. ధర్మమనఁగా నిదియే.

మీ ధర్మసూక్ష్మములను మీ సిద్ధాంత రాద్ధాంత ములను ప్రస్తుతమటుంచుఁడు.—వి.

మానవత్వము, దయ—ఇవియే ప్రస్తుతము మన దేశమునకుఁ గావలసియున్నవి. "స ఈశః అనిర్వచనీయ ప్రేమస్వరూపః—ఆ యీశ్వరుఁ డనిర్వచనీయ ప్రేమస్వరూపుఁడు." (నారదభక్తి సూత్రము.) కాని "ప్రకాశ్యతే క్వాపి పాత్రే—ప్రత్యేక వ్యక్తులందాతఁడు ప్రకాశించుచున్నాఁ" డనుటకు బదులు, "స ప్రత్యక్ష ఏవ సర్వేషాం ప్రేమరూపః—సర్వభూతములందును నాతఁడు ప్రేమరూపుఁడై వెలయుచున్నాఁ" డని మనము చెప్పవలయును. ఇంతకంటె మఱియే యితరదైవమును—మీ మనఃకల్పిత మును—మీ రారాధింపఁబోయెదరు! వేదములు, ఖురాను, పురాణములు మొదలగు తత్త్వశాస్త్రపు బలగమునంతయుఁ ప్రస్తుతము కొంతకాలమువఱకును విరామము నొంద నిండు —ప్రత్యక్ష దేవుని—ప్రేమదయా స్వరూపుని—యీరా

ధన మిపుడు నెలకొల్పఁబడవలయును. లౌకికచింతా మధు పాన మత్తుల ప్రలాపములను విని మీరు జడియకుఁడు. "అభీరభీఃన్ నిర్భయులు కండు!"— వారు మానవులు కారు, కీటకములు! హిందూ బాలురను, మహమ్మదీయ బాలురను, క్రైస్తవ బాలురను—మఱియెవ్వరిని గానిండు —చేర్చుకొనుఁడు. కాని తొందరపడక మెల్లఁగాఁ బని సాగింపుఁడు—వారియన్న పానములు కొంచెము వేర్వేఱుగా నుండునట్లు మాత్రము చూడుఁడని నా యభిప్రాయము. వారికి మతధర్మములందలి విశ్వజనీనాంశములనే బోధింపుఁడు.—వి.

ఈ విషయమున మీ రున్మత్తులు కావలయును, ఈ యున్మాదముచే జనులను మీరు వశపఱుచుకొనవలయును! ఇదియే జీవితపరమార్థము. గురుదేవుని నామమును బ్రచారము చేయుఁడు, అతని బోధలు లోకమున దశదిశలందును మూలమూలలందును వ్యాపింపవలయును. అప్రమత్తులై యుండుఁడు. మీ నిత్యకృత్యములలో, మీ యంతరంగమున నీ మంత్రమును బురశ్చరణ మొనర్చుకొనుచుండుఁడు. —మీ వి.

**112**

రావల్‌పిండి, అక్టోబరు, 1897.

మహాశయ—...సరిగా మీరిపుడు చేయవలసిన పని చేయుచున్నారు. ప్రకటింపుఁడు, ప్రకటింపుఁడు, మీ శక్తి సామర్థ్యములను! యావజ్జీవము నిద్రయేనా? కాలము పరుగిడుచున్నది. సెభాసు! ఇదియే పద్ధతి!

మీరు ప్రకటించిన మంజరికిఁగాను మీకనేక వంద నములు—చిన్న పొత్తమైయుండుటచేఁ గిట్టుబడి యుండ దేమోయని నాభయము....కిట్టుబడి యుండనిండు, ఉండక పోనిండు,—లోకమున దానిని వ్యాప్తి కానిండు, సంకో చింపకుఁడు. దీనివలన మీకనేక భూషణలును వానికి మించిన దూషణలును గూడఁ గలుగును—అదియేగదా లోకుల ధోరణి!

ఇదియే తరుణము.—భగవదేకశరణుఁడు, మీ వివేకానందుఁడు.

## 113

## వంగదేశీయురాలగు నొక శిష్యురాలికి

లాహోరు, 15 11-1897.

అమ్మా—కరాచీ వచ్చి నిన్నుఁ జూడవలయునని మనఃపూర్వకముగా వాంఛించుచున్నను, అవకాశము గాన్పింప కున్నందులకుఁ జాలఁ జింతించుచున్నాను....

మాత్రపిండ సంబంధమైన బాధలనుబట్టి చూచిన, నేను జిరకాలము జీవింతు ననుకొనఁజాలను. కలకత్తాలో నొకమఠమును నెలకొల్పవలయునని యిప్పటికిని నా కోరిక, ఇంతవఱ కా విషయమై యేమియుఁ జేయఁజాలకున్నాను. మన దేశీయులు మఠమున కింతవఱకుఁ జేయుచుండిన యల్ప సాహాయ్యము కూడ నిటీవల విరమించినాడు. ఇంగ్లాండు నుండి కావలసినంత డబ్బు తీసికొని వచ్చియున్నానని వారి యభిప్రాయము!! వీనియన్నిటికంటెను విశేషము, నేను

పాశ్చాత్యదేశములకు వెళ్లి యుండుటచే, రాసమణివనమున కధికారులు నన్ను రానీయరు, కావున నీయేఁడు శ్రీరామ కృష్ణుని జన్మదినోత్సవము జరుపుట యసంభవము!!...తల్లీ! చింతింపకు. మిమ్ముల నెవ్వరిని, ఎన్నఁడును, నేను మఱువను. కాని, కర్తవ్యమును మొదట నిర్వహింపవలయును గదా. కలకత్తాలో మఠము నెలకొల్పఁబడినంతనే నామనస్సు కుదుటఁబడును. దేని నిమిత్తము యావజ్జీవమును బడరాని పాట్లు పడితినో, యట్టికార్యము నాయనంతరము సమసిపోదని మఠస్థాపనానంతర మాశింపఁగలుగుదును....ఆశీర్వచనములు.—విశ్వసనీయుఁడగు మీ వివేకానందుఁడు.

## 114

## శ్రీరామకృష్ణ సందేశామృతము (Gospel of Sri Ramakrishna) అను గ్రంథమునుగూర్చి 'ఎమ్' అను మహానీయునకు

డెట్రాయిట్, 24-11-1897.

మహాశయ—, మీ రెండవసంపుటమునకుఁగాను మీ కనేకవందనములు. అది నిజముగా నద్భుతముగా నున్నది. పోకడ పూర్తిగా స్వతంత్రము, మీ రొనరించు రీతిని రచయిత మానసముచే నణుమాత్రమును గలుషితముగాకుండునట్లు మహానీయుఁడగు నాచార్యుని జీవితము లోకమున కింతవఱ కెన్నఁడును బ్రదర్శితముకాలేదు. నవ్యనూతనము, సునిశితము, అటులయ్యును నతిసరళము, సుబోధమునై భాషావర్ణనాతీతమై యొప్పుచున్నది.

ఇది నా కెంతటి మోదము నొనఁగూర్చినదో తెలుపఁ దగు పదములు నాకు దొరకకున్నవి. దీనిని జదివి నిజముగాఁ బారవశ్యము నొందితిని. విచిత్రముకాదా? మన గురుదేవుఁడు పఙ్క్తి విలసితుఁడు — అతినూతనమార్గావలంబకుఁడు; మనలోఁ బ్రతివ్యక్తియు భావములందేమి, క్రియలందేమి, నూతనమార్గావలంబకుఁడు కావలయును, లేనిచో లాభము లేదు. మాలో నెవ్వరును నాతని జీవితము నింతవఱ కెందుచే రచింపఁ బ్రయత్నింపలేదో నాకిపుడు బోధపడు చున్నది. ఈ మహాకార్యము మీ కుద్దిష్టమైయున్నది. గురుదేవుఁడు నిజముగా మీ దండనున్నాఁడు. మీకు నాప్రేమపూర్వకనమస్కార పరశ్శతము—వివేకానందుఁడు.

మఱియొకమాట. సోక్రటీస్ (Socrates) సంభాషణ లన్నియు ప్లేటో (Plato) మయము; మీరు పూర్తిగా దాఁగుకొనియున్నారు. విశేషము, రచనమునందలి కావ్యాంశము (Dramatic Part) దివ్యసుందరముగా నున్నది; ప్రాచ్యులకును బాశ్చాత్యులకును నెల్లవారికిని హృదయంగమమై యొప్పును.

## 115

## ఒక వంగదేశీయ మహిళామణికి

వైద్యనాథము, 3-1-1898.

అమ్మా—నీ లేఖలో నతిముఖ్యమైన కొన్నిప్రశ్నలు వెలువఱిచితివి. చిన్న లేఖలో వాని కన్నిటికిని సమాధానించుట

దుర్లభము, ఐనను సాధ్యమైనంతవఱకు సంగ్రహముగాఁ దెలిపెదను.

(1) బలాత్కారముగా సంఘములో నొకయాచార మును ప్రవేశపెట్టుటకు ఋషికిఁ గానిమ్ము, మునికిఁగానిమ్ము —అధికారము లేదు. పరిస్థితులనుబట్టి యావశ్యకమైనపుడు సంఘమే ప్రత్యేకమగు కొన్నియాచారముల నవలంబించు చుండును. ఋషులు కేవలము వానిని స్మృతులలో లిఖించి నారు. భావికాలమున హానికరమగుఁగాక,—ఆత్మరక్షణ మున కావశ్యకమగు నుపాయములను మానవుఁ డవలం బించునట్లు తాత్కాలికోపాయములచే సమాజము తఱుచుగా రక్షణమందుచుండును; తాత్కాలికముగా సమాజమున కివి క్షేమకరములయ్యుఁ గాలక్రమమున మహోపద్రవ హేతువు లగుచుండును.

ఉదాహరణమునకు దేశమందలి స్త్రీపునర్వివాహ నిషేధమును గైకొందము. ఏ దుర్మార్గులో, ఋషులో, ఈ శాసనమును దెచ్చిపెట్టిరని తలఁపకుము. స్త్రీలను బూర్తిగాఁ దమ యధీనలను జేసికొనవలయునను పురు షుల యిచ్ఛ యటుండ, నాఁటి సాంఘికావశ్యకత వారికిఁ దోడ్పడనిదే వా రెన్నఁడును నట్టి నియమముల నేర్పఱుపఁ గలిగియుండెడివారుకారు. ఇందు ముఖ్యముగా గమనింప వలసిన విషయములు రెండు.

(అ) స్త్రీపునర్వివాహములు శూద్రులలో (అధో భూతులందు) జరుగుచున్నవి.

(ఆ) అగ్రజాతులలోఁ బురుషులసంఖ్యకంటె స్త్రీల సంఖ్య హెచ్చుగా నుండును.

ఇట్టిపరిస్థితులలో విధిగాఁ బ్రతిబాలికకును వివాహము చేయవలయునన్నచో, నొకబాలిక కొక భర్త దొరకుటయే దుర్లభము. ఇఁక నొక్కొకతె కిద్దఱు ముగ్గురమాట చెప్పనేల? అందుచే సంఘ ముభయులలో నొకరికిఁ బ్రాతికూల్యము గల్పించినది—అనఁగా నొకసారి పెండ్లియైన స్త్రీకి రెండవ వివాహమున కొప్పుకొనలేదు. ఒప్పుకొనినచో, నొక స్త్రీకి భర్త దొరకకుండఁబోవును. ఇఁక స్త్రీల సంఖ్యకంటెఁ బురుషులసంఖ్యయే హెచ్చుగానుండు జాతులలో నీ బాధ లేకుండుటచే స్త్రీపునర్వివాహము లందు జరుగుచున్నవి. పాశ్చాత్యదేశములలోఁగూడఁ గన్యలకు భర్తలు దొరకుట నానాఁటికిఁ గష్టసాధ్యమగుచున్నది.

వర్ణవ్యవస్థయొక్కయు నితర సాంఘికవ్యవస్థలయొక్కయు విషయముకూడ నిట్టిదే.

అందుచే నేసాంఘికాచారమునైనను మార్పవలయునన్నచో మొట్టమొదట నది యెంతవఱ కావశ్యకమో కనుఁగొనవలయును. అప్పుడు దానిని మార్చినయెడల నా యాచారము దానియంతటదియే యంతరించును. అంతేకాని యూరక ఖండనమండనములవలన నేమియుఁ బ్రయోజనములేదు.

(2) 'సాంఘిక నియమములు ప్రజాభ్యుదయమునకై యేర్పఱుపఁబడినవా, లేక సంఘమే యీ నియమముల

నిమిత్త మేర్పడినదా?' యనున దిపుడు వెలువడు ప్రశ్న. అనేకులు (మొదటిరీతిని) ఔనందురు, కొందఱు మఱల (రెండవరీతి నవలంబించి) కాదని చెప్పవచ్చును. ఇతరుల కంటె బలవంతులై మెల్లగా వారిని వశపఱుచుకొనుచు గొందఱు శక్తిచేతనో, యుక్తిచేతనో, స్వకార్యములను సాధించుకొనుచుందురు. ఇదియే సత్యసమ్మతము, న్యాయము నగుచో, అజ్ఞులకు స్వాతంత్ర్యమిచ్చుట హానికరమనుట కర్థ మేమి? మఱియు స్వాతంత్ర్యమనగా నేమి?

ధనాదులను మీరు నేను బంచుకొని యనుభవించుట కెట్టి యాటంకము నుండరాదనికాదు, స్వాతంత్ర్య మను పద మున కర్థము, కాని యితరుల కెట్టి హానియుఁ గల్గింపకుండ మన శరీరమును బుద్ధిని సంపదను వినియోగించుకొనుటకు మనకు సహజమైన యధికారము కలదు. మఱియు ధన విద్యాజ్ఞానములను బడయుటకు సంఘమునందలి ప్రతివ్యక్తి కిని సమానమైన యవకాశముండవలయును. అజ్ఞులకును బేదలకును స్వాతంత్ర్య మిచ్చినచో, ననగా శరీరము, సంపద మొదలైనవానిని యధేష్టముగా వినియోగించుకొననిచ్చినచో —శ్రీమంతుల బిడ్డలవలెనే వారి బిడ్డలకును విద్యాభ్యాసా దుల కవకాశమున్నచో— వారు పెడదారి త్రొక్కుదు రనియు దుర్మార్గులగుదురనియుఁ గొంద ఱందురే— వాస్త వమా? యని మరియొక శంక. ఇట్లు చెప్పువారు సంఘ శ్రేయోభిలాషులో, స్వార్థపరాయణులో, గమనింపుఁడు. "అందఱు పల్లకినెక్కిన మోయువారెవరు?" — "జనసామా

న్యమునకు విద్యనేర్పిన నీక మనకు సేవచేయు వారెవరు?'' అని యాంగ్లదేశమునను ననేకులు శంకించుచుండఁగా వింటిని.

పదుగురు ధనికుల భోగముల నిమిత్తము లక్షలకొలఁది మంది స్త్రీలను బురుషులను 'అలో లక్ష్మణా' యనుచు, నజ్ఞానాంధకార పంకమునఁ గూలఁబడియుండనిండు, — కారణమేమన, వారికి విద్యాసంపదలు చేఁజిక్కినచో సంఘ మంతయుఁ దలక్రిందై పోవును!

సంఘమనఁగానేమి? జనసామాన్యమా, లేకమీరు, నేను, అగ్రజాతులయందలి మఱి యేపదిమందియునా?

మఱియు నొకవేళ రెండవ పక్షమే యథార్థమను కొన్నను, ''ఇతరులను నడపుచున్నవారము మనము'' అను కొనుట యర్థరహితాహంభావము. మనమేమి సర్వజ్ఞులమా? ''ఉద్ధరేదాత్మనాత్మానమ్ — ప్రతివ్యక్తియుఁ దన్నుఁదానే యుద్ధరించుకోవలయును.'' సర్వవిధములను స్వాతంత్ర్యము, అనఁగా ముక్తియే మానవుని మహోత్తమలాభము. శారీరికముగను మానసికముగను నాధ్యాత్మికముగను స్వయముగా ముక్తిమార్గమునఁ జరించుచుఁ, బరులకును నంధులకుఁ దోడ్పడుటయే మానవుని పరమపురుషార్థము. ఇట్టి స్వాతంత్ర్యమునకుఁ బ్రతికూలములగు సాంఘికవిధులను శీఘ్రముగా నిర్మూలింపవలయును. స్వాతంత్ర్యాభివృద్ధి నొనఁగూర్చునట్టి సంప్రదాయములనే ప్రోత్సహింపవలయును.

అసాధారణ గుణసంపద లేవియులేని యొకానొకరి యెడఁ బ్రథమదర్శనమునసే మనము ప్రేమబద్ధులమైనచో,

అందులకుఁ గారణము పూర్వజన్మ సంసర్గమని మనదేశ మందలి విజ్ఞులు చెప్పుదురు.

సంకల్పమునుగూర్చి నీ వడిగిన ప్రశ్న నాకు నచ్చినది—అది తెలియఁదగిన విషయమే. ప్రత్యేకమైన సంకల్ప పరిణామమునకే యిచ్ఛయని పేరు: కావున నేయిచ్ఛానాశనముతోఁబాటు నిశ్చయముగా సంకల్పనాశనమును గలుగునో, యట్టి యిచ్ఛానాశనమే సమస్త మత ధర్మములకును బరమార్థము....

ఆరంభావస్థలో శిష్యుఁడు గురునిరూపమును ధ్యానింప వలయును. క్రమముగా, ఆరూపము నిష్టదేవతయందు లయమొనరింపవలయును....

మానవునియందు దేవత్వము నారోపించుట దుర్లభమే, కాని పలుసారులు ప్రయత్నించుటచే నిందు తప్పక విజయము నందవచ్చును. తనకుఁ దెలిసినను దెలియకున్నను, ప్రతిమానవునియందును దేవుఁడు కలఁడు; 'ప్రేమభక్తి' వానియందలి దేవత్వమును బ్రకాశిత మొనర్చితీరును.—చిర శ్రేయోభిలాషి, వివేకానందుఁడు.

**116**

ఆల్మోరా, 20-5-1898.

ప్రేమాస్పద—,...కర్తవ్యమనుదాని కంతు లేదు, లోక మత్యంత సారభూయిష్ఠము.

ధైర్యోత్సాహవంతుఁడవై యుండుము. "నహి కల్యాణకృత్ కశ్చిత్ దుర్గతిం తాత గచ్ఛతి—వత్స!

శుభ మొనరించువాఁ డెన్నఁడును దుర్గతి నొందఁడు."
(గీత,)...—సదా మీ వివేకానందుఁడు.

## 117

## నైనిటాలులోని యొక మహమ్మదీయునకు

ఆల్మోరా, 10 6-1898.

ప్రియమిత్రునకు—మీ లేఖయందలి విషయములు విశేష
ముగా నామోదింపఁదగినవి; మన మాతృదేశక్షేమా
ర్థము భగవంతుఁడు మెల్లఁగా నద్భుతసంఘటనలను గలుగఁ
జేయుచున్నాఁడు. మనము వేదాంతమతమన్నను మఱి యే
మతమన్నను, అద్వైతమే సమస్త మతతత్త్వములకును దుది
మాట, సమస్త మతసంప్రదాయములను ప్రేమతో లక్ష్యించు
టకుఁ దగిన యద్వితీయస్థానము. ఇదియే విజ్ఞానవంతమగు
భావి మానవకోటి మత మగునని మా నమ్మకము.
హీబ్రూలకంటెను నరబ్బులకంటెనుగూడ పూర్వులైన
హిందువు లితర జాతులకంటె ముందుగా నీ సిద్ధాంతమునకు
వచ్చినందులకుఁ బ్రశంసనీయులు కావచ్చును; ఐనను సమస్త
మానవకోటిని దన యాత్మగనే కాంచునట్టి యనుష్ఠానా
ద్వైతము హిందువుల నడుమ సార్వజనీనముగాఁ బెంపొంద
వలసియున్నది.

ఇఁకఁ బ్రత్యక్ష వ్యావహారికజగత్తునఁ జెప్పఁదగినంత
వఱకే మతావలంబులైనను నీ సమత్వము నెన్నఁడైనను
సమీపింపఁగలుగుచో—సర్వసాధారణముగా నిందలి తత్త్వ

మును—అంత రార్థమును—హిందువులు ప్రహిం చునట్లు ప్రహింపక యేమి యనుకొందము—వారు మతెవ్వరునుగారు, ఒక్క యిస్లాము మతావలంబులేయని మా యనుభవమును బట్టి తోఁచుచున్నది.

కావున వేదాంత సిద్ధాంతము లెంత యోగ్యమైన వియు నద్భుతమైనవియు నగుఁగాక, అనుభవసిద్ధమగు నిస్లాముయొక్క తోడ్పాటులేనిదే జనబాహుళ్యమునకుఁ గేవల నిరుపయోగములని మా నిశ్చితాభిప్రాయము. బైబిలునకును ఖురానునకును వేదములకును నతీతమగు గమ్యమును మానవకోటికిఁ జూపుటయే మా యభిమతము; ఐనను బైబిలును ఖురానును వేదములను సమన్వయించుట చేతనే యీ కార్యమును సాధింపవలసియున్నది. మతము లన్నియు నేకధర్మమును నానావిధములుగా వ్యక్తీకరించు చున్నవని మానవకోటికి బోధింపవలయును. అపుడు ప్రతి వ్యక్తియుఁ దన కత్యంత మనుకూలించు మార్గము నెన్ను కొనఁగల్గును.

హిందూమహమ్మదీయమహామత సమ్మేళనమే—వేదాంతధీశక్తి యిస్లాము శరీరపాటవముతో సంయోగ మొందుటయే—యెన్నఁటికైనను మన మాతృదేశాభ్యుదయోపాయము.

ఈ యల్లకల్లోలమునుండియు నీ వివాదములనుండియు భావిభారతవర్షము వేదాంతవైభవముతోడను, నిస్లాముమత శరీరదార్ఢ్యముతోడను పరిపూర్ణప్రభాకలితమై, యప్రతి

హత్తమై వెలువడు చందమున నామనోవీధిని భాసించు చున్నది.

మానవాభ్యుదయమునకు, ముఖ్యముగా మన వేద భారతీయుల—నిరు వేదభారతీయుల — యభ్యుదయమునకు, భగవానుఁడు మిమ్ము మహాసాధనభూతునిఁ జేయుఁగాతమని నిరంతరము ప్రార్థించు మీయాప్తుఁడు, వివేకానందుఁడు.

**118**

కాశ్మీరము, 25-8-1898.

స్నేహాస్పద—,...పరమేశ్వర నిర్మిత ప్రపంచమందలి మహోజ్జ్వల దృశ్యముల నడుమ—భూమి, భూరుహములు, మానుషము, హిమము, మానవాకృతులు మున్నగు వానిమూలమున జగదీశ్వర సౌందర్యమును—బాహ్యము గనే కానిమ్ము—ప్రకటించుచుఁ బ్రకృతిసీమంతిని విహారము సలుపు తావులందు—మనోహరమగు జీలమ్‌నదీ తోయములలో, నానివాసమగు నావయం దటునిటు మెల్లఁగాఁ దేలి యాడుచు,—'నా' యనునది, తుదకొక లేఖినిజైనను, లేకుండ, ఎపుడెచట ననుకూలించునో యపుడచటఁ గుడుచుచు, రెండునెలలుగా సోమరినై, సాక్షాత్తు రిప్ వాన్ విన్‌కిల్ (Rip van Winkle) న కాదర్శప్రాయుఁడనై మనుచున్నాను!...

మితిమీఱి పనిచేయుచు మనశ్శరీరములను బాడుచేసి కొనకుము. దానివలన లాభములేదు; "కర్తవ్యమను

మధ్యందిన మార్తాండుఁడు తన ప్రచండకిరణములచే మానవాత్మను దహించుచున్నాఁడు" అని సదా మది నుంచుకొనుము. కర్తవ్యాచరణమనునది శిక్షారూపమున, సాధనరూపమునఁ, గొంతవఱ కావశ్యకమే, అట్టిపైన నది పీడకల. మనము తోడ్పడినను, దోడ్పడకున్నను సరియే, ప్రపంచము సాగుచునే యుండును, ఆఁగిపోదు. భ్రాంతిమతులమై మనమే మనశ్శరీరములను బాడుచేసికొనుచుందుము. "లోకులు తనయెడ సలుపు ప్రతి దుష్కార్యమునకును లోఁబడుచు, వారిని బాడుచేయునట్టి స్వార్థరాహిత్యము" మితి మీఱిన దురభిమానము కాని మఱియొకటికాదు. మన స్వార్థరాహిత్యముచేఁ బరులను స్వార్థపరులను జేయ మనకధికారములేదు; కలదా?...—మీ వివేకానందుఁడు.

## 119

బేలూరుమఠము, 15-12-1898.

ప్రేమాస్పద—,...జగన్మాతయే మనకండఱకును మార్గదర్శకురాలు; ఏమి జరిగినను, జరుగనున్నను నామె నియమాధీనమే....—మీ వివేకానందుఁడు.

## 120

వైద్యనాథము, 29-12-1898.

అభిన్నహృదయ—,...ఊరక కాలయాపన చేయుచు బలవంతముగానైనను విశ్రాంతి నొంద యత్నించుచున్నాను. ...—సదా నీ ప్రియపుత్రుఁడు, వివేకానందుఁడు.

**121**

బేలూరుమఠము, 11-4-1899.

ప్రీతిభాజన—,...రెండేండ్ల శరీరరుగ్మత నాయిరువదేండ్ల యాయువును హత మార్చినది. కాని యాత్మ మాఱదు, మాఱునా? ఈ వెట్టియాత్మారాముఁ డింకను భల్లూకపుఁ బట్టుతో నొక్కఁ జేభావము నంటిపట్టుకొనియున్నాఁడు.... —మీ వివేకానందుఁడు.

**122**

రిజ్లీ, సెప్టంబరు, 1899.

ప్రేమాస్పద—,...అల జగన్మాత కెఱుక, నన్నుఁ గూర్చి నేఁ జెప్పవలయున దిదియే....—మీ వివేకానందుఁడు.

**123**

న్యూయార్క్, 15 11-1899.

స్నేహాస్పద—,...మొ త్తముమీఁద శరీరస్థితినిగూర్చి నే నాందోళన మొందవలసిన దేమియు లే దనుకొందును. నాడీదార్ఢ్యముతోఁగూడిన యిట్టి శరీరమే యొక్కొక్కప్పుడు దివ్యగానము నాలపించుటకును మఱియొకప్పుడంధకారమున మూలుగుటకును సరిగాఁ దగిన సాధనము. ...—మీ వివేకానందుఁడు.

**124**

రిజ్లీ, 18-11-1899.

ప్రియవర—,...నీవు వ్యాకులచిత్తుఁడవై యున్నట్లు తోఁచుచున్నది. చింతింపకు, ఏదియుఁ గలకాలము ఉండఁబోదు. ఏమైనను సంసారము శాశ్వతముకాదు. ఇందులకు నాకుఁ

జాల సంతోషము. లోకమున నుత్తమోత్తములును ధీరాగ్రేసరులును బాధపడవలసివచ్చుచుండును—ఐన ననేక యుగముల పర్యంతము, సాధ్యమగుచో లోకము చక్కఁబడు పర్యంతము, ఇహమున—ఈ సంసార స్వప్నమును భేదించు టకై నను—ఇది యొకసాధన. ప్రసన్న చిత్తుఁడనై యున్న తఱి నేను నాబాధల కానందించుచుందును. ఎవరొయొక రిచట బాధపడవలయును: ప్రకృతి సాగించు మహాయజ్ఞ ముస నావంతు వచ్చినందులకు నాకానందము.—మీ వివేకానందుఁడు.

**125**

లాస్ ఏన్జలిస్, 6-12-1899.

స్నేహాస్పద—, ఆఱువతేదినాఁటి నీలేఖ యందినది, కాని నాయదృష్టమున నింకను ఏమార్పును గలుగలేదు. మార్పు మంచిదనియేనా నీ యభిప్రాయము? ఈ విధముగా దుఃఖానుభవము నామోదించుటనే కొందఱికైనజము. స్వదేశీయుల నిమిత్తము నేను తాపత్రయపడియుండనిచో మఱి యెవ్వరి నిమిత్తమో తాపత్రయపడియుందును, సందియము లేదు. ఇది కొందఱి మార్గము—అని నాగట్టినమ్మకము. మనమందఱము సౌఖ్యమును గోరుదుము, నిజమే, కాని కొందఱు దుఃఖానుభవమున సుఖమందుచున్నారనుట—విచిత్రము, కాదా? ఏనను బాధలేదు. కాని సుఖదుఃఖములు రెండును గూడ సాంక్రామికములే. తానే భగవంతుఁడైనచో రోగమునకు బదు లారోగ్యమును సాంక్రామికముగాఁ జేసి యుందునని ఇంగర్‌సాల్ (Ingersoll) ఒకప్పుడు చెప్పినాఁడు,

అధికముగాఁ గాకున్న తుల్యముగానైనను నారోగ్య మనారోగ్యమంతటి సాంక్రామికమేయని, పాప మాతఁ డెఱుఁగఁడు! ఇదియే ప్రమాదము. లోకమున నేను సుఖినైయున్నచో బాధలేదు; దుఃఖితుఁడనైయున్నను బాధలేదు, —ఇతరులకుమాత్ర మది సంక్రమింపరాదు. ఇదియే గొప్ప నేరిమి. ప్రవక్త—ఆచార్యుఁడు—లోకులస్థితినిగూర్చి పరితాపపడ నారంభించినంతనే మొగము ముడుచుకొని గుండెలు బాదుకొనుచు, నిఁక బ్రతివారితోడను, ''చేదు మేయుఁ'' డనియు, ''బూడిదె బుస్సన్నలుకం'' డనియుఁ, ''బెంట కుప్పలపైఁ గూర్చుండుఁ'' డనియు, ''మూలుగుఁ'' డనియు, ''విలపింపుఁ'' డనియు బోధింప నారంభించును!—ఇట్టి వారందఱును దోషభూయిష్ఠులని నాకుఁ దోఁచుచున్నది. ఔను. దోషభూయిష్ఠులే. లోకుల భారమును నీతలపైఁ బెట్టుకొన సీవు సంసిద్ధుఁడవైనఁ దప్పక పెట్టుకొనుము. కాని నీమూలుగులను శాపములనుమాత్రము మాకు వినఁబడనీయకుము. నీబాధలచే మమ్ము భయపెట్టకు, భయపెట్టితివా, మాభారములన్నిటితో మేమే నీకంటె మేలైనవారమని భావింపఁగలము. నిజముగా లోకుల భారమును దాను వహించువాఁడు వారల నాశీర్వదించి తన దారిని దాను బోవును, లోకమునఁ జెడుగు లేదని కాదు, కాని దానిని దాను స్వయముగా, ఇచ్ఛాపూర్వకముగాఁ దన మూఁపున వహించుచున్నాఁడు కావున నాతఁడు నిందాపూర్వకముగాఁ గాని, ఖండనపూర్వకముగాఁగాని, యొక్క మాటనైనను

బలుకఁడు. "ఆనందించుచుఁ దనదారిని బోవలయువాఁడు" రక్షకుఁడుకాని రక్షితుఁడుకాఁడు.

ఇదియే నేటి యుదయము నేను బొందిన మనోవికాసము. ఈ వికాసము నా హృదయాంతర్గతమై, నాకుఁ దోడు నీడయైయున్నఁ జాలును.

రండు, దుఃఖభారమునఁ గ్రుంగుచున్న మీరు మీ భారమంతయు నాపై నిడి, మీ యిచ్చవచ్చినట్లుచేసి సుఖించుచు, నా మనుగడమాటయే పఱచిపొండు. మీరు నాకు శాశ్వత ప్రేమ పాత్రులని గ్రహింపుఁడు.—మీ తండ్రి వివేకానందుఁడు.

**126**

12-12-1899.

**అమ్మా**—మీ యభిప్రాయమే సరియైనది; నేను క్రూరుఁడను, నిజముగా నతిక్రూరుఁడను. కాని మార్దవమనునది యేమైనను నావద్ద గాన్పించిన, అది నాదోషము. అది యింకను స్వల్పముగా, బహు స్వల్పముగా నుండియుండవలెనని కోరెదను—అది నా దౌర్బల్యము—ఆహా! నా బాధలన్నియుఁ దన్మూలమునవే....నా వత్సలయెడఁ గతినవాక్కుల నుపయోగించుచున్నందులకుఁ జాల చింతిలుచున్నాను, కాని లోకమున మఱి యే యితరులకంటెను నేను వారిని విశేషముగాఁ బ్రేమింతుననను సంగతియు వా రెఱుఁగుదురు. నాకు దైవసాహాయ్య ముండియుండవచ్చును—నిజమే, కాని, యాహా! ఆ దైవసాహాయ్యమునఁ బ్రతిలేశమును నా రక్త మాంసములను బలిగా గ్రహించినది!! అట్లు కానియెడల

విశేషముగ సంతసించెడివాఁడను, విశేషదార్ఢ్యము గలిగి యుండెడివాఁడను. వర్తమాన పరిస్థితులు నిజముగా నతి విషాదకరముగాఁ దోఁచుచున్నవి, కాని నేను యోధుఁడను, రణరంగమున యుద్ధమొనర్చు మరణింతును—అధైర్య పడను—అందువలననే నా వత్సలను జూచి వెట్టియా వేశముఁ జెందుచుందును. పోరాడుఁడని నేను వారికిఁ జెప్పను, కాని నా పోరాటమున కడ్డుపడకుఁడని మాత్రము చెప్పుదును.

...గొప్ప తప్పిదములు చేసియున్నాను, కాని యవి యన్నియు మితిమీఱిన ప్రేమమూలమునసే సంభవించినవి. ఇస్సీ! ప్రేమ మెంత నింద్యమో! అసహ్యమో! భక్తియను నది నాకు లేకుండిన నెంత బాగుండెడిదోకదా! నిశ్చయముగా! శాంతచిత్తుఁడను గణనాత్ముఁడను నగు నద్వైతియై యుండిన నెంత మేలై యుండెడిదోకదా! సరి, యీ జీవితము గడచినది; ముందుజన్మమునఁ బ్రయత్నింతును. నామిత్రులకు నావలన నాశీస్సులకంటె విశేషముగా బాధయే సంప్రాప్తమైనదని ముఖ్యముగా నిపుడు విచారించుచున్నాను. నే నన్వేషించుచున్న శాంతి—ప్రశాంతి—నా కెన్నఁడును జిక్కలేదు.

పెక్కేండ్లక్రితము హిమాలయములకు, అటనుండి ఋషుల రాకుండు సంకల్పముతో వెళ్లినాను; నా సోదరి యాత్మహత్యచేసికొనినది, ఆవార్త నాచెవినిఁ బడినది, హృదయదౌర్బల్యము ప్రశాంతినొందు నాయవకాశమును

గంగపాలు చేసినది!! నా ప్రేమాస్పదులకుఁ దోడ్పడుమార్గము నన్వేషించు నిమిత్తము హృదయదౌర్బల్యమే నన్ను భారత దేశమునుండి బయటికిఁ దఱిమినది, ఇపు డిచట నున్నాను! శాంతిని బడయఁ బ్రయత్నించియున్నాను, కాని భక్తికిఁ దావలమగు హృదయము నన్ను దానిని గననీయకున్నది. ఎంతసేపు పోరాటము, వేదన; వేదన, పోరాటము! కానిమ్ము, ఇది నావిధి కావున నెంత త్వరితముగా సమాప్తమైన నంతమేలు. లోకులు నన్ను "ఎంత తోఁచిన నంత చేయువాఁడు" అందురు, కాని పరిస్థితులను గమనింపుఁడు!!! నాయం దింతటి ప్రేమానురాగములుగల మీకు, అఖండ దయామయురాండ్రగు మీకు, నావలన బాధ కలిగినదని చాల చింతించుచున్నాను. ఐనదేదో యైనది. ఇఁక సమస్యను బరిష్కరింతును, లేదా, తత్ప్రయత్నమునఁ బ్రాణములు విడుతును.—సదా మీ పుత్రుఁడు, వివేకానందుఁడు.

మఱియొకమాట....మీ లేఖ యందినపిమ్మట నే నిపు డెంతో యుల్లాసముగా నున్నాను, అనేకసంవత్సరములుగా నిట్టి యుల్లాసమును—సంతోషమును—బొంద లేదు—"వా గురుకి ఫతె!"* ఔను, ప్రపంచ మెదురై రానిండు, పాతాళ మెదురై రానిండు, దేవత లెదురై రానిండు, జగదీశ్వరినే రానిండు. నేను బోరాడెదను, విడువను. స్వయముగా భగవానునితోడనే పోరాడుటచే రావణుఁడు మూడుజన్మములలో ముక్తుఁడైనాఁడు! జగ

* అనఁగా, "జయ గురుదేవ!" యని భావము.

దీశ్వరితోఁ బోరాడుట మహోత్కృష్టముగదా,...—
వివేకానందుఁడు.

127

లాస్ ఏన్జలిస్, 23-12-1899.

స్నేహాస్పద—,...ఏమైనను నే నారోగ్యముగనే
యున్నాను. శరీరవిషయమున భయపడవలసినదేమియు
సంభవింపలేదు—నాడీదౌర్బల్యము, అజీర్ణము—ఇవియే
నన్ను బాధించినవి.

భోజనమునకు ముందుగాఁగాని, తరువాతఁగాని
ప్రతిదినము మైళ్లకొలఁది నడచుచుందును. ఇపుడు
పూర్తిగా నారోగ్యవంతుఁడనై యున్నాను—ఇఁకనిట్లే
యుందునని నా నమ్మకము.

పరిస్థితులు శుభసూచకముగా నున్నవి. అమ్మయే
యిట్లొనరించుచున్నది. తనపని కానిదే, అమ్మ నన్నువిడువఁ
జాలదు—ఇదియే రహస్యము...

ఇంగ్లాండెట్లు ముందంజవేయుచున్నదో చూడుఁడు.
రక్తపాతప్రియులగు వీరు యుద్ధమునుగూర్చి కలవరించుటకు
బదులిటుపైన నుత్తమాశయములనుగూర్చి చింతించుట
కవకాశము గలుగును. అదియే మనకుఁ దరుణము. పడుగున
వెడలి, మనము పదులకొలఁది జనులను జేపట్టి, భారతీ
యోద్యమమును జకచక నడిపింపవలయును...—వివేకా
నందుఁడు.

**128**

లాస్ ఏన్జలిస్, 24-1-1900

ప్రేమాస్పద——, నే నన్వేషించు శాంతియు విశ్రామమును నా కెన్నఁడును లభింపవేమో యని నాభయము, ఐనను అమ్మ నా మూలమున నితఁడులకు, నా మాతృదేశమున నధమము కొందఱికైనను మే లొనఁగూర్చుచున్నది; ఇది యొక యజ్ఞమను భావమున——ఆత్మసమర్పణ భావమున——నేమి సంభవించినను సరియే యని మనస్సమాధానము నొందుట సులభముగదా! ఒకవిధముగాఁ బ్రతివ్యక్తియు బలియే——ఆహుతియే——మనమందఱము నాహుతులమే. మహారాధన సాగుచున్నది——ఇది మహాయజ్ఞమని భావించి ననే యిందలి పరమార్థము బోధపడును. మనఃపూర్వకముగా నాత్మార్పణమునకు సంసిద్ధులగువారికి విశేషమగు బాధ తోలఁగును. సంసిద్ధులుకాక, ప్రతిఘటించువారో, విధి బలాధీనులై విశేషబాధ ననుభవింతురు. ఇచ్ఛాపూర్వకముగా బలియగుటకై నే నిపుడు నిశ్చయించుకొనియున్నాను. ——మీ వివేకానందుఁడు.

**129**

లాస్ ఏన్జలిస్, 15 2-1900.

ప్రేమాస్పద——,...నీవు నీ గుణపాఠములను నేర్చుకొనుచున్నావు——అదియే నేను గోరునది. నేనును నేర్చుకొనుచున్నాను; మన మర్త్యులమైనంతనే ధన మానవ సాధన సంపదలు స్వయముగా మనవద్దకువచ్చి తీరును. నా నాడీ దౌర్బల్యమునకును నీ వీడావేశమునకును జత కుదిరిన-చో,

నిపుడంతయుఁ బ్రాయికముగా నల్లకల్లోలమగును. అమ్మ యందుచే నా దౌర్బల్యమును దొలఁగించి నీకు సమభావ మును నేర్పుచున్నది. ఇఁక మనకు భయములేదు. ఈసారి మనకు సుస్థిరమగు మే లొనఁగూడును—అని నా నిశ్చయము. ఇఁక బురాతనప్రపంచము నుఱ్ఱూఁతలూఁపివేయుదము.

...ఆందోళనపడక ధైర్యమున నన్నిటికిని సంసిద్ధుఁడ నగుచున్నాను—ఏమి జరిగినను జరుగనిమ్ము, సిద్ధముగా నున్నాను—తరువాతి యెత్తు—ఒక్కటియుఁ దప్పి పోరాదు —విజయము నొందితీరవలయును—ఇది తరువాతి కథ. నీవు నాకు అత్యంత ప్రేమాస్పదుఁడవని గ్రహింపుము.—వివేకానందుఁడు.

**130**

కాలిఫోర్నియా, 21-2-1900

స్నేహాస్పద—, నీ లేఖ మూలమున వార్తలను వివర ముగాఁ దెలిసికొనఁగలిగినందులకుఁ జాల సంతోషము. పాండితియు జ్ఞానమును గేవలము పైపై మెఱుఁగులు, కాని సర్వశక్తినిలయము హృదయము. ఇచ్ఛాజ్ఞానక్రియాశక్తి యుతమగు నాత్మకు నిలయము హృదయమే కాని మెదడు కాదు. "శతం చైకాచ హృదయస్య నాడ్యః—హృదయ నాడులు నూట యొక్కటి," ఇత్యాది. హృదయముదాపున నుండు (Sympathetic Ganglia అనఁబడు) ప్రధాన నాడీ గ్రంథియే యాత్మదుర్గము. హృదయము నెంత విశేషముగా వ్యక్తమొనర్పఁ గలుగుదువో యంతటి ఘన విజయమును

సాధింపఁగలుగుదువు. ధీసముద్భవ భావముల నే కొందలో గాని గ్రహింపఁజాలరు, కాని యీ బాలగోపాలము, ఎల్ల వారును హృదయసంజనిత భావములను—ప్రేమానురాగాదులను—గ్రహింపఁగలరు. కాని మనదేశమున మనము మృతప్రాయులై యున్నవారిని మేల్కొల్పవలసియున్నది. ఇందులకుఁ గొంతకాలము పట్టును, కాని యఖండసహనమును దీక్షయు మీకున్నచో, అచిరకాలమునసే విజయము నంది తీరుదురు.

* * * *

కాటకము, వఱదలు, వ్యాధులును, జెలరేఁగుచున్న యీ రోజులలో మీ 'కాంగ్రెస్‌వారు' ఏరి?—ఎక్కడనున్నారో నాకుఁ జెప్పుఁడు! "ప్రభుత్వమును మా యధీనము చేయుఁడు, మాకు స్వరాజ్యము కావలయును" అనుట తోడనే సరిపోయినదా? మీ మాటలను విను వా రేరి? పనిచేసినయెడల నోరు తెఱచి యడుగవలయునా? వేర్వేఱు జిల్లాలలో నీవంటివారు రెండువేలమంది నడుము కట్టుకొని పనిచేయుచున్న ఆంగ్లేయులు తమంత తాము వచ్చి ముఖ్య రాజకీయ విషయములలో మీతో సంప్రతింపరా? "స్వకార్య ముద్ధరేత్ప్రాజ్ఞ:—ప్రాజ్ఞుఁడగువాఁడు స్వకార్యము నుద్ధరించుకోవలయును."..."ఒక్కొక్క తాయి తీయుచు వచ్చిన, కొండయినను దఱుగును." ఒక మహాకార్యము జరుగు సమయమున, రాజమార్గము నిర్మింపఁబడునెడ, అమానుషశక్తి యావశ్యకమగు పరిస్థితులందు బ్రహ్మాండ

మగు నాటంకములను గష్టములను నెదుర్కొనుచు, నే యొక రిద్ద ఆసాధారణ వ్యక్తులో నిశ్శబ్దముగా, నిరాడంబరముగాఁ బనిచేయుచుందురు. వేలకొలఁది జనులు లబ్ధికొందినపుడు కోలాహల ముదయించును, దేశమున నపు డెచటఁ జూచి నను హర్షధ్వనులే, జయజయ ధ్వానములే. రథము బయ ల్వెడలినది. యంత్రము చకచక పనిచేయసాగినది. ఇఁక నొక పిల్లవాఁడైనను దానిని నడుపవచ్చును, అర్భకుఁడైనను దానివేగము నొకించుక హెచ్చింపవచ్చును. ఒకటి రెండు గ్రామముల కొనర్పఁబడిన యీ తోడ్పాటు, ఇరువదిమంది యనాథవ్యక్తులతోఁ గూడిన యీ శరణాలయము, ఆ పది పదునేనుగురు కార్మికులు—వీరే యనశ్వరమగు బీజమును నాటఁజాలుదురని గ్రహింపుము. వీరిమూలమున సకాలమున వేలకొలఁదిమంది, లక్షలకొలఁదిమంది, లబ్ధినొందుదురు. మన కిపు డైదాఱుగురు సింహసాహసాన్వితులు కావలసియున్నారు. వీరు దొరకినచో వీరి తోడ్పాటున వందలకొలఁదిమంది యల్పులైనను సద్భుతకార్యములను గొనసాగింపఁగలరు.

రక్షణ గోరుచు, నీవద్ద కనాథ బాలికలు వచ్చుట తటస్థించుచో, నన్నిటికంటెను ముందుగా వారికి నీవు చేయూత నీయవలయును. లేకున్నచో, ఆ నిర్భాగ్య రాండ్రను క్రైస్తవ ప్రచారకు లెత్తుకొనిపోవుదురు! వారి రక్షణార్థము ప్రత్యేకమైన వసతులును దగిన యేర్పాట్లును సిద్ధముగా లేకున్న నేమి? జగజ్జనని కృపవలన నన్నియు సమకూరును. ఏనుఁగు దొరకినపు డంకుశముకోసము తాప

త్రయపడకుము...నీ చేతికి దొరకినవా రెవరైనను సరియే, వారిని జేరదీయుము, లేనిపోని యెన్నికల కిది సమయము కాదు—కాలక్రమమున నన్నియుఁ జక్కఁబడును. ప్రతి మహాకార్యమునను అనేకమైన యాటంకముల నెదుర్కొన వలసియుండును, కొని క్రమముగా దారి తెన్నఁబడును.

...నిర్భయముగాఁ బని సాగింపుము—నీవే వీరుఁడవు! సెబాసు! దివ్యముగా—ముమ్మాటికిని దివ్యముగా నున్నది—నీవు సాగించుచున్న యుద్యమము! భాగల్పుర మున కేంద్రమును నెలకొల్పుట—బడిపిల్లలకు బోధించుట—ఇవన్నియు నుత్కృష్టాశయములు—లేశమును సందేహము లేదు. కాని దీనులకు, పేదలకు, చదువుసంధె లెఱుఁగని రైతుబిడ్డలకు, కార్మికులకు—వీరి పురోవృద్ధి నిమిత్తమే—మన యుద్యమము; మొదట వీరి యభ్యుదయమునకుఁగాను జేయవలసినదంతయుఁ జేయవలయును—తరువాత, వ్యవధి యున్నచో సంపన్నులమాట చూడవచ్చును. ఈ రైతులును ఈ కార్మికులును—వీరిపై మనము చూపు ప్రేమ సానుభూతులవలన—మనమాటను దలఁదాల్తురు. తమ గ్రామములలోఁ గొంచెము కొంచెముగా ధనము ప్రోగుచేసి కాలక్రమమున సేవాశ్రమమును నెలకొల్పువాఁడు వీరే, క్రమముగా వీరియందుండియే బోధకులు బయలుదేఱుదురు.

పొలము కాపుల బాలబాలికలకుఁ జదువుట, వ్రాయుట మొదలైనవానిని నేర్పి, వారిహృదయమున సదాశయములను నెలకొల్పుము....తమ స్థితిగతులనుగణించి, తోడ్పా

టును నభివృద్ధియుఁ దమ కెంతయావశ్యకములో వాఁడు గ్రహింపసాగినంతనే నీ యుద్యమము ఫలప్రదమగుచున్నదని, సక్రమమార్గమున సాగుచున్నదని, గుర్తింపుము. ధనికులును నగ్రవర్ణజులును దయాధర్మభిక్షగాఁ బేదలకుఁ జేయు నల్ప మగు తోడ్పాటు చిరస్థాయిగాదు, పై పెచ్చు తుదకది యుభ యులకును హానికరమై పరిణమించును...కాని ధనికులకును కార్మికులకును నడుమ కష్టములను, కార్పణ్యములను మాత్రము నీవు వెలువడఁ జేయరాదు—ఈ విషయమున నీవు జాగ రూకతతో మెలఁగవలయును. సంపన్నజాతులను దూషింపఁ బోకుము—"స్వకార్యముద్ధరేత్ ప్రాజ్ఞః—ప్రాజ్ఞుఁడగువాఁడు స్వకార్యమును జక్కఁబెట్టుకోవలయును."

జయ! గురుదేవ! జయ! జగన్నాథ! భయమేమి! అవకాశము, ఉపాయము, తద్వినియోగము—అన్నియు స్వయముగనే వచ్చును. ఫలమును నేను లెక్కసేయను. ఈ మాత్రము నీవు చేయఁగలిగితివా, నాకు బ్రహ్మానందము. గ్రంథములు, వాదోపవాదములు, సిద్ధాంతరాద్ధాంతములు—ఇవన్నియు వయఃపరిపాకమున నా కిపుడు రోఁతగా—విష తుల్యముగాఁ—దోఁచుచున్నవి. కార్యశూరులను నేను శిర సావహింతును. ఇది నిశ్చయమని గ్రహింపుము. వ్యర్థవాగ్వా దములును లేనిపోని యట్టహాసమును జగద్ధితాచరణము నిసుమంతయు సాగనీయక, ఘనకాలమును శక్తిసామర్థ్యము లను హరించివేయుచున్నవి. "మాభీ:—భయము లేదు." వహవా! వీఁడఁడనఁగా నీవే! గురుదేవుఁడు నీ హృదయమున

నధివసించుఁగాక! జగజ్జనని నిన్ను నడిపించుఁగాక! —
మీ స్నేహాస్పదుఁడు, వివేకానందుఁడు.

**131**

శాన్ ఫ్రాన్సిస్కో, 4-8-1900.

ప్రేమాస్పద—, పనిచేయవలయునని నేను గోరను. ప్రశాం
తముగా నుండి విశ్రాంతి నొందవలయునని కోరెదను. ఇందులకుఁ దగు దేశకాలములును నాకుఁ దెలియును. కాని, విధి నన్ను "పనిచేయుము, పనిచేయుము" అని ముందునకుఁ ద్రోయుచున్నట్లు తోఁచుచున్నది. వధశాలకుఁ గొఱడాతోఁ దోలఁబడుచుండ, బాటపక్కనున్న పచ్చికను బట్టెడు తొందర తొందరగాఁ గొఱికి నమలుచుండునట్టి పశువులవంటివారము మనము. శోకమూలము, రోగమూలము, మఱియొన్నిటికో మూలమునగు భయము—ఇదియంతయు మన కర్మము. ఒరుల కెక్కడ హాని చేయుదుమో యను మితిమీఱిన భయమువలననే వారికి మఱింత హానిచేయుచుందుము. చెడుగును గీడును దొలఁగించుకొనవలయునని విశ్వప్రయత్నముచేయుచు వానిబారినే పడుచున్నాము.

ఏమి యర్థరహితమైన యభిమానమున కధీనుల మగుచున్నాము!! ఈ యభిమానాదులవలన మనకేమియు లాభము లేదు, దేనిని మనము తొలఁగించుకొనఁగోరు చుందుమో, యా దుఃఖమునకే యవి మనలను గుఱిచేయు చుండును.

నిర్భయులమై, సాహసాన్వితులమై, దేనిని లక్ష్యపెట్ట కుండుట—ఓహో! ఎంతటి మహాభాగ్యము!...—మీ వివేకానందుఁడు.

**132**

శాన్‌ఫ్రాన్సిస్‌కో, 25 8-1900.

ప్రేమాస్పద—, నాకిపు డారోగ్యమును విశేషమైన బలమును గలుగుచున్నవి. మోక్షమణిసన్నిహితమై యున్నట్లు నా కొక్కొక్కప్పుడు తోఁచుచుండును; రెండేండ్లనుండి నే ననుభవించుచున్న యాతనలన్నియు నా కనేకవిధముల మొప్పగుణపాఠములైనవి. అనుభవకాలమున మన కిఁక తరణోపాయములేనట్లు తోఁచినను, పర్యవసానమున మే లొనఁగూర్చుటకే వ్యాధియు దురదృష్టమును సంభవించు చుండును.

నే నఖండ నీలాకాశమను; నాపై నెన్నిమబ్బులు గుమికూడినను నే నఖండ నీలాకాశమనే.

నాకును బ్రతివ్యక్తికిని స్వభావసిద్ధమని నే నెఱింగి యున్న ప్రశాంతి ననుభవింపఁ బ్రయత్నించుచున్నాను. పైపై మెఱుఁగులతోఁ గూడిన యీ యస్థిపంజరములవలనను సుఖదుఃఖాత్మకమైన యీ మాయాస్వప్నములవలనను నేమి ప్రయోజనము?

నా స్వప్నము లంతరించుచున్నవి. ఓం తత్ సత్!

—మీ వివేకానందుఁడు.

133

కాన్‌ఫ్రాన్సిస్‌కో, 28-8-1900.

ప్రీతిభాజన—, నీ యదృష్టమును గని బ్రహ్మానందపడు చున్నాను. మనము చలింపని-చోఁ బరిస్థితు లనుకూలపడి తీరును....తీవ్రముగాఁ బనిచేయుచున్నాను — తీవ్రముగాఁ బనిచేసినకొలఁదియు దేహస్థితి బాగుపడుచున్నట్లు తోఁచు చున్నది. ఈ యనారోగ్యము నాకుఁ జాల మేలు చేసినది— నిశ్చయము, అనాసక్తి యనఁగా నేమో నిజముగా నాకు బోధపడుచున్నది. అచిరకాలమునఁ బరిపూర్ణముగా ననా సక్తుఁడను గాఁగలనని నా యాశయము.

ఒకే కార్యమునం దాసక్తులమగుటకై మన శక్తి సామర్థ్యముల నన్నిటి నేకాగ్రమొనర్చి ప్రయోగించు చుందుము, కాని దానితో సమముగాఁ గష్టమగు మిగిలిన యంశమున—ఏ కార్యమున నిమగ్నులమై యున్నను ఋణ ములోఁ దద్విషయమున ననాసక్తులము కాఁగలుగుటకై— ఎన్నఁడును శ్రద్ధవహింపము.

ఆసక్తియు ననాసక్తియు రెండునుగూడ పూర్ణ వికా సము నొందినప్పుడే మానవుఁడు మహోత్కృఁడును సుఖయుఁ గాఁగలఁడు.

...ప్రతిదినము, ఉదయ సాయం సమయములందుఁ బనిచేయుచు, నెపు డేది ప్రాప్తించునో యపుడు దానిని భుజించుచు—రాత్రి పండ్రెండు గంటలకుఁ బండుకొను చుందును—కాని యేమి గాఢ నిద్ర!! ఇంతకు ముం దెన్నఁ

డును నిట్టి నిద్రపోయియెఱుఁగను!! ఆప్తుఁడు, ఆశీర్వాదకుఁడు, వివేకానందుఁడు.

**134**

షికాగో, 6-4-1900.

ప్రేమాస్పద—,...మనస్సు సర్వగతము, ఎచట నుండియైనను నొరుల మనోభావములను గ్రహింపవచ్చును, స్వయముగా వినవచ్చును:...—మీ వివేకానందుఁడు

**135**

## అమెరికా దేశీయుఁడగు నొక మిత్రునకు

శాన్ ఫ్రాన్సిస్కో, 7-4-1900.

క్రొత్తని యిపుడు నెమ్మదిగా, ప్రశాంతముగా నున్నాను—మును పెన్నఁడును నిట్టి ప్రశాంతి ననుభవించి యెఱుఁగను. స్వశక్తినే నమ్ముకొని తీవ్రముగా, మహానందముగాఁ బని చేయుచున్నాను. పని చేయుటకే నా కధికారము, మిగిలిన దంతయు జగన్మాత కెఱుక.

నే ననుకొనినదానికంటె విశేషకాల ముండి యిచటఁ బనిచేయవలసియుండునని మీరు తెలిసికొనవచ్చును. కాని కలవరపడకుఁడు. నా సమస్యల నన్నిటిని నేనే పరిష్కరించుకొందును. నా కిపు డేలోటును లేదు; మఱియు యథార్థము గ్రహింప నారంభించుచున్నాను. విజయము నన్నుఁ బెడ దారిని బెట్టియుండెడిది, నేను సన్న్యసినను సత్యమును విస్మరించి యుండెడివాఁడను. కావుననే అమ్మ నా కీ యనుభవమును గూర్చుచున్నది.

నా నొక శాంతిసందీప్త రక్షణస్థానమును—ఎం దుండి పునరావృత్తి లేకుండునో యట్టి గమ్యమును—సమీపించుచున్నది. జయ! మాత! జయ! జగన్మాత! నా కిపు డే కోరికయు నే యాశయును లేదు. జగన్మాతృకటాక్షము! రామకృష్ణుని దాసుఁడను నేను; కేవల యంత్రమను. మఱేమియు నాకుఁ దెలియదు, తెలిసికొనవలయుననియు లేదు. జయ! శ్రీ గురుదేవ! జయ! శ్రీ గురుదేవ!

## 136

## అమెరికాదేశీయుఁడగు నొక మిత్రునకు

ఆల మేడ, కాలిఫోర్నియా, 12-4-1900.

అమ్మ మఱల ప్రసన్నురాలగుచున్నది. పరిస్థితులు శుభ సూచకమై యున్నవి, ఉండితీరవలయును.

కర్మ మెప్పుడును దోషభూయిష్ఠము. అనారోగ్య రూపమున నీ దోష సంచయ ఫల మనుభవించినందులకు నాకు సంతోషము. తన్మూలమున మఱింత మనఃప్రసాదము లభించినది. ఇదివఱ కెన్నఁడును ననుభూతముకాని యొక విధమైన మార్దవమును బ్రశాంతియు నిపుడు జీవితమున భాసించుచున్నవి. ఏ కార్యమునన్నైనను నాసక్తుఁడ నగు విధానమును ననాసక్తుఁడనగు విధానమును నిపుడు నేర్చుకొను చున్నాను, సంపూర్ణ మనోనిగ్రహము లభించుచున్నది....

స్వకార్యమును అమ్మయే చేసికొనుచున్నది; కావున నే నిపు డంతగాఁ దాపత్రయపడుట లేదు. నావంటి మిడుతలు వేలకొలఁది యనుక్షణము నంతమొందుచుండును, ఐనను

నామె కార్యము సాగుచునేయుండును. జయ! మాత!... కేవలుఁడనై మాతృసంకల్పప్రవాహమునఁ గొట్టుకొనిపోవు చున్నాను—ఇదియే నా జీవిత కథ. ఏ ఋణమున నిందులకు భిన్నముగా వర్తింపఁ బ్రయత్నించితినో యా ఋణముననే హీనిపొందియున్నాను. మాతృసంకల్పమే నెఱవేఱుఁగాక!

ఆత్మశాంతి నందుచు, నానందమయుఁడనై మునుపటి కంటె విశేషముగా సన్న్యాసినై మనుచున్నాను. ఆ ప్రపంచ ప్రేమ యనునది నానాఁటికి క్షీణించుచున్నది, మాతృప్రేమ వికసించు చున్నది. దక్షిణేశ్వరవన వటవృక్షముక్రింద శ్రీరామకృష్ణు నితో జాగరణమునఁ గడపిన దీర్ఘరాత్రములు తలఁపునకు వచ్చుచున్నవి. ఇఁక నుద్యమమో? ఉద్యమ మేమి? ఎవరి యుద్యమము?. ఎవరినిమిత్తము నేను గృషిచేయవలయును?

నేను ముక్తుఁడను. జగన్మాత యొడిలోని బిడ్డను. కర్మమొనరించుచున్నదియుఁ గ్రీడించుచున్నదియు నామెయే. నా సంకల్పము దేనికి? ఎందులకు? నా సంకల్పమును గార్యా లోచనలును లేకయే, కేవల మామె యిచ్చానుసారము విషయములును బరిస్థితులును సమకూడినవి, పోయినవి. మనము ఆమె చేతిలోని కీలుబొమ్మలము.

**137**

మిస్ మెక్లౌడ్ (Miss MacLeod) అను శిష్యురాలికి

ఆలమేడ, కాలిఫోర్నియా, 18-4-1900.

...కర్మమొనర్చుట కష్టసాధ్యము. నా విధ్యుక్త కర్మ మీఁక శాశ్వతముగా నంతమొందుఁ గాక యని, నా

మానసము జగన్మాతృభావమున లీనమగుఁ గాక యని, నా నిమిత్తము ప్రార్థింపుము. ఆమె యుద్యమ మామెకే తెలియును.

* * *

నా కఖండ మనశ్శాంతి లభించినది. శారీరవిశ్రాంతి కంటె నాత్మశాంతిని నే నెక్కు డనుభవించుచున్నాను. జీవితయుద్ధములోని జయాపజయములు సమాప్తములైనవి. మూటకట్టుకొని ప్రయాణమునకు సిద్ధముగా నున్నాను. అల జగద్రక్షకుని యాజ్ఞకై నిరీక్షించుచున్నాను.

శివా! సర్వేశ్వరా! ఈ నా నౌక నద్దరిఁ జేర్పుము!

...దక్షిణేశ్వరవన వటవృక్షముక్రిందఁ గూర్చుండి, రామకృష్ణవచనామృతమును సమ్మోహితుఁడనై క్రోలు బాలుఁడనే కదా నేను! అదియే నా సహజస్థితి. కర్మము, ఉద్యమము, జగద్ధితము మున్నగునవన్నియు నవాంతరముగా నామీఁదఁ బడినవి. ఆతని కంఠస్వరమే, నన్నుఁ బులకిత గాత్రు నొనర్చు నాతని కంఠస్వరమే, నా కిప్పుడు వినవచ్చుచున్నది. బంధములు సడలుచున్నవి. ప్రేమానురాగము లింకిపోవుచున్నవి. కర్మము రసహీనముగాఁ దోఁచుచున్నది. జీవితవ్యామోహము తొలఁగిపోయినది. అదిగో, సర్వేశ్వర వాణి వినవచ్చుచున్నది! "వచ్చుచున్నాను. తండ్రీ! వచ్చుచున్నాను." "గతార్థములను దలఁపక నన్ననుసరింపుము" అనుచుంటివా? "తండ్రీ! ఇదిగో, వచ్చుచున్నాను!"

...నిర్వాణము నా యెదుట దీపించుచున్నది. అనంతము, నిస్తరంగము నగు నా యనంత శాంతిసాగరమే నన్నావరించియున్న దనేకపర్యాయములు.

జన్మించినందులకు నే నానందించెదను; కష్టములనుభవించినందుల కానందించెదను; మహాప్రమాదములఁ బొల్పడినందుల కానందించుచున్నాను; శాంతిసాగరమున లీనమగుట కమందానందము నొందుచున్నాను. బద్ధునిగా నొక్క ప్రాణినైనను విడువను. బంధములు నాపై వైచుకొనను. విదేహముక్తి కలిగినను జీవన్ముక్తియే లభించినను సరియే; ఈ శరీరమందలి పూర్వ పురుషుఁడు వెడలిపోయినాఁడు. మఱల రాఁడు!

ఇందున్న గురువు, నాయకుఁడు, ఆచార్యుఁడు, వెడలిపోయినాఁడు;—బాలకుఁడు, విద్యార్థి, సేవకుఁడు మాత్రమే నిలిచియున్నాఁడు.

...ఎవ్వరితోడను నాకు జోక్యము వలదు. నాకేల? నాయకపదవిని విడిచిపెట్టి చాలకాలమైనది. ఇఁక ఱంత మెత్తుటకు నా కధికారములేదు. కాలప్రవాహమునందుఁబడి కొట్టుకొనిపోవునపుడే నా కఖండానందము, అట్టినిమేషములే నా జీవితమున మహోత్తమానందసమయములు. ... కాలప్రవాహమును నా చేయివైచి కలఁచి యీ మహాద్భుత ప్రశాంతిని, ఇదియంతయు మహామాయ యని తోఁపించెడి యీ యఖండప్రశాంతిని, భేదింప నే సాహసింపను!

నా కర్మమునకు ముందు వాంఛకలదు, నా ప్రేమ ముందు వ్యక్తిభావమున్నది, నా పవిత్రతముందు భయ మున్నది, నా గురుత్వమునకు ముందున్నది యధికారతృష్ణ! ఇప్పుడివి యన్నియు సమసిపోవుచున్న వి. కాలప్రశాంతివాహినీతరంగములయందుఁబడి కొట్టుకొనిపోవుచున్నాను. తల్లీ! వచ్చుచున్నాను. నన్ను నీ యొడిలోఁ గూర్చుండఁబెట్టుకొనుము! లోకాతీతలోకమున నీయిచ్చవచ్చినచోటికి నన్నుఁ గొనిపొమ్ము. నే నిఁక కర్తనుగాను, సాక్షీభూతుఁడను. తల్లీ! వచ్చుచున్నాను!

ఆహా! ఏమి ప్రశాంతిమయము! నా భావము లతి దూరమునుండి, హృదయాంతరాళమునుండి, వెలువడు చున్నట్లు తోఁచుచున్నది. ఆ ధ్వను లస్పష్ట రహస్యములవలె వినవచ్చుచున్నవి. ప్రసుప్తినొందుటకు ముందు కొలఁది నిమేషములు విషయములు ప్రేమానురాగ భయోద్వేగాది రహితములై ఛాయామాత్రముగాఁ దోఁచుతఱి ననుభూత మగు ప్రశాంతి,—ఏకతమునఁ జిత్రప్రతిమాది పరివృతుల మైయున్నయెడ ననుభూతమగు శాంతి—యఖండశాంతి—మధురప్రశాంతి యెల్లెడలను భాసించుచున్నది....ప్రభూ! వచ్చుచున్నాను.

జగము ఉన్నది, కాని మనోహరముగ నున్నదా? —లేదు; అసహ్యముగనులేదు. ఎట్టి రాగద్వేషములను గల్గింపని బాహ్యస్పర్శమాత్రముగ నున్నది. ఆహా! ఏమి

యీ యానందము! సమస్తము యోగ్యమై, మనోజ్ఞమై కాన్పించుచున్నది. సుఖదుఃఖాది ద్వంద్వములు తొలఁగిపోవుచున్నవి, శరీరస్పృహయే తొలఁగిపోవుచున్నది. ఓం తత్ సత్!....—ఆప్తుఁడు, విశ్వసనీయుఁడు, వివేకానందుఁడు.

## 138

## ఆంగ్లేయుఁడగు నొక శిష్యునకు

శాన్‌ఫ్రాన్సిస్కో, 26-5-1900.

సమస్త శుభములును నీ కొనఁగూడుఁగాక! ఎంతమాత్ర మధైర్యపడకుము. "శ్రీ వా గురు! శ్రీ వా గురు!" (శ్రీ గురునకు జయము! శ్రీ గురునకు జయము!) నీవు తొత్రపరాక్రముఁడవు. రణరంగమున మృత్యువేషము మన కాపాయము. ఉద్యమార్థము ప్రాణసమర్పణమే—విజయము కాదు—మనగమ్యము. 'శ్రీ వా గురు!!!'

దుష్టవిధి కల్పించెడి యావరణ మంధకారబంధురము. కాని నే నధీశుఁడను. నా చేయి మెత్తినంతనే, అదిగో, చూడు, అది పటాపంచలైపోవుచున్నది! ఇదంతయు వట్టి భయము. భయమునకు నేను భయహేతువను, భీతికి భీతి కారకుఁడను, నిర్భయుఁడను, అద్వితీయుఁడను, విధినియామకుఁడను, కర్మనిర్మాలకుఁడను. 'శ్రీ వా గురు!' వశ్యాసుస్థిరుఁడవై యుండుము, కాంచనాదులకు దానుఁడవు గాకుము, ఇటు లుంటివా, మనదే విజయము!

**139**

న్యూయార్క్, 2-7-1900.

ప్రేమాస్పద—,...నే నెప్పుడును జెప్పిడిరీతిని జగదీశ్వరికే యెఱుక. జగదీశ్వరినిఁ బ్రార్థింపుము. నాయకత్వము వహించుట మహాకష్టము—సంఘమునకు నాయకుఁడు తనయాత్మను బలి యీయవలసియుండును...—మీ వివేకానందుఁడు.

**140**

ప్యారి, 25-8-1900.

ప్రేమాస్పద—,...ఉద్యమమున నే యధికారమును పదవియు నిలుపుకొనలేదు కావున నే నిపుడు బంధవిముక్తుఁడను. రామకృష్ణ సేవా సంఘము (Ramakrishna Mission) నకు అధ్యక్షపదవిని వదలుకొన్నాను.

మఠాదు లిపుడు నేనుదక్క మిగిలిన (రామకృష్ణ) శిష్యులకు చెందును. అధ్యక్షత యిపుడు బ్రహ్మానందునిది, అనంతరము క్రమముగా ప్రేమానందాదులకు సంక్రమించును.

భారమంతయు నాపై నుండి తొలఁగిపోయినందులకు నాకు మహానందము, నా కిపుడు హాయిగానున్నది....

ఎవ్వరిపక్షమునను నే నిఁక వ్యవహరించునట్టివాఁడను గాను. ఎవ్వరితోడను నాఁ కిఁక బేచీగాని, పూచీగానిలేదు.

...ఒకవేళ మఱి యే దుర్గుణములతో జన్మించితినని భావించినను, అసూయ, దురాశ, అధికారవాంఛయు నను

నవి నాకు జన్మమునుండియు లేవని నీవు రూఢిగాఁ దెలిసికొన వలయును.

...హృదయపూర్వకముగా నీ వుపాసించుచున్నచో, అమ్మయే నీకు దారిచూపును—ఇంతవఱకే నాకుఁ దెలియును.

...నీకు మే లగున దొరలకుఁ గాకపోవచ్చును—ఈ సంగతి మఱచి, పాశ్చాత్యులు, అది యేమి చిత్రమో కాని, తమకు మేలుగాఁ దోఁచినదాని నవలంబింపఁ బరులను బలాత్కరింపఁ బూనుచుందురు....

మిత్రులు కానిమ్ము, శత్రువులు కానిమ్ము—సుఖ దుఃఖాదుల మూలమునఁ గర్మానుభవమునొంద మనకుఁ దోడ్పడుటకు వారందఱును నిమిత్తమాత్రులు, జగదీశ్వరి కధీనులు. కావున నెల్లరను నామె రక్షించుఁగాక!

సకల శుభములును నీకొనఁగూడుఁగాక!—ఆప్తుఁడు, విశ్వాసనీయుఁడు, వివేకానందుఁడు.

**141**

ప్యారి. 28-8-1900.

స్నేహాస్పద—,...దేవుని ధర్మమా యని సంసారము మిథ్య, అశాశ్వతము. భావిప్రపంచము వర్తమాన ప్రపంచముకంటె మేలైయుండు నెట్లు? అదియు దీని ఫలితమే కావున నింతకంటె నధ్వానముగానిచో, నధమము దీనివలెనే యుండఫలయున్నుగదా!

స్వప్నములు, ఓహో! స్వప్నములు! సంసార స్వప్నమును గనుచునే యుండుఁడు! స్వప్న మనెడి యింద్రజాలమీ సంసారకారణము, సంసారవిమోచనకారణమును....

ఇచటి...వీరితో మాటలాడుచు ఫ్రాంసుభాష (French) నేర్చుకొనఁ బ్రయత్నించుచున్నాను. కొందఱుపుడే మెచ్చుకొనుచున్నారు. అనంత జగద్రహస్యమును—తలయుఁ దోఁకయు లేని కర్మమనెడి దారపుఁగండెను—దేని కొన నెవ్వరును గనుఁగొనరో, ఐనను బ్రతివ్యక్తియుఁ దనమట్టునకుఁ దాను, అధమము కొంతసేపటివఱకైనను—క్షణకాలము తనవెట్టికిఁ దా నానందించుట కనుఁడు—కనుఁగొని నవ్వి తలఁచుచుండునో, యట్టి కర్మరహస్యమునుఁగూర్చి లోకమంతటితోడను ముచ్చటింపవలయును.

సరి, యిపుడు ఘనకార్యములను జేయవలసియున్నది—కాని ఘనకార్యము లెవరికిఁ గావలయును? అదేరీతి నల్పకార్యముల నేల చేయరాదు? అవి యెట్టివో యివియు నట్టివే. అల్పకార్య మహత్త్వము—ఇదియే గీతోపదేశము. ఆ పురాతన గ్రంథమునకు జయము!!

శరీరమునుగూర్చి చింతించుటకు నాకంతగా వ్యవధి లేకపోయినది. కావున నది బాగుగనే యుండవలయును. ఇచట శాశ్వతముగా బాగుగా నుండున దేదియులేదు. మన మపుడపుడు శరీరాదులను మఱచియుందుము—ఆరోగ్యమన్నను సౌఖ్యమన్నను నదియే.

ఈ జగన్నాటకమున మనము మన పాత్రలను—అవి మంచివగుఁగాక, చెడ్డవగుఁగాక—నిర్వహించుచుందుము.

మనస్వప్నము ముగిసినంతనే, రంగమును వీడినంతనే, మనఃపూర్వకముగా నవ్వుచుందుము—ఇదియే నా నిశ్చయము.—మీ వివేకానందుఁడు.

**142**

బేలూరుమఠము, 11-12-1900.

న్నేహస్పదురాలగు—,...సెవియరు నేనాని (Captain Sevier) కొలఁది దినముల క్రితము గతించెను—ఈ రీతిగా నిరువు రాంగ్లేయులు * మనకోసము, హిందువులకోసము, తమ జీవితములను సమర్పించినారు. స్వమతార్థము ప్రాణత్యాగమనఁగా నిదియే....—సత్యైకశరణుఁడు, సదామీ వివేకానందుఁడు.

**143**

## ఒక వంగదేశీయ నారీమణికి

వైద్యనాథము, 23-12-1900.

అమ్మా నీ లేఖ యందినది. బ్రహ్మానందము. నీ యభిప్రాయము సరియైనదే. "స ఈశః అనిర్వచనీయ ప్రేమస్వరూపః ఆ యీశ్వరుఁ డనిర్వచనీయ ప్రేమస్వరూపుఁడు." నారదునిచేఁ బేర్కొనఁబడిన యీ భగవల్లక్షణము

*మఱియొకరు జె. జె. గుడ్విన్. ఈతఁడు స్వామి యుపన్యాసములకు సంక్షిప్త లేఖకుఁడు. స్వామి యీతనిఁ గూర్చి "నా కుడి భుజము" అని వచించియున్నాఁడు.

ప్రత్యక్షగోచరమనియు సర్వవిధములను నెల్లరచే నంగీకరింపఁ బడినట్టిదనియు నా నిశ్చయము—నా జీవితానుభవము,... వ్యష్టి యనుదానికి వ్యక్తిగతస్వాతంత్ర్యము కలదా? కల దనిన నది యెంతవఱకుండవలయును? వ్యష్టి తన యిచ్ఛను సౌఖ్యమును సమష్టి నిమిత్తము సమర్పింపవలయునా? వలదా? అనునవి ప్రతి సమాజమును గలవరపఱచుచున్న సమస్యలు....ఆధునిక పాశ్చాత్య సమాజము నివి యల్ల కల్లోల మొనర్చుచున్నవి. వ్యక్తిగతస్వాతంత్ర్యమును సమా జాధిపత్యమునకుఁగాను ధారపోయవలయునని తెలుపు వాదము సామ్యవాదము (Socialism) అనియు వ్యక్తిపక్షమును బ్రకటించు వాదము వ్యక్తివాదము (Individualism) అనియు వ్యవహరింపఁబడుచున్నవి.

వ్యక్తిని శాశ్వతముగా సమాజమున కధీన మొన ర్చుటవలనను, నిర్బంధపూర్వక శిక్షా సంప్రదాయముల మూలమునఁ గలుగు స్వార్థత్యాగమువలనను ప్రాప్తించు ఫల మునకు మన మాతృభూమి దివ్యనిదర్శనము. ఈ దేశమున శాస్త్రవిధుల ననుసరించియే జనులు సంతానముఁ గను చుందురు, యావజ్జీవము శాస్త్రవిధినిషేధముల ననుస రించియే వారి భోజన పానములు జరుగుచుండును, వివాహాది సంస్కారములును నట్టివే; తుదకు వారు మరణించుటయు శాస్త్రవిధి ననుసరించియే. ఇంధుఁ గల యొక గొప్ప సుగు ణము వినా యీ కఠిన శిక్షణమంతయు దోషయుక్తము. సుగుణ మేమనఁ, దరతరములనుండియుఁ బ్రతిదిన మభ్యస్తమై

యుండుటచే నల్పప్రయత్నముతోడనే చాల చక్కఁగా నేయొకటి రెండుపనులో జనులు చేయఁగలుగుచుందురు. మూడు మట్టిగడ్డలయొక్కయుఁ గొన్ని పుడకలయొక్కయు సాయమున నీదేశమందలి వంటవాఁడుకాని, వంటక త్తెగాని సిద్ధము చేయఁగలుగు రుచ్యమగు నన్నమును గూరయు భూత లమున మజి యొచ్చటను లభింపవు. ఇక్ష్వాకులనాఁటి సాధన సామగ్రియగు నొక్కరూపాయి విలువగల మగ్గముతో, చిన్న గోతిలో నుంచఁబడిన కాళ్లతో, గజ మిరువదిరూపాయిలు ఖరీదుచేయు స్తన్నని జరీబట్టలను నేయుట యీ దేశమున మాత్రమే సాధ్యము, చినిఁగిపోయిన యొక చాప, ప్రమిదలోఁ బెట్టఁబడిన యాముదపుదీపము ఇటువంటి సాధన సంపదచేఁ బండితప్రకాండు లుత్పన్నమగుచుండుట యీ దేశమునసే. అంగవైకల్యపు టందవికారపుఁ బెండ్లాము నెడ నఖండ క్షమాశీలమగు ననురాగమును, అభాగ్యపు టవక తవక వ్యక్తియైన మగనియెడ నా జన్మాంతమగు పతిభక్తియు సాధ్యమగుచుండుట యీ దేశమునసే. ఇంత వఱకే సులక్షణములు.

కాని యివియన్నియుఁ గేవల నిర్జీవయంత్రములవలె నడచు జనులచేనొనర్పఁబడుచున్నవి; మనోవ్యాపారదక్షత లేదు, హృదయవికాసములేదు, జీవచైతన్యములేదు, ఆశా ప్రసారములేదు, ఇచ్ఛాప్రకోపములేదు, ఆనందోత్కర్ష లేదు, తీవ్రదుఃఖానుభూతియు లేదు; నిర్మాణప్రతిభా సంచలనము లేదు, నూతనతత్త్వజిజ్ఞాస లేదు, నూతనవిషయ గుణగ్రహ

ణమే లేదు. ఇట్టి మానసమునుండి మబ్బులెన్నఁడును దొలఁగవు. ఉదయభానుసందీప్తచిత్ర మీ హృదయమును రంజింపఁ జేయఁజాలదు. ఇంతకంటె నున్నతస్థితి కలదా, లేదా యను విషయమే మనస్సునకుఁ దట్టదు; తట్టెనో, నమ్మకము కలుగదు; కలిగెనో, ప్రయత్నము కొఅవడును: ఒకవేళ ప్రయత్నము నబ్బెనో, ఉత్సాహలోపము దానిని నాశనముచేయును.

' నియమానుసారము మనుటవలన మాత్రమే యీన్న త్యము గలుగుచో, వంశానుగతాచార సంప్రదాయములను 'తు, చ' తప్పకుండఁ బరిపాలించు టొక్కటియే సుగుణ మగుచో, నొక చెట్టుకంటె విశేష సుగుణసంపన్నుఁ డెవ్వఁడో, ఒక రైలుబండికంటె విశేషభక్తుఁడును విశేష మహనీయుఁడును నెవ్వఁడో, చెప్పఁడు. ఈయి ప్రకృతి నియమము నుల్లంఘించు టెవ్వరైనను నెన్నఁడైనను జూచిరా? పశుపులు పాపము చేయు టెవ్వరైనను నెఱుఁగుదురా?

పెద్దస్టీమరు, బ్రహ్మాండమైన రైల్వేఇంజను నడచును, తిరుగును, పరుగెత్తును; కాని వానికిఁ దెలివిలేదు. అదిగో, ఆ రైలుపట్టానుండి ప్రాణరక్షణార్థము కదలిపోయిన యీ పురుగున్నదే,—అది యేల తెలివి కలది? యంత్రమున నిచ్ఛాశక్తి లేదు, యంత్ర మెన్నఁడును నియమోల్లంఘనము చేయఁగోరదు; పురుగో, నియమము నతిక్రమింపఁగోరును, నియమమున కెదురుగాఁ బోవును—జయాపజయముల విష

యము వేఱుమాట—కావున నది తెలివిగలది. ఈ యిచ్ఛ యెంత జయప్రదముగాఁ బ్రకటింపఁగలుగునో జీవి యంత యున్నతవర్గములోనిది, తదీయసౌఖ్యమును నంతటి విశే షము. పరమేశ్వరేచ్ఛ సంపూర్ణ ఫలప్రదము కావున పర మేశ్వరుఁడు పురుషోత్తముఁడు.

విద్యయనఁగా నేమి? పుస్తక పాండిత్యమా? కాదు. వివిధశాస్త్రజ్ఞానమా? అదియుఁ గాదు. ఇచ్ఛావాహినియుఁ దద్వ్యక్తీకరణమును నే శిక్షవలన స్వాధీనమై ఫలప్రద మగునో యదియే విద్య, అదియే విద్యాభ్యాసము. దేనివలనఁ దరతరములనుండియు నిరంతర బలాత్కారముచే నిచ్ఛాశక్తి స్తబ్ధమై, నేఁ డించుమించుగా వినాశముపాలైనదో, దేని ప్రభావమున నూతనభావముల మాట యటుండ, పూర్వ భావములును నొకటొకటిగా నంతర్ధానమగుచున్నవో, అదియా విద్యాభ్యాసము? ఎయ్యది మానవుని మెల్లఁగా యంత్రముగా మార్చివేయుచున్నదో, అదియా విద్యా భ్యాసము?—ఆలోచింపుఁడు. యంత్రప్రాయముగా సజ్జను లమైయుండుటకంటె స్వతంత్రేచ్ఛాజ్ఞానప్రేరితులమై తప్ప చేయుటయైనను దివ్యమని నా యభిప్రాయము. మట్టిముద్దల వంటి, నిర్జీవయంత్రములవంటి, గులకరాళ్లకుప్పవంటివారి వలన నేర్పడిన కూటమును సమాజ మనఁదగునా? అట్టి సమాజము బాగుపడు మెట్లు? అభ్యుదయమనునది దాని వలన సాధ్యమైనచో శతాబ్దములకొలఁది మనము బానిస లమై యుండుటకుబదులు ప్రపంచమున మహోత్తమజాతియై

యుండుము. నిరక్షరాస్యులతోడను మూఢులతోడను నిండి యుండుటకు బదులీ భారతభూమి శాశ్వత విద్యాలయమై దీపించెడిది.

అగుచో, స్వార్థత్యాగము సుగుణము కాదా? బహుజన హితార్థము, బహుజన సుఖార్థము, ఒక్కని హితమును సుఖమును త్యజించుట మహోత్తమ ధర్మము కాదా? నిశ్చయముగా; కాని (వంగదేశమున) సామ్యము చెప్పినట్లు, "తోముకొనుటచే సౌందర్యము తెచ్చుకోగలమా?" "బలాత్కరించుటచేఁ బ్రేమ పుట్టింపఁగలమా?" "అభావే విరక్తి" యనునట్లు బిచ్చగాని వైరాగ్యమున ఘనత యేమున్నది? నపుంసకుని బ్రహ్మచర్యవ్రతమున సుగుణ మేమున్నది? అదేవిధమున త్యాగాశయమే లేని, ఔదార్యమే లేని, సదాశయమే లేని, సమాజమనఁగా నేమో తెలియనివాని స్వార్థత్యాగమనఁగా నర్థమేమి? వితంతువును సహగమనము చేయుమని బలాత్కరించుటలో నేమి పతిభక్తి ప్రకాశితమగుచున్నది; వెఱ్ఱి నమ్మకములను మూఢ విశ్వాసములను బోధించి జనులచే సత్కార్యములను జేయింప నేల? జనులను స్వతంత్రులనుజేయుఁడు, వారి సంకెలలను విడలింపుఁడు—అనియే నేను ఘోషింతును. బురదచే బురదను గడుగఁగలమా? దాస్యముచే దాస్యమును బాఱద్రోలఁగలమా? ఏది?—ఒక్క నిదర్శనముఁ జూపుఁడు. సమాజము నిమిత్తము సర్వ సుఖేచ్ఛలను త్యజింపఁ గలిగిననాఁడు నీవు బుద్ధుఁడవై ప్రకాశింతువు,

ముక్తుఁడనై వెల్లొందుదువు; కాని యది యెప్పటిమాట? మఱియు నొరులను బీడించుటచే నది సాధ్యమగుననియా నీ యభిప్రాయము? "ఓహో! మా వితంతువు లెట్టి స్వార్థత్యాగాదర్శమూర్తులు! ఆహా! బాల్యవివాహ మెంత మనోహరము! ఇట్టి దివ్యాచారము మఱియొకటి యుండుట సాధ్యమా! బాల్యవివాహమున భార్యా భర్తల కన్యోన్య ప్రేమానురాగములకంటె మఱియొకటి యుండునా?"—ఈ రోజులలో దేశమున నెల్లెడలను మనకు వినఁబడుచున్న యఱుపు లివి! కాని సర్వాధికారులగు పురుషుల మాటయో? —స్వార్థత్యాగము వారి కవసరము లేదు! ఒరులను సేవించుటకంటె నుత్తమధర్మము కలదా? కాని బ్రాహ్మణుల కీ నియమ మన్వయింపదు—ఇతరులు మీరందఱును నవలంబింపుఁడు! యథార్థమేమన, సమాజముతో నెట్లో రాజీపడి స్వలాభమునుజూచుకొనుటకుఁ—కేవల స్వప్రయోజనార్థము—ఈ దేశమునఁ దల్లిదండ్రులును బంధుగులును గనికరమును నది లేక, తమబిడ్డలయొక్కయు నితరుల యొక్కయు బాగోగుల నీసడించివేయఁగలుగుచున్నారు; పరంపరానుగతమైన దుర్బోధవలన మనస్సు మొండితేలి పోవుటచే వారి కిది బహుసులభమై పోయినది. ధీరుఁడగు వాఁడే స్వార్థమును తృణీకరింపఁగలఁడు. దండమును జూచి పిఱికిపంద భయపడి, యొకచేతితోఁ గన్నులు తుడుచు కొనుచు, రెండవచేతితో నిచ్చును. అట్టి దానమువలన నేమి ప్రయోజనము? సర్వజనులను బ్రేమించుటనునది కల లోని వార్త. లేత మొక్కచుట్టును గంచెవేసి సంరక్షింప

వలయును. ఒక్కరిని స్వార్థరహితముగాఁ బ్రేమింప నేర్వఁ గలిగినచోఁ బ్రమముగా విశ్వమానవప్రేమ నాశింపవచ్చును. ప్రత్యేకమగు నిష్టదేవతయందు భక్తిని బడయఁగలిగినచో విరాడ్రూపమున భక్తి క్రమముగా సాధ్యమగును.

కావున నొక వ్యక్తినిమిత్తము స్వార్థమును విడనాడఁ గలిగినప్పుడే స్వార్థత్యాగమునుగుఱించి మాటాడవలయును, అంతకుముందు కాదు. సకామకర్మమే నిష్కామకర్మమునకు సాధనము. "కామిగాక మోక్షకామి గాఁడు" అనునట్లు మొదట రాగమనునది లేనిదే వైరాగ్యము కలుగదు. చీకటి యనునది లేనిదే వెలుతురనుమాట కర్థమేమి?

లోరికతో, రాగముతో, నుపాసన ప్రారంభమగును అల్పతత్త్వోపాసన మొదలిడుము, ఉత్తమ తత్త్వోపాసన దానంతటదియే వచ్చును.

అమ్మా, ఆందోళన పడకు. మహావృక్షమునకే తుపాను. "ఊదిన నిప్పు రగుల్కొనును;" "తోఁక త్రొక్కిన త్రాఁచు లేచును;"—విషయ మిట్టిది. హృదయ వేదన కలిగినప్పుడు, వికాసము కలుగునను నాస లంతరింపఁ బరితాపమను ప్రళయవాయువులు వీచునపుడు, ధైర్యభానుఁ డించుమించుగా నదృశ్యమై పోయినపుడు—ప్రచండమైన యీ గాలివాన నడుమనే యంతర్గత బ్రహ్మతేజము భాసించును. ఆగర్భశ్రీమంతులై భోగములతోఁ బుట్టి పెరిగి, పూలపాన్పులపై శయనించుచుఁ బరితాపమన నెట్టిదో యెఱుఁగక, కన్నీటికణమైనను నెన్నఁడును రాల్చక, అమ్మా,

యెవ రంతర్గత బ్రహ్మవికాసము నొందిరో చెప్పుము? విల పించుటకు నీకు భయమెందులకు? విలపింపుము! విలాపము దృష్టిని నిర్మలమొనర్చి, యాత్మవికాసమును జేకూర్చును. అపుడు భేదదృష్టి—పశుమానవ వృక్షాదులందు భేదభావము —క్రమముగా దొలగిపోవ, సర్వత్ర, సర్వకాల సర్వావస్థ లందును నఖండబ్రహ్మ దర్శనము నొందు నవకాశము లభిం చును. అపుడు,—

శ్లో. సమం పశ్యన్ హి సర్వత్ర సమవస్థితమీశ్వరమ్,
న హినస్త్యాత్మనాఽఽత్మానం తతో యాతి పరాం గతిమ్.

(భగవద్గీత, 13. 28.)

—"ఎల్ల ప్రాణులయందును నొకే పరమాత్మ వెలయుచుం డుటఁ గాంచునట్టివాఁడు తనయం దంతర్గతమైన పరమాత్మను హింసింపఁడు కావున నుత్కృష్టమగు మోక్షమును బొందు చున్నాఁడు."—సదా నీ శ్రేయోభిలాషి, వివేకానందుఁడు.

## 144

బేలూరుమఠము, 26-12-1900.

స్నేహాస్పదురాలగు—...రమ్యానుగూర్చి ప్రాజ్ఞుఁడగు మన మిత్రుఁడు చెప్పనదే నా యభిప్రాయము. ఐన నీ విషయమునఁ బర్యాలోచింపఁదగిన యొక చిక్కున్నది— హిందూజాతి రమ్యాజాతిగా మాఱుట యెన్నఁడైనను సంభ వమా!...ప్రణామములు.—వివేకానందుఁడు.

**145**

బేలూరుమఠము, 7-9-1901.

స్నేహాస్పద—,...ఇంక వానలసంగతి చెప్పెదను—

స్వేచ్ఛగా ప్రారంభమై ప్రళయము వచ్చిన ట్లహర్నిశము సంతతధారగా నిపుడు వానలు కురియుచున్నవి. గట్లుదాఁటి నది విజృంభించుచున్నది, చెఱువులును దొరువులును బొరలి పాఱుచున్నవి. మఠావరణమునుండి నీటిని దొలఁగించు లోఁతైన జలదారి ప్రవ్వుటకుఁ (సోదరులకు) దోడ్పడి నే నిప్పుడే వచ్చినాను. వాననీరు పలుతావులందుఁ గొన్ని యడుగుల యెత్తున నిలిచియున్నది. నాపెద్దకొంగయు బాతులును బ్రహ్మానందపడుచున్నవి. నాపెంపుడు జింక మఠమునుండి పాఱిపోయి దన్నుఁ దిరిగి పట్టుకొనుటకుఁగాను గొన్నిదినములపాటు మాకాదుర్దా కలుగఁజేసినది. నాపొట్టి బాతులలో నొకటి, పాపము, నిన్న చనిపోయినది. వారము దినములపా టది యెగయూపిరివిడిచినది. ఇది యంతయుఁ గని, హాస్యప్రియుఁడగు మా వృద్ధసన్న్యాసి యొకఁడిట్లనుచుండును: "అయ్యా, చెమ్మచే, వానచే, బాతులకు జలుబుచేయునటువంటి—కప్పలు తుమ్మునటువంటి—యీ కలియుగమున జీవించుటవలన లాభములేదు!"

ఒక బాతున కీఁకలు రాలిపో నారంభింపఁగా, నుపాయాంతరముఁగానక, పలుచని 'కార్బాలిక్' ద్రావకముతోఁ గూడిన యొక తొట్టిలో, (ఆ ద్రావకము దానిని జంపినను రక్షించినను సరియే యని) కొన్నినిమిసములపాటుంచినాను —ఇపుడా బాతు తేఱుకొనినది,—మీ వివేకానందుఁడు.

**146**

వారణాసి, 9-2-1902.

సహృదయ—, ...బౌద్ధవాఙ్మయమున వేదాంతమతమును సూచించు ఘట్టములు గలవు, బౌద్ధమతమందలి మహాయాన సంప్రదాయము తుద కద్వైతపరముగా నున్నది. బౌద్ధుఁడగు నమరసింహుఁడు బుద్ధనామావళిలో 'అద్వయవాది' యను నామము నేల చేర్పవలయును?

బౌద్ధసంప్రదాయములు రెంటియందును మహాయానము * విశేష ప్రాచీనమని నా మతము.

ఋక్సంహిత యెంత ప్రాచీనమో మాయావాదమును నంతటి ప్రాచీనమైనది. మాయాభావన ప్రకృతిభావననుండియే వెలువడినది. మాయ యను పదము శ్వేతాశ్వతరోపనిషత్తునఁ గలదు. ఈ యుపనిషత్తును నే నథమపక్షము బౌద్ధమతముకంటె ప్రాచీనమని భావింతును.

బౌద్ధమతమునుగూర్చి యిటీవల నా కనేక నూతన విషయములు ద్యోతకమైనవి; ఈ క్రింది విషయములను నిరూపింప సంసిద్ధుఁడనై యున్నాను:

(1) వివిధరూపములను బొందిన శివపూజ బౌద్ధులకుఁ బూర్వముండినదే, బౌద్ధులు శైవ పుణ్యక్షేత్రములను వశపఱచుకొనఁ బ్రయత్నించిరి, కాని విఫలులై తత్సమీప మున సారనాథమువంటి నూతన స్థానములను నిర్మించిరి.

* రెండవది హీనయానము.

(2) డాక్టర్ రాజేంద్రలాల్ వచించు రీతినిఁగాక, యగ్నిపురాణమందలి గయాసురుని గూర్చినగాథ బుద్ధునికి సంబంధించినది కానేకాదు, అది యంతకు పూర్వపు గాథయే.

(3) బుద్ధుఁడు గయాశీర్షపర్వతమున నివసింప నేఁగెనను విషయము తత్ప్రదేశము పూర్వమే యుండెనను సంగతిని నిరూపించుచున్నది.

(4) గయ యిదివఱకే పితృదేవతాపూజకుఁ దావలమై యుండెను, పాదముద్రాపూజను బౌద్ధులు హిందువులను జూచి నేర్చుకొనిరి.

(5) వారణాసినిగూర్చి యతిప్రాచీనగ్రంథములు సైతమది శివపూజానిలయమని నిరూపించుచున్నవి—ఇత్యాది విషయములు.

బుద్ధగయయందును బౌద్ధవాఙ్మయమునుండియు నేను గ్రహించిన నూతన విషయము లనేకములు కలవు....

ఆధునిక హిందూమతమునకును బౌద్ధమతమునకును గల సంబంధమునుగూర్చి నా భావములు పూర్తిగామాఱినవి. దిఙ్మాత్రముగా నాకుఁగలిగిన యభిప్రాయముల నిదమిత్థముగను సవిస్తరముగను ప్రకటించునంతవఱకు నేను జీవింపకపోవచ్చును, కాని యే మార్గమున పరిశోధన సాగింపనగునో సూచించివిడుతును, నీవును సోదరులును దానిని గొనసాగింపవలసియుండును. ఆశీర్వాదములు.—అప్తుఁడు, వివేకానందుఁడు.

147

వారణాసి, 12-2 1902.

సర్వశక్తిసామర్థ్యములును నీకుఁ గలుగుఁ గాక! స్వయముగా జగన్మాతయే నీ హృదయమును హస్తములునై వెలయుఁ గాక! అఖండము, అప్రతిహతము నగు శక్తితో ననంత శాంతి—సాధ్యమగుచో—లభించుఁగాక!

శ్రీరామకృష్ణునియం దేమైనను యథార్థమనునది యున్నచో, నా కాతఁ డేవిధముగా మార్గదర్శకుఁ డయ్యెనో, అదేవిధముగా, కాదు, సహస్రగుణాధికముగా, నీకును మార్గదర్శకుఁడై వెలయుఁగాక!

148

## ఒక పాశ్చాత్య నారీమణికి

బేలూరుమఠము, జూన్, 1902.

అమ్మా—ఏ జాతియైనను బరిపూర్ణమైన సంయమమును బ్రహ్మచర్య వ్రతాదర్శమును బ్రాపింపఁ గలుగుటకు ముందు వివాహము పావన సంస్కారమనియు తన్నియమము లనుల్లంఘనీయములనియు గ్రహించి, మాతృత్వమునెడ మహాగౌరవభావము నలవఱచుకొనవలయునని నా యభిప్రాయము. రోమన్ క్యాతలిక్కులును హిందువులును వివాహమును పవిత్రము, ననుల్లంఘనీయమునగు సంస్కారముగాఁ బరిగణించియున్న కారణమున నఖండశక్తిమంతులగు స్త్రీలను బురుషులను వెలువడఁజేసియున్నారు. అరబ్బులకు వివాహ మిచ్ఛానుసారము రద్దుచేసికొనఁదగిన యొడంబడిక,

లేదా, బలప్రయోగముచేఁ బొందఁదగిన 'హక్కు', అందు పవిత్ర కన్యాజీవనాశయముగాని, బ్రహ్మచర్యజీవనాశయము గాని వికాసము నొందినట్లు కానరాదు. అధునిక బౌద్ధ మతము వివాహ పరిణామదశ నొందని జాతుల వశమై సన్న్యాసమును బరిహాస్యాస్పదము జేసివేసినది. కావున (పరస్పర ప్రేమాకర్షణవిషయము నటుంచి) వివాహామును గూర్చి జపాన్ దేశమున మహాపవిత్రాదర్శము పెంపొందిననే కాని మహనీయులగు సన్న్యాసులును సన్న్యాసినులును నెట్లు వెలువడఁగలరో నాకుఁ దెలియకున్నది. జీవనాన్న త్యము బ్రహ్మచర్యమున నిమిడియున్నదని నీ కవగతమైన రీతినే సమాజమున నఖ ంతులగు కొలఁది మంది నైష్ఠిక బ్రహ్మచారులును బ్రహ్మచారిణులును వెలువడ వలయుననిన, పాతివ్రత్యము, ఏకపత్నీ వ్రతము నను పావన నియమములు జనబాహుళ్యమున కత్యావశ్యకములని నాకును దోఁచుచున్నది....—వివేకానందుఁడు.

ఓం తత్ సత్

శ్రీరామకృష్ణార్పణమస్తు!

# అనుక్రమణిక


అమెరికాదేశీయులకును హిందువులకును తారతమ్యము, 33.
అద్వైతమతము, 41, 56.
అద్వైతము : ఇస్లాము, 177.
అనాథశరణాలయము, 165, 167, 190.
అల్పకార్యమహత్త్వము, 205.
అవతారతత్త్వము, 51-52.
అస్పృశ్యత, 1, 68, 70.
అజ్ఞానము దుఃఖహేతువు, 90.

ఆంగ్లేయుల స్వభావము, 75, 109.
ఆచరణప్రభావము, 149.
ఆచారవిమర్శ, 171.
ఆచారసంప్రదాయ దాస్య నిరసనము, 209.
ఆచార్యుని విధి, 48.
ఆత్మ జననమరణాతీతము, 17.
——దేశకాలాతీతము, 16-17.
——శక్తిసామర్థ్యములు, 124.
ఆత్మవిశ్వాసము, 121, 122.
ఆసియా - ఆధ్యాత్మికశక్తికి నిలయము, 48.

ఇంగ్లాండులో ఉద్యమము, 75, 83.
ఇష్టనిష్ఠ - సాధకున కత్యావశ్యకము, 93.
ఇస్లాము : అద్వైతము, 176-177.

ఉపాసనావిధానము, 213.

ఐరోపా - సాంఘికశక్తికి నిలయము, 48.

కర్తవ్యపరిమితి, 178.
కర్మకలాప నిరసనము, 63-64.
కర్మయోగరహస్యము, 152.
కాశ్మీరము, 160, 178.
కృష్ణావతారము - కృష్ణుని యుపదేశము, 79.
క్రైస్తవ ప్రచారకులు (మిషనరీలు), 59, 60, 89.
క్రైస్తవమతము : వేదాంతము, 47.

గీత-తత్ప్రామాణికత్వము, 136.
గురుధ్యానము, 175.
గురుభక్తి ఆత్మవికాసమునకు మూలము, 76.
గురుని భగవంతునిగా నర్చించు భావము, 80.

చాతుర్వర్ణ్యము: ప్రజాపాలనము, 106-108.
చైతన్యభగవానుడు, 144.

జగన్నాటకము, 206.
జగన్మిథ్యాత్వము, 204.
జననమరణతత్త్వము, 16.
జాతిభేదములు - బంధహేతువు, 133.
జాతులు: ప్రజాపరిపాలనము, 106-107.
జ్యోతిర్మము, 6.
జ్ఞానలక్షణము, 214.

తత్త్వకళాశాల, చెన్నపట్టణమున,—ఏర్పాటు, 8, 14.
త్యాగము, భారతీయులలో, 141.

దరిద్రనారాయణసేవ, 149-
దీన (నారాయణ) సేవ, 118. 144, 191.
దైవబలము, 193, 198.
దైవబలము: పురుషకారము, 143.

నరుడు/నారాయణుడు, 67.
నాయకత్వము, 163-164, 203.

పతంజలి, 57.
పత్రిక ("బ్రహ్మవాది") 90,
పత్రికా నిర్వహణ విధానము, 91.
పరహితాచరణము సార్వజనీన మహావ్రతము, 148.
పురుషకారము: దైవబలము, 143.
ప్రకృతి (మాయ), 16.
ప్రేమ - ఎట్టిభేదమును పాటింపదు, 44.
ప్రేమతత్త్వము, 143, 166.
ప్రేమమహత్త్వము, 94, 96, 98, 140.

బౌద్ధతత్త్వము, 181.
బాల్యవివాహఖండనము, 68.
బుద్ధావతారము - బుద్ధుని యుపదేశము, 78.
బౌద్ధమతము: వేదాంతము, 48, 216, 217.
బౌద్ధమతము: హిందూమతము, 130-131.

భగవద్భక్తితత్త్వము, 146.
భగవల్లక్షణము, 206.
భగవానుడు లీలామయుడు, 98.
భారతదేశము
భారతదేశమునకు మహాస్త్రీల యావశ్యకత, 157.
—పాశ్చాత్యదేశములు, 120.
—పునర్జీవనవిధానము, 118.

—రామకృష్ణునిది, 130, 131.
భారతీయులు — వారి నాగరికత యందలి గుణదోషములు, 208-211.
—పతనమునకు కారణము, 120.
—వారిలో రెండు గొప్పదోషములు, 86.
—వారి లోపములు, 117-119.
—వారిలో అస్పృశ్యత (చూ. అస్పృశ్యత).
—వారిలో వర్ణవ్యవస్థ (చూ. వర్ణవ్యవస్థ).
—వారి విశిష్టత, 99, 110, 129.
—వారిలో స్త్రీబాల్యవివాహము, 68.
—స్త్రీ సముద్ధరణ, 80.
భాష్యకారులు, 76.
మతము, కలకత్తాలోని, 45.
మనస్సు సర్వగతము, 196.
మహామ్లేచ్ఛీయమతము: వేదాంతము, 48.
మాంసాహారము, 127.
మానవునందలి దేవత్వము, 175.
మానవధైవము, 64.
మానవమాత్రత్వము, 59.
మానవసేవ, 64-65, 67.
మాయ, 16.
రామకృష్ణపరమహంస, శ్రీ
—అవతారము స్మృత్యుక్త ప్రారంభము, 69, 79.
—ఆగమన ఫలితము, 58.
—ఆవిర్భావము లోకకల్యాణార్థము, 51, 52, 66.
—ఆతని యుద్యమమున కు స్వామి నిమిత్తమాత్రుడు, 81.
—ఔదార్యము, 100.
—ఘనత, 56, 98.
—జీవితోద్దేశము, 86.
—శాంతిదూత, 86.
—ఆతనియెడ స్వామి భక్తిప్రపత్తులు, 71-73.
—స్త్రీ సముద్ధరణ, 80.
—స్తోత్రము, 143.
రామకృష్ణ సందేశావృత ప్రశంస, శ్రీ, 168, 169-170.
వర్ణవ్యవస్థ, సరియైన, 4-6.
విక్టోరియా మహారాణి, 139.
విజ్ఞానశాస్త్రగ్రంథపఠనము, 141, 150.
విదేశయానావశ్యకత, 46.
విద్యాభ్యాసము, నిజమైన, 210.
విద్యావ్యాప్తి, జనసామాన్యమున, ఆవశ్యకత, 120-123.

వివాహాదర్శము, 218.
వివేకానందస్వామి
—అఖండవైరాగ్యము, 22, 31, 32, 100.
—అపారప్రేమ, 184-185.
—ఆత్మసమర్పణ, 187, 199-201.
—ఆదర్శము, మానవుని దైవత్వము బోధించుట, 95, 96.
—ఆర్తరక్షణప్రదానము, 188.
—ఈశ్వర శరణాగతి, 87, 88.
—ఉద్యమ నిర్వహణము, 161-162, 192.
—ఉద్యమవిధానము, 110, 152, 153.
—ఉద్యమవ్యాప్తి, 3, 155.
—ఔదార్యము, 97.
—కర్మకలాప నిరసనము, 63 64.
—కార్యదీక్ష, 11, 140, 142, 180, 185, 189.
—గురుభక్తి, 71-73.
—జీవితోద్యమము, 88.
—దీనజన సానుభూతి, 115.
—దీననారాయణ సేవాపరత, 146.
—దేశభక్తి, 46.
—నవీనాశయము, 94.
—రాజకీయము నెడ స్వామిభావము, 62, 142.
—శ్రీరామకృష్ణుని ఉద్యమమునకు నిమిత్తమాత్రుడు, 81.
—లోకసేవాపరత, 2
—వామాచార నిరసనము, 92.
—వైరాగ్యబోధ, 147.
—సంస్కరణవిధానము, 7.
—సత్యనిష్ఠా వైరాగ్యములు, 24-26.
—స్వభావము, 85.
—స్వాగతములు, 113, 128.
విశ్వమత మహాసభ, 8.
వేదతత్త్వ నిర్ణయము, 136.
వేదవిభజన, 135, 136.
వేదాంతము, 47, 48.
వైరాగ్యము, 147.
వ్యవహారధర్మము, 101, 102.

శాకాహారము : మాంసాహారము, 127.
శిష్యపారంపర్యము, 65.
శీలము, 2, 96.
శ్రద్ధ, 123.

సంఘసంస్కరణమార్గము, 4.
సంఘస్థాపనావశ్యకత, 14, 34.

సనాతనధర్మవ్యాప్తి, 125, 126.
సన్మాన్యపి మహాత్వము, 28.
సామ్యవాదము : వ్యక్తివాదము, 207.
సేవ, 134.
సేవావిధానము, 153.
స్త్రీ పునర్వివాహ విమర్శ, 172.
స్త్రీ సముద్ధరణ, 80.
స్వరాజ్యము, 189.
స్వాతంత్ర్యవిమర్శ, 173, 174.
స్వార్థత్యాగము, 211-214.
హిందూదేశము, (చూ, భారత దేశము.)
హిందూమతము : బౌద్ధమతము, 130-131.
హిందూ మహమ్మదీయ మతసమ్మేళనము, 177.
హిందువులు, 45, 46.
హృదయము సర్వేశ్వరనిలయము, 188.
హైందవ నాగరికతయందలి గుణదోషములు, 208-212.

# లేఖాసంఖ్యా నిరూపణము

ఇందలి లేఖాసంఖ్యలను, వాని కెదురుగా (ఆంగ్ల) మూలము మూడవకూర్పునందలి లేఖాసంఖ్యలను ఈ దిగువఁ బొందుపఱుచుచున్నాము. మూలమందలి మొదటి కూర్పునకును మూడవ కూర్పునకును సంఖ్యాక్రమమున నించుక వ్యత్యాసముండుటచేతను, మొదటికూర్పునే మేము మనుసరించియుండుటచేతను ఆ వ్యత్యాస మింగుఁ గాన్పించును. 85, 86-వ పుటలందలి "...సింహబల...ధన్యుఁడైతీరును," అనుభాగము మూలము, మూడవ కూర్పు, 166-వ లేఖయందలి భాగము.

| | | | |
|---|---|---|---|
| 1 : 105 | 20 : 124 | 39 : 150 | 58 : 179 |
| 2 : 106 | 21 : 125 | 40 : 151 | 59 : 180 |
| 3 : 107 | 22 : 126 | 41 : 154 | 60 : 181 |
| 4 : 108 | 23 : 128 | 42 : 156 | 61 : 182 |
| 5 : 109 | 24 : 129 | 43 : 157 | 62 : 185 |
| 6 : 110 | 25 : 130 | 44 : 162 | 63 : 186 |
| 7 : 111 | 26 : 132 | 45 : 163 | 64 : 187 |
| 8 : 112 | 27 : 133 | 46 : 165 | 65 : 189 |
| 9 : 113 | 28 : 134 | 47 : 166 | 66 : 191 |
| 10 : 114 | 29 : 135 | 48 : 158 | 67 : 195 |
| 11 : 115 | 30 : 136 | 49 : 155 | 68 : 196 |
| 12 : 116 | 31 : 140 | 50 : 167 | 69 : 197 |
| 13 : 117 | 32 : 141 | 51 : 168 | 70 : 198 |
| 14 : 118 | 33 : 142 | 52 : 169 | 71 : 199 |
| 15 : 119 | 34 : 143 | 53 : 171 | 72 : 203 |
| 16 : 120 | 35 : 144 | 54 : 172 | 73 : 204 |
| 17 : 121 | 36 : 145 | 55 : 174 | 74 : 206 |
| 18 : 122 | 37 : 146 | 56 : 176 | 75 : 207 |
| 19 : 123 | 38 : 149 | 57 : 178 | 76 : 211 |

| | | | |
|---|---|---|---|
| 77 : 214 | 95 : 235 | 113 : 257 | 131 : 278 |
| 78 : 216 | 96 : 236 | 114 : 259 | 132 : 279 |
| 79 : 218 | 97 : 237 | 115 : 261 | 133 : 280 |
| 80 : 219 | 98 : 238 | 116 : 262 | 134 : 281 |
| 81 : 202 | 99 : 239 | 117 : 263 | 135 : 28· |
| 82 : 205 | 100 : 240 | 118 : 264 | 136 : 28ъ |
| 83 : 220 | 101 : 242 | 119 : 265 | 137 : ¿ ..4 |
| 84 : 222 | 102 : 244 | 120 : 266 | 138 : 286 |
| 85 : 223 | 103 : 245 | 121 : 267 | 139 : 288 |
| 86 : 224 | 104 : 246 | 122 : 269 | 140 : 290 |
| 87 : 225 | 105 : 247 | 123 : 270 | 141 : 291 |
| 88 : 226 | 106 : 248 | 124 : 271 | 142 : `8 |
| 89 : 227 | 107 : 249 | 125 : 272 | 143 : ..95 |
| 90 : 230 | 108 : 250 | 126 : 273 | 144 : 296 |
| 91 : 231 | 109 : 251 | 127 : 274 | 145 : 299 |
| 92 : 232 | 110 : 252 | 128 : 275 | 146 : 301 |
| 93 : 233 | 111 : 255 | 129 : 276 | 147 : 302 |
| 94 : 234 | 112 : 256 | 130 : 277 | 148 : 303 |